# పృథ్వీగ్రహానికి రక్షణాకవచం

1972 సంవత్సరం పృథ్వీగ్రహానికి చాలా ఆనందకరమైనటువంటి ... చెప్పబోయే విషయాన్ని మీరు చాలా జాగ్రత్తగా మననం చేయాలి. ఎంత ... ఇచ్చి వదిలేస్తున్నాను.

60 వేల సంవత్సరాల క్రిందట ఒక అద్భుతమైన సంఘటన జరిగింది. ఇది ... ఋషులు చేస్తున్నటువంటి ప్రయత్నాలు మీకు అర్థమవుతాయి. ఆ సంఘటన ... ఊహించలేని ఈ విశాల, విరాట్ విశ్వంలోని ప్రతి గ్రహం నుండి వచ్చిన ప్రతినిధు... జరిగింది. ఆ మీటింగుకు 99.9 శాతం ప్రతినిధులు "పృథ్వీగ్రహం నాశనమైపోతుంది ... మీరు దాన్ని రక్షించడానికి టైమ్ వేస్ట్ చేసుకోకండి, అది అసంభవం" అన్నారు.

అప్పుడు పృథ్వీగ్రహానికి చెందినటువంటి ఏడుగురు ఋషులు లేచారు. "వాళ్ళు ... అసంభవమేం కాదు. గెలాక్సీలో ఇంకెక్కడో ఇంకొక క్రొత్త భూమిని మనం సృష్టించక్కర్లేదు ... మనం రక్షించుకోవచ్చు. దానికి కావలసినటువంటి కొన్ని ప్రయత్నాలు మనం చేద్దాం" అన్నారు.

అప్పుడు ఆ పరబ్రహ్మ అనుకోండి, పరమాత్మ అనుకోండి, ఇంటర్ గెలాక్టిక్ లీడరు అను... ఆయన ఏడుగురు ఋషుల్ని ఒక ప్రశ్న వేశాడు. "ఒకవేళ పృథ్వీగ్రహాన్ని మీరు మీ తపఃశక్తితో రక్షించ... ఎంతమంది బ్రతుకుతారు? దాన్ని బట్టి నేను నిర్ణయిస్తాను." ఆ ఏడుగురు ఋషులు "ఒకటి నుండి ... వరకు బ్రతికితే గొప్పే!" అన్నారు.

వీరబ్రహ్మంగారి దగ్గర్నుంచి నోస్ట్రడామస్ వరకూ "మూడవ ప్రపంచయుద్ధం వచ్చేస్తుంది. ... మిగలదు, సర్వనాశనం అయిపోతుంది" అని ఈ గందరగోళాన్నే చెప్పారు. 1972 వరకూ నోస్ట్... వాళ్ళు చెప్పింది కరెక్టే. కాని 1972లో ఒక అద్భుతం జరిగింది.

1972లో జరిగిన అద్భుతమైన మార్పు ఏమిటంటే, భూమిని సర్వనాశనం అవకుండా కాపా... అనేక ఇతర గ్రహాల నుండి భూమి మీద అవతరించిన మహానుభావులు, ఋషులు కలిసి భూమి... ఒక అద్భుతమైనటువంటి రక్షణాకవచాన్ని ఏర్పాటు చేశారు. అది ఎంత అద్భుతమైనదంటే, మ... కొన్ని కోట్ల సంవత్సరాల పరిణామక్రమంలో ముందు ఉన్నటువంటి వ్యక్తులు కూడా వచ్చి, దా... వెళ్తున్నారు.

ఆ రక్షణాకవచం వల్ల మానవుడు తను చేసుకొన్న కర్మవల్ల నాశనం అవ్వాలేమో గాని, పృ... వల్ల మాత్రం వాడు నాశనం కాడు. 1972లో జరిగిన ఆ అద్భుతమైనటువంటి ప్రక్రియ... అర్థంకావాలి అంటే రోజుకు కనీసం 4 గంటలు చొప్పున నేను చెప్పిన కండిషన్సుని మీరు గు... కొని అధ్యయనం చేయాలి. అప్పుడు మనమందరం ఆ ఋషుల యొక్క విశాల కార్యక్ర... వారసత్వమే కాదు, భాగం కూడా అవుతాం.

– డా॥ ఎమ్. శ్రీరా...

Printed & Published by Editor, P. SITA RAMUDU, Gayatri Building Construction
Sri Ram Chits Complex, Near: Nataraj Theatre, BHIMAVARAM, W G. Dist. Pin - 53...


వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

రూ. 6/-

సంపుటి - 2 మార్చి 1998 సంచిక - 2



" నా యొక్క వ్యక్తిగత సంబంధము అదృశ్య జగత్తులో ఉన్న ఒక విశాల సంస్థతో ఉన్నది. ఇది ఏ విధంగా ఎప్పుడు ఎలా ఏది చేస్తుందో అందరికీ తెలియజేయటంవల్ల రానున్న అతి గొప్ప మార్పులలో వారు ఏ విధమైనటువంటి కార్యక్రమములు చేపట్టవలసి ఉన్నదో తెలుసుకోగలుగుతారు".



" భగవంతుడు అనేక దైవీ ఘటకముల స... ...మయి చేయ... ...పరిస్థితి ఏంటి? ఇప్పుడు ఆలోచించుకునే... ...త్రం అవుతుంది. అనాచారము ప్రబలి ఉన్న ఈ కాల... ...న్న ఇది మొత్తం పృథ్వీ గ్రహానికే ఇది ఫైనల్. దీని... దిగింది. ఆ సముదాయంలోని ఒక భాగమే ...పించుకుంటూ వస్తారు. బీజారోపణ కార్యక్రమం ...

# ఋషి ప్రణాళిక అవతరణ కూటమి ప్రత్యేక సంచిక

## విషయసూచిక


| | |
|---|---|
| | 1 |
| 1. శ్రీరామకృష్ణ సందేశము | 3 |
| 2. ఋషి ప్రణాళిక అవతరణ | 12 |
| 3. అస్ట్రాలజీ | 14 |
| 4. EXTERNALISATION OF HEIRARCHY | 15 |
| 5. FINANCE | 16 |
| 6. ఆరోగ్యము | 17 |
| 7. విద్య | 18 |
| 8. యజ్ఞాలు | 19 |
| 9. సాంస్కృతిక కార్యక్రమాలు | 20 |
| 10. చిన్నతరహా పరిశ్రమలు | 21 |
| 11. పర్యావరణము, మానవవనరులు | 22 |
| 12. వేదాలు | 23 |
| 13. విశ్వ ధర్మస్థాపన | 24 |
| 14. ఋషి ప్రణాళిక అవతరణ కూటమి | |


పై వ్యాసాలన్నీ మార్చి 14, 15 తేదీలలో యిచ్చిన ఉపన్యాసాల నుండి యథాతథంగాను అక్కడక్కడ వాటి ఆధారంగాను వ్రాయబడినవి.


### స్వర్ణయుగము చందా వివరములు

| | | | |
|---|---|---|---|
| 6 నెలలకు | - | 60-00 | (రూ. ... విలువజేసే 2 పుస్తకాలతో) |
| సంవత్సరము | - | 120-00 | (రూ. 60/-లు విలువజేసే 4 పుస్తకాలతో) |

(పోస్టు ఖర్చులతో కలిపి)

© 24650

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా

... సీతారాముడు

... సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్,

... వద్ద,

... ప.గో. జిల్లా.


# శ్రీరామకృష్ణ సందేశము




33, కెనరా టవర్స్
విజయవాడ
25-2-98


యువ సైనికులకు,

భారతదేశము జగద్గురు పీఠము వహిస్తుందని మనకందరకు తెలుసు. కానీ ప్రకృతిలో జరిగే ఖచ్చితమైన మార్పులు ఒక ... స్థిరల కాలపరిమితిలో జరిగి తీరుతాయి అన్నది ఒక శాశ్వత సనాతన సత్యమైనప్పటికీ, అపరిమిత స్వేచ్ఛ కలిగిన ... వజాతిలో ఎవ ... ద్వారా ఆ సంఘటన జరుగుతుందన్నది చెప్పలేము. 'మహాభారత యుద్ధము జరుగుతుంది. ... లక్షణాలు 'లిగినటువంటి పక్షము గెలుస్తుంది' అన్నది ఒక సునిశ్చితమైనటువంటి తథ్యము. తారీఖులతో సహ కృష్ణజనన ... ముందే ఇది నిర్ణయింపబడి వున్నది. కానీ ఏ సమూహము ద్వారా అది జరుగుతుంది అన్న స్వేచ్ఛ మాత్రము ప్రతి వ్యక్తికి పరిపూర్ణ స్వేచ్ఛ వున్నది. చిన్నతనము నుంచీ కృష్ణునితో కలసిమెలసి తిరిగిన వ్యక్తులకి. మహాభారత యుద్ధము తప్పదని తెలిసిన అర్జునునికికూడా మోహవశమున 'నాకు విజయము వద్దు. రాజ్యాన్ని నేనేం చేసుకుంటాను. ఇంతకంటే అడుక్కుతింటం మేలు' అని ఆ యుద్ధము ఏదో తన స్వంత, స్వార్థ ప్రయోజనానికొరకు జరుగుతుందని ... మనులోనైతే విశ్వ ... పాన్ని చూపిస్తూ 'భీష్మ, ద్రోణ, కర్ణ, జయద్రధులను నేను ముందే హతమార్చాను. చనిపోయిన వాళ్ళని చంపి పేర్ల ... అనుభవించుకో' అని మానవజాతి మీద జగద్గురు చేతనత్వము ఒక ... మైనటువంటి ... ది. అంతేకాక ఒకవేళ అర్జునుడే యుద్ధరంగము నుండి తప్పుకొని వుంటే అని స్థానములో అయిదు ... వ్యక్తులను ప్రకృతిమాత తయారుగా వుంచిందని మహనీయులు చెప్తారు.

చరిత్ర మళ్ళీ పునరావృత ... నాబోతోంది. ఈసారి మహాభారతము భౌతికమైన తలములోనే కాక సూక్ష్మ, కారణ తలము ... లలో కూడా ఒకేసారి జ ... ఏమన్నది. మొ ... గటి సరుసలో నుంచొని పోరాడే వీరులు 1985 నుండి వారికి తెలిసిన విధానములలో పోరాటం కొనసాగిస్తూనే వున్నారు ... నువల్ల యిప్పుడు యుద్ధము మొదలైన 12 సంవత్సరాల తరువాత మీన, మేషాలు లెక్క ... ట్టుకుంటూ వృ ... లు చూపించే వ్యక్తులు సహజంగానే మహాకాలునికి పనికిరారు. కానీ మహాకాలుని సమరములో పాలుపంచుకో ... నుమంతుడే కానక్కరలేదు. ఒక ఉడత కూడా సహాయం చేయగలదు. మహాకాలుడు ఆ సహాయాన్ని ... ఆ మొత్తము జాతికే తన చేతి వ్రేలిముద్రలను బహుమతిగా యివ్వగలడు. అందువల్ల 12 సంవత్సరాల క్రితమే మొద ... న ఈ సమరములో మీరు ఏమి చెయ్యాలో నేను ఖచ్చితముగా మహాకాలుని ఆజ్ఞలను మీవరకూ చేరుస్తాను. దానిని మనము అక్షరాల తుచ తప్పకుండా ఆచరించవలసిందే. ఆ లక్ష్యసాధనకు మీరు శారీరకముగా, మానసికమ ..., ఆర్థికముగా మీ ప్రభావక్షేత్రంలో నూటికి నూరుపాళ్ళు సహకరించి తీరాలి. ఈ స్థితి కొరకే మిమ్మల్నందరినీ మహాకా ... ఒకచోట చేర్చాడు. 'యధేశసి తథాసురు' ఏం చేయదలచుకున్నారో మీ యిష్టం. ... వలన మీరు చేయ్య

నా వద్దకు మీరు ఏం చేయదలచుకున్నారో చెప్పటానికి ... త పరిస్థితి ఏంటి? ఇప్పుడు ఆలోచించుకు ... 'స్మర్తుగామి' సిద్ధక్షేత్రములో నివారించుకోండి. అది మీ హక్కు ... ఇది మొత్తం పృథ్వీ గ్రహానికే ఇది ఫైనల్. దీ ... తప్పకాదు. దానికి పరమగురువుల వాగ్దానము కూడా వున్న ... పెంచుకుంటూ వస్తారు. బీజారోపణ కార్యక్రమం ... చేయదలచుకున్నారో? ఎలా చేయదలచుకున్నా

ఈ మహాసమరములో మీరు ఏ నిర్ణయము తీసుకున్న, అది మీ దృష్టిలో ఎంత చిన్న విషయమైనా, ఎంత అనుకూల, అననుకూల సమయము, కాలమూ అయినా నాతో సంప్రదించకుండా ఆచరణలోకి పెట్టకండి. నాతో సంప్రదించడానికి మీరు వుత్తరాలు కానీ, టెలిఫోన్ కానీ, టెలిగ్రాం కానీ, వ్యక్తిగతంగా రావటంగాని, ఎవరు ఏం చెప్పినా, ఏ విధమైనటువంటి జంకూ లేకుండా డైరెక్టుగా నన్ను కలవండి. నేనేమనుకుంటాను అన్నది మీరు వూహించకండి. కలవొచ్చా, కలవకూడదా అని ఇతరులను అడగకండి. కానీ ఈ వీలు కేవలము ఖచ్చితముగా యుగసైనికులకు మాత్రమే అన్నది గుర్తుంచుకోండి. ఏ వూరిలో వున్నా నన్ను యుగసైనికులు ఏ విధమైన మొఖమాటము లేకుండా సంప్రదించవచ్చును. ఈ మహాయుద్ధములో నన్ను సంప్రదించకుండా ఏ యుగసైనికుడూ స్వంతముగా నిర్ణయాలు తీసుకోకూడదు. ఇది ఒక 'మిలటరీ ఆర్డర్' అని గుర్తుంచుకోండి.

ఉత్తరముల ద్వారాగాని, టెలిఫోన్ ద్వారా గాని, లేక వ్యక్తిగతంగా గాని మీ యొక్క యుగసైనిక సంసిద్ధతను మార్చి 15 లోపల లేదా ఈ పుస్తకం అందిన మరునాడే తెలపండి. ఉత్తరాన్ని 5, 6 సార్లు చదువుకొని అర్థం చేసుకోండి, మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను. స్వంతముగా ఏ నిర్ణయము నాకు తెలపకుండా అమలులో పెట్టకండి.

మహాకాలునితో కలసి చేయగలిగే ఈ మహాయుద్ధములో యుగసైనికులుగా మీరందరూ తరలివస్తారని ఆశిస్తూ...

మీ

శ్రీరామకృష్ణ

# స్వర్ణయుగము

పరిజనములకు నమస్కారములు,

ప్రస్తుతము జరుగుతున్న ఆధ్యాత్మిక విప్లవాలలో భాగంగా, నూతన యుగాన్ని ఒక స్వర్ణయుగముగా మార్చటానికి గురుసత్తా ద్వారా వసంత పంచమి రోజున అందివ్వబడిన కార్యప్రణాళికను మాష్టారు మార్చి నెల 14, 15 తారీఖులలో అందజేశారు. వాటిలో చాలా భాగం ఈ సంచికలో అందజేయటానికి ప్రయత్నం జరిగింది.

ఈ డిశంబరు నెలాఖరులోగా ఈ ఋషి ప్రణాళిక బీజాలను ప్రపంచ వ్యాప్తంగా నాటవలసిన ఆవశ్యకతను అర్థము చేసుకుని, వివిధ అంశాలపై ఇప్పటికే కృషిచేస్తున్న పరిజనులకు సహాయపడుతూ, మనము కూడా స్వయముగా కొన్ని బాధ్యతలను స్వీకరించి ఒక మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటానికి ప్రయత్నం చేద్దాము.

ఈ ప్రణాళికను సంబంధించిన పూర్తి వివరాలు స్థానిక కార్యకర్తల నుండి అడిగి తెలుసుకొనవలెను. ప్రస్తుతం ఈ సంచికలో ఒక్కొక్క అంశమునకు సంబంధించిన క్లుప్త వివరణ మాత్రమే అందివ్వబడినది. సమగ్రమైన వివరణలు వీటిపై వచ్చే ప్రత్యేక పుస్తకము ద్వారా అందజేయబడతాయి. ఈ కార్యక్రమాలలో పాలుపంచుకోవడంలో మీకు లభించిన అనుభవాలను పరిజనులందరికి అందించవలసినది.

మన వ్యక్తిగత, కుటుంబ అవసరాలకు వీలైనంత తక్కువ సమయాన్ని, మహాకాలుని కార్యక్రమాలకు సాధ్యమైనంత ఎ[illegible] ఋషి ప్రణాళిక అవతరణ కార్యక్రమాలలో భాగము పంచుకోవటమనే నూతన మహ[illegible] పొందుదాం.

[illegible] మహాకాల్

# ఋషి ప్రణాళిక అవతరణ

## ప్రపంచమంతా ఒకే కుటుంబము, ఒకే ధర్మము, ఒకే భాష



5-3-98న సుకృతావిల్లా, గుంటూరులో)

ఓం... ఓం... ఓం...

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవే నమః
అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః
ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మ యోనిర్నమోస్తుతే
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం!
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్!! ॥3 సార్లు॥

## ఈ కార్యప్రణాళిక పృథ్వీగ్రహానికే ఇది ఫైనల్

ఈ వసంత పంచమినాడు ఒక విశేషమైనటువంటి కార్య ప్రణాళిక, దాన్నేమంటామంటే The final onslaught, ాని తర్వాత మనం చేసేదీ లేదు, ఊహించేదీ లేదు. రెండేళ్ళే ఉంది, చెప్తున్నా కదా! ఆ ఫైనల్ ఆన్‌స్లాట్‌కి ావలసినటువంటి మెటీరియల్ అందజేయబడింది. అందజేసిన తర్వాత దాన్ని మధించుకోవటానికి నాకు ఓ నెల ోజులు టైమ్ పట్టింది. దాన్ని హాస్పిటలైజ్డ్ అంటాం మనం. కాని యాక్చువల్‌గా ఆ వన్ మంత్ కాలము దేనికి ఉపయోగించుకున్నాను అంటే, ఆ వసంత పంచమి (1-2-98) నాడు వచ్చింది అరగలే. గందరగోళం అయిపోయింది. ాన్ని adjust చేసుకున్న తర్వాత మీకు దాన్ని యధాతథంగా అందిస్తున్నాన్నేను. ఇంక ఇక్కడ మీరు దాన్ని పాటిస్తారా, ేదా? మీరు చేస్తారా; లేదా? ఏ కారణాల వలన మీరు చేయగలిగారు, ఏ కారణాల వలన మీరు చేయలేకపోయారు? ీ ఆర్థిక పరిస్థితి ఏంటి? మీ కుటుంబ పరిస్థితి ఏంటి? మీ వ్యక్తి గత పరిస్థితి ఏంటి? ఇప్పుడు ఆలోచించుకునేటటువంటి ్కాపు లేదు. కాని కండిషను ఏంటి, ఇప్పుడు, ఇవాళ ఇస్తోన్న ఇది మొత్తం పృథ్వీ గ్రహానికే ఇది ఫైనల్. దీని తర్వాత ృథ్వీ గ్రహంలో ఇంక మార్పులేం రావు. దీన్నే పెంచుకుంటూ వస్తారు. బీజారోపణ కార్యక్రమం మాత్రం యిపోతుంది.

## ఇప్పుడు భాగం పంచుకోలేకపోతే ఇంకో 24 కోట్ల సంవత్సరాల టైము ఉం

అంచేత ఈ బీజారోపణ కార్యక్రమంలో మనం పాల్గొనలేదే, కొన్ని కారణాలవల్ల చేయలేకపోతే ప్రమాదం లేదు. దాని తర్వాత కూడ నీళ్ళు పోయాలి, కలుపు మొక్కలు తీస్తూ ఉండాలి. ఎరువులు వేస్తూ ఉండాలి. అం కాలం అయిపోతూ ఉంది అన్న దానికి స్టేటస్, దాని విధానం ఏంటీ అంటే, నాటటానికి. నాటింతర్వాత గూడ ప కోసుకునే లోపల చాలా కార్యక్రమాలు ఉంటాయి.అంచేత ఆ కార్యక్రమాల గురించి కూడ మీరు ఆలోచి కోవచ్చు. ఈ క్షణంలో కొన్ని కారణాలవల్ల కాని, కొన్ని పరిస్థితుల వల్ల కాని యాక్టివ్‌గా లేనంత మాత్రాన మీరేదో దు అయిపోయారు అనేటటువంటి బాధ మాత్రం అక్కర్లేదు. కాని భావం అర్థమవుతే, లక్ష్యము అర్థమవుతే ఆ ఋషి యొక్క విశ్వ ప్రణాళికలో ఎటువెళ్ళాలి మనం, మన డైరెక్షన్ ఏమిటి అనేది చాలా స్పష్టమైన అవగాహన ఉంటే వీ ఎప్పుడైనా participate చెయ్యొచ్చు. కొంచెం తక్కువ టైమే యిచ్చారు గురువులు. 24 కోట్ల సంవత్సరా- యిచ్చారు. బీజారోపణ తర్వాత మీరు participate చేయటానికి కావలసినంత టైమ్ ఉంది. 24 Crores అ

## ఈ రెండేళ్ళలో **World wide**గా ఈ బీజాలు నాటాలి

ఇవాళ మనం నాటుతోన్నటువంటి బీజాలు ఈ రెండేళ్ళల్లో మీరు ఎక్కడెక్కడ నాటతారు? World wide నాటాలి. నేను తర్వాత నాటతాను, నాకు వీల్లేదు అంటే, వర్షకాలం దాటిపోయాక, ఎంత మంచి బీజాలు ఉన్నా లా లేదు. అందువల్ల ఈ వర్షాకాలంలో, డబ్బులేదు, రైతు ఏం చేస్తాడు, నాటటం మానేస్తాడా? నాకు తెలుసున్నంత వ రైతు నాటటం మానెయ్యడు. వాడికున్నటువంటి స్థలంలో, వాడికున్నటువంటి areaలో వాడికున్నటువ కార్యక్షేత్రంలో ఏదో విధంగా సహకారం తీసుకుని, స్నేహితుల సహకారం తీసుకుని, డబ్బున్న వాళ్ళ దగ్గర డ తీసుకుని, కుటుంబంలో కష్టపడగలిగే వాళ్ళ దగ్గర కష్టం తీసుకుని, కుటుంబంలో ఎవరైనా ఉద్యోగాలు అవీ చే ఉంటే కనీసం నాటే కాలం వరకు మీరు కాస్త ఆ పనులు ఆపుకుని ఇక్కడకొచ్చి నాటండి అని ఎలాగవుతే ఒక రై ఏ విధంగా అవుతే నాటే కార్యక్రమాన్ని చేపడతాడో, భూమిని దున్నుతాడో, ఈ కార్యక్రమాలు ఈ క్షణం నుంచి మీ చేయవలసి వస్తుంది. ఎంచేతంటే ఒక ఎకరం, రెండెకరాలు అవుతే టైమ్ ఉంటుందేమో. రెండేళ్ళు చాలేమో! క మనకి ఒక చిన్న గ్రహాన్ని యిచ్చారు గురువులు నాటటానికి. గ్రహం చిన్నది అని ఎందుకు అంటున్నా అం శనిగ్రహము, గురుగ్రహము ఇవన్నీ భూమి కంటే చాలా పెద్దవైనటుటువంటి గ్రహాలు. అవి మనకు యిచ్చి ఉ మనం ఏం అవస్థపడేవాళ్ళమో! ముందు అక్కడకు వెళ్ళలేము, ఎలాంటి పరిస్థితులలో మనం చూడలేము ఆ గ్రహా పృథ్వీ గ్రహము మాత్రమే మనం కార్యక్షేత్రము. అది గుర్తుంచుకోండి.

## ఋషి ప్రణాళిక అవతరణ కూటమి

అంచేత ఆ పృథ్వీ గ్రహంలో ఇవాళ మనం చేస్తోన్నటువంటి Full plan మీకు యివ్వబోతున్నాను యివాళ. పు ఇంక మీరు తర్వాతేం ఆలోచించక్కర్లే. ఆలోచన ఏంటి అంటే దాన్ని ఎలాగ మీరు కార్యరూపంలో తెస్తారు అన్నది ! పరిస్థితులు బట్టి, అక్కడ ఉన్నటువంటి వాతావరణాన్ని బట్టి, మూడు రకాలుగా ఈ కార్యక్రమాలు మీ స్వీకరించుకోవచ్చు.

ఒకటి, పూర్తి వ్యక్తిగత స్థాయిలో, ఎవరి సహాయము మీరు అడగక్కర్లేదు. ఈ కార్యక్రమాలు మీరు చేస్తున్నారు అ ఎవరికి చెప్పక్కర్లేదు. ఏ విధమైనటువంటి సహాయము బయటివాళ్ళ నుంచి కాని, కుటుంబం వాళ్ళ నుంచి గూ మీరు అడగకుండా ఈ కార్యక్రమాలు మొదలెట్టేసుకోవచ్చు. ఎంత చేయగలుగుతామో అంత చేస్తాం, పరిస్థితి బ

రెండు, కుటుంబాన్ని కూడ ఇన్‌వాల్వ్ చేసి, చేయగలుగుతే, ఆ విధంగా అయినా కార్యక్రమాలు చేసుకోవచ్చు

మూడవది ఏంటీ అంటే ఇలాంటి ఆలోచనలు ఉన్నటువంటి వ్యక్తులు కలిసిపోతే, మీ కుటుంబంలో ఒకడున్నాడు, వేరో కుటుంబంలో ఇంకోడున్నాడు వీళ్ళందరూ కలిసిపోయి చెయ్యొచ్చు సామూహికంగా.

ఈ సామూహికంగా చేసేటటువంటి ప్రణాళికకి, ఈ కార్యక్రమాలకి మనము పెట్టుకున్నటువంటి పేరు ఏంటం "ఋషి ప్రణాళిక అవతరణ కూటమి". ఆ పేరులోనే మనకి పూర్తిగా అర్థమైపోతూ ఉంది. ఆ ప్రణాళికలు మీర ఆలోచించక్కర్లే. ఎలా చేస్తే బావుంటుంది, ఏ ప్రణాళికలు చెయ్యాలి, ఇదంతా కూడ ఫుల్ స్టాప్, కామాలతో సహ ఋషులు ప్రణాళికా బద్ధము చేసి ఉన్నారు.



## ఈ కార్యక్రమాలకు అందరూ అర్హులే

5000 సంవత్సరాల క్రిందట. దానికి కృపాచార్యులు వారు ఆవేదన చెందుతాడు మహాభారత యుద్ధంలో. నేను నేర్పినటువంటి ధనుర్విద్య, ఎంచేతంటే మొట్టమొదట ధనుర్విద్య పాండవులకి, వాళ్ళకి నేర్పింది కృపాచార్యుల వారే. తర్వాత ద్రోణాచార్యుడు వాళ్ళూ వచ్చారు. మహాభారత యుద్ధం అయిపోయి చనిపోతున్న టైమ్‌లో ఆవేదన చెందుతాడు చాలా. నేను పోయి పోయి దుర్యోధనుడుకి సహాయం చేశాను నేను. అంటే నువ్వేం గాబరా పడక్కర్లేదు. ప్రతీది ఒక నియతమైనటువంటి కార్యకారణ సంబంధం ఉంటుంది. అంచేత ఈనాడు రాబోయేటటువంటి కాలంలో ఈ యుగావతరణకి సంబంధించినటువంటి కార్యక్రమాలలో నువ్వు చాలా ఉత్సాహంగా పాల్గొంటావ్. దానికి ద్రష్టగా కూడ ఉంటావ్. అన్నాడు. దానికి సాక్షి సంతకాలు ఎవరు పెట్టారు అంటే వేదవ్యాసుడు, పరశురాముడు. ఇది నిన్న గురువుగారి అఖండ జ్యోతిలో (పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యగారి వ్యాసాలలో మథుర నుండి వెలువడుతున్న హిందీ మాసపత్రిక) చదివాన్నేను. నిన్నటివరకూ నాకూ తెలీదు ఈ విషయాలు. అంచేత ఈ విషయం ఎందుకు చెప్తకొస్తున్నాను అంటే, ఇదివరకు మీరు ఏసరితో పనిచేసినా, కృపాచార్యుడు దుర్యోధనుడు. వాళ్ళతో కలిసి పని చేశాడు. పనిచేసినా గూడ అతనికి గ్యారంటీ ఏమని ఇచ్చారు. నువ్వు ఈ నూతన అవతార పురుషుడి యొక్క కార్యకలాపాలకి ద్రష్టగా గూడ ఉండగలవు. కార్యక్రమాలలో నువు భాగం కూడ పంచుకోగలవు. యాంటీగ్రూపు వాడికి గూడ ఆ ఛాన్స్ ఇస్తే, మనము ఖచ్చితంగా కొన్ని సంవత్సరాల బట్టి చాలా యాక్టివ్‌గా ఈ కార్యక్రమాలలో ఉన్నాం. అంచేత ఈ కార్యక్రమాలు మీరు స్వీకరించుకోవటానికి, చెయ్యటానికి మీకు పూర్తిగా అర్హత ఉంది. మనం ఏం చేసుకున్నాం. మన education standard ఏంటి, మా శారీరక standard ఏంటి, మా కుటుంబ పరిస్థితులు ఏంటి, ఇవేం మీరేం బెంగపెట్టుకో అక్కర్లేదు. మీ వరకు లేదా మీ ద్వారా ఈ ప్రణాళిక ఎవరికి అందింప జేయబడుతోందో, వాళ్ళందరూ అర్హులే. అసలు నిజం చెప్పాలి అంటే ఋషుల ఉద్దేశ్యం ప్రకారం మానవశరీరంలో ఉండి, తనంతట తను ఓ రెండు అడుగులు వేసి, రెండు ముక్కలు మాట్లాడగలిగే ఏ ఒక్క వ్యక్తి అయినా గూడ అర్హుడే. ఇందిరాగాంధీ, తన చిన్నతనంలో అలహాబాద్‌లో ఉంటున్నప్పుడు రామదండు అని పెట్టింది. రామదండని ఇప్పుడు చాలామంది చాలాచోట్ల పెట్టారు. ఆవిడ చేసిన చాలా కార్యకలాపాలవల్ల కాంగ్రెస్‌కి చాలా help జరిగిందక్కడ. అంచేత చిన్న పిల్లలం ఏం చేస్తాం అంటే, ఈ పనులు. మెసేజ్ ఒక చోట నుండి ఒక చోటకి తీసుకెళ్ళగలరు. ఉత్సాహంగా తీసుకెళ్ళగలరు, తొందరగా తీసుకెళ్ళగలరు. ప్లస్, వాళ్ళ మీద ఎవరికి అనుమానాలు వచ్చేవి గాదు. చిన్నపిల్లలు గదా ఆడుకుంటున్నారు అనుకునేవారు. ఎలాంటి కాలంలో వాళ్ళు చేశారు ఆ పని, పట్టుబడితే చంపేస్తారు, బ్రిటిషర్స్ . అలాంటి పరిస్థితి ఇక్కడేం లేదు.

## నన్ను సంప్రదించి ఈ కార్యక్రమాలు చెప్పిన విధంగా చేయండి

చెయ్యకపోతే మీ బద్ధకమే తప్ప, వాళ్ళేదో అడ్డు తగిలారు, వీళ్ళేదో అడ్డు తగిలారు అనేటటువంటిది వంక మాత్రమే అవుతుంది. అది మాత్రం ఆలోచించుకుని, ఎంచేతంటే ఈ బీజారోపణ కార్యక్రమంలో బీజాలు నాటేటటువంటి వ్యక్తులు చాలా తక్కువగా ఉంటారు. కలుపు వృక్షాలు నాటే వాళ్ళు చాలా ఎక్కువగా ఉన్నారు, సంశయాలు పుట్టించే వాళ్ళు చాలా ఎక్కువగా ఉన్నారు. ఏదో సాధన చేసుకుంటూ ఉంటారు, సాధన చేసుకుంటూ ఉంటే కాళ్ళు ఇలా పెట్టారట ఒకళ్ళు (సుఖాసనంలోలాగ), మాష్టారు చెప్పారు, కాళ్ళు ఇలా పెట్టకూడదు, కాళ్ళు ఇక్కడ (తల మీద) పెట్టుకోవాలి. సాధన చేసుకుంటున్నారు వాళ్ళు. ఈ కాలు ఇలా (తలమీద) పెట్టుకుని ఎంతసేపు చేస్తారు వాళ్ళు, అంచేత సాధన-మానేశారు వాళ్ళు. ఇలాంటి ఉచిత సలహాలు ఇస్తూ ఉంటాం. అందుకని చెప్తున్నాన్నేను ఒక చిన్న ఉదాహరణ. ఇలాగే చెప్పారని నేనేం అంటం లేదు. అంచేత దయచేసి మీకు స్పష్టంగా ఏం చెప్పాను అంటే, ఇంక ఈ రోజు నుంచి ఇంకోళ్ళు మీకు చెప్పినా మీరు వినకండి. నాకు ఉత్తరమయినా వ్రాసి నా దగ్గర్నుంచి జవాబు తీసుకోండి. లేకపోతే ఫోన్ చేసి, మాష్టారు ఇలా మీరు చెప్పారా, మేం ఇలా చేసుకుంటున్నాం అని నా దగ్గర్నుంచి కన్‌ఫర్మేషన్ తీసుకుని, voice confirmation or written confirmation ఈ రెండూ. దాని కోసం మీరు రాత్రి ఒంటి గంటకయినా ఫోన్ చెయ్యొచ్చు. ఫోన్‌లో దొరక్కపోతే కొన్ని specific timing ఉంటాయి ఫోన్ చెయ్యటానికి, ఆ టైమ్‌లో చేస్తే ఖచ్చితంగా దొరుకుతాను. ఇది ఎందుకు చెప్తున్నాను అంటే ఈ నాటే కార్యక్రమాలలో మీ యొక్క మనస్సు ఏం చెప్తుంది అంటే దాన్ని గందరగోళం చేస్తుంది. ఇలా చేస్తే బావుంటుందేమో, అలా చేస్తే బావుంటుందేమో అని. ఆ

గందరగోళాలని మనం సృష్టిస్తే, మంచి చేయబోయి హాని చేస్తాం. అందుకు. ఏదైనా ఒక కార్యక్రమం మీకు యివ్వబడితే తు.చ. తప్పకుండా దాన్ని అలాగే చెయ్యటానికి ట్రై చేయండి. ఏ కార్యక్రమం ముందు జేస్తారు. ఏ కార్యక్రమం వెనక చేస్తారు దాని గురించి ఇంపార్టెన్స్ ఏం లేదుగాని. కార్యక్రమాలు మాత్రం అందులో ఎలాగ చెప్పబడి ఉంటుందో, అలాగే చెయ్యటం నేర్చుకోండి.

## ప్రపంచమంతటికి ఒకే భాష, ఒకే ధర్మము, ఒకే ప్రభుత్వము

ఈ కార్యక్రమం ఏం చేస్తున్నాం మనం భారతదేశానికి మాత్రమే కాకుండా ప్రపంచమంతటికి కూడ ఒకే భాష, ఒకే ధర్మము, ఒకే గవర్నమెంట్, అంటే ఏంటి మనం కోరుకుంటున్నది? అవసరాన్ని బట్టి వీలును బట్టి హద్దులు ఏర్పరుచుకుంటాం తప్ప, ఇంకో దేశానికి వెళ్ళాలంటే వీసాలు అక్కర్లేదు. పెర్మిషన్స్ అక్కర్లేదు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మనం ఎక్కడికైనా వెళ్ళిపోయి ఉద్యోగం చేసి స్థిరపడిపోవచ్చు అన్నట్టే, భారతదేశంలో మనం ఎక్కడికైనా వెళ్ళిపోయి ఉద్యోగంలో స్థిరపడిపోవచ్చు అని అనుకున్నట్టే, ఎవర్నీ పెర్మిషన్ అడగం మనం. చెప్తాం అంతే అక్కడున్నాం అని. అదే విధంగా ఈ రాబోయే రెండు సంవత్సరాల తర్వాత ప్రపంచంలో మీరు ఎక్కడికైనా వెళ్ళిపోయి ఉండవచ్చు. ప్రపంచంలో మీరు ఎలాంటి పనులైనా యాంటి పబ్లిక్ ఇంట్రస్ట్ కానివి, National Interest కాదక్కడ. యాంటి పబ్లిక్కే. **Nations** ఏం ఉండవ్. ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రాన్ని మనం ఎలా గుర్తుంచుకుంటున్నామో, తమిళనాడుని ఎలా గుర్తుంచుకుంటున్నామో అలాగే పరిపాలనా వీలుకి అవసరమైనటువంటి సరిహద్దులు మాత్రము ఏర్పడతాయి. అంతే తప్ప ఇది ఆ కంట్రీయా, ఇది ఈ కంట్రియా, వీడు ఈ జాతివాడు, వీడు ఏ మతం వాడు, దీని గురించి మనకేం ఉండదు. ఎంచేతంటే ఒకే మతం ఉంటుంది. అది చాలా జాగ్రత్తగా అర్థం జేసుకోండి. అంచేత, ఈ మూడు ఎందుకు చెప్తున్నాను అంటే మీరు చేసేటటువంటి కార్యక్రమాలు ఆ డైరెక్షన్‌లో వెళితే కరెక్ట్‌గా నాటారు. అది కాకుండా ఇది షిర్డీసాయియా, సత్యసాయియా అనే వేర్పాటు వచ్చింది అనుకోండి సాయి కల్ట్ నుండి, అద్భుతమైన బీజాలు అనుకోవటం, విసిరి పారేయటం వాటిని. వీలైతే కాల్చేయటం వాటిని, ఆ బీజాలు మళ్ళా మొలకెత్తకుండా. అర్థమైందా చెప్పింది? ఇక్కడ మన మానసిక స్థితి ఎంత అద్భుతంగా ఎదిగింది అంటే ఆ సాయి కల్ట్‌లోనే, ఆ సాయి జీవిత విధానంలోనే, షిర్డీసాయి భక్తులు వేరు. సత్యసాయిబాబా భక్తులు వేరు. **వేర్పాటు ధోరణి.** ఆ వేర్పాటు ధోరణి పాలిటిక్స్‌లో గూడ కన్పిస్తోంది కదా! ఎంచేతంటే మన ఆలోచనా అలవాటు వేరవటం. మీరు ఎక్కడున్నా అదే పని జేస్తారు. ఆశ్రమాల్లో ఉన్నా అదే పని జేస్తారు. పాలిటిక్స్‌లోనూ ఉన్నా అదే పనిజేస్తారు. కుటుంబాలలో ఉన్నా గూడ అదే పని జేస్తాం. ఎలాగ వేరవ్వాలి? వేరవటం అన్నది దేనికి అవ్వాలి అంటే పరిపాలనా సౌలభ్యం కోసం వేరుజేసుకోవచ్చు. అందరూ ఒకే పని చేయలేరు గనక. ఇది చాలా స్పష్టంగా అర్థం జేసుకోండి.

## Universal Religion - వైదిక ధర్మం

ధర్మము ఒక్కటే. **Universal religion.** మొదటి లక్షణం ముఖ్యం. ఎంచేతంటే ధర్మము స్పష్టంగా ఉంటే ఆ ధర్మం మీద ఆధారపడినటువంటి ఎడిఫిస్, టెంపుల్, మందిరం చాలా పటిష్టంగా ఉంటుంది. అంచేత మనం రాష్ట్రాల గురించి ఇప్పుడు మాట్లాడుకుంటున్నా, దేశాల గురించి మనం ఇప్పుడు మాట్లాడుకుంటున్నా ఏం చెప్తాం అవి ముస్లిం కంట్రీస్, ఇవి క్రిష్టియన్ కంట్రీస్, ఇది హిందూ కంట్రీ. ఎందుకు మనం ఆ మాట అనగానే మనకి అర్థమైపోతుంది అక్కడున్నటువంటి వ్యక్తులు ఎలా ప్రవర్తిస్తారో అన్నది? అంచేత మనం ఒక విశ్వధర్మానికి సంబంధించినటువంటి వ్యక్తులము. ఒకే మతానికి సంబంధించినటువంటి వ్యక్తులము. ఇలా అంటే ఒక చిన్న గందరగోళం ఎలా వస్తుంది అంటే అన్ని మతాలు కలిపేసి ఒక మతం చేయటం.ఈ మతంలో చెప్పినవే ఆ మతంలో చెప్పారు. ఆ మతంలో చెప్పినవే ఈ మతంలో చెప్పారు. Comparative study of religions. ధర్మాలను comparison చేస్తూ, ఒక దాంతో, ఒకటి పోల్చి చూస్తూ పుస్తకాలు వ్రాయటం, ఖురాన్‌లో కూడ ఇదే చెప్పబడి ఉంది కదా! క్రిస్టియానిటీలో కూడ ఇదే చెప్పబడి ఉంది కదా! హిందూ ధర్మంలో కూడ ఇదే చెప్పబడి ఉంది కదా! అసలు మనం ఆ ఆలోచనలకి స్వస్తి చెపుతాం. ఒకటే చెప్పాడో, రెండే చెప్పాడో మనకి అనవసరం. అసలు ప్రకృతిలో ఉన్నటువంటి శాశ్వతమైనటువంటి, సనాతనమైనటువంటి ధర్మం ఏమిటి? దాన్ని పట్టుకోండి. దానికి మనవాళ్ళు వేదాలు అని పేరు పెట్టారు. వైదిక ధర్మం అని అన్నాం. కాని వైదిక ధర్మం అంటే హిందూ ధర్మం కాదు.



## ...ర్య, చంద్ర, అగ్నుల ధర్మాలను మాత్రమే మనం ఉపయోగించుకుంటాం

ప్రకృతిలో ఉన్నటువంటి మూడు శక్తుల యొక్క ధర్మాన్ని మనం ఉపయోగించుకుంటాం. సూర్యుడు యొక్క ...ర్మాన్ని, చంద్రుడి యొక్క ధర్మాన్ని, అగ్ని యొక్క ధర్మాన్ని మాత్రమే మనం ఉపయోగించుకుంటాం. మాత్రమే మనం ...దుకు ఉపయోగించుకుంటామంటే ఆ మూడు ధర్మాలు కనక మనకు అర్థమవుతే, ప్రకృతిలో ఉన్నటువంటి అన్ని ...త్తుల ధర్మాలు మీకు అర్థమైపోతాయి. అన్ని రకాల ఇన్‌స్ట్రుమెంట్స్‌ని, అన్ని రకాల శరీరాలను మనం ...పయోగించుకోగలుగుతాం. ఏ విధంగా అవుతే ఎలక్ట్రిసిటీ ఉంటే అన్ని ఇన్‌స్ట్రుమెంట్స్ పని చెయ్యటం మొదలెడతాయో, ...ళ్ళా ఒక ఇన్‌స్ట్రుమెంట్‌కి ఒక ఇన్‌స్ట్రుమెంట్‌కి విపరీతమైనటువంటి లక్షణాలు ఉండొచ్చు. హీటరు, వేడిజేస్తుంది. ...జ్, చల్లబరుస్తుంది. విపరీతమైన లక్షణం కదా! కాని రెండు విపరీత లక్షణాలు మళ్ళా ఏ ధర్మం వల్ల పనిచేస్తున్నాయి, ...క్ట్రిసిటీ వల్ల. అది అర్థం జేసుకోండి. ఇన్ని రకాల మనుష్యులు, ఇన్ని రకాలైనటువంటి మనుష్యులు విపరీత ...ర్మాలు కలిగి ఉండొచ్చు. ఒకడు శాంతంగా ఉండొచ్చు, ఒకడు కోపంగా ఉండొచ్చు. ఒకడు చెప్పింది చెయ్యొచ్చు. ...క్కడ చెప్పింది ఎందుకు చెయ్యాలి అని అడిగి చెయ్యొచ్చు, ఒకడు చెప్పింది విని, అడిగి దానికి విపరీతంగా ఆచరణ ...య్యొచ్చు. కాని ఇవి ఏమి చేసినా గూడ ఆ ఒకే ధర్మము, ఏంటి అంటే సూర్యుడు యొక్క ధర్మము, చంద్రుడు ...యొక్క ధర్మము, అగ్ని యొక్క ధర్మము. సూర్యుని శక్తి మాత్రమే మనం తీసుకుని, దానితో మాత్రమే జీవించేటటువంటి ...నం సహజంగా కొంచెం ఎక్కువ విలువ పొందింది. హిందూ దాంట్లోగాని, ఈజిప్షియన్ కల్చర్స్‌లో, మహారాజులు ...డే వారు కదా! ఈజిప్షియన్ కల్చర్‌లో రాజులు, పిరమిడ్స్ అవీ కట్టినటువంటి కాలంలో అక్కడ సూర్యుడు యొక్క ...కి ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చాం. జొరాస్ట్రియన్ రెలిజియన్ వచ్చింది, ఫార్సీ రెలిజియన్. అగ్ని పూజకులు వాళ్ళు. ...ని చాలా ఎక్కువ ఉపయోగించుకున్నారు. ముస్లిం రెలిజియన్ ఉంది. వాళ్ళ జెండా చూస్తేనే తెలుస్తుంది కదా. ...ళ్ళు దేనికి ప్రాముఖ్యత యిచ్చారో. దేనికి ప్రాముఖ్యత యిచ్చారు వాళ్ళు? చంద్రుడుకి ప్రాముఖ్యత యిచ్చారు. బానే ...ది. Natural గదా! ఫిజిక్స్‌ని వేరుగా చదువుతాం క్లాసులో. కెమిస్ట్రీ వేరుగా చదువుతాం. మాథమేటిక్స్ వేరుగా ...వుతాం. కాని పరీక్ష, మూడూ వ్రాయాలి. మూడింట్లో వచ్చిన మార్కుల్ని బట్టే మీకు డివిజన్ వస్తుంది తప్ప. ...థమెటిక్స్‌లో సెంట్‌పర్సెంట్ వచ్చింది, ఫిజిక్స్‌లో ఆ ఒకటి తప్ప మిగతా మార్కులు వచ్చాయి అన్నామనుకోండి. ...టి ఒకటి తప్ప మిగతా మార్కులు, జీరోలు వచ్చాయనుకోండి. పాసవుతాడా వాడు? పాసవడు. అంచేత పస్తే ...డింట్లోనూ హండ్రడ్స్ రావాలి మీరు చాలా గొప్ప వ్యక్తులు అవుతే. ఇది గుర్తుంచుకోండి.

## ...నాడు మనమంతా అగ్నిపూజకులం

సూర్యుడు యొక్క విద్య, అతి పురాతనంగా వస్తొనే ఉంది. మధ్యలో అగ్నిపూజ చాలా ప్రబలింది. అగ్నిపూజ ఈనాడు ...నమందరం జేస్తున్నాం. ప్రపంచంలో ఉన్నటువంటి సైంటిస్టులు అందరూ గూడ అగ్నిపూజకులే. వాళ్ళు పేరు ...ప్పుకోకపోవచ్చు గాని, వాళ్ళు ఖచ్చితంగా అగ్నిపూజకులే వాళ్ళు. ఎంచేతంటే ఈనాటి సివిలైజేషన్ అగ్ని లేకపోతే లేదు. ...ము తయారు చెయ్యాలంటే blast furnace కావాలి. కాఫర్ తయారు చెయ్యాలంటే blast furnace ...వాలి. మీరు భోజనం చెయ్యాలి అంటే అగ్ని కావాలి. పోనీ సిగెరెట్ కాల్చుకోవాలి మీరు. అగ్ని లేకుండా సిగరెట్ ఎలా ...ల్చుకుంటారు. కంగారు పడకండి బాబూ! షిర్డీసాయి తన అద్భుతమైన శక్తిని ఉపయోగించుకుని మరీ చీలము ...గాడు. అంచేత మీరు తాగొద్దు, తాగ కూడదు అని నేను చెప్పటం లేదు. అగ్ని పూజకులు అంటే అర్థమేంటి ఇప్పుడు ...కు అర్థమైంది కదా! ఉపయోగించుకునేవాళ్ళు అని. ఒక బొమ్మ అక్కడ పెట్టేసుకుని, బయటకొచ్చాక ఆ శక్తిని మీరు ...పయోగించుకోకపోతే, అది ఉపాసనా కాదు, పూజా కాదు. అందుకు చెప్తున్నాను నేను ఇది. మనం ఇప్పుడు ఏం ...జకులం అంటే అగ్నిని పూజిస్తున్నాం. అగ్ని ఎక్కడుంటుంది, పదార్థంలో దాగి ఉంటుంది. గుప్తమైనటువంటి అగ్ని ... అగ్ని బైటకేం కన్పించదు. కాని match box పెట్టె ఇలా కొట్టామనుకోండి అగ్ని బయటకొస్తుంది. పట్టాలు మీద ...వెళుతూ ఉంటుంది, నిప్పురవ్వలు బయట కొస్తాయి. రోడ్డు మీద కారు చాలా ఫాస్ట్‌గా వెళుతూ ఉంటే మీరు నిప్పురవ్వల్ని చూడవచ్చు. అంచేత అగ్ని ఎక్కడ ఉంది? పదార్థంలో ఉంది. అంచేత పదార్థ పూజకులు, పదార్థం ...తమే ఉంది. మిగతావి మాకు అనవసరం అనేటటువంటి వాళ్ళు అగ్నిని ఉపాసన చేసేటటువంటి వ్యక్తులు. మన ...ంలో కూడా 5 అగ్నులు ఉన్నాయి. ఈ 5 అగ్నులను ఎలా ఉపయోగించుకోవాలి, ఈ 5 అగ్నులవల్ల ...పూర్ణమైనటువంటి సమృద్ధి ఎలా పొందాలి అది కూడ ఉపనిషత్స్‌లో మనకి, కఠోపనిషత్‌లో మనకి దొరుకుతుంది. ...కేతవిద్య అని, పంచాగ్నివిద్య అని.

## సూర్య, చంద్ర, అగ్నివిద్యలను కలిపి ఉపయోగించుకోవటమే త్రికరణశ

అంచేత అగ్నివిద్య ఉపాసకులమైనటువంటి మనము ఆ అగ్నిని నిరంతరము ప్రజ్వలింపజేసుకుంటూ ఉ ధునిలాగ పెట్టుకుంటే చంద్రవిద్యలోకి వెళ్ళగలుగుతాము. ఆ చంద్రవిద్యను మనం ఇంకాస్త కంటిన్యూ ఉపయోగించుకుంటే, సూర్యవిద్యలోకి వెళ్ళగలుగుతాం. ఆ సూర్యవిద్యలోకి మనం వెళ్ళినప్పుడు, ఈ మ విద్యలను కలిపి మనము ఉపయోగించుకోగలుగుతే, దాన్నే మనం ఏం చేప్తాం, త్రికరణశుద్ధి అని. త్రికరణశు మనం జీవించగలుగుతే, అంటే ఏంటి త్రికరణశుద్ధిగా మనం జీవించగలుగుతే అంటే? పొద్దునే 3 గంటలకి చదువుకోవాలి అని ఒక స్టూడెంట్ అనుకుంటాడు. లేకపోతే మనం సాధనలు చేసి పారేద్దాం, గురువుగారు చెప్పిన కదా! గంటలు గంటలు సాధన చెయ్యాలంటే రెండు గంటలకు లేచి కూర్చుందాం. సంకల్పం. అల పెట్టుకుంటాం. ఇంట్లోవాళ్ళు అందరితోగూడ చెప్పేస్తాం. మీరేం గాభరా పడకండి. మీ నిద్రను నేను చెడగొట్ట అంచేత నేను లేచినా ఫర్వాలేదు. నేను చూసుకుంటాను కదా మీ నిద్ర చెడకుండా అని. సరే అలారం మోగుతు ఏం చేస్తాడు వీడు? అలారం మీద చేయిపెట్టి, రెండు నిముషాలు తర్వాత లేద్దాంలే అనుకుంటాడు. 8 గంటలకి లేస్తే ఏమయింది అక్కడ? సంకల్పం ఒకటి, ఆచరణ వేరయింది. కదా! లేచాడు. కాసేపు అటూ ఇటూ చూస్తే కూర్చున్నాడు పాపం అంతా చేసుకుని కూర్చున్నాక ఏమయింది, కాస్త నొద్రొస్తోంది, ఒక్కసారి అలా క మూసుకుంటాను. ఒక్కసారి అలా కళ్ళు మూసుకుంటాడు. అంతా వేసుకున్నాడు. ఆసనాలు అవీ వేసుకున్నా వెనకాతల తలగడా కూడా పెట్టుకున్నాడు కదా! ఆ తలగడా కాస్త అలా ముందుకి పెట్టుకుని తల వాలుస్తాడు. కొం మనస్సు లొంగింది కాని, తర్వాత వాడు ఏం అయిపోయాడు, మనస్సుకి లొంగిపోయాడు, చంద్రవిద్య, చెప్పి చేయగలిగాడు, అగ్నివిద్య .అంటే సూర్యవిద్య సంకల్పాన్ని తెలుపుతుంది. చంద్రవిద్య మీ ఆలోచనలను తెలుపుతు మీ ఆలోచనలు ఎలా ఉపయోగించుకుంటారో తెలుపుతుంది. ఈ మతం, ఈ విధంగా ఆలోచి జీవించగలిగేటటువంటి త్రికరణశుద్ధి కలిగినటువంటి వ్యక్తులు మనకి కావాలి.

## మంచైనా, చెడైనా ఎక్కడ త్రికరణశుద్ధి ఉంటే అక్కడ సక్సెస్ ఉంటుంది

చాలా మంది ఆశ్చర్యం ఏం పోతారు అంటే, ఋషులు. మంచివాళ్ళు ఏది తప్పు అని చెప్తున్నారో వాళ్ళు చా సుఖంగా ఉన్నారే, వాళ్ళు చాలా ఆనందంగా ఉన్నారే (తప్పు చేసే వాళ్ళు), మనం ఎందుకు ఆనందంగా లేము అ వాళ్ళకి త్రికరణశుద్ధి ఉంది. వాళ్ళొక మాట జెప్తారు, స్మగ్లర్స్. ఫలానా టైమ్‌కి మీకు అందజేస్తాం అని. ఇంక ప్రశ్నే లే వాళ్ళందరి ఆచరణా ఏం ఉంటుంది? ఆ వస్తువు అక్కడ అందజేసేంతవరకు, ఈ లోపల వచ్చేటటువంటి కష్టా ఇవన్నీ గూడ వాడే భరిస్తాడు. వాడు అంచేత నాకు కష్టంగా ఉంది, పోలీసులు వెంటబడుతున్నారు. పోలీసు కుక్క వెంటబడుతున్నాయి, నేను ఎలా నీకు అందిస్తాను? అంచేత అందించలేకపోయాను అన్న మాట వాడు అన్నా అనుకోండి, అలాంటిది సినిమాలో కూడ నేను చూడలేదు, ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోవటం. మనం మాత్రం వ గురువులకి జన్మజన్మల నుంచి ఇచ్చేటటువంటి మాట భలే అద్భుతంగా నిలబెట్టుకుంటాం. అంచేత ఏంటని? త్రికరణశుద్ధి లేకపోవటమే కారణం అంతే. సంకల్పం అయితే ఉంది, నిజమే చాలా గొప్పది. కాని కారణం ఏం చెప్తావ అంటే అమెరికావాడు ఇరాక్ మీద యుద్ధం జేశాడు కదా, అంచేత నేను ఇక్కడ ఈ పని చేయలేక పోయాను. వా ఆ సంబంధం తెలీదన్నమాట. అక్కడెక్కడో యుద్ధమయితే ఎందుకు చేయలేకపోయావంటే, యుద్ధం యొక్క టీ.వీ. షో చూడాలి కదా! లైవ్ టెలీకాస్ట్ యుద్ధాన్ని. మీరు ఏంటి ఇదంతా చెప్తారు? ఎందుకిది చెప్పాను అంటే త్రికరణశుద్ధి ఎక్క ఉంటే అక్కడ సక్సెస్ ఉంటుంది. స్మగ్లర్ కావచ్చు, గూండా కావచ్చు ఏదైనా కావచ్చు. అదీ మన మతం అది. త్రికరణశుద్ధిని చేయగలిగేటటువంటి మతాన్ని నేను పాటిస్తున్నాను అని చెప్పటమే ఆచమనం చేసుకోవటం. మూడ సార్లు ఆచమనం చేస్తాం, నీళ్ళు తీసుకుని. సరే, ఇదంతా ఎందుకు చెప్పాను? ఒకే ధర్మము. త్రికరణశుద్ధిగల ధర్మము సూర్యుడి యొక్క శక్తిని ఎలా ఉపయోగించుకోవాలి? చంద్రుడి యొక్క శక్తిని ఎలా ఉపయోగించుకోవాలి? అగ్ని యొక్క శక్తిని ఎలా ఉపయోగించుకోవాలి? అది ఒకే మతం.

## ప్రపంచమంతా ఒకే కుటుంబం లక్ష్యసాధనకు మహావీరుని ఆదర్శ ప్రవర్తన

ఇదంతా లేకుండా ఏంటి కావాలి వసుధైక కుటుంబకం. ఈ ప్రపంచమంతా గూడ ఒకే మానవజాతి యొక్క కుటుంబం. కుటుంబంలోనే యిప్పుడు మనస్పర్థలు. ఎంచేతంటే వేర్పాటు ధోరణులకి అలవాటు పడిపోయాం



మనం. అంచేత మనం ధైర్యం చేసి, వాళ్ళను మార్చటానికి ప్రయత్నం చేయకుండా, వాళ్ళకి అనుగుణ్యంగా మనం మారిపోతే, జైన్ ధర్మంలో మహావీరుడు గురించి ఒక కథ ఉంది. అది మనం గుర్తుంచుకుంటే కుటుంబంలో మన ఆచరణ ఎలా ఉండాలో అర్థమైపోతుంది మనకి. తీర్థంకరుడుగా మారుతాడు, చాలా గొప్ప వ్యక్తిగా. బుద్ధుడికి సమకాలీకుడు. బుద్ధుడు అంత గొప్పవాడు కూడ. వాళ్ళ వదిన మహావీరుడ్ని తన బిడ్డలాగే చూసుకునేది. చిన్నప్పట్నుంచి పెంచింది. ఇరవై, ఇరవై రెండేళ్ళు వచ్చాయి. "వదినా! నేను తపస్సు చేసుకోవటానికి వెళ్ళిపోతాను. నాకు ఇంట్లో ఉండాలని లేదు". "నువ్వు వెళ్ళిపోతే ఎలాగురా" అంది. అవుతే వెళ్ళనన్నాడు. మరి తర్వాత ఆ మాట ఎత్తలేదతను మహావీరుడు. ఒక సంవత్సరం అయింది, రెండు సంవత్సరాలు అయింది, మూడు సంవత్సరాలు అయింది. అసలు మహావీరుడు ఇంట్లో ఉన్నాడా, లేదా? అని ఆవిడకి అనుమానం రావటం మొదలెట్టింది. అంటే, ఒక పనిముట్టుని ఎలా ఉపయోగించుకుంటామో, అలా ఉపయోగించుకోవటానికి తగినట్టు మారిపోయాడు తప్ప, నువ్వు ఫలానా కూరలు తీసుకురా. ఏం మాట్లాడేవాడు కాదు. తీసుకొచ్చేవాడు. కూతుర్ని ఆడించు. ఆడించేవాడు. అన్న వచ్చి నేను ఏదో రాచకార్యం మీద బయటికి వెళ్తున్నాను గదా! ఈ financial aspects ఏదో నువ్వు చెయి. చెప్పింది చేసేవాడు. ఏ విధమైనటువంటి సణుగుడు, గొణుగుడు లేకుండా, అసలు ఎత్తి చూపించటమనే ప్రసక్తే లేదు. ఏం చెప్తే అది చేసేవాడతను. ఇష్టం ఉన్నా, లేకపోయినా. తినమంటే తినేవాడు. కాని అతను ఉన్నాడా అనే అనుమానమొచ్చే విధంగా ఉండేవాడు. ఈ ప్రవర్తన చూసి చివరికి అతని వదిన ఇంక నువ్వు తపస్సు చేసుకోవటానికి వెళ్ళిపో నాయినా అంటుంది. కుటుంబంలో ఇది గుర్తుంచుకోవాలి మనం.

## ప్రపంచంలోని అన్ని కుటుంబాల వాళ్ళు నావాళ్ళే అనే మానసికస్థితి తెచ్చుకోండి

ప్రపంచమంతా ఒకే కుటుంబము అనేటటువంటి భావన ఎలా వస్తుంది మనకి? ఇరాక్, అమెరికా దెబ్బలాడుకుంటూ ఉంటే మనం న్యూస్‌పేపర్‌లో చూసి ఊరుకుంటాం. టైమ్ వేస్ట్ చేసుకోవాలి అన్పించినప్పుడు, ఆఫీసులో పని చేయకూడదు అన్పించినప్పుడు అది చాలా డిస్కస్ చేస్తూ ఉంటాం. అప్పుడెవడో వచ్చాడనుకోండి, కష్టమరో ఎవడో. ఉండండి మేం చాలా డిస్కస్ చేసుకుంటున్నాం. ఎవడు రైటో అని డిస్కస్ చేసుకున్నాక మీ పని చేసి పెడతాం. దానికి ఉపయోగపడుతుంది. కాని ఖర్మం చాలక ఇరాన్‌లోనో ఎక్కడో మన కొడుకే డాక్టరుగా ఉన్నాడనుకోండి. అప్పుడు రియాక్షన్ ఎలా ఉంటుంది? యుద్ధం జరగాలని ఉంటుందా? ఎవడు రైటు, ఎవడు తప్పు అని ఉంటుందా? లేకపోతే అసలు యుద్ధం జరక్కుండా మనవాడు సుఖంగా వచ్చేస్తే బావుంటుందనిపిస్తుందా? ఆ మానసిక స్థితి. అర్థమైంది కదా! ప్రపంచంలో ఎక్కడ ఏ విధమైనటువంటి అడ్డదిడ్డమైనటువంటి పనులు జరుగుతూ ఉన్నా కూడా మనకే అలాంటి బాధ జరుగుతోందా అనేటటువంటి మానసికస్థితి డెవలప్ చేసుకోండి అని చెప్తున్నాను తప్ప, వాళ్ళు మన కుటుంబ సభ్యులు అని చెప్పి మనం వెళ్ళి నెత్తి మీద ఏం పడిపో అక్కర్లే. ఆ మానసిక స్థితి. ఎక్కడ ఏ విధమైనటువంటి గందరగోళం, లేకపోతే గురువులకి మన మీద ఎందుకు ఇంత గందరగోళం? వాళ్ళు హిమాలయాలలో కూర్చుని చాలా హాయిగా జీవించగలరు. మేం ఒకసారి చాలా పెద్ద ప్లాను వేశాం, ఋషుల్ని బుట్టలో వేసుకోవటానికి. ఏంటంటే వాళ్ళు ఆకులు, అలములు అదే కదా తింటారు. అంచేత ఒకసారి మనం ఆంధ్రప్రదేశ్, కాకివాయి తీసుకొచ్చి, మన ఇడ్లీలు, మన అట్లు కాస్త రుచి చూపిస్తే, ఇంక ఎక్కడికి వెళతార్లే వాళ్ళు, ఈ రుచికి ఇక్కడే ఉండిపోతార్లే అని ప్లాను వేశాం. కాని ఫండమెంటల్‌గా ఒకటి మర్చిపోయాం వాళ్ళు సంకల్ప సిద్ధులు అని. ఇడ్లీ అదీ కావాలనుకుంటే వాళ్ళకి అక్కడే వస్తాయి. ఇంతకంటే వేడిగా, బాగా ఘుమఘుమలాడుతూ, అంటే ఏ విధంగా మనం వాళ్ళని బుట్టలో వేయలేము. ఇది ఎందుకు చెప్తున్నానో చెప్పాను గదా, ఆ మానసిక స్థితి కావాలి అంతే. ప్రేమ, love for all ఎక్కడ ఏమి జరుగుతూ ఉన్నా, ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని కుటుంబాల వాళ్ళు, అందరు వ్యక్తులూ గూడ నావాళ్ళే. నేనే, ఋషులవుతే, నా వాళ్ళే అని కూడ అనరు వాళ్ళు. ఇదంతా గూడ నా యొక్క ఎక్స్‌ప్రెషనే. ఇది త్రికరణశుద్ధిగా, మళ్ళా మనం ఏ మతానికి చెందిన వాళ్ళమో మర్చిపోకండి. త్రికరణశుద్ధిగా ఆచరించటానికి మనం ప్రయత్నిస్తే, రెండవస్థితి ఎక్కడికొచ్చాం, విశ్వమంతా ఒకటే. వసుధైక కుటుంబకమ్.

## ఆహారం చాదస్తాలు మానుకోండి - ఏ మానసికస్థితిలో తింటున్నారనేది ముఖ్యం

మొదటిది ధర్మం గురించి మాట్లాడుకున్నాం. ఒకే ధర్మము. రెండోది ఏంటి ఒకే జీవిత విధానము, ఒకే కుటుంబము. కాని ఏం తింటారు అంటే మళ్ళా ఒకేలా తినక్కర్లేదు. అక్కడ వాళ్ళకి ఏది లభిస్తుందో అది తింటారు.

ఈ తిండి మీద unnecessary stress పెంచుకుని గందరగోళం పడకండి. ఇది తింటే మంచిదా, అది తినకపో మంచిదా? ఒక వ్యక్తి గుంటూరులో నా మీద చాలా జాలిపడిపోయాడు. వాడు ఎంత జాలిగా నన్ను చూశాడో, మూడే అయింది ఆ సంఘటన జరిగి. కాని ఇప్పటికి ఆయన కళ్ళు చూస్తే నాకెంత బాధ వేస్తుందో? అంత జాలిపడిపోయా ఆయన. నేను చేసిన తప్పు ఏంటీ అంటే ఆయన దుకాణానికి వెళ్ళాను, కొంచెం 5 వెల్లుల్లిపాయలు ఇమ్మన్నాను. మీ వెల్లుల్లిపాయలు తింటారా అన్నాడు. అని ఎలా చూశాడో వాడు. అంతే ఇంక కొంపలంటుకుపోయాయి, ప్రమాద అయిపోయింది. ఎంత బాధ అంటే వెల్లుల్లి తిన్న వాడు యోగి కాదు, వాడు సాధకుడూ కాదు, ఏదీ కాదు. మేం మానే 20 సంవత్సరాలు అయింది అన్నాడు. నేను అడుగుదామనుకున్నా, 20 సంవత్సరాలు నువ్వు వెల్లుల్లి మానేశావ్ కద ఏ భగవంతుడు నీకు దర్శనమిచ్చాడు అని. అడగలేదు, వాడి జాలికన్నులు చూసి, నామీద నాకే జాలివేసింది. ఎందుక చెప్తున్నానూ అంటే ఈ ఆహారం చాదస్తాలు మానుకోండి. ఆహారం కాదు, ఏ మానసిక స్థితిలో మీరు తింటున్నారో అ చాలా ఇంపార్టెంట్ అని మనం చాలా సార్లు చెప్తాం కదా! గురువుల చరిత్రలు మిమ్మల్ని ఎందుకు చదవమంటున్నాన అంటే గురువులు చేసిన మ్యాజిక్కు అర్థం చేసుకోమని కాదు. కుళ్ళిపోయిన కుక్క మాంసం కూడ గురువు చేస్తే తిం మహాప్రసాదంగా మారుతుంది. ఎవరి జీవితంలో జరిగిందది? చాలా ఋషుల చరిత్రలో వస్తుందది. గురువుల్ని టె చేయటానికి మాంసం వండించి మూతపెట్టి అనేక మంది రాజులు, తీసుకొస్తారు ఆ గురువు దగ్గరికి. అ పువ్వులుగానో, స్వీట్సుగానో మారిపోతాయి. అంటే అర్థం ఏంటి అని. అది స్వీట్స్‌గా మారిపోయింది అనా? మారింద లేదో నాకు తెలీదు కాని, మీ మానసిక స్థితి అలావుండాలి. అంతా గూడ ఆ భగవంతుని ప్రసాదమే అని ఎప్పుడైతే మీర అనుకుంటారో, ప్రతీది తినే యోగ్యమే. తినకూడదు, తినేది అది మీ మానసిక స్థితి బట్టి మన బుర్రలోకి ఎక్కుతోంది తప్ప, అ మానసిక స్థితి కొంచెం మార్చుకోండి.

## ఆహారనియమాల యొక్క కామన్‌సెన్స్ అర్థం చేసుకోండి

మరి ఇంక అక్కడ ఏం చేసుకోవాలి మీరు? కొన్ని పదార్థాలు కొందరికి పడవ్, శారీరకంగా ఎంత మంచిదైనా నాకు తెలిసి చాలామంది పేరెంట్స్, ముఖ్యంగా ఫారిన్‌లో, వాళ్ళ పిల్లలు పాలు తాగలేరు. పాలతో చేసిన ఏదైనా వస్తువ దగ్గరకొచ్చి వాడు వాసన చూస్తే ఎలర్జీ. వళ్ళంతా దద్దుర్లు ఎక్కుతాయి. వాడ్ని పాలు తాగమంటే సాత్విక ఆహారం అని మజ్జిగ తాగు, SSYలో చెప్పారు. మజ్జిగ తాగితే చాలా మంచిదని అంటే చస్తాడు వాడు ఎలర్జీతో. అలాంటి food మానెయ్యండి. మీరు చూసుకోండి మీకు ఏది ఎలర్జీయో మీకు ఏది పడదో, అంతే రూలు. ఈ రూలు ప్రతీ దానికి వర్తింప జేసుకోండి, ఇంక డ్రస్సుకి కాని, దానికి కాని, దీనికి కాని. అలా జాలిగా మాత్రం చూడకండి. నాకు బాధేస్తుంది. ఇప్పటిక ఆ కళ్ళు.. ఎదుటి వాళ్ళని చూడకండి. వాళ్ళ చేతకూడా చూపించజేసుకోకండి. Food has nothing to do with what you are. తైతరీయోపనిషత్తులో అనేక సంఘటనలు దీన్ని prove చేయటానికి వస్తాయి. అలా అని చెప్పి ఆహార నియమాలు పెట్టుకోవాలా, పెట్టుకోవద్దా? పెట్టుకోండి. దేనికి పెట్టుకోమంటున్నా ఆహార నియమాలు? రుచిని conquer చేసుకోవటానికి. రుచికి మీరు బానిస కాకూడదు. రుచిగా ఉందికదా అని చెప్పి ఒక నాలుగు ముద్దలు ఎక్కువ తినేసి, రుచిగా లేదు కదా అని చెప్పి ముట్టుకోకుండా, అది చెయ్యొద్దు అని చెప్తున్నారు తప్ప ఆహార నియమాలు పెట్టుకోవటానికి, అంచేత ఆహార నియమాల్లో దేన్ని మానెయ్యమంటారు అంటే, ఏ వస్తువు మీద మీకు ప్రాణమో, దాన్ని చూచేసరికల్లా దాన్ని తినకుండా మీరు ఉండలేరో, అలాంటి వాటిని వదిలేయమన్నారు కాశీలోనే ఎక్కడో. కానీ నాలాంటి వాడు ఏం జేస్తాడు, మొన్ననే నేను ఒక సంవత్సరం క్రిందట నిర్ణయించుకున్నా. కాశీకి వెళ్ళలేదు కాని మానసిక స్థితిలో కాశీకి వెళ్ళిపోయి, కాకరకాయ వదిలేశాన్నేను. ఎంచేతంటే నన్ను చావగొట్టేస్తున్నారు అందరూ నన్ను కాకరకాయిపెట్టి. అంచేత, ఆహార నియమాల యొక్క కామన్‌సెన్స్ మీరు అర్థం జేసుకుంటే పెద్ద కష్టం ఏం కాదు రాబోయే రోజుల్లో జీవించటం. కామన్‌సెన్సు పోయి, గందరగోళం పడుతున్నాం. అందుకే గురువుగారు ఎప్పుడూగూడ సమర్థుధారీ అనే వారు. కామన్‌సెన్స్ ఉంటే అంతా మామూలుగానే మనం నిర్ణయించేసుకోవచ్చు. ఎవర్నీ అడగక్కర్లేదు, ఏం తినాలి, ఏం తినకూడదు అని, ఏది తిన్నా అభ్యంతరం లే. అది కూడ గుర్తుంచుకోండి.

## రేపు కీ బోర్డులు మారి భాష ఒకటయ్యే రోజు రావచ్చుకదా!

ఈ వసుధైక కుటుంబకం అనేటటువంటి భావన వచ్చిన తర్వాత ఒకే భాష రావాలి. ఆ ఒకే భాష రావటానికి కొంచెం టైమ్ పడుతుందది. మనం ఇమ్మీడియట్‌గా దాని గురించి ఏ విధమైనటువంటి కన్‌స్ట్రక్టివ్ స్టెప్స్ మనం తీసుకోలేం కాని, ఈ కంప్యూటరు, ఈ కంప్యూటర్ టెర్మినాలజి ఇవంతా వచ్చేసరికల్లా ఏమవుతుందీ అంటే ఇంగ్లీషు అక్షరాలే పెడతాం



అక్కడ తెలుగు టైపవుతుంది. కంప్యూటర్‌లో మీరు చూసుంటారు. ఇదే కీ బోర్డు వాడతాం. కాని ఆ కీ బోర్డు తెలుగులో కూడా ప్రింటయిపోతూ ఉంటుంది. అంచేత key board ఒకటే, భాషలు వేరవుతాయి. రేపు key board లు మారి భాష ఒకటయిపోయే రోజు కూడ కంప్యూటర్‌లో రావొచ్చుగదా! అంచేత అది ఎప్పుడొస్తుందో, ఎలా వస్తుందో మనం ఆలోచించక్కర్లేదు కాని, భాషకి ఏదవుతే ప్రాణమో, భావము ఆ భావాన్ని మాత్రము universalగా మనం ప్రజలకి చెప్పటానికి ప్రయత్నం చేద్దాం.

## బాధ్యత ఉంటే అన్ని పనులు జరిగిపోతాయి

ఈ ప్రయత్నం చేస్తూ, ఈ ఋషి ప్రణాళికా అవతరణ కూటమిలో వ్యక్తులుగా మనం చేయవలసినటువంటి బాధ్యత ఏంటీ అంటే, పదం చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి బాధ్యత. తండ్రి కుటుంబానికి బాధ్యత వహిస్తాడు. కొడుకొచ్చి ఫీజు కట్టాలి, కూతురికి పెళ్ళి చెయ్యాలి, అమ్మ వచ్చి నాయనా నాకు ఆయాసంగా ఉంది, దగ్గుగా ఉంది, డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళు అంటుంది. ఇవన్నీ వాడు చేస్తాడు. డబ్బుందా, లేదా? అది వేరే విషయం. ఎక్కడ్నుంచో, ఏదో అవస్థపడి అవి జరిగిపోతూ ఉంటున్నాయి కదా! ఎందుకు జరిగిపోతున్నాయి ఇవంతా? బాధ్యత ఉంది కనక. బాధ్యత లేదు, అసలు మా వాళ్ళకి మాత్రం నేనెందుకు పెట్టాలి? ఎన్నాళ్ళు పెట్టాలి. బాధ్యత లేకపోతే వచ్చే ఆలోచనలు ఇలా ఉంటాయి.

## అవతార పురుషులవలె స్వయంగా బాధ్యత స్వీకరించి ప్రయత్నించండి

కాని బాధ్యతలు రెండు రకాలుగా వస్తాయి. ఇప్పుడు నాకు కెమిస్ట్రీ లెక్చరర్‌గా బాధ్యత ఉంది. కాని ఆ బాధ్యత స్వీకరించింది కాదు. నా మీద తోపబడింది. ఈ కెమిస్ట్రీ లెక్చరరే రేపు ఏదో బ్యాంకు పరీక్ష వ్రాసి, బ్యాంకులో ఆఫీసరుగా వెళ్తే అప్పుడు నాకు వేరే బాధ్యతలుంటాయి - డిగ్రీ ఇదే అయినా. ఇదేమీ కాదు. నేను ట్యుటోరియల్ కాలేజ పెట్టుకున్నాను, టెన్త్ క్లాస్ వాళ్ళకి చెబ్దామని, అదే నా బాధ్యత. అంచేత ఒక రకమైనటువంటి బాధ్యతలు ఎక్కడ్నుంచి వస్తాయి అంటే సమాజమో, ప్రకృతో, అవసరాలో మన నెత్తి మీద పడేస్తాయి. ఆ బాధ్యత కూడ మనం సక్రమంగా నిర్వర్తించుకోగలగాలి. 90% కూడ ఎవడూ చేస్తున్నాడు అనుకోను. 50% మన ఆఫీషియల్ బాధ్యత నెరవేరుస్తే చాలా గొప్పవాళ్ళం అనుకుంటాం. అది 100% నెరవేరుస్తూ, కుటుంబంలో కాని, సమాజంలోకాని, వ్యక్తిగతంగా కాని మనకి ఏ విధమైనటువంటి బాధ్యతలు ఉన్నాయో, ఆ బాధ్యతలను నిర్వర్తిస్తూ, కృష్ణుడు అవతారపురుషుడు అని ఎందుకన్నాం? ప్రపంచంలో అధర్మం ప్రబలి పోయింది. ఈ అధర్మాన్ని నిర్మూలించాలి. మళ్ళీ ధర్మస్థాపన చెయ్యాలి అనే బాధ్యత తను తీసుకున్నాడు గనక. ఎవడూ ఇవ్వలేదతనికి. తనంతటతానే ఈ బాధ్యతలు తీసుకుని జీవితాంతం దాని కోసం పోరాడాడు. సక్సెస్ అయ్యాడో లేదో తెలుస్తూనే ఉన్నది కదా! అట్టర్ ఫ్లాప్. ఏమయింది మహాభారత యుద్ధం తర్వాత కలియుగం వచ్చింది. అంచేత కృష్ణుణ్ని నేను తిట్టటం లేదక్కడ. అయినప్పటికి కృష్ణుడ్ని అవతారము అని ఎందుకంటున్నాము, జగద్గురువు అని ఎందుకంటున్నాము అంటే ఎవ్వరూ బాధ్యత యివ్వకపోయినా, ఈ బాధ్యత నాది అనుకున్నాడు. దానికి కష్టపడ్డాడు. షిర్డీసాయికి ఎవడు చెప్పాడు బాధ్యత? నువ్వెళ్ళి ఫలానా వాళ్ళ రోగాలు నయం చేసి, వాళ్ళకి సేవచేసి, ఇది చేసి, ఆయనకున్నటువంటి శక్తితో ఆయన సుఖంగానే జీవించగలడు. అందులో డౌటేం లేదు కదా! శ్రీరామశర్మ ఆచార్య గురువుగారు కూడ చెప్పుకుంటే పోతుంది అని చెప్తాడు, రెండు మనసుల మధ్య మల్లయుద్ధం అని. ఆయనకి ఒకసారి బాబా అయిపోదాం అన్పించింది. హాయిగా జీవించవచ్చు కదా! ఈ చమత్కారాలు అవీ నేనూ చేసేసి. సరే, ఆ భావనకి ఆయన లొంగలేదు.

## లక్ష్యసాధనకు ఏయే మినిస్టర్లు కాదల్చుకున్నారో నిర్ణయించుకోండి

అందుచేత ఏమిటి ఇక్కడ మనం చేయదల్చుకున్నది? ప్రపంచంలో ఒకే ధర్మము, సరిహద్దులు లేనటువంటి సాంఘికమైనటువంటి కుటుంబ వ్యవస్థ, అంటే విశాల ప్రపంచమంతా గూడ ఒకే కుటుంబము. వీసాలు, జాగ్రాఫికల్ ఎల్లలు లేకుండా, ఇదంతా లేకుండా ఒకే భావము ఎక్స్‌ప్రెస్ చేయగలిగేటటువంటి స్థితి తీసుకు రావటానికి మనంతట మనమే మినిస్టర్స్‌మి అయిపోయి, ఎడ్యుకేషన్ మినిస్టరు, కల్చరల్ మినిస్టర్, హెల్త్ మినిస్టరు, ఇదంతా అయిపోయి మనం, ఆ బాధ్యత మనం స్వీకరించుకుంటూ, మరి మినిస్టరు ఒక్కడూ ఏం చేయలేడు కదా! వాడికి అసిస్టెంట్స్ కావాలి. ఇందులో వాళ్ళు ఒక్కొక్కళ్ళూ, ఒక్కొక్కళ్ళకు హెల్ప్ చేసుకుంటూ ఆలోచించుకోవటానికి కొన్ని మినిస్టర్లు, పోర్ట్‌ఫోలియోలు తయారు జేశాం. జాగ్రత్తగా మీరు విని ఇందులో మీరు ఏం కార్యక్రమాన్ని ఎలా చేస్తారు అన్నది మీరు నిర్ణయించుకోండి. ఉగాది (28-3-98) నుంచి తొమ్మిది రోజులు సాధనా శిబిరంలో దీనికి కావలసినటువంటి పూర్తి ప్రణాళిక అందజేయబడుతుంది.

## మానవుని బాధ్యతలను, చరమ లక్ష్యాన్ని తెలియజేసే ఆస్ట్రాలజి

ఎందుకు అస్ట్రాలజీ చాలా ప్రముఖమైనటుపాత్ర వహిస్తుంది అంటే, మనం భూమి మీద జీవిస్తున్నాం. చాలా అహంకారాలు ఉన్నాయి మనకి. కాని భూమి గ్రహాన్ని సూర్యమండలంతో పోల్చిచూస్తే భూమికి విలువలేదు. భూమి అసలు as a planet మనం చూసుకుంటే భారతదేశం ఎంతుంది? భారతదేశంలో గుంటూరు ఎంతుంది? గుంటూరులో వేణుగోపాలనగర్ ఎంతుంది? ఆ వేణుగోపాల్ నగర్‌లో ఈ ఇల్లు ఎంత?

అయినా కూడ భూమి నుండి అటు లక్షల కాంతిసంవత్సరాల దూరము, ఇటు లక్షల కాంతిసంవత్సరాల దూరంలో ఉన్న ఈ విశాల విశ్వంలో మానవుడు లాంటి చేతనత్వము కలిగినటువంటి చేతనత్వము మనకి కనిపించటం లేదు. Another man మనకి ఎక్కడా కనిపించటం లేదు. మానవాతీత స్థితిల్లో ఉన్నటువంటి వ్యక్తులు ఉన్నారంటాం. లేకపోతే క్రిమికీటకాదులు, జంతువులున్నాయంటాం తప్ప, మనిషిలాగ ఆలోచించుకోగలిగి అవసరమైతే రాక్షసుడుగాను, అవసరమైతే దేవతలుగాను మారిపోయేటటువంటి, అంటే డబుల్ రోల్ ప్లే చెయ్యగలడన్న మాట మనిషి, అలాంటి చేతనత్వము మనకెక్కడా కన్పించదు. ఆ చేతనత్వము ఎందుకు వచ్చింది? ఆ చేతనత్వము యొక్క బాధ్యతలు ఏమిటి అని చెప్పేదే జ్యోతిషశాస్త్రము. అంతే తప్ప కూతురికి పెళ్ళవుతుందా, అవదా? లేకపోతే ఫలానా మా డైరెక్టరు చచ్చిపోతే, వాడి స్థానంలో నేను డైరెక్టరు ఎప్పుడవుతాను? అనేటటువంటి ప్రశ్నలకు జవాబు చెప్పటానికి మాత్రం అస్ట్రాలజీ లేదు.

అంచేత ఈ అస్ట్రాలజీ యొక్క శక్తిధారలు, ఆ శక్తిధారలతో మానవుడు ఎలా నిర్మించబడ్డాడు? ఆ విధంగా నిర్మించబడ్డటువంటి మానవుడు యొక్క చరమ లక్ష్యము, వాడు ఎంతవరకు ఎదగగలడు అనేటటువంటిది ఆ ministryలో చెప్పాలి. అంటే ఈ మినిస్ట్రీలో పాలుపంచుకొనే వాళ్ళు ఇది గమనించుకొని, అస్ట్రాలజిని అధ్యయనం చేయాలి, ఇప్పుడు దాని మీద ఉన్నటువంటి పిచ్చి పిచ్చి భావాలు దూరం చెయ్యాలి. దూరం చేశాక అస్ట్రాలజీని ఈ దృష్టికోణంతో మనము ప్రజలకు అందించాలి. ఈ అందించటానికి మీకు టైము ఎంత ఉంది అంటే ఈ డిశంబరు (1998) లోపల. ఈ డిశంబరు లోపల ఇది అయిపోవాలి. దీనికి సంబంధించినటువంటి పుస్తకాలు కాని, టీచర్స్ కాని మనం తయారుజేసేస్తే, కనీసం ఓ 20, 30 మంది టీచర్స్‌ని తయారు చేస్తే, ఇంక వాళ్ళను ప్రపంచం మీదకు వదలాలి.

## 1911 నుంచి ఈ దిశలో జరుగుతున్న ప్రయత్నాలు

ఈ అస్ట్రలాజికల్ కాన్సెప్ట్స్‌పై ఇ.కె. గారు పాపం చాలా ట్రై చేశారు. చివరకి నాకు ఎలా తెలిసింది అంటే, మీరు ఈ రాశి వాళ్ళు కనక ఈ తప్పులు చెయ్యాల్సిందే, అంతకు మించి మీకు గతేంటి అనేటటువంటి అద్భుతమైనటువంటి సెల్ఫ్ సరండర్, ఆ శక్తిధారలకి లొంగిపోవటం అలవాటయింది తప్ప, దాన్ని ఇ.కె. గారు ఏ ఉద్దేశ్యంతో చెప్పారు? (అనేది పట్టించుకోం.) నువ్వు అలాగే మాట్లాడాలి, ఎంచేత నువ్వు జెమినీవి కనక. నువ్వు ఇతరుల్ని మోసం చెయ్యాలి, ఎంచేతంటే నువ్వు వృశ్చికరాశి వాడివి కనక. నువ్వు ఇటుక పెట్టి కొట్టినట్టు మాట్లాడాలి ఎంచేతంటే నువ్వు మేషరాశి వాడివి కనక. ఇది మనం నేర్చుకున్నటువంటి అస్ట్రాలజీ ఇ.కె. గారి దగ్గర. ఆయన ఎందుకు చెప్పారో? (అర్థం చేసుకోం). Spiritual Astrology వరకు వెళ్ళిపోయాడాయన. ఇదంతా అస్ట్రాలజీలో జాగ్రత్తగా ఆలోచించుకోండి.

జరిగినటువంటి తప్పులు ఎందుకు స్పష్టంగా చెప్తున్నాను అంటే, ఈ ప్రయత్నాలు మొదటిసారి జరగలేదు. 1911 నుంచి జరుగుతున్నాయి. Alies A. Beiley ద్వారా జ్వాలాకుల్ మహర్షి ట్రై చేశాడు. రకరకాలుగ ట్రై చేశారు. శ్రీరామశర్మ ఆచార్య మాత్రము యంత్రాలను కూడ పెట్టేశాడు. ఒక రోజు అర్థరాత్రి 12 గంటలకి, నాకు కరెక్ట్‌గా డేట్



గుర్తుకు రావటంలేదు కాని, 1979 లేదా 80లో అనుకుంటా, పిలిచి అన్నీ పగలగొట్టేయ్యమన్నాడు. ఆ పగలగొట్టిన తర్వాత రష్యాలో జనం ఎక్కువగా లేని చోట విశాల ప్రాంతానికి వ్యాపించి ఒక పెద్ద భూకంపం వచ్చింది. అప్పటికి 70,000 మంది వరకు చచ్చిపోయారు. కాని అది జన సమూహం ఉన్న చోట వచ్చి ఉంటే దేశానికి దేశమే ఎగిరిపోయి ఉండేది. అంటే అస్ట్రలాజికల్ నాలెడ్జి కరెక్ట్‌గా నేర్చుకుని ఉంటే అసలా భూకంపం రాకుండా ఆపెయ్యొచ్చు. శక్తిధారలే కదా!

శని స్తోత్రంలో రోహిణీ నక్షత్రంలో కనక శని ప్రవేశిస్తే భారతదేశంలో 12 సంవత్సరాలు కరువు కాటకాలు ఏర్పడతాయి అని జ్యోతిష శాస్త్రవేత్తలు చెప్తే ఈయన (దశరథుడు) రథం వేసుకుని వెళ్ళి పోయాడు అక్కడకి. రోహిణీ నక్షత్రానికి ఎదురుగుండా నిలబెట్టాడు రథాన్ని. శని వస్తున్నాడు. అందులో ప్రవేశించటానికి. తంటాననాడు. నేను రాజుగా ఉన్నంత వరకు నువ్వు రోహిణీ నక్షత్రంలోకి ప్రవేశించటానికి వీల్లేదు. మరయితే ఏం చెయ్యమంటారు స్వామి? శని గార్ని భయపెట్టగలిగేటటువంటి శని దశరథుడు. అంతేగా! అందరూ శనిని చూసి భయపడితే, ఆయన శనినే భయపెట్టాడు.

ఆ తర్వాత యిప్పటి వరకు శని రోహిణీ నక్షత్ర ప్రవేశం చేయలేదు. అయినా కరువు కాటకాలు మనం తెప్పించుకోగలిగాం. ఎంచేతంటే మనం ప్రవేశించేశాం. శనిగాళ్ళం కావలసినంత మంది ఉన్నాం గదా! మాయా బజార్ డైలాగ్ నాకు ఎప్పుడూ గుర్తొస్తూ ఉంటుంది. 'పది శని గ్రహాలకు పెట్టు శకుని మామ ఇక్కడుండగా శని ఏ గ్రహంలో ఉంటే మనకేం' అన్న పరిస్థితులు మనం తీసుకొస్తున్నాం మనం.

అంచేత ఆ అస్ట్రాలజీని కరెక్ట్ భావనతో అర్థం చేసుకుని ఈ రెండు సంవత్సరాలలో అందజేయటానికి ట్రై చేయండి. ఇది నేర్చుకోవటానికి మీరు బయటికెక్కడికి వెళ్ళక్కర్లేదు. క్లాసులు అటెండ్ అయిన వాళ్ళ నోట్సు తీసుకుని, నోట్సు వ్రాసుకుంటున్న వాళ్ళ as it isగా నోట్సు ఉంచుకుని దాన్ని మీరు చదువుకుని, మీ ప్రక్కన ఉన్న వాళ్ళకి చెప్పేస్తూ ఉంటే సరిపోతుంది.

కచ-దేవయాని కథలో, దేవయానము అంటే మంచి మార్గంలో వెళ్ళటం. ఆ మంచి మార్గంలో వెళ్ళటం అనేది ఈనాడు ఎవరి చేతిలో ఉంటోంది, స్వార్థపరుల చేతిలో ఉంటోంది. ఆ స్వార్థపరుల చేతిలోంచి బృహస్పతి యొక్క కొడుకు కచుడు దాన్ని వేరుగా బయటకి తీసుకొచ్చి ఆ మృతసంజీవినీ విద్యను ప్రపంచానికి అందిస్తాడు. ఈ యాంగిల్లో అస్ట్రాలజీ వెళ్ళాలి అందుకు చెప్తున్నాను ఈ స్టోరీలు. This was what the Indian heritage మనకి. ఆ భారతీయ సంస్కృతి అక్కడ గొప్పగా ఉండేది. జ్యోతిష శాస్త్రము అంటే వేదాలకి కన్ను అని.

## ఈ జ్ఞానాన్ని అందిస్తే తప్ప విశ్వమానవుణ్ణి తయారు చేయలేం

కాని వాటన్నిటి ముందు మనకి స్టాటిస్టికల్ డేటా కావాలి. ఇది లేకుండా మీరు అవంతా నేర్చుకుంటామంటే కుదరదు. (ఉదాహరణకి) ముందు Atom తెలియాలి, atomic structure తెలియాలి. దాంట్లో ఉండేటటువంటి variety of concepts తెలియాలి. అప్పుడు కదా atomic energy రిలీజ్ అయ్యేది. అంటే 1803లో మొట్టమొదటిసారి atom ఉంది తెలుసుకుంటే 1911లో గాని atomic energy రిలీజ్ కాలే. అంటే వంద సంవత్సరాల టైమ్ పట్టింది. ఏంటి, రాత్రింపగళ్ళు దాని గురించి చర్చించి, ఆలోచించే సమూహం పనిచేస్తే, సమూహం. ఒకరూ ఇద్దరూ కాదు. అలాగే ఈ అస్ట్రాలజీ మీద అలాంటి సమూహాన్ని మనం తయారుజేసుకోవాలి. ఈ విధంగా ఆలోచించుకొంటూ ముందు మన దగ్గర ఉన్న ట్రెడిషనల్ డేటా అంతా మీరు సెపరేట్ హెడింగ్స్‌లో అందించాలి. వాళ్ళు చదువుకుంటార్లే మనకేంటి అంటే, ఇంత తెలిసి మనం లైన్‌లో పెట్టలేకపోతే ఇంక వాళ్ళేం చేస్తారు పాపం. అంచేత అది మన బాధ్యతే. ఎంత చేస్తాం? పడిపోయేంత వరకూ చేస్తాం. ఇప్పుడు మాత్రం ఇంక నిద్రపోకండి. అస్ట్రాలజీలో ఈ కాన్సెప్ట్స్ నిరంతరం ఈ రెండేళ్ళల్లో మనం మనుషులకి అందజేయాలి. మనం ఒకటి గుర్తుంచుకుందాం, మనం ఎందుకు ఇది చేస్తున్నాము అంటే మనం ఏదో చేసుకుని,మన కోసం కాదు. This Astrological knowledge must be a part of the world humanity. వరల్డ్ సిటిజన్‌కి ఇది ఉండాలి. ఈ basis లేండే, he cann't become a world citizen. I am a part of the entire galaxy అంటూ ఉంటే after all, world ఎంత? పృథ్వీయే కాదు, we are thinking about the galaxies. ఆ ఊపు తీసుకురావాలి.

Ministry of

## EXTERNALISATION OF HEIRARCHY

## సూక్ష్మజగత్తులో వ్యవహరిస్తున్న విశ్వపరిపాలనా కూటమి బాహ్యా అభివ్యక్తీకరణ

### భూమిని పరిపాలించే నలుగురు కుమారులు

Externalisation of Heirarchy అంటే ఈ భూమి ఎప్పుడూ గూడ అనేదిమంది మహాత్ములచేత పాలింపబడుతుంది. వాళ్ళల్లో ముఖ్యంగా నలుగురు కుమారులు అని మనం చెప్పుకుంటూ ఉంటాం. సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతులు. వీళ్ళని The eternal youth అని ఎందుకంటామంటే ఈ ప్రపంచమంతా కొన్ని కోట్ల కోట్ల కోట్ల సంవత్సరాలు తిరిగిపోయినా వాళ్ళ ఏజ్ సిక్స్‌టీన్‌లోనే ఉంటుంది. *But still they are* immortal. మన దృష్టిలో వాళ్ళు mortal కాని. వాళ్ళు రూల్ చేస్తారు ఈ earthని. అక్కడ్నుంచి ఆ టైమ్ డివిజన్ క్రిందికి దిగుతూ దిగుతూ దిగుతూ, జంబూద్వీపే, భరతఖండే, భరతవర్షే, మేరోః దక్షిణ దిగ్భాగే... ఈ కాలం యొక్క డివిజన్‌లో గత 5,000 సంవత్సరాల బట్టీ వాళ్ళ ఉనికిని మనం మర్చిపోయాం. We have become blind. కాని ఆ పరిపాలించేవాడు Blind అవడు కదా! He knows what to do and what not to do.

### జులై 4, 1998 నుంచి ఋషుల్ని సజీవంగా చూడగలిగే పరిస్థితులు

ఏలాగు మనకు. ఒక గవర్నమెంట్ ఉంది, అది మనల్ని రూల్ చేస్తోంది అన్నట్లే, ఎక్కడో సుదూరంగా హిమాలయాల్లో సెంటర్ పెట్టుకుని, ఆ సెంటర్‌కి ఎక్కడో మళ్ళా ఓ సెంటర్ ఉండి, అంచేత హిమాలయాలకి అంత విలువ, ఇప్పటికి కూడ గురువులు, వాళ్ళందరికి గూడ వాళ్ళకొచ్చేటటువంటి ప్రేరణ కాని, వాళ్ళకొచ్చేటటువంటి దిశానిర్దేశక సూత్రాలు కాని ఇవంతా గూడ హిమాలయాల నుంచే వస్తున్నాయి. అంచేత హిమాలయాలో ఉన్న ఆ మనువు, ఈ విభిన్న మహాపురుషులు, నారదుడు (Ministry of Information & broadcasting అన్నమాట నారదుడు) మొదలైన.ఆ ఋషుల యొక్క ఆదర్శాలు, ఆ ఋషుల్ని మళ్ళా మనం సజీవంగా చూడగలిగేటటువంటి పరిస్థితులు ఈ 98 జూలై 4 నుంచి వస్తాయి అని ఎప్పుడో (ఎప్పుడిదో) ప్రిడిక్షను అది. గత 16 యేళ్ళగా మాట్లాడుకుంటూనే ఉన్నాం. వచ్చేస్తోంది జూలై 4, 1998. దానికి మనం ఏం ప్రిపరేషన్ (చేయటం) లేదు. అంటే మనకి ఋషుల్ని చూడటానికి అంత ఆతృత? వాడెవడో **Externalisation of Heirarchy,** మనకెందుకు? అంచేత పట్టించుకోవటం లేదు.

### అసలు అధ్యక్షుడు, ఆయన యొక్క ఏడు కేంద్రాలు భూమి మీదకి దిగబోతున్నాయి

అందరం ఇలాగే ఉన్నాం. ఉంటే ఉన్నాంలే కాని, ఇప్పుడైనా కనీసం, ఈ రెండు మూడు నెలలు ముందయినా, ఒక మినిస్టరు వస్తున్నాడంటే చూశారా, గబగబ గబా వాళ్ళు రోడ్డుకి రెండు వైపులా *DTT* ఏదో పోస్తారు. అప్పటికప్పుడు క్లీన్ చేసి పారేస్తారు. కనీసం అదయినా చేద్దాం. అది చేయటానికి ఏ విధమైనటువంటి భావాలు, ఏ విధమైనటువంటి ఓరియంటేషను ఉండాలో, దీని గురించి కొంచెం ఫాస్ట్‌గా వర్క్ చేయాలి. అర్థమైంది కదా externalisation of heirarchy అంటే ఏంటో? ఆ ఋషులు, ఎవరైతే మన జీవితాలను శాసిస్తున్నారో నిజంగా, The real Governors. ఈ గవర్నరు, ఈ ప్రెసిడెంటు కాదు. అసలు అధ్యక్షుడు, ఆ అధ్యక్షుడు, ఆ అధ్యక్షుడు యొక్క ఏడు కేంద్రాలు భూమి మీదకి దిగబోతున్నాయి. అవి వ్యక్తీకరింపబడాలి అంటే, అవి మనకి అర్థం అవ్వాలి అంటే వాళ్ళతో మనం లింక్ పెట్టుకోవాలి. వాళ్ళతో మనం సంభాషణ చేయగలగాలి. ఆ సంభాషణ చేయగలగటానికి కావలసినటువంటి బ్యాక్‌గ్రౌండ్ ఈ వింగ్‌లో చెప్పబడుతుంది.

ఏడుగురు ఋషులు భూమి మీదకి రావటానికి బాగా తపిస్తున్నారు పాపం. వాళ్ళు రావటానికి తగిన పరిస్థితులు, వాళ్ళు ఏం చెయ్యాలనుకుంటున్నారు, ఎవరు ఎక్కడ దిగాలనుకుంటున్నారు, ఆ దిగటానికి వాళ్ళు ఏ విధమైనటువంటి కార్యక్రమాలు వేసుకుని ఉన్నారో మనం ఆలోచించాలి.



Ministry of

## FINANCE

## ఆర్థిక శాస్త్రము

### సర్టిఫికెట్‌కి తగిన చదువు లేకపోవటమే నిరుద్యోగానికి కారణం

చాలా మంది మాకు చదువుకి తగిన ఉద్యోగం రాలేదని చెప్తూ ఉంటారు. ఎందుకు రాలేదు అంటే మీరు చదువుకున్న చదువుకి తగినంత చదువు మీలో లేదు. అది మనం మర్చిపోతాం. అమెరికాలో 20 యేళ్ళు పనిచేసి మా కాలేజీలోకే (టి.జె.పి.ఎస్. కాలేజ్, గుంటూరు) మైక్రోబయాలజీకి ప్రొఫెసర్‌గా వచ్చాడొకాయన. ఆయన చెప్పిందేంటంటే మాకు, అసలు సర్టిఫికెట్స్ అవీ ఏం చూడరండి అమెరికాలో. 'ఇది వచ్చా నీకు? అయితే ఈ పని ఇస్తున్నాను. నువ్వు చేయగలుగుతే చేయి. చేయిలేకపోతే వెళ్ళిపో. నీ సర్టిఫికెట్స్‌ని ఏం చేస్తాం?' ఇప్పుడు సర్టిఫికెట్స్ ఉన్నవాళ్ళు ఎంత మంది ఆ పనులు చేయగలుగుతున్నారు చూసుకోండి. మరి మీకు ఉద్యోగాలు రావటం లేదు, జాబులు రావటం లేదు అంటే ఏం వస్తాయి.

### శ్రమ, కాలము మధ్య ఉన్న సంబంధమే డబ్బు

Finance అంటే Hard work. శ్రమపడటం నేర్చుకోండి. రెండోది, నిజమైన జబ్బు ఏంటి అంటే మీరు పనిచేసే గంటల్ని డబ్బుగా మారుస్తున్నారు. నేను ఒక గంట పనిజేస్తే యింత యివ్వండి. రెండు గంటలు పనిజేస్తే యింత యివ్వండి. లేకపోతే 10 to 5 నేను మీ సంస్థలో పని జేస్తాను. 30 రోజులు పనిచేసింతర్వాత ఇంత యివ్వండి. అంటే దేనికి విలువ కడుతున్నాం మనం? కాలానికి విలువ కడుతున్నాం. అంచేత ఏంటి అన్నమాట, ఆ ఒక కాలంలో, టైమ్ పీరియడ్‌లో మీరు ఏం అందిస్తే, వాడు మీకు ఆ డబ్బు యిస్తున్నాడు అన్నది మనం చూసుకోవాలి. మనం ఇప్పుడు గ్యారంటీగా ఏం చేస్తున్నామంటే, ఎవడైనా ఖర్మం చాలక ఆఫీసులో పనిజేస్తే, వాణ్ణింక బ్రతకనివ్వం. కాకులయినా బయటినుంచి వచ్చిన కాకిని బ్రతకనిస్తాయేమో కాని, పని చేసే వాణ్ణిమాత్రం ఏ సంస్థలోను బ్రతకనివ్వం మనం. శ్రమ, కాలము ఈ రెండింటి మధ్యనున్నటువంటి రిలేషన్‌షిప్ డబ్బు. దీన్ని మనం ఎంత బాగా అర్థం చేసుకోగలుగుతే, అంత బాగా ధనం మన దగ్గరకొస్తుంది.

### కాలము, శ్రమల సద్వినియోగంతో ఏ వస్తువునైనా అనేక రెట్లు చేయగలం

ధనం అంటే రూపాయి డబ్బులు వస్తాయో, లేవో తెలీదు. ఋషులకి రూపాయి డబ్బులు తెలీదు కూడ వాళ్ళకి పాపం. కాని ఒక చేప యిచ్చామనుకోండి. దాన్ని అక్కడున్న వాళ్ళందరికి ఇవ్వగలడు. దాన్ని multiply చేయగలడు. క్రైస్తు, ఏడు చేపలు, మూడు రొట్టెముక్కలు ఉంటే అక్కడ మీటింగ్ కొచ్చిన వాళ్ళందరికి భోజనాన్ని multiply చేయగలిగాడు. ఈ multiplication of food ప్రతీ గురువు చేయగలడు.ఏ శక్తితో చేయగలుగుతున్నాడు? కాలాన్ని, శ్రమని కరెక్ట్‌గా సద్వినియోగం చేయగలిగేవాడు దీన్ని multiply చేయగలడు. మీరు కూడ multiply చేస్తున్నారు గురువుల్లాగే. కాని మీరు ఏం చేయగలుగుతున్నారు అంటే విత్తనాన్ని multiply చేయగలుగుతున్నారు. ఒక విత్తనాన్ని నాటుతున్నారు. పొలంలో అనేక విత్తనాలుగ మారుస్తున్నారు. మీరు మార్చగలుగుతారు ఇంకొక next step అది, ఉడికిన వస్తువుని కూడ మారగలగటం.

### ప్రకృతి సంపదే నిజమైనటువంటి ధనము

నిజమైనటువంటి ధనమేమిటి? ప్రకృతి యొక్క సంపదే నిజమైనటువంటి ధనము. ప్రకృతిలో పెట్రోలు లేదు పెట్రోలు బావులన్నీ ఎండిపోయాయి. నువ్వు ఎంత ధనమిస్తే పెట్రోలు వస్తుంది? రాదు కదా! అంచేత నిజమైనటువంటి ధనము, ప్రకృతిలో ఉన్నటువంటి వనరులు తప్ప మిగతా ధనము కాదు. పూర్వం డబ్బు బదులు ప్రకృతిలోని వస్తువులను శ్రమకి ప్రతి ఫలంగా యిచ్చేవారు. మీరు మీ ప్రాణశక్తిని ఖర్చుపెట్టి ఇంత చేశారు కనుక ఇది తీసుకోండి అని ప్రకృతిలో ఉన్నవాటినే ఇచ్చేవారు. అంటే ఈ ఘనీభూతమైన శక్తే ధనంగా మారుతుంది. ఈ ఘనీభూతమైన ప్రాణశక్తిని పట్టుకుంటే డబ్బు అక్కర్లేదు. ఏది కావాలంటే అది వస్తుంది.

# HEALTH
# ఆరోగ్యము

## రోగానికి మానసికంగా లొంగిపోవటాన్ని కరెక్ట్ చేయండి

ఆరోగ్యం గురించి ఫండమెంటల్‌గా మనం ప్రజలందరికి తెలియజెప్పాల్సింది ఏంటి అంటే రోగాలు రావటానికి క్రిమికీటకాదులు కారణం కాదు. ఇంత పెద్ద శరీరాన్ని (కలిగి ఉండి) ఇంత చిన్న బ్యాక్టీరియాకి లొంగిపోయామంటే అసలు మనకి సిగ్గుండాలి అసలు వాళ్ళు చెప్తే ఒప్పేసుకోవటానికి. కంటికి కూడ కన్పించని బాక్టీరియా ఉందిట, దాంతో టి.బి. వచ్చేసిందట! రైట్ అనేస్తున్నాం మనం. కదా! అంటే ఏంటి ఇంత పెద్ద శరీరం ఆ బ్యాక్టీరియాకి లొంగిపోయింది. ఎక్కడో తప్పుంది లాజిక్‌లో. ఏంటి తప్పు నువ్వు లొంగిపోతున్నావ్ మానసికంగా ముందు రోగానికి. అది కరెక్ట్ చేయండి.

## రోగములో సంకల్పం యొక్క పాత్ర

రోగములో సంకల్పము యొక్క పాత్ర. హిస్టరీలో చాలా ఎవిడెన్సెస్ ఉన్నాయి, పక్షవాతంతో మంచం మీద ఉన్నటువంటి వాళ్ళు, కాళ్ళూ, చేతలు కదపలేనటువంటి వాళ్ళు, ఇంటికి నిప్పంటుకుంటే నడుచుకుంటూ బయటికి వచ్చారు. సడన్‌గా ఎలా నడిచేశాడు వాడు? అంచేత పక్షవాతం వచ్చినటువంటి వాళ్ళందరికి ఇంటికి నిప్పటించకండి మీరు. నిజంగా జరిగిన ఉదాహరణ, గీతా ప్రెస్, గోరక్‌పూర్ (కళ్యాణ్ - హిందీ మాసపత్రిక) మనం నమ్మినా, నమ్మకపోయినా కొన్ని నిజాలు ప్రచురణ చేస్తూ ఉంటుంది అందులో (వ్రాసిన సంఘటన ఏంటంటే) రేపు ఒకడు పడుకొని ఉంటాడు. రాత్రి 12 గంటలు ఆ ప్రాంతంలో, ఎలుకలు అవీ తిరుగుతూ ఉంటాయి కదా! ఏదో కుట్టినట్టు అన్పిస్తే, ఇలా అనుకున్నాడు, పడుకున్నాడు. మర్నాడు ఉదయం ఏడున్నరకో ఎప్పుడో నిద్ర లేచాడు. నిద్ర లేచి చూస్తే, వాడి కాళ్ళ క్రింద పాము చచ్చిపడి ఉంది. అప్పుడు వాడికి అన్పించింది, పాము కుట్టిందేమో నన్ను అని. రెండో నిముషంలో చచ్చాడు. ఠప్‌మని చచ్చాడు. నిజంగా జరిగిన సంఘటన ఇది. అంత వరకు ఎక్కినటువంటి విషం అప్పుడు ఎక్కింది.

## జ్వాలాకుల్ మహర్షి అందించిన ఈసోటెరిక్ హీలింగ్

అంచేత ఆ ఆరోగ్యంలో ఈ కాన్సెప్ట్, ఇంకా చాలా కాన్సెప్ట్ ఋషులు ఇచ్చి ఉన్నారు. ఆ ఋషులిచ్చినటువంటి కాన్సెప్ట్, ఈసోటెరిక్ హీలింగ్ అనే పేరుతో సుమారు రెండు వేల పేజీల పుస్తకం అది, ఆ మహర్షులు అందించి ఉన్నారు. ఈసోటెరిక్ హీలింగ్, జ్వాలాకుల్ మహర్షి వ్రాసినటువంటి పుస్తకం. దాంట్లోంచి మీరు చెప్పవచ్చు.

## సంపూర్ణ ఆరోగ్యానికి వివిధ విధి విధానాలు

శరీరాన్ని మర్చిపోయిన స్థితిలో ఆరోగ్యవంతమైన body ఉంటుంది. E.K. గారి మాటల్లోని 'తలపోటు వస్తే తప్ప తలుందని గుర్తుకు రాదు' అంటంలోని ఉద్దేశ్యం ఇదేనేమో! శరీరాన్ని ఈ విధంగా సమాధి స్థితిలోనికి (balanced condition) తీసుకెళ్ళటానికి ఉపయోగపడే ఆసనాలు, ఉపవాసాలు, ప్రాణాయామ పద్ధతులు, భౌతిక, సూక్ష్మ శరీర నిర్మాణం మొదలైనవి ఎడ్గర్ కేసీ, అరవిందో, శ్రీరామశర్మ ఆచార్య మొదలైనవారి రచనల నుండి పరిశీలించి సమాజానికి అందించాలి.

మనం తీసుకునే ఆహారంలో ఘన పదార్థాలలో శరీరానికి అక్కరలేనిది మలంగాను, సూక్షం మాంసంగాను, కారణం మనస్సుగాను మారుతుంది. ద్రవ పదార్థాలలో అక్కరలేని భాగం యూరిన్ (మూత్రం)గాను, పనికి వచ్చేది రక్తంగాను మారుతుంది. క్రొవ్వు పదార్థాలలో ఒక భాగం ఎముకగాను, సూక్షం మజ్జగాను, సూక్షాంశ వాక్కుగాను మారుతుంది. మనకి ఇప్పుడు ఉన్న వాక్‌శక్తితోనే ఎన్ని గందరగోళాలు సృష్టించుకుంటున్నామో మనకి తెలుసు కాబట్టి క్రొవ్వు పదార్థాలు (ఆయిల్, నేయి) తగ్గించటం మంచిదేమో! ఆహారానికి సంబంధించిన పూర్తి వివరాలు తైత్తరీయోపనిషత్‌పై శంకరా చార్యుల వారు యిచ్చిన వివరణలో లభిస్తుంది.





# EDUCATION
# విద్య

## ప్రతి మానవుడు విశ్వమానవ కుటుంబ సభ్యుడనే విషయాన్ని బోధ చెయ్యండి

ఈ శిక్షా (education) ప్రణాళిక ఎలా ఉండాలీ అంటే, మీరు హిస్టరీ చదవండి, జాగ్రఫీ చదవండి, సైన్స్ చదవండి, కంప్యూటర్ సైన్సు చదవకండి, లేకపోతే రేపు ఏదైనా క్రొత్త విద్యావిధానం వస్తే అది చదవండి. కానీ అది చదివినటువంటి స్టూడెంట్‌కి మీరు రెండు విషయాలు మాత్రం చాలా తీవ్రంగా వాడికి అర్థం అయ్యేటట్లు, నాటేటట్లు ట్రై చేయండి. ఒకటి ఏంటీ అంటే, వాడు ఈ earth planetలో ఒక మెంబరు. వసుధైక కుటుంబకమ్. He is the member of the planet earth. ఇండియన్ సిటిజన్ కాదు వాడు, అమెరికన్ సిటిజన్ కాదు, రష్యా సిటిజన్ కాదు, పాకిస్తానీ సిటిజన్ కాదు వాడు. ఎవడు వాడు? ఈ సంపూర్ణ భూగోళంలో ఉన్నటువంటి మానవజాతిలో ఒకడు. ఆ భావన. నువ్వు దేనికి చెందుతావు అంటే గబుక్కున ఇండియన్ అని వ్రాసేస్తాం. వ్రాయండి అలా కాకుండా International అని వ్రాస్తే అసలు మనకు ఎవడూ ఉద్యోగాలు అవీ ఏం ఇవ్వడు అక్కడ. అప్లికేషన్ రిజెక్ట్ అయిపోతుంది. కానీ మీ మానసిక స్థితి ఎలా ఉండాలీ అంటే you should become International. మీరు ఏ దేశానికి సంబంధించినవారు కాదు. అన్ని దేశాలు మనవే. అది పిల్లలకు బోధ చెయ్యండి. You should understand that. ఒక భారతీయత అనేటటువంటి ముసుగు వెయ్యకండి. పిల్లల్లో ఆ ముసుగు లేదు. మనం వేస్తాం ఆ ముసుగు. ఈ దేశ కాల పరిస్థితుల్లో గురువులు మనని అడుగుతోన్నది అది. విశ్వమావన కుటుంబ సభ్యులుగ పిల్లలకి అర్థం అయ్యేటట్లు చెప్పండి.

## సమ్యక్ మానవీయ సంబంధ బాంధవ్యాలు

ఇది అర్థం అవ్వాలి అంటే ఇంకొక విషయం చెప్పాలి వాళ్ళకి, Right human relationships. కుటుంబంలో, సమాజంలో, వ్యక్తిగతంగా మానవీయ సంబంధ బాంధవ్యాలు, సమ్యక్ సంబంధ బాంధవ్యాలుగ ఉండాలి. ఇవి రెండే నేర్పాలి. ఎడ్యుకేషన్ యొక్క ఉద్దేశ్యం ఇంతే. అది తప్ప మిగతావన్నీ మనం నేర్పుతున్నాం. దానివల్ల గందరగోళం అయిపోతోంది. నేను భారతీయుణ్ణి అని నేర్పున్నా, ఇంకోలాగ ఉండి ఉండేది. కనీసం భారతదేశం కోసమైనా వాళ్ళు పాటుపడేవాళ్ళు. సమాజంలో మన బాధ్యత ఎంత? కుటుంబంలో మన బాధ్యత ఎంత? ఇప్పుడు మనం బాధ్యత చూట్టం లేదు. మనకి ఏం లాభం అని చూస్తున్నాం. దేవుణ్ని పూజజేస్తే నాకేం లాభం? నువ్వు గాయత్రీ చేస్తున్నావా? అయ్యో, ఏం లాభం వచ్చిందమ్మా నీకు? ఇది మన దృష్టి. అది సమ్యక్ దృష్టి కాదు. అంచేత ముందు ఈ దృష్టిని కరెక్ట్ చేసుకోండి. మీరు భగవంతుణ్ణి పూజ చేస్తే జరిగే ప్రమాదం ఏంటి అంటే, మీదంతా భగవంతుడిది అయిపోతుంది. భగవంతుడు నుంచి ఏదో మీరు పీక్కోలేరు. పీక్కుంటే మీరు భక్తులు కాదు. ఆ అవగాహన రైట్ రిలేషన్‌షిప్. గురుశిష్య సంబంధం కాని, భగవంతుడు - భక్తుడికి మధ్య ఉండేటటువంటి సంబంధం కాని, తల్లి పిల్లలకు మధ్య ఉండేటటువంటి సంబంధాలు కాని, స్నేహితుడు - స్నేహితుడికి మధ్య ఉండేటటువంటి సంబంధం, రకరకాల సంబంధాలు ఎన్నో రకాలు ఉండేటటువంటి సంబంధాలలో సమ్యక్ మానవీయతా సంబంధములు అర్థమయ్యేటట్లు చెప్పగలగాలి.

## కార్మిక్ లింక్స్ అర్థం చేసుకోవటానికి ఆస్ట్రాలజీ సహాయపడుతుంది

మరి ఇది ఎలా చెప్తాం? ఇందుకు మనకి ఆస్ట్రాలజీ హెల్ప్ చేస్తుంది. నీ సంబంధం ఏంటి ప్రపంచంతో నీ సంబంధం నుంచి, తల్లి, తండ్రి వీరితో సంబంధం ఎందుకు ఫలానా వాళ్ళ కొడుకుగానే పుట్టావు, ఫలానా వాళ్ళకి చెల్లెలుగానే పుట్టావు? అది educate చెయ్యాలని మనం. The karmic links. అచేంత ఆస్ట్రాలజీ కరెక్ట్ పుటింగ్‌లోకి రానంతవరకు ఇవి మనకు సరిగా అర్థం కావు. అంచేత ఏంటి విశ్వమానవ కుటుంబంలో సభ్యుడిగా ఉండటం ఒకటి, రెండు Right human relationships, కార్మిక్ లింక్స్. ఈ Concepts మనం అర్థం చేసుకోవాలి.

Ministry of

**YAJNAS**

**యజ్ఞాలు**

## సామూహిక లాభమే యజ్ఞము ద్వారా సాధ్యము

అనాదిగ బుద్ధుడు కాలం నుంచి మనీషులను, ఆధ్యాత్మికవేత్తలను, గురువులను బాధపెడుతున్నది ఏంటీ అంటే, యజ్ఞాలు ఎందుకు చేస్తున్నాము మనము అంటే ఏదో లాభం వస్తుంది అని. ఒకతను తన పొలంలో వర్షం కురవాలి అని యజ్ఞం చేయటానికి అంతా రెడీ చేసుకున్నాడు. అంతా రెడీ చేసుకున్నాక, అన్నాడట, నా పొలంలోనే వర్షం కురవాలి, మిగతావాళ్ళ పొలంలో కురవకూడదు అని. వాళ్ళకు సాధ్యంకాదు అది. కురిస్తే అందరికి కురుస్తుంది. నువ్వు చేసినా. నువు బాగుపడతావ్, నీతో పాటు అందరూ బాగుపడతారు. యజ్ఞాల యొక్క ఫండమెంటల్ ప్రిన్సిపుల్ అది. నీ ఒక్కడికి లాభం వచ్చేది, యజ్ఞం ద్వారా సాధించలేవు. దయచేసి అది గుర్తుంచుకోండి. అవుతే మాకెందుకు యజ్ఞాలు అన్నారు, అక్కడే మన సత్తా తెలిసిపోయింది కదా! మీకు లాభం ఉంటుంది తప్ప, మీకు మాత్రమే లాభం ఉండదు. కొంచెం ఆ తేడా అర్థం చేసుకోండి.

## యజ్ఞ విధానములో త్యాగము యొక్క అవగాహన

యజ్ఞ విధానములో త్యాగము అనేది ఏ కాన్సెప్ట్‌లో చెప్తామంటే, పై మెట్టుకు ఎక్కాలంటే క్రింద మెట్టు త్యాగం చెయ్యాలి. స్థూలజగత్తును త్యాగం చేస్తే కాని, సూక్ష్మ జగత్తుకు వెళ్ళలేవు. సూక్ష్మజగత్తును త్యాగం చేస్తేకాని, కారణ జగత్తుకు వెళ్ళలేవు. అంచేత యజ్ఞ విధానములో త్యాగము అనే కాన్సెప్ట్ It is not renounciation. (రామకృష్ణ పరమహంస తనను త్యాగమూర్తి అన్న సేఠ్‌లకు ఎవరు నిజమైన త్యాగమూర్తులో చెప్పిన ఉదాహరణ) యజ్ఞంలో ధర్మరాజు రాజసూయ యజ్ఞం చేస్తే, ఆ యజ్ఞం ఒకడు తన ఆహారాన్ని త్యాగం చేసినంత విలువ చేయలేదని మహాభారతంలోని బంగారు ముంగిస కథలో చెప్తాం. అంచేత The concept of Sacrife.

## మాగ్జిమమ్ యివ్వగలిగినంత యివ్వండి

మొన్న ఒక సంఘటనకి నేనే చాలా సిగ్గుపడ్డాను. AMC (సిద్ధ సమాధి యోగ)కి వెళ్ళినప్పుడు, అక్కడ రామాలయంలో 50 రూపాయలు వేద్దామని పర్సు తీస్తే వంద రూపాయలు వచ్చింది. ఆ రెండూ ఇవ్వకుండా పది రూపాయలు యిచ్చివచ్చాను. ఇన్ని కబుర్లు చెప్పి నేను చేసిన తప్పు అది. ఈ తప్పు చేస్తాం. ప్రతీవాడు అదే తప్పు చేస్తాడు. నేనే చేశాను కదా, ఇన్ని కబుర్లు చెప్పేసి. అబ్బో, జ్వాలాకూల్, ప్రపంచాన్ని మార్చేయాలి అని చెప్పి నేనేం చేశాను పర్సులోకి చేయి వెళ్ళేసరికి? (ఈ విషయంలో మాత్రం మన ఆచరణ మాష్టార్ని అనుకరిస్తూ ఉంటుంది కదూ! సర్వసమర్పణ అంటాం, ఏదైనా అంశదానం కొంచెం ఎక్కువ యివ్వాల్సి వచ్చేసరికి జేబుల్లోంచి చేతులు బయటకి రావు. పుస్తకం చాలా బాగుంది అనుకొంటాం, కొనాలంటే మళ్ళీ అదే పరిస్థితి.) ఆ తప్పు వద్దు. మీరు ఎంత యివ్వదల్చుకున్నారో అంత, మాగ్జిమమ్ యివ్వగలిగినంత యివ్వండి.

## వివిధ రకాల యజ్ఞ విధానాలు

అంచేత ఆ యజ్ఞీయ భావనని ప్రజలకి మనం అందజేయటానికి కొన్ని యజ్ఞాలు మనం నిర్ణయించుకున్నాం. అందులో మొదటి యజ్ఞం జపయజ్ఞం. దీనిలో గాయత్రీ మంత్రాన్ని, షోడశీ మంత్రాన్ని, చేస్తాం. ఇవి కరెక్ట్‌గా చేసుకుంటూ ఉంటే రామనవమి నాటికి అగ్నిమంత్రం కూడ రావచ్చు.

జపయజ్ఞంతోపాటు స్వాధ్యాయ యజ్ఞం. ఈ సాధ్యాయ యజ్ఞంలో, పరీక్షలకు వెళ్ళే స్టూడెంట్ ఎంతగా చదువుతాడో, అంతలా మనం గురువుల చరిత్రలు అధ్యయనం చెయ్యాలి.

గాయత్రీ యజ్ఞాలలో వాజపేయి యజ్ఞం (మొదటి నుండి గురువుగారు అందించినది), దీపయజ్ఞం, యుగయజ్ఞం, ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞాలు మనం చెయ్యాలి.

ఇవి కాకుండా అంతర్యాత్రకి పనికొచ్చేటటువంటి మూడు యజ్ఞాలు ఉన్నాయి. గోమేధము, నరమేధము సర్వమేధము. ఈ వరస క్రమంలో మనము ఈ ఉగాదినాడు స్టార్ట్ చేసి చేసుకుంటే, next ఉగాదికి అశ్వమేధ యజ్ఞం అంటే ఏంటో ప్రజలకి చెప్తాం మనం.



Ministry of

**CULTURAL ACTIVITIES**

**సాంస్కృతిక కార్యక్రమాలు**

## యూనివర్సల్ కల్చర్ దిశగా మానవజాతి ప్రయాణం

ఒక పర్టిక్యులర్ ఏరియాలో కొన్ని వందల సంవత్సరాలపాటు జీవిస్తే ఒక సాంప్రదాయం, ఒక culture ఏర్పడుతుంది. ఈ విధంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో వివిధ సాంప్రదాయాలు ఏర్పడ్డాయి.

కాని ఇప్పుడు ఈ కమ్యూనికేషన్ సిస్టమ్స్ డెవలప్ అవటంవల్ల దేశ, కాల బంధనాలు లేవు. T.V.ల ద్వారా (అడ్వర్‌టైజ్‌మెంట్స్) మార్కెట్టు చేస్తున్నాం. ఒక geographical areaకి బంధింపబడే వేషధారణ లేదు. మానవజాతి యావత్తు ఒక యూనివర్సల్ కల్చర్ వైపు వెళుతోంది. ఈ యూనివర్సల్ కల్చర్ వైపు వెళ్ళటంలో కొన్ని విషయాలను పరిశీలిద్దాం. మొదట సినిమాలు.

ఈ సినిమాలు ఉన్నాయే మాష్టారు! పరమ చెత్త సినిమాలు, చూడకూడదు అని తిడతారు. వాళ్ళు నన్ను తిడుతున్నారేమో అని భయపడతాను. ఎంచేతంటే నేనూ టి.వీ. చూస్తాను. పిల్లలు పాడయిపోతున్నారు! మరి పాడయిపోకుండా ఉండటానికి నువ్వేమీ టి.వీ. ప్రోగ్రామ్‌లు తయారుచెయ్యలేవా? ఒక కోటి రూపాయలు ఇచ్చేయండి మాష్టారు చేసేస్తాం. అంత ఆశలేని వాళ్ళు ఒక లక్ష రూపాయలు ఇచ్చేయండి చేసేస్తాం అంటారు. కాని నాకు తెలుసున్నంత వరకు ఒక మూడు వందల రూపాయలతో మూడు గంటల టి.వీ. ప్రోగ్రామ్ వీడియో కేసెట్‌లో మీరు తయారుచెయ్యొచ్చు. దాన్ని సిటీ కేబుల్‌లో వేసి అందరికి చూపించవచ్చు. ఎందుకు సక్సెస్ అవదో చూద్దాం.

## సమాజానికి ఉపయోగపడే సాంస్కృతిక కార్యక్రమాలు మనం అందిద్దాం

ఇదే విధంగా పాటలు - ఆలోచనలు రేకెత్తించేవి, ప్రేరణ కలిగించేవి, ఉత్సాహాన్ని పెంపొందింపజేసేవి, హాయిని కలిగించేవి అయిన పాటలు వ్రాస్తూ బాణీలు కూర్చుకుని వాటిని పాడించవచ్చు. అంతే కాకుండా జన్మదిన సంస్కారము, వివాహ సంస్కారము మొదలైన సంస్కారాలకు సంబంధించిన పాటలు వ్రాసి, వాటిని సమాజానికి అందించవచ్చు.

అదే విధంగా డాన్స్, ఒక మంచి మ్యూజిక్‌కి అనుగుణంగా సామూహికంగా డాన్స్ చేసే అలవాటు మనం చేసుకోవాలి. డాన్స్ చెయ్యటానికి సిగ్గుపడితే యూనివర్సల్ కల్చర్‌కి మనం అనర్హులం అవుతాం. ఈ సామూహిక డాన్స్ వల్ల కలిగే అనేక ప్రయోజనాలలో ముఖ్యమైనవి, చాలా మానసిక రోగాలు వాటంతట అవే పోతాయి.

అనేకమంది సమాజ విరోధులు తమ స్వార్థ ప్రయోజనాల కొరకు తమ పాటలతో, సినిమాలతో, టి.వి. ప్రోగ్రామ్‌లతో, వ్యాపార అడ్వర్‌టైజ్‌మెంట్‌లతో సమాజాన్ని పెడత్రోవ పట్టిస్తున్న ఈ తరుణంలో నూతన యుగ వాతావరణాన్ని నిర్మాణం చేయటానికి సహకరిస్తూ ఈ సాంస్కృతిక వ్యవహారాలలో పాల్గొనే వారికి మహాకాలుడు తన నటరాజ భంగిమతో స్వాగతం పలుకుతూ వారికి దిశా నిర్దేశం చేస్తాడు. ఈ విభాగంలో పాల్గొనే వారు తమ ప్రయత్నాలు యూనివర్సల్ కల్చర్ దిశలో సాగుతున్నాయో లేదో చూసుకుంటూ ముందుకు సాగాలి.

కల్చరల్ మినిస్ట్రీ యాంగిల్లో వర్కు చేయదల్చుకున్న వాళ్ళకి ఒక చిన్న ఛాలెంజ్. మార్చి 28 నుంచి 9 రోజులు జరిగే సాధనా శిబిరంలో కల్చరల్ యాక్టివిటీస్‌లో ఉన్న వాళ్ళు 15 పాటలు, ఒక గంట వీడియో - సినిమా అనండి, డ్రామా అనండి, ఎపిసోడ్ అనండి అంటే ఏంటి ఒక గంటలో పూర్తయిపోవాలి. దాన్ని 40 నిమిషాల్లో పూర్తయేటట్లు మీరు చేయగలుగుతే అందంగా మార్చగలుగుతే కావలసినంత మంది స్పాన్సర్ చేస్తారు. వాళ్ళ పేరు మీద వేసేస్తారు. వాళ్ళ అడ్వర్‌టైజ్‌మెంట్లు వాళ్ళు వేసుకుంటారు. రామనవమి అయిపోయిన 5, 6 రోజులకి అన్నీ అయిపోవాలి. 15 పాటలు, ఒక ఎపిసోడ్. ఆ Episode should be completed in itself. తరువాయి భాగము ఎప్పుడో చూపిస్తాము అంటే మనము మర్చిపోతాము. వాడూ మర్చిపోతాడు ఆ కథ ఏంటో. ఇది కల్చరల్ మినిస్ట్రీ వాళ్ళకి.

Ministry of

## SMALL SCALE INDUSTRIES

### చిన్నతరహా పరిశ్రమలు

# చిన్నతరహా పరిశ్రమల ద్వారా నవయుగ నిర్మాణంలో యువత

సమాజములో ఏ వర్గము యొక్క శ్రమపడే విధానము, ఆలోచనా విధానము, వ్యవహరించే తీరును బట్టి సమాజము యొక్క ప్రగతిని, సమాజస్థితిని అంచనా వేస్తారో అటువంటి యువతీ యువకుల వర్గంలో అధిక భాగం నిరుద్యోగం అంటూ నిస్త్రాణంగానో లేదా తల్లిదండ్రుల సంపాదన మీద ఆధారపడుతూ విలాసాలలోనో, ఫ్యాషన్లలోనే కాలం గడిపేస్తూ దిశారహిత జీవనం గడిపేస్తున్నారు. సమాజ ప్రగతికి వెన్నుముక అనదగిన ఈ వర్గాన్ని చిన్నతరహా పరిశ్రమల రంగంలో నిమగ్నమయ్యేటట్లు చెయ్యటం వలన సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఆర్థిక ఇబ్బందులను తొలగించుకోవటమే కాకుండా, లక్ష్యశుద్ధి కలిగిన జీవిత విధానంవల్ల కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ మహాకాలుని ఉపాసకులుగ వారు మారతారు.

# స్వావలంబన సాధించటానికి చిన్నతరహా పరిశ్రమలు

పూర్వం సమాజంలోని అధిక భాగం గ్రామాలు స్వయం సమృద్ధిని కలిగి ఉండి, వారి అవసరాలకు తగిన వస్తువులను గ్రామంలోనే తయారు చేసుకునేవి. ఎప్పుడోగాని, సమీప పట్టణానికి వెళ్ళవలసిన అవసరం వచ్చేది కాదు. వ్యవసాయదారులు, పాడి పరిశ్రమ, కమ్మరి, కుమ్మరి, చేనేత మొదలైన వివిధ వృత్తుల మధ్య సమన్వయం ఉండి అంతా హాయిగా ఉండేవారు. కాని ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. గ్రామాలు పట్టణాల మీద, పట్టణాలు నగరాల మీద, నగరాలు ఇతర దేశాల మీద తమకు అవసరమయ్యే వస్తువుల మీద ఆధారపడటం ఎక్కువయిపోతుంది. దీనికి కారణం పారిశ్రామికీకరణ కాదు, దాన్ని సవ్యంగా ఉపయోగించుకోక పోవటమే. పైన తెలియజేసిన సమస్యలు, వాటి అనుబంధ సమస్యల యొక్క నివారణను కుటీర పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవటం ద్వారా నివారించుకోవచ్చు.

# భవిష్యత్ ఆర్థిక వ్యవస్థలో చిన్నతరహా పరిశ్రమలు

ఈ సందర్భంగా పూజ్యగురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య తమ సూక్ష్మీకరణ సాధనా కాలంలో తెలియజేసిన భవిష్యత్ కుటీర పరిశ్రమల వ్యవస్థను ఈ దిగువ గమనిద్దాం.

ప్రజల నిత్యావసరానికి కావలసిన ప్రముఖ వస్తువులన్నీ కుటీర పరిశ్రములుగా తీర్చిదిద్దబడ్డాయి. వాటిని Co-operative basis, సహకార తంత్ర పద్ధతి కింద వుంచి పెద్ద పెద్ద ఉద్యోగ పతులు పోటీకి రాని పరిస్థితి కల్పించపడుతుంది. వస్త్ర పరిశ్రమ, నిత్యోపయోగ వస్తువులు, చిన్న చిన్న పరిశ్రమలు చిన్న చిన్న నగరాలకు తరలించబడతాయి. దానివల్ల నిరుద్యోగ సమస్య వుండదు. కుటీర పరిశ్రమలలో తయారు చేయలేని వస్తువుల్ని మాత్రమే పెద్ద ఫ్యాక్టరీస్‌లో తయారు చేయనిస్తారు.

ఈనాటి ధన కుబేరులు ఎక్కువ లాభాలను ఇచ్చే పరిశ్రమలు స్థాపించడమే మంచిదనుకుంటున్నారు. ఈ ప్రవృత్తి త్వరలో మార్చవలసియున్నది. పెద్ద పెద్ద పరిశ్రమలలో ఇరుక్కునియున్న వారికీ సమస్య వుంది. సమయముండగానే వారు మారితీరాలి. మొండితనానికి పోక ఇటువంటి మార్పులను మెల్లమెల్లగా తెచ్చుకుంటే వారికి మంచిది. లేకపోతే ఒకేసారి వేటుపడినప్పుడు తట్టుకోలేరు. శాసన వ్యవస్థ, బ్యాంకులు పెద్ద పరిశ్రమలకే వీలు కలుగ చేస్తున్నాయి. రాబోయే రోజులలో ఇది జరుగదు. Co-operative basis మీద చిన్న చిన్న నగరాలలో కుటీర పరిశ్రమల వ్యవస్థ నిర్మించబడ్తుంది. ధనాఢ్యక్తులకు ఇవ్వబడుతున్న warning ఏమిటంటే లాభాలు limitలో మాత్రమే పొంది వ్యాపారము చేసుకొనండి. సంపాదనలో లాభాంశము యొక్క limit వుండాలి. దానిలో శ్రామికులకు కూడా వంతు ఇవ్వాలి. అప్పుడు కాలము మారినప్పుడు వారికి బాధ వుండదు. రాబోయే రోజులలో అర్థతంత్రము ఇలాగే నడుస్తుంది. ఇటువైపే తిరుగుతుంది. ఈ సంభావనను భవిష్యద్వాణిగా note చేసుకుని, పెద్ద పరిశ్రమలలో సంబంధమున్న వాళ్ళు తమ వవ్యస్థను ఇప్పట్నుంచే మార్చుకోవటము మొదలు పెట్టండి.



Ministry of

## ENVIRONMENTS

### పర్యావరణము

ప్రస్తుతం సమాజంలో డబ్బుకి విలువయిస్తూ, ధనసంపాదన మీదే దృష్టి పెడుతున్నాం కాని, అసలైన సంపదయిన ప్రకృతి సంపదను విస్మరిస్తున్నాం, ప్రకృతిలో మనం సవ్యంగా ఉపయోగించుకోవటానికి గల విధానాలు మన శాస్త్రాలలో లభిస్తున్నాయి. ఆధ్యాత్మిక ప్రగతికి దోహదపడే వివిధ రకాల పుష్పాలు గురించి మనకు వివరణ లభిస్తుంది. ఎలాంటి ఆకు, ఎలాంటి ఆయుర్వృద్ధిని కలిగిస్తుంది, ఆధ్యాత్మిక ప్రగతికి ఉపయోగపడే చెట్లు మొదలైన వాటి వివరణలు గమనించుకుని, ప్రతి ఇంటా, ప్రతి గ్రామంలోను ఈ మొక్కలు, చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పర్యావరణ సమతుల్యాన్ని సాధించవలసి ఉంది.

వాతావరణ కాలుష్యానికి గల కారణాలు, మన స్వార్థపరత్వము, మన ఇళ్ళల్లో కాలుష్యానికి దోహదపడే అవకాశాలను గుర్తించి వాటి నివారణకు ప్రయత్నం చెయ్యాలి. ఈ నివారణ కార్యక్రమాల్లో ముఖ్యంగా ఉపయోగపడేవి చెట్లు నాటటం, యజ్ఞ విధానం, కృత్రిమ క్రిమి సంహారక మందులు, ఎరువులు బదులు సేంద్రియ ఎరువులు, క్రిమి సంహారక పదార్థాలను బహుళ ప్రచారంలోనికి తీసుకు రావటం, ప్రకృతిని కొల్లగొట్టకుండా సవ్యంగా ఉపయోగించుకునే విధానాలు సమాజానికి అందిస్తూ పర్యవరణ సమతుల్యానికి ప్రయత్నం చేయవలసి ఉంది.

Ministry of

## HUMAN RESOURCES

### మానవ వనరులు

Human resources అంటే Man powerని you do it in man hours. 8 hours కనక ఉంటే one day man hours. మనం కనక 8 లక్షల మంది దగ్గర రోజుకి ఒక గంట చొప్పున ఉపయోగించుకున్నామనుకోండి. అంటే If we convince 8 Lakh people to do a certain work for one hour, అంటే మనకి ఎంత మంది మనుష్యుల work వచ్చింది? ఒక లక్ష మంది మనుష్యుల work వచ్చింది మనకి. Human resources is stopping wastage of time. మనం ప్రొద్దున్న లేచాం, ఇన్ని సంవత్సరాలు మనం బ్రతికాం కదా! The hours we have spent to what purpose, being so called interest in spiritualism, so called interest in so many masters, so called interest ఇన్ని books ఉన్నాయి. నేను 16 years నుండి మొత్తుకుంటున్నాను. ఈ books చదవండి అని. ఇవాళ కూర్చొబెట్టి చదివించగలిగాను. అంటే ఏంటి తేడా ఇన్ని సంవత్సరాల బట్టి చేయలేంది ఈ 2, 3 hours లో చేయగలిగాం. Human resources! concept అర్థమైంది కదా! అది ప్రతి పరివార్ వాళ్ళు, ప్రతీ యింట్లోను ఆ వేడి పుట్టించేటట్లు మీరు తయారు చేయండి. They should feel that the time is being wasted. Time is money, money is time అని చాలా సార్లు చెప్తూ ఉంటాం. కాని ఒక రూపాయో, 10 రూపాయలో మనం ఖర్చు పెట్టటానికి చాలా బాధపడతాం కాని, టైము అద్భుతంగా ఖర్చు పెడతాం,. అంచేత టైమ్ వేస్ట్ కాకుండా ఉండేటటువంటి పద్ధతులు, ఇంక కర్రలు పట్టుకోండి మీరు. పారిపోతారు, మనకి హాయి. ఉంటారనుకో, ఏం చేస్తాం? తప్పదు. చితగ్గొట్టి వాళ్ళను లైన్‌లో పెడదాం. Human resources, అర్థమైంది కదా.

Ministry of

# VEDAS

# వేదాలు

## వేదాలను పాపులరైజ్ చేయటంలో భాగంగా 1875 నుంచి గాయత్రీ మంత్ర ప్రచారం

వేదాలను పాపులరైజ్ చెయ్యటం అనేది చాలా ప్రముఖమైన పని. మొట్టమొదట వేదాలను ప్రపంచానికి అందించాలి అని చెప్పాక 1875 నుంచి ఈ వేదాలు పాపులరైజ్ చెయ్యటానికి ట్రై చేశారు ఋషులు. అందులో గాయత్రీ మంత్రాన్ని తీసుకున్నారు. ఆ గాయత్రీ మంత్రాన్ని పాపులరైజ్ చేశారు. ఆ గాయత్రీ మంత్రాన్ని పాపులరైజ్ చేసింతర్వాత అసలు వేదాలు ఉన్నాయి కదా, నాలుగు వేదాలు. ఈ నాలుగు వేదాలు దేనికి ఉపయోగపడతాయి, అందులో ఏం చెప్పబడి ఉంది, అందులో ఉన్నటువంటి విశేషాలు ఏంటి? అనేది ఈ రెండు సంవత్సరాలలో మనుష్యులకి అందజేయాలి. వేద విజ్ఞానాన్ని, వేద విధానాన్ని కూడ.

## వేదజ్ఞానం అర్థం అవటానికి కావలసిన లక్షణాలు

ఈ వేద జ్ఞానం అర్థం కావాలంటే ఆరు లక్షణాలు మనకి కావాలని చెప్పుకున్నాం. అవి (1) వసుధైక కుటుంబ భావన, (2) ఆనో భద్రా క్రత్రవోయంతు విశ్వతః (3) సూక్ష్మీకరణ పంచీకరణ, (4) సమయదానము, (5) అంశదానము, (6) ఆత్మవత్ సర్వభూతేషు. వీటిని ఆచరించే విధానాలను అర్థం చేసుకోవాలి.

ఆధునిక విజ్ఞానానికి గల యాంత్రిక లోపం, అవగాహనా లోపము ఈ రెండూ లేని వేద మంత్రాలను భాష ద్వారా కాకుండా, అంతఃకరణం ద్వారా, ధ్వని ద్వారా ఆ మంత్ర భాషాల్ని ఎలాగు పట్టుకుంటాము అనేది ఈ విభాగంలో అందజేయబడుతుంది.

## వివిధ అంశాలపై వేద ప్రతిపాదనలు సమాజానికి అందించాలి

సనాతన, శాశ్వత, నిత్య నూతనమైన ఈ వేదవిజ్ఞానాన్ని ప్రజలకు అందించి అవి విశ్వకళ్యాణానికి, దుఃఖనివృతికి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేయబడటంతోపాటు, స్త్రీలకు గల వేదాధికారాన్ని అర్థము చేసుకునేటట్లు తెలియజేయాలి.

ప్రకృతిలో వేదాలను దర్శించే విధానము, వేదాల యొక్క, షడంగాలు, విద్య, ఆరోగ్యం, ఆర్థిక, సమాజిక, వైజ్ఞానిక అంశాలపై వేదప్రతిపాదనలు, వసుధైక కుటుంబ భావనను కలిగించటంలో వేదముల పాత్ర విశ్వమానవుని నిర్మాణంలో వేదముల యొక్క ప్రధానమైన భూమికను ఈ విభాగంలో ఈ రెండు సంవత్సరాల కాలంలోను సమాజానికి అందించవలసి యున్నది.

ఉపనిషత్ కథలను మామూలు కథల్లాగా చదవకుండా వాటి యొక్క అంతరార్థాలను తరచి చూస్తే అందులో మనకు లభించే అపారమైన, అమూల్యమైన జ్ఞాన భాండాగారాన్ని గుర్తించగలగటానికి గల విధానాలు, నిజ జీవితంలో ఈ వేద విజ్ఞానాన్ని ఉపయోగించుకునే విధానాలు ఈ విభాగంలో అందించబడతాయి.

అన్నీ మన వేదాలలోనే ఉన్నాయి అని కబుర్లు చెప్పకుండా, ఈ వేదజ్ఞానాన్ని అందుకోవటానికి సమాజం తహ తహలాడే వేడిని ఈ విభాగంలో వర్కు చేసేవారు తీసుకురావాలి. ఇప్పటికే ఈ విషయంలో తగినంత సాహిత్యం అందుబాటులో ఉండటమే కాకుండా, నవీన శాస్త్ర విజ్ఞానం వేదాల్లో ఎక్కడెక్కడ చెప్పబడి ఉందో కూడ అనేక వివరణలు ఈనాడు మనకు లభిస్తున్నాయి. వాటిని క్రోడీకరించి సమాజానికి అందించటం ద్వారా, వేదాలపై ఆసక్తిని పెంచి, నిర్ధారిత లక్ష్యాన్ని సాధించవచ్చు.



Ministry of

# RELIGION

# విశ్వ ధర్మస్థాపన

## సూర్య, చంద్ర, అగ్నులయొక్క ధర్మాన్ని అర్థం చేసుకునే విశ్వధర్మాన్ని ప్రపంచానికి అందించాలి

ధర్మము గురించి కూడ మనము ఏ విధమైనటువంటి ధర్మాన్ని ప్రతిపాదిస్తున్నామో మీరు అర్థము చేసుకోండి. మనకి అనేక మతాలున్నాయి. ఈ మతాలకి అతీతమైనటువంటి ఒక రెలిజియన్, ఇప్పుడున్నవంటి ఒక అపాలజీ, ఆ స్థాయికి ఎదగలేం కనక ఋషులు. మునులు ఏం చెప్పారంటే అన్ని మతాలు ఒకటే అని. ఖురాన్‌లోను అదే చెప్పబడి ఉంది, బైబిల్‌లోను అదే చెప్పపడి ఉంది. మన పురాణాలలోను అదే చెప్పబడి ఉంది అని చెప్తున్నారు. కాని అంతకంటే ముందుకు వెళ్ళిపోయి, ఈ సూర్యుడు, చంద్రుడు, అగ్ని ధర్మాలను, ధర్మము అంటే సహజలక్షణం. సూర్యుడు యొక్క ధర్మాన్ని, చంద్రుడు యొక్క ధర్మాన్ని, అగ్ని యొక్క ధర్మాన్ని అర్థం చేసుకునేటటువంటి ఒక విశిష్టమైనటువంటి ధర్మాన్ని ప్రపంచానికి అందివ్వవలసి ఉన్నది. ఇక్కడ దేముడూ లేడు, గురువూ లేడు, ఎవడూ లేడు.

## ఈ విశ్వధర్మాన్ని స్థాపించటానికి మానవునిలోని స్వార్థాన్ని తీసివేయాలి

ఎలక్ట్రిసిటీ ఉంది. ఉపయోగించుకుంటున్నాం. ఎలా ఉపయోగించుకుంటున్నాం అంటే ఎలక్ట్రిసిటీ యొక్క ధర్మాలని తెలుసుకుని. ఒక చిన్న disconnection ఉంది. నేను 70 వేల కిలోమీటర్ల నుంచి వైరుతో కనెక్షన్ తెచ్చుకున్నాను మాష్టారు, ఆఖ్రాల్ ఒక చిన్న, ఒక మిల్లీమీటర్లలో వెయ్యో వంతు కనెక్షన్ పోతే కరెంట్ రాదా? రాదు. నువ్వు రాదా అని బెదిరిస్తే, అదేం బెదరదు. దాన్ని బ్రతిమాలుకుని దాన్ని స్తోత్రాలు చేసి, పక్కింట్లో వెలుగుతున్నావు, అక్కడ వెలుగుతున్నావు, నువ్వు దయామయుడివి, నీవు దయాసాగరుడివి, నువు కరుణా సముద్రుడివి. అవునా, కాదా అని మళ్ళీ వాడ్నే అడుగుతాం. నవ్వు ఉన్నావా లేదా అని అడుగుతాం. ఇలాంటి మూర్ఖత్వాలు మానేసి, సర్వజనీనమైనటువంటి ప్రకృతిలో ఉన్నటువంటి ఈ మూడు రకాల ధర్మాలను - సూర్యుడు యొక్క ధర్మాన్ని, చంద్రుడు యొక్క ధర్మాన్ని, అగ్ని యొక్క ధర్మాన్ని ఉపయోగించుకునేటటువంటి ఒక యూనివర్సల్ రెలిజియన్ తయారు చెయ్యవలసియున్నది. ఆ రెలిజియన్ ఇది వరకు కూడ ఉండేది. కాని ఆ రెలిజియన్స్ కాలగర్భంలో కలిసిపోయాయి. ఎంచేతంటే ఈ రెలిజియన్స్ స్వార్థపరులైన మానవుల చేతిలో పనికిరావు. స్వార్థరహితులైన మానవుల చేతిలోనే ఈ యూనివర్సల్ రెలిజియన్ పనిజేస్తుంది. దానికి ఏ విధమైనుటవంటి steps తీసుకోవాలి, ఆ ధర్మము యొక్క పునాదిరాళ్ళు ఎలా పడతాయి అనేది ఈ కార్యక్రమంలో భాగం పంచుకునేవారు చేసుకుంటారు.

## అన్ని మతాలు విశ్వధర్మం స్థాయికి ఎదగాలి

మరయితే ఏం చేయాలి? మన రెలిజియన్ విలువలు అవీ పొగొట్టుకుకోవాలా? పొగొట్టుకోనక్కర్లేదు. ఆ విలువల్ని పెంచుకోవాలి. Hinduism can jump into Viswakutumbam. మిగతా రెలిజియన్స్ కూడ ఆ లెవెల్‌కి jump అవగలగాలి. అంచేతే నాకు తెలిసినంత వరకు ఇండియా ఎక్కడికి ఆక్రమణలు చేయటానికి వెళ్ళినట్టు దాఖలాలు లేవు. ఉన్నాయా? బుద్ధుడు వెళ్లాడు కాని, it is a spiritual conquering. మిమ్మల్ని కన్విన్స్ చేసి, మీరు ఈ విధంగా జీవించండి అని చెప్పి ఇతర దేశాలకి వెళ్ళాడు కాని, నేను చక్రవర్తిని అయిపోవాలి అని వెళ్ళలేదు. ఎందుకంటే we always think the entire earth is ours. దేశకాల పరిస్థితుల్లో ఇక్కడ పుట్టాం అని భావన మనకుంది. ఈ Religion wingలో మనం ఈ విధంగా ప్రయత్నం చేయాలి. హిందూయిజం, ఇస్లామిజం, క్రిస్టియానిటి మొదలైన అన్ని మతాలు ఈ విశ్వ ధర్మానికి ఎదగటానికి అవసరమైన ప్రయత్నాలు చేయాలి.

అనేక మంది భవిష్యత్ ద్రష్టలు గత ఆరు శతాబ్దాల నుంచి ఈ రానున్న రెండు సంవత్సరాలలో అనేక అద్భుతాలు జరుగనున్నాయి అని తెలుపుతున్నారు. ప్రకృతి ఎంత అనుకూలించినా, వాతావరణము ఎంత సహాయకారిగా ఉన్నా మానవ ప్రయత్నము లేకపోతే కాలపురుషుడు తాను సాధించదలచిన మార్పులను సాధించటానికి అనేక కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అలా కాకుండా సమస్త మానవాళి ప్రేమతో, ఆనందంతో రాబోయే నూతన మార్పులను పరిపూర్ణ ఆదరణతో స్వీకరిస్తే మహాకాలునికి, అతని అనుచరులకు మార్గం సుగమం అవుతుంది.

21వ శతాబ్దం - ఉజ్వల భవిష్యత్తు అని చాటిచెప్పిన పూజ్య గురుదేవుల భవిష్యత్ కథనము మూడు లక్ష్యాలను సాధించటంవల్ల సాధ్యమవుతుంది.

1. వసుధైక కుటుంబకం : ఏవిధమైన భౌగోళిక ఎల్లలు లేకుండా పృథ్వి అంతా ఒకే రాష్ట్రంగా జీవించగలగటం.
2. ఒకే ధర్మము : లక్ష్య శుద్ధి కలిగిన మానవులందరికి ఒకే గమ్యం తెలప్పగలగటం.
3. ఒకే భాష

పై మూడు లక్ష్యాలు సాధించటానికి ప్రపంచములోని శిష్య పరంపర అంతా కూడా 12 సమూహాలుగా ఏర్పడి ఆచరించటానికి ఏర్పరుచుకున్న కొన్ని మార్గదర్శక సూత్రాలే ఈ **ఋషి ప్రణాళిక అవతరణ కూటమి.**

## NEW GROUP OF WORLD SERVERS

## జరగబోతున్నది అర్థం చేసుకోమని బ్రెయిన్‌వాష్ చెయ్యాలి

మొట్టమొదటి ప్రపంచానికి సేవ చేయగలిగేటటువంటి ఒక సమూహం ఏర్పడాలి. ఇది ఎవడూ తయారు చెయ్యడు. ఇప్పుడు రోటరీ క్లబ్బు, లయన్స్ క్లబ్, వీళ్ళకి ఎవడు చెప్తున్నాడు, Eye Camp నిర్వహించు, అవి నిర్వహించు అని. గవర్నమెంట్ చెప్తోందా? వాళ్ళకి ఆర్డరిస్తోందా? కాదు కదా! మరి వాళ్ళు ఎందుకు చేస్తున్నారు? చెయ్యాలని ఉంది. సేవ చెయ్యాలని ఉంది. అలాగ ఈ విషయ పరిజ్ఞానం మనం ఈ రెండు మూడు నెలల్లోనే ప్రపంచానికి చాటి చెప్పగలగాలి. చాటి చెప్పగలగటానికి కావలసినటువంటి టెక్నాలజీ ఉంది ఇప్పుడు. టీ.వీ.లు ఉన్నాయి. కంప్యూటర్స్ ఉన్నాయి. కమ్యూనికేషన్ సిస్టమ్స్ డెవలప్ అయిఉన్నాయి. వీటన్నిటిని మనం ఉపయోగించుకుని, **war footing**లో ఇది జరగబోతోంది కనక, మీరు ఇది అర్థం జేసుకోండి అని బ్రెయిన్‌వాష్ చెయ్యాలి మనుషులకి. చెప్పాలి. ఇప్పుడు (రాజకీయ) పార్టీల వాళ్ళందరూ వచ్చి మాకు ఓటెయ్యండి అంటే మాకు ఓటెయ్యండి అని చెప్పుకోవటంలే. అలాగే మనం కూడ అడుగుదాం, ఋషులెవరో ఉన్నారట. వాళ్ళకి ఓటెయ్యండి అని. అది New group world servers.

## వివిధ ఆధ్యాత్మిక సంస్థల్లో ఈ ప్రపంచ సేవకులు దొరుకుతారు

దేవ పరివారం అని, గాయత్రీ పరివారం అని, సాయి పరివారం అని వీళ్ళందరూ గూడ చెప్పేది అదే. Golden age of Sai అంటారు వాళ్ళు. సహజీవనం అనేమో E.K. గారన్నారు. సహవాసం అని మోహర్‌బాబా అన్నాడు. సంజీవనివిద్య అని గురువుగారు హరిద్వార్‌లో చెప్పారు. అంచేత ఆ conceptలో ఈNew group of world servers రెడీ అవ్వాలి. వీళ్ళు ఎక్కడ దొరుకుతారు మీకు? పబ్లిక్‌లో దొరకరు మీకు. ఈ సంస్థలు ఉన్నాయే, (పై సంస్థలు లాంటివి) వాటిల్లో దొరుకుతారు మీకు. ఎంచేతంటే వీళ్ళకో అవగాహన ఉంది. పబ్లిక్ చదువుకుని ( ఈ విషయాలు), వాళ్ళు అర్థం చేసుకోగలుగుతే ఒ.కె. కాని దీనికి వెనకాతల ఉన్నటువంటి బ్యాక్‌గ్రౌండ్ అర్థం చేసుకుని, ఒక దేవుడున్నాడు, ఒక వ్యవస్థ ఉన్నది, ఒక గురువు ఉన్నాడు. ఆ గురువు యొక్క అనుగ్రహం వల్ల మనం అనేకమయినటువంటి బాధల్ని దాటి, సవ్యమైన మార్గంలో వెళ్ళగలము అనేటటువంటి world serversని మనం తయారు చెయ్యాలి. ఈ భావనతో ఉన్నవాళ్ళు. మనకేం లాభమొస్తుంది అనే వాళ్ళు పనికిరారు.మిలటరీ వాళ్ళకేం లాభమొస్తుంది? అలాగే మనకేం సుఖాలు వస్తున్నాయి, ఏం లాభాలు వస్తున్నది అన్నది కాదు, ఈ విషయ పరిజ్ఞానాన్ని మేం పది మందికి చెప్తాము అనేటటువంటి Group of world serversని ముందు తయారు చెయ్యాలి.





## ఆహ్వానం

మహాకాలుడు మానవజాతికి అందించిన ఈ అపురూపమైన సదవకాశంలో ఈ క్రింది మూడు కేటగిరీలలో. ఏదో ఒక కేటగిరీలో కాని లేదా మూడు కేటగిరీలలోగాని పాల్గొనవచ్చును. మీ యొక్క భాగస్వామ్య వివరాలను మాష్టారుకు ఏప్రిల్ 15లోగా తెలియ జేయండి. అడ్రసు: డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ, ప్లాట్ నెం : 50, ఎన్.జి.జి.ఓ. కాలనీ, వేణుగోపాల్ నగర్, గుంటూరు-6.

## మొదటి విభాగము - పూర్తిగ సాధకులు (1000 మంది)

**1వ కేటగిరి :** సాధనలు చేసుకునేవారు హాయిగా సాధనలు చేసుకోండి. సాధన కూడ చాలా ఇంపార్టెంట్. బిల్డింగ్స్ కట్టేసి సాధకులు లేకపోతే ఏం లాభం? సాధకులు క్రమం తప్పకుండా ఎంత తీవ్రస్థాయిలో సాధన చేస్తారో, సాధన మాత్రమే చేయండి. మిమ్మల్ని మీరు టిక్కు పెట్టుకోండి. ఇంక అక్కడ ఒళ్ళు దాచుకోకండి. నేను ఎప్పుడూ రిపీటెడ్‌గా చెప్తాను కదా, ఇప్పుడు ఇంటర్మీడియట్‌లో జాయిన్ అయిన వాళ్ళు 20 పర్సంటే ఎందుకు పాసవుతున్నారు? ఎంచేతంటే మిగతా 80 మంది చదవటం లేదు కనక. రెసిడెన్షియల్ కాలేజీలో మరి సెంటుపర్సెంట్ రిజల్ట్స్ ఎందుకొస్తున్నాయి? కర్ర పట్టుకుని చదివిస్తున్నారు కనక. నేను చెప్పింది అర్థం చేసుకోండి. సాధకులు, ఏ సాధకులు ప్రపంచం అనేటటువంటి ఆశ్రమంలో ఉన్న సాధకులు. ఈ ప్రపంచాన్ని ఎవడు నిర్మించాడు? భగవంతుడే నిర్మించాడు. నువ్వేం నిర్మించలేదు. నువ్వు ఇల్లు కట్టుకోలే. ఆ అవగాహన రావాలి. మీరంతట మీరే ఇల్లు కట్టుకోగలుగుతే, చాలా మంది ఉన్నారు, డబ్బు ఉండి, ఇల్లు కట్టుకోవాలనుకుని కట్టుకోలేని వాళ్ళు. ఈ పృథ్వీమండలంలో ఉన్న ఇల్లు కూడా ఆశ్రమంలో ఒక భాగమే. ప్రతి ఇల్లు కూడ ఒక ఆశ్రమం అవ్వాలి. సాధకులు అలా తయారవ్వండి. ఇటువంటి వాళ్ళు 1000 మంది పేర్లు నాకు పంపించండి.

## రెండవ విభాగము - సాధకులు మరియు అంశదానము పాటించేవారు (ఎన్ని లక్షలు అయినా)

**2వ కేటగిరి :** సెకండ్ వెరైటి ఉంది. రెండు సంవత్సరాలకి ఒకసారి రూపాయి ఇస్తాం. కరెక్ట్‌గా లెక్కజాసుకోండి. రెండు సంవత్సరాలకి ఒక రూపాయి యివ్వండి. రూపాయిన్నర యిస్తే ఒప్పుకోం. రెండు సంవత్సరాలకు ముందు రూపాయి యిస్తే ఒప్పుకోం. మీరు ఏ కేటగిరీలో ఎలా చేసుకుంటారో క్లియర్ చేసుకోండి. ఎవరు ఏది చెయ్యాలో అది చెయ్యండి. డబ్బు ఇస్తేనే మీరు పనికివచ్చేవాళ్ళు అనేటటువంటి ఆ పరమ విచిత్రమైన మౌఢ్యం నుంచి బయటకురండి. ఈ కేటగిరీలో మీరు ఎంత సాధన చేయగలరో అంత, వింత అంశదానం యివ్వగలరో అంత, అంటే రెండు పనులూ చేస్తారు. ఇది ఎవరో అడిగితే చేయటం కాకుండా మీరు నిర్ణయించుకున్న సాధన, యివ్వదల్చుకున్న అంశదానము ప్రతి రోజు సిన్సియర్‌గా చేయాలి. అంశదానము పావలా కావచ్చు, 100 రూపాయలు కావచ్చు. ఈ కేటగిరీలో New form attitude గల (ఈ విధంగా ఉంటే బాగుంటుందనే వాళ్ళు) ఎన్ని లక్షల మందిని అయినా జేర్పించవచ్చు. వాళ్ళ పేర్లు నాకు పంపించండి.

## మూడవ విభాగము - నెలకు 1000 రూపాయలు అంశదానం యిచ్చేవారు (1000 మంది)

**3వ కేటగిరి :** సాధన చేయలేము కాని నెలకు వెయ్యి రూపాయలు ఇస్తాము అనే వారు ఈ కేటగిరీలోకి వస్తారు. వీరు ఖచ్చితంగా నెలకు వెయ్యి రూపాయలు యివ్వాలి. ఒక రూపాయి కూడ తక్కువ కాకూడదు. ఈ 1000 రూపాయలు స్వయంగా కాని, లేదా తమ బంధుమిత్రులతో కలిసి అయినా యివ్వవచ్చు. లేదా ప్రతి నెలా ఒక వెయ్యి మంది దగ్గర ఒక్కొక్క రూపాయి తీసుకుని యివ్వవచ్చు. కాని ఖచ్చితంగా ప్రతి నెలా యివ్వాలి. ఇటువంటి వాళ్ళు 1000 మంది కావాలి.

నిజమైన ఆధ్యాత్మికతతో పెట్టుబడి నష్టపోవుట అనేది జరగదు. కుటుంబ వెయ్యి రెట్లు అది తిరిగి లభిస్తుంది. ఆత్మ వైభవ సంపాదనయే జీవిత సార్థకత. నేను నా ప్రియ జనులందరికి ఈ సలహానిచ్చి ప్రోత్సహిస్తాను. ఇప్పుడు కూడా నా అనుభవాలను ఉదాహరణగా ఇచ్చి, నాతో తిన్నగా సంపర్కం లేకపోయినా నాకు నాకుగాని, నా సలహాకు గాని ఏ విధమైన ప్రాముఖ్యత నివ్వదలచినా తమ జీవన విధానానికి ఆత్మిక ప్రగతి సాధన కూడా తప్పనిసరిగా కలుపుకొనండి. దీనవల్ల వారు ఏమీ నష్టపోరు. ఇంకా చాలా లాభంలో ఉంటారు.

❀ ❀ ❀

. . . కాని సూక్ష్మ శరీరము మూడు వేల నూట ఇరవది ఐదు రెట్లు పెరిగి, సామర్థ్యము పెంచుకుని అత్యద్భుతంగా మారుతుంది.

❀ ❀ ❀

ఇకముందు దేశ, జాతి, లింగ, ధర్మ, బాషా బంధములు లేకుండా ఎక్కడ ఎప్పుడు ఎటువంటి అవసరం ఏర్పడుతుందో నా సామర్థ్యమును సమయానుకూలంగా ఉపయోగిస్తాను.

❀ ❀ ❀

2000 A.D వరకు అమాయకులు మాత్రమే నేను చనిపోయారనుకుంటారు. నా యొక్క ఈ దృశ్యమాన స్థూల శరీరంతో దర్శన, పరామర్శ కార్యక్రమాలు జరగకపోయినా, నేను నా నిర్ధారిత కార్యక్షేత్రములోని బాధ్యతలను పూర్తి చేయటానికి ఇంకా అనేక రెట్ల తత్పరతతో పని చేస్తాను అని విజ్ఞులు (తెలిసిన వారు) గుర్తుంచుకోండి.

❀ ❀ ❀

అణు యుద్ధం ఆగిపోవటమే కాక వర్గాలు, రాజనీతిజ్ఞులు తమ తమ సామర్థ్యానుసారం ఆక్రమించుకున్న దేశ విభజన రేఖలన్నీ చెదిరిపోతాయి. ఈనాడు ప్రపంచ పటంలో ఏ దేశం ఎక్కడ కనిపిస్తున్నదో అవేమీ అచ్చట కనపడవు. ఒక విశ్వ రాష్ట్రము నిర్ధారించబడి దానికి కావలసిన శాసన, పారిశ్రామిక రవాణా సౌకర్యాలకు అవసరమయ్యే విభజన జరుగుతుంది.

❀ ❀ ❀

సమాజంలో ఈనాడు ఉన్న అనేక దుష్ప్రవృత్తులకు కారణము స్వతంత్ర ధనోపార్జన, దానిని ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టగలిగే వీలు. దుష్ప్రవృత్తులను తగ్గించటానికి పోలీసు, సైన్యము, న్యాయ స్థానాలు సరిపోవు. ఈనాడు గల ధన సంబంధమైన స్వేచ్ఛమీద అంకుశం ఏర్పడాలి. రాబోయే అర్థతంత్ర స్వరూపం ఇలాగే ఉంటుంది.

- పండిత శ్రీరామశర్మ ఆచార్య


Printed & Published by Editor P. Sita Ramudu SWARNAYUGAMU, Gayatri Building [illegible], Dr. Subhadra Hospital Complex, Near Nalaraj Theatre, Bhimavaram, W.G. Dist.

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి-2 ఏప్రిల్ 1998 సంచిక-3





రామ్ మంత్రశక్తితో భవిష్యత్ విధాత అయిన
**హనుమంతుడు**



## విషయసూచిక


1. శ్రీరామకృష్ణ సందేశము 1
2. ఋషి ప్రణాళిక అవతరణ కూటమి 4
3. ఋషి ప్రణాళిక అవతరణ కూటమి నందలి వివిధ విభాగాలు 6
(ఆస్ట్రాలజి, ఎక్స్‌టర్నలైజేషన్ ఆఫ్ హైరార్కీ, ఫైనాన్స్, ధర్మము, విద్య, యజ్ఞాలు, మానవ వనరులు, పర్యావరణం)
4. మంత్ర విజ్ఞానము - రామ్ మంత్ర సాధన 18


పై వ్యాసాలన్నీ మాష్టారు, డా॥ ఎం. శ్రీరామకృష్ణగారు మార్చి 29 వ తారీఖున యిచ్చిన ఉపన్యాసాలు నుండి వ్రాయబడినవి.


**స్వర్ణయుగము చందా వివరములు**

| | | | |
|---|---|---|---|
| 6 నెలలకు | - | 60–00 | (రూ. 30 /- లు విలువజేసే 2 పుస్తకాలతో) |
| సంవత్సరము | - | 120–00 | (రూ. 60 /- లు విలువజేసే 4 పుస్తకాలతో) |

(పోస్టు ఖర్చులతో కలిపి)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా ☎ 24650

**పి. సీతారాముడు**

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్,

నటరాజ్ థియేటర్ వద్ద,

**భీమవరం - 534 202.** ప॥గో॥జిల్లా.


# శ్రీరామకృష్ణ సందేశము



సుకృతావిల్లా, 50.
వేణుగోపాల్ నగర్, గుంటూరు.
27-4-98.
10-45 A.M.

*ఆత్మీయ యుగసైనికులారా,*

గడచిన ఏప్రియల్ నెల మనకు ఒక అద్భుతమైన ఉత్సాహాన్నీ, కార్యప్రణాళికను అందించింది. తెలుగు సంవత్సరాది "ఉగాది"రోజున ఋషి ప్రణాళిక అవతరణ కూటమి కార్యక్రమము భూమిమీద ఋషుల అవతరణకు నాంది పలికింది. సప్తఋషుల ప్రణాళికయైన **ఒకే విశ్వము, ఒకే ధర్మము, ఒకే భాష** అనే సమన్వయ బీజాలు ఈ రామ నవరాత్రులలో ప్రతి ఒక్కరూ తెలుసుకొనగలిగారు. 12 విభాగములు నిర్దిష్ట కార్యక్రమాలను పూర్తిచేయుటకు ఏర్పడ్డాయి. అవి

1. Ministry of Astrology (జ్యోతిషశాస్త్రము)
2. Ministry of Heirarchy (సూక్ష్మజగత్తులో వ్యవహరిస్తున్న విశ్వ పరిపాలనా కూటమి బాహ్య అభివ్యక్తీకరణ)
3. Ministry of Finance (ఆర్థిక శాస్త్రము)
4. Ministry of Health (ఆరోగ్యము)
5. Ministry of Education (విద్య)
6. Ministryof Yagnas (యజ్ఞాలు)
7. Ministry of Cultural Activities (సాంస్కృతిక కార్యక్రమాలు)
8. Ministry of Small Scale Industries (చిన్న తరహా పరిశ్రమలు)
9. Ministry of Environments (పర్యావరణము)
10. Ministry of Human Resources (మానవ వనరులు)
11. Ministry of Vedas (వేదాలు)
12. Ministry of Religion (విశ్వ ధర్మ స్థాపన)

స్వంత బాధ్యత మీద ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమములలో పాల్గొనవచ్చును. ఎవ్వరూ మిమ్మల్ని బొట్టు కాటుక పెట్టి ఈ బాధ్యతలను స్వీకరించమని బ్రతిమిలాడరు. కాళ్లమీద పడరు. ఏ క్రాంతికారినీ ఆ బాధ్యతలు స్వీకరించమని ఎవరూ అడగలేదు. స్వంత బాధ్యతతో వాటిని స్వీకరించి ప్రాణాలను సైతం సమర్పించారు.

ఋషి ప్రణాళికా అవతరణ కూటమి ద్వారా ఉద్భవించిన శక్తితో అనేక కుటీర పరిశ్రమలు స్థాపించబడటమే కాక రేపల్లె వద్ద కొత్తపాలెంలో 24-4-98వ తారీఖున '**శ్రీకలానిధి ట్రస్టు**' అవిర్భవించి సుమారు విభిన్న ప్రదేశములలో వున్న 26 యకరములలో రసేశ్వరాలయము, రాసేశ్వరీదేవి ఆలయము, చంద్రవిద్యాపరముగా శ్రీవిద్య యొక్క బీజారోపణ, సమీప భవిష్యత్తులో సముద్రపు ఒడ్డున, కృష్ణానది ఒడ్డున **సంజీవినీ విద్య**కు బీజారోపణ చేయడానికి ప్రణాళికలు సిద్ధమైనవి.

వేటపాలెం వద్ద 25-4-98 వ తారీఖున 'జ్ఞానసాగర ట్రస్టు' ఏర్పడి, 3 అడుగుల ఎత్తుగల 'దత్త' విగ్రహాన్ని 5 రోజులలో ప్రతిష్టించి ఒక అద్భుతాన్ని సృష్టించడమే కాక 16 యకరముల స్థలములో 'జగద్గురు స్వరూపమైన దత్తుని 16 అవతారముల ద్వారా సకల ప్రపంచానికి, సృష్టి కోటికీ కూడా వున్న ఒకే గురుసత్తా యొక్క ప్రాచీన కార్యక్రమాలను విశదీకరిస్తూ నూతన విశ్వధర్మస్థాపనకు మతాలన్నిటినీ ఏకీకరణ చేయుటకు కావలసిన అనుసంధాన కార్యక్రమము రూపుదిద్దుకుంది.

26-4-98వ తారీఖున 'ధృవనక్షత్ర సమాఖ్య' తరపున మేదరమెట్ల వద్ద సుమారు యకరములో అంతర్జాతీయ కార్యాలయానికి 'సమర్పణ' అనే పేరుతో భవన నిర్మాణానికి పునాది వేయబడినది. మేదరమెట్లకు సుమారు 5 కి.మీ. దూరంలో వున్న ఎర్రబాలెంనందు సుమారు 18 ఎకరముల స్థలములో సూర్యకిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రము VIBGYOR Acadamy (సప్తరస్మి పీఠం) అను పేరుతో అంకురార్పణ జరిగింది. అదే రోజున సింగరకొండవద్ద 'శ్రీ జగన్మాతృకా పీఠం"సుమారు 4 యకరముల స్థలములో ఏర్పడింది. 6-5-98 ఉదయానికి అక్కడ 'త్రిముఖీ గాయత్రీ స్థాపన', 3 కుటీరాలు తగు వసతిలో ఏర్పడి 108 యజ్ఞకుండీలతో ఒక కార్యక్రమం జరిపించడానికి 'కార్యాచరణ సభ్యులు' నిర్ణయించారు. ఇంతేకాక 41 రోజులలో అనగా జూన్ 6వ తేదీనాటికి 24 జగజ్జనని యొక్క గాయత్రీ మంత్రాక్షర పీఠములు కూడా స్థాపించబడి 5 రోజుల సాధనా శిబిరముతోపాటు 'మహోత్సవ' కార్యక్రమాలూ జరిపించబడతాయి.

ఋషి ప్రణాళికా కూటమిలో ఆవిర్భవించిన శక్తిధారలు నెల తిరగక ముందే చూపించిన పరిణామాలు భూమిమీద సప్తఋషుల అవతరణ జరిగినదనటానికి నిదర్శనము. యుగసైనికులయిన మీరు ఈ నవరాత్రికి ఈ క్షేత్రాలన్నీ సక్రియమైన కార్యక్రమములు నిర్ధారించుకొని దేవీ నవరాత్రి శక్తిధారలను కూడా ఆయా స్థలములలో దింపుకొని ఒక అంతరరాష్ట్రీయ ( International) చైతన్యధారకి అనకట్ట నిర్మిద్దాం. యుగసైనికులైన మీకు యిప్పటికే మీ శక్తి అర్థం అవుతుంది. (కలలు కనేవారిని మినహాయించి) మీ శక్తిని సక్రియముగా చూపిస్తారని ఆశిస్తూ...

మీ

**శ్రీరామకృష్ణ**

# స్వర్ణయుగము

**పరిజనులకు నమస్కారములు,**

స్వర్ణయుగావతరణకు సమర్పించబడిన తొలి పుష్పం సూర్యకిరణ విజ్ఞానాన్ని అందించే గాయత్రీ మంత్రము పరిజనులకు అందివ్వటం జరిగింది. ఈ సంచికలో 29-3-98 నుండి 5-4-98 వరకు (రామ నవరాత్రులలో) సుకృతావిల్లాలో జరిగిన ఋషి ప్రణాళిక అవతరణ కూటమి సాధనా శిబిరంలో మాష్టారు ఇచ్చిన ప్రారంభ ఉపన్యాసములను అందిస్తున్నాము. నూతన యుగాన్ని నిర్మించటానికి పన్నెండు విభాగాలలో జరగవలసిన ప్రయత్నాల గురించి వాటి యొక్క దిశాగమ్యాల గురించి మాష్టారు ఇచ్చిన మిగతా ఉపన్యాసములను ప్రత్యేక పుస్తకముల ద్వారా అందించటానికి ప్రయత్నం చేస్తున్నాం.

కేవలము ఒక నెలరోజుల వ్యవధిలో వివిధ చోట్ల బృహత్తర కార్యప్రణాళికలతో ఏర్పడిన ట్రస్టులు, ఆశ్రమాలు ప్రస్తుతము జరుగుతున్న ఆధ్యాత్మిక విప్లవాల యొక్క తీవ్రగతికి నిదర్శనంగా గుర్తించి వాటిలో మనము క్రియాన్వితులం అవటమే కాకుండా భావసారూప్యంగల బంధు మిత్రుల యొక్క భాగస్వామ్యానికి ప్రయత్నం చేస్తూ, ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని ప్రపంచానికి అందించటానికి జరుగుతున్న కార్యక్రమాల వేగంతో సమానంగా పరిగెట్టటానికి అవసరమైన శక్తి సామర్థ్యాలను అనుగ్రహించవలసినదిగా గురుసత్తాను ప్రార్థిద్దాం.

**జై మహాకాల్ - జైజై మహాకాల్**



# శ్రీరామకృష్ణ సందేశము

సుకృతవిల్లా,
గుంటూరు, 10-4-98
11.30 A. M.

***ఆచరణ యోగ్యమైన ఆధ్యాత్మిక పథంలో***
***నాతోపాటు నడిచే ప్రియమైన సాహసవంతులకు,***

ఈ మార్గంలో ప్రాథమిక దశలో లేరని భావిస్తూ ఆధ్యాత్మిక పథంలో, ఆదర్శవంతమైన, అత్యున్నతమైన శిఖరాలను అధిరోహించటానికి అవరోధం గావించే భౌతికమైన, మానసికమైన, ఆధ్యాత్మికమైన, ప్రమాదకరమైన ఇబ్బందులను సాహసోపేతముగా దాటుకుంటూ ముందుకు వెళ్ళగల్గుతున్నారని ఆశిస్తున్నాను. ఈ పంక్తులు జన్మజన్మాంతరాల వరకు సాధనా పథముగల్గిన మన ఆధ్యాత్మికతలో గురి తప్పకుండా లక్ష్యము, దానిక్కావల్సిన సాధనములు, దానిక్కావల్సిన పృష్ఠభూమిని మీరు తెల్సుకొనగల్గటానికి ఉపయోగపడతాయి. సత్యమనే కొండలో ఏర్పడిన దారుల గుండా పయనించటానికి కొన్ని మార్గ దర్శక సూత్రాలను మనం నిరంతరం గుర్తుంచుకోవాలి.

మొదటిది, ఒక శాశ్వతమైన నియమం ఉంది. దాని ప్రకారము" బహ్మసత్యము. ప్రపంచమంతా ఆత్మమయమే. ఈ భూమి, ఈ జీవితము, ఈ మనుషులు - ఆత్మకు బాహ్యమైందేదీ లేదు. మన ముందు బ్రహ్మ, మన వెనుక బ్రహ్మ మన ప్రక్కల దక్షిణాన, ఉత్తరాన కూడా బ్రహ్మమే! మన పైన, క్రిందా కూడా ఉన్నది బ్రహ్మమే. సర్వత్రా వ్యాపించియున్నది అంతా ఆ బ్రహ్మ పదార్థమే!' బ్రహ్మ పదార్థమొక్కటే ఈ సువిశాల విశ్వమంతా నిండి యున్నది."
**(మాండుక్యోపనిషత్తు *I I* : 12)**

కానీ ఆచరణలోకి వచ్చేసరికి 'విశ్వమంతా మాయ' అనే నినాదం వినపడటం మొదలెట్టింది. బ్రహ్మసత్యం - జగన్మిథ్య' అని నిరాలంబోపనిషత్తు ఘోషిస్తున్నది.

సత్యాన్వేషకులమైన మనము ఎప్పుడు **విశ్వమంతా సత్యమనేది - బ్రహ్మ తప్ప మిగతాదంతా అసత్యంగా మారిందో** గమనించుకొని ఈనాడు తెరమరుగున పడిన ఆత్మయొక్క పదార్థము మీ నియంత్రణ శక్తిని తిరిగి పునరుద్ధరించవల్సియున్నది. ఈనాడు ఆధ్యాత్మిక క్షేత్రంలో సర్వత్రా వ్యాపించి యున్న సిద్ధాంతాలు, నమ్మకాలు మనోవైజ్ఞానిక రహస్యసూత్రాలనుంచి ఆత్మశక్తిని తిరిగి గుర్తించవల్సియున్నది. ఆధ్యాత్మిక పథంలో నడిచే వ్యక్తులు మనస్సు యొక్క శక్తిని గుర్తిస్తూ, మనస్సుకు ఆవల వుండి దానిని కూడా నియంత్రణ చేసే ఆ చేతనత్వము తెల్సుకోవాలి.

ఆలోచన్లు మనకు ప్రకృతి అందించిన అద్భుతమైన వరము. **కాని ఆలోచనా రహిత స్థితి** అంతకంటే గొప్ప స్థితి అని గుర్తించాలి. ఆ నిశ్శబ్ద మనస్సు స్థాయి పనిముట్టుగా ఉపయోగించుకుని చేతనత్వములోని విభిన్న స్థాయిలను అందుకొనుటయే అన్ని యోగములకు నిర్ధారిత లక్ష్యము.

చేతనత్వము యొక్క అనేక స్థాయిలు ఇచ్ఛానుసారము పొందే మహాత్ములు లక్ష్యశుద్ధిగల్గిన సాధకులకు ఎల్లప్పుడు మార్గదర్శనం చేయటానికి లభిస్తూనే ఉంటారు. చరిత్ర దీనికి సాక్ష్యము. మహాత్ములు, భవిష్యవక్తలు, జ్యోతిష్య శాస్త్రవేత్తలు, మునులు అంతేకాక మన ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేయగల్గే మనీషులు 1998 నుండి 2000 సం॥ కాలము ఆధ్యాత్మిక, రహస్యమయ, తెరవెనుకనుండి నడిపిస్తున్నటువంటి ఋషులకూటమి ఈనాడు భూమి మీదకు అవతరణకు సిద్ధముగా ఉన్నదని తెల్పుతున్నారు. సత్యాన్వేషకులమైన మనము మన వ్యక్తిగత ప్రగతిని చూసుకొనకుండా ఈ రానున్న 2 సం॥లో ఋషులద్వారా ఈ జగన్నాటక రంగంలో నడిపించబడుతున్న రీతిలో సక్రియ పాత్రధారులం కావల్సియున్నది.

భౌతికమైన జగత్తులో మీరు ఏవిధమైన భౌతిక, సామాజిక, ఆధ్యాత్మిక సంఘటనలతో సంబంధం ఉన్నా రాబోయే నూతన, స్వర్ణయుగ ఉషోదయంలో ఏ విధమైన సంకీర్ణమైన మనోవృత్తులు అడ్డుగోడలు లేకుండా పాలు పంచుకొనటానికి ఆహ్వానిస్తున్నాను. ఈ నవయుగము యొక్క ప్రధానలక్ష్యములలో

1. **ఏవిధమైన భౌగోళికమైన ఎల్లలు లేని ప్రపంచము**
2. **సూర్య, చంద్ర, అగ్ని విద్యాత్మకమైన ఆధ్యాత్మికత**
3. **మనోభావాలను పరస్పరం అవగాహన చేసుకోవటానికి ఉపయోగపడే ఒకే భాష.**

దీని కొరకు ఏర్పరచుకున్న 12 కూటముల గురించి స్వర్ణయుగములో ఇదివరకే అందించబడింది. ఇంత పెద్ద ప్రణాళికకు ఎవరు బాధ్యత తీసుకుంటారు? గురువుల జీవితాలే మనకు మార్గదర్శకం చేస్తున్నాయి. ఏ విధంగా వారు ఆత్మాహుతి చేసుకుని మానవాళికి మార్గదర్శనం చేస్తూ వచ్చారో అదే మార్గంలో బాధ్యతలను స్వీకరించి ఒకేవిశ్వము, ఒకే ధర్మము, ఒకే భాష అనే లక్ష్య త్రిపుటిని సాధించే ఆధ్యాత్మిక వీరులుగా మీరు మారుతారని ఆశిస్తూ

మీ **శ్రీరామకృష్ణ**

# ఋషి ప్రణాళిక అవతరణ కూటమి

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పధం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మ యోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యమ్
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥3సార్లు॥

## 2000వ సంవత్సరము నాటికి జరిగే నూతన సృష్టికి బీజారోపణ

యోగవిద్య అనేది సూర్యుడు దగ్గరనుంచి నేర్చుకోవాలి అని జగద్గురువు యొక్క వాక్యము. 'ఇమం వివస్వతే యో ప్రొక్తవాన్ అహమవ్యయమ్'. అంచేత సూర్యుడు దగ్గరనుండి మనం పొందగలిగేటటువంటి ఆ యోగము ఎ రకాలుగా ఉంటుంది? 5000 సంవత్సరాలనుంచి ఏదో పిచ్చిగంతులు వేస్తూ వచ్చాం మనం. యోగవిద్యకి ఒక స్పష్టమై అవగాహన లేదు. ఏం చేయాలో తెలియని, మనకి అవగాహన శూన్యమైనటువంటి స్థితిలో ఈ 2000 సం॥ నాటికి అద్భుతమైనటువంటి నూతన సృష్టిని మనం చూడబోతున్నాము అని అనేక మంది భవిష్యత్తు వక్తలు చెప్పిన దా బీజారోపణ పడాలి. ఆ బీజారోపణ కార్యక్రమం మనం ఈ తొమ్మిది రోజుల్లో (రామ నవరాత్రులు) చేయబోతున్నాం. నూతన సృష్టికి బీజారోపణ చేయటానికి తగిన అర్హత, తగిన బ్యాక్‌గ్రౌండ్, తగిన మానసిక స్థితి మనందరికి ఉం అర్హతా ఉంది. దానికి తగిన మానసిక స్థితి ఉంది. లేనిదేమిటి అంటే ఆచరణ లేదు. నిరంతరము భగవన్నామం జ చేస్తే అద్భుతమైనటువంటి శక్తులు వస్తాయని, మౌనంగా ఉంటే అద్భుతమైనటువంటి శక్తులు వస్తాయని అంద తెలుసు. కాని అది చేతకావటం లేదు. కాని ఈ రోజు నుంచి మాత్రము కేవలము అటువంటి వ్యక్తులము మాత్రమే కార్యక్రమాలు కలిసి చేసుకుందాం. మానసికమైన స్థితితో పాటు, మానసికమైన అవగాహనతోపాటు, ఆచరణ కూడినటువంటి వ్యక్తుల సమూహము మాత్రమే ఆ ఋషుల ప్రణాళికను క్రిందకు దింపగలదు. ఆచరణ లేకపో ఎవరూ ఏమీ చేయలేరు.

## సాధకులకు దారి చూపించే భగవద్గీత, ఆదిత్య హృదయం

కాని ఆచరణ గురించి మనం ఎన్ని రకాలుగా చెప్పుకుంటున్నా, ఏ విధంగా చెప్పుకుంటున్నా కూడా అ సంస్కారాలు అడ్డు తగులుతూ ఉంటాయి. ఆ సంస్కారాలు అడ్డు తగలకుండా ఉండటానికి మన దగ్గర ఉన్నటువం అద్భుతమైన పుస్తకం ఏమిటి అంటే భగవద్గీత. సాధకుడు కన్‌ఫ్యూజ్ అయిపోయినటువంటి స్థితిలో, ఏమి చేయా తెలియనటువంటి స్థితిలో ఏ విధమైనటువంటి మార్గాన్ని అతను అనుసరించాలి అని తెలియజేసేటటువంటి భగవద్గీత. కాని భగవద్గీతకి కూడా మూలమైనటువంటి ఒక సోర్స్ ఏదైనా ఉందా అంటే, ఏ పుస్తకాన్ని ఆధారం చేసుకుని, ఏ సంఘటనని ఆధారంగా చేసుకుని భగవద్గీత మలచబడింది అని చెప్తే అది ఆదిత్య హృదయ అవుతుంది. రెండు సన్నివేశాలు ఒకటే. ఆ యుగాలలో దైవీ రాహిత్యము కలిగిన శక్తులు, దైవత్వము కలిగినటువంటిశక్తు మధ్య, ఆ యుగానికి, రాబోయే యుగానికి వారధిగా ఉండేటటువంటి వ్యక్తుల మధ్య సంఘర్షణ జరిగినవ సన్నివేశాలే.

## శృణుగుహ్యం సనాతనమ్ - ఆదిత్య హృదయం

త్రేతాయుగంలో కూడా సమానంగా అదే సన్నివేశం వస్తుంది. రాముడొక్కడే ఉంటాడు. ఎదురుగుండా బంగా



రథంమీద దానికి కావలసినటువంటి శస్త్ర, అస్త్రాలతో కూడి రావణాసురుడు కనిపిస్తూ ఉంటాడు. రాముడు దగ్గర ఏమీ ఉండదు. విచారంగా కూర్చుని ఉంటే 'రామ రామ మహాబాహో శృణుగుహ్యం సనాతనమ్.' కృష్ణుడు "చాలాకాలం క్రితం, పురాతన కాలంలో ఈ యోగాన్ని నేను సూర్యునికి చెప్పాను" అంటాడు. ఆదిత్య హృదయంలో కూడా (అగస్త్యుడు) 'రామరామ మహాబాహో శృణుగుహ్యం సనాతనమ్' సనాతనమైనటువంటి ఆ యోగవిద్యను నీవు నేర్చుకో. యేన సర్వా నరీన్ వత్స సమరే విజయిష్యసే. ఎందుకీ ఆదిత్య హృదయం చదువుకుంటూ ఉండటం అంటే యేన సర్వా నరీన్ వత్స, పుత్ర వాత్సల్యం కలిగినటువంటి గురువు చెబుతున్నాడు. వత్సా! పుత్రుడా, యుద్ధంలో ఏ విధమైనటువంటి శత్రువులు ఉన్నాకూడ నీవు గెలవగలవు అని చెప్పి 24 శ్లోకాలలో ఆదిత్య హృదయాన్ని చెపుతాడు. ఆదిత్య హృదయం అంటే అర్థం ఏమిటి? ద సోల్ ఆఫ్ ద సన్. సూర్యుడు యొక్క ఆత్మ. మరి మనం కూడ మిగతావాళ్ళలాగ ఆదిత్య హృదయాన్ని పారాయణం చేసేసి, చాలా అద్భుతమైనటువంటి సాధనలు చేసేశాం అనుకుంటే ఏం లాభం? అంచేత ఆదిత్య హృదయంలో సూర్యుడు యొక్క ఆత్మఅంటే ఏమిటి? సవితాశక్తిని ఏమంటాం మనం? సూర్యుడు యొక్క ఆత్మ అనే అంటాం. తత్సవితుర్వరేణ్యం అన్నా కూడా సూర్యుడు యొక్క ఆత్మే. ఆ గాయత్రీ మంత్రం ద్వారా కూడ మనం ఆ సూర్యుడు యొక్క ఆత్మనే దర్శిస్తాం.

## నూతన యుగాన్ని తీసుకురావటానికి మనతో మనమే యుద్ధం చేసుకోవాలి

అంతే కాకుండా ఇక్కడ జరిగేటటువంటి ఆ యుద్ధం ఏంటో అర్థం చేసుకోండి. మనం ఏమైనా నూతన యుగాన్ని తీసుకొని రావటానికి యుద్ధం చేస్తున్నామా, చేయటం లేదా అంటే ఆ యుద్ధం మీతో మీరు చేసుకోవాలి. మీ జీవితాలు, మీ పర్సనల్ లైఫ్‌లోనే యుద్ధం చేసుకోవాలి. రామాయణ, మహాభారతాలలో జరిగింది కూడ అంతే. ఇక్కడా అదే జరుగుతోంది. మనమందరం కూడా ఎవరి జీవితాలు వాళ్ళం జీవిస్తున్నాం. ఇక్కడ కూడా మారాల్సింది, చేయవలసింది మీరే. అంతే తప్ప ఎక్కడో యుద్ధం చేస్తున్నాం అని కాదు. ఆ యుద్ధం మీతో జరగాలి. కాని అన్‌ఫార్చునేట్‌గా ఏమవుతోంది అంటే అసలు మనం ఏం చేస్తున్నామో గూడా తెలియకుండా సాధనలు చేస్తూ పోతున్నాం. మాష్టారూ, మేము సాధనలు చేయలేకపోతున్నాం అని నాకు చాలా ఫోన్‌కాల్స్ వస్తూ ఉంటాయి. చాలా మంచిది. అసలు సాధన చేస్తున్న వాళ్ళకి తెలుసా వాళ్ళు సాధన ఎందుకు చేస్తున్నారో అని నాకు చాలా డౌటు వస్తుంది.

## లక్ష్యం తెలియని కార్యక్రమం ఎంత గొప్పదైనా వేస్ట్

నేను మీకు అనేకసార్లు చెప్తూ ఉంటాను, లక్ష్యం తెలియకుండా ఏదైనా ఒక కార్యక్రమం చేస్తే, ఎంత గొప్ప కార్యక్రమమైనా అది ఎందుకూ పనికిరాని కార్యక్రమం అవుతుంది. ఎప్పుడూ ఒక కథ చెపుతుంటాను కదా! ఇద్దరు భార్యాభర్తలు వాళ్ళ నౌకరిని వైజాగ్ పంపించాలని మాట్లాడు కుంటున్నారు. నౌకరు విన్నాడు. వైజాగ్ వెళ్ళిపోయాడు. నాలుగు రోజుల తర్వాత తిరిగి వచ్చాడు. ఈ లోపులో వీళ్ళు, చాలా మంచి నౌకరే, సడన్‌గా చెప్పకుండా పారిపోయాడు, చెప్పిన మాట వింటూ ఉండేవాడు అని వీళ్ళు వెతుక్కుంటున్నారు. వాడు నాలుగురోజులు తరవాత తిరిగొచ్చాడు. ఎక్కడకి వెళ్ళిపోయావురా అన్నారు. మీరే కదండి అప్పుడు వైజాగ్ పంపిద్దామని మాట్లాడుకుంటున్నారు, మీరు చెప్పే ముందే వెళ్ళిపోయాను అన్నాడు. చాలా ఫాస్ట్ అన్నమాట. గురువుని మించిన శిష్యుడు. గురువు వాక్కు అలా దింపేస్తాడు అన్నమాట. ఇంతకీవాడు ఎందుకు వెళ్ళాడో వాడికే తెలీదు, తరువాత అసలు వాడ్ని ఎందుకు వైజాగ్ పంపించాలనుకున్నారో వీళ్ళు మర్చిపోయారు. కారణం ఏమిటంటే నాల్గురోజుల క్రిందట వాడ్ని ఏ కారణంతో వైజాగ్ పంపిద్దామనుకున్నారో ఆ సిటుయేషన్ ఆ రోజులేదు. ఈ నాల్గురోజులలో ఆ కారణం ఎగిరిపోయింది, అవసరమూ ఎగిరిపోయింది. మన సాధనలు కూడ అచ్చూ అలాగే ఉంటున్నాయి.

## జీవిత లక్ష్యాన్ని నిర్దేశిస్తున్న 'ఋషి ప్రణాళిక అవతరణ కూటమి'

ఈ వేళ నుంచి అయినా ఆ తప్పును మీరు సవరించుకోలేకపోతే ఏ బోర్డు అవుతే అక్కడ పెట్టామో, ఆ బోర్డు (ఋషి ప్రణాళిక అవతరణ కూటమి) కోసం మాత్రం మీరు పని చేయలేరు. మిగతాదంతా మీరు ఏం చేస్తున్నారో అది మిగతా సాధకులకు తెలియాలి, మిగతా గురువులకి తెలియాలి. మనం మాత్రం ఉద్దేశ్యహీనంగా, లక్ష్యరహితంగా జీవితాలు జీవిస్తున్నాం, ఆ లక్ష్యరహితంగా, ఉద్దేశ్యహీనంగా జీవితాలు జీవించకుండా రామాయణము కాని, మహాభారతము కాని

ఏమి ఆశిస్తున్నాయి, ఋషులు ఏం కోరుకుంటున్నారు అని చెప్పేదే మీ చేతులలో ఉన్న పుస్తకము, ఋషి ప్రణా అవతరణ కూటమి' అందులో పన్నెండు సమూహాలు ఉన్నాయి. ఆల్ మోస్ట్ ఒక్కొక్క పేజీలో ఒక్కొక్క సమూహం ఉం ముందు ఆ టైటిల్స్ చూడండి. ద మినిస్టరీ ఆఫ్ ఆస్ట్రాలజీ. పన్నెండు సమూహాలు ఎందుకు ఏర్పడి ఉన్నాయి అ ఉన్నవి 12 సమూహాలే కనక. సూర్యుడు ద్వాదశరాశులలోనే తిరుగుతాడు. పదమూడవ రాశి లేదు. మొన్న ఎప్పుడో సై మేగజైన్‌లోనో, న్యూస్‌పేపర్లోనో పదమూడవ రాశి గుర్తింపబడినదని చూశాను.. గుర్తింపబడినా ఈ పన్నెండు భాగమయ్యే ఉంటుంది. ఈ 12ని కావాలంటే 24 భాగాలుగా చేసుకోవచ్చు. దాన్ని 249 భాగాలుగా చేసినటువం జ్యోతిషశాస్త్రం, కృష్ణమూర్తి పద్ధతి అనే పేరుతో ఇప్పుడు లభిస్తోంది. కాని ఉన్నవి ఆ పన్నెండే. దాన్నే మనం భాగాలు చేసుకుంటాం. ఈ పన్నెండే ఎందుకు వస్తాయి అంటే సూర్యుడు పన్నెండు రాశులలో తిరుగుతాడు కనక.

# ASTROLOGY

# జ్యోతిషశాస్త్రము

## జ్యోతిషశాస్త్రము ద్వారా వేదవిద్యకు పునాది

సూర్యుడు స్వయంగా తనంతట తాను ప్రకాశిస్తే ఏవిధమైనటువంటి లక్షణాన్ని కలిగి ఉంటాడు, సెల్ఫ్ ఇల్యూమ్‌నేషన్, వేదాలు మనం ఏలా అర్థం చేసుకోవాలి, అ వేద విజ్ఞానం వెనకాతల ఉన్నటువంటి బ్యాక్ గ్రౌండ్ ఎలా వస్తున్నది అన్నది ఈ జ్యోతిషశాస్త్రము ద్వారా మనకు అర్థమవుతుంది. ఈ జ్యోతిషశాస్త్రము ఆ దృష్టికోణముతో చదువుకుంటూ జ్యోతిషశాస్త్రాన్ని కనక మనము పూర్తిగా మథించగల్గితే వేదవిద్యకి అసలైన సిసలైన ఫౌండేషన్ వేసిన వాళ్ళం అవుతాం.

## ఋషులు జ్యోతిషశాస్త్రాన్ని భౌతిక లాభాల కొరకు అందివ్వలేదు

కాని నేను ఫలానా రాశికి చెందినవాడిని కనుక నాలో ఈ లోపాలు ఉంటాయి, ఫలానా రాశి లక్షణాలే కదా నాలో ఉన్నాయి, అంచేత సహజమే కదా అలా అనుకోవటానికి మాత్రము, అలా జీవించటానికి మాత్రము జ్యోతిషశాస్త్రము చదవకండి. నాకు ప్రమోషన్ ఎప్పుడు వస్తుంది? మా అమ్మాయికి పెళ్ళి ఎప్పుడు అవుతుంది? దాని కోసం జ్యోతిషశాస్త్రము చదకండి. దాని కోసం జ్యోతిషశాస్త్రాన్ని ఋషులు మీకు అందించారు అనుకుంటే ఋషుల మీద నేను జాలి పడతాను. ఇప్పటికే నాకు ఋషుల మీద చాలా జాలి. పాపం వాళ్ళు ఎందుకు అనవసరంగా ఎందుకు ఇంత అవస్థ పడుతున్నారు అని ఇప్పటికే జాలి పడాల్సి వస్తోంది. ఏ విధమైనటువంటి భౌతికమైన, అదిభౌతికమైన ఆధ్యాత్మికమైన కోరికలు లేనటువంటి వాడు ఋషి.

## మన అంచనాల్లో ఋషుల వ్యక్తిత్వాలు- సదాశివ బ్రహ్మేంద్రస్వామి

ఋషి అనే సరికల్లా మన మనస్సుల్లో ఏ ఆలోచనలు మెదులుతాయి? సదాశివ బ్రహ్మేంద్రస్వామి అని ఈ కాలంలోనే మన ఆంధ్రప్రదేశ్‌లోనే పుట్టినటువంటి ఒక మహాయోగి. ఆయన ఒకసారి ఒక పొలం గట్టుమీద చేయి తలక్రింద పెట్టుకొని పడుకున్నాడు. అవధూత టైప్. గెడ్డాలు, మీసాలు అవి పెరిగి ఉన్నాయి. ఆయన ఎవడో ఎవడికి తెలుస్తుంది. పొలంలో ఉన్నటువంటి సామాను అవి దొంగిలించటానికి వచ్చాడేమో అని చెప్పి చుట్టు ప్రక్కల కాపలా ఉన్నటువంటి నౌకర్లు కర్రలు పెట్టి కొట్ట బోయారు. ఈయన పడుకొని ఉన్నాడు. ఈయన ఏమీ చేయకుండానే ఆ ఎత్తిన కర్రల చేతుల్తో అలానే ఉండిపోయారు. ఆ స్థలంలోనే వాళ్ళు ఫ్రిజ్ అయిపోయారు. ఈయనకు తెలియదు. పడుకొని ఉన్నాడు. కళ్ళు కూడా తెరచి చూడలేదు. సరే ఇంక కాసేపు అయిపోయాక ఆ పొలం తాలూకు అధిపతులు వాళ్ళు వచ్చి చూస్తే వాళ్ళ తాలూకు నౌకర్లు, కర్రలు పట్టుకొని చేతులు పైకెత్తి ఫ్రిజ్ అయిపోయారు. వాళ్ళు వచ్చి ఆయన కాళ్ళమీద పడితే మీరు ఎందుకు అవస్థపడుతున్నారు, ఏమీ జరగలేదే అంటాడు. కాపలా వాళ్ళు లేచి వెళ్ళిపోతారు. షిర్డి సాయి చరిత్రలో కూడా ఇలాంటి సన్నివేశమే వస్తుంది కదా! ఎవరో అతన్ని గబుక్కున కొట్టబోతే అతని చేయి అలాగే ఉండిపోతుంది. అది చూసి



ప్రక్క పొలం తాలూకు ఓనర్ ఈ పొలం తాలూకు ఓనర్‌తో ఈయన యోగి అవుతే అవ్వొచ్చు గాక. ఈయనకు తలగడ ఎందుకు అన్నాడు. ఈయన తలకింద చేయి పెట్టుకొని పడుకొన్నాడు కదా! ఎందుకు ఇది చెప్తున్నాను అంటే మన భారతదేశంలో యోగుల గురించి మనకున్న అవగాహన అది. అసలు చేయి తలగడలా పెట్టుకుంటే కూడా ఆయనకి తలగడ ఎందుకు అంటాం. భగవంతుని కూడా అలాగే అంటాం. ఆయన దగ్గరే మనం డబ్బులు అవి అడుగుతాం. కాని ఆయన మాత్రం సుఖంగా ఉండకూడదు. ఆయన మాత్రం చిరిగిపోయిన బట్టలే వేసుకోవాలి. షిర్డిసాయే కరెక్టు. సత్యసాయి కరెక్టు కాదు. దానికి వన్ ఆఫ్ ద రిజన్స్ ఏమిటి నాకు చెప్పేది ఏమిటీ అంటే సత్యసాయి బట్టలు ఎందుకు వేసుకుంటాడు, కారులో ఎందుకు తిరుగుతాడు? కాని ఆయన మాత్రం వీళ్ళకు కార్లు ఇవ్వాలి. బ్లెస్సింగ్స్. మన మానసిక దుష్టత్వం చూడండి. గురువు సుఖంగా ఉండకూడదు. భగవంతుడు సుఖంగా ఉండకూడదు. మళ్ళా భగవంతుడు విగ్రహాలు సుఖంగా ఉండాలి. భగవంతుడ్ని మాత్రం నీళ్ళలో ముంచేస్తాం. పాపం ఆయన ఎన్నిసార్లు ఊపిరి అడక చస్తాడో,ఏమో? రోజూ విగ్రహాన్ని తీసుకెళ్ళి పాలల్లో, పెరుగుల్లో ముంచేస్తాం. విగ్రహంలో దేవుడున్నాడు అనుకుంటాం. ఈ లోపులో ఏ టెలిఫోనో, టీ.వీ.లో స్పెషల్ ప్రోగ్రామో వస్తే, నీళ్ళలోనో, నూనెలోనో ఎందులోనే ముంచేసి ఉంటాం కదా! అలాగే వదిలేసి వెళ్ళిపోతాం. నిజంగా విగ్రహంలో దేవుడుంటే, ఉండేవాడు కూడా ఎక్కడికో పారిపోయి ఉంటాడు. వాడి ఆత్మ లీనం అయిపోయి ఉంటుంది. మన సాధన, ఉపాసన అది. ఆ పల్లెటూరి ఆసామి, ఈయన పెద్ద యోగిటరా, ఈయనకి తలగడా కావాలిట, చేయి పెట్టుకుని పడుకున్నాడు అన్నాడు. ఆయనకి వినిపించింది. మరి ఏమనుకున్నాడో ఏమో చూపిద్దాం మన మహిమ అనుకున్నాడు. చూపిద్దాం అని గాలిలో తేలి అక్కడ పడుకున్నాడు. అంతే రెండవవాడు ఎందుకిట అంత అహంకారం, నీకు తలగడా ఎందుకని వాడు అన్నాడే అనుకో, నీ శక్తిని చూపించాలా?' అన్నాడు. అప్పుడు ఆయన క్రిందకి దిగివచ్చి నాలో సూక్ష్మంగా అహంకారం వుంది, నాకు తెలియలేదు అని చెప్పి ఆ వ్యక్తిని పూజిస్తాడు.

## లక్ష్యం లేని అనుకరణ వలన ఉపయోగం ఏమిటి?

వాడెవడో ఏదో అంటే మనం కూడా అలాగే పోటాను పోటీల్లో పని చేస్తుంటాం. వాళ్ళేం చేస్తున్నారో, వీళ్ళేం చేస్తున్నారో మనం కూడ అదే చేయాలి. మన కార్యక్రమాల్లో కాని, మనం చేసేటటువంటి పనుల్లోకాని లక్ష్యం ఏం లేదు. క్రిష్టియన్స్ ఎలాగ వాళ్ళ ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారో మనం కూడ అలాగే చేయాలి. అలా చేసి మన మతం యొక్క గొప్పదనం చాటి చెప్పుకోవాలి అంటే అది ఎలా అవుతుంది? యూ ఆర్ ఫాలోయింగ్ దెమ్. వాళ్ళు అలా చేస్తున్నారు కదా మాష్టారు, మనం అలాగే చేద్దాం. మనం ఎప్పుడూ ప్రచారం చేసుకోలేదు. ఎప్పుడూ కూడ. ఎందుకిది చెప్తున్నాను అంటే వాళ్ళలాగే చేయాలి అని ఇన్నాళ్ళు మీరు ఆ తప్పు చేస్తూ వచ్చారు. మనం కూడ భగవద్గీతని ఫ్రీగా డిస్ట్రిబ్యూట్ చేసేద్దాం. చేస్తాం, ఇప్పుడు భగవద్గీత ఉన్న ఇంట్లో ఏ అధ్యాయంలో ఏ శ్లోకం ఉందో అడిగితే చెప్పగలిగే వాళ్ళు ఎంత మంది ఉన్నారు? ఎందుకు ఆ భగవద్గీతలు ఫ్రీగా డిస్ట్రిబ్యూట్ చేయటం? టి.టి.డి. వాళ్ళు ఎంత గొప్ప పని చేశారో, భగవద్గీత ఫ్రీగా ఇస్తున్నారు. ఎవరో ఫ్రీగా ఇవ్వకుండా రూపాయికి ఇస్తున్నారు అని కోపం. ఈ డబ్బంతా టి.టి.డి. వాళ్ళు ఏం చేసుకుంటారు? ఆ డబ్బంతా వీడికి ఇచ్చేసి ఉంటే ఆనందించే వాడేమో? అప్పుడు టి.టి.డి కరెక్ట్.

## అవ్యభిచారిణీ భక్తి, వ్యభిచారిణీ భక్తీ

ఇదంతా ఎందుకు చెప్పుకొచ్చాను అంటే మన భారతీయ యోగ సాంప్రదాయంలో ఏ విధమైనటువంటి కోరికలు లేకుండా, ఏ విధమైనటువంటి బంధాలు లేకుండా ఉండేటటువంటి వ్యక్తి జ్యోతిషశాస్త్రము వ్రాసి ఉంటే, వాడు ఇలాంటి వాటి కోసం వ్రాసి ఉంటాడా అన్నది మనం ఒకసారి ఆలోచించుకుని, అలాంటి వాటి కోసం మనం జ్యోతిషశాస్త్రం ఉపయోగించుకోకూడదు. దాన్నే ఏమంటాం అంటే అవ్యభిచారిణీభక్తి, వ్యభిచారిణి భక్తి అని రెండు రకాలుగా చెబుతాడు. వ్యభిచారము అవుతుంది ఇది. ఎందుకు వ్యభిచారము అవుతుంది? ఏ పని అయితే కూడదో ఆ పని చేయటం వ్యభిచరించుట అవుతుంది. దానికి సింపుల్ డెఫినిషన్ అంతే. మనం మొత్తం యోగశాస్త్రాన్ని, మొత్తం భారతీయ సాంప్రదాయాన్ని ఒక పెద్ద వ్యభిచారానికి ఉపయోగిస్తున్నాం. ఎందుకు అంటే దేనికి ఉపయోగించుకోకూడదో దానికి మాత్రమే భగవంతుణ్ణి ఉపయోగించుకుంటున్నాం. సాధనలు దేనికి ఉపయోగించుకోవాలి? ఆత్మసాక్షాత్కారానికి. కాని మనం సాధన ఎందుకు చేస్తున్నాం అంటే ఒకడు ఆరోగ్యం కోసం చేస్తాడు, ఒకడు పిల్లల కోసం చేస్తాడు, ఒకడు

ప్రమోషన్ కోసం చేస్తాడు. ఇలా రకరకాలుగా ఋషుల దృష్టిలో అతి హేయమైనటువంటి, మన దృష్టిలో అవి చాలా ముఖ్యమే, కాదనటంలేదు. కాని వాళ్ల దృష్టిలో దీని మీద మీకు ఆసక్తి ఉండకూడదు. ఏ విధమైనటువంటి భౌతికమైనటువంటివి కాని, కామమయ జగత్తుకి సంబంధించినటువంటివి కాని, కామము అంటే కోరికలు అనే కాదు, ఎనీ లింక్. మీరు దేనితోనైనా సంబంధం పెట్టుకున్నారు అంటే ఏదో కోరికతోనే పెట్టుకుంటారు. ఆఖరికి తీవ్రమైనటువంటి శత్రుత్వం కూడ భగవంతుడితో లింకే. మన రామాయణ, మహాభారత కథలలో జయవిజయుల కథ అంతే కదా! మీకు తీవ్రమైన అసహ్యం ఉన్నా కూడ అది లింక్‌గా మారిపోతుంది. అంటే ఏవిధమైనటువంటి కోరిక ఉన్నా కూడ అది లింక్‌గా మారిపోతుంది. అది ఉండకూడదు. ఇదంతా కాకుండా ఈ లింకు అదీ లేకుండా కేవలము ఒక మానసికస్థాయిలో అవగాహన చేసుకోవటానికి మీరు ప్రయత్నం చేసినా, అది కూడా తప్పే. ఆ మానసికస్థాయిని దాటి మీరు జ్యోతిషశాస్త్రాన్ని చదవాలి.

## జ్యోతిషశాస్త్ర అధ్యయనం ద్వారా ఆత్మతత్వ అవగాహన

ఈ జ్యోతిషశాస్త్రం యొక్క వివరణ మీకు లలితాసహస్రనామంలో చాలా స్పష్టంగా వస్తుంది. ఋషులు మనకి జ్యోతిషశాస్త్రము అందజేయటానికి చేసినటువంటి సంపూర్ణ ప్రయత్నం దేనికొరకు అంటే మీ శరీరంలో వున్నటువంటి జ్యోతిని, మీ శరీరంలో ఉన్నటువంటి ఆ జ్యోతి యొక్క నియమాలు ఎలా వున్నాయి, మీ శరీరంలో ఉన్నటువంటి ఆ భగవత్తత్వము ఎలా పనిచేస్తుందో తెలుసుకోవటానికి జ్యోతిషశాస్త్రము మీరు అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తే ఋషులు చేసినటువంటి మ్యాజిక్‌లు శాస్త్రపరంగా మీరు కూడ చేయగలుగుతారు. సైన్సు చదివినవాడు, కెమిస్ట్రీ చదివినవాడు రసాయనశాస్త్ర నియమాలు తెలుసుకుని రసాయనికమైనటువంటి మార్పులు ఎలా తీసుకురాగలుగుతున్నాడో జ్యోతిషశాస్త్రాన్ని కనక మీరు అధ్యయనం చేసుకుంటే మీలో ఉన్నటువంటి ఆత్మతత్వాన్ని స్పష్టంగా మీరు అర్థం చేసుకోగలుగుతారు. అదీ మీరు జ్యోతిషశాస్త్రంలో చదవవలసినది.

## మన లోపల, మన వెలుపల ఉన్న ఏడు గ్రహాల సంబంధ బాంధవ్యాలతో సంపూర్ణ సౌరమండల అవగాహన

జ్యోతిషశాస్త్రంలో పృథ్వీమాత, తత్సంబంధమైన వివరాలలో మనం మొట్టమొదట అర్థంచేసుకోవాల్సింది ఏమిటంటే ఈ పృథ్వీమాత, మధర్ ఎర్త్‌ని. వెంకటేశ్వరస్వామికి భూదేవి, శ్రీదేవి ఇద్దరు భార్యలు. అలాగే విష్ణువుకి కూడ భూదేవి, శ్రీదేవి. భూదేవి అంటే ఏమిటి మన శరీరంలో మూలాధారంలో ఉన్నటువంటి భూతత్వము. శ్రీదేవి అంటే ఏమిటి, మన శరీరంలో ఉన్నటువంటి శ్రీతత్వం. ఈ రెండింటికి మధ్య ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలు. జ్యోతిషశాస్త్రంలో మూలాధార చక్రంతో స్టార్ట్ అయి మన శరీరంలో ఏ యే చక్రంలో ఏ గ్రహాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో కూడ మనం చెప్పుకున్నాం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సూర్యుడు | - | అనాహతం | శుక్రుడు | - | విశుద్ధి |
| చంద్రుడు | - | స్వాధిష్ఠానం | శని | -. | మూలాధారం |
| కుజుడు | - | సహస్రారం | రాహువు | - | మూలాధారానికి 3 అంగుళాలు క్రిందన |
| బుధుడు | - | మణిపూరకం | కేతువు | - | సహస్రారానికి 3 అంగుళాలు పైన |
| గురువు | - | ఆజ్ఞా | | | |

( బ్రహ్మా మురారి స్త్రిపురాంతకారి భానుశ్శశి భూమి సుతౌ బుధశ్చ
గురుశ్చ శుక్ర శని రాహుకేతవః సర్వేగ్రహా శాంతి కరాభవంతు.

ఈ శ్లోకంతో పైన తెలియజేసిన చక్రస్థానాల వద్ద ఆయా గ్రహాలను ధ్యానంచేస్తూ వాటితో సంబంధాన్ని పెట్టుకునే నవగ్రహాల ద్వారా కుండలినీ జాగరణ విధానాన్ని మాస్టారు 7-3-97 నుండి 9-3-97 వరకు ఏలూరులో జరిగిన పిండాండ - బ్రహ్మాండ సమన్వయ విశిష్ట సాధనా శిబిరములో అందించారు.)

ఆ గ్రహాలకు, చక్రాలకు మధ్యన ఉన్నటువంటి సంబంధము అర్థం చేసుకుని, ఆ గ్రహాలు మన శరీరంలో



ఎక్కడెక్కడ ఉన్నాయో ఆకాశంలో వాటిని అక్కడక్కడ మనం పట్టుకోవచ్చు.

మన శరీరం ద్వారా వాటిని ఎలా పట్టుకోవచ్చు? మన దగ్గర మూడవ ఛానెల్లో ఈటీవీ వస్తూ ఉంటే, మీదగ్గర ఉన్నటువంటి టీ.వీ.లో, ఇంకో ఊర్లో, ఇంకో ఛానల్లో కూడ మీరు ఈటీవీని పట్టుకోవచ్చు. కాని ఎప్పుడు మీరు పట్టుకోగలరు, ఈటీవీ మహానుభావుడు ప్రసారణ చేస్తూ ఉంటే, సంప్రేషణ జరుగుతూ ఉంటే. అందుకే ఋషి ప్రణాళిక అవతరణ కూటమి టైటిల్ పేజీలో క్రిందన సంప్రేషకులు అని వ్రాసుంది. ఋషి ప్రణాళిక అవతరణ కూటమి క్రిందన సంప్రేషకులు, ట్రాన్స్‌మిటర్స్ మాత్రమే. అక్కడ కనక ఆ గ్రహాలు లేకపోతే, గ్రహము అంటే రీసీవింగ్ స్టేషన్. డైరెక్ట్ భాష అది. గ్రహము అంటే ఒక గోళము కాదు. గ్రహము అంటే గ్రహించేది. మనకు (టీ.వీ.) ట్రాన్స్‌మిషన్స్ అవీ ఎక్కడనుంచి వస్తున్నాయి? ఇదీ గ్రహమే పట్టుకుంటోంది, ఉపగ్రహం పట్టుకుంటోంది. ఇప్పుడు వచ్చేటటువంట సంప్రేషణలను మీరు తయారు చేసినటువంటి గ్రహం పట్టుకుంటోంది. కాని మనం ఏం పట్టుకోవాలి? Zodiac. ఈ సంపూర్ణ సృష్టిలో ఉండేటటువంటి అనేక అద్భుతమైనటువంటి, రహస్యమైనటువంటి కిరణాలను ఈ 7 గ్రహాలు పట్టుకుంటాయి. మన శరీరంలో ఉన్నటువంటి ఏడు గ్రహాలు బాహ్యజగత్తులో ఉన్నటువంటి ఏడుగ్రహాలు, ఆ ఏడుగ్రహాలకి, ఈ ఏడు గ్రహాలకి మధ్యన ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలను గనుక మనం అర్థం చేసుకోగలుగుతే, కేవలము మన భౌతిక శరీరం యొక్క నిర్మాణమే కాకుండా, మన సోలార్ సిస్టం "ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహ మవ్యయమ్", ఈ సూర్యుడు చుట్టూ తిరుగుతోన్నటువంటి గ్రహమండలము ఈ పరిణామక్రమంలో ఎక్కడికి వెళుతోందో తెలుసుకోవటమే కాకుండా, గమనంలో ఉన్నటువంటి, కాలపరిమాణంలో ఉన్నటువంటి ఈ సంపూర్ణ జగత్తు ఎక్కడికి వెళ్తుందో అర్థం చేసుకోగలుగుతాము.

## ఒక జీవితకాలంలో జ్యోతిషశాస్త్రాన్ని మీరు పూర్తిగ చదవలేరు

స్థూలశరీరం మాత్రమే మనం తీసుకుంటే, లోపల ఉన్నటువంటి ఆత్మ గురించి గాని, లోపల ఉన్నటువంటి అద్భుతమైన రహస్యాల గురించి గాని మనం మాట్లాడుకోకుండా కేవలం ఈ స్థూలశరీరం గురించి మాట్లాడుకుంటేనే కోట్లు ఖర్చుపెట్టి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కట్టాల్సి వస్తోంది. అంతేగా! అంటే ఈ స్థూలశరీరంలో ఉన్నటువంటి మ్యాజిక్ అర్థం చేసుకోవటానికి ఒకవ్యక్తికి ఒక లైఫ్‌టైమ్ చాలదు. మహా అయితే వాడు కంటి డాక్టరు అవ్వగలుగుతాడు. ఎమ్.డి. డి.ఎమ్. ఎక్స్ వై జెడ్ కంటిలో అవుతాడు. వాడి దగ్గరకి వెళ్ళి నా ఎముకకి దెబ్బ తగిలింది కట్టుకట్టు అంటే వాడు కట్టలేడు. ఎలా కట్టాలో, ఏం చేయాలో వాడికి తెలుసు కాని ఎక్స్‌పెర్టైజ్ లేదు పాపం. వాడు కట్టుకట్టాడంటే మన పుత్తూరు వైద్యశాలలో కట్టినవాడికంటే ఘోరంగా కట్టేస్తాడు. ఎంచేత, మీరు చేసిన తప్పు ఏమిటంటే ఎముక విరిగితే కంటి డాక్టరు దగ్గరకి వెళ్ళారు. ఆ కంటి డాక్టరు కూడ రష్యాలో ఎలాంటి పరిస్థితిలో ఉన్నాడు అంటే వీడు ఎడమ కంటి డాక్టరు, వీడు కుడికంటి డాక్టరు. అంచేత నువ్వు ఏ కంటి డాక్టరు దగ్గరకి వెళ్తున్నావో తెలియకుండా అక్కడకి వెళ్లిపోయావనుకో, నీ కుడికంటిలో నెప్పివుంది, నీవు వెళ్ళిన డాక్టరు స్పెషలైజేషను ఎడమ కన్ను. నాకు తెలియదు అంటాడు. వాడు తూర్పు దిక్కుగా తిరిగి దణ్ణం పెట్టేస్తాడు. నేను ఎందుకు ఇది చెప్పాను అంటే జోడియాక్ (రాశిచక్రము) లో ఈ విభిన్న భాగాలను, జ్యోతిషశాస్త్రాన్ని ఒక జీవితకాలంలో మీరు చదవలేరు. అందులో ఏ భాగాన్ని మీరు చదవదలుచుకున్నారో నిర్ణయించుకోండి. స్థూలజగత్తులోనే ఇంత డెప్త్‌గా వెళ్ళాలంటే 17 యేళ్ళు, 18 యేళ్ల చదవాలి. చదివాక కూడ డౌట్‌ఫుల్లే. నా కేసులోనే డాక్టరు దగ్గరకి వెళితే, మీకు ఏమైందో తెలియదు సార్ అన్నాడు. ఎమ్.డి. డి.ఎమ్., ఎక్స్‌వై జెడ్ ఆయన. ఆయన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హార్ట్ స్పెషలిస్ట్. మీ జబ్బు ఏమిటో మాకు అంతుబట్టడంలేదు అన్నాడు. ఇపుడున్న అనేక రోగాలు అంతుబట్టకపోవటానికి కారణం ఏంటంటే, అవి భౌతిక జగత్తుకి సంబంధించిన రోగాలు కావు. ఇంక వీడు ఏం చేయగలడు, వీడి ఫీల్డ్ కాదది. వీడి యంత్రాలకి, దానికి అందేవి కావు ఆ రోగాలు.

## జ్యోతిర్విద్యతో 120 శ్వాసల్లో, 120 సంవత్సరాల వింశోత్తరి దశలోని మార్పులు

వింశోత్తరిదశ అని ఒక దశ ఉంది. జ్యోతిషశాస్త్రాన్ని సమగ్రంగా అధ్యయనం చేసుకున్న, అవగాహన చేసుకున్న వ్యక్తి 120 సంవత్సరాలకంటే తక్కువ బ్రతకడు. శ్రీకృష్ణుడు అంతే. ఏ కోరికలు లేనటువంటి మహానుభావుడు గాంధీగారు కూడ ఆయనకి ఎందుకు 120 సంవత్సరాలు బ్రతకాలని వుందో వ్రాశాడు. జ్యోతిషశాస్త్రంలో వింశోత్తరిదశ అనేది 120

సంవత్సరాల సైకిల్. మనకి ఎలా అయితే 7 రోజులు అయిపోయిన తరువాత మళ్లా వారం వారం అవే గ్రహ తిరుగుతూ ఉంటాయో, మన జీవితాలను కూడ శాసించేటటువంటి కాలోస్మి లోక క్షయకృత్ ప్రవృద్ధో, మ జీవితాలను శాసించేటటువంటి కాలం, నూట ఇరవై సంవత్సరాల కాలంలో అలా తిరుగుతూ ఉంటుంది. అ ఎందుకు తిరుగుతోంది? ఆ 120 సంవత్సరాల కాలము, ఒక్కొక్క శ్వాస, ఒక్కొక్క సంవత్సరంగా కనక మీరు చేసుకుం 120 సంవత్సరాల కాలం, 120 శ్వాసల్లో ఎగిరి పోతుంది. మీరు మీ పరిణామక్రమాన్ని అంత స్పీడ్‌గా చేసెయ్యవచ్చు అంటే 120 సంవత్సరాలలో సంపూర్ణ ఆయురారోగ్యంతో వింశోత్తరిదశ ప్రకారం మీ జీవితంలో రావలసినటువం మార్పులని మీరు 120 శ్వాసల్లో తీసుకొచ్చేయవచ్చు. మనం రోజుకి ఎన్ని శ్వాసలు తీసుకుంటామో ఐడియా ఉంద 24 గంటలలో 21.600 శ్వాసలు తీసుకుంటాం. అందే ఎన్ని 120 సంవత్సరాల సైకిల్స్ ఎగిరిపోతాయో మీ ఆలోచించుకోండి. అంత ఫాస్ట్‌గా జీవించినటువంటి వ్యక్తులు కూడా ఒక పన్నెండు సంవత్సరాలో, 14 సంవత్సరాల సాధనలో ఉంటే తప్ప ఆ ఆత్మజ్ఞానం రాదు. మనం చేస్తున్నటువంటి అద్భుతమైనటువంటి సాధనలు ఎంటో, మన ఎంత ఆత్మజ్ఞానం వస్తుందో మీరు మనసులో ఉంచుకోండి. ఈ విద్య తెలుసున్నటువంటి, జ్యోతిర్విద్య తెలుసున్నటువం గురువు దగ్గరకి సాధకుడు వెళ్లి ఏం నేర్చుకోవాలి వాడు? 120 శ్వాసలు పీల్చుకుంటాడు వాడు. 120 సంవత్సరా వింశోత్తరిదశలో వాడి జాతకం ప్రకారం రావలసినటువంటి అనుభూతులన్నీ వాడికి వచ్చేయాలి.

## రామాయణంలో ఒక్కొక్క శ్వాసతో ఒక్కొక్క సంవత్సరం యొక్క అనుభూతిని పొందే విధానం

ఒక గురువుగారు పాపం కడుపునొప్పితో బాధపడుతూ ఉంటే ఆయన్ని భక్తులు విందుకు రమ్మని పిలుస్తారు. నాకు ఆ భక్తుల గురించి, ఆ శిష్యుల గురించి ఎంత గర్వమో నాకు. మేం విందుకు పిలుస్తున్నాము, నువు రా, భోజనంచేయి, నీకు నొప్పి లేదు అని గురువుకి నేర్పుతున్నారు. అది గురువుమీద ప్రేమో తెలియదు, ఏమనుకోవాలో తెలియదు. ఎందుకంటే గురువుకి భోజనం పెడితే నీ పాపాలన్నీ పోతాయి అని ఎవడో చెప్పుంటాడు. గురువు విలవిలలాడిపోతున్నాడు, బాధతో దొర్లుతున్నాడు, వీళ్ళు విందు భోజనాలకి పిలిచారు. సరే ఏం చేస్తాడు గురువు? అప్పుడు ఆయన దగ్గర ఉన్నటువంటి చేతికర్ర మీదకి ఆ కడుపునొప్పి ట్రాన్స్‌ఫర్ చేస్తే, ఆ చేతికర్ర బాధతో ఎగరటం మొదలుపెట్టింది. గురువు యొక్క కడుపునొప్పికి అది ఎంత ఎత్తెత్తి పడుతోందో శిష్యులు చూస్తున్నారు. అయినా మీరు భోజనం చేయాల్సిందే. సర్లేండి నేను భోజనం చేసేంతవరకు ఈ కడుపునొప్పిని ఈ కర్రమీదకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాను అని చెప్పి, ట్రాన్స్‌ఫర్ చేసి భోజనం అయిపోగానే మళ్ళా ఆ నొప్పిని తన మీదకి తెచ్చుకుంటాడు.

ఇది అంతా ఎందుకు చెప్తున్నాను అంటే, ఈ వింశోత్తరీదశ సిస్టమ్‌లో, మీకు రాబోయేటటువంటి బాధలుకాని, అసలు ముందు 120 ఏళ్ళు మనం బ్రతకటంలేదు. ఒకవేళ మనం బ్రతకగలిగితే కూడా, ఆ వచ్చేటటువంటి బాధలను మీరు ఆ విధముగా ట్రాన్స్‌ఫర్ చేసుకోగలుగుతారు. శ్వాసద్వారా ఆ కాలాన్ని మీరు కుదించేయగలుతారు. ఇప్పుడు మనం భౌతికజగత్తులో చాలా కుదించగలుగుతున్నాం. ఒకప్పుడు రైళ్ల వాటిల్లో కాశీకి వెళ్ళాలి అంటే 3,4 రోజులు పట్టేది. ఇప్పుడు కాశీకి 24 గంటల్లో వెళ్లిపోవచ్చు. అదే ప్లెయిన్ అయితే మీరు గంటన్నరలో వెళ్ళిపోవచ్చు. ఇంకా ప్లెయిన్‌యొక్క స్పీడు పెంచారు అనుకోండి, ఏమో, అరగంటలో వెళ్లిపోతారేమో! అందుచేత కాలాన్ని తగ్గించుకోవచ్చు. ఆ విద్య, కాలాన్ని మీరు ఎలా కుదించుకోగలగుతారు, ఒక్కొక్క శ్వాసతో ఒక్కొక్క సంవత్సరం యొక్క అనుభూతి మీరు ఎలా పొందగలరు అని చెప్పేదే రామాయణం.

అంచేత రామాయణాన్ని మీరు కరెక్టుగా అర్థంచేసుకుని, ఈ రామ నవరాత్రులలో ఆ విధమైనటువంటి సాధనలు నేర్చుకోండి. మేము రామాయణాన్ని చదివేశాం కదా, రామాయణాన్ని పారాయణం చేస్తూనే ఉన్నాం కదా అంటున్నవాళ్లని చేసుకోనివ్వండి. కాని మనం రామాయణాన్ని సాధనాపరంగా చదవగలమా? ఒక్క సంవత్సరకాలంలో రామాయణ, మహాభారత భాగవతాలను మన జీవితంలో అనుభూతులుగా, ఎలా మార్చించుకోవాలి అనేది నేర్చుకోవడానికి బీజము వింశోత్తరీదశలో పడుతుంది. అంచేత జ్యోతిష్యశాస్త్రములో వింశోత్తరీదశని అలా అర్థంచేసుకోవడానికి ట్రైజేయండి. ఇప్పుడు మనం మాట్లాడుకున్నటువంటి ఆధ్యాత్మిక జ్యోతిర్విద్య, స్పిరిట్యువల్ అస్ట్రాలజీ ఎలాగ మనము ఉపయోగించుకోవాలో నేర్చుకుని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో ఏవిధంగా పాలుపంచుకోవచ్చు అనేది అవగాహన చేసుకోండి.



# EXTERNALISATION OF HEIRARCHY

# సూక్ష్మజగత్తులో వ్యవహరిస్తున్న విశ్వ పరిపాలనా కూటమి బాహ్య అభివ్యక్తీకరణ

## జూలై 4, 1998న భూమిపై సప్తఋషుల అవతరణ

సప్తఋషులు భూమిమీద అవతరించే రోజు జూలై 4, 1998 ఇంకా చాలా రోజులు ఉంది లెండి. మనం ఏం తొందర పడక్కరలేదు. జూలై 4. 1998 అని గత 16 ఏళ్లు, 18 ఏళ్ళుగా మనం మాట్లాడుకుంటూనే ఉంటున్నాం. ఆ రోజు వచ్చేస్తోంది. ఆ ఋషులకి మనం ఎంత దగ్గరగా వెళ్ళగలిగామో మనకు తెలియదుకాని వాళ్ళ అవతరణ వచ్చేస్తోంది కనుక ఈ రెండు నెలల్లో అయినా ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు చేపట్టాలి. ఒక ప్రణాళికా బద్ధమైనటువంటి కార్యక్రమం చేపట్టాలి అనే భావన వచ్చింది అంటేనే మనం చాలా ముందుకి వచ్చాము. దాన్ని మర్చిపోకుండా ఈ రెండు, మూడు నెలల్లో మనం ఏ విధంగా ముందుకి వెళ్ళగలమో తెలుసుకోండి. జూలై 4వ తారీఖు అంటే పెద్ద దూరమేమిలేదు. ఈ రోజునుంచి ఈ కిరణాలవిద్య.. ఈ సూర్యకిరణాలు ఎలాగ మన జీవితంలోకి ప్రవేశిస్తున్నాయి, ప్రతీ రోజు రాత్రి మనల్ని ఎలా నిద్రపుచ్చుతున్నాయి, ఆ సూర్యకిరణాలే ఎలాగ మనల్ని మేలుకొల్పుతున్నాయి అనేది అర్థంచేసుకోండి. రెండు, మూడు సంవత్సరాల క్రిందట నాదగ్గరకి ఒక కేసు వచ్చింది. నాకు బాగా దగ్గరగా తెలిసున్నవాళ్ళ యొక్క భార్య నిద్రపోదు ఆవిడ. డాక్టర్ల దగ్గరకు వెళ్లారు. వాళ్ళు రకరకాల మందులు ఇచ్చారు. ఎలక్ట్రికల్ షాక్స్ ఇచ్చారు. అన్నీ ఇచ్చారు కాని. ఆవిడకి నిద్ర పట్టేదికాదు. చివరకు నాదగ్గరకు తీసుకు వస్తే నేను వేసిన మొదటి ప్రశ్న ఏమిటి అంటే "ఎందుకమ్మా నీకు నిద్రపట్టటంలేదు. ఏమిటి నీ బాధ చెప్పు" అని. "నాకు ఒకటే బాధ మాస్టారు, పడుకుంటాను. మెలకువరాకపోతే? అది ఆవిడ బాధ. యాక్చువల్‌గా జరిగిన సంఘటన అది. మెలకువ రాకపోతే? ఇప్పుడు మీకే ఎవడో చెప్పాడు అనుకోండి. పడుకుంటే జాగ్రత్త! రెండవరోజు నీకు మెలుకువ రాదు అంటే నాకు తెలిసినంతవరకు మనలో ఎవరం పడుకోం. సాధ్యమైనంతవరకు నిద్రపోకుండా ఉండటానికే ట్రై చేస్తాం. కాని మనకి, ఆవిడకీ తేడా ఏమిటి అంటే మెలకువ ఎలా వస్తుందో ఆవిడకి తెలియదు, మనకీ తెలియదు. కాని మనకి నమ్మకం ఎవడో ఒకడు ఉన్నాడులే, ఆ సూర్యలుంగారు. ఆయన ఒక విశిష్టమైన కిరణాలను ఉపయోగించి నిద్రలేపేస్తాడు. ఫర్వాలేదు అని.

మా తాతగారు ఎప్పుడూ ఒక ఉదాహరణ చెప్తూ ఉండేవారు. ఒక ఆవిడ కడుపుతో ఉందట. డెలివరీ డేట్స్ చాలా దగ్గరకి వచ్చాయట. రాత్రి పడుకునే ముందు వాళ్ళ అమ్మని అడిగిందట. అమ్మా నొప్పులొస్తే నన్ను లేపేయ్, లేకపోతే చాలా కష్టం అని. నొప్పులొస్తే వాళ్ల అమ్మ లేపాలా? ఈ సూర్యకిరణాలలో కూడా మనను మేల్కొల్పేటటువంటి కిరణాలు ఏమిటి? ఈ మెలకువ రెండురకాలు. ఈ భౌతికజగత్తులో మేల్కొలిపేటటువంటి శక్తినే, సూర్యకరణాలనే మీరు ఉపయోగించుకొనగలిగితే ఆధ్యాత్మికజగత్తులో కూడా అవి మిమ్మల్ని లేపుతాయి. అందుకే ఈ ఉదాహరణ చెప్పేది.

## ఖనిజ, వృక్ష, జంతు, మానవజగత్తుల్లోకి ప్రవేశింపచేస్తున్న నాలుగు కిరణాలు

పరిణామక్రమంలో భౌతికజగత్తులో మేలుకొలుపు సహజంగానే జరుగుతుంది. కాని ఆధ్యాత్మికజగత్తులో జరిగేటటువంటి మేలుకొలుపు, ఆ మేలుకొలుపు తెలపటానికి నాలుగు రహస్యమైనటువంటి సూత్రాలు భగవద్గీతలో చెప్తాడు. "చాతుర్వర్ణ్యం మయాసృష్టాం గుణకర్మ విభాగశః ఖనిజజగత్తులో మేలుకొల్పటానికి ఒక కిరణం పనిచేస్తూ ఉంటుంది. ఖనిజ జగత్తులోంచి వృక్షజగత్తులోకి మేలుకొల్పటానికి ఒక కిరణం పనిచేస్తూఉంటుంది. వృక్షజగత్తులోంచి జంతువులజగత్తు, యానిమల్ జగత్తులోకి మార్పు చెందించటానికి ఇంకొక కిరణం పనిచేస్తూ ఉంటుంది. జంతువుల జగత్తులోంచి సహజ మానవీయస్థితిలోకి జరిగేటటువంటి మార్పుకు ఇంకొక కిరణం పనిచేస్తూ ఉంటుంది.

మనమందరం మనుష్యులంకాదు, జంతువులమే. దయగా ఉండి ప్రేమగా ఉండేటటువంటి వ్యక్తిని చూస్తే వాడిని మహాత్ముడు అంటాం. మనం ఎంత నీచస్థితికి దిగజారిపోయాము అంటే దయ అనేది మహాత్ముడి లక్షణం అని అనుకుంటున్నాం. మానవీయలక్షణం అది. ప్రేమగా ఉండటం అనేది మహాత్ములకు కాదు, మనిషికి ఉండాలి. అంటే

అతిసహజమైన మానవీయ లక్షణాలను మనం ఏమనుకుంటున్నాము అంటే మహాత్ముల లక్షణాలు అనుకుంటున్నాం. ఎంచేతటంటే మనం జంతువుల స్థాయిలో ఉంటున్నాం కనక. శరీరం అయితే మనిషి శరీరం వచ్చిందికాని, మానవస్వభావం రాలేదు. అందుకే వేదాలలో కాని, మహాపురుషులుకాని "జంతూనాం నరజన్మ దుర్లభం" అన్నారు. అక్కడ మాత్రం విదేశీయులు మనం ఒక్కటే. "మాన్ ఈజ్ ఏ సోషల్ యానిమల్" అన్నారు. సామాజికంగా అంటే ఒక పది మంది కలిసి జీవించటానికి తగిన ఏర్పాట్లు చేసుకోగలిగేటటువంటి జంతువు అన్నారు. జంతువుస్థాయి నుంచి మనం ఎక్కువ ఎదగలేకపోతున్నాం. ఎంచేత? జంతువుకి ఉండేటటువంటి ప్రధానలక్షణం ఏంటి అంటే తనది అయినటువంటి వస్తువుని ఇంకొకళ్ళకి ఇవ్వలేదు అది. యుద్ధాలు చేస్తాయి, దెబ్బలాడతాయి. మనం అంతే కదా! స్వార్థంకోసం, ఈ భూమి నాది, ఈ దేశం నాది, లేకపోతే ఈ కుర్చీనాది అని దెబ్బలాడుకుంటూ ఉంటాం. లోక్‌సభలో వాళ్ళు కొట్టుకోవడం చూస్తూ ఉంటే భలే ఉంటుంది. నాకు భయం ఏమిటి అంటే రేపు వాళ్ళు కుర్చీల్లోంచి కదలకుండా యుద్ధం చేస్తారేమో అని. ఎంచేత అంటే కుర్చీలోంచి వెళ్ళిపోతే ఇంకొకడు కూర్చుంటాడేమో ఆకుర్చీలో. మరి మనం జంతువుల స్థాయినుంచి మానవీయస్థాయికి ఎదగడానికి కావలసిన శక్తి ఎక్కడనుండి వస్తోంది? సూర్యకిరణాలు. నాలుగు కిరణాల ప్రభావం మనమీద పనిచేస్తోంది. ఖనిజజగత్తులోకి ప్రవేశించిన కిరణం, వృక్షజగత్తులోకి ప్రవేశింపచేసే కిరణం, జంతువుల జగత్తులోకి ప్రవేశింపచేసే కిరణం, జంతువుల జగత్తునుంచి మానవీయస్థితికి ఎదిగించేటటువంటి కిరణం.

## వాక్కును మధ్యమా, పశ్యంతి, పరాజగత్తుల్లోకి తీసుకువెళ్తున్న మూడు కిరణాలు

ఇవి కాకుండా మనం ఉపయోగించుకునే ఇంకా మూడు కిరణాలు ఉన్నాయి. అప్పుడప్పుడు మనం మాట్లాడుకునేటటువంటి ఈ మాటలున్నాయే, వాక్‌శక్తి. దానికి మళ్ళా మూడు కిరణాలు పనిచేస్తూ ఉంటాయి. ఈ మూడు కిరణాలు ఏం చేస్తాయి అంటే వైఖరీజగత్తులో ఉన్నటువంటి వాక్‌ను మధ్యమాజగత్తులోకి, మధ్యమాజగత్తులో ఉన్నటువంటి వాక్‌ని, పరాజగత్తులోకి మారుస్తూ ఉంటాయి. ఇవి ఆ ఏడు కిరణాలు. "మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌టర్నలైజేషన్ ఆఫ్ హైరార్కీలో ఈ ఏడు కిరణాలగురించి వివరణ తెలుసుకుని ఆ ఏడు కిరణాలు మీ జీవితంలోఎలా పనిచేస్తున్నాయి అనేది అర్థంచేసుకుని ఈ జ్ఞానాన్ని మీ చుట్టుప్రక్కల ఉన్నవాళ్ళకి ఇవ్వండి.

# FINANCE

# ఆర్థిక విభాగము

## నాటుకోకుండా డబ్బు ఎలా వస్తుంది

డబ్బు ప్రస్తుతం మోస్ట్ ఇంపార్టెంట్ అయిపోయింది. మాష్టారు మీరు చాలా బాగా కబుర్లు చెబుతున్నారు, ఇదంతా బాగానే ఉంది. ఇదంతా మాకెందుకు? డబ్బు ఎలా వస్తుందో చెప్పండి మాష్టారు! డబ్బు రాదు. డబ్బుని మీరు క్రియేట్ చేసుకోవాలి. తనంటతాను ఏదీ మొలకెత్తదు. ఒక విత్తనం మీరు నాటితే అదే దబ్బుగా మారుతుంది. డబ్బు అంటే అంతే కదా! విత్తనాలు ఎలా నాటుకోవాలో, జీవితం ఎలా జీవించాలో చెప్పకుండా విద్యావిధానం జరుగుతోంది గనుక డబ్బు సంపాదించలేకపోతున్నాం, ఉద్యోగాలు రావటంలేదు. అదే ఉద్యోగంలో పదివేలు సంపాదిస్తున్నవాళ్ళు ఉన్నారు, అదే ఉద్యోగంలో ఆరువందల రూపాయలు సంపాదిస్తున్న వాళ్ళూ ఉన్నారు. ముఖ్యంగా టీచర్స్ ఉదాహరణ. ఎమ్మెస్సీ చదివి పి.హెచ్.డి చేయనటువంటి లెక్చరర్స్ చాలా మంది ఉన్నారు. వాళ్ళకి వచ్చే జీతంలో పదోవంతు జీతం కూడా రాని పి.హెచ్.డి చేసినటువటి వ్యక్తులు నాకు తెలుసు. కారణం ఏమిటి అంటే ఆ విద్య, నాటుకోవడం అనేది ఎలాగో చెప్పలేదు. డబ్బు ఎలాగ తయారుచేసుకోవాలో మనం చెప్పటంలేదు. కాని మనకి డబ్బుకావాలి. ఉత్తినే ఎలా వస్తుంది? పొలం దున్నకుండా పొలంలో ఉన్నటువంటి కలుపు మొక్కలను తీయకుండా, ఎరువులు వేయకుండా వాతావరణం నుంచి వచ్చేడటువంటి, భౌతికజగత్తు నుంచి వచ్చేటటువంటి విపత్తులకు ప్రొటెక్షన్ లేకుండా ధనం రావాలి, పంట రావాలి అంటే ఎలా పంట వస్తుంది? రాదు. పెళ్ళిళ్ళూ అందుకే జరగటంలేదు.



## డబ్బే సర్వస్వం అయితే డబ్బున్న వాళ్లంతా బాబాల దగ్గరకి ఎందుకు వెళ్తున్నట్టు?

కుటుంబవ్యవస్థ అనేటటువంటి అద్భుతమైనటువంటి ఒక వ్యవస్థని మనం సర్వనాశనం చేసుకున్నాం. ఇంటికొస్తే కుటుంబంలో కంటే లాడ్జిలో ఉండటమే బెటరా? అసలు ఇంటికి రావాలని ఎవరికి అనిపించటంలేదు. ఇంట్లో ఎవరైనా మాట్లాడుకుంటూ ఉంటే, భార్యాభర్తలు మాట్లాడుకున్నా, తల్లిదండ్రులు మాట్లాడుకున్నా, తలనొప్పిలేనాయే. ఇంట్లో ఎవరు మాట్లాడుకున్నా, దేనిచుట్టూ తిరుగుతోంది అంటే డబ్బు. డబ్బుంటే అన్ని సుఖాలు వస్తాయి అని. కాని డబ్బున్న వాళ్ళందరూ ఎందుకు బాబాల దగ్గరకి చేరతారో నాకు ఇంతవరకు అర్థంకాలేదు. డబ్బు యొక్క పరాకాష్ఠ చెందినటువంటి అమెరికాలో ఇప్పుడు హరేరామ, హరేకృష్ణ మూమెంట్స్ అవీ వస్తున్నాయి అంటే అర్థం ఏమిటి? ఫైనాన్స్, ఆ డబ్బుని ఎలా వినియోగించుకోవాలో, ఆ డబ్బుని ఎలా సృష్టించుకోవాలో, ఆ డబ్బుని ఎలా ఉపయోగించుకోవాలో, ఆ డబ్బుకి కావలసినటువంటి ఫ్యూచర్ ప్లాన్స్ అవీ కూడా ఈ ఆర్థికవనరుల విభాగములో మీరు చర్చించుకోండి.

# RELIGION

# ధర్మ విభాగము

## స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః

స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః భగవద్గీతలో చాలా స్పష్టంగా చెప్తాడు. నీది అయినటువంటి ధర్మం ఎంత పాపభూయిష్టంగా నీకు కనిపించినా అదే చెయి. పరధర్మో భయావహః ఇతరుల యొక్క ధర్మాన్ని నువ్వు ఆచరణచేస్తే అది చాలా తప్పు. కాని మన ఆధ్యాత్మిక జగత్తులో చాలా తమాషా ఏంటి అంటే. ఒక గురువు ఒక శిష్యుడికి ఏదో సాధనా విధానం చెప్తే ఆ సాధనా విధానం అందరూ చేయటం మొదలు పెట్టేస్తారు. ఆ శిష్యుడికి ఎందుకు చెప్పాడో? వైజాగ్‌కి నౌఖరు వెళ్ళినట్టే. ఒకడు డాక్టరు దగ్గరకి వెళ్ళాడు. వాడికి డాక్టరు పారాసిటమాల్ ఇచ్చాడు. అంచేత అందరూ పారాసిటమాల్ వాడేయండి. మీ రోగం ఏమిటో, మీ బాధ ఏమిటో, మీరు ఏ సాధన చేసుకోవాలో తెలుసుకోవలసిన అవసరం లేదు అనేటటువంటి మూర్ఖత్వంలో ఉంది ఈనాటి ఆధ్యాత్మిక సాధన.

## ధర్మానికి మతానికి మధ్య ఉన్నటువంటి తేడా (అనుభూతి - నమ్మకము)

అసలు ధర్మం అంటే ఏమిటి? ధర్మానికి మతానికి ఉన్నటువంటి తేడా ఏమిటి? ఇప్పుడు మీకు ధర్మం అంటే ఏమిటో తెలియదు. మతం ఉంది అంటే. హిందూ మతం అంటే ఏమిటి? మీరు హిందువుగా ఆలోచిస్తున్నారు అంటే. ముస్లిం మతం అంటే ఏమిటి? ముస్లింగా ఆలోచిస్తున్నారు. మీకు నమ్మకం అంటే. అది అక్కడ ఉందా లేదా? తెలియదు. ఉదాహరణకి పునర్జన్మ మనకందరికీ నమ్మకమే కదా! ఇది వరకు అనేక జన్మలు ఎత్తాం. మళ్ళా రాబోయే అనేక జన్మలున్నాయని నమ్మకం. కాని మీ క్రిందటి జన్మ ఏమిటో మీకు తెలుసా? తెలియదు. అంచేత ధర్మం ఎలా అవుతుంది? మీ మతం అది. మీ... అనుకుంటున్నారు. ముస్లిం ఏమనుకుంటాడు, క్రిష్టియన్ ఏమనుకుంటాడు, నేను పుట్టను అనుకుంటాడు. చివరికి ఇద్దరి... ఒకటే. వాడు పుట్టను అనుకొని వాడి జీవితంలో ఏ విధమైనటువంటి మార్పులు లేవు. మళ్ళీ మళ్ళీ పుడతాం అనుకునేటటువంటి మనం కూడా వాళ్ళలాగే జీవిస్తున్నాం. నీకు కరెక్టుగా తెలిసి ఉంటే నీ ధర్మం, మనం మళ్ళీ పునర్జన్మ ఎత్తుతాం, ఇదివరకు అనేక జన్మలు ఎత్తాం. మళ్ళీ రాబోయే జన్మలో రకరకాలైనటువంటి మార్పులు వస్తాయి, దానికి కావలసినటువంటి నియమా... ఉన్నాయి అని మనకు తెలిసి ఉంటే మన జీవితాలు ఇలా ఎందుకుంటాయి? మనం హిందువులం కాదు. అనవసరం... హిందువులు అని చెప్పుకోకండి. పాఖండ నాశిని ధ్వజా అని చెప్పి గాయత్రీ మంత్రాన్ని అందరికీ అందజేయాలని మొట్టమొదట ప్రయత్నం చేసినవాడు దయానంద సరస్వతి. 1875లో ఆర్యసమాజం మొదలు పెట్టాడు. మనందరం పాఖండులమే. ఎందుకంటే మీకు లేని నమ్మకాన్ని ఉందని చెప్తున్నారు మీరు.

## సుఖ దుఃఖాల మందులతో డా॥ భగవంతుడిగారి వైద్యం

భగవంతుడు సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వకరుణామూర్తి అని తెలిసాక నాకీ కష్టాన్ని తీసేయండి అని మీరెందుకు

అతన్ని అడుగుతారు. నేను మొన్న డాక్టరు దగ్గరకి వెళ్ళి ట్యూబ్ పెట్టించుకొన్నాను. తీసేయండి అంటే, తీసేస్తే ఇంజక్షన్ ఎలా ఇస్తాడు? వాడికి పదివేల రూపాయలు ఇచ్చి మరి గుప్పించుకుంటాం. ఇంకా లక్షా ఇరవై ఐదువేలు ఇచ్చుకున్న ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుంటాం. హాయిగా కోయించుకుంటాం. హాయిగా ఆ హృదయాన్నే కోయించుకుంటాం మనం. ఎందుకు? ఎందుకాకష్టం భరిస్తున్నాం. బ్రతుకుతామేమో అన్న ఆశ. అంతే కదా! ఆ సర్వజ్ఞుడైనటువంటి, ఆ సర్వ వ్యాపకుడు అయినటువంటి ఆ భగవంతుడు అలాగే చేస్తున్నాడేమో? మీ జీవితాలలో తీసుకు వచ్చేటటువంటి కష్టాలు కాని, సుఖాలుకాని ఎప్పుడు ఏంచేయాలో మీకంటే బాగా ఆయనకు తెలుసు. బాధగా ఉంటే చెప్పు బాధగా ఉంది, నొప్పి తగ్గటానికి మాత్ర ఏదైన ఉందా అని అడుగు. కానీ డాక్టర్ని అపరేషన్ చేయికాని, బాధ ఉండకూడదు. అపరేషన్ చేయికాని ఇది ఉండకూడదు, అది ఉండకూడదు అని అడిగితే ఆ డాక్టరు ఆపరేషన్ చేయ్యడు. అంచేత ఆ పాఖండం.

## భగవంతుడిని నౌకరుగా చూసే మూర్ఖత్వాన్ని వదులుకోండి

భగవంతుడున్నాడు ఎందుకు అంటే మీకు పెద్ద నౌకరుగా ఉండాలని మీ కోరిక. దయచేసి ఆ మూర్ఖత్వాన్ని ఇవాళనుంచి వదిలేసుకోండి. భగవంతుడు మీకు నౌకరు కాదు. నువు ఉన్నావా? ఉంటే ఈ పని చేయి అంటే భగవంతుడు ప్రూవ్ చేసుకోవాలన్నమాట. ఇప్పుడు, చీఫ్ మినిష్టరువు నీవేనా? నీవు చీఫ్ మినిష్టరవే అయితే నాకు ఈ ఉద్యోగం ఇప్పించు. నీవు ఇప్పించలేదు అంటే నిన్ను చీఫ్ మినిష్టర్‌గా గుర్తించను అన్నావనుకో ఏం చేస్తాడు చీఫ్ మినిష్టరు? గుర్తించకు అంటాడు. అంతేనా, అంతకంటే ఏమైనా చేయగలడా? ఏం చేయడు. నీ కోసం ఏం చేయడు. కాని అతనికి ఉపయోగపడే లెవెల్లో ఓటు బ్యాంక్‌గా నీవు మారావు అనుకో అప్పుడు అతనే నీ దగ్గరకు వస్తాడు. బాబూ కాస్త చూసుకో, కాస్త నన్ను కనిపెట్టి ఉండు అని. ఈ భౌతిక జగత్తులో ఉన్నటువంటి సింపుల్ కామన్‌సెన్స్ మనము ఆధ్యాత్మిక జగత్తులో ఉపయోగించుకోవటం లేదు. అంచేత హిందూ ధర్మం ఫాలో అయ్యేటటువంటి వ్యక్తులు ఏ విధమైనటువంటి ఆచరణ చేసుకోవాలో, ఏ విధమైనటువంటి అవగాహనతో ఉండాలో ముఖ్యంగా సూర్యవిద్య ,చంద్రవిద్య, అగ్నివిద్య గురించి ఈ 9 రోజులు డిస్కస్ చేసుకోండి.

**EDUCATION**

**విద్యా విభాగము**

## విద్యద్వారా ఈ ప్రపంచమంతా ఒకే కుటుంబం, సమ్యక్ మానవీయ సంబంధ బాంధవ్యాలు

ఎడ్యుకేషన్ ఎలా ఉండాలి, దానికి తగిన బాధ్యత మనం ఎలా స్వీకరించగలం అనేది ఈ విభాగంలో మనం నేర్చుకుంటాం. విద్య నేర్చుకోవడానికి రెండే కారణాలు, అవి మీరు నేర్చుకోగలిగితే ఈ ఋషి ప్రణాళిక అవతరణ కూటమిలో సదస్యులుగా ఉంటారు. అది నేర్చుకోలేకపోతే మళ్ళా పాఖండమే. మిమ్మల్ని మీరు ఎక్కడ మోసం చేసుకుంటున్నారో జాగ్రత్తగా గమనించుకోండి. ఆ మోసం మాత్రం ఇంక చేసుకోకండి. విద్య ఎందుకు చదువుకోవాలి? రెండింటికోసం. వసుధైక కుటుంబకమ్ "ఈ ప్రపంచమంతా కూడా ఒకే కుటుంబము," రెండు "సమ్యక్ మానవీయ సంబంధ బాంధవ్యాలు". ఆ విధంగా మనం పిల్లలకి చదువు చెప్పగలుగుతున్నామా? ఏం చెప్తాం, ప్రక్కవాడికి 85.6 మార్కులు వచ్చాయి, నీకు 80.2 మార్కులే వచ్చాయి. నీవు వెధవవు, నీవు ఎందుకూ పనికిరావు. నీవు చవట దద్దమ్మవి అని తిడుతూ ఉంటాం. తండ్రికి 80 శాతం వచ్చి ఉండవు. అసలు వాడి జీవితంలో 80 శాతం మార్కులు ఎప్పుడూ చూసి ఉండడు. కొడుకుని, పిల్లల్ని మాత్రం తిడతాడు. ఎందుకంటే ప్రక్కవాడికి వచ్చేశాయి అని. ప్రక్కవాడికి రాకపోతే ఫరవాలేదు, సంతోషం. మీరు చూసుకోండి మన మానసికస్థితి ఎంత దౌర్భాగ్యస్థితిలో ఉంటుంది అంటే మనకి రాక పోయినా ఫరవాలేదు కాని ప్రక్కవాడికి మాత్రం రాకూడదు. పురాణాల్లో కథలు చెప్తాం కదా. నాకు ఒక కన్ను తీసేయి. ఎందుకు? ప్రక్కవాడికి రెండు కళ్ళూ పోతాయి కనుక. నేను సుఖపడి ఎదుటివాడు కూడా సుఖంగా ఉండాలి అనే కోరిక లేదు. ఎదుటి వాడు సుఖంగా ఉన్నాడు అనే దుగ్ధ తప్ప లేకపోతే మనకు ఉన్నటువంటి అనేక కోరికలకి ప్రాణం ఉండదు. ఎదుటింట్లో వాడికి ఉన్నాయి కనక ఆ కోరికలు మనకు వస్తాయి తప్ప రెండు పూటలా తినగలం. కట్టుకోవటానికి బట్టలున్నాయి. ఉండటానికి నీడ వుంది. ఇంకా కోరికల లిస్టు పెంచుకుని, ప్రక్కవాళ్ళతో పోల్చుకుని, నీవలా



పోల్చుకుంటూ వెళితే ఎక్కడికి వెళ్తాం మనం? ఆ పోలికలకు అంతేది? అందుచేత 'వసుధైక కుటుంబకమ్" ప్రపంచమంతా కూడా ఒకే కుటుంబము, మన మందరమూ కూడా ఒకే కుటుంబసభ్యులము. ఆ కుటుంబ సభ్యత్వానికి కావలసినటువంటి విద్య ఎలా ఉండాలి? ఆ విద్యకి ఒకే ఒక లక్షణం చెప్పుకుంటాం. రైట్ హ్యూమన్ రిలేషన్‌షిప్, సమ్యక్ మానవీయ సంబంధ బాంధవ్యాలు. ఈ సంబంధ బాంధవ్యాలు కరెక్టుగా లేవు. ఆ మానవీయ సంబంధ బాంధవ్యాలను కర్మసిద్ధాంతంతో జోడించి మనం ఎలా జీవించాలో నేర్చుకుంటు ఆలోచనల యొక్క శక్తి, ఆలోచనలను ధ్యానంతో కలిపి జోడించి ఎలా ఉపయోగించుకోగలమో నేర్చుకుని ఆరోగ్య విభాగానికి వెళదాం.

**HEALTH**

**వైద్య విభాగము**

## భవిష్యత్ వైద్య విధానము

ఈనాడు ఉన్నటువంటి అనేక రకాలైనటువంటి రోగాలకి ముఖ్యమైనటువంటి కారణము అన్నమయకోశం దెబ్బతినటం. అన్నమయకోశము అంటే మన స్థూలశరీరం మీద ఒక కవచంలా ఆవరించుకుని ఉంటుంది. రాబోయే రెండు సంవత్సరాలలో అన్నమయకోశము యొక్క ఉనికి, దాన్ని ఎలా ట్రీట్ చేయాలి అనేది డాక్టర్లు అందరూ కూడా గమనించుకుని, వాళ్లు ట్రీట్‌మెంట్ స్థూలశరీరానికి కాకుండా అన్నమయకోశానికి చేస్తారు అని ఒక భవిష్యత్‌వాణి ఉంది. దానికి కావలసినటువంటి పునాది ఈ తొమ్మిది రోజులలో పడాలి. మనము స్థూలశరీరం మాత్రమే కాదు. అనేక కోశాలు ఉన్నప్పటికి కూడా మనం చాలా సులభంగా మొట్టమెదట ముట్టుకోగలిగినటువంటి కోశము ఈ అన్నమయకోశము కనుక ఈ అన్నమయకోవము యొక్క లక్షణాలు, ఈ అన్నమయకోశము నుంచి ప్రాణమయకోశము, మనోమయకోశంలోకి ఎలా వెళ్తారు అనేది ఈ విభాగంలో చదువుకుంటాం.

**YAGNAS**

**యజ్ఞ విభాగము**

## జపయజ్ఞము, యజ్ఞవిధానముద్వారా ఆహార సమస్య నివారణ

యజ్ఞానాం జపయజ్ఞోస్మి. యజ్ఞాలలో సార్వభౌతికవౌనటువంటి, యజ్ఞాలలో సార్వభౌమత్వము వహించగలిగేటటువంటిది, యజ్ఞాలకు చక్రవర్తి అయ్యేటటువంటిది అయిన యజ్ఞము జపయజ్ఞము అని శ్రీకృష్ణుడు చెప్తూ ఉంటే ఒకటవ క్లాసు పిల్లలు, ఎల్.కే.జీ. యు.కే.జి. పిల్లలు చేయాల్సినటువంటి యజ్ఞవిద్యను మనం పట్టుకుని ఇంకా వ్రేళ్ళాడుతున్నాం. ఆ యజ్ఞవిద్యని మరియు జపయజ్ఞము కూడా యజ్ఞం ఎలా అవుతుందో తెలియజేయటానికి కావలసినటువంటి కార్యక్రమాలు ఈ యజ్ఞవిద్యలో మీకు నేర్పబడతాయి. ముఖ్యంగా గాయత్రీమంత్రంతో చేసేటటువంటి వాజపేయయజ్ఞాలు, దీపయజ్ఞాలు, యుగయజ్ఞాలు, మహాకాలయజ్ఞాలు మనం చేస్తున్నాం. దాని తరువాత నరమేధము, సర్వమేధము, అశ్వమేధముగా మారేటటువంటి యజ్ఞం ఎలా ఉంటుందో దాని గురించి కూడా మనం అవగాహన చేసుకోవాలి.

దీని తరువాత మాల్ న్యూట్రిషన్, ఆహార సమస్య. ఇప్పుడు పిల్లలకి ఆహార సమస్య పెద్ద సమస్య అయి కూర్చుంది. మాష్టారూ మా పిల్లవాడు తినటం లేదు. వాడు ఏం తినాలి, కారం తినాలి. ఆవకాయ తింటంలేదు కదా అందుకు. వీళ్ళు పెట్టే ఆ పిచ్చి పిచ్చి తిళ్ళు వాడు తింటంలేదు. వాడు పాలు త్రాగుతాడా? పాలు త్రాగుతాడు. పాలు మాత్రం ఇవ్వమండి, మేము ఆవకాయ పెట్టాలకుంటున్నాం కదా! పాలెందుకు ఇస్తాం. చాలా మంది తల్లులు వచ్చి నన్ను అడిగేది ఇదే. నాకు చాలా జాలి వేస్తుంది. తల్లి మీద జాలి పడాలో, పిల్లవాడి మీద జాలి పడాలో? నేను పాలే త్రాగుతాను, పళ్ళే తింటాను, నేను ఆరోగ్యంగా ఉంటాను మొర్రో అని పాపం వాడు అంటాడు. నీవు ఆరోగ్యంగా ఉంటావా? అయ్య. తిండి తినటం లేదు. ఏం తిండి తినాలో? ఎలాంటి తిండి తినాలో? ఆ మాల్ న్యూట్రిషన్ యజ్ఞం ద్వారా ఎలా సవరించవచ్చో అనేది

ఈ తొమ్మిది రోజులలో నేర్చుకుని స్లమ్ ఏరియాలో ఆహార సమస్య ఉన్నటువంటి, ఆహారం సమానం పొందటంలేనటువంటి పిల్లలు, వాళ్లు ఎక్కడెక్కడ, స్లం ఏరియాలో అంటే తెలిసింది కదా! అక్కడికి వెళ్ళి మీరు ఈ యజ్ఞ ప్రక్రియ ద్వారా వాళ్ళకి తగిన ఆహారాన్ని అందజేయగలిగితే యజ్ఞం ఎంత గొప్పదో మనం తెలియజేసిన వాళ్ళం అవుతాం. యజ్ఞం యొక్క గొప్పతనాన్ని చెప్పటానికి ఒక కథ చెపుతూ ఉంటాం. ఒక తండ్రి తన కొడుకులకి నాలుగు అణాలు ఇచ్చాడట. ఒకడు బఠానీలు కొనుక్కొని తినేశాడు. ఒకడు గింజలు కొని నాటాడట. గింజలు కొని తెచ్చి నాటిన వాడిని మాత్రం తండ్రి మెచ్చుకున్నాడట. ఇంకొకడు నాలుగు అణాలతో హవన సామాగ్రి తీసుకొని వచ్చి యజ్ఞంలో వేశాడట. మనం ఏం చెప్తాం, ఆ యజ్ఞం వలన ఆ ఆహారమంతా విశ్వానికి వెళ్లిపోయింది అని కబుర్లు చెప్తాం. సంవత్సరాలు సంవత్సరాలు కబుర్లతో మీరు ఎంతవరకు అలా నటిస్తూ కూర్చుంటారు? ఆ ఆహారాన్ని పంపెంచండి విశ్వానికి. మీ అంతట మీరు ఈ ఆహార సమస్యను ఎదుర్కొని, యజ్ఞవిద్యద్వారా ఆహార సమస్యని ఎలా నివారించవచ్చో ప్రపంచానికి తెలియజేయండి. యజ్ఞార్ద్భవతి పర్జన్యః పర్జన్యాదన్న సంభవాః యజ్ఞం వలన పర్జన్యం వస్తుంది. పర్జన్యం వలన అన్నం వస్తుంది అని చెప్పటమే కాకుండా మీరు అది చేసి చూపించండి.

## SMALL SCALE INDUSTRIES

## చిన్న తరహా పరిశ్రమలు

పూర్వకాలంలో ప్రతి ఋషియొక్క ఆశ్రమమూ ఒక కుటీర పరిశ్రమే. ఆ కుటీర పరిశ్రమలలో వాళ్ళు ఏం చేశారు, ఏ విధమైనటువంటి కార్యక్రమాలు చేపట్టారు అన్నది ఆలోచించుకుంటూ ఈ దేశ కాల పరిస్థితులకు అనుగుణ్యంగా ఉన్నటువంటి కుటీర పరిశ్రమలు ఇమ్మీడియట్‌గా ఏర్పాటు చేద్దాం. మన కుటుంబాలలోనే కుటీరపరిశ్రమను మనం ఏదైనా ఏర్పాటు చేసుకోగలమా, తయారు చేసుకోగలమా అనేది ఆలోచిద్దాం. ఉద్యోగాలు దొరకటం కష్టంగాఉన్న ఈ కాలంలో ఉద్యోగాల వేట కోసం మీరు ఖర్చు పెట్టే డబ్బుని మదుపుగా పెడితే అప్లికేషన్‌కి, ఉద్యోగాలకి, టి.ఎ, డి.ఎ.లకి వెళ్ళిరావటానికి, మళ్ళా వాడికి లంచాలు ఇవ్వటానికి అయ్యే డబ్బుని మీరు బిజినెస్‌లో గనక పెట్టగలిగితే స్పిరిట్యుయల్ బిజినెస్ యొక్క నియమాలు తెలుసుని దానికి తగిన వాతావరణం నిర్మాణం చేసుకోగలిగితే చాలా మంచిది అని ప్రజలకు సలహా ఇవ్వండి. పిల్లవాడ్ని చదివించటానికి అయ్యే ఖర్చు, ఉద్యోగ ప్రయత్నాలలో అయ్యే ఖర్చు, ఉద్యోగాల్లో లంచం ఇవ్వటానికి అయ్యే ఖర్చు ఇదంతా కలుపుకుని ఆ డబ్బే, మదుపుగా పెట్టుకుంటే, అసలు ఆ డబ్బును వాడి పేరుతో బ్యాంక్‌లో వేస్తే దానిమీద వచ్చేటటువంటి వడ్డీతో వాడు తినగలడేమో అని నాకు చిన్న అనుమానం. ఆ విధంగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ గురించి ఆలోచించండి.

## HUMAN RESOURCES & ENVIRONMENTS

## మానవవనరులు మరియు పర్యావరణ విభాగములు

### కాలమే ధనము

వ్యక్తి యొక్క శక్తి మనం ఎప్పుడూ అనుభవంలోనికి తెచ్చుకోవటం లేదు. మ్యాన్ పవర్, మ్యాన్ అవర్స్. ఎనిమిది గంటలు టైము పనిచేస్త ఒక రోజు పనిచేసినట్టు. 8 X 30 అంటే 240 గంటలు పనిచేస్తే ఒక నెల జీతం మీకు వస్తుంది. మనం రోజుకు ఎన్నిగంటలు వేస్టు చేస్తున్నామో చూసుకోండి. ఎన్ని నెలలు జీతము పోగొట్టుకొంటున్నామో దాన్ని బట్టి మీరు లెక్క వేసుకోండి. కాలాన్ని సద్వినియోగం చేసుకుంటే టైం ఈజ్ మని. కాలాన్ని మీరు ఎలా ఉపయోగించుకోగలరు అనేది మానవ వనరుల విభాగంలో డిస్కస్ చేసుకోండి.

### యజ్ఞీయ జీవనవిధానము ద్వారా పర్యావరణ సమస్య నివారణ

పర్యావరణ విభాగము. అనేక రకాలైన పర్యావరణ విభాగాలున్నాయి. మానవ శరీరంలో ఉన్న ఐదు కోశాలు కూడా



పర్యావరణాలే. మన శరీరంలో అయిదుకోశాలు ఎలా ఉన్నాయో అలాగే పృథ్వి మీద కూడా ఐదుకోశాలు ఉన్నాయి. వాటిని మనం అద్భుతంగా నాశనం చేసి పారేశాం. దాన్ని మనం ఎలాగ సవరించగలమో తొందరగా నిర్ణయాలు తీసుకోకపోతే, తొందరగా అంటే నెక్స్ట్ ఇయర్ చూద్దాంలెండి మాష్టారు అని కాదు. ఈ తొమ్మిది రోజులలో నిర్ణయాలు తీసుకొని యజ్ఞవిద్య, జపయజ్ఞాలు లాంటి అద్భుతమైన ఆయుధాలు మన చేతిలో ఉన్నాయి అని చెబుతూ పర్యావరణ విభాగానికి ఇంకొకళ్ళ సహాయం మీకు ఎందుకు? మనమే జాగ్రత్తగా ఆలోచించగలిగితే ఇక్కడ కూర్చున్న వాళ్ళే బయటవాళ్ళు కూడా అక్కరలేదు. ఇక్కడ కూర్చున్నవాళ్ళే ఆ పర్యావరణానికి, పర్యావరణంలో వచ్చిన దోషాలు నివారించటానికి మీరు కరెక్టుగా అవగాహన చేసుకుని లయబద్ధతతో సంఘటీకరణంతో, దేవపూజనంతో, యజ్ఞము అంటే ఇవేగా! దానము, సంఘటీకరణము, దేవపూజనముతో జీవించగలిగే ఆ వాతావరణాన్ని నిర్మిస్తే ఆ వాతావరణం సంపూర్ణ ప్రపంచానికి రక్షణాకవచంగా పని చేస్తుంది. ధాని గురించి మీరు ఏమి చేయగలరు అనేది పర్యావరణ విభాగంలో మీరు పెట్టుకోండి.

### మీరు చేయగలిగే పెద్ద సహాయము


వేదాలు, ఇవంతా కలిపితే వచ్చేది వేదం అవుతుంది. ఈ విధంగా జీవించగలుగుతే, ఈ విధంగా జీవించి ఇతరులను జీవింపచేసేటటువంటి కళను గనుక మనం అభ్యసిస్తే ఆ వేదం ఎలా భూమి మీద అవతరిస్తుందో దానికి మనం ఏ విధమైనటువంటి సన్నాహాలు చేయగలగుతామో చేసుకుందాం. అదీ మన ఉద్దేశ్యం. ఇదీ మొత్తము తొమ్మిది రోజులలో చేయవలసినటువంటి మన కార్యక్రమము. అంచేత ఈ కార్యక్రమానికి మీరు ఏ విధమైనటువంటి తీవ్రత చూపిస్తారో అన్నది చాలా ముఖ్యం. ఇంక ఆ తీవ్రత సాధించటానికి నా ప్రయత్నాలు నేను తీవ్రంగా చేయదల్చుకున్నాను. నా ప్రయత్నంలో మీరేమైనా సహకరించగలిగితే చాలా మంచిది. చాలా ఆనందం. కాని మా అమ్మ నాకు ఒకటి చెబుతూ ఉండేది. బాబూ నువు వంటింటిలోకి రాకుండా ఉండటమే పెద్ద సహాయం అంటూ ఉండేది. నాక్కూడా ఒకవేళ మీరు సహాయపడలేకపోతే అడ్డు తగలకుండా ఉండటము మీరు నాకు చేయగలిగేటటువంటి పెద్ద సహాయము. దాన్ని మనస్సులో గుర్తుపెట్టుకోండి.

- స్వస్తి -


**మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సందేశాలను ప్రపంచానికి అందిస్తున్న ఈ క్రింది మాస పత్రికలకు చందాదారులుగా చేరి, మీ బంధుమిత్రులను కూడా చందాదారులుగా చేర్పించి స్వర్ణయుగ ఆగమన ప్రయత్నాలకు భాగస్వాములు కండి.**

**Cosmic Vision**

(English Monthly)



Subcribe now to Cosmic Vision. Understand the Divine plan. Become a Co-worker along with Mastersand Angles. Understand the laws of nature.

**Annual Subscription: Rs.120/-**

By Cheque / D.D. to
**Mr. Srikara Murthy,**
Sapta Rishi Publishing House,
Geetha Nivas, Behind : Hindu College,
**GUNTUR.** Ph : 225822

**యుగసంధి ప్రబోధం**

(తెలుగు మాసపత్రిక)



ఈ యుగసంధి సమయంలో అమలు జరుగవలసిన దైవీ ప్రణాళికలు, జరుగుతున్న కార్యక్రమాలు అర్థము చేసుకొనుటకు, వీటిలో భాగస్వామ్యము వహించుటకు యుగసంధి ప్రబోధం పత్రికకు చందాదారులుగా చేరండి.

**సంవత్సర చందా : రు.36/-**

మనియార్డరు ద్వారా :
**I. విజయభాస్కర రెడ్డి.**
ఎడిటర్, యుగసంధి ప్రబోధం,
అడ్డరోడ్, సంతమాగులూరు P.O.& M.
ప్రకాశం జిల్లా 523 302

# మంత్ర విజ్ఞానము - రామ్ మంత్ర సాధన

## కొంచెం ప్రమాదంతో కూడుకున్న సాధనా పద్ధతి

24 గంటలూ సాధన ప్రవృత్తితో ఉంటాం. అది గుర్తుంచుకోండి. ఈ సాధన ప్రవృత్తిలో మీరు నేర్చుకోవలసినది ఏమి అంటే మనం మంత్రజపం చేస్తున్నాం. మంత్రజపం మీరు చేస్తున్నారు. మీరు ఎంత మంత్రజపం చేసినా ఫలితాలు రా మంత్రజపం చేయటానికి ఒక విశిష్టమైనటువంటి సాధనా పద్ధతి ఉంది. ఆ సాధనా పద్ధతి కొంచెం ప్రమాదంతో కు ఉన్నటువంటి పద్ధతి. ఎందుకు అంటే ఆ హై ఎనర్జీ ఓల్టేజ్ తో పని చేస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండకపోతే వచ్చేటటువం అనర్థాలే జరుగుతాయి. **కాని మీరు జాగ్రత్తగా చేసుకుంటారు అన్న కండిషన్‌తో ఈ టెక్నిక్‌ను మీరు నేర్చుకోండి.** ఈ టెక్ని మీరు నిజంగా ఆచరణలో పెట్టే హక్కు ఎప్పుడుంటుంది అంటే కనీసం కొన్ని లక్షణాలు మీరు ఈ క్షణం నుంచి అలవా చేసుకోవాలి.

## మొదటి నియమం - వాక్కుతో ఇతరుల్ని బాధపెట్టకండి

మొట్టమొదట చేసుకోవాల్సిన అలవాటు ఏమిటీ అంటే వాక్కుతో ఇతరులను బాధపెట్టేటటువంటి లక్షణం పోవా అది ఉన్నవాళ్ళు కనుక ఇప్పుడు నేను చెప్పబోయే ధ్యాన పద్ధతి చేస్తే రిటన్ అయి వస్తుంది. భీష్ముడు అంపశయ్యమీ పడుకోవటం అంటే అంతే. ఆ పరిస్థితుల్ని కలుగజేస్తుంది. సైలెన్సర్ తీసేసి మీరు మోటార్ సైకిల్ నడిపారు అనుకోం అటు రోడ్డు మీద వాళ్ళకూ చికాకు, ఆ చప్పుడుతో ముందు మీకు కూడా చికాకే. అందుచేత సాధ్యమైనంత వరకు మౌనము అంటున్నాను నేను. కాని బయట మీ స్నేహితులు గాని ఎవరైనా కాని మాట్లాడుతూవుంటే నేను మౌనంగా ఉన్నాను కాబట్టి నీవు మాట్లాడకు అన్నావనుకో అది ఇంకా ఘోరం. వాళ్ళను బాధపెట్టిన వాళ్ళు అయ్యారు మీరు ఒకసారి యస్ అనో నో అనో ఏదో ఒకటి చెప్పి అతనికి అర్థమయ్యేటట్లు చెప్పి మీరు మౌనం పాటించండి. కాని నేను మౌనంగా ఉన్నాను అని చెప్పి భీష్మించేసుకుని, అవసరమైనప్పుడు ఒక మాటతో అయిపోయేదానికి మీరు రకరకా సంజ్ఞలు అవి చేసి ఈ.టీ.వీ.లో చూస్తూ ఉంటారు కదా! మనసులో మాటేదో. డైరెక్ట్‌గా చెప్పేస్తే సరిపోతుంది చెప్పదలుచుకున్నది చాలా క్లుప్తంగా చెప్పండి. అది ఫస్ట్ పాయింట్.

## రెండవ నియమం - ఎదుటివారిలో లోపాన్ని చూడకండి

రెండవది ఏమిటీ అంటే 'నింద' ఎట్టి పరిస్థితులలోనూ రానివ్వకండి. మనస్సులో కూడా రానివ్వకండి. ఎదుటివాళ్ళను అంచనా వేయకండి. వాళ్ళు సాధనలు చేయటం లేదు, వీళ్ళు అది చేయటం లేదు, వాళ్ళేం చేస్తున్నారు మొదలైనవి మనస్సులోకి రానివ్వకండి. ఇప్పుడు నేను చెప్పబోయే ధ్యానం మీరు చేయదల్చుకుంటే అసలు క్రిటిసిజమ్ ఈవెన్ ఇన్ డ్రీమ్స్, జ్వాలాకూల్ మహర్షి వ్రాస్తాడు. అసలు ఇతరులలోని తప్పులు మీరు చూడవద్దు. అసలు గురువుగారు అయితే చాలా స్పష్టంగా ఏం చెప్తారూ అంటే ఇతరులలోని తప్పు మీకు ఎందుకు కనిపిస్తోంది అంటే ఆ తప్పు మీరు చేస్తున్నారు కనుక. లేకపోతే అసలు ఆ తప్పు మీకు కనిపించదు.

చాలాసార్లు ఒక ఉదాహరణ చెప్తూ ఉంటారు గురువుగారు. ఒక దొంగాడు వచ్చి ఇక్కడ కూర్చున్నాడు. ఒక పోలీస్‌వాడు అలా వెళ్తూఉంటాడు. మీకూ, నాకూ ఏమీ అవదు. వాడికి మాత్రం బి.పి. రైజ్ అవుతుంది. వాడికోసం వస్తున్నాడేమో, వాడ్ని పట్టుకుంటాడేమో అని ఆ దొంగ అనుకుంటూ ఉంటాడు. అంటే పోలీస్‌లో ఉన్నటువంటి ఆ పోలీస్ ప్రవృత్తి వాడికి ఎందుకు కనిపించింది? వాడేదో చేశాడు దానిని ఎగినెస్ట్‌గా. అలాగే ఎదుటివాడిలో మీకు ఏ లోపము కనిపించినా ఖచ్చితంగా ఆ లోపం మీలో ఉందనే అర్థం. అందులో మీరేమి అపోహపడకండి. నాలో ఏ లోపం లేదు అంటే ఖచ్చితంగా అన్ని లోపాలూ ఉన్నాయనే అర్థం. ఇది జ్వాలాకూల్ మహర్షి ఇచ్చేటటువంటి ఈక్వేషన్స్.

అంచేత ఎట్టి పరిస్థితులలోనూ గూడా ఎదుటివాళ్ళలో లోపం కనిపిస్తే మీలో ఆ లోపం గమనించుకోండి. లోపం సరిదిద్దుకోండి తప్ప ఎదుటివాళ్ళ లోపాన్ని మీరు సరిదిద్దలేరు. ఇన్ని న్యాయస్థానాలు ఉన్నాయి, ఇంత పోలీస్ ఫోర్స్ వుంది, ఇంత మంది అవిభావుకులున్నారు, ఇంతమందిమి ఉన్నాం. అందరమూ ఎవరో ఒకళ్ళకు పేరెంట్స్‌మే కదా! ఇంతమంది ఋషులు పుట్టారు. ఎవర్ని మార్చగలిగారు? ఇంకొకరిని మార్చేయగలమని మీకు ఎందుకు ఆ తాపత్రయం.



## ఎదుటివారిని కాదు - మనం మారుదాం

మరి ఇదంతా ఏమిటి మాస్టారు? కూటమి, కలెక్షన్. ఒకే భావన కలవాళ్ళు మీలో ఉన్నటువంటివి. నాలో ఉన్నటువంటివి మనం మాట్లాడుకుని చర్చించుకుంటే తొందరగా ముందుకు వెళ్ళగలుగుతాము. ఇప్పుడు ఇన్ని విషయాలు మాట్లాడుకుంటున్నాం కదా!ఇవి మనంతట మనం చదువుకోవాలి అంటే కొన్ని సంవత్సరాలు పడుతుంది. ముందు ఆ బుక్స్ దొరకవు. అంచేత ఇక్కడ చెప్పబడుతున్న విషయాలను మీరు చాలా సీరియస్‌గా అండర్‌టేక్ చేసుకుని, అర్థం చేసుకోండి. ఇదంతా ఏ ఉద్దేశ్యంతో చెబుతున్నానో అర్థమయింది కదా! ఇతరులను మార్చటం కోసం మనం ఇక్కడ లేము. భూమి మీద స్వర్గం తీసుకురావటానికి మనం ఇక్కడ కూర్చోలేదు. మనం మారటానికి కూర్చున్నాం. మనలో ఆ మార్పు వస్తే పృథ్విలో ఆటోమేటిక్‌గా ఆ మార్పు వస్తుంది. మనలో ఆ చల్లదనం ఉంటే మనల్ని ముట్టుకున్న వాళ్ళందరికి చల్లదనం ఉంటుంది. అంతే కదా! మనలో వేడి ఉంటే, మనల్ని ముట్టుకున్న వాళ్ళందరికి ఆ వేడి వస్తుంది.అంతే తప్ప వాళ్ళకి మీరు ఎంత దగ్గరవాళ్ళయినా సరే. ఎంత ఆత్మబంధువులయినా సరే డోన్ట్ కోచ్. చెప్పండి ఇలా చేస్తున్నాం, ఇలా చేస్తే బాగుంటుందేమో అని చెప్పండి. అది వేరే విషయం. చెప్పడం వేరు. ఇప్పుడు సేల్స్ రిప్రెజెంటేటివ్స్ వాళ్ళు వస్తారు. మీరు కొనండి అంటారు. ఇదంటారు, అదంటారు. ఛ ఛ టైం లేదు పో పో అన్నా వినండి, చూడండి సార్ అంటారు. కొనకపోయినా వాళ్లేం అనరు అని మనకూ తెలుసు. డిమాన్‌స్ట్రేట్ చేస్తాం చూడండి అంటారు. ఆ సేల్స్ యాస్పెక్ట్‌లో మీరు చెప్పవచ్చుగాని, అంటే అమ్మటం ఆవీ అందరికి చెప్పమని కాదు నేను చెప్పేది. ఆ భావన పంచుకోండి. కానీ ఎదుటివాడు మీరు చెప్పినట్టే వినాలి అనేటటువంటి ఖచ్చితమైనటువంటి డిక్టేటర్‌షిప్ మాత్రం వద్దు. క్రిటిసిజమ్ వద్దు. తప్పులు ఎన్న వద్దు. వాక్కును దురుపయోగం చేసుకోకండి.

## వాక్కుగా మారకముందు ఉన్న స్థితిలోనుంచి మంత్రోచ్ఛారణ

ఇప్పుడు ఆ మంత్రోచ్చారణ కాని, ఆదిత్య స్తోత్రం కాని, రామరక్షా సోత్రం కాని ఎలా చదవాలో అర్థం చేసుకోండి. మనం ఏదైనా మంత్రం ఉచ్చరిస్తే వాక్కురూపంలో బయటకు వస్తోంది కదా! ఇది వాక్కురూపంలో రాక ముందు మనలో ఎక్కడో ఆవిర్భవిస్తుంది. అది ఒక బుడగలాగ ఆవిర్భవిస్తుంది. ఇప్పుడు నీరు మరుగుతున్నప్పుడు క్రిందన ఒక చిన్న బుడగ తయారవుతుంది. పైకి వచ్చాక బుడగ బరస్ట్ అవుతుంది. ఆ బరస్ట్ అయింది వాక్కు అనుకుంటే ఆ క్రింద నున్నది బుడగ. ఆ బుడగ కంటె ముందున్న స్థితిలో మీరు ఉండి ఆ వాక్కును ఉచ్చరించగలరా? ఒక్కసారి కళ్ళుమూసుకోండి, ఎలా చేస్తామో చూద్దాం. 'రాం,' ఉగాది. ఆ రాముడి యొక్క శక్తిని, 'రాం' అంటే మేము రామభక్తులం కాదు అంటారేమో! ఆ రాముడు గురించి మనం అనటంలేదు. రామ అనేటటువంటి శక్తిని గూర్చి మాట్లాడుతున్నాం. అగ్ని బీజము గురించి మాట్లాడుతున్నాము. ఆ అగ్ని బీజం. 'రాం' అనేటటువంటి శబ్దము మీరు ఉచ్చారణ చేయండి. నోటితో కాదు. మీరు ఉచ్చారణ చేయకండి. ఈ శరీరము మీది. ఈ మనస్సు మీది. మీరు కాదు. మీరైన అసలయిన స్థితి ఇంకొకటి ఉంది. అక్కడ నుంచి ఉచ్చారణ చేయటానికి ట్రై చేయండి. పైకి అనకండి. ఇంక ఆ సముద్ర అంతరాలలోంచి ఆ నీటి బుడగ పైకి ఆ లోపల నుంచి ఎలా వస్తుందో అలాగ 'రాం' 'రాం' 'రాం.' నోటితో అనకండి, నాలుక కదపకండి. ఇకనుంచి స్తోత్రాలు చదివినా అలాగే చదువుతాం. ఆ మానసిక స్థితిలో చదువుతాం. ఎందుకు ఆ మానసిక స్థితి గురించి చెబుతున్నాను? మెల్లిగా కళ్ళు తెరవండి.

## అనాహతనాదాన్ని పట్టుకోండి

కొంచెం అర్థం అయింది కదా ఎలా ఉచ్చారణ చేయాలో. మీరు చేయరు ఉచ్చారణ. వింటారు. ఎలా వింటారు? బయటనుంచి ఎవరైనా మాట్లాడితే మన చెవులమీద ఆ శబ్దము యొక్క స్ట్రైకింగ్ ఆహతము అంటాం, ఆ దెబ్బని. ఇలా మన చెవులు యొక్క డ్రమ్స్ మీద స్ట్రైకింగ్ వస్తుంది. ఇప్పుడు మీరు ఉచ్చారణ చేస్తున్నటువంటిది నో స్ట్రైకింగ్. మీ ఇయర్ మీద ఏ స్ట్రైకింగ్ పడటం లేదు. మీ లోపల నుంచి వస్తోంది. అందుకని దాని పేరు ఏం చెప్తాము అంటే అనాహతము, అనాహతనాదము అని చెప్తాము. ఈ అనాహత నాదాన్ని కనుక మీరు పట్టుకోగలిగితే ఆ అనాహత నాదమే అంతా చేసుకుంటూ పోతుంది. ఇది డైరెక్ట్‌గా అందచేద్దామని సి.వి.వి. మొత్తము ప్లాన్. అంచేత మీరు ఏమీ అనకండి. సి.వి.వి. అని కూర్చోండి! అంతా అనాహత నాదమే చేసుకుంటూ పోతుంది. చేసుకుంటూ పోతుంది, మీరు చేసుకోనిస్తే దాన్ని. అనాహత నాదము ఎప్పుడూ ఉంటుంది. కంటిన్యూయస్‌గా ఉంటుంది. దానికి స్టాపేజ్ అంటూ ఏమీ ఉండదు. అందుచేత ఆ యాంగిల్‌లో ఏ మంత్రాన్ని అయినా చేసుకోవచ్చు మీరు.

## మానవ శరీరంలో 'రామ్' అవతరణ సాధ్యమే

కాని ఇప్పుడు రాం అనే మంత్రాన్ని ఎందుకు చెప్పామంటే వాల్మీకికి ఒక డౌట్ వచ్చింది. అద్భుతమైనటువంటి దైవీ లక్షణాలు కలిగినటువంటి వ్యక్తి మానవ జీవితము, మానవ శరీరము ధరించగలడా? అతని ఉద్దేశ్యము ధరించలేడు అని. తమాషా ఏమిటీ అంటే అప్పుడే అదే డౌట్ నారదుడికి కూడా వచ్చింది. అనాహత నాదము అందరిలోనూ ఒకేసారి స్పందిస్తుంది అన్న దానికి రామాయణము చదివితే అర్థమవడానికి ఇది ఒక ఉదాహరణ. ఎందుకు మనము ఉగాది నుంచి ఈ తొమ్మిది రోజులు రామనవమిగా జరుపుకుంటాము అంటే ఈ క్రొత్త సంవత్సరములో కూడా మనము అనాహతనాదానికి, మనలో ఉన్నటువంటి ఆ పరమాత్మకి, మనలో ఉన్నటువంటి ఆ దైవీతత్వానికి లొంగిపోతున్నాను అనే సాధన ఈ తొమ్మిది రోజులలో చేస్తాము. ఇది ఇంక ఈ సంవత్సరము అంతా ఉంటుంది. నారదుడు బ్రహ్మ దగ్గరకు వెళ్ళి అడుగుతాడు. బ్రహ్మ రాముడు గురించి చెప్తాడు. నారదుడు క్రిందికి దిగి వస్తాడు. అంటే ఏమిటి? మనలో ఉన్నటువంటి ఆ బ్రహ్మలోకము సహస్రారము దగ్గరనుంచి వచ్చిన ఆ దైవీచేతన రాముడు లాంటి వ్యక్తి జీవించేఉన్నాడు మానవ శరీరంలో రాముని యొక్క అవతరణ సంభవమే అని చెప్తాడు.

## ఒక్క చిన్న సంఘటనలో మొత్తం రామాయణము

సంభవమే అని చెప్పాక ఒక సంఘటన జరుగుతుంది. రామాయణంలో ఒకే ఒక శ్లోకము మీరు గుర్తుంచుకోవాలి. మిగతా రామాయణం అంతా మనకి అనవసరం. నారదుడు గంగానదికి వెళతాడు. గంగానది వద్దనున్న తమసానది, రామాయణంలో ఉన్న మాటలవి. గంగానది ఒడ్డున ఉన్నటువంటి తమసానది క్షేత్రంలో భారద్వాజుడు అనేటటువంటి తన శిష్యునితో వెళతాడు. వెళ్ళి, ఇక్కడ బురదలేనటువంటి నీరు ఉంది. పవిత్రమైన హృదయాలు ఎలా నిర్మలంగా ఉంటాయో అలాంటి నిర్మలమైన నీరు ఉందని ఆ నీళ్ళలో మునుగుతాడు. మునిగి బట్టలు వేసుకుంటాడు. భారద్వాజుడు బట్టలిస్తాడు. జాగ్రత్తగా గమనించుకోండి. ఉగాదినాడు ఎందుకు బట్టలు వేసుకుంటామో జాగ్రత్తగా గమనించుకోండి. వాటికి ఆ రామాయణంలోనే అద్భుతమైన రహస్యాలున్నాయి. క్రొత్తబట్టలు వేసుకుని బయటకు వస్తాడు. రెండడుగులు వేస్తాడు. క్రౌంచ పక్షులు రెండు ఉన్నాయి. ప్రక్కనే ఒక బోయవాడు ఉంటాడు. బాణము వేసి మగపక్షిని కొట్టేస్తాడు. అది క్రింద పడుతుంది . ఆ ఒక చిన్న సంఘటన జరిగింది. అదే మొత్తము రామాయణము అంతా కూడా. ఆ క్షణంలో రామాయణం యొక్క భూత, భవిష్య వర్తమానాలు ఒక చిన్న సంఘటనలో పట్టుకున్నాడు. మళ్ళా ఏం లేదు. అదే సంఘటన, అదే శ్లోకం. మానిషాద ప్రతిష్టాంత్వం అగమః శాశ్వతీ సమాహాఃయత్ క్రౌంచ మిధునా దేహం అవధీ కామమోహితం. ఇది శ్లోకం. ఈ శ్లోకం అర్థం ఏమిటి అంటే ఓ నిషాదుడా! బోయవాడా! నీవు కామ మోహితులైనటువంటి పక్షుల్లో ఒక పక్షిని చంపేశావు కనుక నీ యొక్క కీర్తి శాశ్వతముగా ఉండదు. అది అర్థం. ఆ యొక్క చిన్న సంఘటన వాల్మీకి లాంటి మహర్షి చేతనత్వములో ఒక మహారామాయణంగా రూపుదిద్దుకొంది. ఎంత గొప్ప రామాయణంగా రూపు దాల్చింది అంటే యుగము మారిపోయినా ఇప్పటికీ కూడా ఆ విషయాన్ని మనం గుర్తు చేసుకుంటున్నాం. చిన్న సంఘటన. ఇలాగే మీరు ఇప్పుడు నేను చెప్పేటటువంటి ధ్యానాన్ని కనుక చేసుకుంటే, ఆ ఒక్క సంఘటనే, ఏ సంఘటన? శ్లోకం చెప్తోంది, బోయివాడా! నీవు కామ మోహితులైనటువంటి పక్షిని చంపావు కనుక నీ కీర్తి శాశ్వతముగా ఉండదు అని. దాన్ని రివర్స్‌లో కూడా చెప్తాం. ఈ రివర్స్‌లో కామ మోహితుడవై రాముని యొక్క భార్యను తీసుకుని వెళ్ళిపోయావు కనుక నీ కీర్తి శాశ్వతముగా ఉండదు అని రావణాసురునికి కూడా చెప్పినట్టు అయింది. అంతేకదా! అంచేత అది మీ దృష్టిని బట్టి ఉంటుంది. ఒక పిట్టను చంపాడా లేకపోతే రామాయణం జరిగిందా? ఒక చిన్న సంఘటనలోనే రామాయణం చూడగలిగేటటువంటి దృష్టి ఈ 'రాం' అనేటటువంటి శబ్దము మీకు ఇస్తుంది. ఆ శబ్దములో ఉంది, బీజంలో ఉంది. మహా వటవృక్షం ఎందులో ఉంది? ఒక చిన్న విత్తనంలో ఉంటుంది. అందుచేత ఆ బీజాలను మనసులో నాటుకుంటు మనస్సులో నిరంతరమూ ఈ రామ నామమే చేసుకుంటూ శ్రీకృష్ణ చూద్దాం.

## అనేక రూపాలలో అహంకారము

మనము అనేక రకాలైన కొలతలు కొలుస్తూ ఉంటాం. ఎండ పడుతోంది, బాగా లేదు, పందిరి కింద ఉన్నాం. అంటే ఇక్కడ మనం ఏం చేస్తున్నాం?కొలుస్తున్నాం. దాన్ని మాత్రలు అంటాం. దేనితో అయితే కొలుస్తామో దాన్ని తన్మాత్ర అంటాం. ఇప్పుడు ఇది ఎందుకు చెప్పుకొచ్చాను అంటే శ్రీకృష్ణ చూసాం కనుక. అందులో మన సాధనకి చెప్పినవి చాలా ఉన్నాడు. సాధకునికి మొట్టమొదట అడ్డువచ్చేది ఏమిటీ అంటే అహంకారము. జాగ్రత్తగా అబ్జర్వ్ చేసుకోండి. అనేక



రూపాలలో అహంకారము వస్తూ ఉంటుంది. నా స్నేహితులు కొంతమంది ఉన్నారు. వాళ్ళకి అహంకారం వస్తుందేమో అని చెప్పి అసలు పన్లే చేయరు. ఎందుకు మాష్టారు మీరు పని చేయటంలేదు అని నేను వాళ్ళని అడిగితే, వాళ్ళు ఏం చెప్తారు అంటే మాష్టారు మేం చేస్తాం. పని చేస్తే మరి మాకు అహంకారం వస్తుంది కదా! అంటే అసలు పని చేయకుండానే అహంకారము వచ్చింది కదా! వస్తుంది అని అసలు పనే మానేశావ్. అలా మూర్ఖత్వం చేస్తూ ఉంటాం. **అహంకార రాహిత్యం అంటే ఏమిటి అంటే ప్రకృతిలో ఏ క్షణములో ఏది మనకు లభిస్తుందో దాన్ని స్వీకరించటమే** . ఇవాళ ప్రొద్దుట మీకు సదాశివ బ్రహ్మేంద్రస్వామి గురించి చెప్పాను కదా! ఏం చేశాడు. ఒక ఆసామి, మామూలు భూ ఆసామి ఏమయ్యా నీవు గొప్పతనం ప్రదర్శించుకోవాలా అన్నాడు.నేను తప్పు చేశాను అని ఆయనకి అర్థం అయింది. చేయి తలగడలా పెట్టుకుంటావా? ఒక యోగి ఏం చేశాడు అంటే చేయి తలక్రింద పెట్టుకుని పొలంలో పడుకున్నాడు. ఇద్దరు భూస్వాములు అక్కడికి వచ్చారు. వచ్చి భలే యోగిలేరా. ఈయనకి తలగడా కావలసి వచ్చిందా అని అన్నాడు. అంతే ఆ స్వామికి కొంచెం ఇరిటేషన్, ఉక్రోషం వచ్చి సత్యభామకు వచ్చినట్టే, ఆకాశంలో పడుకుంటాడు, ఇంత గొప్పకూడానా? ఆ గొప్పతనం చూపించుకోవాలా అని రెండవవాడు అంటాడు. ఆయన గబుక్కున అకాశం నుంచి క్రిందికి దిగి ఆయన కాళ్ళపై పడి నాకు నువ్వే గురువ్వి, నా అహంకారాన్ని నువ్వు కంట్రోల్ చేశావు అంటాడు. శంకరాచార్యుల వారి లైఫ్‌లో కూడా అదే వస్తుంది. ఒక ఛాండాలుడు నీవు ఎవరిని వెళ్ళిపొమంటున్నావు అని అడుగుతాడు. అతన్ని శివస్వరూపంగా భావించి శంకరాచార్యులవారు పూజిస్తారు. శివుడు ఆ స్వరూపంలో టెస్ట్ చేయడానికి ఏం రాలేదు. ఆ క్షణంలో శంకరాచార్యులువారు కూడా మరచిపోయారు. **ఆ సంస్కారాలు అంత తొందరగాపోవు. ఎంత గొప్పయోగి అయినా ఆ** సంస్కారాలు అంత తొందరగా పోవు. అది మీరు నేర్చుకోండి. **అహంకార రాహిత్యము లేకపోతే మీకు ప్రకృతి ఏ పాఠము** చెప్పలేదు. అర్థమయింది కదా! అహంకార రాహిత్యము, అహంకార రాహిత్యాన్ని కనుక చాలా జాగ్రత్తగా మీరు పెట్టుకోలేకపోతే ఆధ్యాత్మిక జగత్తులో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేరు. అహంకారము చాలా రూపాలుగా ఉంటుంది. మాష్టారు దగ్గరికి వెళ్ళాను, నన్ను పలకరించలేదు. లేకపోతే నన్నే పలకరించారు. అసలు నేను లేకపోతే మాష్టారుగారికి పనులు జరగవు. రకరకాలుగా ఉంటాయి. అసలు ఇవేమీ వద్దు. జరిగితే, చేయగలిగితే చేద్దాం.

## భౌతిక శరీరంతో పూర్వ జన్మల వాసనలు గుర్తించగలం

మనము **అహంకారాన్ని ఎలా కొలవగలుగుతామూ అంటే ఆకాశతత్వం ద్వారా కొలవగలుగుతాం**. జాగ్రత్తగా అర్థం చేసుకోండి ఈ పదాన్ని. ఇప్పుడు నేను చెప్పేవాటిని జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అదే ధ్యానం అంటే. ఆకాశతత్వాన్ని కొలవటానికి వాక్కు తప్ప ఇంకో దారి లేదు. ఎంచేతంటే ఆకాశానికి శబ్దం తన్మాత్ర. ఈ పృథ్వీతత్వం వచ్చింది. పృథ్వీతత్వం అంటే ఏమిటి? ఈ భౌతికశరీరం. ఈ భౌతికశరీరం దేని వలన వస్తుంది మనకి? పూర్వజన్మ వాసనవలన వస్తుంది. అంచేత ఈ భౌతికశరీరాన్ని వాసనల పరంగా కనుక చూసుకోగలిగితే మీరు పూర్వజన్మలో ఏం చేశారో మీకే అర్థం అయిపోతుంది. ఈ వేళ్ళు పొడుగు దగ్గరనుంచి, వేళ్ళ మడతల దగ్గరనుంచి, మీరు పెట్టుకున్న ఉంగరాల రంగుల దగ్గరనుంచి, ఆ ఉంగరాలలో ఉన్నటువంటి పదార్థం దగ్గరనుంచి, మీ వేళ్ళ గీతలు, ఇవన్నీ కూడా పూర్వజన్మ వాసనలబట్టే ఏర్పడ్డాయి. ఇది భౌతికశరీరం కనుక పూర్వజన్మ వాసనలు ఎలా ఉన్నాయో మీ శరీరాన్ని బట్టి మీరు తెలుసుకోవచ్చు. అది పృథ్వీ తన్మాత్ర. దాన్ని సాముద్రికశాస్త్రంగా ఈ మధ్య ఏదో బాడీ లాంగ్వేజ్ అని క్రొత్తగా వస్తోంది. మనకు పూర్వము సాముద్రికశాస్త్రము బాగా ప్రచారంలో ఉండేది. వాల్మీకి రామాయణాన్ని చదివితే రాముడి యొక్క, సీత యొక్క శరీరాన్ని పట్టుకుని ఎంత సాముద్రికశాస్త్రం డెవలప్ చేశారో మనకు తెలుస్తుంది. అనేక చోట్ల సాముద్రిక శాస్త్రం వస్తుంది. అంగసాముద్రికం. అంచేత ఈ అంగసాముద్రికం కానీ. ఈ హస్తరేఖలు కానీ ఇవంతా మనకి ఏం చెప్తున్నాయి? పృథ్వీతత్వం గురించి చెప్తున్నాయి. మన వాసనలు ఎలా ఉంటాయో చెప్తున్నాయి. అక్కడ అస్ట్రాలజీ ఉపయోగపడుతుంది. ఇది మీకు ఎందుకు చెప్తున్నానూ అంటే ఇవన్నీ వేరు వేరు మినిస్ట్రీలు ఏం కాదు. ఇవంతా కూడా ఒకే రాశిచక్రము యొక్క పన్నెండు భాగాలు. అంచేత మీరు ఏదీ మిస్ అవ్వడానికి వీల్లేదు.

## యాజ్ ఎబౌ సో బిలో (As above so below)

మరి మాష్టారూ ఇదంతా మాకు ఎలా వస్తుంది అని చాలామంది నన్ను అడిగారు. నిరాశ చెందకండి. గాభరా పడకండి. ఇదంతా మీకు అందించటానికే ఈ ప్రయత్నాలంతా. కానీ సబ్జక్ట్ ఎప్పుడూ కష్టంగానే ఉంటుంది. కథల్లాగ చెపితే బాగానే ఉంటుంది కానీ డెప్త్ లోకి వెళ్ళలేరు. ఎన్నాళ్ళని మీరు చిన్నపిల్లల్లాగే ఉంటారు? ఇవి నేర్చుకోవడానికి

ఇదివరకు మీకు ఎంత తెలుసు అన్నది ఇంపార్టెంట్ కాదు. ఏ.బి.సి.డి.ల దగ్గర నుంచి ఇక్కడ మీకు నేర్పించడానికి ప్రయత్నం చేస్తున్నాం. కానీ మీ వంతు సహకారం చాలా కావాలి. ఇప్పుడు నేను చెప్పాను అనుకోండి, వాసనలు అవి మీకు అర్థంకావాలి. ఈ వాసనలను మీరు ఎలా గుర్తిస్తాము అని కంగారు పడకండి. రకరకాలుగా గుర్తించవచ్చు. సింపుల్ కామన్సెన్స్ ఏంటీ అంటే ఇక్కడ ఏది ఉన్నదో అక్కడ పైన అదే ఉన్నది. పైన ఏం ఉందో క్రిందన అదే ఉన్నది. యాజ్ ఎబౌ సో బిలో (As above so below) అనేటటువంటి ఒక చిన్న సిద్ధాంతాన్ని గుర్తుంచుకోండి. బాహ్యజగత్తులో, మీ జీవితాలలో ఏం జరుగుతోందో అదే అందరి జీవితాల్లోనూ జరుగుతోంది. యోగులచరిత్ర చదివినా ఏమీ తేడాలు ఉండవు. పేర్లు మారతాయి అంతే. అందరూ సాధనలను చేసినవాళ్ళే. వాళ్ళందరికీ అహంకారము వచ్చే ఉంటుంది. ఎప్పుడో ఒకప్పుడు గురువు వాళ్ళని మొట్టిఉంటాడు. వాళ్ళందరూ చచ్చిపోయిన వాళ్ళను బ్రతికించారు. రకరకాల చమత్కారాలు చేశారు. వాళ్ళు చనిపోయేరోజు ముందే చెప్పారు. సమాధి అయిపోయారు. సమాధి అయిపోయిన తరువాత కూడా వారి పేర్లు మీరు తలచుకొంటే ఏమవుతుంది? ఆ వాక్శక్తి వల్ల పని జరుగుతోంది.

## వాక్కు ద్వారా ఆకాశతత్వాన్ని కొలవండి

ఆ వాక్శక్తి మీద మీరు కాన్సెన్ట్రేట్ చేయండి. ఇప్పుడు నేను చెప్తోన్న ఈ 15 నిమిషాల్లో నేను మీకు చెప్పేది అది. అది అవగాహన అవటానికి ఆ 'ఓం' అనే అక్షరం కానీ 'రాం' అనే అక్షరం కానీ మీరు ఉచ్చారణ చేస్తున్నప్పుడు ఆ శబ్దాన్ని వినండి. ఆ వాక్శక్తిని అర్థం చేసుకోండి. ఏ విధంగా అయితే వాసనలు కొలవ గలుగుతున్నామో, ఏవిధంగా అయితే రుచిని కొలవగలుగుతున్నామో, ఏవిధంగా అయితే రంగులను కొలవగలుగుతున్నామో, ఏ విధంగా అయితే స్పర్శను, వేడిని, చలువను కొలవగలుగుతున్నామో, వాక్శక్తి ద్వారా ఆకాశాన్ని మీరు కొలవగలుగుతే మీరు దేవతలు అయిపోతారు. ఎంచేతంటే జంతువుల వరకు వాసనలు, రుచి మొదలైనవన్నీ ఉన్నాయి. ఇప్పుడు నేను చెప్పినవన్నీ జంతువులూ చేయగలవు. వాసన చూడగలవు. ఒక్కొక్కసారి మనకంటే గూడా బాగా వాసన చూస్తాయి. మనకంటె ఎక్కువ రుచి పట్టుకోగలవు అవి. కొన్ని జంతువులు, అన్ని జంతువులూ కాదు. పాములూ అవి మనకంటె బాగా చూడగలవు. మనకంటె బాగా ఏడురంగుల్ని చూస్తాయి అవి. పాముల్ని మెడలో వేసుకోవడం, పాములు గురించి చెప్పడం ఎందుకు అంటె దృష్టి సమ్యక్‌గా ఉండాలి అని. పాముల్ని చూసి భయపడమని కాదు. పాములో ఉన్నటువంటి ఆ లక్షణం పట్టుకోవాలి. అలాగే పాములకు ఇంకొక విశేషం కూడా చెప్తాం, పాము చెవులు . పాము చెవులు అంటే అర్థం ఏమిటి? వాక్ ఇంద్రియం. అందుకని పాముని మెడలో వేసుకునేది. పాముని మెడలో వేసుకుంటే ఏం అవదు. ఇది దేన్ని సింబలైజ్ చేస్తుందో మీరు దాన్ని అర్థం చేసుకోండి.

## మనలో వాక్కు తప్ప మిగతావన్నీ ధర్మాన్ని పాటిస్తున్నాయి

ఇప్పుడు నేను చెప్పానే 'రాం', 'రాం', రాం' అనే మంత్రానికి సమస్సమ విభక్తాంగో, ప్రతి అంగము కూడా ఎంత ఉండాలో, ఎలా ఉండాలో అంతే ఉంటుంది. దాని తర్వాత రాముడికి ఇంకొక పేరు గూడా ఉంది. రామో విగ్రహవాన్ ధర్మః మూర్తి స్వరూపుము అయినటువంటి ధర్మము. మనలో ఒక్క మనస్సు తప్ప మిగతావి అన్నీ కూడా తమ ధర్మాన్ని కరక్ట్‌గా పాటిస్తున్నాయి. కడుపు నేను ఇవాళ్టినుంచి ఊపిరి పీల్చుకుంటాను అని అనదు. అలా అంటే చాలా ప్రమాదాలు వస్తాయి కదా! లంగ్స్ ఇవాళనుంచీ నేను అరుగుదల చేస్తాను అనదు. ఇక్కడ అన్నీ వాటి ధర్మాలను అవి పాటిస్తున్నాయి. రామో విగ్రహవాన్ ధర్మః ఏది ధర్మాన్ని పాటించటంలేదు అంటే వాక్కు. వాక్కు ఒకటే ధర్మాన్ని పాటించటం లేదు. అది అర్థం చేసుకోండి. వాల్మీకి రామాయణం మీరు జాగ్రత్తగా చదివితే అసలు రాముడు ఎక్కడా నోరువిప్పి మాట్లాడినట్టు ఎక్కువ occations లో ఉండవు. మొత్తం రామాయణంలో రెండో మూడో మాటలు మాట్లాడతాడు అంతే. అంటే మాట్లాడవద్దు అని నేను చెప్పటం లేదు. నేను ఏం చెప్తున్నాను అంటే ఆ మాటలు దూరాన్ని కొలవటానికి, ఆకాశతత్వాన్ని కొలవటానికి ఉపయోగపడాలి. మనం ఏ విధంగా అయితే మిగతా నాలుగు తత్వాలను కొలవగలుగుతున్నామో, పృథ్వీతత్వంలో ఏం కొలుస్తున్నాం? వాసనలు కొలుస్తున్నాం. తెలుస్తోంది కదా ఇది మంచి వాసన చెడు వాసన అనేది. ఎక్కువ ఘాటైన వాసనగా ఉంది అని తెలుస్తోంది కదా! రుచి తెలుస్తోంది కదా! దృష్టి తెలుస్తోంది కదా! తన్మాత్రలు తెలుస్తున్నాయి కదా! స్పర్శ తెలుస్తోంది కదా! వాక్కును మీరు పట్టుకో గలుగుతున్నారా? మిగతా అన్నిటి లాగానే ఖచ్చితంగా ఈ వాక్కును మీరు పట్టుకోవటం ఎలా వస్తుంది అంటే ఇందాక నేను చెప్పినట్టు చేస్తే. అంచేత ఈ 'రాం' 'రాం' అంటున్నప్పుడు మీ శరీరంలో ఆ వాక్కు కొలతలు కొలుస్తోంది అనే భావన చేసుకోండి. చూస్కోండి ఏమవుతుందో. అందుకే నేను చెప్పాను.



## 'రామ్' అంటే కష్టాలు రావడానికి కారణం

కానీ ఇక్కడ ఒక డేంజర్ ఉంది. ముందే చెప్పాను నేను. మీ శరీరంలో ఎక్కడయినా ఏదయినా గందరగోళం ఉంటే, ఆలోచనలలో గందరగోళం ఉంటే కొన్నివేల రెట్లు అవి పెరుగుతాయి. అందుకనే 'రాం' అనేసరికల్లా కష్టాలు వస్తాయి అని అంటారు. రాం అంటే రాం వల్ల కష్టాలేం రావటంలేదు. కష్టాలన్నీ నువ్వు ఇక్కడ దాచుకున్నావాయో. లోపల అంతా దుర్వాసన ఉంది. పైన సెంటు పూసుకున్నావు. షర్టు మీద సువాసన ఉంది బాగా. సర్టు తీసి ప్రక్కన పెట్టావు. లోపల దుర్వాసనలన్నీ బైటకి వస్తాయి. మనము చెయగలిగేది ఏమి లేదు. కానీ మీరు చాలా చెయగలిగేది ఏమిటి అంటే చెడు అంతా ఈ క్షణం నుంచి మీరు ఆపేసుకుంటే మరి ఇంక రాదు. ఏ క్షణంలో అయినా ఆపేసుకోవచ్చు. నేను ముళ్ళమీద నడుస్తున్నాను. ముళ్ళు గుచ్చుకోకుండా ఉండాలి అంటే ఆ క్షణంలో నేను ఏం చేయవచ్చు? ముళ్ళ ప్రక్కనుంచి వచ్చేయవచ్చు. నేను ముళ్ళమీదే నడుస్తాను కాని ముళ్ళుగుచ్చుకోకూడదు అనేది మన ఆగ్రహం. సత్యాగ్రహం అన్న మాట. నేను ఇదే చేస్తాను, ఈ విధంగానే జీవిస్తాను, కానీ నా జీవితంలో కష్టాలు రాకూడదు అంటే కుదర్దు కదా! నేను చెప్పిన ఈ విషయాలు గుర్తుంచుకోండి. నరకాసురుడు ఏం చేశాడు, అదితి యొక్క వాక్శక్తిని, కుండలాలు తీసుకెళ్ళిపోయాడు. దేవతల యొక్క వాక్శక్తిని. అందుకే దేవతల యొక్క వాక్కు మనకు వినిపించటం లేదు. మనశరీరంలో కూడా ఇంద్రాది దేవతలు, ఇంద్రియాది దేవతలు అని మొత్తము 33 రకాలుగా ఉన్నాయి. ఆ దేవతల యొక్క వాక్కు మనకు వినిపించటంలేదు. ఎందుచేతంటే మనం వింటే కదా! మొన్న యాంజియోగ్రామ్ ఏదో తీస్తే హార్ట్‌సౌండ్స్ వినిపించాడు వాడు. ఎకోగ్రామ్ లో నా హార్ట్‌బీట్స్ అచ్చు ఒక జలపాతం నుంచి నీరు పడుతూ ఉంటే ఎలా ఉంటుందో అలాగే చప్పుడు వినిపిస్తోంది. అందుకే కాబోలు ఋషులు జలపాతం దగ్గర కూర్చుని ధ్యానం చేసేవారు. వాళ్ళు అది కొలిచేవారేమో అక్కడ. ఎందుకు అక్కడ కూర్చునేవారో మనకు తెలియదు కదా! ఇప్పుడు మనం అంత గందరగోళం పడక్కరలేదు. మన హార్ట్ ఎకోగ్రామ్ తీసేసుకుని అదే సౌండ్ వింటే ఇంకా మంచి రిజల్ట్సు వస్తాయి. ఇదంతా ఏంటి అంటే మీరు తర్వాత చెయ్యవలసినటువంటి సాధనలలో మార్పులు.

## మొదట్లో కొంచెం ఇబ్బంది పడినా సాధించండి

కాని ఇప్పుడు ఏం చెయ్యాలో అర్థమైంది గదా! వాక్శక్తిని దురుపయోగం చేయకండి. ఎట్టి పరిస్థితుల్లో ఎక్కడా కూడా అహంకారం ప్రదర్శించకండి. సాధనలలో, గురువుల దగ్గర. మళ్ళా మీ నిత్యజీవితంలో అహంకారం ప్రదర్శించకపోతే పనిమనిషి మన మాట వినదు. అహంకారం ప్రదర్శించవద్దు అన్నది ఇక్కడ, సాధనలలో. అయ్యా! రిక్షాగారూ, రిక్షా లాగుతున్నారా మీరు, మీరు ఎండలో పాపం అన్నారనుకోండి, వాణ్ణి కూర్చోపెట్టి మీరు రిక్షా లాగాల్సి వస్తుంది. అంచేత అలాంటి పిచ్చి పిచ్చి పనులు చేయకండి. నేను చెప్పిన రూల్స్ ఎప్పుడు అంటే క్లాస్‌లో. పాఠం జాగ్రత్తగా వినమని చెప్పింది క్లాస్‌లో. రోడ్డుమీద వింటానూ అంటే యాక్సిడెంట్ అవుతుంది. ఇక్కడ ఈ భావాలు మీరు అర్థం చేసుకుంటున్నప్పుడు ఈ 12 రకాలైనటువంటి విషయాలను పూర్తిగా అవగాహన చేసుకోండి. మీరు ఖచ్చితంగా కొంచెం గందరగోళం పడతారు. కానీ పడినా పడకపోయినా మొదట్లో మీరు కనుక గందరగోళం పడి సాధిస్తే, మీరు ఏ వయస్సులో ఉన్నారు, మీకు ఇదివరకు ఎంత బ్యాక్‌గ్రౌండ్ ఉంది అదంతా అనవసరం. ఈ క్షణం నుంచీ ఏ,బి,సి,డి,ల దగ్గరనుండి మీకు చెప్పబడుతుంది ఇక్కడ. కానీ ముందు ఏ సబ్జక్ట్ అయినా ఎప్పుడూ కష్టంగానే ఉంటుంది. పోతన భాగవతం అదీ ఇప్పటికీ నాకు అర్థం కాదు, తెలుగు రాదు కనక. కానీ తెలుగు నేర్చుకోటానికి కాస్త నేను ఓపిక చేసుకునుంటే ఇప్పుడు ఆనందించే వాణ్ణేమో! అలాగే ఇక్కడ నేర్పబడుతోన్నటువంటి ఏ,బి,సి,డిలు అనేక మినిస్ట్రీలలో నేర్పుతున్నటువంటి ఏ,బి,సి,డిలు, ఆ 12 మీకు ఈపాటికి తెలిసే ఉంటాయి కదా! జాగ్రత్తగా అర్థం చేసుకోండి.అవగాహన చేసుకోండి.

## 'రామ్' శబ్దాన్ని ఉచ్చారణ చేయకండి, వినండి

ముఖ్యంగా నామాన్ని చేస్తోన్నప్పుడు ఆ లోపలి నుంచి ఆ నామాన్ని రానివ్వండి. మీరు ఆ నామాన్ని ఉచ్చారణ చెయ్యకండి. ఆ నామము మిమ్మల్ని కరెక్ట్ చెయ్యాలి. మీరు 'రాం'' అంటే ఎట్టా? ఆ భావం అర్థం చేసుకోండి. అందుకే కొలవడం అంటే. కొలవడం అంటే ఏమిటి? అది మిమ్మల్ని కొలుస్తోంది. ఆ 'రాం' అనేటటువంటి శబ్దము ఏం చెయ్యాలి అంటే మీలో ఉన్నటువంటి పృథ్వీతత్వ సంబంధమైనటువంటి సంస్కారాలను, జలతత్వ సంబంధమైనటువంటి సంస్కారాలను, అగ్నితత్వ సంబంధమైనటువంటి సంస్కారాలను, వాయుతత్వ సంబంధమైనటువంటి సంస్కారాలను సూపర్ ఇంపోజ్ చేసేయ్యాలి. ఆ లోపలనుంచి వస్తోన్నటువంటి ఆ శబ్దాన్ని వినండి అంతే. 'రాం' అనే శబ్దం

ఎక్కడినుంచో వస్తోంది. మీరు ఉచ్చారణ చెయ్యకండి. అది లోపలినుంచి వస్తోంది. దాన్ని వినండి. అనాహత అంటే అదే. ఏం చెయ్యాలో అర్థమైందిగా! ఒక్క రెండు నిమిషాలు అలా కూర్చోండి. చెప్పింది మళ్ళా అర్థం చేసుకో కళ్ళు మూసేసుకోండి. ఆ రాం అనేటటువంటి ,ఆకాశంలో నిరంతరము వినిపిస్తోన్నటువంటి ఆ శబ్దము వినట ట్రై చేయండి. ఆ వింటానికి ట్రై చేయటం వలన అది మీ శరీరంలో ఉన్నటువంటి అనేక రుగ్మతలను, అనేక బాధల అన్నిటినీ సూపర్‌సీడ్ చేసేస్తుంది. కరెంటువేవ్ వచ్చి మిగతా అన్నిటిని సూపర్ సీడ్ చేసేసినట్టు ఈ 'రా అనేటటువంటి శబ్దము మన బాధలు అన్నింటిని సూపర్ సీడ్ చేసేస్తుంది. ఈ రాం అనేటటువంటి శబ్దము ప్రకృతి ఉంది. మన వినటం లేదు. ఆ కుండలాలు నరకాసురుడు అపహరించుకు పోయాడు. అంచేత ఆ శబ్దాన్ని మ వినం. అది మళ్ళా శ్రీకృష్ణుడు తీసుకొచ్చేస్తే 'సత్యముతో పాటు'మీరు వినగలరు.

## హనుమంతునిలా శరీరంలోని కణ కణాన్ని రామ శబ్దమయం చేయండి

ఆ సౌండ్‌ను వినండి మీరు. మళ్ళా మీరు ఆ ద్యులోకానికి, ఆకాశతత్వ లోకాల్లోకి వెళ్ళిపోతారు మీరు. ఈ భావ ఎప్పుడూ ఉంచుకోండి. రోడ్డుమీద నడుస్తోన్నప్పుడు చేసుకోనక్కర్లేదు. మీరు సాధనకు కూర్చున్నప్పుడు ఈ రెండు నిమిషాలో, మూడు నిమిషాలో అన్నీ మర్చిపోండి. 'రాం', 'రాం', 'రాం', అనేటటువంటి ఆ సౌండ్ వస్తోంది కదా! మీరు ఉచ్చారణ చేయకండి. ట్రై టు హియర్ ఇట్. అది వినిపిస్తుంది మీకు. మెల్లిగా మీకు అది వినిపిస్తుంది. ఎక్కడి నుంచి వచ్చినా గాభరాపడకండి. బయటనుంచి వస్తోందా, లోపలినుంచి వస్తోందా, ఏమవుతుంది,. ఇవేమీ మీరు ఆలోచించక్కర్లేదు. అలా సూపర్ ఇంపోజ్ అయిపోతే ఈ క్షణంలోనే మీ రోగాలన్నీ పోతాయి. ఈ క్షణంలోనే మీ ఆర్తిలన్నీ పోతాయి. ఎంచేతంటే ఆకాశతత్వానికి మించినటువంటి శక్తి ఇంక దేనికీ లేదు. ఆకాశంలోనే అన్నీ ఎదుగుతాయి. మీ శరీరాన్ని ఆ రామ శబ్దమయం చేసేస్తే, హనుమంతుడు ఎలాగైతే రోమరోమంలోనూ, ప్రతి కణంలోనూ ఆ సౌండ్ వేరియేషన్స్ సూపర్‌సీడ్ అయిపోయాయి కనక రాముడికంటె హనుమ్మంతుడు గొప్పవాడు అయిపోయాడు. ఆ స్థాయికి మీరు ఎదగండి.

## 3600 A.D. వరకు హిమాలయాలనుంచి రామ తరంగాలు

మీరు 'రాం' అనకండి. మీరేమీ చేయరు. దాన్ని రానివ్వండి. అది ప్రకృతిలో ఉంది. ఈ 9 రోజులూ కూడా కొన్ని లక్షల మంది సాధకులు హిమాలయాల నుంచి, రాబోయే 2000వ సంవత్సరం వరకూ కూడా, 3600 ఏ.డి. వరకూ కూడా ఈ రామ తరంగాలు స్టార్ట్ అయ్యాయి. అంచేత అది మీరు వినటమే. మీ మనస్సు అంతా సైలెన్స్ చేసుకుని ఈ రెండు నిమిషాలు శాంతంగా ఆ రామనామాన్ని మీ శరీరాన్ని సమస్సమ విభక్తాగః రామో విగ్రహవాన్ ధర్మః ధ్యుతిమాన్, నీతిమాన్ రాముని యొక్క లక్షణాలన్నీ కూడా సహజంగా వాక్‌శక్తి ద్వారా మీలో ప్రవేశిస్తాయి. ప్రవేశిస్తాయి.మీరేం అనుకోవక్కర్లే . మీరు దానికి ట్యూన్ అయిపోతే చాలు. ఛానల్ స్విచ్ నొక్కాక బొమ్మలు అవే వస్తాయి. ఆ వాక్కు, అ ఆకాశతత్వంలోంచి మన శరీరాలలోకి ఆ రామశక్తి తరంగాలు ప్రవేశిస్తాయి అనుకొని ఆ రామ శబ్దాన్ని వినండి. .

-స్వస్తి-

### 100కోట్ల రామ మంత్రజపము - 10కోట్ల లిఖిత రామనామము

6-5-98న అద్దంకి పట్టణానికి సమీపంలోని పవిత్ర పుణ్యస్థలి సింగరకొండ యందలి శ్రీ జగన్మాతృకా పీఠం నందు త్రిముఖీ గాయత్రీ మాతను మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగార్లు స్థాపించారు. ఈ సందర్భముగా జరిగిన 108 కుండీయ గాయత్రీ హవనము నందు మాష్టారు 'రామ్' మంత్రదీక్షను ఇస్తూ వచ్చే రామనవమి నాటికి 100 కోట్ల రామ మంత్రజపము, 10 కోట్ల లిఖిత రామనామము సమీకరించబడాలి అని తెలియజేశారు. ఈ రామ మంత్రజపము, లిఖిత రామ నామ కార్యక్రమములో పాల్గొనే వారు రోజుకు కనీసము 5 నిముషాల నుండి 8 గంటల వరకు రామ మంత్రజపం మరియు నిర్ణీత సంఖ్యలో రామనామము వ్రాస్తూ వివరాలను యుగసంధి ప్రబోధం పత్రికకు అందజేయవలసినదిగా తెలియజేశారు.



## జాగృతమైన కుండలిని యొక్క చమత్కారము

కొంత కొంత విలక్షణ ప్రతిభ కొందరిలో బాల్యంలోనే కానవస్తుంది. ఇది జాగృతమైన కుండలిని యొక్క చమత్కారము. శంకరాచార్య స్వామి మూడు సంవత్సరాల వయస్సులోనే మాతృ భాష అయిన మళయాళాన్ని నేర్చుకున్నాడు. తల్లిదండ్రులనుండి విని పురాణాదులనన్నిటిని వంటబట్టించుకున్నాడు. అయిదు సంవత్సరాల వయస్సులో ఆయనకు యజ్ఞోపవీత సంస్కారం జరిగింది. విద్యాధ్యయనానికి పంపబడ్డాడు. ఏడు సంవత్సరముల వయస్సు వచ్చేసరికి వేద వేదాంగ పారంగతుడైనాడు. 8 సంవత్సరముల వయస్సులో సన్యాసం స్వీకరించాడు. కొన్ని దినాలలోనే సిద్ధయోగి అయినాడు. 16 సంవత్సరముల వయస్సు వరకు ప్రముఖ భాష్యములు వ్రాసి పూర్తి చేశాడు.

భారతీయ సంస్కృతి యొక్క పురాతన ఇతిహాసాలు ఈ యథార్థానికి సాక్షులు. ఆత్మిక ప్రగతి క్షేత్రంలో ఋషిగణం జీవిత ఆరంభంనుండే అగ్రగాములుగా ఉండేవారు. ఇటువంటి లెక్కించలేనన్ని సంఘటనలు మనం చదవవచ్చు. ఇదంతా జాగృత అవిజ్ఞాత సంపద యొక్క మెరుపు మాత్రమే.

ఇందులో కొన్ని అతిశయోక్తులు ఉండవచ్చు. కానీ ఈ మధ్య కూడా అటువంటి సంఘటనలు జరిగాయి. గ్రాహంబెల్ 20 సంవత్సరాల వయస్సుకే టెలిఫోన్‌ను తయారు చేయగా విల్సన్ రైట్ 32 సంవత్సరముల వయస్సుకు విమానం తయారు చేశాడు. యాలీవిట్‌లీ 20 సంవత్సరాల వయస్సులో పత్తి నుండి గింజలను వేరుచేసే యంత్రాన్ని (GIN ) కనిపెట్టగా 32 సవంత్సరముల వయస్సులో బ్లేస్‌ఫాస్కల్ కాలిక్యులేటర్ తయార [illegible] డు. జేమ్స్ క్రిస్టన్ 12 సంవత్సరాలకే అరబ్, గ్రీకు, యహూదీ, సైమీష్‌తో సహా ప్రపంచంలోని అనే [illegible] ను చదివాడు. ఇవన్నీ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోకి ఎక్కాయి.

ప్రసిద్ధ కవి గెటే(GOETHE) 24 సంత్సరాల వయస్సు నాటికే Thoughts in the disteto of Jesus Chris!.jnto Hell వ్రాసాడు. విక్టర్ హ్యూగో 24 సంవత్సరాల వయస్సు వచ్చే సరికి 3000 కవితలు వ్రాశాడు. సంత్ జ్ఞానేశ్వర్ 25 ఏళ్ళకే జ్ఞానేశ్వరీ భగవద్గీతా భాష్యం వ్రాశాడు. సికిందర్ 20 ఏళ్ళకు విశ్వ విజయయాత్రకు బయలుదేరాడు. అగ్బర్ చక్రవర్తి 18 ఏళ్ళకే రాజ్య పాలన ప్రారంభించాడు. అశోక చక్రవర్తి 20 ఏళ్ళకు, శివాజీ 29 ఏళ్ళ వయస్సుకు సింహాసనమెక్కారు.

కుండలినీ విజ్ఞానము యొక్క అనుసంధానము, వివేచనము వస్తుతః నిద్రాణమైన శక్తిని జాగృతం చేసే విజ్ఞానం మాత్రమే. దానిని ఏదో ఒక యోగ సాధనల ద్వారా చేయగలిగితే శారీరక బలిష్టత, మానసిక ప్రతిభ అసాధారణ రూపంలో పెరుగుతాయి. శౌర్యము, పరాక్రమము, సాహసము వంటి గుణములు స్ఫూర్తి, తత్పరత, తన్మయత, ప్రతిభ అసామాన్యంగా తయారు అవుతాయి. వాని ద్వారా జరిగే కార్యకలాపాలు బ [illegible] ముఖ సాఫల్యతను తీసుకు వస్తాయి.

--పండిత శ్రీరామశర్మ ఆచార్య


### సందేశ తరంగాలు
(మాష్టారి ఆడియో కేసెట్లు)

స్వర్ణయుగములో వస్తున్న ఆర్టికల్స్ టాలూకు కేసెట్లు మరియు వివిధ అంశాలపై మాష్టారు ఇచ్చిన ఆడియో కేసెట్లు ప్రక్కనున్న చిరునామా నుండి లభించును.

కేసెట్ వెల రు. 35/- (పోస్టేజీ అదనం)

చిరునామా :

కె. సావిత్రి,
లక్ష్మీ మోటారు స్టోర్స్,
పాత బస్టాండ్ వద్ద,
గుంటూరు.
ఫోన్ : నెం. 235347 (నివాసం)

2000 సంవత్సరము నాటికి ఒక అద్భుతమైనటువంటి నూతన సృష్టిని మనం చూడబోతున్నాము అని అనేకమంది భవిష్యత్తు వక్తలు చెప్పినదానికి బీజారోపణ పడాలి. ఆ బీజారోపణ కార్యక్రమం మనం ఈ తొమ్మిది రోజుల్లో (రామ నవరాత్రులు) చెయబోతున్నాం. నూతన సృష్టికి బీజారోపణ చేయటానికి తగిన అర్హత, మానసిక స్థితి, మనందరికి ఉంది. లేనిదేమిటి అంటే ఆచరణ లేదు. మానసిక అవగాహనతో పాటు ఆచరణతో కూడినటువంటి వ్యక్తుల సమూహము మాత్రమే ఋషి ప్రణాళికను క్రిందకు దింపగలదు.

❀ ❀ ❀

నూతన యుగాన్ని తీసుకురావటానికి ఎవరితో యుద్ధం చేయాలి? ఆ యుద్ధం మీతో మీరు చేసుకోవాలి. మీ జీవితాలు, మీ పెర్సనల్ లైఫ్‌తోనే యుద్ధం చేసుకోవాలి. రామాయణ, మహాభారతాలలో కూడ అదే జరిగింది.

❀ ❀ ❀

ఏ పని అయితే కూడదో ఆ పని చేయటాన్ని వ్యభిచరించుట అంటాం. దానికి సింపుల్ డెఫినిషన్ అదే. మనం మొత్తం యోగశాస్త్రాన్ని, మొత్తం భారతీయ సాంప్రదాయాన్ని ఒక పెద్ద వ్యభిచారానికి ఉపయోగిస్తున్నాం. ఎందుకు అంటే దేనికి ఉపయోగించుకోకూడదో దానికి మాత్రమే భగవంతుణ్ణి ఉపయోగించుకుంటున్నాం. సాధనలను దేనికి ఉపయోగించుకోవాలి? ఆత్మ సాక్షాత్కారానికి. మనం సాధన ఎందుకు చేస్తున్నాం అంటే ఒకడు ఆరోగ్యం కోసం చేస్తాడు, ఒకడు పిల్లలకోసం చేస్తాడు, ఒకడు ప్రమోషన్ కోసం చేస్తాడు.

❀ ❀ ❀

ఒక శ్వాసతో ఒక సంవత్సరకాలపు జీవితానుభూతిని పొందగలిగేంత ఫాస్ట్‌గా జీవించగలిగే వ్యక్తులకు కూడ ఒక పన్నెండు సంవత్సరాలో, పద్నాలుగు సంవత్సరాలో సాధనలో ఉంటే తప్ప ఆత్మజ్ఞానం రాదు. మనం చేస్తున్నటువంటి అద్భుతమైనటువంటి సాధనలు ఏంటో, మనకి ఎంత ఆత్మజ్ఞానం వస్తుందో మీరు మనసులో ఉంచుకోండి.

❀ ❀ ❀

సప్తఋషులు భూమి మీద అవతరించే రోజు, జూలై 4, 1998 ఇంకా చాలా రోజులుంది లెండి. మనం ఏం తొందర పడక్కర్లేదు. జూలై 4, 1998 అని గత 16 యేళ్లు, 18 యేళ్ళుగా మాట్లాడుకొంటూనే ఉంటున్నాం. ఆ రోజు వచ్చేస్తోంది. ఆ ఋషులకి మనము ఎంత దగ్గరగా వెళ్ళగలిగామో తెలియదుగాని, వాళ్ల అవతరణ వచ్చేస్తోంది కనుక ఈ రెండు నెలల్లో అయినా ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు చేపట్టాలి.

❀ ❀ ❀

ఇతరులను మార్చటం కోసం మనం ఇక్కడ లేము. భూమి మీద స్వర్గము తీసుకురావటానికి మనం ఇక్కడ కూర్చోలేదు. పృథ్విని ఏదో మనము చేసేస్తున్నాము. దాని కోసం కూర్చోలేదు. మనం మారటానికి కూర్చున్నాం. మనలో ఆ మార్పులు వస్తే పృథ్విలో ఆటోమాటిక్‌గా ఆ మార్పు వస్తుంది.

Printed & Published by Editor P. Sita Ramudu, SWARNAYUGAMU, Gayatri Building Constructions, Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. Pin: 534 202

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 మే 1998 సంచిక - 4



మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ M.Sc., Phd.

నిర్ధిష్టమైన లక్ష్యాలతో, నేర్పరితనంతో పనులను చేస్తూ, టైమ్ టేబుల్ ప్రకారము వేగంగా జీవిస్తూ, కాలాన్ని నూటికి నూరు శాతము ఉపయోగించుకున్నాక మాత్రమే సాధకుడు ఆధ్యాత్మిక జగత్తులోనికి అడుగు పెట్టగలడు. నిజమైన మహాకాలుని ఉపాసన అయిన...

**కాలాన్ని సద్వినియోగం చేసుకునే విధి విధానాలు** పేజీ : 1








భౌతిక జగత్తులోని నిత్యజీవితానికి వచ్చే విలువ మనము ఆధ్యాత్మిక జగత్తులోని సాధనామయ జీవితానికి ఇవ్వలేకపోవటానికి కారణం ఆ సాధనలకు తగిన ఫలితాలను పొందలేకపోవటమే. ఆ ఫలితాలను పొందలేకపోవటానికి గల కారణాలను వివరించే ...

**ఆధ్యాత్మిక జగత్తులో అపోహలు, పొరపాట్లు** పేజీ : 14

అనేకమంది మహాత్ములు గత 5000 సంవత్సరాలుగా ఈ 2000వ సంవత్సరము నాటికి ఎల్లలు లేని ప్రపంచాన్ని, ఒక స్వర్ణయుగాన్ని మనం చూడబోతున్నాము అని తెలియజేస్తున్నారు. వసుధైక కుటుంబాన్ని స్థాపించటానికి ఋషులు చేస్తున్న ప్రయత్నాలలో పాలుపంచుకోవటానికి మనం ఏం చేయాలో తెలియజేసే...

**జీవితాన్ని చరితార్థం చేసుకోండి** పేజీ : 17




భగవానుడు తన సృష్టిలో విలక్షణంగా రూపొందించిన దేవదుర్లభమైన మానవ శరీరము ఏడు రత్నకోశములతో విరాజిల్లుతోందని వివరిస్తున్న పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య.

**ఏడు రత్నకోశముల రాశి ఈ దైవశరీరం** పేజీ : 23


# కాలాన్ని సద్వినియోగం చేసుకునే విధి విధానాలు
# మహాకాలుని ఉపాసన

(12.4.98న సుకృతవిల్లాలో ఇచ్చిన ఉపన్యాసము)

*ఓం.... ఓం.... ఓం.....*

*గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః*
*గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవే నమః*

*అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్*
*యత్పథం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః*

*ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని*
*గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే*

*ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం*
*భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్*

## కాలము అందరికీ సమానము కాదు

కాలాన్ని ఉపయోగించుకోవటం ఎలా అనేదానికంటే ముందు అసలు కాలము అంటే ఏమిటో తెలుస్తే, దాని యొక్క ధర్మాలు, దాని యొక్క లక్షణాలు, అది ఎలా ఉద్భవిస్తుందో, ఎలా సమసిపోతుందో తెలుస్తే ఆ లక్షణాలు తెలుసుకోవటం వలన చాలా సులభంగా దాన్ని మనం ఉపయోగించుకోగలుగుతాం. ఈనాడు మానవీయ చేతనత్వములో ఒక భావన ఏమని పాతుకుపోయింది అంటే కాలము అందరికీ సమానముగా ఇవ్వబడినదని. Each man has exactly 24 hours. Neither more nor less (ఎక్కువ తక్కువలు లేకుండా ప్రతి మానవుడు 24 గంటలు సమయాన్ని కలిగి ఉన్నాడు). నువ్వు ఎంత కోరుకున్నా, ఎంత అవస్థ పడినా ఎంత ధనాన్ని ఖర్చు పెట్టుకున్నా కాలాన్ని కొనలేవు అని. కానీ ఆధ్యాత్మిక జగత్తులో అది అంత కరెక్ట్ అయినటువంటి దృష్టికోణము కాదు. ఆధ్యాత్మిక జగత్తులోని దృష్టికోణం ఏంటో తర్వాత ఆలోచిద్దాం.

## చేతనత్వము స్థాయి మారితే కాలము స్థాయి మారుతుంది

భౌతిక జగత్తులో మనకున్నటువంటి చేతనత్వములో కాలం అంటే ఏమిటో చూసుకుంటే ఈ మొత్తం హుమానిటీ మూడు స్థాయిల్లో జీవిస్తూ ఉంటుంది. జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థ. ఇందులో కాలము మనకు జాగ్రదావస్థలోనే ఉన్నది అనేది కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకోండి మీరు. టైమ్ సెన్స్ అంటామే, కాలం అంటామే అది నిద్రపోతే లేదు. డ్రీమ్‌లో (కలలో) కూడ కాలం ఉంది కాని, దాని స్కేలు వేరు. ఎన్నో మార్పులు జరిగిపోతూ ఉంటాయి. ఆ మార్పులు చాలా జరిగిపోతూ ఉంటాయి. ఆ మార్పులు చాలా సహజంగా జరిగిపోతూ ఉంటాయి. స్వప్నంలో అంతకాలం అయిపోయిందా అని మనకి అన్పించేది సహజంగానే జరిగిపోతుంది. కానీ నిద్ర లేచి చూస్తే ఏ 5 నిముషాలో, రెండు నిముషాలో అయింటుంది. అంచేత స్వప్నావస్థలో కాలం ఉంది కాని, దాని స్కేలు వేరు. భౌతిక జగత్తులో ఉన్నటువంటి స్కేలు మాత్రము మనుష్యులు అందరికి ఒకటే. ఇది మనం చాలా కేర్‌ఫుల్‌గా జాగ్రత్తగా గమనించుకుంటే, కాలంలో మార్పు ఎందుకు జరుగుతోంది? మనుష్యులు ప్రక్కప్రక్కనే పడుకుని ఉంటారు. ఇద్దరూ 5 నిమిషాలపాటే పడుకున్నారు అనుకుందాం. జాగ్రదావస్థలో ఉన్నటువంటి కాలం అందరికీ ఒకటే అయినా స్వప్నావస్థలో ఒకడు ఓ 10 సంవత్సరాలపాటు పొడుగ్గా ఉండేటటువంటి కలను చూడవచ్చు. ఒకడు యుగయుగాలు మారిపోయిన కలని కూడ చూడవచ్చు. ఆ ఐదు నిముషాల్లోనే ఇంకొకడు గూడా ఉన్నాడనుకుంటే ఐదు నిముషాల్లోను వాడికి అసలు కలే రాకపోవచ్చు. గాఢ నిద్రలో హాయిగా నిద్రపోతూ ఉండి ఉండవచ్చు. అంటే దీనిబట్టి టైమ్ దేని మీద ఆధారపడి ఉందని అర్థమవుతోంది మీకు? Consciousness (చేతనత్వము). మీ చేతనత్వ స్థాయి మారితే కాలము యొక్క స్థాయి మారిపోతుంది.

## వేగంగా జీవిస్తూ పరిణామక్రమాన్ని మార్చవచ్చు

కాలాన్ని మార్చుకోవచ్చు అనేటటువంటి అవగాహన కేవలము మనిషికే సంభవము. మిగతా వాళ్ళెవరికి సంభవ
కాదు. వాళ్ళు కాలాన్ని మార్చుకోలేరు. జంతువులు, చెట్లు, ఖనిజాలు, సృష్టి ఆది నుంచి కనక మనం మొదలెడితే కో
కోట్ల కోట్ల కోట్ల సంవత్సరాలలో ఈ పరిణామక్రమానికి మనం వచ్చాం. కాని కోట్ల కోట్ల, సంవత్సరాల ఈ పరిణా
క్రమంలో ఒక చెట్టు కాని, ఒక ఖనిజము కాని, ఒక జంతువు కాని నా పరిణామ క్రమాన్ని మార్చేసుకుని తొందర
ముందుకు వెళతాను అనే మాట వాడలేదు. క్విక్. క్విక్ అనే పదంలో టైమ్ యొక్క అంతరార్థం దాక్కొని ఉం
తొందరగా. ఇతరుల కంటే నేను ముందుండాలి అనేది కూడా తొందరగా, అనే పదానికే వచ్చింది. అన్‌ఫార్చునేట్‌గా అ
ఎందుకు వాడుతున్నామో తెలీక గందరగోళం అయింది. అంచేత ఆ తొందరగా అనేదే టైమ్ సెన్స్. అంచేత మనం చా
కాజువల్‌గా, నీరసంగా జీవించాం అనుకోండి, ఏమవుతుంది? టైమ్‌సెన్స్ లేదని అర్థం. అది మొదటి స్టెప్.

## వేగంగా జీవించటమే కాలాన్ని ఉపయోగించుకోవటం

యూనివర్సిటీ ఫస్ట్ రావాలి, రన్నింగ్ రేస్‌లో ముందు రావాలి, గేమ్స్‌లో ముందుండాలి, ఈ ముందుండటం అంటే
అర్థం టైమ్ సెన్స్. టైమ్ సెన్స్‌కి ఇంకొక రూపకల్పన అది, Another way అది. ఒకే టైమ్‌లో ఇద్ద
చదువుతున్నారు. వీడికి వాడికంటే ఎక్కువ మార్కులు వస్తున్నాయి, ముందున్నాడు. అంటే ఏం చేశాడు? వాడి కాలా
వీడికంటే బాగా ఉపయోగించుకోగలిగాడు. ఈ బాగా ఉపయోగించుకోవటం అనేది ఇప్పుడు అర్థమైంది కదా! అంచే
కాలాన్ని ఎప్పుడు బాగా ఉపయోగించుకోగలుగుతాం, The faster you live (వేగంగా జీవించినప్పుడు). అంచే
సైన్స్ అభివృద్ధి చెందింది అని మనం అంత గొప్పగా చెప్పుకుంటున్నటువంటి అభివృద్ధి అంతా దేని మీద ఆధార
ఉంది? How fast you can do things (ఎంత వేగంగా మీరు పనులు చేయగలుగుతారు అనే దాని మీద
ఇది వరకు కాశీకి వెళ్ళాలి అంటే 6 నెలలు ఎంతో పట్టేదిట. కాశీకి వెళ్ళి తిరిగి వస్తే సమారాధనలు చేసేవా
ఎందుకంటే బ్రతికి తిరిగి వచ్చాడని. అంతకంటే ఏం లేదు అక్కడ. అంత కష్టం. ఇప్పుడు కాశీకి వెళ్ళి వస్తే ఎవడూ వా
విలువ ఇవ్వటం లేదు. ఎంచేత? ఎవడైనా వెళ్ళి వచ్చేయవచ్చు. నో డేంజర్. టైమ్ బాగా తగ్గింది. ఇప్పుడు కాలం ఇం
తగ్గింది. ఎంత వరకు తగ్గిపోయింది? మీరు అమెరికాకి వెళ్ళిపోయి వచ్చేసినా కూడా అదేం పెద్ద క్రెడిటబుల్‌గా మ
ఆలోచించటం లేదు.

## తక్కువ టైమ్‌లో కరెక్ట్‌గా చేయటమే యోగము

కాలము =Speed of work (పని యొక్క వేగము). కమ్యూనికేషన్స్ Instantaneousగా జరిగిపోతున్నాయి
నేను M.Sc. చేస్తున్నప్పుడు ఎలక్ట్రో కెమిస్ట్రీ రీసెర్చ్ జరుగుతోన్నప్పుడు కొన్ని ఈక్వేషన్స్ కాలిక్యులేట్ చేయటా
కాన్పూర్‌లో ఉన్న IBM 400 కంప్యూటరో ఏదో ఉండేది. అక్కడికి కాశీ నుంచి వెళ్ళి 5, 6 నెలలు ఉండేవాళ్ళం. రోజ
15 నిముషాలో, 20 నిముషాలో కంప్యూటర్ ఇచ్చే వాళ్ళు. అప్పుడు మేము 5 నెలలు పట్టే ఆ పర్టిక్యులర్ ఈక్వేష
కేలిక్యులేషన్స్ 4 నెలల్లో అయిపోయాయి అబ్బో అనుకున్నాం. ఇప్పుడు అదే కేలిక్యులేషన్స్ ఇప్పుడున్న కంప్యూట
డిజైనింగ్‌తో చూస్తే నా ఉద్దేశ్యంలో ఒక్క రోజులో అయిపోతాయేమో! అంటే ఏం చేస్తున్నాం అక్కడ? We a
utilising our ability to do things or increasing our ability to do things in a faster rat
(మనం పని చేసేటటువంటి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవటం గాని లేదా పెంచుకోవటం గాని ఎక్కువ వేగం
చేస్తున్నాం.) మనం చేసే పనులను ఎంత తొందరగా ఎంత కరక్ట్‌గా చేయగలం? యోగః కర్మ సుకౌశలం. Experti
in actions is yoga. (పనులు చేయటంలోని నేర్పరితనమే యోగము.)

## ఎడ్ల బండి కాలం నాటి పూజా విధానాల వేగం పెంచాలి

అందువల్ల ఎంత ఫాస్ట్‌గా మనం జీవించగలం అనేది ఆలోచించుకోండి. ఇది మన యోగసాధన లక
అయినప్పుడు మనం ఈనాడు చేస్తోన్నటువంటి పూజలు మనని ఫాస్ట్‌గా చేస్తున్నాయా, తగ్గిస్తున్నాయా? ఆలోచించుకో
అందువల్ల ఖచ్చితంగా ఆ పూజలు ఈ దేశ కాల పరిస్థితులకి చెందినవి కావు. అవి మనకు ఎందుకూ ఉపయోగపడ
Because they are not making you to live a faster life (అవి వేగవంతమైన జీవితాన్ని జీవించేట



ట్టుమ్మల్ని చేయటం లేదు కనుక). అంచేత ఆ పూజలు ఇవీ తప్పా అంటే ఆ పూజలు ఎప్పుడు కనిపెట్టబడ్డాయో
ఆలోచించుకోండి. అంటే పూజా విధానం తప్పు అని నేను అనటం లేదు. పూజా విధానం కరెక్టే. ఆ విధానంలో తప్పు
లేదు. ఆ విధానాన్ని మీరు స్పీడప్ చెయ్యాలి. అప్పుడు చేస్తున్నట్టు నేను గంటలు గంటలు అభిషేకం చేస్తాను,
కుదరదు. అప్పుడు చేస్తోన్నట్టు నేను గంటలు గంటలు సమాధిలో కూర్చుంటాను, కుదరదు.

## ఎక్స్‌పర్ట్ చేసిన పనికి మామూలు వాళ్ళ పనికి తేడా

కాలము అంటే ఏదైనా ఒక పనిని చాలా తొందరగా సవ్యముగా చేయగలగటం. తొందరగా చేస్తున్నామని
అందులో 20 mistakes ఉన్నాయనుకో ఏం లాభం? కాలాన్ని ఉపయోగించుకోవటం ఎలా అంటే ముందు అసలు
ఏం చెయ్యాలో మీకు అర్థమవుతోందా? ఎక్స్‌పర్ట్ చేసిన పనికి, మామూలు వ్యక్తి చేసిన పనికి ఉన్న తేడాలో కూడ
కాలమే ఇంపార్టెంట్. వంట బాగా వచ్చిన వాళ్ళు వంట చేస్తారు, వంట పుస్తకం ప్రక్కన పెట్టుకుని మనం వంట చేస్తాం.
ఎంత తేడా వస్తుంది? అదే తేడా సాధనలో కూడా చేస్తున్నాం. జీవితంలో కూడ చేస్తున్నాం. జీవితంలో ఎక్స్‌పర్టయిజ్
అవటానికి ఏం చేస్తున్నాం మనం? జీవితంలో మీరు ఎక్స్‌పర్ట్ కావాలి అంటే, మీ జీవితంలో మీరు ఒక ఉచ్ఛస్థితికి
చేరుకోవాలి అంటే మీ పనుల్ని మిగతావాళ్ళకంటే తొందరగా పూర్తి చెయ్యాలి. పూర్తి చేసి అలసిపోయాం అనుకోండి
ఏం లాభం? పూర్తిచేసి అలవకుండా ఉండాలి.

## వేగంగా జీవించినంత మాత్రాన ఆధ్యాత్మికత కాదు

పనులు తొందరగా పూర్తి చేసుకుంటూ అలవకుండా జీవితాంతం చేసుకుంటూ ఉండటం కూడ It is just a
human way of living things (ఇది ప్రాణుల్లో మానవ జీవన విధానము మాత్రమే). మీరు ఫాస్ట్‌గా జీవించినంత
మాత్రాన ఈ స్పిరిట్యువల్ లెక్చర్ వినాల్సినటువంటి అవసరం ఏం లేదు. Americans, they are living like
that (అమెరికన్లు ఆ విధంగా జీవిస్తున్నారు). చాలా ఫాస్ట్‌గా జీవిస్తారు వాళ్ళు. అనుకుంటాంగాని వాళ్ళ వేగాన్ని మనం
అసలు తట్టుకోలేం. మా ఫ్రెండ్స్, వాళ్ళ ఫాదర్స్ అమెరికాకు వెళ్ళాక నాకు చెప్తున్నటువంటి విషయం ఏంటంటే we
just become machines there (అక్కడ మనం యంత్రాల్లా అయిపోతాం అంతే). మా ఫ్రెండ్ వాళ్ళ కొడుకు
అమెరికాలో డాక్టరుగా పని చేస్తూ ఉంటే వెళ్ళాడు. వెళ్ళాక store, గ్రాసరీ షాపుకి వెళ్ళి ఏదో కొనుక్కురావాల్సి వచ్చింది.
వారే కొడుకుతోపాటు తండ్రి కూడా వెళ్ళాడు. తండ్రి షాపులోంచి బయటకు రాబోతూ ఉంటే గుండు వేసి కొట్టేస్తారు
జాగ్రత్త అన్నాడు. ఇక్కడ కొత్త మొహం బయటకు రావడానికి వీల్లేదు. ఆ షరీఫ్ ఎవడో ఉంటాడు, ఫరవా లేదు బాబూ
ఫలానా తాలుకు అని నేను చెప్పాలి. లేకపోతే కొత్త మొహం ఎవడైనా కనిపించాడో గుండు వేసి కొట్టేస్తారు ఇక్కడ
అన్నారు. Most civilized country in the world (ప్రపంచంలో అత్యంత నాగరికమైన దేశం)!

## లక్ష్యం లేకుండా వేగంగా జీవించటం ఎందుకు?

మొన్ననే టీవీలో చూశాను. మరి పేపర్లో వచ్చిందో లేదో తెలీదు, ఎంచేతంటే నేను జనరల్‌గా పేపరు ఎక్కువగా
చూడను. ఒక హైస్కూల్లో అదేదో మీటింగ్ జరుగుతూ ఉంటే పిస్టల్ తీసుకెళ్ళాడు, వెనకాతల నుండి కాల్చేశాడు. ఎన్నో
రౌండ్స్. అయిదుగురో, ఆరుగురో పిల్లలు చచ్చిపోయారు. ఎందుకు కాల్చావు? కాల్చాలనిపించిందిట. A most
natural answer (ఒక అత్యంత సహజమైన సమాధానం). అవును, నాకనిపించింది. తమాషా ఏంటంటే వాడ్ని
కొట్టాలని ఎదుటి వాడికి అన్పించకూడదు. అది మాత్రం వాడికి నచ్చదు. మరి నాకనిపించింది అలాగ అన్నప్పుడు,
ఎదుటి వాడు వాడ్ని చితక్కొట్టేసినా ఊరుకోవాలి వాడు. లేదా నీకు దమ్ముంది అనుకో నువ్వు చితక్కొట్టు సరిపోతుంది.
ఎంత ఆటవికమైనటువంటి స్టేజ్‌కి వెళ్ళిపోతున్నామో మనం. అది గ్రోత్ అనుకుంటున్నాం. లైఫ్ ఫాస్ట్‌గా ఉంది, ఓ.కె.
కాని ఆ ఫాస్ట్ లైఫ్‌లో, Purpose less life (అర్థరహితమైన జీవితం) అయిపోయింది కనుకే ఆ accumulation
of money (డబ్బుని ప్రోగుజేసుకోవటం). What for? Accumulation of luxorious articles. (ఎందు
కోసం? విలాసవంతమైన వస్తువులను ప్రోగుజేసుకోవటం కోసం) What for? అదెందుకు? ప్రక్కింటి వాళ్ళకి ఉంది
కనుక. వాడికి లేకపోతే మనకి అక్కర్లేదు. నాకు గుర్తున్నంత వరకు 84 వరకు నాకు ఎప్పుడు టీవీ కావాలని
అన్పించలేదు. 84లో కావాలని అన్పించింది. ఎంచేతంటే ప్రక్కింటి వాడికి ఉంది. కరెక్ట్‌గా అందుకే టీవీ తీసుకున్నాను.
అంత కంటే ఇంకో కారణం నేనేమీ చెప్పలేను. అంటే ఏంటి మన ఆలోచనా విధానంలో, ఆ ప్రక్కింటి వాడిలో ఉన్నది,

ప్రక్క వాడికి ఉన్నది అన్నదాని కోసం ఎప్పుడయితే నువ్వు పరుగులు తియ్యటం మొదలు పెడతావో ఆ పరు
లక్ష్యరహితం అయిపోతుంది. అందువల్లే అంత పెద్ద డెవలప్‌మెంట్ అయిపోయి space ఏజ్‌లో అడు
పెట్టినటువంటి అమెరికన్స్‌కి కూడ యోగా కావాల్సి వచ్చింది.

## జాగ్రదావస్థలో కాలాన్ని నూరు శాతము ఉపయోగించుకున్నాక తర్వాత స్థితికి వెళతా

కాని యోగాకి టైమ్ సంబంధం ఏమిటి? దేని కోసం ఇది చెప్తున్నాను అంటే జాగ్రదావస్థలో కాలాన్ని 100
ఉపయోగించుకోవటం మొదలెట్టాక ఈ విధంగా కాలాన్ని ఉపయోగించుకోవటం వల్ల మనకి ఏమీ లాభంలేదు అన్
అర్థమవుతుంది. ఫస్ట్ పాయింట్ అది. జాగ్రదావస్థలో మీరు ఏమి చేసినా we are not reaching any whe
(మీరు ఎక్కడకు చేరుకోవటం లేదు.) మీరు ఏమైనా చేసుకోండి, ఎంత గొప్పవాడయినా అయిపోండి. In a wake
consciousness, జాగ్రదావస్థలో కనక మీరేమైనా సాధిస్తే, కాని ఏమైనా సాధించినా ఎక్కడకీ చేరుకోము అని
మాట ఎప్పుడనాలి? జాగ్రదావస్థలో మీరు సాధించేశాక, జాగ్రదావస్థలో వశిష్టుడు దగ్గర ఒక విశ్వామిత్రుడు శిష్యరి
చేయగలడు, ఒక కర్ణుడు చేయగలడు, ఒక అర్జునుడు చేయగలడు. ఈ depth of characters ( ఈ వ్యక్తి
లోతులు), ఈ depth of working hard (ఈ గట్టి పరిశ్రమశీలత). సాధన, తపస్సు. ఈ విధంగా తపస్సు చే
సాధనలు చేస్తూ కూడ జీవితంలో నేను కావలసిన లక్ష్యాన్ని పొందలేక పోయాను అన్నప్పుడు we come to t
second stage (మనం రెండవ స్టేజ్‌కి వస్తాం). ఫస్ట్ స్టేజ్ మీరు పూర్తి చేయకుండా సెకండ్ స్టేజ్‌కి రాలేరు. ఇద
దేని కోసం మనం మాట్లాడుకుంటున్నామో అర్థమైంది కదా!

## నిత్య దైనందిన కార్యక్రమాల్లో వేగంగా రావాలి

కాలాన్ని మీరు సదుపయోగం చేసుకోవాలి అంటే, కాలాన్ని మీరు కరెక్ట్‌గా ఉపయోగించుకోవాలి అంటే The
are certain cyclic processes in our life (జీవితంలో కొన్ని నిర్దిష్టమైన తిరిగి తిరిగి వచ్చే పను
ఉంటాయి). వాటిని చాలా స్పీడ్‌గా మీరు చేసుకోవటం నేర్చుకోవాలి. స్నానం చేయటం, పళ్ళు తోముకోవటం, డ్ర
వేసుకోవటం, ఇవన్నీ ఉన్నాయే రెగ్యులర్‌గా చేసే రొటీన్ వర్కు. భోజనాలు చేయటం, Any thing whic
cyclic in nature (ఏదైనా సరే ప్రకృతి సిద్ధంగా తిరిగి తిరిగి వచ్చేవి), నిద్రపోవటం. ఫాస్ట్‌గా ఎలా నిద్రపోవాలి అ
మనం తరువాత ఆలోచిద్దాం. It is possible (ఇది సాధ్యమే). నెపోలియన్, శివాజీ గుఱ్ఱం స్వారీ చేస్తూ దాని
కూర్చుని 4 నిముషాలు నిద్రపోయేవారట. అయిపోయేది. సరిపోయేది వాళ్ళకి. ఫాస్ట్‌గా జీవించమని చెప్తూ
ఇందాక నన్ను నిద్ర లేపితే నాకు కోపం వచ్చేసింది. వాళ్ళు గొప్పవాళ్ళు అవటానికి మనం గొప్పవాళ్ళం కాకపోవట
తేడా అది. ఇంకొక తప్పు ఎక్కడ చేస్తున్నామో అర్థమయింది కదా! సైక్లిక్ ప్రోసెసెస్‌లో ఎక్సపర్టయిజ్ రావాలి మీ
రిపిటేటివ్ ప్రోసెసెస్‌లో (తిరిగి తిరిగి వచ్చే విధానాల్లో).

## ఫాస్ట్‌గా జీవిస్తే మన మెదడు కూడ కంప్యూటర్‌లాగ పని చేస్తుంది

కంప్యూటర్ అంత ఫాస్ట్‌గా ఎందుకు చేయగలుగుతోంది అంటే అందులో మ్యాజిక్ ఏం లేదు, యోగా ఏం
మన మైండ్‌లో జరిగేటటువంటి రిపిటేటివ్ ప్రోసెసెస్‌ని, కంప్యూటర్ లాంగ్వేజ్ మీరు వ్రాస్తున్నప్పుడు జరిగేది
కదా! ఓ Input ఇచ్చి అవుట్‌పుట్ అడిగినప్పుడు, నీ మనసులో జరిగేటటువంటి ఆ వేరియస్ స్టెప్స్ నీకు తెల
నువ్వు అది దానికి ఇన్‌పుట్‌గా ఈ స్టెప్ తర్వాత ఈ స్టెప్, ఈ స్టెప్ తర్వాత ఈ స్టెప్, ఈ స్టెప్ తర్వాత ఈ స్టెప్ వస
అని ఇచ్చావు. కంప్యూటర్ ఏం చేయగలుగుతోంది? యోగా! దాన్నే యోగా అనుకుని గాభరా పడతాం మనం
అక్కడ జరిగింది ఏం లేదు, what you have did (నువ్వు చేసినదే). మనం కూడ అంత ఫాస్ట్‌గా ఆలోచించగలు
ఎందుకు ఆలోచించలేక పోతున్నాం అంటే మన జీవితం అంత ఫాస్ట్‌గా లేదు. మన జీవితం అంత ఫాస్ట్‌గా ఉంటే
బ్రెయిన్స్ కూడ కంప్యూటర్‌లాగే పని చేస్తాయి. If you can move faster (మీరు కనక వేగంగా ఉండగలి
అసలు కంప్యూటర్‌ని నువ్వు డిస్కవరీ చేయగలిగావు. You cann't discover a machine, which
cann't imagine (నువ్వు ఊహించలేని యంత్రాన్ని నువ్వు కనిపెట్టలేవు). నువ్వు ఊహించని యం
ప్రపంచంలోకి రాదు కదా! పాజిబిలిటి అంటే ఉండచ్చు అది. కానీ దాని గురించి నువ్వు కష్టపడకపోతే, దాని గు
నువ్వు ఆలోచించకపోతే ఆ యంత్రము కాని, ఆ మెషీన్ కాని బయటకు రాదు. అంచేత First ste



understand and utilise time is to live a fast life. (కాలాన్ని అర్థము చేసుకోవటంలో మరియు ఉపయోగించుకోవటంలో మొదటి స్టెప్ ఏమిటంటే వేగవంతమైన జీవితాన్ని జీవించటం).

## ఫాస్ట్‌గా పనులు చేయటం యొక్క పరాకాష్ట సంకల్పసిద్ధి

చాలా ఫాస్ట్‌గా, దానికి బెస్ట్ ఏమిటి అంటే తక్షణమే Do any thing we want to do then and there. (కోరుకొన్న ఏ పనైనా అప్పుడే, అక్కడే చేయి). ఎప్పుడో చేస్తాం. ఉహూఁ అసలు అది మర్చిపోండి ఆ The type of thinking (ఆలోచనా విధానం). భగవంతుడికి మనం చెప్పుకునేటటువంటి అనేక పేర్లలో ఒక పేరు ఏంటంటే సంకల్ప సిద్ధుడు. ఋషుల్ని మనం సంకల్ప సిద్ధులు అంటాం. వాళ్ళేం అనుకుంటే అది జరిగిపోతుంది. సంకల్పసిద్ధి అంటే ఏమిటి? అనుకోవటానికి, జరగటానికి మధ్య గేప్ లేదు. వాడు అనుకుంటాడు, అది వస్తుంది. అది మీరు ఇక్కడ ఎందుకు చేయలేరు? ఆ స్థితి (సంకల్పసిద్ధి) మాత్రం కావాలి, మీ యాక్షన్స్ మాత్రం అలా ఉండవు అంటే ఎలా ఉంటుంది అంటే బ్లాక్ అండ్ వైట్ టీవీ ఉంచుకుని కలర్ బొమ్మలు కావాలి అనే కోరికలా ఉంటుంది. కోరిక కోరుకోవచ్చు. తప్పేం లేదు. తమాషా ఏంటంటే మీరు చూస్తోన్నటువంటి బొమ్మ బ్లాక్ అండ్ వైట్‌గా ఉన్నా ప్రసారం అవుతున్నది మాత్రం కలర్ బొమ్మే. దాన్ని రిసీవ్ చేసుకునేటటువంటి ఆపరేటస్ మీ దగ్గర లేదు.

## కాలమే ధనంగా మారుతుంది

మీ బ్లాక్ అండ్ వైట్ ఆపరేటస్, కలర్ ఆపరేటస్‌గా మారాలి అంటే ఉత్తినే మారుతుందా అది? రెండు వేల రూపాయల శ్రమ బదులు 10 వేల రూపాయలో, 12 వేల రూపాయల శ్రమో మీరు పెడితే ఆపరేటస్ కలర్ రిసీవింగ్‌గా మారుతుంది. అంటే ఏం చేశామక్కడ, రెండు వేల రూపాయలు సంపాదించటానికి పట్టే కాలము, 12 వేల రూపాయలు సంపాదించటానికి పట్టే కాలము మీరు చూసుకుంటే మళ్ళా టైమే. ఇక్కడ కొలబద్ద ఏంటంటే, మీరు 20 వేల రూపాయలు సంపాదించారు. మరి మీరు 12 వేల రూపాయలు సంపాదించాలి అంటే ఎంత టైమ్ పడుతుంది? ఉచ్ఛితంగా దానికి ఆరు రెట్లు టైమ్ పడుతుంది కదా! మీ జీతం ఎర్నింగ్స్ బట్టి చెప్తున్నాను నేను. మల్టీ మిలియనీర్ గురించి చెప్పటం లేదు. వాడికి కోట్లు సంపాదించటానికి రెండు నిముషాలు పట్టొచ్చు. ఆ స్పీడ్ అర్థమైంది కదా! అంచేత మళ్ళా మనం ఎక్కడికి జేరుకుంటున్నాం, టైమ్‌ని ధనంగా మార్చవచ్చు. ధనవంతుడు నిద్రపోతూ క్లర్క్ అనో, మానేజర్ అనో, అదనో, ఇదనో తన డబ్బుతో ఇంకొకళ్ళ కాలాన్ని కొంటాడు. రిజల్ట్స్ ఎవడి కెళ్తున్నాయి? ఆ కొనుక్కునే వాడికే వెళ్తున్నాయి. అంచేత నువ్వు ఇంకొకళ్ళ డబ్బు మీద జీవించాలి అని అనుకున్నావనుకో 'నువ్వు ఏ స్థాయిలో ఉన్నావు? ఎక్కడ దెబ్బతింటున్నాం మనం. మన ప్రయత్నాలలో ఎక్కడ మనం దెబ్బతింటున్నామో చాలా జాగ్రత్తగా ఆలోచించుకుంటే మీకు ఇంకొక విషయం బోధ పడుతుంది. ఇదంతా నాచురల్ సీక్రెట్స్. ఇందులో స్పిరిట్యువలిజం ఏం లేదు. మనం జాగ్రత్తగా గమనించుకుని ఆలోచించటం లేదు అంతే.

## తక్షణమే చేయాల్సినవి మంచి పనులు, చెడ్డవి కాదు

మొట్టమొదటి ఫార్ములా గుర్తుంది, కదా! ఏం చేయదల్చుకున్నా తక్షణమే చేయండి with due logical approach (అవసరమైన తార్కిక విధానంలో ). వాడ్ని ఎవడ్నో కొట్టేయాలన్పించింది మాష్టారు! ఇందాక ఆ ఫాస్ట్‌లైఫ్ అమెరికా వాడు పిస్టల్ తీసుకెళ్ళి కొట్టేశాడు. ఏం చేశావ్ అంటే కొట్టేశాను అన్నాడు. మీకు గుర్తుందో, లేదో రెండు సంవత్సరాలో, మూడు సంవత్సరాల క్రిందటో అమెరికన్ సబ్‌వేలోనో ఎక్కడో ఒకడు స్టెన్‌గన్ పెట్టి 40 మందిని కొట్టేశాడు. ఎందుకు కొట్టేశావ్ అంటే వాడిచ్చిన జవాబూ అదే. నా కలా అన్పించింది ఏం చేయమంటావు? భలే లాజికల్ ఆన్సర్ అన్పిస్తుంది. అనిపించటం ఏమిటి? కదా! ఫస్ట్ అది గుర్తుంచుకోండి. అలాంటి ఆలోచనలు ఏవైనా వస్తే చేయకండి. అందుకు చెప్పింది. ఇది.

## మంచి ఆలోచనలు తక్షణమే చెయ్యండి

మంచి ఆలోచనలు. చదువుకోవాలని ఉంది మాష్టారు, చదువుకోలేకపోతున్నాం. ఆలోచించండి, అది నిజమా? చదువుకోవాలని ఉంటే ఎందుకు చదువుకోలేవు? మనని మనం మోసం చేసుకుంటాం. అలాంటివి చేసుకోకండి. చేయాలి, కూర్చోవాలి, కూర్చోండి. కూర్చుంటే ఒళ్ళు నొప్పులు వస్తున్నాయి. నిజమే! కూర్చోకుండా నువ్వు చేసేది ఏంటట

అని. వ్రాసుకుంటున్నావ్. ఓ.కె. ఒళ్ళు నొప్పులు వస్తున్నాయని వ్రాసుకోవటం మానేశావ్. మరి ఏం చేస్తున్నావు నువ్వు! You are doing something (నువ్వు ఇంకో పనేదో చేస్తున్నావు). కదా! మరి అక్కడ నొప్పులు రావటం లేదా!

ధ్యానం చేయటానికి మేం పది నిముషాలకంటే ఎక్కువ కూర్చోలేకపోతున్నాం మాష్టారు! సినిమా హాల్లో గంటలు గంటలు ఎలా కూర్చుంటున్నావయ్యా? అప్పుడే అయిపోయిందా అన్పిస్తాయి కొన్ని సినిమాలు. అక్కడ కూర్చోగలగటాని కారణం ఏమిటి? కూర్చోవాలి అన్పించటమే. ఇంట్రస్ట్ లేదు, ఏం లేదు. ఒక మొట్టికాయ కొట్టడమే దాన్ని. కూర్చోపెడితే అదే కూర్చుంటుంది. ప్రాక్టీస్ లేక అంతే. ప్రాక్టీస్ చేసుకుంటే వచ్చేస్తుంది. మనం పెద్ద పెద్ద మాటలు వాడేసుకుని we allow us to delude ourselves (మనంతట మనమే మనల్ని బలహీనపర్చుకోవటానికి అవకాశమిస్తున్నాం) నాకు చేద్దాం అనే ఉంది, కాని చేయలేకపోయాను! చదవాలనే ఉంది, కాని చదవలేకపోయాను! కాని యోగా ఏ చెప్పు అంటే సంకల్పసిద్ధి. నేను 3 గంటలు కూర్చుని చదువుకుంటాను అంటే ముందు కూర్చుని చదవండి. ... బుర్రకి ఎంత ఎక్కింది అన్నది you need not worry about it. (మీరు గాభరాపడనవసరం లేదు.) ముంద కూర్చోండి అక్కడ. ఇవాళ పది గంటలు కూర్చుంటాను, కూర్చోండి పది గంటలు. కదలొద్దు అక్కడ నుంచి.

## టైమ్ టేబుల్ లేకుండా ఏ లక్ష్యాన్నీ సాధించలేరు

అనుకున్న పనులు తక్షణమే చెయ్యాలి, ఫాస్ట్‌గా జీవించాలి అంటే ఫస్ట్ స్టెప్ మీరు ఎక్కడికి వెళ్ళాలి అంటే you should have a time table (మీరు టైమ్ టేబుల్ కలిగి ఉండాలి). టైమ్ టేబుల్ లేకుండా మీరు ఏ లక్ష్యాన్ని సాధించలేరు. అది చాలా క్లియర్ కట్‌గా అర్థంచేసుకోండి, In any field of life, any field of life. (జీవితంలో ఏ క్షేత్రంలో అయినా సరే) ఈనాడున్న దేశకాల పరిస్థితుల్లో, ఈనాడున్నటువంటి ఎడ్యుకేషన్ పేటర్న్‌లోనే ఈ యేళ్ళల్లో ఈ సిలబస్ పూర్తి చేసెయ్యాలి అంటే వాళ్ళు చేసేయగలుగుతున్నారు. ఎప్పుడు ఎవడు స్ట్రైక్ చేస్తాడో తెలీదు ఎప్పుడు ఎందుకు బంద్ అయిపోతుందో తెలీదు, ఎప్పుడు ఏమవుతుందో తెలీదు, ఇవాళ పాఠం ఉంటుందో ఉండదో తెలీదు. అటెండరు రాకపోతే ప్రాక్టికల్స్ జరగవు. అటెండరు, నేనూ ఉంటే ఇంకోడు ఎవడో ఉండడు. ఈ మూడూ ఉం ఓ స్టూడెంట్‌కి కడుపు నొప్పి ఏదో వస్తుంది, అంచేత ఇవాళ బంద్ అంటాడు. ఇంత గందరగోళంలో కూడ మీ సిలబ ఎందుకు పూర్తవుతోంది అంటే, ఒక రోజు మీరు కంప్లీట్‌గా ఆఫ్ తీసుకున్నా, సెలవుల్లో ఎండా కాలం సెలవుల్లో మీ కంప్లీట్‌గా ఆఫ్ తీసుకున్నా, టు బి ఎగ్జాట్, ఎగ్జాట్‌గా కాలేజీ 6 నెలలు ఎంతో వర్కు చేస్తుంది. ఏంటి, 100% వర్క్ చే అయినా రోజుకి మీరు ఎంత చదువుతారు? ఒక టాపిక్ ఒక గంట. ఇంగ్లీష్ ఓ పీరియడ్. మళ్ళా సిలబస్‌లో ఉన్న అన్నీ చదవం. ఒక్కొక్కసారి కొన్ని సబ్జెక్టులు కాలేజీల్లో వారానికి రెండు సార్లే చెప్పబడతాయి. అయినా సిలబస్ ఎందు పూర్తయిపోతోంది? Because you have a time table (మీరు టైం టేబుల్ కలిగి ఉన్నారు కనుక). అది అర్థం చేసుకోండి. అంచేత టైమ్ టేబుల్ లేకుండా మీరేదైనా ఒక లక్ష్యాన్ని పొందగలుగుతాం అనుకుంటే మీరు పొందలేరు Don't dream about all those thing (అటువంటి విషయాలు గురించి కలలు కనకండి). టైమ్ టేబుల్ వేసుకోకుండా ఎవడికో మంచి ఫలితాలు వచ్చాయి! అబద్ధాలు అవి, నమ్మకండి.

## ఫాస్ట్ లైఫ్‌కి ఉదాహరణగా అబ్రహం లింకన్ జీవితం

అబ్రహం లింకన్ ఆ రోడ్డులో వెళ్తూ ఉంటే ఆయన్ని చూసి గడియారాల టైమింగ్ సెట్ చేసుకునేవారట. ఆ కాలం 1870లో ట్రాఫిక్ జామ్స్ లేవు కదా మాష్టారు! ఏదో లాజిక్ చెప్పుకుంటాం మనం. నాకు చదువుకోవాలని ఉ చదువుకోలేదని ఇందాక చెప్పినట్టే. కాని అబ్రహం లింకను అలా వెళ్ళాడు అంటే, ఆ స్క్వేర్ నుంచి ఇంకో స్క్వే దాటాడు అంటే కరక్ట్‌గా అంత టైమే అయ్యేదిట. కానీ అతను గురించే ఇంకొకటి కూడా ఉంది.

ఒకసారి అబ్రహం లింకన్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడే అతని సెనేటర్ ఎవడో వైట్ హవుస్‌కి వెళ్ళాడట. అప్పు అబ్రహం లింకను జోళ్ళు పాలిష్ చేసుకుంటూ ఉంటే అతను అదేంటి మీరు జోళ్ళు పాలిష్ చేస్తున్నారా అన్నాట్ట. జోళ్ళు పాలిష్ ఎవరు చేస్తారు అని అడిగాడట అబ్రహం లింకను. మన పని మనం చేసుకుంటే, ఇంకోళ్ళు మీద మ ఆధారపడకుండా ఉంటే జీవితం ఫాస్ట్‌గా అవుతుంది. ఇంకొకళ్ళ మీద నువ్వు ఆధారపడ్డావో లైఫ్ ఫాస్ట్‌గా అవ అందుకు అబ్రహం లింకను ఎగ్జాంపుల్ చెప్పింది.



## ఎవరి మీదా ఆధారపడకుండా ఉంటేనే ఫాస్ట్ లైఫ్ సాధ్యం

Fast life with a time table. (టైమ్ టేబుల్‌తో కూడిన ఫాస్ట్ జీవితం). దాని తర్వాత నీ బాధ్యత ఏంటి? నువ్వు చేసుకోగలిగే నీ పనులు నువ్వు చేసుకోవాలి. మీరు చాలా జాగ్రత్తగా ఆలోచిస్తే స్పిరిట్యువలిజమ్‌లో, ఉపాసనా పద్ధతుల్లో, నవరాత్రి సాధనా కాలంలో గురువులు మనకి చెప్పేటటువంటి, ఇచ్చేటటువంటి నియమాలన్నీ దీనికి చెందుతాయి. ఇతరుల మీద ఆధారపడకు, నీ బట్టలు నువ్వే ఉతుక్కో, నీ కంచం నువ్వే కడుక్కో. ఇవంతా ఏం చెప్తున్నాయి? నీ మీద నువ్వు ఆధారపడటం. Not depending on others so that your life may be fast. (ఇతరుల మీద ఆధారపడకుండా ఉండటం వలన మీ జీవితము వేగవంతము అవుతుంది). ఇంకోడి మీద ఆధారపడాలి అంటే ఇంక అంతే అది.

ఓ రాజుగారు బ్రహ్మాండమైన డిన్నర్ ఇచ్చాడు. అద్భుతంగా ఉంది డిన్నరు. రాజుగారి డిన్నరు ఎలా ఉంటుందో ఆ లెవల్లో ఇచ్చుకున్నాడు ఆయన. సరే డిన్నరు అయిపోయింది. రిలాక్స్ అవటానికి యాంటీ రూమ్‌లోకి వస్తే తమలపాకులు, వక్క అంతా ఉన్నాయి కాని సున్నం లేదు. సున్నం ఏది అన్నాడు రాజుగారు. రాజుగారు ప్రక్కనున్న వాడు సున్నం ఏది అన్నాడు. అలా అందరూ సున్నం ఏది అని అడిగారు తప్ప ఎవడూ సున్నం తేవడానికి వెళ్ళలేదు. మన జీవితాల్లో కూడ ఆ సున్నం ఏది అనే ప్రశ్న వేసుకుంటున్నామేమో చూసుకోండి. చదువుకోవాలి? టేబుల్ ఏది, టేబుల్ లేదు మాష్టారు! టెక్స్ బుక్ లేదు మాష్టారు. పెన్ను లేదు మాష్టారు! ఆ క్షణంలో పెన్ను ఎవడో తీసుకు రావాలన్న మాట. అమ్మో, నాన్నో ఎవడో తీసుకు రావాలి. లేదు, లేదు, లేదు, లేదు కనక నేను చదువుకో లేదు. లేకపోతే ఏం చేసి ఉండేవాడో? వద్దు. ఉన్న పొంట్లో, ఎక్కడ ఉన్నావో, మీ దగ్గర ఏం ఉన్నాయో ఆ వనరులతో స్టార్ట్ చెయ్యండి.

## ఎంత ఫాస్ట్‌గా జీవించినా కొంత టైమ్ గేప్ వస్తుంది

మీ దగ్గర ఉన్న వనరులతో పని స్టార్ట్ చేసిన తర్వాత మీరు మీ ప్రాక్టికల్ ఫిజికల్ లైఫ్‌లో సంకల్పసిద్ధి అనేటటువంటి సూత్రాన్ని మీరు ఎంత ఫాస్ట్‌గా పాటించినా టైమ్ గేప్ వస్తుంది. మీరు ఓ **M.B.A.** చదువుకోవాలనుకున్నారు. మీరు ఎంత స్పీడ్‌గా చేసినా రెండేళ్ళు పడుతుంది. కానీ ఆ రెండేళ్ళలో మీరు సబ్జక్ట్ అవగాహన చేసుకోదల్చుకుంటే, పూర్తి **M.B.A.** చదివినా **M.B.A.**లో వాళ్ళు ఏం కోర్సు అవుతే మీకు పెట్టారో ఆ కోర్సు మీది అవటం లేదు. ఈ రెండేళ్ళల్లో ...న్ని అర్థం చేసుకోండి.

## ఫాస్ట్ జీవితానికి ఉపయోగపడే విద్య

మీరు మేము చాలా ఫాస్ట్‌గా చదివేశాం. డిగ్రీలు వచ్చాయి అంటున్నారు. Are you able to utilise your knowlege (మీ జ్ఞానాన్ని మీరు ఉపయోగించుకోగలుతున్నారా)? మనం ఒక జ్ఞానాన్ని తెచ్చుకున్నాం, ఎకానమిక్స్ ...దివాం. ఎకానమిక్స్ లెక్చరర్స్ షేర్ మార్కెట్‌లో కావలసినంత పోగొట్టుకున్నారు. మరి వాళ్ళు ఎకానమిక్స్ లెక్చరర్స్ అయితే పోగొట్టు కోకూడదు కదా! They are supposed to know when to stop and how to go ahead. (వాళ్ళు ఎప్పుడు ఆపాలో మరియు ఏ విధంగా ముందుకు వెళ్ళాలో తెలుసుకోవటానికి ఉద్దేశింపబడ్డారు). ...ంటే అక్కడ నాలెడ్జిని ఉపయోగించుకోలేదు. దేన్ని ఉపయోగించుకున్నారు? జూదం. మరి అది ఎడ్యుకేషన్ ఎలా ...వుతుంది? చాలా జాగ్రత్తగా నేను చెప్తున్నటువంటి ఉదాహరణ అర్థం చేసుకోండి. టైమ్ గురించి చెప్పు, ఫాస్ట్‌గా ...వించటం గురించి చెప్పు కాలాన్ని టైమ్ టేబుల్ ప్రకారం యుటిలైజేషన్ చేసుకుంటూ కూడ మీరు నేర్చుకున్నది మీకు ఉపయోగపడాలి అంటే ఆ సబ్జక్ట్ మీది అవ్వాలి తప్ప బట్టీ కొట్టిన సబ్జక్ట్ అవ్వకూడదు.

ఆర్గనైజేషన్ అంటాం, మానేజియల్ ప్రాపర్టీస్ అంటాం. లీడర్‌షిప్ క్వాలిటీస్ అంటాం. రకరకాల క్వాలిటీస్. ...ళ్ళల్లో, ఆ చదువులో లీడర్ షిప్ క్వాలిటీస్ మనకి ఎక్కడ కన్పిస్తున్నాయి? అందువల్ల ఏమవుతోంది, విసుగెత్తిపోయి చదువువల్ల నాకు లాభం ఏంటి అని క్వచ్చన్ వేసుకుంటాడు వాడు. ఎంచేతంటే అక్కడ చదువుతున్నది ఏదీ వాడిలో ...పించదు వాడికి. కనిపించని చదువుల education సిస్టమ్‌ని మనం డెవలప్ చేసుకున్నాం. ఇది బావుంది ...ష్టారు! మీరు చెప్పారు, అంచేత మా తప్పు కాదు గదా! గవర్నమెంట్ తప్పు, అది ఇతరుల తప్పు. నిన్ను ఎవడు ...చ్చుకోవద్దు అన్నాడు? గవర్నమెంట్ నిన్ను పరీక్షించి నీలో ఆ క్వాలిటీస్ డెవలప్ అయ్యాయా లేదా అని టెస్ట్ ...య్యలేకపోతోంది. కాని నువ్వు ఆ క్వాలిటీస్ డెవలప్ చేసుకోవచ్చు కదా!

## మన జీవితాల నుండి ఏం నేర్చుకుంటున్నాం?

ఒక టేప్ రికార్డరు ఏదో ఉందక్కడ. మొన్నటి వరకు ఒక వి.సీ.ఆర్. ఉండేది. అది కొని ఒక సంవత్సరం అయింది అది మళ్ళా బాగు చేయించటానికి ఇస్తూ వచ్చాను కాని, I just don't know how to operate it. ఒక సంవత్సరం కాలంలో ఒక క్వాలిటీ ఇన్‌స్ట్రుమెంట్‌ని దగ్గర ఉంచుకుని, అసలు మేము దాన్ని కొన్నదెందుకు? శ్రీకృ సీరియల్ రికార్డ్ చెయ్యటానికి. అంటే మీకు చెప్తూ నేను ఏం చేశానో చెప్తే మీరు ఆనందిస్తారు అని ఇది చెప్తున్నాను శ్రీకృష్ణ సీరియల్ రికార్డు చేయటానికి కొన్నాం. It must be recorded. అది రికార్డ్ చెయ్యటానికి mo sophisticated Instrument ప్రపంచంలో ఎక్కడైనా ఉందా అని భూతద్దంతో వెతికాం. B.P.L. కంపెనీ వాళ్ళు మా కోసమే అన్నట్టు అప్పటికి ఒక నెల ముందు ఒక కొత్త ప్రోడక్ట్ మార్కెట్ చేశారు. మీరు ఊర్లో ఉన్నా లేకపోయి టైమ్ ప్రకారం మీరు దాన్ని సెట్ చేసేస్తే ఆటోమాటిక్‌గా అది ఆన్ అయిపోయి మనకి కావలసిన ప్రోగ్రామ్ రికా అయిపోతుంది. We don't record anything. (మేము దేన్నీ రికార్డ్ చేయటం లేదు). కాని ఎన్నాళ్ళయింది ఒక సంవత్సరం. ఆ ఆపరేటస్‌కి పట్టిన గతి ఏంటి? We don't know what happened (ఏమయిందో మా తెలీదు.) రిపేర్ చేయటానికి వాడు మినిమమ్ రెండు వేలు అవుతుంది అన్నాడు. ఈ ఉదాహరణ ఎందుకిచ్చాను ఎంత ఫాస్ట్‌గానో జీవించగల మానవ శరీరంలోకి మీరు వచ్చి, you have taken a human body whic can work at very fast rate. clog అయిపోయింది. ఏం జీవిస్తున్నాం? పుట్టిన దగ్గర నుంచి ఇప్పటి వర మీరు కొంచెం మన జీవితాలను చెక్ చేసి చూసుకోండి. What is that we have learnt (ఏం నేర్చుకున్నా మనం)? మేం వీ.సీ.ఆర్. కొన్నట్టే. పదమూడు వేలో, పద్నాలుగు వేలో పెట్టి వి.సి.ఆర్. కొన్నాం. అప్పుడప్పుడు తుడుస్తూ ఉండే వాళ్ళం. నొక్కితే ఏదో లైట్ వచ్చేది. కేబుల్ టీవీకి కనెక్షను లోపల్నుంచి ఇచ్చాం, మేం చేసిన చాలా మంచి ప అది. అంచేత కేబుల్ టీవీ చూస్కునే వాళ్ళం. కాని దాన్ని ఏ పని కోసం అయితే కొన్నామో ఆ పని ఉపయోగించుకోలేదు. చివరికి అది పాడయింది.

## భూమ్మీద ఉన్న అత్యంత అధునాతన పనిముట్టు మానవ శరీరము

మరి This human body, most sophisticated insturment on earth (ఈ మానవ శరీరమే భూమ్మీద గల అత్యంత అధునాతన పరికరము). ఏ సైంటిస్ట్ కూడ దానంత గొప్ప పరికరాన్ని తయారు చేయలే ఎంచేతంటే 60 వేల మైల్స్ పొడవు గల ట్యూబ్స్‌లోంచి ఇంత చిన్న పంప్ పెట్టాడు, హర్ట్. పుట్టిన దగ్గర ను చనిపోయేంత వరకు పని చేస్తోంది. Miracles of human bodyలో (మానవ శరీర అద్భుతాలలో) ఒక చి ఉదాహరణ అది. 60,000 మైల్స్ ఆఫ్ ట్యూబ్స్. అందులో కొన్ని Capillaries ఉన్నాయి. అంటే సన్నని నాళా మన హెయిర్‌లో టెన్ థవుజండ్ పార్ట్ (వెంట్రుకలో పది వేల వంతు) అంత సన్నగా ఉంటాయి. అంత సాఫిస్టికే మిషన్‌కి (శరీరానికి) మీరు పట్టిస్తోన్న దుర్గతి ఏంటో చూడండి. అసలు మూలపడేశాం. మేం మా డిపార్ట్‌మెం కంప్యూటర్ తెచ్చుకున్నాం. యాజ్ యూజువల్ డిపార్ట్‌మెంట్‌లో కంప్యూటర్ ఉంటుంది గాని, మాకు దాన్నిం take చేసే మనుష్యులు, అటెండర్స్ వాళ్ళని ఇవ్వరు. నరసరావుపేట కాలేజీ నుంచి అనుకుంట, కొండయ్యగా జువాలజీ లెక్చరర్ ఒకాయన వచ్చి అదేంటండి ఇలా మట్టికొట్టుకుపోయింది, పాడైపోతుంది అని ఎంత బాధపడిపోయ కానీ మన శరీరాలను మనం ఏం చేస్తున్నాం? మీరు జస్ట్ ఆ వేల్యూ ఆఫ్ హ్యూమన్ బోడి ఊహించుకోగలుగుతే costly Instrument ఇది.

## తమ అవసరాల్లో భాగంగా క్రొత్త విషయాలు కనిపెట్టిన శాస్త్రవేత్తలు

మరి అంత విలువైన మానవశరీరాన్ని మీరు ఉపయోగించుకోలేకపోతే who is fault at fault (తప్పుకి కారకు ఎవరు)? మనమే. దానికి ముందు ఫస్ట్ స్టెప్, సాధన చెయ్యదల్చుకున్నారా, స్టార్ట్ ఇమ్మీడియట్లీ. మరి మీరు ఇమ్మీడియట్లీ అంటే మీ స్పీడుతో ప్రక్కవాళ్ళు ఎవరూ రారుగా? మరి ఏం చెయ్యాలి? సైంటిస్టులు ముంద వెళ్ళిపోగలగటానికి కారణం అదే. లేని ఆపరేటస్‌ని వాళ్ళు Invent చేసుకుని వర్క్ చేసుకుంటారు. వాళ్ళ ఆపరేటస్ రెడీగా ఉంటే ఈ రీసెర్చ్ చేయరు వాళ్ళు. ఈ బోసు, మార్కోని వీళ్ళు కూడ వాళ్ళ టైమప్పుడు వైర్‌లెస్ లేదు. వాళ్ళకు అది అవసరం వచ్చింది, They invented the principle (ఆ సూత్రాన్ని కనిపెట్టారు). ఎ



nvent చేయగలిగారు? They worked fast (వాళ్ళు వేగంగా పని చేశారు). వాళ్ళ స్పీడుకి, వాళ్ళు నడుస్తోన్నటువంటి బ్రెయిన్ యొక్క వేగానికి ఆ ఇన్‌స్ట్రుమెంట్ లేకపోతే పని జరగదు వాళ్ళకి. That is how all those inventions ame (ఆ క్రొత్త పరిశోధనలన్నీ ఆ విధంగా వచ్చాయి).

## త్యంత వేగంగా ఉండే ఋషుల జీవన విధానము

మరిప్పుడు కంప్యూటర్ వచ్చింది. కంప్యూటర్‌ని నేను ఎందుకు ప్రైస్ చేస్తున్నాను అంటే నిత్య జీవితంలో మీరు టేబుల్ వేసుకుని మీరు చేస్తోన్నటువంటి పనులు అన్నీ ఎంత ఫాస్ట్‌గా చేసినా There is something else hich is missing there (ఏదో ఒకటి మిస్ అవుతూనే ఉంటుంది). ఈ ఫాస్ట్‌గా చేస్తోన్నటువంటి వర్క్‌కి లక్ష్యం టి? What is the goal? ఈ గోల్ (లక్ష్యము) వచ్చేసరికల్లా మన ఇండియన్ కాన్సెప్ట్, ఇందాక బులక్కాట్ షన్ (ఎడ్ల బండి కాలపు ఉపాసన) అని చెప్పాను నేను. మీకొక అనుమానం వచ్చుంటుంది, మాష్టారు షియల్‌గా, స్టాండర్డ్‌గా బులక్కాట్ సాధనలు అని కొటేషన్ ఇచ్చి చెప్పారు, హమ్మయ్య! ఇదంతా మానెయ్యొచ్చు . కాని వచ్చిన గొడవ ఏంటంటే ఋషులు ఇప్పటి సైంటిస్టుల కంటే ఫాస్ట్. ఎందేత? మనం వాళ్ళకి మూడు ఫికేషన్స్ చెప్తాం, సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత. అంటే వాళ్ళు జీవితము ఎంత ఫాస్ట్‌గా టుందో మీరు చూసుకోండి. How fast they work. ఇక్కడ మామూలుగ మనుష్యులతో మాట్లాడుతూ They ised much of their energies to the first two world wars. The fought it (మొదటి రెండు ంచ యుద్ధాలకూ వాళ్ళ శక్తిలో అధిక భాగాన్ని ఉపయోగించారు. ఆ యుద్ధం వాళ్ళు చేశారు). వాళ్ళు యుద్ధం చేస్తే అక్కడ యుద్ధము చేస్తోన్న వాళ్ళు ఏం చేశారు అని? చాలా ఇంట్రస్టింగ్ యాస్‌పెక్ట్ మీకు టైమ్‌లో చించటానికి చెప్పి వదిలేస్తాను. ఎంచేతంటే అదంతా మనం ఇక్కడ మాట్లాడుకోవాల్సిన విషయాలు ఏం కావా ట్లాడినా It will be beyond our concepts (మన అవగాహనకి అందేవి కావు). వాళ్ళు ఎలా చేశారో మనక ు.

## న లక్ష్యం సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకత్వం, సర్వసమర్థత

ఋషులు ఎంత స్పీడ్‌గా జీవిస్తున్నారో చూడండి. సర్వజ్ఞత్వము అంటే అర్థం ఏమిటి? భూమి మీద ఎక్కడ ఏం గుతోంది అనేది మాత్రమే కాదు, ప్రపంచంలో ఈ సర్వత్రా అయినటువంటి సృష్టిలో ఎప్పుడు, ఎక్కడ ఏం గుతోందో వాడికి తక్షణమే తెలియాలి.

ర్వవ్యాపకత్వం. అంటే వాళ్ళు అన్ని చోట్లా ఇప్పుడే ఉండాలి. ఇక్కడ మనతో మాట్లాడుతూ ఉండాలి కాలోనూ ఉండాలి, చంద్రమండలంలోనూ ఉండాలి, బుధగ్రహంలోనూ ఉండాలి. అంతేనా? ఈ సోలార్ ని దాటేసి ఇంకా ఏవైనా సోలార్ సిస్టమ్స్ ఉంటే అక్కడ కూడా ఉండాలి. విష్ణు సహస్రనామం అది చెప్తుంది మనకి. అంటే సర్వవ్యాపకుడు. That state of consciousness, Instant consiousness (ఆ చేతనత్వము స్థితి, తక్షణ చేతనత్వము).

ళ్ళా అంతేనా? If required, అందులో ఉన్నటువంటి ఏ ఇన్సిడెంట్ అయినా మళ్ళా నువ్వు మార్చివేయగలగాలి. మర్థత.

మూడు రకాల స్టేట్స్ ఆఫ్ కాన్షియస్‌నెస్ లేదా ఈ మూడు రకాల స్టేట్స్ ఆఫ్ ఎబిలిటీస్ మీలో రావటానికి సినటువంటి ప్రయత్నము యోగా. అంటే ఆ యోగా ఎంత ఫాస్ట్‌గా మీలో రియాక్షన్స్ తీసుకురావాలో ంచుకోండి. మీ లక్ష్యం అర్థమవుతోంది కదా! సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత.

## క్ విజన్ - విశ్వరూపము

ఇది కనిపెట్టిన వాళ్ళందరికీ కూడ ఒక తమాషా అయినటువంటి విజన్ వస్తుంది. దాన్నే మనం కాస్మిక్ విజన్ ం. విశ్వరూపం అంటాం. ఏం చూపించాడు కృష్ణుడు అర్జునుడికి? ఇది వరకు జరిగిపోయిన సంఘటనలు, రేపు యే సంఘటనలు, ఇప్పుడు జరుగుతోన్న సంఘటన. అర్జునుడు ఒక్కడు గురించే కాదు, ప్రపంచంలో ఎక్కడ గుతోందో అన్నింటికీ పాస్ట్, ప్రజంట్, ఫ్యూచర్. ఎక్కడ చూస్తున్నాడు? ఆ క్షణంలో చూస్తున్నాడు. అర్జునుడు

ఆ విశ్వరూపం చూసినప్పుడు ఆ క్షణంలో చూస్తున్నాడు అంటే ఇప్పుడు మనం మ్యాగజైన్ తయారు చేద్దాం అను
రాత్రి, పగలు అవస్థపడి పోతున్నాం. కానీ తమాషా ఏంటంటే కాస్మిక్ విజన్ ఉన్నవాడికి మీరు తయారు చేసిన మ్యాగ
కవర్ డిజైన్‌తో సహా ఏ రూపంలో ఉంటుందో కూడ వాడికి ఇప్పుడే కనిపిస్తుంది. ఇక్కడ మనం ఇన్ని మేజిక్‌లు చే
అవస్థపడితే వీటి టోటల్ రిజల్ట్స్ అప్పుడు కదా, వాడికి అప్పుడే ఎలా తెలిసిపోతుంది అని మనం అనుకుంటాం. మీ
బూస్ట్ ఇవ్వటానికి ఒక చిన్న ఉదాహరణ ఇచ్చి ప్రొబబ్లీ ఐ విల్ స్టాప్. మీకు అది ఎంత అర్థం అవుతుందో చూస్తా

## సర్వజ్ఞత్వానికి ఉదాహరణగా ఎడ్గర్‌కేసీ ఉదంతం

ఎడ్గర్‌కేసీ అని ఇలాంటి Consciousnessలో Time & spaceని మానసికంగా అధిగమించగలిగాడు.
పెక్యులియర్ కేస్, క్రానిక్ కేస్ వచ్చింది, వాడు బ్రతకడు అని. బ్రతకడు వాడు అని చెప్తే 1940లోనో ఎప్పుడో ఇక్క
ఎడ్గర్‌కేసీ చూసి ఫలానా, ఫలానా ఊర్లో, ఫలానా అటక మీద, మారుమూల ప్రాంతంలో ఒక చిన్న డబ్బా ఉంటుం
డబ్బా మీద లేబుల్ ఉంటుంది. ఆ లేబుల్ మీద ఈ అక్షరాలు ఉంటాయి. అక్కడుంది ఆ మందు చూస్కో
అన్నాడు. ఆ షాప్‌కి వీళ్ళు వెళ్ళారు. అలాంటి మందు ఏదీ లేదు అన్నారు. లేదయ్యా, మా వాడు కళ్ళు మూసుక
చెప్పాడు, ఫలానా అటక మీద ఉందిట. వెళ్ళారు వాళ్ళు. అది అటక మీద ఉంటే తీశారు. వాళ్ళ ముత్తాతో ఎవరో
కాంపౌండ్ తయారుచేసి అక్కడ పడేశాడు. They just don't know it is existing there. But this fell
could find out not only it is existing there, (అది అక్కడ ఉంది అని వాళ్ళకు తెలీదు. కాని ఈ
(ఎడ్గర్‌కేసీ) అది అక్కడ ఉంది అని కనుక్కోవటమే కాదు) ఇంకా ఏం తెలుసుకున్నాడు, ఈ రోగానికి అది పని చేస్తు
అని. అతను ఎంత చదువుకున్నాడో తెలుసా? 5వ క్లాస్. And he is a photographer by professi
(వృత్తిరీత్యా అతను ఫొటోగ్రాఫర్). సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము సంభవమే. మీరు దాన్ని కనక లక్ష్యంగా పెట్టుక
పని చేస్తే This apparatusకి (మానవ శరీరానికి) విలువ ఉంది. అందుకు ఈ ఉదాహరణ చెప్పింది. T
*physical human form, physical body is specially tuned to get those results* (ఈ భౌ
మానవ ఆకృతి, భౌతిక శరీరము ఆ ఫలితాలను పొందటానికి ప్రత్యేకముగా అనుగుణ్యముగా చేయబడిన
సర్వజ్ఞత్వము మీలో ఉండాలి, సర్వవ్యాపకత్వము మీలో ఉండాలి, సర్వసమర్థత మీలో ఉండాలి. దానికి ఓరియ
అయి చేసినటువంటి పనులు చేస్తేనే మీరు కాలాన్ని సద్వినియోగం చేసుకున్నట్టు. ఆ యాంగిల్‌లోకి మీరు వెళ్ళక
మీరు కాలాన్ని సదుపయోగం చేసినట్టు అవదు.

## కాలాన్ని ఉపయోగించుకోవటంలో చర్యకు ప్రతిచర్య సూత్రము

కాలాన్ని సదుపయోగం చేసుకోవాలి అంటే ఎప్పుడూ, ఫండమెంటల్‌గా ఒక రూలు మనం గుర్తుంచుకోవాలి.
every action there is an equal and opposite reaction (ప్రతీ చర్యకు సమానము మరి
వ్యతిరేకము అయిన ప్రతిచర్య ఉంటుంది). ఈ ప్రిన్స్‌పుల్‌ని మీరు అన్ని ప్లేన్స్‌లోనూ ఉపయోగించుకోండి.
మీరు ఉపయోగించుకుంటున్నారు అనుకోండి. నేను అంతేనండి, అలాగే మాట్లాడతాను మాష్టారు! మాట్లాడు.
రియాక్షన్స్ దానికి వస్తాయి. మనం ఏం చేస్తాం? కాదండి, నేను మారలేను! మారకు, నువ్వు అలాగే ఉంటావు.
ఏమిటంటే You are suposed to change. (మీరు మారటానికి ఉద్దేశింపబడ్డారు.) నేను మారను
ఎవడూ ఏం చేయలేడు. మారాలి అనుకునేవాడు ఏ డైరెక్షన్‌లో మారాలో గుర్తుంచుకోండి. మీరు ఏ సాధన అ
చేసుకోండి, It doesn't matter. ఆ సాధనలో, మీ నిత్య జీవితంలో టైమ్ వేస్ట్ కాకుండా ఉందా
చూస్కుంటూ ఉండండి. మీరు ఈ ఫిజకల్ లైఫని ఎంత ఫాస్ట్‌గా లీడ్ చేస్తే అంత తొందరగా అక్కడ రిజల్ట్స్ వస
చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి ఇది. ఇది ఇన్‌పుట్. నువ్వు ఇన్ పుట్ ఇవ్వకుండా, దానికి క్వచ్చన్స్ ఇవ్వకుండా
పెద్ద కంప్యూటర్ మన దగ్గర ఉంటే లాభం ఏముంది.

## నిరంతర జాగరూకత పొందటానికి గూడ ఫాస్ట్ లైఫ్

మన Natureకి (ప్రకృతికి) మనకి మధ్య ఒక ఎన్విరాన్‌మెంట్ (పర్యావరణము) ఉంది. కాని నేచర్‌కి మనకి
డైలాగ్ కటాఫ్ అయిపోయింది. *Nature is always right* (ప్రకృతి ఎల్లప్పుడూ రైటే) అని చెప్పే ఫార్ములా
డైలాగ్‌ని మళ్ళా ఓపెన్ చేయమని ఆ డైలాగ్ బాక్స్‌ని, try to understand what I am saying (నే



చెప్తున్నానో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించండి.) దత్తాత్రేయ అవతారం కాన్సెప్ట్ అంతా కూడా ప్రతీ క్షణము ప్రకృతి మీకు ఏదో ఒకటి చెప్తూనే ఉంటుంది. ఒక్క క్షణం కరెంటు పోయినా even that gives you something to understand (అది కూడ మీకు ఏదో విషయాన్ని అర్థం చేసుకొనే హింట్ ఇస్తుంది). ఆ క్షణంలోనే పట్టుకోలేము. ఆ state of awareness *develop* (జాగరూకస్థితిని అభివృద్ధి) చేసుకోండి. అవేర్‌నెస్ డెవలప్ చేసుకోవటానికి కూడ మీరు ఏం చెయ్యాల్సి వస్తుంది అంటే you should live fast (వేగంగా జీవించి తీరాలి). కాని నాతోనే మాట్లాడుతూ, నాతోనే ఉంటూ మాష్టారుతో ఉన్నాం అనుకునే భ్రమలో జీవిస్తూ మీ లైఫ్‌లో స్పీడ్ లేకపోతే you can't reach (మీరు చేరుకోలేరు). స్పీడ్ అంటే ఫిజికల్ స్పీడ్ గురించి నేను మాట్లాడటం లేదు, మెంటల్ స్పీడ్. మెంటల్ స్పీడ్ ఎంత స్పీడ్‌గా ఉందో ఫిజికల్ రిజల్ట్స్‌లో తెలుస్తుంది. ఈ పాయింట్ మనం చాలా జాగ్రత్తగా అర్థం చేసుకుంటే కాలాన్ని ఉపయోగించుకోవటం ఎలా అన్నది మొత్తం అర్థమైపోతుంది.

## ఒక్క క్షణం తీరిగ్గా కూర్చున్నా మీకు లక్ష్యశుద్ధి లేదని అర్థం

తక్షణమే అనుకున్నది సాధించగల్గుతే కాలాన్ని మీరు ఉపయోగించుకోవటంలోకి మొదటి స్టెప్ వేస్తారు. ఎప్పుడూ అది చెయ్యగల్గుతే లాస్ట్ స్టెప్ వేస్తారు. ఈ మధ్యనున్నటువంటి కాలం మీరు ఎంత తగ్గించుకోవచ్చు? ఈ క్షణం నుంచీ తగ్గించుకోవచ్చు. ఈ మెంటాలిటీ మీరు ఈ క్షణం నుంచీ డెవలప్ చేసేసుకున్నారు అనుకోండి, అయిపోయారు, మీరు ఈ స్థితికి లేచిపోయారు. కాని ఒక్క టైము (ఒక్క క్షణం) గూడ మధ్యన గేప్ వచ్చింది అనుకోండి, ఆ గేప్ ఎలా ఉపయోగించుకోవాలో మీకు తెలీలేదు అంటే లక్ష్యశుద్ధి లేదు అని అర్థం. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. 18 యేళ్ళ బట్టి నాతో ఉంటూ నన్ను ఏం చేయమంటారు మాష్టారు అని చాలామంది అడుగుతారు. మీరు చెప్పిందంతా బానే ఉంది మాష్టారు! అయితే ఇప్పుడు నన్ను ఏం చేయమంటారు? 18 యేళ్ళ బట్టి నాతో ఉంటూ అడిగే ప్రశ్న అది! ఇప్పుడు చెప్పినదంతా 18 యేళ్ళ బట్టీ చెప్తూనే ఉన్నాను. ఇదే విషయాలు చెప్తున్నాను నేను. అయినా అదే ప్రశ్న, అయితే ఏం చెయ్యమంటారు మాష్టారు? మీరు ఏ స్టేట్‌లో ఉన్నారో, మీరు ఏం సాధించగలరో, ఏం అవుతుందో మీరే ఊహించుకోండి. మీ జీవితాలు అలాగే ఉంటాయి. ఎవడు ఏం చేస్తాడు, ఏ మాష్టారు ఏం చేస్తాడు? ఎవ్వడూ ఏం చేయలేడు.

## కాలాన్ని ఉపయోగించుకోవడం అలవాటు అవటానికి కొంత టైమ్ పడుతుంది

మీరు కనక కాలాన్ని మీ చేతిలోకి తీసుకుని యుటిలైజేషన్ అంటే యుటిలైజేషన్ మళ్ళా. మళ్ళా మాష్టారు ఒకడు వెనకాతల వచ్చి అయిందా లేదా, ఇది మీరు ఎందుకు చేయలేదు అని అడగటం కాదు. కాని అలాంటి టీచర్ మీ దగ్గర ఉండటం అనేది మీ అదృష్టం. ఎంచేతంటే మీ బదులు వాడు ఆలోచిస్తాడు. కానీ వాడు మాత్రం ఎన్నాళ్ళని ఆలోచిస్తాడు? మీకు ఆ హాబిట్ inculcate (హత్తుకు పోవటానికి) అవటానికి ఓ 5,6 యేళ్ళు సహజంగా పడుతుంది. అందుకే నా దగ్గర కొచ్చిన వాళ్ళకి కొత్తలో మీరు నేను చెప్పింది చేయలేకపోతున్నాం అని రెండు మూడేళ్ళు గాభరాపడకండి అని చెప్తాను. కాని రెండు మూడేళ్ళ తరువాత కూడ మీరు చేయలేకపోయారు అంటే ఇంక డౌట్‌ఫుల్ కేసే అది. ప్రయత్నించటానికి, దాన్ని సాధించటానికి మూడు, నాలుగేళ్ళు పడుతుంది. మర్చిపోతూ ఉంటాం, బద్ధకంగా ఉంటుంది, ఆ ప్రిన్స్‌పుల్ ఉండదు. వెనకాతల చెప్పేవాళ్ళు, తోసేవాళ్ళూ ఉందరు. అంచేత రెండు మూడేళ్ళు ఓ.కే. కాని రెండు మూడేళ్ళు నాతో ఉండి మీరు ఈ స్పీడ్ అందుకోలేకపోయారు అంటే ఇంక అది డౌట్‌ఫుల్ కేసే అది. కాని మానవ జీవితంలో ఏదీ డౌట్‌ఫుల్ కాదు. ఎవరు, ఎప్పుడు, ఏ క్షణంలో మారిపోతారో ఏం చెప్పలేం. అంచేత *It is not despair which is required*. నిరాశ కాదు, ఇన్నాళ్ళు మనం చేయలేకపోయాం. ఇప్పుడు నుంచి అయినా మనం కాలాన్ని ఉపయోగించుకుందాం. ఇప్పుడు సీతారాంగారే (విజయవాడ) ఉన్నారు. ఒక నెలరోజులు నేను టైమిచ్చాను. వారంలోనే చేసేస్తాడేమో! చేసేశాడనుకోండి నాస్ట్రడామస్సే ఆయన. డౌటేమి లేదు, He is reincornated నాస్ట్రడామస్ అవుతాడు ఆయన.

## ప్రయత్నాలకు అవసరమైన వస్తువులు అవే వస్తాయి

నాకు మెటీరియల్ లేదు కదా మాష్టారు! మీకు ఇప్పుడే చెప్పాను, మీరు కనక ట్రై చేసుకుంటే మెటీరియల్ మీ దగ్గర కొస్తుంది. *My life shows, proves it* (దాన్ని నా జీవితము చూపిస్తోంది, నిరూపిస్తోంది). శ్రీచక్రం మీద వర్కు

చేస్తోన్నప్పుడు వాళ్ళ మీదకు పుస్తకాలు ఫ్లో అయ్యాయి. వర్కు ఆపేశారు, పుస్తకాలు ఆగిపోయాయి. అంచేత ఆ వర్కు ఆగితే రావు. మనస్సులో లక్ష్యశుద్ధి లేకపోవటం అంటే ఏ పని చేస్తున్నారో అది చెయ్యకుండా మధ్యలో ఇంకొకటి చేస్తారు. వ్రాస్తూ, వ్రాస్తూ ఫెయిర్ కాపీయింగ్‌కి వెళ్ళిపోతారు. ఇంకొకటి ఏదో చేస్తారు. చెప్పింది చేయరు. ఎలా వస్తుంది? రాదది. అంటే చేసిన తప్పులు చెప్తున్నానంతే. తప్పు మీరే కాదు మా వి.సి.ఆర్.లో నేనూ అదే తప్పు చేశాను కదా! అంచేత నేనేం మీకంటే గొప్ప వాడ్నేం కాదు. వి.సి.ఆర్.లో అద్భుతంగా చేశాను. చివరకు వి.సి.ఆర్. ఎగిరిపోయింది. అక్కడ లేదక్కడ. కారణం ఏంటి దాన్ని ఉపయోగించుకోలేదు. మరి వి.సి.ఆర్. ఉన్నవాళ్ళందరూ దాన్ని ఉపయోగించుకుంటున్నారా మాష్టారు? The reverse is not true ఉపయోగించుకుంటూ ఉంటే వాళ్ళు ఆ లెవల్లో ఉన్నారని కాదు. గడ్డం పెంచేశాడు, కాషాయ బట్టలు కట్టేశాడు, అందంగా జుట్టు మెరుస్తోంది, జటా ఝూటాలు కట్టేశాడు అంటే వాడు ఋషి అయ్యాడా? అవి లేకపోయినా వాడు ఋషి అయ్యిండొచ్చు కదా! లాజిక్ అర్థమవుతోంది కదా! అంచేత వి.సి.ఆర్. ఉండటం వల్ల వాడేదో గొప్పవాడు అయిపోడు. కంప్యూటర్ ఉండటం వల్ల వాడేం గొప్పవాడు అయిపోడు. దాన్ని ఉపయోగించుకోగలుగుతే మాత్రం వాడు ఖచ్చితంగా గొప్పవాడు అయిపోతాడు.

## అలసిపోయి పడిపోతే తప్ప నిద్రపోకండి

అన్నిటి కంటే పెద్ద కంప్యూటరు, అన్నిటి కంటే పెద్దది, మీరు ఉపయోగించుకోవలసినది ఈ భౌతిక శరీరం. దాన్ని రగడాయించి పారేయండి. చివరకి అది ఎలా పడిపోవాలి అంటే రాత్రికి unconsious (అచేతనత్వము) అయిపడిపోవాలి. మీ అంతట మీరు నిద్రపోకూడదు. And all Scientists live like that. That is why they gods, the present day gods. (మరియు సైంటిస్టులు అందరూ అలాగే జీవిస్తారు అందుచేతనే, వాళ్ళు దేవుళ్ళు, ఈనాటి దేవుళ్ళు.) సైంటిస్ట్ చెప్పాడు అంటే వాడు ఎంత పరమచెత్త చెప్పినా ఒప్పేసుకుంటాం మనం. ఎంచేత, వాళ్ళ జీవితం అది. వాడు అలిసిపోతేగాని పడుకోడు. ఒకవేళ పడుకున్నా వాడి బుర్రలో అదే తిరుగుతూ ఉంటుంది. కాలాన్ని కనక మీరు ఈ యాంగిల్లో ఉపయోగించుకోగలుగుతే, అర్థమైంది కదా ఏమిటో? Clear cut goal, part by part goal, having a time table and to start work immediately (లక్ష్యాన్ని స్పష్టంగా ఉంచుకోవటం, ఒక్కొక్క.భాగంగా లక్ష్య పూర్తి, టైమ్ టేబుల్ కలిగి ఉండటం మరియు పనిని తక్షణమే మొదలు పెట్టడం). ఎప్పుడో కాదు, ఎప్పుడో చేస్తాం అంటేనే గీత రాంగ్ అయింది. అయిపోయింది. అసలు అక్కడే పక్కకి జరిగింది. Instant. తక్షణమే చెయ్యండి.

## కొన్ని పనులు తక్షణమే వీలు కావు

కాని కొన్ని పనులు ఇన్‌స్టెంట్‌లో చేసేవు లేవు మనకి. ఇప్పుడు ఫలానా తారీఖున మనం అనుకుంటోన్నటువంటి వ్యక్తులు వస్తారు అనుకోండి, you will have to wait it (వాళ్ళు వచ్చేవరకు ఆగాల్సి ఉంటుంది). కాని వాళ్ళు వచ్చే లోపల మీరు చాలా పనులు చేసుకోగలరు. నేను చెప్తోన్న ఎగ్జాంపుల్స్ అర్థమవుతున్నాయి కదా! ఇంప్లిమెంటేషన్‌కి వీలుంటుందని డైరెక్ట్‌గానే చెప్తున్నాను మీకు. అలాగే మీ సాధనలో కూడ సాధనని భాగాలుగా చేసుకోండి. స్పిరిట్యువల్ యాంగిల్‌లో చెప్తున్నాను, మీ సాధన యొక్క పీరియడ్‌ని పెంచుకోండి మీరు. పెంచుకుంటే ఏమవుతుందో అర్థం అవటం లేదనుకోండి, కంగారేం లేదు. ఏమవుతుందో, ఎలా అవుతుందో మెల్లి మెల్లిగా అర్థమవుతాయి.

## ఒక వార్నింగ్

కాని ఒక వార్నింగ్ ఏంటి అంటే మాష్టారు స్పీడుగా జీవించమని చెప్పారు అని మీరు ఓవర్‌రైడ్ అయిపోయి నెర్వస్ బ్రేక్ డవున్ తెచ్చుకున్నారు అనుకోండి. ఓ అయిదారు నెలలు ఎగిరిపోతాయి. ఇక్కడ మీరు ఒక గంట ఎక్కువ పని చేస్తారు, అక్కడ ఓ అయిదారు నెలలు ఎగిరిపోతాయి. ఒక్కొక్కసారి ఆ నెర్వస్ బ్రేక్ డౌన్ తర్వాత ఆ మొదట ఉన్న లెవెల్ రాదు. అంచేత ఈ వార్నింగ్ గుర్తుంచుకుంటూ...

*స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం*
*న్యాయేన మార్గేణ మహీం మహీశాః*
*గోబ్రాహ్మణేభ్యో శుభమస్తు నిత్యం*
*లోకాస్సమస్తా సుఖినో భవంతు*

*కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ*
*దేశోయం క్షోభరహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయాః*
*సర్వేభవంతు సుఖినః సర్వే సంతు నిరామయాః*
*సర్వేభద్రాణి పశ్యంతు మాకశ్చిత్ దుఃఖ మాప్నుయాత్*



## కాలానికి అగ్నికి గల సంబంధం

టైమ్‌లో రెండు ప్లేన్స్ ఆఫ్ కాన్షసనెస్‌లో టైమ్ గురించి నేను టచ్ చేసి వదిలేశాను. కాని మీరు మర్చిపోతారేమోనని గుర్తు చేస్తున్నాను. Sleep and dreaming states of consciousnessలో (నిద్ర మరియు కలలు కనే చేతనత్వ స్థాయిల్లో) టైమ్‌ని ఉపయోగించుకోవటం ఎలా? ఆ టైమ్‌ని మీరు ఉపయోగించుకోగలరు. డ్రీమింగ్ స్టేట్‌లో కూడ టైమ్‌ని ఉపయోగించుకోవచ్చు. లింకన్, కెనడి, లాల్‌బహదూర్ శాస్త్రి వీళ్ళందరికీ కూడ ఫ్యూచర్‌లో వాళ్ళు చంపివేయబడుతున్నారు అని వాళ్ళకు డ్రీమ్ స్టేట్‌లోనే తెలుసు. And many of the prophets utilised that dreamed state to predict (చాలా మంది ప్రవక్తలు భవిష్యత్ చెప్పటానికి ఆ కలల స్థితినే ఉపయోగించుకున్నారు). ఇప్పుడు నాస్ట్రడామస్ వాళ్ళు కూడ అగ్నిలో చూసే ప్రిడిక్షన్స్ ఇచ్చేవారు. ఆ అగ్నిలో చూట్టం ఏమిటి? షిర్డీ సాయిబాబా దగ్గర ధుని ఎందుకు ఉండేది? మనం గూడ ఏదన్నా ఒక పెద్ద పని మొదలెట్టేప్పుడు ఒక పెద్ద కాంప్లెక్స్ కాని, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కాని ప్రారంభించేటప్పుడు దీపం వెలిగిస్తాం. Some how the fire has a link with time. Some how. (ఏదోలా అగ్ని కాలములో సంబంధాన్ని కలిగి ఉంది. ఏదో విధంగా.) దాన్ని పట్టుకుంటే మీరు డ్రీమ్ స్టేట్‌లోకి వెళ్ళగలుగుతారు. ఆ డ్రీమ్ స్టేట్ నుంచి ఇంకాస్త మీరు లోపలికి వెళ్ళగలుగుతే మెనీ థింగ్స్ హేపెన్ (అనేక అద్భుతాలు జరుగుతాయి).

## బ్లాక్ అండ్ వైట్ టీవీని కలర్ టీవీగా మార్చండి

కాని ఆ మెనీ థింగ్స్ ఎలా జరుగుతాయి, దాని గురించి నేను ఎందుకు చెప్పలేదు అంటే ముందు ఇక్కడ స్పీడు వస్తే కదా, అక్కడ స్పీడు గురించి నేను మాట్లాడేది. మీ దగ్గరున్నదేమో బ్లాక్ అండ్ వైట్ టీవీ ఆయె. కలర్ టీవీలో ఏమవుతుంది మాష్టారు అంటే అదిగో చూశావా. కలర్‌లో అది ఎర్రగా కన్పిస్తుంది, అది నల్లగా కన్పిస్తుంది అంటే బ్లాక్ అండ్ వైట్ టీవీలో ఏం కనిపిస్తుంది? కనిపించదు. కాని ఇది చెప్పటం వల్ల మీరు కలర్ టీవీలుగా మారిపోతారేమో అని ఆశిస్తూ

– స్వస్తి.

ప్రకృతిలోని సమస్త గ్రహ నక్షత్రాల యొక్క గమనాన్ని మనము పంచాగము ద్వారా తెలుసుకోగలుగుతున్నామంటే అవి ఎంతగా కాల నియమాల్ని పాటిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చును. ప్రకృతికి సాధకుడు ఎంతగా దగ్గరయితే అంతగా అతను ఆధ్యాత్మిక జగత్తులో ముందుకు వెళ్ళగలడు. గ్రహ నక్షత్రాలవలె సాధకుడు కూడ టైమ్ టేబుల్ ప్రకారము జీవించగలిగినప్పడే అతడు ప్రకృతికి దగ్గరవుతాడు. ప్రతి గురువు యొక్క జీవితము, ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహాత్ముల జీవితాలు సాధకుడికి మార్గదర్శనం చేస్తూ ఉంటాయి.

*నీవు చేసే ప్రతి పని ఎంత చిన్నది అయినా దానిని పూర్తి బాధ్యత, అభిరుచితో చేస్తే ప్రతీ పనిలోనూ విజయము సాధిస్తావు. అది ధార్మిక క్షేత్రమైనా, రాజనీతి క్షేత్రమైనా, కుటుంబ సమస్యలైనా విజయము సాధించుటకు రాజమార్గము.*

**– పండిత శ్రీరామశర్మ ఆచార్య**

# ఆధ్యాత్మిక జగత్తులో అపోహలు, పొరపాట్లు

(ఆధ్యాత్మిక జగత్తులో ధ్యానము అనే పదాన్ని మనం తరచుగా వింటూ ఉంటాం. ఈ ధ్యానమనేది ఏ విధం
చేయాలి, ఏ ధ్యాన విధానాన్ని అనుసరించాలి, వేర్వేరు ధ్యాన విధానాలు అభ్యసించవచ్చా అని ఆధ్యాత్మిక జగత్తు
అడుగు పెట్టిన ప్రతి సాధకుడికి సందేహాలు వస్తూనే ఉంటాయి. ధ్యానము గురించిన సరియైన అవగాహ
లేకపోవటం వలన మరియు మనకున్న కొద్దిపాటి పరిజ్ఞానము అపోహలతో కూడికొని ఉండటం వలన పొందవలసి
ఫలితాలను పొందలేక ధ్యాన ప్రక్రియ వైపే మనస్సును త్రిప్పటానికి కష్టపడాల్సి వస్తోంది. మనకు కావలసిన వాటి
భౌతికంగా పొందటానికి ఉద్యోగాలకో, వ్యాపారాలకో, ఇంటి పనులకో కేటాయిస్తున్న సమయంలో కనీసము 100
వంతు కూడ ఆధ్యాత్మిక సాధనలకు కేటాయించక లేక పోతున్నాం. వెయ్యి రూపాయల లాభం ఉంటుంది అం
ప్రొద్దునే 4 గంటలకే లేచి ఆ పనిని ప్రారంభిస్తాం. కాని అద్భుతమైన లాభాలు కలుగుతాయి అని మనకు తెలిసి
కూడ ఆధ్యాత్మిక సాధనల వైపు మనస్సును పెట్టలేకపోతున్నాం అంటే కారణం ఆ సాధనలకు చెప్పబడిన ఫలితాల
మనం పొందలేకపోవటమే కదా! మాష్టారు కథల రూపంలో చెప్పిన ఈ క్రింది విషయాలు మనకు గల అపోహల
తొలగించుకోవటానికి ఉపయోగపడతాయి).

## ఏదో ఒక రాటకి కట్టేసుకుని ముందుకు వెళ్ళలేకపోతున్నాం

ఆధ్యాత్మిక జగత్తులో మనకు ఏ విధమైనటువంటి అవాంతరాలు ఎదురవుతాయో చిన్న చిన్న కథల ద్వా
తెలుసుకుందాం మనం. ఇవి నిత్య జీవితంలో ప్రతీ రోజు మనకు అనుభూతిలోకి వస్తే మీరు ఏ పుస్తకం చదివి
ఏ సాధన చేసినా ఈ కథలు మనకు ఉపయోగపడతాయి.

**మొదటి కథ :** నేను ఈ కథ దేనికి చెబుతున్నానో జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మనం చదువుతున్న విషయా
అవగాహన చేసుకోవటానికి ఏ విధమైనటువంటి అడ్డంకులు వస్తాయో చెప్తున్నాను నేను. Obstacles, అడ్డంకుల
గురించి మాట్లాడుతున్నాను నేను. ఒక చాలా పెద్ద నదిలో లేకపోతే సముద్రం అనుకొందాం. ఒక సముద్రంలో
నాలుగయిదు కిలో మీటర్ల దూరంలో రెండు ద్వీపాలున్నాయి. ఈ రెండు ద్వీపాల మధ్య ప్రతీ పూర్ణిమకి ఒలింపిక్ గేమ్
జరుగుతూ ఉంటాయి. మంత్లీ ఒలింపిక్స్ అన్న మాట. ఒక పూర్ణిమ నాడు ఈ ఊర్లో జరిగితే, ఇంకో పూర్ణిమ నాడు
ఊర్లో జరుగుతాయి. యువకులు ముందే తయారయిపోతూ ఉంటారు.

అలాగే ఒక పూర్ణిమ నాటి పోటీలకు యువకులు తయారయ్యారు. ఇప్పుడయితే ఒలింపిక్స్ గేమ్స్‌లో పాల్గొనేవా
ఎవరైనా ఇంజక్షన్స్, స్టెరాయిడ్ ఇంజక్షన్స్ ఏమైనా తీసుకొన్నారేమోనని సాధారణంగా టెస్ట్ చేస్తున్నారు. ఆ పల్లెటూళ్ళల
ముఖ్యంగా ఆ ద్వీపాలలో ఆ పద్ధతి ఏమీ లేదు. కాబట్టి యువకులు బాగా మందు దట్టించేశారు. దట్టించే
బయలుదేరారు. ఇంక పడవ వేసుకుని అటు వైపు వెళ్ళాలి. సరే పడవ మీద అందరూ కలిసి గెలుపు మాదే, గెలు
మాదే, గెలుపు మాదె అంటూ కూర్చుని తెడ్లు వేసేస్తున్నారు. అందరూ మత్తులో ఉండి తెడ్లు బాగా వేస్తున్నారు. మెల్లి
సూర్యోదయం అయింది. తెడ్లు వేసేస్తున్నారు, అరుపులు అరిచేస్తున్నారు కాని, వాళ్ళు పడవని ఏ రాటకి అయి
కట్టేశారో, ఆ కట్టు విప్పలేదు. ఆధ్యాత్మిక జగత్తులో కూడ మనం చేసేటటువంటి ప్రమాదం కూడ ఇదే. ఏదో ఒక రాట
కట్టుబడిపోయి ఉంటాం. ఆ రాటకి కట్టుబడిపోయి కనుక మీరు ఎంత అద్భుతమైన పుస్తకాన్ని మీరు చదివి
కళ్ళజోడుతోనే చూస్తారు కనుక ఆ రంగే కనిపిస్తుంది. అలా కట్టుబడి ఉండకండి. స్వేచ్ఛగా ఉండండి. కంప్లీట్
ఒకరు ఒక విషయాన్ని ఒక యాంగిల్‌లో చేప్తే, ఇంకో రోజు ఇంకో యాంగిల్లో చెప్పవచ్చు.

## సాధనలలో అనుకరణ

**రెండవ కథ :** ఇది నాకు చాలా ఇష్టమైన కథ. ఈ కథ చెప్పకుండా అసలు నేను ఎప్పుడూ ఉండను. ఎవరినై
ఎప్పుడైనా మీకు రామకృష్ణ తెలుసా అని మీరు అడిగితే వాళ్ళు తెలుసును అన్నారనుకోండి, మీకీ కథ తెలుసా అ
అడగండి. ఈ కథ తెలియలేదు అంటే వాళ్ళకి రామకృష్ణ తెలియదు అని అర్థం. అంత ఇష్టం ఈ కథ నాకు.

నసీరుద్దీన్ కథ ఇది. అంచేత నా స్నేహితులందరికి ఈ కథ ఏమిటో తెలిసిపోయి ఉంటుంది. కాని తెలిసిపోయి



నా స్నేహితులలో కాని, నాలో కాని అచరణలోకి రావటం లేదు. అంచేత ఆ కథ మరలా చెప్తున్నాను. శ్రీనగర్‌కి కొంచెం
దూరంలో చిన్న పల్లెటూర్లో ఒక చిన్న పొలం ఉంది. ఆ పొలానికి మన ముల్లా నసీరుద్దీన్‌గారు అధిపతిగారన్నమాట.
ఏదో పంట వేశారక్కడ. పంట పక్వానికి రావడంతో కాపలా కాస్తున్నాడు. సాయంత్రం అయిపోగానే పొలం వెళ్ళి
రాత్రంతా కాపలా ఉండి ప్రొద్దునే వచ్చేస్తాడు. పగలు ఇంటి దగ్గర పనుల్ని, చిన్న పిల్లల్ని చూసుకుంటూ ఉంటాడు.
ఇదీ రోజూ జరిగేటటువంటి ఆయన కర్మకాండ. శనివారం నాడు మాత్రం శ్రీనగర్ వెళ్ళటానికి అతని భార్య పర్మిషను
ఇచ్చింది.

సరే ఒక శనివారంనాడు ఆయన శ్రీనగర్ వచ్చాడు. శ్రీనగర్ వస్తే అక్కడ ఒక డాక్టర్స్ కాన్ఫరెన్సు జరుగుతోంది. అ
కాన్ఫరెన్సులో డాక్టర్సు అందరూ చావు గురించి మాట్లాడుకుంటున్నారు. మన నసీరుద్దీన్‌గార్కి పనీ పాట ఏం లేదు
కదా! మామూలుగా, కాజువల్‌గా అక్కడికెళ్ళి వాళ్ళ మాటలు వింటున్నాడు. మైకులోంచి మాటలు విన్పిస్తున్నాయి.
ఏమని వినిపిస్తున్నాయి, "చనిపోయిన వాడి శరీరంలో కదలిక ఉండదు. శరీరం మంచువలె గట్టిపడిపోతుంది. శరీరం
బిగుసుకుపోతుంది". ఇంకా చెప్తూ ఉంటే గడియారం చూసుకున్నాడు. భార్య గుర్తొచ్చింది, పొలం గుర్తొచ్చింది.
బాబోయ్ అని ఒక్క గెంతు గెంతి ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్ళేసరికి బాగా ఆలస్యం చేశావు, నీకు భోజనం లేదు,
పొలం వెళ్ళిపో అంది. కట్టుకునే బట్టలు కూడ ఏమీ ఇవ్వలేదు ఆవిడ.

ఏం చేస్తాడు పాపం? ఆ చలిలోనే అలాగే పొలానికి వెళ్ళిపోయాడు. ఆ పొలంలో ఉన్నటువంటి మంచె ఎక్కి
పడుకున్నాడు. చలి, విపరీతమైన చలి. ఆ విపరీతమైన చలి వచ్చినప్పుడు ఎప్పుడో ఒంటి గంటకి నిద్రపట్టింది, నిద్ర
పోయాడు. రెండున్నర, మూడు ప్రాంతానికి ఆ శ్రీనగర్ చలికి బిగుసుకు పోయాడు. కళ్ళ మీద కూడ మంచుపడి ఐస్‌లా
ఫార్మ్ అయి కళ్ళు మూసుకొని పోయాయి. ఇంతలో మెలకువ వచ్చింది. చేతులు కదపాలి అనుకున్నాడు. కదపలేక
పోయాడు. బిగుసుకు పోయాయి. కళ్ళు తెరవాలి అనుకుంటున్నాడు, తెరవలేక పోతున్నాడు. అప్పుడు అనుకున్నాడట,
ఓహో దీన్నా డాక్టర్లు చావు అంటారు అని. ఈ లోపులో ప్రతీ ఊళ్ళో పెందలాడే లేచే వాళ్ళు ఉంటారు కదా! అక్కడ
...డ ప్రార్థన చేసుకోవటానికో, దేనికో మూడు, మూడున్నర ప్రాంతంలో లేచిన వాళ్ళు పొలం వస్తే ఈయన కన్పించాడు.
ఎవరో చనిపోయినట్టు ఉన్నాడే అనుకున్నారు. హమ్మయ్య అనుకున్నాడు. కన్ఫర్మేషను వచ్చింది. వెళ్తున్న వాళ్ళెవరో
...సి చనిపోయాను అంటున్నారు, కన్ఫర్మేషను వచ్చింది సరే బావుంది అనుకున్నాడు. ఈ లోపులో ఈగలు వాలితే
...లుకుందా అనుకుంటున్నాడు కాని చేయి బిగుసుకుపోయి ఉండటం వల్ల తోలుకోలేక పోతున్నాడు. అయ్యో!
...గలు ముసురుతున్నాయిరా, తోలుకోలేకపోతున్నాడు. గ్యారంటీగా చచ్చిపోయాడు ఊళ్ళోకి తీసుకుపోదాం అనుకున్నారు.
...క్కడ ఉన్న కర్రలు పట్టుకున్నారు, దాని మీద పడుకోబెట్టారు. పడుకోబెట్టేసి ఊళ్ళోకి తీసుకుని వెళ్ళారు. ఊళ్ళోకి
...క నాలుగు రోడ్లు కూడలి వచ్చింది. అయ్యో! ఈయనెవరో తెలియదు, ఈయన ఇల్లు ఎక్కడో తెలియదు. ఏం
...దాం, ఈ మూల పడేద్దాం, ఈ ఊళ్ళోవాడే అయిఉంటాడు కదా! తెలిసిన వాళ్ళెవరైనా చూస్తే చెప్తారులే
...కుంటున్నారట. ఈ లోపులో వీళ్ళు తాళ్ళు పెట్టి కట్టడం వాటిల్లో ఇతనికి ఒళ్ళు స్వాధీనంలోకి వచ్చి నాలుగు రోడ్ల
...దలి రాక ముందు నుంచే మాట్లాడదామని అనుకుంటున్నాడు. కాని డాక్టర్సు చనిపోయిన వాడు మాట్లాడకూడదు
...చెప్పారు కాబట్టి మాట్లాడటం లేదు. నాలుగు రోడ్ల కూడలి వచ్చేసరికి మూల విసిరేస్తారేమోనని భయం వేసి,
...స్వామీ, నేను, చనిపోయాను,నేను మాట్లాడకూడదు. కాని నా ఇల్లు ఎక్కడో మీకు తెలియదు కనుక ఆ నాల్గవదే
...ఇల్లు' అని మళ్ళీ పడుకున్నాడు. వాళ్ళ పరిస్థితి ఊహించుకోండి. బాబోయ్ దెయ్యం అని ఇతన్ని అలా విసిరేసి
...ళ్ళు పారిపోయారు.

ధ్యానస్థితి గురించి మనం సాధన చేస్తున్నప్పుడు అదే పరిస్థితి వస్తుంది. ధ్యానస్థితికి వెళ్ళకుండా ధ్యానస్థితిలో
...టువంటి ప్రవర్తన అంతా చేస్తూ ఉంటాం మనం, అది చేయకండి అంటున్నాను. సాధనలో ఈ ఒక్క జాగ్రత్త మనం
...కుంటే చాలు. జపం చేస్తున్నాం, ధ్యానం చేస్తున్నాం, దోమ కుడుతుంది. ఏం చేస్తాం? దోమ కుడుతోందని మీకు
...స్తోంది కదా! ధ్యానం చేస్తున్నాం కనక కదలకూడదని బిగుసుకు పోవటం ఎందుకు? ధ్యానం చేసుకుంటున్నాం,
...గున్నర అయింది. పాలవాడు తలుపుకొడతాడు. మీరు మెలకువగా ఉన్నారు, మీకు పాలవాడు వస్తున్నాడని
...సు. నేను ధ్యానంలో కూర్చున్నాను కనుక నా భార్యో, పిల్లలో ఎవరో లేచి తలుపు తీయాలి తప్ప, నేను తీయను
...టే అది ధ్యానం కాదు. మీరు నిజంగానే ధ్యానస్థితిలోకి వెళ్ళిపోండి. వాల్మీకి వెళ్ళాడు, ధ్యానస్థితిలోకి వెళ్ళిపోయాడు.
...న్ని వల్మీకాలు తినేసినా ఏమీ మాట్లాడలేదే! లక్ష్యం మరచిపోకండి. ఆధ్యాత్మిక జీవితంలో మనం ఎక్కడ

దెబ్బతిన్నాం అంటే మనం ధ్యానం చేస్తూ ధ్యానం చేయటం లేదు. జపం చేస్తూ జపం చేయటం లేదు. యోగ సాధన చేస్తూ, ఆ సాధన అంటే ఏమిటో ఇమిటేషను చేస్తున్నాము తప్ప, ఆర్టిఫిషియాలిటి (కృత్రిమత్వము) ఉంది తప్ప ఒరిజినాలిటి లేదు. మనం గుర్తుంచుకోవాల్సిన రెండవ పాయింట్ అది.

మొదటిపాయింట్ ఏమిటంటే we are not loosing our notions. (మనం ఏర్పరచుకున్న అభిప్రాయాలు వదులు కోవటం లేదు.) పడవని ఎక్కడో కట్టేసుకున్నాం. ఇది కరక్ట్ అనుకున్నాం, ఆ పడవని అక్కడే ఉంచుకున్నాం. ఇంక వేసుకోండి తెడ్లు మీ ఇష్టం. రామ నామంతో తెడ్లు వేస్తారో, క్రైస్ట్ అని తెడ్లు వేస్తారో, ముల్లా అని తెడ్లు వేస్తారో, అల్లా అంటారో, S.S.Y. అంటారో, రజనీష్ అంటారో మీ ఇష్టం. మీరు మాత్రం ఎక్కడ ఉన్న వాళ్ళు అక్కడే ఉంటారు. ఎందుకని? మరి ఆ తాడు విప్పలేదు కదా! ముందు అక్కడ ఆ తాడు విప్పండి. ఆ తాడు విప్పిన తరువాత ఆ సాధన యొక్క రిజల్టు మీ శరీరంలోకి రానివ్వండి. వాటంతట అవే వస్తాయి. రిజల్టు రాకుండా రిజల్టు వచ్చినట్టు ప్రవర్తిస్తు ఉంటామే, ఆ "కట్టు", ఆ కట్టు అడ్డు తగులుతూ ఉంటుంది. ఆ బోల్టు, ఆ బోల్టుని తగలనివ్వకండి. ముందు అది చాలా ఇంపార్టెంటు.

మూడోది ఉంది. ఇది కూడ మన సాధకులందరూ చేసేటటువంటి తప్పే. ఈ కథ చాలా మంది వినేఉంటారు కాని, ఇందులోని అంతరార్థాన్ని చూసుకోం మనం. "పునర్ మూషికో భవ" అని కథ పేరు. తిరిగి ఎలుక అయి పోయింది. ఈ కథని రకరకాలుగా చెబుతూ ఉంటాం. ఎన్ని రకాలుగా చెప్పినా అంతరార్థం ఏమిటంటే ఎన్ని గుళ్ళకు వెళ్ళినా, ఎక్కడకు వెళ్ళినా మనలో ఏ మార్పులు లేకుండా ఎలా ఉన్నవాళ్ళం అలాగే ఉంటున్నాం. (ఒక ఋషి జాలితో ఒక ఎలుకను యువతిగా మార్చి ఆశ్రయం ఇస్తే ఆ యువతి తనకు అందరికంటే గొప్పవాడైన వరుడు కావాలనుకొని సూర్యుడు కంటే మేఘాన్ని, మేఘం కంటే వాయుదేవుడ్ని, వాయుదేవుడు కంటే పర్వతాన్ని, పర్వతం కంటే ఎలుకను గొప్పగా భావించి తిరిగి ఎలుకగా మారిపోయి తనకు నచ్చిన ఆ ఎలుకను వివాహం చేసుకుంటుంది.)

**మూడవ కథ :** పాండవులు తీర్థ యాత్రలకు బయలుదేరారంట. శ్రీకృష్ణుడు వచ్చాడు. మేము తీర్థయాత్రలకు బయలుదేరాం, నీ ఆశీర్వాదం కావాలి అన్నారు. ఓ, దానికేం. ఆశీర్వాదం కావాలి కదా, ఇచ్చేస్తాను అన్నాడు. ఇచ్చేశా ఏం చేశాడంట, ఒక చెంబు ఇచ్చాడంట. చెంబు ఇచ్చి మీరెన్ని తీర్థాలలోకి వెళుతున్నారో, ఎన్ని చోట్లకి వెళుతున్నారో అన్ని చోట్లా మీరెన్నిసార్లు మునుగుతున్నారో అన్నిసార్లు ఈ చెంబును కూడ ముంచండి అన్నాడంట. భీముడున్నాడే భీముడికెప్పుడూ అన్నీ క్వశ్చన్సే, అన్నీ అనుమానాలే. మేం ఎన్నిసార్లు మునుగుతామో అన్నిసార్లు ముంచమంటున్నావ్ నేను పదిసార్లు మునగొచ్చు, అర్జునుడు మూడుసార్లు మునుగుతాడు, యుధిష్ఠురుడు ఒకసారి మునుగుతాడు. అన్నీ కలిపి ముంచాలా, ఏదో ఒకసారే ముంచాలా, ఇందులో సగం, అందులో సగంసార్లు ముంచాలా అంటూ రకరకాల ప్రశ్నలు వేశాడు. ఏం అక్కర్లేదు ప్రతీ చోటా ఒకసారి ముంచండి చాలు అన్నాడు. తర్వాత వాళ్ళు తీర్థ యాత్రలకు వెళ్ళి ఒక సంవత్సరంపాటు తిరిగారు. తిరిగొచ్చాక వాళ్ళు కృష్ణుడితో ఏదో చెప్పబోయారట. ఏదేది ఆ చెంబు ఏది అన్నాడట ఇచ్చాక "ఆహా! చెంబుది ఏం అదృష్టం? ఎంత పుణ్యం సంపాదించుకుందో కదా!" (మన తీర్థయాత్రలు, మన సాధనలు కూడ ఇలాగే ఉంటున్నాయి.)


**సందేశ తరంగాలు**
(మాష్టారి ఆడియో కేసెట్లు)

స్వర్ణయుగములో వస్తున్న ఆర్టికల్స్ టాలూకు కేసెట్లు మరియు వివిధ అంశాలపై మాష్టారు ఇచ్చిన ఆడియో కేసెట్లు ప్రక్కనున్న చిరునామా నుండి లభించును.

కేసెట్ వెల రు. 35/- (పోస్టేజి అదనం)

చిరునామా :
కె. సావిత్రి,
లక్ష్మీ మోటారు స్టోర్స్,
పాత బస్టాండ్ వద్ద,
గుంటూరు.
ఫోన్ : నెం. 235347 (నివాసం)




# ఎల్లలులేని ప్రపంచాన్ని స్థాపించటంలో భాగస్వాములవండి
# జీవితాన్ని చరితార్థం చేసుకోండి

(3-5-98న గుంటూరులో ఇచ్చిన ఉపన్యాసం)

## భక్తుడు అంటేనే పనికిరానివాడు అనే పరిస్థితిని మార్చండి

భక్తులు అంటేనే ఎవరికీ ఉపయోగపడకుండా జీవించేవాడు అనేటటువంటి ఒక అర్థం భారతదేశంలో బాగా వ్యాప్తి చెంది ఉంది. అందుకే ఎవరైనా వాళ్ళవాడు భక్తుడు అవుతున్నాడంటే భయం. ఇంట్లో వాళ్ళకి కాని, బయట వాళ్ళకి కాని ఎవరికైనా వాడు పూజలు చేస్తున్నాడంటే చాలా భయం వేస్తుంది. ఎందుకు భయం వేస్తుంది అంటే వాడు వాడికి పనికి రాకుండా పోవటమే కాకుండా కుటుంబ సభ్యులకి పనికిరాకుండా పోవటమే కాకుండా సమాజానికి బరువౌతాడు.

1965-66 సర్వే ప్రకారం భారతదేశంలో 60 లక్షల మంది కాషాయాంబరధారులు ఉన్నారు. ఒక్క వివేకానంద ప్రపంచాన్ని ఊపగలిగాడు. ఇప్పటికీ. మరి అరవై లక్షల మంది కాషాయాంబరధారులు 1960కే ఉన్నారు. ఆధ్యాత్మికత అంటే ఎవడికైనా భయం వేస్తోంది. అడుక్కు తినేవాడు, వాడికి పనికి రాకుండా, కుటుంబానికి పనికి రాకుండా, జీవించేటటువంటి ఒక చిత్ర విచిత్రమైనటువంటి పరాన్నభుక్కు, Parasite ఆధ్యాత్మిక దారిలో ఉన్నటువంటి వాడు అనేటటువంటి పరిస్థితిని మనం మార్చగలగాలి. మొదటి పాయింట్ అది గుర్తుంచుకోండి.

మనం చేసేటటువంటి ప్రయత్నంలో మొట్టమొదటి మనం ప్రపంచానికి అందించవలసినటువంటి సందేశం ఏంటంటే భగవంతుని యొక్క భక్తుడు ఏది చేసినా అది సంపూర్ణ విశ్వానికి మంగళకరమైనటువంటి పని అవుతుంది. అందరికి ఆహ్లాదము కలుగజేసేటటువంటి పని అవుతుంది. అంతే తప్ప ఇంకోళ్ళని బాధ పెట్టేటటువంటి పని కాదు. ఇది మీరు చాటి చెప్పగలగాలి. అంటే ఏమిటి? మేం చేస్తున్నాం అని చెప్తే ఏం లాభం? ప్రక్కవాడు గుర్తించగలగాలి. అలా గుర్తించటానికి తగినటువంటి జీవిత విధానానికి కావలసిన నియమాలు ఆధ్యాత్మిక మార్గంలో చాలా ఉన్నాయి.

## కార్యక్రమాల విస్తరణ గుర్తించి తొందరపడండి

ఈనాడు మనం చేస్తోన్నటువంటి కార్యక్రమం. ప్రత్యేకంగా అనేక సంస్థలు మనం పెట్టుకుని కార్యక్రమాలు చేస్తున్నాం. ఋషి ప్రణాళిక అవతరణ కూటమి సాధనా శిబిరము తర్వాత కనీసము అయిదారు ట్రస్టులు క్రొత్త క్రొత్తవి మనం పెట్టుకోవలసి వచ్చింది. దేవమాత గౌతమీ ట్రస్ట్ అనేది మనకు సరిపోలేదు. మన కార్యక్రమ విస్తరణ ఎంత ఎక్కువైందీ తెలుస్తే, మీరు ఎంత వెనకాతల పడుతున్నారో అర్థమైతే కొంచెం తొందరపడతారు. 1960 నుంచి నేను తొందరపెడుతున్నాను. కాని ఇప్పుడు ఇక మిమ్మల్ని తొందర పెట్టడానికి కూడ నేను మీకు లభ్యం కాను. ఇవాళ నేను చెప్పింది విని మీరు ఏదైనా చేయగలిగితే ఓ.కె. చేయలేకపోతే మీ అంతట మీరు అవస్థ పడాల్సిందే. మీకు మరలా వార్నింగ్ ఇచ్చి మీరు వెనకాతల పడిపోతున్నారు, మీరు ఏదో అనుకుని, చాలా గొప్పవాళ్ళం అనుకుని గంగలో దిగుతున్నారు అని చెప్పటానికి కూడ నాకు టైం ఉండదు. ఏవేం చేయబోతున్నాం, ఏవేం చేపట్టబోతున్నాం, ఏవేం చేస్తున్నాం అనే దానికి ముఖ్యంగా మూడు గుర్తుంచుకోండి.

## ఒకే ప్రపంచాన్ని స్థాపించే ప్రయత్నాలలో సహకరించి చరితార్థులు కండి

మన యొక్క సాధన, మన యొక్క ప్రయత్నాలన్నీ కూడ ఒకే ప్రపంచము స్థాపించటానికి జరుగుచున్నవి. రవి అస్తమించనటువంటి సామ్రాజ్యాన్ని ఎదుర్కోవటానికి ఒక గోచీ పెట్టుకున్న వ్యక్తి నించున్నాడు. గాంధీజీ. సాధించాడు కదా! ఎలా సాధిస్తాడో అనుకున్నారు. ఎలా సాధిస్తాడు? టైం వచ్చింది, సాధించాడు. అంచేత మీరు సాధిస్తారా. సాధించరా? నాకు తెలీదు. నేను సాధించగలుగుతానా, సాధించనా? అదీ తెలీదు నాకు. కాని అది జరుగుతుందది. ఆ జరిగే దాంట్లో మీ ప్రయత్నం కూడా ఉంటే ఒక భగత్‌సింగ్ గురించి చెప్పుకుంటున్నట్టో, ఒక వివేకానందని చెప్పుకుంటున్నట్టో, ఒక శ్రీరామశర్మ ఆచార్యను గూర్చి చెప్పుకుంటున్నట్టో, ఒక దయానంద సరస్వతిని గూర్చి చెప్పుకున్నట్టో మీ గురించి కూడ

చెప్పుకోబడుతుంది. లేదు, అనేక మంది పుట్టారు, అనేక మంది చచ్చారు. అందులో మనం కూడ ఒకళ్ళం. దానికేముంది అనేక క్రిమికీటకాలు పుడుతున్నాయి, చస్తున్నాయి. మనం పుడతాం, మనం చస్తాం. ఆ ఆవేదన అర్థం చేసుకోండి. మీకసలు చీమ కుట్టినట్టు కూడా ఉండటం లేదు. అదీ నా బాధ. ఒకే ప్రపంచము, ఎల్లలు లేని ప్రపంచము ఖచ్చితంగా ఈ రెండేళ్ళల్లో మూడేళ్ళల్లో వస్తుంది. దానికి మీరేదైనా సహకరించగలిగితే గొప్ప. పూర్వకాలంలో కూడా ఎందుకు! మన భగత్‌సింగ్ వాళ్ళని బ్రిటీష్ పోలీసుల యొక్క ఉచ్చు నుంచి దాటించటానికి అనేక మంది గృహిణులు, చేయకూడని పనులు కూడా చేసి వాళ్ళని దాటించారు. భగత్‌సింగ్ వాళ్ళు ఇరుక్కుంటే దాటించారని వాళ్ళ గురించి ఇప్పుడు చెప్పుకుంటున్నాం కదా! మిగతా వాళ్ళ గురించి ఏం చెప్పుకుంటున్నాం?

## సహకరించలేకపోతే పనిచేసేవాళ్ళకి అడ్డుతగలకండి

ఇంత మంది మహాత్ములు 5000 సంవత్సరాలనుండి కూడ ఈ 2000 సంవత్సరము లోపల ఈ సంఘటనలు జరగబోతున్నాయి అని చెప్పినా కూడ మీరు చేయటం లేదంటే మనం అసలు భారతీయులం కాదు. మనకి అసలు ధర్మం మీద నమ్మకం లేదు. ఇది ఒప్పేసుకుందాం. ఒప్పేసుకుని పనిచేస్తున్న వాళ్ళకి దయచేసి అడ్డు తగలకండి. ఈ సంస్థలో ఉండకండి. ఎంచేతంటే పని చేయని వాళ్ళు ఉంటే వచ్చే గొడవేంటి అంటే ఇది కలియుగం. Mass. పని చేయని వాళ్ళు ఎక్కువయితే, 51 మంది law (చట్టం) పాస్ కాకూడదని ఓటు వేస్తే మిగతా 49 మంది పని గోవిందా. వాళ్ళు చెయ్యాలనుకున్నా చేయలేరు వాళ్ళు. ఇక్కడ పని చేయని వాళ్ళ ముఠా ఎక్కువవుతోంది. నా అంతట నేను మీరు పనికిరారు దయచేసి వెళ్ళిపోండి అని గ్యారంటీగా ఈ రెండు మూడు నెలల్లో అంటాను. అలా అనిపించుకోకుండ మీరు బయటకు వెళ్ళిపోతే ఓ.కే. లేకపోతే నేను గ్యారంటీగా అంటాను. ఎంచేతంటే మీరు పని చేసేవాళ్ళకి అడ్డు తగులుతారు కనక. అంచేత. మీ మీద నాకు కోపం ఏం లేదు. మీరు హాయిగా, సుఖంగా ఉంటాను అంటే మిమ్మల్ని బాధపెట్టటానికి నేనెవర్ని? చాలా అన్యాయం అసలు. ఇంత ఎండా కాలంలో ఇలా రమ్మంటే ఏమైనా అర్థం ఉందా? మీరు చల్లగా ఏ మ్యాట్నీ షోకో వెళ్ళి పడుకుని ఉండేవాళ్ళు కదా!

## ఎల్లలు లేని ప్రపంచం కోసం శ్వాస యొక్క ధర్మం స్థాపించబడాలి

ఎల్లలు లేనటువంటి ఒక విశ్వాన్ని స్థాపించాలి. ఇది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. ఎల్లలు లేని విశ్వాన్ని స్థాపించటమంటే ఏమిటి? ఇప్పుడు మీరు ఢిల్లీ కెళ్ళాలనుకుంటే మీరు రైల్వే స్టేషనుకు వెళతారు, టికెట్ కొనుక్కుంటారు, వెళ్ళిపోతారు. ఒక వీసా, ఒక పాస్‌పోర్ట్ మీకు అక్కర్లేదు. అలాగే ప్రపంచంలో మనం ఎక్కడికైనా వెళ్ళిపోగలగాలి. అది రావాలి. వస్తుంది. కాని అది రావాలి, వస్తుంది అనటానికి పెద్దగా అడ్డు తగిలేదేమిటంటే, ధర్మము అంటే ఏమిటో మనకు తెలియటం లేదు. ఒకే విశ్వము రావాలి అంటే ముందు ఒకే ధర్మస్థాపన జరగాలి. వీళ్ళు ముస్లిమ్స్, వీళ్ళు క్రిష్టియన్స్,వీళ్ళు హిందువులు, వీళ్ళు జైనులు, వీళ్ళు కృష్ణ భక్తులు, వీళ్ళు రామ భక్తులు ముందు అది ఆపండి ఇంక. మనం గాయత్రీ భక్తులం కూడా కాదు మనం. ఏం భక్తులం? జీవించి ఉండేటటువంటి వ్యక్తుల యొక్క భక్తులం. శవము, శివము. తేడా ఎక్కడ చెప్తున్నారు? ఇంట్లో శవం ఉంటే వాడు ఎంత ప్రీతిపాత్రుడైనా సరే ఎంత గొప్పవాడైనా సరే ఏం చేస్తాం, తొందర తొందరగా తీసుకెళ్ళిపొండి అంటాం. శవానికి శివానికి తేడా ఎక్కడ వస్తోంది? ఊపిరాడుతుంటే వాడు కోమాలో ఉన్నా కూడ ఇంట్లో ఉంచుకుంటాం మనం. అమెరికాలో 15 యేళ్ళ బట్టి కోమాలో ఉన్న వాళ్ళు ఇంకా జీవించి ఉన్నారని అంటాం. కోమాలో ఉన్నా ఎందుకు జీవించి ఉన్నారు? వాళ్ళల్లో శ్వాస ఆడుతోంది కనక. మనం ఆ శ్వాస యొక్క భక్తులం. ఆ గాయత్రీమాత యొక్క భక్తులం. ఆ శ్వాసనుపయోగించుకొని ప్రపంచమంతటా శ్వాస పీల్చుకుంటున్నటువంటి విజ్ఞానాన్ని, ఆ గాయత్రిని (శ్వాసని) తెలుపుతున్నటువంటి విజ్ఞానాన్ని తెలుసుకున్నటువంటి ధర్మాన్ని మాత్రమే మనం పాటించబోతున్నాం. మన ధర్మమేమిటో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. శ్వాస. శ్వాస ఉన్న మనిషిని ఇంట్లో ఉంచుతాం. శ్వాస పోయిన వ్యక్తి ఎంత గొప్పవాడయినా, మనకి అతని మీద ఎంత ప్రేమ ఉన్నా మనం ఇంట్లో ఉంచటం లేదు. గెంటేస్తాం. ఉంచం కదా! అదీ మన ధర్మం.

## శ్వాస పీల్చే ప్రతి వ్యక్తీ భగవత్స్వరూపుడే

శ్వాస. శ్వాస మనం మాత్రమే పీలుస్తున్నామా? శిల్పుల్ని అడిగితే రాళ్ళు కూడ పీలుస్తున్నాయి అంటారు. చెట్లు



పీలుస్తున్నాయి అనటానికి మనకి డౌటే లేదు. పక్షులు పీలుస్తున్నాయి. ఆకాశం, ఆకాశంలో కూడ పల్సేషన్స్ ఉంటాయి. కోట్ల కోట్ల సంవత్సరాలకి ఒకసారి అలా తగ్గుతుంది, ఒకసారి అలా పెరుగుతుంది. దాన్నే మనం ప్రళయం అని పిలుస్తూ ఉంటాం. అంచేత ఈ ధర్మాన్ని, శ్వాస యొక్క ధర్మాన్ని అర్థం చేసుకుని, ఆ విధంగా జీవించేటటువంటి వ్యక్తులను మనం ఫాస్ట్‌గా తయారుజెయ్యాలి. ఆ విధంగా తయారుజేసి, ఆ శ్వాస యొక్క ధర్మాన్ని అర్థమయ్యేటట్టు చేసి, ఆ శ్వాసయొక్క ధర్మాన్ని ప్రపంచానికి అందించాలి. ఇంక మనము ముస్లింలము కాము, క్రిస్టియన్స్ కాము. క్రైస్ట్ ఒక్కడే మన గురువు కాదు, ప్రాఫెట్ మహ్మద్ ఒకడే మనకు వక్త కాదు, ఋషులు ఒక్కళ్ళే మనకు వక్త కాదు. శ్వాస పీలుస్తున్నటువంటి ప్రతీ వ్యక్తీగూడా భగవత్స్వరూపుడే. రాయి ఉంది. ఆ రాయిలోంచి కృష్ణ విగ్రహం రావాలి అంటే రాయికి మనం ఏమైనా కలుపుతున్నామా, తీసేస్తున్నామా? ఒక బండ రాయి ఉంది. అందులోంచి ఒక దత్తాత్రేయుడి విగ్రహమో, కృష్ణ విగ్రహమో మనం తీసుకోవాలి. తీసుకోవాలి అంటే ఆ రాయికి మనమేం కలపం. ఆ రాయిలో ఉన్నవి తీసేస్తాం. ముందు అది నేర్చుకోండి. ఆధ్యాత్మికత అంటే నాకు నాలుగు బిల్డింగులు ఉన్నాయా, నాకు నాలుగు లక్షల రూపాయలున్నాయా, నాకు నాలుగు కోట్ల రూపాయలున్నాయా? నేను సాయి అనేసరికల్లా నాకు రెండు బిజినెస్ ఆర్డర్స్ వచ్చాయి! నాన్సెన్స్! అది అసలు ధర్మమే కాదది. అలాంటి ధర్మాన్ని పాలించేటటువంటి వ్యక్తులుగా మీరు మారకండి. మీరు ఆ పుస్తకాన్ని తగలెట్టండి. ఈ మహిమల గురించి, దాన్ని గురించి చెప్తారే ఆ పుస్తకాల్ని మీరు తగలెట్టండి. నేను ఒకసారి సాయి అన్నాను కాలునొప్పి తగ్గిపోయింది! హాస్పిటల్స్ అన్నీ మూసెయ్యాలప్పుడు. సాయి అనుకుంటే చాలుగ, మరి ఎందుకు హాస్పిటల్స్? ఆ సత్యసాయి ఎందుకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టించాలి. సాయి అనుకుంటే రోగ నివారణ అయిపోతుందని ఆయనకి తెలియదా? ఆయన ఏమన్నా పిచ్చివాడా? ఆ మాత్రం కామన్‌సెన్స్ కూడా లేని దద్దమ్మలు ధర్మంలో చేరటం వల్ల ఈ గతి పడుతోంది. ఈ రెండేళ్ళల్లోను జాగ్రత్తగా ఈ భావన అర్థం చేసుకోండి. ఒకే ధర్మము. శ్వాస ఎప్పుడూ ఆగదు. శ్వాస ఆగితే జీవితమే ఆగిపోతుంది.

## లక్ష్యమేమో ఎల్లలు లేని ప్రపంచము - మన గడప దగ్గరే ఎల్లలాయె!

మీ కార్యక్రమాలకి ఒక టైమ్ పెట్టుకుని ఈ టైమ్‌కి మాత్రమే చెస్తాను, ఇది పడుకునే టైము అని మీరు పెట్టుకోకండి. లక్ష్యమేమిటి? ఎల్లలు లేనటువంటి ఒక విశ్వాన్ని తయారు చేయాలి మీరు. కాని మీ ఇంట్లోనే ఎల్లలు. వాళ్ళు మన ఇంటికి వచ్చారనుకోండి భరించలేం, వాళ్ళెవరో వచ్చారనుకోండి భరించలేం. నచ్చదు మనకి. ఫలానా వాళ్ళుకే రావాలి. ఎల్లలు లేని కుటుంబాన్ని, ఎల్లలు లేనటువంటి విశ్వాన్ని స్థాపించేటటువంటి వాళ్ళు ఎలా ఉండాలి? ఎల్లలు లేకుండా ఉండాలి. కబుర్లు మాత్రమే ఎల్లలు లేని ప్రపంచం. ఎల్లలు లేని ప్రపంచాన్ని స్థాపిస్తాం అంటాం. మన గడప దగ్గరే ఎల్లలు. అది ఎలా చేస్తామో చూసుకోండి. నేను చెప్తోన్నది అర్థమయినా, అర్థమవక పోయినా కంగారు మాత్రం పడకండి.

## సృష్టి పరంపరలో మొదటిసారిగా 14 భువనాలతోను సంబంధం పెట్టకోగలిగే పరిస్థితులు

ప్రపంచంలో ఇంత వరకు ఎప్పుడూ కూడ ఇటువంటి మహాభారతము రాలేదు. ప్రపంచం అంతా కూడ, సృష్టి అంతా కూడ ఒకే కుటుంబంగా మారగలిగేటటువంటి వైజ్ఞానికమైనటువంటి స్థాయి రాలేదు. సృష్టి పరంపరలో మొదటిసారి ఇప్పుడే వస్తుంది. అంచేత ఇది క్రొత్తది. కంప్లీట్‌గా క్రొత్తది. దాని నియమాలు మీరు నిర్ణయించుకోవలసిందే. ఆ నియమాలు ఆచరింపజేయటానికి 14 భువనాలతో శ్రీ జగన్మాతృకా పీఠం (అద్దంకి సమీపంలోనున్న సింగరకొండ వద్ద) ఆవిర్భవించింది. 14 భువనాలలోను కూడ ఉండేటటువంటి, శ్వాస పీల్చుకుంటున్నటు వంటి రకరకాల మనుష్యులతో, మనుష్యులతో అంటున్నాను జాగ్రత్తగా అర్థం చేసుకోండి. యక్ష, కిన్నెర, గంధర్వ, కింపురుష, దానవులు, నాగలోకము-లోకములన్నింటితోను మీరు సంబంధాలు పెట్టుకోవాలి.

## ఎండలో ప్రక్క ఇంటికే వెళ్ళలేరు, ఇంక బుధగ్రహానికి ఏం తీసుకెళతాను!

మీకు దమ్ముంటే ఈసారి జూన్‌లోనే బుధగ్రహానికి తీసుకొని వెళతానని చెప్పాను నేను. బుధగ్రహానికి ఏమిటి, అసలు మీరు ఎండలో ప్రక్క ఇంటికే వెళ్ళలేకుండా ఉన్నారు. ఇంక బుధగ్రహానికి ఏం తీసుకెళతాను మిమ్మల్ని. తీసుకెళ్ళ లేను. అందుకే కేంప్ కేన్సిల్ అన్నాను. కోపం వల్ల కాదు. మీ యొక్క లేజీనెస్ (బద్ధకం), ప్యూర్ లేజీనెస్. నేనేం చేయాలి? పుస్తకాల్లో వ్రాస్తున్నాను, పుస్తకాల్లో చెప్తున్నాను ఏం చేస్తున్నారు మీరు? మరి నన్నేం చేయమంటారు? బాగుంది

మాష్టారు? మేం వస్తాం, మమ్మల్ని బుధగ్రహానికి తీసికెళ్ళిపోండి అంటే ఏం తీసుకెళ్ళేది? ఆస్ట్రనాట్స్‌ని తీసుకెళ్ళాలంటే ఎంత ట్రైనింగ్ కావలసివస్తోంది? ఏది, ఆ ట్రైనింగ్ నేను ఎక్కడ నుంచి ఇచ్చేది. పుస్తకాల్లో ఉంది. నేను వ్రాసిన ప్ర పుస్తకంలోను, స్వర్ణయుగంలో వస్తోంది, యుగసంధి ప్రబోధంలో వస్తోంది, కాస్మిక్ విజన్‌లో వస్తోంది. ఎందుక మాష్టారు అది చదవటం, మాకంతా వచ్చు! మీకంతా వస్తే, అయితే పదండి నేనిప్పుడే మిమ్మల్ని బుధగ్రహా తీసుకెళతాను. నేను ఏం చెప్తున్నానో అర్థమయిందా?

## ప్రపంచాన్ని మార్చటానికి గురువులు మానవజాతి మీద ఆధారపడిలేరు

జగన్మాతృకా పీఠము. The world Mother Trust. ఇది ఒక గాయత్రీమాతకి సంబంధించినటువంటి ట్ర కాదు. ఒక లలితాదేవికి సంబంధించినటువంటి ట్రస్ట్ కాదు. 14 భువనాలలోను జీవించేటటువంటి ప్రతీ జాతి- య గంధర్వ, కిన్నెర, రాక్షసులు అందరూ. అమృతాన్ని సాధించాల్సి వచ్చిందంటే దేవతల ఒక్కళ్ళతోనే అవదు. రాక్షసులు కూ సహాయపడ్డారు. పడాలి. మీరు కూడ ఎంత మంది సహాయం తీసుకోవాలో! మీరే కలిసి మెలిసి ఉండలేకపోతున్నారు, ఇం మీరు ఇంకొకళ్ళ సహాయం ఏం తీసుకుంటారు? నేను ఏమని చెప్పేది? అంత పెద్ద దృష్టి కోణం ఉన్నటువంటి వ్యక్తు జీవిత విధానం ఇలా ఉంటే మనం ఎలా ముందుకు వెళతాం అని? అదీ నా ఆవేదన. అంతే తప్ప మిమ్మల్ని తిట్టే హక్ నాకు లేదు. ఏం హక్కు ఉంది. నా శరీరమే నా మాట వినటం లేదు. ఇంక మిమ్మల్ని నేనేం తిడతాను? కాని మీ యొ లక్ష్యం గుర్తు చేస్తున్నాను నేను. అది ఈ రెండేళ్ళల్లోను జరుగుతుంది. మీరు చేసినా చెయ్యకపోయినా జరుగుతుం ఎంచేతంటే ఈ 14 భువనాలలో ముఖ్యంగా మానవేతర భువనాలలో వాటికి చెప్పింది చెయ్యటమే అలవాటు. వా ఇంటెలిజెన్సీస్ అని పేరు పెడదాం మనం. ప్రజ్ఞ అని, ప్రజ్ఞా పుత్రులని గురువుగారు పెట్టారు. మన మీద ఏదో గాబరా పడిపోయి, ఆధారపడిపోయి ఆయనేం ప్రపంచాన్ని మారుస్తాను అనుకోవటం లేదు. ఇవాళ గురువు అన్నవా రేపు వీడేం గురువు అంటారు. నన్ను ఎవరైతే శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులకి పరిచయం చేశాదో అతను తరు మాతాజీని "మోటీ" అనేవాడు. నేనూ మోటీ అనే అంటాను. లావుగా ఉన్నవాళ్ళను సన్నగా ఉన్నారని ఎలాగంట మాతాజీ అందంగా ఏం లేదు. ఆవిడ రంభ ఏం కాదు. ఎవడంటాడు? కాని ఆవిడలోనున్నటివంటి ఆ శక్తి? ఫి వీడికేదో ఒకసారి పాదదర్శనం ఇవ్వలేదనో, వీడిని చూసి ఒకసారి ఏదో నవ్వలేదనో, ఏంటి రామకృష్ణా! ఇంక మో పాస్ నహీ జానా అన్నాడు. ఠీక్‌హై, నహీ జాయేంగే అన్నాను. అయిపోయింది, ఆ మాతాజీ కాస్తా మోటీ అయిపోయి ఇదీ మన ప్రేమ, భక్తి. అంటే మీ ఉద్దేశ్యం ఇలాంటి వాళ్ళను నమ్ముకుని వాళ్ళు ప్రపంచాన్ని మార్చేస్తా మనుకుంట మానవుల మీద ఆధారపడి చచ్చినా ఎవడూ ఏ పనీ చేపట్టడు. వాళ్ళు మిగతా వాళ్ళ మీద ఆధారపడుతున్నారు. అం చెప్తున్నాను. కాని మనకు ఒక ఛాన్స్ అది. ఒక అవకాశం. ఒక మంచి పని చేశామనేటటువంటి తృప్తి. అంతకంటే ఇ లేదు.

## మీరు ఏది ముఖ్యమనుకుంటున్నారో మీ ఆచరణే చెప్తోంది

అంచేత ఈ జగన్మాతృకా పీఠములో 6వ తారీఖున జరిగే కార్యక్రమాన్ని చూడండి అక్కడ. దానికి సహకరించ అక్కడికి ఎలా వస్తాం మాష్టారు? వస్తుందో రాదో తెలీని, ఎందుకూ పనికిరాని ఉద్యోగ పరీక్షకో, ఎంట్రన్స్ టెస్ట్ అంబాలా కేంట్ కో పోయి ఒక చెట్టు క్రింద కూర్చుని అక్కడ నైట్ అండ్ డే మీ ఖర్చు మీరు పెట్టుకుని ఎంట్రన్స్ వ్రాస్తారు. ఇంతా చేస్తే అది రాదు. దానికి మాత్రం మీకు అవకాశం చాలా ఉంటుంది. ఇక్కడ ప్రపంచాన్నం మార్చివేసేటటువంటి ఒక శక్తి కేంద్రాన్ని పెడుతున్నామంటే మీరు రాలేరు. మీకు అర్హత ఉందో లేదో దీన్ని బట్టి తెలుస్తే నేనేం చెప్పలేను. నేనేం మిమ్మల్ని క్రిటిసైజ్ చెయ్యలేను. మీకు ఏది ముఖ్యం? బి.ఎస్.సి. పరీక్ష వ్రాస్తున్న వాడు చెల్లెలు పెళ్ళండి అన్నాడు. పెళ్ళికి అటెండ్‌కా, ఆ సంవత్సరం డిగ్రీ రాదు. పెళ్ళి ముఖ్యమా, డిగ్రీ ముఖ్యమా? నీ మీ కుటుంబ బాధ్యతలు ముఖ్యమా, కుటుంబంలో చేస్తున్నటువంటి పనులు ముఖ్యమా? ఇది ముఖ్యమా? నిర్ణయించుకోండి. నేను చెప్పలేను. కాని మీరు చేసే పనులు మీరు ఏది ముఖ్యమనుకుంటున్నారో మీకే చెప్తాయి. నోటితో చెప్పక్కర్లేదు. మీరు ఏది ముఖ్యమనుకుంటున్నారో ఆచరణ చెప్తుంది. మిమ్మల్ని మీరు మోసగించుకుని, ఇత మోసగించటానికి ఈ క్షణం నుంచి ప్రయత్నించకండి. మీకు మీ కుటుంబ బాధ్యతలు, మీ సుఖము అదే ముఖ్యమను హాయిగా జీవించండి. మా అమ్మకి నేను సహాయం చేయటానికి వంటింట్లోకి వెళ్ళేవాడిని ఇప్పటికీ నాకది వేదవాక్ నా మొదటి గురువు మా అమ్మే. "నాన్నా! దయచేసి నువ్వు వంటింట్లోకి రాకపోవటమే పెద్ద సహాయం" అంది.



మనము ఈ అధ్యాత్మిక సంస్థలలో ఉండకపోవటమే పెద్ద సహాయమేమోనని అనిపిస్తుంది నాకు. చేసేవాళ్ళని చెయ్యనివ్వం నరికదా, చెడగొడుతూ ఉంటాం. ఎందుకిది చెప్తున్నానంటే మీరు చేయదలుచుకుంటే come out and do it (బయట కొచ్చి చెయ్యండి). ఇప్పుడింక మీతో మాట్లాడటానికిఈసారి నాకు ఇంత టైము కూడ ఉండదు. అందుకే అన్ని ప్రోగ్రామ్స్ కాన్సిల్ చేశాను. ఎందుకు కాన్సిల్ చేశానంటే ఈ ప్రోగ్రామ్స్ ఉంటే వర్క్ చేసేవాళ్ళకి వర్క్ చేయటానికి టైముండదు పాపం.

## అన్ని మతాల వారి నిత్యజీవితం ఒకేలా ఉండటమే ఒకే ధర్మస్థాపన పరిస్థితులకు సూచన

జగన్మాతృకా పీఠము. జగన్మాతృకా అంటే ఏమిటో అర్థమయింది కదా! ఏమిటి జగన్మాతృకా పీఠము అంటే? ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని రకాల జీవాలు, గుర్తుంచుకోండి అన్ని రకాల జీవాలు ఉమ్మడిగా ఈ ధర్మాన్ని ప్రచారంలోకి తీసుకు రాబోతున్నాయి. ఆ ధర్మం వస్తుంది? ఇప్పుడు పేరుకు ధర్మాలు ఉన్నాయి తప్ప, ఆచరణలో ఆ ధర్మాలు లేవు. అందరూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు, అందరూ వాళ్ళ వాళ్ళ పనులు చేసుకుంటున్నారు. వారు ఏ ధర్మానుయాయులైనా వారి నిత్యజీవితాలు చూస్తే వాళ్ళ ఇళ్ళల్లో అయినా, ఎక్కడయినా ఒకలాగే ఉంటాయి. అంతే కదా! వాడు జైన్ అయితేనేం, వాడు ముస్లిం అయితేనేం, వాడు హిందూ అయితేనేం వాడు ఏ మతమయినా పెట్టుకోవచ్చు. వీలయితే ఆ మతం పేరిట ప్రక్కవాడ్ని పొడిచెయ్యొచ్చు. కాని వాడి యావరేజ్ లైఫ్ చూసుకుంటే అందరి లైఫ్‌లాగే వాడూ జీవిస్తున్నాడు. ఒకే ధర్మానికి కావలసినటువంటి బీజాలు పడిపోయి ఉన్నాయి. ఏ ధర్మానికి సంబంధించినటువంటి ఆచరణను పరిపూర్ణ నిష్ఠతో ఏ వ్యక్తీ పాటించటం లేదు.

## ఒక్క స్టూడెంటూ లేని యూనివర్సిటీ

శ్వాసకు సంబంధించినటువంటి, గాయత్రీ విజ్ఞానానికి సంబంధించినటువంటి, ప్రపంచంలో ఉన్నటువంటి సూర్యుడు చుట్టూ తిరిగేటటువంటి తొమ్మిది గ్రహాలయొక్క విజ్ఞానము - ఆ ధర్మము మనకి రాబోతోంది. ఆ ధర్మానికి నాంది ప్రస్తావన కాకుహాయిలో గ్రహ ప్రదక్షిణలు, స్థల ప్రదక్షిణల రూపంలో ఇచ్చేశాం. దిక్కులు అందరికీ ఒకటే. తూర్పు దిక్కు తెలుగు వాడికైనా ఒకటే, మహారాష్ట్రియన్‌కైనా ఒకటే, క్రిస్టియన్ కైనా ఒకటే. ఏ ధర్మంతోను సంబంధం లేనటువంటి ప్యూర్ నాస్తికుడికైనా తూర్పు తూర్పే, దక్షిణం దక్షిణమే, ఉత్తరం ఉత్తరమే. మారదు కదా! దాన్ని బేసిస్ చేసుకున్నాం మనం. వారాలలో ఉన్నటువంటి గ్రహాల యొక్క ప్రభావాన్ని బేసిస్‌గా చేసుకుని ఒక యూనివర్సిటీలాగ ఆ విజ్ఞానాన్ని అందించటానికి మనం ప్రయత్నిస్తే నాకు స్టూడెంట్స్ కనిపించలేదు. మేం స్టూడెంట్స్‌ని చేర్చాం మాష్టారు! సకల సమర్థ సద్గురు విశ్వవిద్యాలయాన్ని స్థాపించి 3 యేళ్ళు అయిందనుకుంటాను. ఇంత వరకు ఒక్క స్టూడెంటు కూడా సిలబస్ ఏమిటి, కోర్సు ఏమిటి, మాకు పరీక్షలు పెడతామన్నారు, పరీక్షలు ఏవి అని అడగలేదు. మనకిదున్నటువంటి ఆర్తి ఇది. ఆరి ఆర్తిని నేను పుట్టించాలా? మీకు నేను ఎక్కడ పుట్టించేది? మీరు నా వెంటపడి తరుముతే అతి కష్టం మీద ఏమైనా చేయగలను కాని, మీ వెంటపడి నేనెక్కడ తరిమేది.

వివిధ పీఠాల్ని మనం ఈ మూడు నాలుగు రోజుల్లోనే ఏర్పాటు చేశాం. బాగానే ఉంది కాని, అక్కడికి ఎవడైనా చదువుకోవటానికి వస్తే కదా! 1980లో నేను ఉద్యోగంలో జాయిన్ అయినప్పుడు మా కాలేజీలో స్పెషల్ తెలుగు ఉంది. సంవత్సరాల వరకు ఒకడే స్టూడెంట్. లెక్చరర్‌కి ఉద్యోగం పోతుందేమోనని చెప్పి ఆ ఒకే స్టూడెంట్‌తో పని యించాం. చివరికి ఇంక ఇప్పుడు అది కుదరలేదు, స్పెషల్ తెలుగు ఎత్తేశాం. ఈ ట్రస్టులన్నీ ఉంటాయా, ఉండవా? కు తెలియాల్సిన పని లేదు.

## ని చేయదల్చుకున్న వారికి స్వాగతం!

నాకు అంతకంటే మీకు చెప్పకూడని ముఖ్యమైన పనులు కొన్ని చేయాల్సినవి ఉన్నాయి. కాని ఇవి ఇంత తొందరగా దుకు పెట్టాను అంటే మీకు ఇంట్రస్ట్ ఉండి, మీరు దీంట్లో సహాయపడగలిగితే ఇంక అక్కడికి వెళ్ళి యపడండి. నాకు ఇంట్రస్టు ఉంది, కాని నేను ఏం చేయగలను? నాకు తెలీదు. అవకాశం మాత్రం పూర్తిగా న్నాను. ఇంతకంటే ఓపెన్ ఇన్విటేషన్ ఎక్కడ, ఏ సంస్థలోను కూడ మీకు లభించదు. మీరు ఎవరు, ఏం

చేస్తున్నారు, మీ అర్హతల గురించి నేను అడగటం లేదు.

అగ్ని విద్య గురించి తెలుసుకోవాలనుంటే 'కాకువాయి' వెళ్ళిపోండి.

సూర్య విద్య గురించి తెలుసుకోవాలనుంటే 'సంబూరు' వెళ్ళిపోండి.

ఏడు రంగుల విజ్ఞానం గురించి తెలుసుకోవాలని ఉంటే మేదరమెట్ల దగ్గర ఉన్న 'ఎర్రబాలెం'కి వెళ్ళిపోండి.

చంద్రుడి యొక్క విజ్ఞానం తెలుసుకోవాలని ఉందా, రేపల్లె దగ్గర ఉన్న 'కొత్తపాలెం' వెళ్ళిపోండి.

గురు సాంప్రదాయం, గురువులు గురించి తెలుసుకోవాలని ఉందా, 'వేటపాలెం' వెళ్ళిపోండి.

శ్వాస, గాయత్రి గురించి తెలుసుకోవాలని ఉందా, 'సింగరకొండ' వెళ్ళిపోండి.

భగవద్గీత గురించి తెలుసుకోవాలనుంటే 'చిన్నగొల్లపాలెం' వెళ్ళిపోండి.

ఇళ్ళ దగ్గర మాత్రం కూర్చోకండి. ఇళ్ళల్లోనే సాధనలు చేసేసుకుంటాం, చదివేసుకుంటాం అని అనవసరంగా పె[…] గందరగోళం పడకండి. మీ ఇష్టం, మీరు ఎన్ని పీఠాలలో యాక్టివ్‌గా పని చేస్తారో. కాని నా అంతట నేను పని చెప్పను[…] నా పనులు నేను చేసుకుంటూ వెళ్ళిపోతాను. శ్రీ కలానిధి ట్రస్ట్‌లో మేం ఇలా చేశాం మాస్టారు, నెక్ట్ ఏ[…] చెయ్యమంటారు అంటే చెబుతాను. జ్ఞానసాగర ట్రస్ట్‌లో ఇది చేశాం, నెక్ట్ ఏం చెయ్యమంటారు అంటే చెబుతాను[…] నా అంతట నేను చెప్పను. ఇది మాత్రం ఫైనల్. ఎవరు ఏ పని చేయదల్చుకుంటే అది చెయ్యండి. పని చేస్తున్నవాళ్[…] అర్ధరాత్రి 12 గంటలకి నా దగ్గరకి వచ్చినా నాకభ్యంతరం లేదు. అర్థమయింది కదా!

- స్వస్తి


మాస్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సందేశాలను ప్రపంచానికి అందిస్తున్న ఈ క్రింది మాస పత్రికలకు చందాదారులుగా చేరి, మీ బంధుమిత్రులను కూడా చందాదారులుగా చేర్పించి స్వర్ణయుగ ఆగమన ప్రయత్నాలకు భాగస్వాములు కండి.

**Cosmic Vision**

(English Monthly)



Subcribe now to Cosmic Vision. Understand the Divine plan. Become a Co-worker along with Mastersand Angles. Understand the laws of nature.

**Annual Subscription: Rs.120/-**

By Cheque / D.D. to
**Mr. Srikara Murthy,**
Sapta Rishi Publishing House,
Geetha Nivas, Behind : Hindu College,
**GUNTUR.** Ph : 225822

**యుగసంధి ప్రబోధం**

(తెలుగు మాసపత్రిక)



ఈ యుగసంధి సమయంలో అమలు జరుగవలసిన దైవీ ప్రణాళికలు, జరుగుతున్న కార్యక్రమాలు అర్థము చేసుకొనుటకు, వీటిలో భాగస్వామ్యము వహించుటకు యుగసంధి ప్రబోధం పత్రికకు చందాదారులుగా చేరండి.

సంవత్సర చందా : రు.36/-
జీవిత చందా : రు. 450/-

మనియార్డరు ద్వారా :
**I. విజయభాస్కర రెడ్డి,**
ఎడిటర్, యుగసంధి ప్రబోధం,
అడ్డరోడ్, సంతమాగులూరు P.O.& M.
ప్రకాశం జిల్లా 523 302




# ఏడు రత్న కోశముల రాశి ఈ దైవ శరీరము

కుండలిని గురించి చర్చించేటప్పుడు చాలాసార్లు షట్చక్రాలను గురించిన ప్రసంగం వస్తుంది. సహస్రార చక్రం, [స]హస్రదళ కమలం వీనిలో ముఖ్యమైనది. అన్నిటికన్న పైన ఉన్నది పెద్దది. సూత్ర సంచాలనం (Direction) [చే]స్తుంది. అందువల్ల అసామాన్యమైనది. వెన్నెముకలో నున్న ఐదు చక్రాలు, భ్రూమధ్యంలో గల ఆజ్ఞాచక్రంతో [స]హస్రార రూపంలో మస్తిష్కంలో గల మొత్తం ఏడు చక్రాలు విడివిడిగా ఉండి శక్తి వెల్లాచెదురుగా ఉంటుంది.

సప్తలోకాలు వర్ణింపబడ్డాయి. ఇవి భూః భువః స్వః మహః జనః, తపః సత్యం అని పిలవబడుతున్నాయి. ఇస్లాం [ధ]ర్మములో గూడా ఖుదా ఆకాశంలో ఏడవ పొరపై ఉన్నట్లు చెప్పబడింది. పృథ్వి ఒక్కటే అయినా దానిమీద గూడా [ఇ]సుక, రాళ్ళు, వృక్షములు, వనస్పతులు ఖనిజములు, ప్రాణులు, జలచరములు అనే ఏడు రకాలు ఉన్నాయి.

ఏడు లోకాలు పైన ఆకాశంలోకి చూస్తే, గ్రహ నక్షత్రాలలో ఎక్కడా ఏమీ కనిపించవు. క్రిందకు చూసినా కూడా […]ంతే. అవి మనుష్య శక్తిలో మాత్రమే కనిపిస్తాయి. పైన క్రింద ఎక్కడ చూసినా విశ్వము యొక్క శక్తి అంతా పిండంలోనే […]న్నది. అందువల్ల ఎక్కడో వెదకటం కంటే, తనలోనే అన్వేషిస్తే పరిచయం కలుగుతుంది.

ఆయుర్వేదం ప్రకారం శరీరంలో సప్తధాతువులున్నాయి. రసము, రక్తము, త్వచ, మాంసము, అస్థి, మేధో, […]క్రములు అవి. అవి ప్రత్యేకంగా కనిపించినా, ఒకదానితో ఒకటి సంబంధం కలిగి వున్నాయి. ఈ ఏడూ కలసి సమగ్ర […]రం తయారవుతుంది. వ్యక్తి శక్తిని గురించి యోచిస్తే అందు ఏడు విస్తృతులున్నాయి. అవి పొడవు, వెడల్పు ఎత్తులతో […]డి హాలోగ్రఫీ యొక్క మూడు విస్తృతులు గాక నాల్గవది Time sense (Special orientation) ఐదవది Anti [m]atter, పరోక్ష జగత్తు యొక్క పదార్థం ఉన్నది. ఈ పరోక్ష పదార్థం అనే ఐదోది వ్యక్తిగతంగా ఛాయా శరీరం-[…]ంద్రియ సామర్థ్యం మొదలైన రూపాలతో కనిపిస్తుంది. ఆరవది విచారణ, ఏడవది సంవేదన. రసోవైసః; […]ధనముక్తిగా గ్రహించవచ్చు. మొదటి నాలుగూ జడములు, చివరి మూడు చేతనములు.

శ్రీరామచంద్రుడు వాలిని చంపేముందు, సుగ్రీవునికి ఒకే బాణంతో ఏడు తాటిచెట్లను పడగొట్టి చూపించాడు. తన [ప]రాక్రమం యొక్క ప్రమాణం చూపాడు. ఆ ఏడు తాడిచెట్లు వస్తుతః సూక్ష్మ శరీరంలోని ఏడు చక్రాలు. వీటి వేధనము […]గా జరగకపోవటంవల్ల అభిమన్యుడు పద్మవ్యూహం నుండి బయటపడలేకపోయాడు. ఈ రీతిగా కుండలిని […]మూల్య సంపద. ఇది చక్రాల రూపంలో ఉన్న బోనులో బంధింపబడి ఉన్నది.

ఏడు చక్రాలు ఈవిధంగా ఉంటాయి. (1) మూలాధారము, (2) స్వాధిష్ఠానము, (3) మణిపూరము, (4) [అనా]హతము, (5) విశుద్ధము, (6) ఆజ్ఞా. (7) సహస్రారము. బ్రహ్మరంధ్రంలో ఊర్ధ్వగమనంలో చివరి మజిలీ సహస్రార […]ం లేదా సహస్రదళ కమలం, సహస్రఫణ సర్పంగా చెప్పబడింది. ఏడు ఎండోక్రయిన్ గ్రంధుల్లోనూ, మాస్టర్ […]డ్‌గా పిట్యూటరీ మన్నించబడింది. ఆరు చక్రాలు, ఆరు ఋతువుల వలె ఒక క్రమంలో ఉండి, ప్రత్యేకంగా […]టాయి. ఆరు మజిలీలు రాళ్ళుగా ఉండి, ఏడవ మజిలీగా రాయిగాక దేవాలయముగా నిర్మింపబడుతుంది. (సప్త […]రాలలో ఏడవది మధ్యది దేవాలయం)

ఈ ఏడు చక్రాలనే ఒక తరహాకు చెందిన యోగులు సప్తశరీరాలుగా మన్నిస్తారు. (1) స్థూలశరీరం (physical [bo]dy) (2) సూక్ష్మ శరీరం (Etheral body) (3) కారణ శరీరం (Astral body) (4) మానస శరీరము (Mental [bo]dy) (5) ఆత్మిక శరీరం (Spiritual body) (6) దేవ శరీరం (Cosmic body) (7) బ్రహ్మ శరీరం (Divine [bo]dy). ప్రత్యక్షంగా కళ్ళతో స్థూలశరీరాన్ని చూడవచ్చు. సూక్ష్మ చక్షువులతో గ్రహిస్తే మరో లోపలి శరీరంలో […]చనలు జన్మిస్తుంటాయి. రాగద్వేషాలు, మానావమానములు, తన-పరాలు, సంతోషం-దుఃఖం, కలయిక - […]వడం, చేదు - తీపి మొదలైన అనుభూతులు కలుగుతాయి. ఇది ఈథరిక్ శరీరం. దీన్నే థియోసఫిస్టులు ఈథరిక్ […]ల్ అని పిలుస్తారు. ప్రాణమయకోశంతో సమానంగా భావిస్తారు. కాని అది ఇంత కంటే విస్తృతపరిధిలో ఉంటుంది. Bioplex రూపంలో చూడబడింది. Man visible - Invisible లో దీన్ని గురించి Lead Beater వివరిస్తాడు. అయడియోస్ఫియర్ అని గూడా అంటారు.

[మ]ూడవ శరీరం ఆలోచన, తర్కం, బుద్ధి, ప్రజ్ఞలకు సంబంధించింది. దీని వికాసం వల్ల వ్యవహారం, సభ్యత, […]త, అభిరుచి, సంస్కృతి కలుగుతాయి. మానవ శరీరములో కళాత్మక రసానుభూతి కలుగుతుంది. కోమల భావ […]దనలు మేలుకుంటాయి. నాల్గవ శరీరం మానస శరీరం. ఇందులో మహత్వాకాంక్షలు ఉంటాయి. సాహసం,

పరాక్రమం పరిపక్వమవుతాయి. దీని ఆధారంగా వ్యక్తి, తాను మహాత్ముడు గానీ పతితుడుగానీ కాగలడు.

ఐదవ శరీరం, ఆత్మిక శరీరం. ఇది అతీంద్రియ శక్తుల భాండారం, అచేతన మనస్సు ఇందులోదే. అరవ దేవశరీరం. దీనితో ఋషులు, తపస్వులు, యోగులు, సంయములు తయారవుతారు. భూసురులని పిలవబ మహామానవులకు ఇది కర్మభూమి. ఏడవ శరీరంలో స్వ-పర భేదం నశిస్తుంది. ఆత్మవత్సర్వభూతాని, వసు కుటుంబిక భావనలు జాగృతమవుతాయి. ఆత్మస్వరూపం తెలిసి బ్రహ్మానుభూతి కలుగుతుంది. స్వర్గ - ముక్తుల క్షేత్ర ఇదే.

శివ పురాణంలో మహా పరాక్రమవంతుడైన స్కందుని (కార్తికేయుని) జన్మ చరిత్ర వర్ణన ఉన్నది. అసురుల నిర్జించటం, దేవశక్తుల స్థయిర్యం కోసం శివునికి కుమారుడు కలగవలసిన ఆవశ్యకత కలిగింది. దేవతల ప్రార్థన స్వీకరించి శివుడు తన రేతస్సును అగ్ని రూపంలో విసర్జించాడు. పార్వతి దాన్ని ధరించలేకపోతే , వైశ్వానరుడు రూపంలో ధరించాడు. అగ్ని రూప రేతస్సుకు తన గర్భంలో స్థానం కల్పించాడు. స్కందుడు జన్మించగానే అంత తేజస్సును ఎవరు భరించి, పెంచి, పోషించగలరనే ప్రశ్న వచ్చింది. పార్వతికి అనుభవం లేదు. ఆ పనిని ఆరు కృత్తిక స్వీకరించాయి. పెంచి, పెద్ద చేశారు. అరుగురు కృత్తికలు పాలు త్రాగడం కోసం ఆరుముఖాలు వచ్చాయి. అందు కార్తికేయునికి షడాననుడని పేరు. సమర్థుడు కాగానే దుర్దాంతదస్యులను పరాజితులను చేసి దేవశాసన స్థాపించాడు.

ఈ స్కంద అవతరణయే, కుండలిని మహాశక్తికి సంబంధించి షట్చక్రముల వర్ణన. రేతస్సు శివుని కుండలిని. ధా అంతరాళంలో వైశ్వానర శక్తి మాత్రమే గ్రహించగలిగింది. షట్చక్రములు షట్కృత్తికల రూపంలో స్తన్యానిచ్చా ప్రచండ ఆత్మిక క్షేత్రంలో మహా పరాక్రమవంతమై జాగృతమైన కుండలినీ శక్తి గల సిద్ధ సాధకుడు దేవ ప్రయోజనము పూర్తి చేస్తాడు.

వెన్నెముకలో సూక్ష్మభాగంలో ఉన్న ఈ ఆరు చక్రాలను విద్యుత్తును ధరించి, పంపే ట్రాన్స్‌ఫార్మర్‌లతో పోల్చవ వీటి పని రహస్యమయ ఊర్జను సూక్ష్మ జగత్తుతో ఆకర్షించి, స్థూల, సూక్ష్మ, కారణ శరీరాల విభిన్న ఆవశ్యకతలను చేస్తాయి. ఈ దివ్యశక్తుల సమన్వయ పుంజాన్నే logos అని ఇంగ్లీషులో అంటారు.

తంత్ర విధానాన్ననుసరించి విశ్వంలో ప్రముఖ శక్తులను ఏడు రకాలుగా విభజించారు. అవి పరాశక్తి, జ్ఞాన ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, కుండలినీ శక్తి, మాతృకాశక్తి, గుహ్యశక్తి. వీటన్నిటి కలయిక 'Grand Unification Forces అని పిలవబడి భౌతిక అనుసందానం నడుస్తుంది.

ఆధ్యాత్మిక క్షేత్రంలో వర్ణింపబడ్డ సప్తలోకాలు, సప్తసముద్రాలు, సప్తద్వీపాలు, సప్త కులపర్వతాలు దీని వర్ణన దీంతో భూగోళానికి సంబంధం లేదు. ఇది ఆధ్యాత్మిక క్షేత్రానికి సంబంధించిన శక్తి ప్రవాహాల వర్ణన, ఇది రత్నభాండారముల ఖైదు. వీటి అనుభవం ప్రతక్ష్యంగా, పరోక్షంగా మనుష్యునికి కలుగుతుంది.

*ఈ పృథ్వి ఆధ్యాత్మిక ధృవకేంద్రము హిమాలయాలు. ఒక విధంగా హిమాలయాలను పరమా యొక్క విశేష శక్తి సంపన్నమైన సైనిక శిబిరము అనవచ్చును. సూక్ష్మశరీరధారులు, అంశావతారుల దేవాత్మలు, సిద్ధ పురుషులు ఈ క్షేత్రంలోనే నివసిస్తూ ఉంటారు. జీసస్ క్రైస్తు కూడా కొంతకాలము ఇచ్చట వచ్చియున్నారు. ఇది ఉన్నతమయిన ఆధ్యాత్మిక స్థాయికి చేరుకున్న ఆత్మలకు శిక్షణ ఇచ్చే స్థానము. వారి అవసరమయిన అస్త్రశస్త్రాలు కూడ ఇచ్చటనే లభ్యమవుతాయి. తమ సాధనతో సిద్ధులు ఆర్జించుకొనలే సత్పాత్రులకు వీరు అనంత శక్తి భాండాగారము నుండి అభీష్ట లక్ష్య సాధన కొరకు, లోక కళ్యాణం కొర అవసరమైన అస్త్రశస్త్రాలను ప్రసాదిస్తారు. వీటి ఆశ్చర్య జనకమయిన ఫలితాలను చూచి దర్శకులు నిశ్చే పోతారు. ఇదే హిమాలయాల వాస్తవిక స్వరూపము. నిజంగా ఆధ్యాత్మిక ధృవ కేంద్రము.*

**- పండిత శ్రీరామశర్మ ఆచా**





నెలా స్వర్ణయుగంతో
నెలా ఒక ప్రత్యేక వ్యాసం మరియు
గ్ ఖరీదుకే అందించే ప్రత్యేక పుస్తకాలు

ఋషి సాంప్రదాయ అభిమానులకు, ఆధ్యాత్మిక సాధకులకు, భవ్యసమాజాన్ని కోరుకుంటున్న వారికి పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మరియు మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణ గారి సందేశాలతో అందిస్తున్న అమూల్య జ్ఞాన సంపద.

త్రిముఖీ గాయత్రీ ధ్యాన విధానము

జూన్ 97

నేటి సామాజిక సమస్యలు - నివారణ

జులై 97


విశ్వ కుండలినీ మంధన

ఆగస్టు 97

సూర్య కిరణ విజ్ఞానాన్ని అందించే గాయత్రీ మంత్రము



విశ్వ పరిపాలనా కూటమి బాహ్య అభివ్యక్తీకరణ


ప్రత్యేక పుస్తకాలు

ప్రకృతి ఎల్లప్పుడు కరెక్టే (Nature is always Right)

సెప్టెంబరు

పృథ్విపై స్వర్గావతరణ జరిపిస్తున్న మహాపురుషులు

అక్టోబరు

నా లక్ష్యము నా సందేశము

నవంబరు

యజ్ఞ విద్య మేధా యజ్ఞములు

డిసెంబరు

శ్రీకృష్ణ నిర్యాణానంతర రహస్య సంఘటనలు

జనవరి

సంపూర్ణ సమర్పణే నిజమైన కుండలినీ జాగరణ

ఫిబ్రవరి

ఋషి ప్రణాళిక అవతరణ కూటమి

మార్చి

మంత్ర విజ్ఞానము రామ్ మంత్ర సాధన

ఏప్రెల్

**పాత సంచికలు :**
బరు 97 నుండి జనవరి 98 వరకు రూ. 50
టి వచ్చిన ఆర్డర్స్‌కి 1997 జూన్, జులై, ఆగస్టు
సంచికలు కానుకగా పంపించబడును.

**స్వర్ణయుగము**
**చందా వివరములు :**
6 నెలలకు - రూ. 60 (2 ప్రత్యేక పుస్తకాలతో)
సంవత్సరానికి - రూ.120 (4 ప్రత్యేక పుస్తకాలతో)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా
**పి. సీతారాముడు**
☎ 24650
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్, నటరాజ్ థియేటర్ వద్ద,
**భీమవరం - 534 202.** ప॥గో॥జిల్లా.

# నవయుగ నిర్మాణానికి జాగృతమవుతున్న సిద్ధక్షేత్రాలు

ప్రపంచమంతా ఒకే కుటుంబము. ఒకే భాష, ఒకే ధర్మముతో ఉండే నూతన యుగాన్ని తీసుకురావటంలో భాగంగా మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణగారి ద్వారా ఇప్పటికి బీజాలు వేయబడి జాగృతమవుతున్న సిద్ధక్షేత్రాల వివరాలు.

## శ్రీ హంస రామ ఆశ్రమము - స్మర్తుగామి సిద్ధక్షేత్రము - కాకివాయి

(నిర్వహణ : దేవమాత గౌతమి ట్రస్ట్)

నెల్లూరుకు 65 కి.మీ. దూరంలో కాకివాయి వద్ద 1996 గురు పౌర్ణమినాడు ఈ కేంద్రము స్థాపించబడినది

ఉద్దేశ్యము : అగ్నివిద్యను ప్రపంచానికి అందించటం

## సూర్య విద్యా కేంద్రము - నంబూరు

(నిర్వహణ : విశ్వమాత ట్రస్ట్)

గుంటూరుకు సమీపంలోని నంబూరు వద్ద 1998 వసంత పంచమి నాడు ఈ సూర్య విద్యా కేంద్రము స్థాపించబడినది.

ఉద్దేశ్యము : సూర్య విద్యను ప్రపంచానికి అందించటం

## చంద్ర విద్యా కేంద్రము - కొత్తపాలెం

(నిర్వహణ : శ్రీ కలానిధి ట్రస్ట్)

రేపల్లెకు సమీపంలోని కొత్తపాలెం వద్ద 24-4-98న చంద్ర విద్యాపరముగ శ్రీ విద్యకు బీజారోపణ జరిగినది.

ఉద్దేశ్యము : చంద్రవిద్యను ప్రపంచానికి అందించటం

## గురు సాంప్రదాయ కేంద్రము - వేటపాలెం

(నిర్వహణ: జ్ఞాన సాగర ట్రస్ట్)

చీరాలకు సమీపంలోని వేటపాలెం వద్ద 25-4-98న ఈ దత్త సాంప్రదాయ కేంద్రము స్థాపించబడెనది.

ఉద్దేశ్యము : గురు సాంప్రదాయము ద్వారా నూతన విశ్వధర్మ స్థాపనకు మతాలన్నిటి ఏకీకరణ చేయుటకు అనుసంధాన కార్యక్రమములు నిర్వహించుట.

## అంతర్జాతీయ సమన్వయ కేంద్రము - మేదరమెట్ల

(నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య)

ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద 26-4-98న అంతర్జాతీయ కార్యాలయానికి 'సమర్పణ' అనే పేరుతో పునాది వేయబడినది

ఉద్దేశ్యము : అంతర్జాతీయంగా వచ్చేటటువంటి వ్యక్తులకు వసతి మరియు సమాచార సౌకర్యాలను అందించటం.

## సూర్య కిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రము - ఎర్రబాలెం

(నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య)

మేదరమెట్లకు సుమారు 5 కి.మీ. దూరంలో ఉన్న ఎర్రబాలెం వద్ద 26-4-98న సూర్య కిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రమునకు VIBGYOR Academy (సప్తరశ్మి పీఠం) అను పేరుతో అంకురార్పణ జరిగింది.

ఉద్దేశ్యము : సప్తర్షి మండలం నుంచి వచ్చే విశుద్ధ జ్ఞానాన్ని ప్రపంచానికి అందివ్వటం.

## శ్రీ జగన్మాతృకా పీఠము - సింగరకొండ

(నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య)

అద్దంకికి సమీపంలోని సింగరకొండ వద్ద 26-4-98న పద్నాలుగు భువనాల అనుసంధాన కేంద్రము ఏర్పడినది.

ఉద్దేశ్యము: శ్వాస ద్వారా మన శరీరంతో పద్నాలుగు భువనాలతోను సంబంధాన్ని ఏర్పరచుకునే విధానాన్ని అందించట

## శ్రీ జగద్గురు పాదుకా క్షేత్రము - చిన్నగొల్లపాలెం

భీమవరానికి 22 కి.మీ. దూరంలో ఉన్న చిన్నగొల్లపాలెం వద్ద 21-5-98న ఈ క్షేత్రమునకు బీజారోపణ జరిగెనది

ఉద్దేశ్యము : జగద్గురువు పాదుకుల అనుగ్రహంతో సాధనల ద్వారా సిద్ధిని పొందే విధానాన్ని అందించటం.


Printed & Published by Editor P. Sita Ramudu, SWARNAYUGAMU. Gayatri Building Constructio
Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, BHIMAVARAM, W.G. Dist. Pin - 534 202

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 జూన్ 1998 సంచిక - 5



# నవయుగ నిర్మాణానికి జాగృతమవుతున్న సిద్ధక్షేత్రాలు

ప్రపంచమంతా ఒకే కుటుంబము. ఒకే భాష. ఒకే ధర్మముతో ఉండే నూతన యుగాన్ని తీసుకురావటంలో భాగంగా మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణగారి ద్వారా ఇప్పటికి బీజాలు వేయబడి జాగృతమవుతున్న సిద్ధక్షేత్రాల వివరాలు.

## శ్రీ హంస రామ ఆశ్రమము - స్వర్ణగామి సిద్ధక్షేత్రము - కాకివాయి

(నిర్వహణ : దేవమాత గౌతమి ట్రస్ట్)

నెల్లూరుకు 65 కి.మీ. దూరంలో కాకివాయి వద్ద 1996 గురు పౌర్ణమినాడు ఈ కేంద్రము స్థాపించబడినది

*ఉద్దేశ్యము :* అగ్నివిద్యను ప్రపంచానికి అందించటం

## సూర్య విద్యా కేంద్రము - నంబూరు

(నిర్వహణ : విశ్వమాత ట్రస్ట్)

గుంటూరుకు సమీపంలోని నంబూరు వద్ద 1998 వసంత పంచమి నాడు ఈ సూర్య విద్యా కేంద్రము స్థాపించబడినది.

*ఉద్దేశ్యము :* సూర్య విద్యను ప్రపంచానికి అందించటం

## చంద్ర విద్యా కేంద్రము - కొత్తపాలెం

(నిర్వహణ : శ్రీ కలానిధి ట్రస్ట్)

రేపల్లెకు సమీపంలోని కొత్తపాలెం వద్ద 24-4-98న చంద్ర విద్యాపరముగ శ్రీ విద్యకు బీజారోపణ జరిగినది.

*ఉద్దేశ్యము :* చంద్రవిద్యను ప్రపంచానికి అందించటం

## గురు సాంప్రదాయ కేంద్రము - వేటపాలెం

(నిర్వహణ: జ్ఞాన సాగర ట్రస్ట్)

చీరాలకు సమీపంలోని వేటపాలెం వద్ద 25-4-98న ఈ దత్త సాంప్రదాయ కేంద్రము స్థాపించబడినది.

*ఉద్దేశ్యము :* గురు సాంప్రదాయము ద్వారా నూతన విశ్వధర్మ స్థాపనకు మతాలన్నిటి ఏకీకరణ చేయుటకు అనుసంధాన కార్యక్రమములు నిర్వహించుట.

## అంతర్జాతీయ సమన్వయ కేంద్రము - మేదరమెట్ల

(నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య)

ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద 26-4-98న అంతర్జాతీయ కార్యాలయానికి 'సమర్పణ' అనే పేరుతో పునాది వేయబడినది.

*ఉద్దేశ్యము :* అంతర్జాతీయంగా వచ్చేటటువంటి వ్యక్తులకు వసతి మరియు సమాచార సౌకర్యాలను అందించటం.

## సూర్య కిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రము - ఎర్రబాలెం

(నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య)

మేదరమెట్లకు సుమారు 5 కి.మీ. దూరంలో ఉన్న ఎర్రబాలెం వద్ద 26-4-98న సూర్య కిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రమునకు **VIBGYOR Academy** (సప్తరశ్మి పీఠం) అను పేరుతో అంకురార్పణ జరిగింది.

*ఉద్దేశ్యము :* సప్తర్షి మండలం నుంచి వచ్చే విశుద్ధ జ్ఞానాన్ని ప్రపంచానికి అందివ్వటం.

## శ్రీ జగన్మాతృకా పీఠము - సింగరకొండ

(నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య)

అద్దంకికి సమీపంలోని సింగరకొండ వద్ద 26-4-98న పద్నాలుగు భువనాల అనుసంధాన కేంద్రము ఏర్పడినది.

*ఉద్దేశ్యము :* శ్వాస ద్వారా మన శరీరంతో పద్నాలుగు భువనాలతోను సంబంధాన్ని ఏర్పరచుకునే విధానాన్ని అందించటం

## శ్రీ జగద్గురు పాదుకా క్షేత్రము - చిన్నగొల్లపాలెం

భీమవరానికి 22 కి.మీ. దూరంలో ఉన్న చిన్నగొల్లపాలెం వద్ద 21-5-98న ఈ క్షేత్రమునకు బీజారోపణ జరిగినది.

*ఉద్దేశ్యము :* జగద్గురువు పాదుకుల అనుగ్రహంతో సాధనల ద్వారా సిద్ధిని పొందే విధానాన్ని అందించటం.


*Printed & Published by Editor P. Sita Ramudu, **SWARNAYUGAMU**, Gayatri Building Construction Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, BHIMAVARAM, W.G. Dist. Pin - 534 202*

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 జూన్ 1998 సంచిక - 5



"నీవు చేసే ప్రతి పని ఎంత చిన్నది అయినా దానిని పూర్తి బాధ్యత, అభిరుచితో చేస్తే ప్రతీ పనిలోనూ విజయము సాధిస్తావు. అది ధార్మిక క్షేత్రమైనా, రాజనీతి క్షేత్రమైనా, కుటుంబ సమస్యలైనా విజయము సాధించుటకు రాజమార్గము" అని సబర్మతీ ఆశ్రమములో గాంధీ గారు చూపించిన మార్గదర్శనము తమ అన్ని విజయాలకు మూల కారణమని వివరిస్తున్న పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య

**సాఫల్యము కొరకు రహస్య సూత్రాలు** పేజీ : 3





నిత్య జీవితములోని మన కోర్కెలను నెరవేర్చుకోవటంలో చతుర్విధ పురుషార్థాల యొక్క పాత్రను గుర్తించి వాటి యొక్క విస్తృతార్థాన్ని అవగాహన చేసుకోవటం ద్వారా మన చిన్ని చేతనత్వాన్ని అవ్యక్త చేతనత్వంగా మార్చే యోగ ప్రక్రియగా మారుతున్న

**ధర్మార్థ కామ మోక్షాలు** పేజీ : 5

స్వర్గయుగాన్ని మన కనులతో కాంచాలని ఎంత కోరిక ఉన్నా, అందుకు అవసరమైన కార్యక్రమాల్లో భాగస్వామ్యము వహించాలని ఎంత తపన ఉన్నా మనలో "ప్రేమ" అనే ఒక్క లక్షణం లేకపోతే మనం చేపట్టే ఏ పని అయినా ఆసురీ ప్రభావానికి లోనై ఉంటుందని ఆవేదన వెలుబుచ్చుతున్న మాష్టారు యిస్తున్న ప్రేమ తత్వ అవగాహన, ఆ ప్రేమను సాధించే ధ్యాన విధానం

**ప్రేమ ధ్యానం** పేజీ : 9





మరలా 24 కోట్ల సంవత్సరాల తర్వాత మాత్రమే ప్రకృతిలో ఇప్పుడున్న యుగసంధి కాలము వస్తుందని అనేక మంది మహాత్ములు చెప్తున్నారు. అటువంటి అరుదైన ఈ యుగసంధి కాలము ఇంకా 18 నెలలు మాత్రమే ఉండటం వలన అత్యంత తపనతో ఈ యుగసంధికాలాన్ని గుర్తించే విధానం, ఈ సంధి కాలాన్ని ఉపయోగించుకుని మానవజాతి తను ఎదగగలిగే ఉన్నత స్థాయిల గురించి వివరిస్తున్న మాష్టారు.

**యుగసంధి కాలము** పేజీ : 15

# శ్రీరామకృష్ణ సందేశము

50, వేణుగోపాల నగర్,
గుంటూరు - 522004,
Dt. 3-7-98, 4-27P.M.

- - - - - - - - - - - - - ?

ఋషిప్రణాళికా అవతరణ కూటమి అనంతరము మనము ఏర్పరచుకున్నటువంటి తపోక్షేత్రాల శక్తికేంద్ర బిందువులు ఋషి అవతరణ కూటమిలో దిగిన అద్భుత శక్తిధారల మహిమను తెలియ జేస్తున్నాయి.

కాకివాయిలో భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి తనకు శక్తి సందించిన 101 మంది గురువుల విశేష అనుగ్రహాన్ని, భైరవకోన, పెంచలకోన, కోటితీర్థంలో స్థాపిస్తే వాటి నుండి దీనను పొందిన శ్రీ హంస రామ ఆశ్రమము ద్వారా జులై 4వ. తారీఖు నుంచీ మనకి మన కార్యక్రమాల మీద విశేష అభిమానము కలిగిన వ్యక్తులకు. సప్తఋషులైన

*భరద్వాజస విశ్వామిత్రాయ కశ్యప జమదగ్నిః*

*వశిష్ఠ అత్రి గౌతమ ఋషయె*

భరద్వాజ, విశ్వామిత్ర, కశ్యప, జమదగ్ని, వశిష్ఠ, అత్రి మరియు గౌతమ ఋషుల అనుగ్రహాన్ని, ఆ జ్ఞానాన్ని, ప్రజ్ఞను విశిష్ట దిశా నిర్దేశక సూత్రాలను, పొందగలము. దీని కొరకు ఏర్పరచిన సప్తఋషుల వ్రతాన్ని జులై 1వ తారీఖున గ్రహించటం జరిగింది. కాని ఈ ఋషి పరంపరా దీక్షను మనమందరము కూడా ఒక అసిధారా వ్రతమును తీసికొనవలసి వుంది. ఎందువల్ల నంటే ఇంతవరకు మీకిచ్చిన దీక్షలలో నేను వ్యక్తిగతంగా మీరు ఆ నియమాలను పాటించారో లేవో పట్టించుకొనలేదు. ఎందువల్ల నంటే మనమధ్య గురుశిష్య సంబంధములేదు. కేవలము అనంతవిశ్వంలో ప్రవహిస్తున్న ప్రచండ శక్తిధారలను ఒకానొక దిశకు మళ్ళించి భౌతికంగా మీకు అర్థమయ్యే భాషలో ఆ వ్యక్తుల గురించి మీకు గత 18 సంగా వివరిస్తూ వచ్చాను. భగీరథుడు భూమిపైకి గంగను దింపాడు. కొంత మంది ఋషులు ఆ గంగానది ఒడ్డున తమ సాధనల యొక్క సత్ఫలితాలను పొందగలిగారు. అలాగే ఈనాటి వరకు పరమపూజ్య గురుసత్తా నా ద్వారా అందించిన అద్భుత విజ్ఞానాన్ని ఎంత మంది స్వీకరించారో, ఎంతమంది అర్థం చేసుకున్నారో, ఎంత మంది అర్థం చేసుకున్నా ఆచరించలేకపోతున్నారో, ఆచరించక పోయినా మేము ఆ సాంప్రదాయానికి చెందిన వారమే అని ఎంత మంది అనవసరంగా ముద్ర వేసుకొని ఇంకా స్పష్టముగా రూపుదాల్చని ఆ సప్తఋషుల ప్రణాళికను, జ్ఞాన విజ్ఞానాన్ని ఆదిలోనే సర్వ నాశనం చేస్తున్నారో నాకు తెలియదు. తెలియాల్సిన అవసరం కూడా లేదు. గురుసత్తా ఆదేశం మేరకు ఇదివరకు మీకు అందజేసిన దీక్షలు ఒకవైపు, జులై 4వ తారీఖు నుంచి భూమి యొక్క వాతావరణంలోకి పరిపూర్ణముగా దిగివచ్చిన సప్తఋషుల ప్రఖర ప్రజ్ఞ యొక్క తీవ్ర స్పందన ఒక వైపు, సూర్యుని యొక్క ప్రఖర తీవ్రతగా ఆ సప్తఋషుల యొక్క అనుగ్రహ వేడిమి మనకందరికి అప్పుడే రుచి తెలిసింది కదా!

ఇది వరకు లాగే ఈ దీక్షను కూడ మీకందరికి అందచేద్దామని మొదట అనిపించినా, మన నికట పరివారము వారిలో ఆ స్థాయి వ్యక్తులు లేకపోయినా అక్షర రూపములో ఆ దీక్ష వివరాలను పొందుపరుస్తానంటే ఒక్క ఋషి ఒప్పుకోలేదు. దానికి ప్రత్యామ్నాయంగా గురు-శిష్య సంబంధానికి మూలభూతమైనటువంటి. దీక్ష తీసుకున్న తరువాత జన్మ జన్మాంతరాలకు నిలబడేటటువంటి విచిత్ర గురుశిష్య సంబంధాన్ని మీకు నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి శిబిరముగా అందించాను. దీనిని సక్రమముగా తెలుసుకొని ఆచరణలోకి పెడితే ఆ ఋషులు మీ ప్రజ్ఞలో కూడ అవతరిస్తారు. అనిత్యమైన భౌతిక బంధాలకు, ప్రాముఖ్యత నివ్వకూడని విషయాలకు ప్రాముఖ్యత నిస్తూ. వివేకము-మృత్యువు, తమ రెండు భుజాలుగా కలిగిన ఋషుల వద్దకు మీరు వెళ్ళలేరు. నేను నిరంతరము చెప్పేది ఒకటే. మీ ఆచరణ మీ నమ్మకాన్ని తెలుపుతుంది. లాహిరి మహాశయులాంటి వ్యక్తే గురు అనుగ్రహాన్ని దుర్వినియోగము చేసుకొని 'నీవు ఎప్పుడు పిలుస్తే అప్పుడు కనిపిస్తాను' అనే అనుగ్రహాన్ని పోగొట్టుకొని "నీకు నేను అవసరమయినప్పుడు మాత్రమే కనిపిస్తాను" అన్న నియంత్రిత అనుగ్రహంగా మారింది. ఆ వాక్కులు మళ్ళీ తిరిగి చదువుకోండి. రహస్యమంతా ఆ వాక్కులోనే ఉంది. " మీకు నిజంగా అయన అవసరము ఉందా?" ఈ ప్రశ్నను నెమరేసుకొని నిరంతరము ఆ గురువుల సాన్నిధ్యము కొరకు పరితపించగలిగితే కార్యకరణముల ద్వారా ప్రత్యక్షమవుతున్న ఆ సప్తఋషుల గురుసత్తా అనుగ్రహ కిరణాలు మీకు ఎందుకు కనిపించవు?

రానున్న అవకాశాన్ని వదులుకోకుండ మీ పిచ్చి, పిచ్చి కోరికలను బాధ్యతలుగా ఊహించుకుంటూ ఆ ఋషుల అనుగ్రహాన్ని పోగొట్టుకొనరు అని ఆశిస్తున్నాను. అంతే గాక గురు-శిష్య సంబంధములో దీపకుడి వలె స్వయంగా ఆ దేవతలే దిగివచ్చి వరం కోరుకోమన్నా గురువు ఏ వరం కోరుకోమంటే ఆ వరం కోరుకుంటాను అనే సమర్థతను తెచ్చుకోండి. భౌతిక జగత్తులోని ప్రతి కష్ట, నిష్ఠూరాన్ని గురుసత్తా అనుగ్రహమే అని నోటితో మాత్రమే చెప్పకుండా ఆనందభాష్పములతో ఆ బాధను భరిస్తూ నిరంతరమ్మూ ఆ గురుసత్తా వైపు మీ దృష్టి పెట్టుకొనే ప్రయత్నము చేస్తూ అతి త్వరలో మీ జీవితములోని ప్రతి క్షణము గురుసత్తా అనుభూతితో నిండాలని ఆశిస్తూ-

మీ శ్రీరామకృష్ణ

కెనరా టవర్స్,
విజయవాడ,
1-6-1998.

*ఆత్మీయ యుగసైనికులారా,*

ఋషి ప్రణాళిక అవతరణ కూటమి తర్వాత వచ్చినటువంటి మార్పులను గమనించి అర్థంచేసుకోగలిగితే నూతన యుగావతరణ యొక్క ఉషోదయము స్పష్టముగా కనిపిస్తోంది. ఈ ఉషోదయపు వేళలో ఒక్క నిమిషము ఆగి మన లక్ష్యము గురించి చాలా స్పష్టమైన అవగాహనను ఏర్పర్చుకొనకపోతే కల చూస్తూ కలలోనే నిద్ర మేల్కొన్న వ్యక్తివలె మనమందరము ఘోరమైన నిద్రాస్థితిలో ఉంటూ మెలుకువగా ఉన్నాము అనే అపోహకి గురి అవుతాము.

ఉషోదయం యొక్క మొట్టమొదటి లక్ష్యము ప్రేమ. అది లేకపోతే మనము ఏమి చేసినా ఖచ్చితముగా అది ఆసురీ శక్తి యొక్క ప్రభావానికి లోనై ఉంటుంది. 'God is Love' నినాదాలు వినటానికి బాగానే ఉంటాయి. కాని ఆచరణలోకి వచ్చేసరికి అందరము ఈ విషయములో అనుత్తీర్ణులమే. అందువల్ల ఒక వారము రోజులపాటు మీరు చేస్తున్న కార్యక్రమాలన్నిటిని ఆపి ప్రేమ మీద ధ్యానము చేయండి. నారద భక్తి సూత్రాలు అధ్యయనం చేసి నోట్స్ తయారు చేసుకోండి. అప్పటికీ మీలో ప్రేమతత్వము రాకపోతే 24 గంటలు ప్రపంచమంతటిని ప్రేమిస్తున్నట్లు నటించండి. ఈ నటన కూడా చేతకాకపోతే నా జోలికి రావద్దు. ఇప్పటికే అన్నిరకాలుగా విసుగెత్తిపోయిన నేను ప్రేమ రాహిత్యాన్ని భరించలేను.

ఉషోదయము యొక్క రెండవ లక్షణము అందరితోను కలిసి మెలిసి సేవా కార్యక్రమాలలో శరీరము అలసి సొలసి పడిపోయేటంతవరకు పని చేయుట. దీనికి ఉదాహరణలు హనుమంతుడు, అర్జునుడు, ఉడుత- జటాయువు. ఆ స్థాయిలో పని చేయలేకపోతే మీరు నాతో కలిసి ఇక ముందుకు రాకండి. 'మేము రామకృష్ణ చెప్పినట్టు చేస్తాము' అని ప్రగల్భాలు పలికే ఉత్తర కుమారులకు ఒక నమస్కారము. దయచేసి నన్ను వదిలి వేయండి. ఆ స్థాయిలో పని చేయలేకపోతే నేనే స్పష్టముగా మీకు చెప్పవలసి ఉంటుంది.

ఉషోదయపు మూడవ లక్షణము బాధ్యత. అన్ని రంగాలలో పరిపూర్ణముగా నెరవేర్చుట. ఇతరులచేత అని నెరవేర్చేటట్టు చూచుట.

పై విషయాల గురించి 18 సంవత్సరాలుగా చెప్పి చెప్పి విసుగెత్తింది. అందువల్ల ఇన్ని ట్రస్టులను ఏర్పర్చి నిర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన తరువాత నేనింక ఏ విషయాన్నీ మీకు చెప్పదల్చుకోలేదు. మీరు కార్యక్రమాల ఏర్పర్చుకొని నాకు తగిన పనిని అప్పజెప్తే, అది నా లౌకిక బాధ్యతలకు అడ్డుతగలకపోతే మీ ఆజ్ఞలను తప్పనిసరి శిరసావహిస్తాను. ప్రణాళికలువేసి వాటికి స్పష్టమైన రూపకల్పన చేసే బాధ్యత మీది. నన్ను ఒక పనిముట్టుగా మాత్రమే వాడుకోండి. ఈ రోజు నుంచి నా అంతట నేను ఏ ప్రణాళికా ఇవ్వదల్చుకోలేదు. కాని మీరు ఎంత పెద్ద ప్రణాళిక వేసినా నాకు అభ్యంతరం లేదు. నాకు చేతనైనంత మీరు నిర్దేశించిన పనిని మాత్రమే మీ కార్యక్రమములలోనే ఒక సేవకుడి పనిచేస్తాను. ఈ మార్పుని గమనించుకొని మీరందరు 'ఎవరి మర్గానికి వారే సేనాధిపతులుగా' స్వయముగా బాధ్యతలు స్వీకరించి ఉషోదయము వెలుగుని చూడగలుగుతున్నారని నిరూపించుకుంటారు అని ఆశిస్తున్నాను. ఒకవేళ మీ ప్రణాళికలు వేయలేమూ అనుకొంటే ఇంక మీకు ఎంత చెప్పినా అది వంటబట్టదు.

మీ నిర్దేశాలకూ, మీరు మాకు అప్పచెప్పబోయే పనుల కొరకూ నిరీక్షిస్తూ..............

మీ శ్రీరామకృష్ణ



## సాఫల్యము కొరకు రహస్య సూత్రాలు

అవి స్వాతంత్ర్యసంగ్రామపు తొలి రోజులు. అప్పటికింకా గురుదేవుల దర్శన భాగ్యము కలుగలేదు. గ్రామములో ఒక కాంగ్రెస్ కార్యకర్తగా ఉంటూ ఉండేవాడిని. గ్రామములోని వారందరూ గాంధీజీని అలౌకిక శక్తులు గలవానిగా పూజిస్తూ ఉండేవారు. అంగ్లేయులు గాంధీజీని జైలులో పెట్టినప్పుడు అయన తన శక్తితో జైలు నుండి బైటకు వచ్చేవారు అని అందరూ చెప్పుకొనే వారు. మేమందరము ఆయనను భారతదేశమునకు స్వాతంత్ర్యము ఇప్పించుటకు అవతరించిన దేవదూతగా భావించేవారము.

గాంధీగారివద్ద యోగాభ్యాసము నేర్చుకునే కోరిక నాకు కలిగినది. సబర్మతీ ఆశ్రమానికి ఉత్తరము వ్రాసి కొన్ని నెలలు ఉండే అనుమతిని పొందాను. వెంటనే అచ్చటకు చేరుకున్నాను. రెండవ రోజు నుండే నాకు పని అప్పగించారు. అది పాయిఖానాలను (Latrins) కడగుట, ఆశ్రమపు ముంగిలిని శుభ్రముగా నుంచుట. ఆశ్రమ వాసులకు మొదట ఉయబడే నియమము చెత్తా చెదారము తీసివేసి తను ఉన్న స్థలాన్ని స్వచ్ఛంగా ఉంచుకొనుట. లెట్రిన్స్‌ను నేను చాల జాగ్రత్తగా కడిగాను. కానీ నిరీక్షకునకు పని నచ్చలేదు. తప్పులను చూపించి నాచేత మరల మరల కడిగించారు. శరీరాన్ని ఎంత శుభ్రముగా ఉంచుకుంటామో అంత శుభ్రముగా పాకీ దొడ్డిని కూడా ఉంచాలి అన్నారు. అప్పటినుండి నిరీక్షకుని తృప్తి మేరకు నేను పని చేశాను. దీనితో పాటు ప్రత్తి వడుకుట కూడా నా దినచర్యలో ఒక భాగముగా ఉండేది.

ఒక రోజు కట్టెలు కొట్టే పని ఇయ్యబడినది. చేశాను. నిరీక్షకుడు వచ్చి కట్టెలు బాగానే కొట్టావు కానీ అక్కడ పడి ఉండే చిన్న చిన్న చితుకులు ఎవరికైనా గుచ్చుకోవచ్చును. వాటిని జాగ్రత్తగా ఏరి వంట ఇంట్లోకి తీసుకొని వెళ్ళు. ఇంధనమునకు పనికి వస్తాయి అన్నారు. అలానే చేశాను. ఇదే పనిని చాలా రోజులు నాచేత చేయించారు.

ఒక రోజు వేపచెట్టు నుంచి పళ్ళు తోముకొనుటకు వేపపుల్ల తుంచి దంతధావనము చేసుకుంటువుంటే ఆరోజు పరీక్షకురాలైన మీరాబహన్ చూచి 'అనవసరముగా అంత పెద్ద పుల్లను ఎందుకు విరిచావు, ఒకవేళ విరిస్తే ఒక ముక్క ఇతరులకు ఇవ్వవచ్చును కదా!" అన్నది. అంతేకాక "ఉమ్మిని ఎక్కడ పడితే అక్కడకాక, కాలువలోనే ఉమ్మాలి" అన్నది. 'పుల్లనుండి తుంచిన ఆకులను చెత్తకుండీలో వేయడం, దంతధావనము అనంతరము పుల్ల కూడా జాగ్రత్తగా కసువు డబ్బాలో వేయడం మరువకూడదు, నీళ్ళను ఎక్కువ ఖర్చు పెట్టకూడదు" అని అన్నది. పై సూచన లన్నింటినీ నేను ..చ. తప్పకుండా పాటించాను.

ప్రతి రోజు డైరీ వ్రాసేవాడిని, అది గాంధీగారు చూసేవారు. ఈ విధంగా మూడు నెలలు గడిచినాయి. ఇచ్చటకు యోగము ద్వారా చమత్కారములు నేర్చుకొనుటకు వచ్చాను. వేరొక గాంధీ అవాలనివస్తే దానికి అవసరమయ్యే సాధన ..ర్చుకునే వీలు దొరకలేదు. తిరిగి వెళ్ళి పోయే రోజు దగ్గరపడుతున్న కొద్దీ నా ఆతురత పెరిగినది. ఒక రోజు ధైర్యము ..సి గాంధీజీ సెక్రటరీ అయిన మహదేవ్‌భాయి దేశాయ్ ఆఫీసుకు వెళ్ళి నేను ఆశ్రమమునకు వచ్చిన కారణాన్ని ..వరించాను. ఆయన విని నవ్వి ఇలా అన్నారు. "నేను యోగ సిద్ధుడిని కాను. గాంధీగారు కావచ్చును, నీవు రేపు ..దయం ఆయన ప్రాతః భ్రమణమునకు వెళ్ళే సమయంలో ఆయనతో కలిసి వెళ్ళి యోగి అయ్యే మార్గాన్ని తెలుసుకో!' అని అన్నారు. నేను సరే అన్నాను.

గాంధీగారితో ప్రాతఃభ్రమణానికి వెళ్ళే వారి సందేహాలు తీరేవి, గాంధీగారి షికారు పూర్తి అయ్యేది. ప్రొద్దున 5 ..టలకు నేను ఆయన తలుపు వద్ద నిలుచున్నాను. గాంధీగారు ఇవతలకు రాగానే ఆయనను అనుసరించాను. ..హాదేవభాయి గాంధీగారికి నాగురించి చెప్పారు. "నీవు గాంధీ అయ్యే యోగవిద్య నేర్చుకొనుటకు వచ్చావా?" అని ..ధీగారు. నేను నా మూడు నెలల కార్యక్రమ వివరణను ఆయనకు వివరించి చెప్పాను. "ఇదే గాంధీ అగుటకు ..వలసిన యోగసాధన" అని అన్నారు ఆయన.

నాకు అర్థము కాలేదు. అందువల్ల ఆయన ఒక సంఘటన తెలిపినారు. అది అత్యంత ప్రతిభా సంపన్నుడు, ..స్త్రవేత్త అయిన "థామస్ డేవి" జీవితములో జరిగింది. చిన్నతనములో ఆయన చాలా బీదతనములో ఉన్నారు. ..యనకు శాస్త్రవేత్త అవ్వాలనే కోరిక ప్రబలంగా ఉండేది. కానీ విశ్వవిద్యాలయంలో చేరి చదువుకొనటానికి తగిన ఆర్థిక ..మత లేదు. అప్పుడు డేవీ తన తల్లితో తనని ఒక శాస్త్రజ్ఞునివద్దకు తీసుకొని వెళ్ళి వదిలేస్తే వారి ఇంటిపని చేసిపెట్టి

వారి వద్ద శాస్త్రాభ్యాసము చేస్తాను, అన్నాడు. అతని తల్లి అనేకుల వద్దకు తీసుకొని వెళ్ళినది. అందరూ మాకొద్దు అంత మాకొద్దు అని అన్నారు. ఒక శాస్త్రజ్ఞుడు 'మీ అబ్బాయిని రేపు తీసుకొనిరా పనికివస్తే నేను తప్పనిసరిగా శాస్త్రజ్ఞుడిగా చేస్తాను అన్నాడు''. దేవీని తీసుకొని రెండవ రోజు ఆయన వద్దకు వెళ్ళినది. ఆ శాస్త్రజ్ఞుడు దేవీకి చీపురుకట్ట నిచ్చి శుభ్రపరచు అని అన్నాడు. దేవీ యెంత శుభ్రముగా తుడిచాడంటే ఎక్కడా, ఏమూలా, ఏవస్తువుమీద ఒక్క ధూళికణం కూడా లేదు. ఇల్లు అంతా అద్దమువలె తళతళలాడుతోంది. శాస్త్రజ్ఞుడు దేవీ తుడిచే విధానము, పనిలో శ్రద్ధ తన్మయత్వము, వస్తువులను ఒక వ్యవస్థలో ఉంచే గుణము ఉన్నదని అర్థము చేసుకున్నాడు. అందువల్ల ఇతనికి నేర్పిన విద్య పూర్తిగా నేర్చుకొనుగలడని నిర్ధారించుకున్నాడు. దేవీ ఇంటిపని చేస్తూ అతని వద్ద చదువుకున్నాడు. చివరకు ప్రఖ్యాత శాస్త్రవేత్తగా పేరొందినాడు.

గాంధీగారు పై సంఘటనను తెలుపుతూ ఇలా అన్నారు. 'ఇచ్చట నీచే చేయించబడిన ప్రతీ పని నీలో ఇష్టతను బాధ్యతను పెంపొందించును. నాలో ఉన్న యోగశక్తి ఇదే! అదే, నిన్ను ఇక్కడకు తీసుకొనివచ్చినది. నా కార్య సాఫల్యము యొక్క రహస్యము ఇదే! నీవు చేసే ప్రతి పని ఎంత చిన్నది అయినా దానిని పూర్తి బాధ్యత, అభిరుచితో చేస్తే ప్రతి పనిలోనూ విజయము సాధిస్తావు. అది ధార్మిక క్షేత్రమైనా, రాజనీతి క్షేత్రమైనా, కుటుంబ సమస్యలైనా విజయము సాధించుటకు రాజమార్గము''.

నిజమైన యోగసాధనకు విజయసాధనకు మార్గము ఈ విధంగా నాకు లభ్యమైనది. మనిషి ఎల్లప్పుడు ఆదర్శమును లక్ష్యముగా పెట్టుకొని నిష్టతో పని చేసుకుంటూ పోవాలి. ప్రతి పనినీ బాధ్యతతో ఇష్టంతో చెయ్యాలి మూడు నెలలు సబర్మతీ ఆశ్రమంలో ఉండి ప్రతీ చిన్న పనిని బాధ్యతతో, క్రమము తప్పకుండా చక్కగా ఇష్ట కలిగిచేయుట నేర్చుకున్నాను. నిరీక్షకులు తప్పులు సరిదిద్దేవారు.

నేను చమత్కారములు చూపించే యోగినవ్వాలనే బాల్యచాపల్యమును వదిలేశాను. మూడు నెల సమయము అయిన తరువాత అందరి వద్ద వీడ్కోలు తీసుకొని ఇంటికి తిరిగి వచ్చాను. గాంధీజీ చెప్పిన విషయముల నా హృదయములో పదిలంగా ఉంచుకున్నాను. ఇదే నా అన్ని విజయములకు మూలకారణము.


మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సందేశాలను ప్రపంచానికి అందిస్తున్న ఈ క్రింది మాన పత్రికలకు చందాదారులుగా చేరి, మీ బంధుమిత్రులను కూడా చందాదారులుగా చేర్పించి స్వర్ణయుగ ఆగమన ప్రయత్నాలకు భాగస్వాములు కండి.

**Cosmic Vision**

(English Monthly)



Subcribe now to Cosmic Vision. Understand the Divine plan. Become a Co-worker along with Mastersand Angles.Understand the laws of nature.

**Annual Subscription: Rs.120/-**

By Cheque / D.D. to
**Mr. Srikara Murthy,**
Smarthugami Publications (Pvt) Ltd.,
Geetha Nivas, Behind : Hindu College,
**GUNTUR** . Ph : 225822

**యుగసంధి ప్రబోధం**

(తెలుగు మాసపత్రిక)



ఈ యుగసంధి సమయంలో అమల జరుగవలసిన దైవీ ప్రణాళికలు జరుగుతున్న కార్యక్రమాలు అర్థము చేసుకొనుటకు, వీటలో భాగస్వామ్యము వహించుటకు యుగసంధి ప్రబోధం పత్రికకు చందాదారులుగా చేరండి.

సంవత్సర చందా : రు.30

జీవితచందా : 450

మనియార్డరు ద్వారా :
**I. విజయభాస్కర రెడ్డి,**
ఎడిటర్, యుగసంధి ప్రబోధం,
అడ్డరోడ్, సంతమాగులూరు P.O.& M.
ప్రకాశం జిల్లా 523 302




# చేతనత్వాన్ని మార్చే యోగప్రక్రియగా

(చతుర్విధ పురుషార్థాలు)

# ధర్మార్థ కామ మోక్షాలు

## అవ్యక్త చేతనత్వస్థితిని అందించే యోగప్రక్రియ

మనలో ఉన్నటువంటి చిన్న చేతనత్వము 'అవ్యక్త చేతనత్వము'' అని వ్యవహరించే చేతనత్వాన్ని పొందాలంటే మనము కొంత క్రియ జరపాలి. 'వ్యవహరించే' అనే పదాన్ని కావాలనే 'అవ్యక్త చేతనత్వానికి'' వాడాన్నేను. అవ్యక్తము అనే పదానికి మనం ఇచ్చుకునే అర్థం యిక్కడ సరిపోదు. ప్రస్తుతానికి అవ్యక్తము అనే అనుకుందాం. మన చిన్న చేతనత్వము ఆ అవ్యక్త చేతనత్వస్థితిని పొందటానికి మనం యోగప్రక్రియ జరుపుకోవాలి. ఆ యోగప్రక్రియే ఈ చతుర్విధ పురుషార్థాలు. ధర్మ, అర్థ, కామ, మోక్షాలు.

## ధర్మము - శాశ్వత, సనాతన, నిత్యనూతన లక్షణం

ఈ నాలుగింటిలో మనకు మొట్టమొదట ధర్మం గురించి తెలియాలి. మనుష్యులమైన మనం యోగసాధన మొదలెడుతున్నాం. మరి మన ధర్మాలేమిటి? మనకున్నటువంటి ధర్మం ఏమిటీ అంటే హిందూ, ముస్లిం, క్రిష్టియన్, సిక్ అంటూ రకరకాలుగా చెప్తాం. రెలిజియన్, మతం గురించి మాట్లాడతాం. కాని నిజానికి ధారణ చేసేది ధర్మం. ఉప్పు ఉప్పుగా ఉంటుంది. అది దాని యొక్క ధర్మము. పంచదార తియ్యగా ఉంటుంది. అది దానియొక్క ధర్మము. మనం అపోలో ఎక్కేసి చంద్రమండలంలోకి వెళ్ళిపోయాం అనుకుందాం. అక్కడకి ఉప్పు, పంచదార రెండూ తీసుకెళ్ళాం అనుకుందాం. అక్కడ కూడ వాటి ధర్మాలు వాటి ధర్మాలుగానే ఉంటాయి. ధర్మాలు మారిపోవు. అంటే, ధర్మం అంటే **ఏమిటి? శాశ్వతంగా ఉండేది, సనాతనంగా ఉండేది, నిత్యనూతనంగా ఉండేది.** అయిదువేల సంవత్సరాల క్రిందట మీరు ఉప్పు రుచి చూసినా, అయిదు వేల సంవత్సరాల తర్వాత మీరు ఉప్పు రుచి చూసినా ఆ రుచి ఎప్పుడు ఒకేలా ఉంటుంది. ఎప్పుడూ కూడా దానికి అదే ధర్మం ఉంటుంది. ధర్మం మారితే పదార్థం మారుతుంది. ఆ విషయం మారుతుంది. ఆ అవగాహన మారుతుంది. ఇది ధర్మము. దేనికి ఈ ధర్మాన్ని ఉపయోగిస్తున్నామో గుర్తుంచుకోండి.

## మానవుల శాశ్వత లక్షణాలు - సత్య, ధర్మ, శాంతి, ప్రేమలు.

యోగసాధన మొదలుపెట్టే మనము శాశ్వతంగా సనాతనంగా మనలో ఉన్నటువంటి ఆ మానవీయ లక్షణాలను మనం పట్టుకోగలిగినప్పుడు మాత్రమే వాటిని మనం ఉపయోగించుకోగలం. మనలో శాశ్వతంగా ఉన్నటువంటి ఆ లక్షణాలు ఏమిటి? అరిషడ్వర్గము (కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు) అని మనం చెప్పుకుంటూ ఉంటామే అవి మనలో శాశ్వతంగా ఉండేటటువంటి లక్షణాలు కావు. మీకు కోపం వస్తే, ఎంతసేపు మీరు కోపంగా వుండగలరు? అది అసహజమైన స్థితి. మీ సహజ ధర్మం ఏంటీ అంటే శాంతంగా ఉండటమే. గుప్పెడు మూసుకుని ఉంచాలంటే కష్టంకాని, గుప్పెడు తెరచి ఉంచుకోవాలంటే మీరు ప్రయత్నం ఏం చేయాలి? మీరు ఏ ప్రయత్నము చేయక్కర్లేదు. **సత్య, ధర్మ, శాంతి, ప్రేమ - ఈ నాలుగు లక్షణాలు మన ఫండమెంటల్** లక్షణాలు అని చెప్తున్నారు. మీరు మరీ చాలా అనాయ్యంగా చెప్పేస్తున్నారు. ఆ లక్షణాలు ఎక్కడ కనిపిస్తున్నాయి మాష్టారు? ఉప్పు తన ఉప్పదనం కోల్పోదు, పంచదార తన తీపిదనం కోల్పోదు అని చెప్తూ ధర్మమంటే మనిషికేమని చెప్తున్నాం, నాలుగు ఫండమెంటల్ ధర్మాలు ఉన్నాయని చెప్తున్నాం. సత్యాన్ని ఇష్టపడతాడు, శాంతిని ఇష్టపడతాడు, ప్రేమను ఇష్టపడతాడు అని చెప్తున్నారు మీరు. ఎక్కడున్నాయి? అసలు మనిషిలో అవే కదా లేవు. అవంతా లేకుండా ఈ ధర్మం ఎక్కడుంది అనేటటువంటి క్వశ్చన్ వేస్తాం మనం. ఆ ప్రశ్న ఎలా సాల్వ్ చెయ్యాలో తర్వాత ఆలోచిద్దాం.

## అర్థము

ధర్మం తెలిశాక అర్థం తెలియాలి. అర్థము అనేదానికి రెండు రకాల మీనింగ్స్ మనం ఇచ్చుకోవచ్చు. అర్థము

అంటే శక్తి, డబ్బు. అదోరకమయినటువంటి శక్తి, ఏదైనా పని చేయ్యాలి అంటే అర్థబలం ఉండాలి అంటాం. ఇప్పుడు మనం యోగసాధన చెయ్యాలి. ఆ యోగసాధన చేయటానికి కావలసినటువంటి శక్తి మనం సమకుర్చుకోకుండా యోగసాధనలోకి అడుగుపెట్టడమే మనం చేస్తున్నటువంటి చాలా పెద్ద తప్పు అని యోగశాస్త్రాలు చెప్తున్నాయి. మనం అర్థం చేసుకోవట్లేదు. ఏ పని చేస్తున్నామో, ఎందుకు చేస్తున్నామో, ఎలా చేస్తున్నామో అనేది తెలుసుకోకుండా ఏక్షణాన అయితే మనం దాన్ని మొదలెడతామో ఆ పని అర్థరహితం అయిపోతుంది. ఉదాహరణకి ఒక నాలుగైదు అక్షరాలు ఉన్నాయనుకొందాం. ఆ నాలుగైదు అక్షరాల అర్థము, సౌండ్ పొటెన్సీ మీకు తెలియకుండా మీరు వాటిని కంబైన్ చేసేయదల్చుకుంటే ఏమవుతుంది? బై ఛాన్స్ యాక్సిడెంటల్‌గా అర్థమొస్తే రావచ్చు లేకపోతే సాధారణంగా ఏం జరుగుతుంది? అనర్థం జరుగుతుంది. అలాగే యోగశాస్త్రంలో ఉండేటటువంటి అనేక సంకేతాలకి మనకు కావలసినటువంటి అర్థము తెలియక అదే సంకేతాలను వాళ్ళు ఉపయోగించుకున్నట్లే మనము కూడా ఉపయోగించుకుంటున్నాము అనే భ్రమలో ఉండటం వలన అసలు ఫలితాలు రావు. ఫలితాలు రాకపోతే రెండు రిజల్ట్సు చెప్తాం మనం. ఒకటి నా పూర్వజన్మ కర్మ అలా ఉంది ఏం చేస్తాం, ఇంకా టైము రాలేదు అంటాం. రెండోది ఏంటి, ఫలితాలు రాలేదు కదా అని అసలు ఆ సిస్టమే తప్పు అంటాం. **అంచేత ధర్మముతో పాటు ఏ మానవ శరీరాన్ని ఉపయోగించుకుని ఆ అవ్యక్త చేతనత్వస్థితికి వెళ్ళాలనుకుంటున్నామో, ఆ మానవశరీరము యొక్క అర్థము మనం తెలుసుకోవాలి. అర్థము అంటే ఈ మానవశరీరము మనకు ఎందుకు ఏర్పడింది అనేది తెలుసుకోవాలి.**

## అమూల్యమైన మానవ శరీరాన్ని దేనికి ఉపయోగిస్తున్నాం?

ఒక అయిదు ఆరేళ్ళ క్రిందట యు.జి.సి. నుంచి మా కాలేజికి ఒక లెటర్ వచ్చింది. సైన్సు స్టూడెంట్స్‌లో వైజ్ఞానికత మీద రుచి కలగజేయటానికి కావలసినటువంటి ప్రయత్నాలు చేయటానికి యు.జి..సి. అనుగ్రహించి 50 వేల రూపాయలు ఇస్తుందని ఆ లెటర్ సారాంశం. సరే తీసుకుంటాం సార్ అన్నాం, తీసుకున్నాం. వాళ్ళు డబ్బు పంపించగానే ఏదో రెండు మూడు ఆపరేటస్, 28 వేల రూపాయల ఆపరేటస్ ఒకటి, 20 వేల రూపాయల ఆపరేటస్ ఒకటి కొన్నాం. మూడు నాలుగు నెలలు అయిపోయింది. యు.జి.సి. నుంచి 'ఏమయ్యా! నువ్వు 48 వేల రూపాయలు పెట్టి సామాన్లు కొన్నావు కదా, వాటిని ఏం చేస్తున్నావు''అని ఒక లెటర్ వచ్చింది. ప్రిన్సిపాల్ గారు ''ఏమయ్యా! 50 వేల రూపాయలు నీవు తీసుకున్నావు. సామాన్లు కొన్నాను అన్నావు, నీవు సామాన్లు కొన్నట్టు రశీదులున్నాయి. కాని వాటి ఏం చేశావు'' అని నాదగ్గరికి పంపించారు. అంటే చిన్న 50 వేల రూపాయల సామాన్లు, చిన్న అంటే 50 వేల రూపాయ మొత్తం పెద్దదే అనుకోండి. కాని మానవశరీరంతో పోల్చి చూస్తే 50 వేల రూపాయలకు పెద్ద విలువ ఏం లేదు. 5 వేల రూపాయల సామాన్లు కొంటే మీరు ఎలా ఖర్చు పెట్టారు, ఏ అర్థానికి ఖర్చుపెట్టారు అని ఇన్ని రకాల క్వెచ్చన్స్ అం ఆన్సర్స్ ఇచ్చుకోవాలి. కాని ఈ మానవశరీరము మనం పొంది దేనికి ఖర్చు పెడుతున్నామో అసలు మనకు తెలీదు. మానవశరీరం మనకెందుకు లభించిందో తెలీదు.

## కెమికల్‌గా మానవశరీరం విలువ 90 పైసలే

మానవ శరీరం యొక్క గొప్పతనాన్ని కనక చూస్తే రెండు రకాలైన విరుద్ధ అర్థాలు వస్తాయి. పంకజమ పద్మము అనే అర్థాల గురించి చెప్పుకుంటూ ఉంటాం కదా! అలాగే ఇక్కడ కూడ ఈ మానవశరీరంలో కూడ చా గందరగోళాలు వస్తాయి. ఒక గందరగోళం ఏంటి అంటే కెమికల్‌గా, ఒక రసాయనిక పదార్థాల కలయిక ఏర్పడినటువంటి మానవుడు మాత్రమే అని కనక మనం చూస్తే, సైంటిస్టులు యిచ్చిన అంచనా ఏమిటం మానవశరీరం యొక్క విలువ 90 నయాపైసలు మాత్రమే. ఇంత గాబరా పడిపోతున్నాం కదా మనం, మన శరీ యొక్క విలువ అది. రసాయనికంగా శరీరంలో ఉన్నటువంటి కాన్‌స్టిట్యూయన్ట్స్ యొక్క విలువను మనం జాగ్ర అర్థం చేసుకుని ఇంత ఐరన్ ఉంది, ఇంత జింక్ ఉంది, ఇంత కోబాల్ట్ ఉంది, ఇంత ఏదో ఉంది అని కెమి మూలపదార్థాలను కనక మనం విశ్లేషణ చేసుకుంటే దానియొక్క మొత్తం విలువ 90 పైసలు కంటే ఎక్కువ ఇవ్వ కరెక్టే అది.

## మూత్ర పిండాల విలువ

కాని మనిషిగా మనం తీసుకున్నాం అనుకోండి, శరీరంలో కిడ్నీస్ ఉన్నాయి. మన ఒంట్లో ఎన్ని ర



మాలిన్యాలు ఉన్నా వాటిని ఫిల్టర్ చేసేస్తుంది. కిడ్నీ ఫెయిల్ అయినప్పుడు డయాలసిస్ మెషీన్ ఉంది. ఒక గంట ఆ మెషీన్‌ని ఆపరేట్ చేయటానికి 50 వేల రూపాయలు ఖర్చవుతుంది దాన్ని ఆపరేట్ చేయటానికి. డయాలసిస్ మెషీన్ అంటే కిడ్నీ చేసే పని అది చేసేస్తుంది. అంతే. ఒక గంట సేపు అది పని చేస్తే 50 వేల రూపాయలు ఖర్చుపెట్టాలి. ఆ డయాలసిస్ మెషీన్‌ని మీరు తయారు చేసుకోవాలి అనుకోండి, కొన్ని లక్షలు కావాలి. 70, 80 లక్షలు ఖర్చుపెడితే కాని **ఒక డయాలసిస్ మెషీన్ అంటే ఒక కిడ్నీ రాదు.** అప్పటికీ కూడ ఆ డయాలసిస్ మెషీన్ ఓ రెండు గంటలో, మూడు గంటలో పనిచేసింది అనుకోండి, పాపం అది అలిసిపోతుంది. ఈ కిడ్నీ అలవటం లేదు. దాన్ని మనం ఎందుకు అలవగొట్టలేమని ఏదో ఎక్స్‌ట్రా ప్రెజర్స్ దాని నెత్తిమీద తెస్తే తప్ప పాపం అది మనం బ్రతికున్నన్నాళ్ళు పని చేస్తూనే ఉంటుంది. నో కంప్లైంట్.

## హృదయం (హార్ట్)

హార్ట్. మామూలుగ మునిసిపాలిటీ వాళ్ళు పంపులు ఉపయోగించి కొన్ని మైళ్ళ దూరం పైపు లైనుని వేస్తే ఎక్కువ దూరం నీరు వెళ్ళదు. ఎక్కడో అక్కడ బ్రేక్‌లు వస్తాయి. మళ్ళీ దాన్ని తవ్వుతూ ఉంటారు, రోడ్ బ్లాక్ అంటారు. ఇంకో చోట కారుతోంది అంటారు, మళ్ళీ తవ్వటం. ఇలా సీరియల్. కాని మన హార్ట్ ఒక సారి ఇలా కొట్టుకొని ఇలా వెళ్ళేలోపల 55 వేల మైళ్ళ దూరం మన శరీరంలో **బ్లడ్ ఫ్లో అవుతుంది.** ఆ పదాలు జాగ్రత్తగా గమనించండి. ఏ డాక్టర్ని అయినా అడగండి. అలా ఎన్ని సంవత్సరాలపాటు జరుగుతోంది? జీవించి ఉన్నన్నాళ్ళు. ఒక్క క్షణమైనా హార్ట్‌కి రెస్ట్ ఇస్తున్నామా? ఇవ్వలేము. హార్ట్‌కి రెస్ట్ ఇస్తే? ఆ హార్ట్ విలువ ఏమని చెప్తారు మీరు? మనం దానికి ఏమి విలువ ఇవ్వగలం? ఇదంతా ఏంటి, భౌతికజగత్తులో హృదయం అనే పదానికి. ఇంకా అసలు హృదయం వెనకాతల చాలా ఉన్నాయి. ఇదే కాకుండా మనం బ్రెయిన్ దగ్గరకు వెళ్దాం. అదొక అద్భుతం.

## స్టమక్ (జీర్ణాశయము)

ఇది కాకుండా స్టమక్ చూడండి. రష్యాలో ఓ పది సంవత్సరాల క్రితం అనుకుంటాను, గడ్డిని పాలగా మార్చటానికి ఒక బయోకెమికల్ ఎంజైమ్స్ ప్రాసెస్‌లో తయారుచేశారు వాళ్ళు. అంటే ఒక 20, 40 కి.మీ. దూరంలో రకరకాల యంత్రాలు పెట్టి దానికి బయోకెమికల్ ఎంజైమ్ రియాక్షన్ ప్రాసెస్ చేస్తే అందులో ఇక్కడ గడ్డి వేస్తే ఎక్కడెక్కడో ఇంకో బిల్డింగ్‌లో ఎక్కడో పాలు తయారు అవుతాయి. కాని గడ్డి బదులు ఇంకొకటి వేశాము అనుకోండి పాలు తయారుకావు. దానికి మళ్ళా ఇంకొక బిల్డింగ్ కట్టుకోవాలి మీరు. కెమికల్‌గా పాలన్నా, గడ్డన్నా ఒకటే. కాని పాపం ఉన్నది ఇంత చిన్న స్టమక్. మీరు ఏదైనా తినేయండి మీ ఇష్టం. అది దేన్నయినా రక్తంగా మారుస్తుంది. ఇదొక అద్భుతం.

ఈ మిరకిల్ యొక్క అర్థం ఏమిటి అని? 50 వేల రూపాయలు పెట్టి ఆపరేటస్ కొంటేనే వాటిని మనం ఎలా ఉపయోగిస్తున్నాం అనే వివరణ యిచ్చుకోవాల్సి వస్తోంది. ఇంత అద్భుతమైన మానవశరీరాన్ని మనం పొంది, కళ్ళే చూడండి. మీరు ఏ పార్ట్‌కి ఆ పార్టే చూడండి. **ఆ మాజిక్‌కి అంతే లేదు.** ప్రపంచంలో ఒక అద్భుతం అది. **ఈ మిరకిల్‌ని మీరు ఎలా ఉపయోగించుకుంటారు, దీని అర్థం ఏమిటి అని?**

*దీని (మానవ శరీరము) ధర్మాలు మనకు తెలుసు.*

*కన్ను రంగులను గుర్తించగలదు.*

*చర్మము వేడిని, చల్లదనాన్ని గుర్తించగలదు.*

ధర్మాలు మనకు తెలుసు. వుయ్ నో ఇట్. కాని అర్థం తెలియదు. ఇంత అద్భుతమైన మానవశరీరాన్ని మనమే ...ించుకొన్నాం అన్నది గుర్తుంచుకోండి. గురువులు రోగాలు తగ్గించేస్తూ ఉండటం, కేన్సర్ పేషెంట్స్ వస్తే వాళ్ళ కేన్సర్ ...పోతూ ఉండటం ఇలా రకరకాల మాజిక్‌లన్నీ కూడ ఈ రెండూ (ధర్మము, అర్థము) తెలియటం వల్లనే. ఒకసారి ...నం ఆ ప్రిన్సిపుల్ తెలుసుకొని ఒకసారి దాన్ని ఉపయోగించటం కనక మనం తెలుసుకుంటే ఎన్ని మాజిక్‌లు అయినా ...య్యొచ్చు. పెన్ ఉంది, తెల్లకాగితం ఉంది. మీకు పాటలు వ్రాయడం అంటూ వస్తే ఎంత అద్భుతమైన పాట అయినా ...యొచ్చు. కాని పాటలు వ్రాయాలి అనే మీన్స్ మీకు లేదనుకోండి, కేవలం అక్షరజ్ఞానమే ఉందనుకోండి, మీనింగ్ ... (అర్థరహితం).

ఈనాడు మానవ జీవితం మొత్తం మీనింగ్‌లెస్ అయిపోయింది, అర్థరహితం అయిపోయింది. అర్థరహితం అ పదమే వాడతాం మనం. ఈ అర్థరహితమైపోయిన మానవజీవితంలో మనం అర్థం ఎక్కడ కోరుకుంటున్నాం మళ్ళీ మానవజీవితంలో అర్థం కోరుకోవటం లేదు. బయట వ్యవహారాలలో అర్థం కోరుకుంటున్నాం. అదీ మనం చేస్తున్నటువం తప్పు. ఒక వ్యక్తి ఏదైనా ఒక మెషీన్‌కి ఆర్డర్ ఇచ్చాడు అనుకోండి, వాడు ఎందుకని ఆర్డర్ యిచ్చుకుంటారు అవసరముంటే ఆర్డర్ యిస్తాడు. లేకపోతే ఆర్డర్ యివ్వడు కదా! ఇంత విలువైనటువంటి ఖజానా, కోశములు వీటి పంచకోశములు అని ఆధ్యాత్మిక జగత్తులో చెప్తూ ఉంటారు. అయిదు శరీరాలు, అయిదు పొరలు. ఇవి ఏ అర్థంత మనం ఉపయోగించుకుంటున్నాం, ఏం అర్థంతో మనం కల్పించుకున్నాం, దేని గురించి ఎందుకు అవస్థపడుతున్నా అనేటటువంటి కాన్సెప్ట్ మనకి తెలియాలి. రెండవ పురుషార్థం అది.

### కామము

మొట్టమొదట మన ధర్మాలు తెలియాలి. మనకు ధర్మాలు తెలిసిన తర్వాత ఈ మానవశరీరంలో ఉన్నటువం ఈ పంచకోశాలయొక్క అర్థాలు తెలియాలి. అర్థం తెలిసినా కామము, డిజైర్ తెలియాలి. మళ్ళా ఇక్కడ మనం కామానికి ఒక విపరీతార్థం ఇచ్చుకుని గంగలో దిగిపోయాం మనం. కామం అంటే సింపుల్‌గా ఒక డిజైర్ అంతే. ఒక కోరి ఆ కోరికకి మీరు రకరకాల అర్థాలు యిచ్చేసుకోకండి. అది సింపుల్‌గా ఒక కోరిక అంతే. అంచేత ధర్మము, అర్థ తెలిసినప్పుడు మాత్రమే మీరు కామాన్ని ఉపయోగించుకోగలరు. లేకపోతే మీ కోరిక నెరవేరదు. అందుకే మన ఏ కోరి నెరవేరట్లేదు. ఎంతో ప్రబలమైన నిర్ణయాలు తీసుకుంటూ ఉంటాం. 'ఇంకేముంది, మాష్టారు సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తున్నా ఇంక మీరు చూసుకోండి మేం సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఎక్స్‌పర్ట్స్ అయిపోతాం'' అంటాం. రకరకాలుగా, ఏ విషయం గురి అయినా మనం వెళ్ళినపుడు ఊపు వచ్చేస్తూ ఉంటుంది. ఊపు వచ్చేసిన తరవాత ఈ డిజైర్ అయితే ఉంది కా 'ఎందుకయ్యా నీకు ఈ కోరిక?'' అది లేదు. అంచేత సాధకుడు దీనికి మాగ్జిమమ్ స్ట్రెస్ యివ్వాలి.

### మోక్షము

కోరిక ఏంటో తెలుసు, అది ఎందుకు కోరుకున్నాడో ఆ అర్థం తెలుసు, ఏ ధర్మాలను ఉపయోగించుకుని కోరిక తీర్చుకోవచ్చో తెలిసినప్పుడు ఏమవుతుంది? ఆ కోరికనుండి వాడు ముక్తుడు అయిపోతాడు.

### నిత్య జీవితంలో ధర్మార్థ కామ మోక్షాలు

కమ్మగా అన్నం తినాలి. ఎలా వండు కోవాలో తెలుసు. ఉప్పు, కారం మొదలైన వాటి ధర్మాలు తెలుసు. తింటే ఏం అనర్థం వస్తుందో తెలుసు. ఏది తినచ్చో, ఏది తినకూడదో తెలుసు. ఏది ఆ రోజు తినాలో తెలు వండుకుంటాడు. వండుకున్నాక ఏమవుతుంది, మోక్షం వస్తుంది. అంటే తినేసి పైకి వెళ్ళిపోడు. **తినాలి అనేటటువ కోరిక నుంచి ముక్తి పొందుతాడు.** ఇవి చతుర్విధ పురుషార్థాలు. ఈ చతుర్విధ పురుషార్థాలకి మనం ఎప్పుడైనా దూ అయ్యామా? ఎక్కడా దూరం అవలేదు. ప్రతిక్షణము ఏ పని చేసినా ఆ నాలుగే చేస్తాం మనం.


సందేశ తరంగాలు
(మాష్టారి ఆడియో కేసెట్లు)

స్వర్ణయుగములో వస్తున్న ఆర్టికల్స్ తాలూకు కేసెట్లు మరియు వివిధ అంశాలపై మాష్టారు ఇచ్చిన ఆడియో కేసెట్లు ప్రక్కనున్న చిరునామా నుండి లభించును.

కేసెట్ వెల రు. 40/- (పోస్టేజ్ అదనం)

చిరునామా :
కె. సావిత్రి,
లక్ష్మీ మోటారు స్టోర్స్,
పాత బస్టాండ్ వద్ద,
గుంటూరు. 522 003
ఫోన్ : నెం. 220499




## ప్రేమ ధ్యానము

(13-5-98న విజయవాడలో యిచ్చిన ఉపన్యాసము)

### ప్రేమతో కూడిన వాక్‌శక్తి ద్వారా ఆనందమయ పరిస్థితుల నిర్మాణం

మనం చాలా జాగ్రత్తగా గమనించుకుంటే మానవ జీవితంలో సైన్సు ద్వారా కాని, ఇంకా దేని ద్వారా అయినా సరే రకరకాల మార్పులు మన జీవితాల్లో చూస్తున్నాం. ఈ డెవలప్‌మెంట్ అంతా ఒకే ఒక శక్తి వాక్‌శక్తి వల్ల వచ్చింది. మనిషికి మిగతా జంతువులకి, మిగతా జంతువులు అని కూడ అనొద్దు, మిగతా ప్రాణులకి గల ఫండమెంటల్ డిఫరెన్స్ భేదం ఏమిట అంటే వాక్‌శక్తి. మనం మన భావాలను కమ్యూనికేట్ చేయగలం. ఈ కమ్యూనికేట్ చేయడం వల్ల మనంతట మనము కష్టపడి ఒక అనుభూతిని పొందకుండా ఆ అనుభూతిని ఇతరుల యొక్క వాక్కు ద్వారా మనం పొందవచ్చు. ఇది కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఇదీ కనక మనకి అర్థమైపోతే మానవ జీవితంలో మనం పొందలేనటువంటి, కావాల అనుకున్నటువంటి ఆ ఆనందమయ పరిస్థితులు వాక్‌శక్తి ద్వారా మనం నిర్మించుకొనగలము. కాని ఆ వాక్‌శక్తి ద్వారా ఆనందమయ పరిస్థితులు నిర్మించుకోగలగటానికి ముందు ఒక విశేషమైనటువంటి మానసిక స్థితి మన దగ్గర ఉంటేనే వాక్‌శక్తి ఉపయోగపడుతుంది. దానినే రకరకాల పేర్లతో పిలిచారు. భగవంతుడు అన్నారు, ప్రకృతి అన్నారు, కాలపురుషుడు అన్నారు. ఏదైనా మీరు అనండి. మనం అర్థం చేసుకొనగలగటానికి ఉపయోగించేటటువంటి అనుభూతి పరమైనటువంటి ఆ మాట ఏమిటీ అంటే ప్రేమ. ఆ ప్రేమ లోపిస్తే మొత్తం పోతుంది. ఆ వాక్‌శక్తిని మనం ఉపయోగించుకోలేము. అంచేత మనం ఆ ప్రేమతత్వం గురించి కొంచెం ఆలోచిద్దాం. దాన్నే మనం ప్రేమ గురించి ధ్యానము అంటాం.

### వాస్తవిక స్వరూపాన్ని కోల్పోయిన ప్రేమతత్వము

ఈ ధ్యానము అనే పదం కూడ ఈనాడు తన వాస్తవిక స్వరూపాన్ని కోల్పోయింది. ప్రేమించడం అంటే ఈనాడు మనకు తెలిసిన అర్థం ఏమిటీ అంటే మనం చెప్పినట్లు ఎదుటివాడు వింటే వాడి మీద మనకు ప్రేమ ఉంటుంది. మనం చెప్పినట్లు ఎదుటివాడు వినాలి, మనం చెప్పినట్లు పరిస్థితులు ఉండాలి. 24 గంటలు. 365 రోజులు. మనం జీవిస్తున్నంత కాలం మనకు ఏ విధమైనటువంటి అడ్డంకులు రాకూడదు. పరిస్థితులు అన్నీ సానుకూలపడాలి. సానుకూలపడితే ఓ.కే. సానుకూలపడకపోతే? కాని ప్రేమతత్వం అంటేనే అర్థం ఏమిటీ అంటే మీకు ఏ పరిస్థితులు సానుకూలపడవు. పిల్లవాడ్ని ప్రేమిస్తున్నారు వాడికి కొంచెం తలనొప్పి వచ్చింది. ఇంక మీరు పడుకోలేరు, రాత్రల్లా మెలకువగా ఉంటారు. మీకు సుఖమే ఉండదు. అదే ప్రేమ అంటే పిల్లవాడు పరీక్షలకి వెళ్ళాలి, ఎంసెట్ పరీక్ష వ్రాయాలి. వాడితో పాటు మీరు రాత్రల్లా కూర్చుంటారు. మీరేం సుఖంగా పడుకోరు. పడుకుని నాకు ప్రేమ ఉంది మాష్టారు అంటే ఏముంది? నమ్ముతుంటారా నన్ను? అంచేత ప్రేమతత్వానికి, బాధకి చాలా దగ్గర సంబంధం ఉంది.

### ప్రేమతత్వాన్ని అందించే విశేష ధ్యాన పద్ధతి

ఆ ప్రేమకి బాధకి గల దగ్గర సంబంధాన్ని అర్థం చేసుకోవటానికి ముందు ఆ ప్రేమతత్వాన్ని మనం ప్రకృతి నుంచి తీసుకుని ప్రకృతికి పంచిపెడదాం. ఇది మనం క్రొత్తగా మొదలెట్టినటువంటి ఒక విశేష ధ్యాన పద్ధతి. ఈ ధ్యాన పద్ధతిని మనం క్రొత్తగా ...న్నాం. ప్రపంచంలో క్రొత్తగా ఏం లేదు. ప్రకృతిలో క్రొత్తది ఏమీ ఉండదు. అంతా డిస్కవరీయే. రిసెర్చ్‌లే. మళ్ళీ వెతకటాలే. అంచేత ఆ ప్రేమతత్వం యొక్క బేసిస్ అర్థం చేసుకోవటానికి ధ్యానం అనేటటువంటి పదాన్ని మీరు కొంచెం జాగ్రత్తగా అర్థం ...సుకోండి. కళ్ళు మూసుకుని ఏమీ ఆలోచించకుండా కూర్చునేటటువంటి స్థితిని మన యోగ పరిభాషలో ధ్యానం అనం. ...కే విషయం గురించి నిరంతరంగా అన్ని కోణాలలో తీవ్రంగా ఆలోచించటాన్ని ధ్యానం అంటాం. జాగ్రత్తగా ఆలోచించండి. ధ్యానం అనేది ఉత్తినే చేతులు, కాళ్ళు ముడిచేసుకుని, కళ్ళు మూసేసుకుని మీరు కూర్చుంటే దాన్ని ధ్యానం అనరు.

మాష్టారు, నేను ఇన్ని సంవత్సరాలబట్టి ధ్యానం చేస్తున్నప్పటికి నా మనస్సు నిలవటం లేదు అంటూ ఉంటారు. ఎలా ...లుస్తుంది? మనస్సు యొక్క సహజమైనటువంటి ప్రక్రియ ఏంటీ అంటే ఆలోచించటం. ఆలోచించకపోతే మనస్సు లేదు ...ని అర్థం. కాని మీరు ఏం చేయాలి, మీ ఆలోచనలను ఒక క్రమపద్ధతిలో పెట్టుకోండి. దీనికి ఉదాహరణగా మనం ఏం ...స్తాము అంటే సూర్యకిరణాలు భూమి మీద పడుతూ ఉన్నప్పటికి ఏం అవదు. కానీ మధ్యలో ఒక మాగ్నిఫైయింగ్ లెన్స్ ...దైనా వస్తువు మీద పెడితే ఆ సూర్యకిరణాలన్నీ ఒక బిందువు మీద ఏకత్రితమై దాన్ని కాల్చేస్తాయి. మంట వస్తుంది మనకి. ...రు ఏ విషయం గురించి ఆలోచిస్తున్నారో, ఆ సబ్జక్ట్ మీద అన్ని కోణాలలో మీరు ఆలోచించాలి. ఏ విషయం మీదయితే

మనం ధ్యానం చేస్తున్నామో ఆ విషయం మీద అన్ని కోణాలతో ఆలోచించడం మొదలెడితే ఒకానొక క్షణంలో ప్రకృతి నుంచి ప్రతిస్పందన వస్తుంది. దాన్నే మనం ఇంట్యూషన్ అంటాం. మీ ఆలోచనలలో తీవ్రత లేకుండా, ఆ విషయం మీద మీరు నిరంతరం ఆలోచించకుండా, ఆలోచించటానికి కావలసిన విశేష విధానాలను మీరు ప్రాక్టికల్‌గా మీ జీవితంలో పాటించకుండా ధ్యానం యొక్క ఫలితాలు రావాలి అంటే రావు. ఇది జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

## నియమాలను పాటిస్తూ ఫలితం వచ్చేంత వరకు ధ్యానం కొనసాగించాలి

కేన్సర్‌కి మందు కావాలి! కేన్సర్‌కి మందు కావాలి అంటే ఏం చేస్తున్నాం? చేతులు ముడుచుకుని కేన్సర్‌కి మందు కావాలి అని కూర్చోవటం లేదు. దాని గురించి ఆలోచిస్తాం. కేన్సర్ ఈ కారణాల వల్ల వస్తోంది అని ఆలోచిస్తాం. మనకి ప్రేమ ఎందుకు లేదో ముందు అది తెలియాలి. కేన్సర్ ఏ కారణాల వల్ల వస్తోంది అని ఆలోచించిన తర్వాత ఈ కారణాల వల్ల వస్తోందేమోనని నిర్ణయించుకున్నాక మనం ఏం చేస్తాం? కొన్ని ప్రయోగాలు చేసి ఆ కారణాలను మనం శరీరంలో నివారించటానికి ప్రయత్నం చేస్తాం. ఎక్స్‌పరిమెంట్స్ చేస్తాం. ఇలాగ ఎన్ని సంవత్సరాలు చేస్తాం? ఫలితం వచ్చేంత వరకు. ఎన్ని రోజులు ధ్యానం చెయ్యాలి మాస్టారు? ఫలితం వచ్చేంత వరకు. కేన్సర్‌కి మందు కనిపెట్టాలని కొట్ల కోట్ల డాలర్స్ ఖర్చు పెడుతున్నారు, కోట్ల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. చాలా తెలివైన వాళ్ళు ఖర్చు పెడుతున్నారు. కానీ వాళ్ళని మనం కేన్సర్ ఎందుకు వస్తుందో మీకు తెలుసా అని డైరెక్ట్‌గా ప్రశ్నిస్తే ఏం చెప్తారు? తెలియదు. కేన్సర్‌కి ఏవేం కలుపుతే మందు వస్తుందో తెలుసా? తెలియదు. మీరు ఎన్నాళ్ళలో మందు కనిపెడతారు? తెలియదు. మనకి మందు ఏమిటో తెలియదు. అయినా కూడ మనం ఖచ్చితంగా ఎప్పుడో అప్పుడు కేన్సర్‌కి మందు కనిపెట్టగలము. ఉత్తినే కూర్చుంటే కనిపెట్టలేం. అనేక మంది వ్యక్తులు సామూహికంగా ఒక నిశ్చితమైనటువంటి ఉద్దేశ్యంతో కార్యకారణ సంబంధాలు తెలుసుకుని ఈ మందు వేశాం, ఇలాంటి ఫలితాలు వచ్చాయి. ఈ మందును అందులో కలిపాం, ఇలాంటి ఫలితాలు వచ్చాయి అని ప్రయోగాలు చేయాలి. అంతేకాకుండా నిత్యజీవితంలో దాని యొక్క ప్రభావాన్ని గమనించుకుంటూ, నిత్య జీవితంలో రావలసినటువంటి మార్పులు గమనించుకుంటూ మళ్ళీ ఏం చెయ్యాలి? ఆ మందుకి యాంటీడోట్ కాకుండా మళ్ళీ మీ జీవిత విధానంలో ఒక క్రమశిక్షణ మీరు తీసుకురావలసి ఉంటుంది. మీ ఇష్టం వచ్చినట్టు తింటానికి వీల్లేదు. మీ ఇష్టం వచ్చినట్టు జీవించటానికి వీల్లేదు. ఇవంతా చేశాక కూడ మందు పనిచెయ్యలేదు అంటే మళ్ళీ క్రొత్త విధానాలు మనం చూసుకోవాలి.

## లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రేమధ్యానం కొనసాగించండి

మన జీవిత విధానాలలో కూడ ధ్యానము అనేది ఉపయోగపడాలి అంటే పైన చెప్పిన విధంగా విశుద్ధమైనటువంటి వైజ్ఞానిక దృష్టికోణంతో నా జీవితంలో ఇవాళ నేను ఇలా చేశాను, ఇలా జీవించాను, ఇలాంటి మార్పులు వచ్చాయి, ఇలా జీవించబోతున్నాను, ఇలాంటి మార్పులు వస్తాయేమో ప్రయత్నించి చూద్దాం. అనుకున్నట్టు మార్పు రాలేదు, మళ్ళీ ధ్యానంలో కూర్చోండి. ఎందుకు మీకు కావలసినటువంటి మార్పు రాలేదో ఆలోచించండి. ఆ విధంగా కనక మీరు స్టెప్ బై స్టెప్ మీ జీవితాలను మార్చుకుంటే ఋషులు చెప్పినటువంటి ఆ ధ్యాన పద్ధతి వల్ల ఏమైనా లాభం ఉంటుంది తప్ప మెకానికల్ అప్రోచ్ (యాంత్రికంగా చేయట వల్ల ఉపయోగమేమీ ఉండదు. నాకు ఎక్కడ చాలా ఆశ్చర్యం వేస్తుందీ అంటే ఒక్క ఆధ్యాత్మికతలోనే మెకానికల్ అప్రోచ్ ఉం ఏ సంస్థకి నేను వెళ్ళి చూసినా ఆ సంస్థాగతమైనటువంటి నియమాలకు వాళ్ళు బానిసలయిపోతున్నారు తప్ప అసలు దేనికోసం మనం ఇదంతా చేస్తున్నాం అన్నది మర్చిపోయాం. దేనికోసం ఇదంతా చేస్తున్నాం? మీరు రాముణ్ణి పూజిస్తున్నారు, క్రీస్తుని పూజిస్తున్నారు, మహమ్మద్‌ని పూజిస్తున్నారు. ఎన్ని మతాలు ఉన్నాయో! ఈ ప్రక్రియలన్నీ ఎలా చెయ్యాలి, ఎందుకు చెయ్యాలి, దేనికోసం చెయ్యాలి అంటే జవాబు లేదు. ఏదైనా చెప్తే ఏమంటారు అంటే ముక్తి కోసం చేస్తున్నాం అంటారు. ఇలాగ తిరిగి మ ఈ జన్మ-మరణంతో ఉన్న తుచ్ఛమైనటువంటి, పనికిరానటువంటి ఈ జీవితంలో మేము జీవించకూడదు. నువ్వు సృష్టించావా ఈ ప్రపంచాన్ని? నువ్వు ఎవడివి ఈ ప్రపంచంలో జీవించను అంటానికి? మనం సృష్టించింది కాదిది. ఒక విశేషమైనటువంటి ప్రాకృతికమైనటువంటి శక్తి అనండి, భగవంతుడు అనండి, ఒక అతీతమైనటువంటి శక్తి తన ఏ ఉద్దేశ్యాన్ని పూర్తి చేసుకోవటానికి ఈ ప్రపంచాన్ని సృష్టించింది. దాని మీద కూడ మనం అథారిటీగా ఏమీ చెప్పలేం. రేపు ఏం జరగబోతోందో మనకు తెలియదు, నెక్స్ట్ మినిట్ ఏం జరుగుతుందో తెలియదు. చాలా గొప్పగా మనం జన్మజన్మల రాహిత్యాల గురించి మాట్లాడుకుంటాం. దయచేసి మన చుట్టూరా ఉన్నటువంటి సంస్థల్లోని వ్యక్తులు ఈ ముక్తి, జన్మ రాహిత్యాల జోలికి వెళ్ళకండి.

## మానవజీవిత లక్ష్యాన్ని తెలుసుకోవటానికి ప్రేమధ్యానం

ఏ లక్ష్యము వేపు మానవజీవితము, ఏ లక్ష్యముతో మానవత్వము వెళ్ళాలో అనే దానిగురించి ఏదైనా ఒక అవగాహన ఏర్పరచుకోగలగటానికి, అర్థం చేసుకోవటానికి కూడ ఈ ప్రేమ అనేటటువంటి దానిమీద మనం ధ్యానం చేయబోతున్నాం.



ఇదంతా ధ్యానమే. ఇప్పుడు నేను చెప్తోన్నదంతా గూడ ప్రేమ అనే పదం మీద మనం చేస్తున్న ధ్యానమే. కళ్ళు మూసుకు కూర్చున్నాక మీ ఆలోచనలు ఇలా ఉండాలి. ఉత్తినే కళ్ళుమూసుకు కూర్చుంటే కుదరదు. కళ్ళు మూసుకు ఏమవుతుంది? కాసేపటికి నిద్రవస్తుంది. లేకపోతే కళ్ళు మూసుకునే ముందు ఎలాంటి స్థితిలో మీరున్నారో అంతకంటే తక్కువ స్థితిలో లేస్తారు. యాక్టివ్ ఇంటిలిజెన్స్, కాన్‌సన్‌ట్రేషన్ (సక్రియమైన బుద్ధి, ఏకాగ్రత) ఒకే ఒక విషయం మీద తీవ్రమైనటువంటి ఆలోచనా విధానాన్నే మనం ధ్యానం అంటాం. దాన్నే ప్రేమ అంటాం.

## ప్రేమ ఉంటేనే ఆసక్తి ఉంటుంది

ప్రేమ ఉన్నటువంటి వ్యక్తులందరూ ఒకచోట జేరతారు. నేను రైల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు పేకాట ఆడేవాళ్ళను చూస్తూ ఉంటే నాకు ఎంత ఆనందమేస్తుందో! ఏ విధమైనటువంటి అడ్డంకులు ఉన్నా, ప్రక్కవాళ్ళను జరగమంటారు, సూట్‌కేస్ ఏదో పెట్టేసుకుంటారు, ఎంత ఇరుకులో కూర్చుని అయినా పేకాడేస్తారు. గంటలు గంటలు వాళ్ళకు క్షణాల్లా గడిచిపోతాయి. ఇది వరకు నేను కాశీకి వెళ్ళాల్సి వచ్చినప్పుడు మూడున్నరోజులు పట్టేది. నాతో పాటు వాళ్ళు విజయవాడలో ఎక్కినా వాళ్ళకి రైలు ప్రయాణం అసలు ఎంత ఆనందంగా ఉండేదో! నాకు అదే ప్రయాణం విసుగనిపిస్తే వాళ్ళకు అరే అప్పుడే అయిపోయిందా, ఆట ఇంకా పూర్తికాలేదే అన్పించేది. ధ్యానము! ప్రేమ ఎక్కడవుతే ఉన్నదో, ఆసక్తి ఎక్కడవుతే ఉన్నదో దాని మీద మీకు బోర్ అనేటటువంటి పదం రాదు. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. నాకు ధ్యానం చెయ్యాలని ఉంది మాస్టారూ, కానీ కుదరటం లేదు అంటూ ఉంటారు. సినిమా హాల్లో మూడు గంటలు కూర్చోవటం లేదూ! టీ.వీ. ముందు ఎన్ని గంటలు కూర్చుంటున్నారో మీరు కాస్త లెక్కవేసుకోండి. సినిమా హాల్లో మీరు ఎలా కూర్చుంటున్నారో లెక్కవేసుకోండి. అక్కడ గంటలు గంటలు కూర్చోగలిగిన వాళ్ళు ధ్యానస్థితిలో ఎందుకు కూర్చోలేకపోతున్నారు అంటే ధ్యానస్థితిలో మీ మనస్సును మీరు ఉపయోగించుకోవటం లేదు. మీ ఆసక్తిని మీరు పెంచుకోవటం లేదు.

## లక్ష్యము లేదు కాబట్టే కలసి పని చెయ్యలేకపోతున్నారు

ఐరన్, కాపరు మొదలైనవన్నీ కూడ ప్రకృతిలో ఒకచోట దొరుకుతాయి. ఎందుకు ఒకేచోట దొరుకుతాయి అంటే లైక్ ఎట్రాక్ట్స్ లైక్ ( ఒకే విధమైనవి ఆకర్షింపబడతాయి). ఇందాక పేకాటరాయుళ్ళ గురించి చెప్పాను కదా! అలాగే మిగతా అలవాట్లు ఉన్నవాళ్ళు గూడ వాళ్ళ వాళ్ళకి ఏ అలవాట్లు ఉన్నాయో, ఆ అలవాట్లు ఉన్నటువంటి వ్యక్తులతో చాలా హాయిగా సత్సంబంధాలను పెట్టుకోగలుగుతారు. కానీ ఆధ్యాత్మిక జగత్తులో మాత్రము ఆ సత్సంబంధాలను మనం నెలకొల్పుకోలేకపోతున్నాం. మనమందరమూ ఆధ్యాత్మికవేత్తలమే. మనందరికీ భగవంతుడంటే 'ప్రేమ' ఉందిట. కానీ ఆధ్యాత్మిక జగత్తులో కలసి మెలసి పని చేసేటటువంటి సామర్థ్యాన్ని పెంపొందించుకోలేకపోతున్నాం. ఎందుకు పెంపొందించుకోలేకపోతున్నామో నేను మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను నేను, లక్ష్యము లేదు. లక్ష్యము లేదు కనక మీరు కలవలేకపోతున్నారు. లక్ష్యము ఉంటే మీరు గ్యారంటీగా కలవగలుగుతారు.

## సాధనా ఫలితం ఎప్పుడోకాదు, తక్షణమే రావాలి

మీ పిల్లవాడు ఎంసెట్ పరీక్షకు చదువుకుంటున్నప్పుడు వాణ్ణి రాత్రి, పగలు చదవమంటారు. వేలకు వేలు ఖర్చుపెట్టినా ...కు ఏ బాధా వెయ్యదు. ఖర్చుపెట్టకపోతే ఎలా మాస్టారు అంటారు. రోజుకి ఓ 14 గంటలో, 15 గంటలో మా పిల్లవాడో ...ల్లో చదువుకోపోతే ఎట్లా మాస్టారు అంటారు. కానీ ఆధ్యాత్మిక జగత్తులో ఒక మాలచేస్తే చాలా మాస్టారు, 24 సార్లు గాయత్రీ ...య్యమంటారా. పోనీ 3 సార్లు చేస్తాం అంటారు. గాయత్రీమంత్రం మీద మా అనుగ్రహాన్ని ఆ విధంగా ప్రకటిస్తాం! మీరు ...య్యకపోతే అసలు గాయత్రీమంత్రానికి దిక్కులేదేమో పాపం. అది కూడ ఎప్పుడు చేస్తామంటారు, ఆఫీసుకి వెళుతూ ...సుకోవచ్చా మాస్టారు? చేసుకోవచ్చు. కాని అసలు ప్రకృతి యొక్క రహస్యాలన్నిటినీ గూడ తెలియచేసేటటువంటి శక్తి ఆ గా...యత్రీమంత్రానికి ఉంది, భగవంతుడు వరకు చేర్చేటటువంటి మార్గము ఆ బీజాక్షరాలలో ఉంది అని చెప్పినప్పుడు, ...నం ఆ మంత్రోచ్చారణ 5 యేళ్ళ బట్టో, 10 యేళ్ళ బట్టో, 20 యేళ్ళ బట్టో, మూడు రోజులు బట్టో చేస్తూ ఉంటే మనలో ...మార్పులు వచ్చాయి? ఏం మారాం మనం? అప్పుడే ఎలా తెలుస్తుంది మాస్టారు, టైం పడుతుంది! ఎందుకు టైం ...తుంది? టైమ్ పడుతుందని ఎవరు చెప్పారు? అన్నం తింటే అప్పుడే కడుపు నిండుతుంది. మళ్ళా ఆకలయితే అది వేరే ...యం. మళ్ళీ అన్నం తింటాం. లైటు వెలిగిస్తే చీకటిపోతుంది అంటే ఎన్ని గంటలకు పోతుంది? ఎంత టైమ్ పడుతుంది? ...కు తెలీదు మాస్టారు, 25 వేల సంవత్సరాలనుంచి ఆ గుహలో దీపాలు ఎవరూ వెలిగించలేదు. మీరేమో చిన్న కొవ్వొత్తి ...ట్టుకుని వెళ్తున్నారు. 25 వేల సంవత్సరాల బట్టీ ఉన్నటువంటి చీకటి ఒక రోజులో పోతుందా? గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవే నమః. అంధకారాన్ని పోగొట్టేటటువంటి ఆ శక్తి ఎంత సేపట్లో

మీ అంధకారాన్ని పోగొడుతుంది? తక్షణమే పోగొట్టాలి. ఎందుకు పోగొట్టబడటం లేదు? ఇందాక మైక్ పెట్టాం, వాయిస్ రాలేదు. ఏం చేశాం? మైక్ పెట్టినవాళ్ళు టైమ్ పడుతుంది అన్నారా? మీకు తెలీదు మాష్టారు, శబ్దానికి ఉండే వేగం దానికి ఉంది, ఇప్పుడేగా మీరు మాట్లాడారు, మీరు ఆగండి. ఆ శబ్దతరంగాలు వెళ్ళాలి, వాటిని మళ్ళా ఆ యాంప్లిఫైర్ కేచ్ చెయ్యాలి, మళ్ళా మీకు సౌండ్ రావాలి అంటే కొంచెం టైం పడుతుంది అన్నారా? ఇమ్మీడియట్లీగా లేచాం. ఎక్కడ ఏ లోపం ఉందో దాన్ని సరిచేసుకున్నాం.

## సంకల్పంమీద ప్రేమ ఉంటేనే ధ్యానం ఫలితాన్నిస్తుంది

మరి మీరు ధ్యానం చేస్తోన్నప్పుడు, ఆధ్యాత్మిక విధానంలో మీ జీవితాన్ని మార్చుకుంటున్నప్పుడు దేన్ని సవరించుకోవటానికి చేస్తున్నారు? ఏం కావాలనుకుంటున్నారు మీరు? ఉద్యోగాలు కావాలి. పిల్లలకి పెళ్ళి కావాలి, మీకేవో బాధలు వచ్చాయి, బాధలు పోవాలి. ఒకసారి గాయత్రీ చేస్తే, ఒకసారి యజ్ఞం చేసేస్తే మీరు అనుకున్నవి అన్నీ జరిగిపోతూఉంటే ఈ స్కూల్స్, ఈ కాలేజస్సు అన్నీ మూసెయ్యాలి. ఇంకెందుకు అన్నీ? అనవసరం. దీంతోనే చెయ్యొచ్చు కదా! ఇది ఆ పనులన్నీ జరగటానికి కావలసినటువంటి ఉత్ప్రేరకంగా, కేటలిస్ట్‌గా పని చేస్తుంది. కాని ఒకటి గుర్తుంచుకోండి, సైన్సులో మనం ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది అనేటటువంటి మాట వాడినప్పుడు చర్య జరగాలి. ముందు మీలో ఇంట్రెస్ట్ ఉండాలి. ఇలాంటి మార్పు నీలో రావాలి. కానీ నీలో ఆ మార్పు రావటానికి కావలసినటువంటి శక్తి నీకు సరిపోవటం లేదు. సంకల్ప బలము సరిపోవటంలేదు! ఆ సంకల్ప బలాన్ని మీరు ఈ మంత్రము ద్వారా కానీ, ఈ ధ్యానపద్ధతుల ద్వారా కానీ పొందవచ్చును ఎప్పుడు? మీరు ఏ సంకల్పము చేసుకున్నారో ఆ సంకల్పము మీద మీకు ప్రేమ ఉంటే. ప్రేమ మీద మీ ఆలోచనా సరళి ఇలా ఉండాలి. ముందు దాని మీద మీకు ఇష్టం ఉండాలి. దాని మీద ఇష్టం లేకపోతే మీరు చేయరు.

మొదటిసారి ఎంసెట్ వ్రాస్తారు. రాలేదు. ఏం చేస్తారు? రెండవసారి ప్రయత్నిస్తారు, మూడవసారి ప్రయత్నిస్తారు. ఓపిక పోతుంది, మానేస్తారు. ఓపికపోదు, మళ్ళీ ప్రయత్నం చేస్తారు. ఎందుకు చేస్తున్నారు? డాక్టర్ అవ్వాలనో, ఇంజనీర్ అవ్వాలనో అనేటటువంటి లక్ష్యము మీద ప్రేమ ఉంది కాబట్టి.

## ప్రేమతత్వ సాధన

మరి మనకి ఆధ్యాత్మిక జగత్తులో దేనిమీద ప్రేమ ఉన్నది, ఏ విధమైనటువంటి ప్రేమ ఉన్నది అన్నది తెలుసుకోవటానికి ఒకసారి 'కళ్ళు మూసుకుని మీకు ప్రియాతి ప్రియమైనటువంటి వ్యక్తిని కానీ, పరిస్థితి గురించి కాని ఆలోచించండి. మనస్సులో వచ్చేడటువంటి ఆ భావతరంగాలను కళ్ళు మూసుకుని గుర్తించండి. ఏదైనా సరే. కొందరికి సాయి అంటే ప్రేమ వస్తుంది, కొందరికి కృష్ణుడంటే ప్రేమ. ఆ అనుభూతి మాత్రం మీరు పొందలేకపోతే ఇప్పుడు చెప్పేడటువంటి నెక్ట్స్ ఫీలింగ్ మీకు రాదు. అంచేత మీరు ఎవర్ని ప్రేమిస్తే వాళ్ళను. ఎవరైనా కావచ్చు వాళ్ళు. ఒక వ్యక్తి కావచ్చు, ఒక సంస్థ కావచ్చు, ఆధ్యాత్మికతకు సంబంధంలేని వస్తువు కావచ్చు. ప్రేమ ముఖ్యం. మీకు దానిమీద, ఆ వస్తువుమీద, ఆ వ్యక్తిమీద చాలా ఆ... ఉండాలి. చిన్నప్పుడు జరిగినటువంటి ఏదైనా ఒక భయంకరమైనటువంటి సంఘటన గుర్తుచేసుకుంటే మళ్ళీ హృదయం ఆందోళన, బాధ అదీ ఎలా కలుగుతాయో ఈ ప్రేమ గురించి మీరు ఆలోచిస్తున్నప్పుడు ఆ ప్రేమ యొక్క స్పందన అనుభూతి చెందండి. అది చాలా ముఖ్యం. మీరు ధ్యానం ఏం చేయటం లేదు. మీరు ఒక ప్రయోగం చేసుకుంటున్నారు.

## ఆ పులకింతను అనుభూతి చెందండి

మిగతా ఏ ఆలోచనలు రానివ్వకండి: మీరు ఏ వ్యక్తిని ఎన్నుకున్నారో, ఏ స్వరూపాన్ని ఎన్నుకున్నారో ఆ ప్రేమ పులకింత, ఆ గగుర్పాటు . అది లేకుండా ఆధ్యాత్మిక జగత్తులో మీకు ప్రవేశము లేదు. ఏ భక్తుడు యొక్క చరిత్ర చదివినా ఆ నామము వింటే వాడు పులకించి పోతాడు. గంటలు, గంటలు ఆ స్థితిలోకి వెళ్ళిపోతాడు. ఎంచేత వెళ్ళిపోతాడు? అంటే ఆ నామం మీద ఉన్నటువంటి ప్రేమ. ఆ ప్రేమ, ఆ పులకింత, ఆ ఆనందమయస్థితిలో అనుభూతి చెందుతూ రెండు నిముషాలు మౌనంగా ఉందాం. ఆ పులకింత తెచ్చుకోవాలి. ఆ పులకింత లేకపోవడమే మన వీక్ పాయింట్. ఆధ్యాత్మిక జగత్తులోకి మనకి ప్రవేశం లేకపోవటానికి కారణం ఈ పులకింత లేకపోవటమే. ఆదర్శం మీద, లక్ష్యము మీద ప్రేమ లేకపోవడమే. ఇది ఉంటే అన్నీ వస్తాయి. చాలా జాగ్రత్తగా నేను చెప్తోన్నటువంటి సూచనలను పాటించండి. నామము కానీ, ఆ రూపము కానీ ఏదవుతే మీరు ఎన్నుకున్నారో దాన్ని చూడకండి. ఆ పులకింతను అనుభూతి చెందండి. ఆ ప్రేమ, ఆ ఆనందం రీలివ్ ఇట్. తిరిగి మళ్ళా ఆ ప్రేమను మీరు అనుభవించండి.

## ప్రేమ ఉంటే కష్టాలు లెక్కచేయం

ఆ ప్రేమను అనుభవించటానికే స్తోత్రాలన్నీ కూడ. మనం ప్రేమించేవాళ్ళు మనకి ఎంతో అందంగా కనిపిస్తారు.



ప్రపంచంలో అంతా వాళ్ళే అనిపిస్తుంది. అదే భావనతో ఋషులు చేసినటువంటి ఈ స్తోత్రాలన్నీ కూడ మిమ్మల్ని ఆ భావన పెంపొందించుకోవటానికి ఉపయోగించుకోమని చెప్తే, ఆ స్తోత్రాలన్నీ భావరహితంగా ఆ నామాల వెనకాతల ఉన్నటువంటి భావాలు తెలీకుండా మనం పారాయణ చేస్తే ఏం లాభం? కూర్చోవటానికి విసుగ్గా ఉంది, బాధగా ఉంది అంటేనే మీకు ప్రేమ యొక్క స్పందన రాలేదు అని అర్థం. ప్రేమ అంటేనే మీకు చెప్పానే ఎంత బాధగా ఉన్నా సహించి దానికోసం పోరాడటం. చిరంజీవి ఫాన్స్‌ని చూస్తే భలే ముచ్చటేస్తుంది నాకు. ఫస్ట్ షో! మండుటెండలో, బేనర్స్ కూడా కట్టి. ఆ ఎండాకాలంలో ఆ కొట్లాటలో బట్టలన్నీ చింపేసుకుంటున్నారు ఎందుకు అంటే టిక్కెట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. వెళ్ళి చూసి వస్తారు. ఎండలో బట్టలు చిరిగిపోయినా, ఏమయినా కూడ. ఎండాకాలంలో ఆ మ్యాట్నీ షోలో జనరేటర్ మీద చూపిస్తున్నాం కనక ఫేను వెయ్యము అన్నాకూడా ఆ కరెంటు దాహళ్యస్థితిలో వాళ్ళకి ఆ శక్తి ఎక్కడనుంచి వచ్చింది? వాళ్ళకి చిరంజీవి మీద ప్రేమ ఉంది కాబట్టి. వాళ్ళకి ఒక సినిమా యాక్టరు మీద ఉన్నటువంటి ప్రేమ మీరు భగవంతుడు మీద తెచ్చుకోలేక పోతున్నారు. ఈ ప్రేమ తెచ్చుకోండి.

## అణువణువునా వ్యాపించిన ఆ సత్తాకి స్పందించండి

సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు, సర్వశక్తివంతమైనటువంటి ఆ అనంతశక్తి ఎక్కడుంటుంది? ప్రతీ చోటా ఉంటుంది. ఈ చోటా ఉంటుంది. అణువణువులో ఉంటుంది, మీలో ఉంటుంది. మీ లోపల ఉంటుంది. మరి దాని ఉనికిని అనుభూతి చెందటానికి ట్రై చేయండి. ఆ పులకింత, ఆ ప్రేమతత్వాన్ని మనసులో ఉంచుకుంటూ సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి, అణువు అణువునా వ్యాపించి ఉన్నటువంటి, సర్వసమర్థుడైనటువంటి మన బాధలను క్షణంలో తీసివేయగలిగేటటువంటి ఆ అద్భుతమైనటువంటి శక్తి మనలోనే ఉన్నప్పటికి, మన చుట్టూ ఉన్నప్పటికి దానిలోనే మనం జీవిస్తూ కూడ దానికి స్పందించలేకపోతున్నాం. మనకి ఆ అనుభూతి రావటం లేదు. ఎలా వస్తుంది మరి? సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఆ శక్తిని నేను అనుభూతి చెందలేకపోతున్నానే అనే ఆర్తిని స్పందింపచేసుకోండి. శ్రీరామకృష్ణ పరమహంస కాళికాదేవిని ఉపాసన చేస్తున్నప్పుడు "ఒక రోజు గడిచిపోయింది తల్లీ! నీ దర్శనం నాకు కాలేదు" అనేవాడు. ఇక్కడో, గుడికి వెళ్ళిపోతాం కాని. మనస్సు భగవంతుడి మీద ఉండదు. ఇప్పుడే మీ మనస్సు నేను చెప్పే మాటల మీద లేదు. ఇంక గుడి దగ్గర ఏం ఉంటుంది? అది లేకుండా ఓ కొబ్బరికాయ కొట్టేసి, నాకు అర్హత ఉన్నా లేకపోయినా నువ్వు ఆ పని చేసిపెట్టేయ్! మీకు అర్హత ఉన్నా లేకపోయినా మీకు భగవంతుడు ఆ పని చేసిపెట్టేస్తే పరిస్థితి ఎంత గందరగోళంగా ఉంటుందో చూసుకోండి. అలాగ జరగదు. మీరు చాలా శ్రమ పడాలి.

## ఆ సర్వసత్తాలో కరిగిపోండి

ఆధ్యాత్మిక జీవితంలో మీరు పైకి రావాలీ అంటే, సర్వవ్యాపకత్వం మీకు అర్థం అవ్వాలీ అంటే, సర్వసమర్థత మీకు అర్థం అవ్వాలీ అంటే, సర్వజ్ఞత్వం మీకు అర్థం అవ్వాలీ అందే అందులో దూరిపోండి. రామకృష్ణ పరమహంస చెప్తూ ఉండేవాడు, ఉప్పుతో చేసినటువంటి బొమ్మని సముద్రంలోకి తీసుకెళ్ళి ముంచుతే ఏమవుతుంది? సముద్రమే ఉంటుంది. మీరు ఉండరు. ఆ సర్వశక్తిమంతంలో సర్వవ్యాపకత్వంలో కరిగిపోండి చూద్దాం! ఆ అద్భుతమైనటువంటి శక్తి ఏదయితే ఈ ప్రపంచాన్ని ...పిస్తోందో అందులో కరిగిపోండి చూద్దాం! నేను చెప్తోన్నప్పుడే మీకు కరగాలని లేదు. ఇంక ఇంటిదగ్గరకి వెళ్ళి ఏం చేస్తారు? ఇక్కడే కరిగిపోవచ్చేమో మీరు, ఇక్కడే ఆ అనుభూతి రావచ్చేమో! ఈ సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి, సర్వ ...ర్థమైనటువంటి, సర్వశక్తివంతమైనటువంటి ఆ శక్తి మన శరీరం యొక్క అణువు. అణువులోనూ నిబిడీకృతం ...తోంది. ప్రతీ అణువు ఆ శక్తికి స్పందిస్తోంది. మనం దానికి లొంగిపోతున్నాం.

## మిమ్మల్ని మీ సమస్యల్ని ఆ సర్వసత్తాకి సమర్పించండి

ప్రతీ అణువులోనూ స్పందిస్తోన్న ఆ సర్వసత్తాకి లొంగిపోండి. " నువ్వు నన్ను ఎలా మార్చదల్చుకుంటే అలా మార్చు. సర్వజ్ఞుడవయినటువంటి నిన్ను అల్పజ్ఞుడనైనటువంటి నాకు, నువ్వు ఈ పనిని ఇలా చేసిపెట్టు అని అడిగే హక్కులేదు. ఏం హక్కు ఉంది? "నాకు సుఖంగా లేదు, ఈ పరిస్థితులు నాకు అనుకూలంగా లేవు. విసుగ్గా ఉంది. నా కుటుంబ ...లతో నేను కలసి మెలసి జీవించలేకపోతున్నాను. నా కొలీగ్స్‌తో, నా ఆఫీసర్స్‌తో నేను కలసి మెలసి జీవించలేకపోతున్నాను." ...ంచగలం. ప్రకృతి అంతా గూడా యూనివెర్స్. ఒకే ఒకపాట. యూని అంటే ఒకటి, వెర్స్ అంటే పాట. భగవద్గీత, ఆ భగవంతుడు ...క్క గానము. గానములో అపశృతికి తావు లేదు. మన శరీరంలో ఉన్నటువంటి అణువులలో ఏవిధమైనటువంటి అపశృతి లేదు. ...త? ప్రకృతిలో ఉన్నటువంటి ఆ అద్భుతమైనటువంటి శక్తి మన శరీరంలో ఉన్నటువంటి అణువులను, కోశములను ...స్తోంది కనక. దీన్ని మీరు కరెక్ట్‌గా అనుభూతి చెందగలుగుతే మీకు రోగమే రాదు. మీకు బాధలే ఉండవు. శారీరకమైనటువంటి ...ం ఉండవు. ఖచ్చితంగా ఉండవు. అది నా అనుభూతి. నాకు అనేక రకాలైనటువంటి బాధలు శారీరకంగా వచ్చినా,

కార్యక్రమాలలో ఏ విధంగా, ఏవిధమైనటువంటి మార్పు లేకుండా చేసుకోగలుగుతున్నాను అంటే కారణం అదొక్కటే. మరి మీరెందుకు చేసుకోలేరు? సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి, సర్వజ్ఞత్వము కలిగినటువంటి, సర్వసమర్థమైనటువంటి ఆ శక్తి చేతిలో మీ శరీరాలు వదిలేస్తే మీ శరీరంలో ఉన్నటువంటి బాధల్ని అది ఖచ్చితముగా నయము చేయగలదు. మీరు దాన్ని వదిలితేగా! వదిలేయండి ఈ క్షణంలో. హాయిగా ఆ అద్భుతమైనటువంటి శక్తిలో తేలియాడండి.

## మీ కుటుంబ సభ్యులపైకి ఆ ప్రేమను ప్రసరింపజేయండి

మెల్లిగా మీ కుటుంబ సభ్యులందరి మీద కూడా ఆ సర్వశక్తివంతమైనటువంటి శక్తి ప్రసరిస్తోంది. లయబద్ధత, ఛందస్సు ఋషులు చెప్పినటువంటి వేదాలలోని ఛందస్సు పుస్తకాలలో లేదు. అది అర్థం చేసుకోండి. సైన్సు పుస్తకాలలో లేదు, ప్రకృతిలో ఉంది. కాని ప్రకృతిలో ఉన్నటువంటి నియమాలు మీకు అర్థం అవ్వటానికి మీరు పుస్తకాల్లో వ్రాసుకున్నారు. కానీ పుస్తకాలు మాత్రమే చదివి, నిత్య జీవితంలో ఆ సైన్సు నియమాలను మీరు ఉపయోగించుకోకపోతే లాభం లేదు. "లైట్" మీద పెద్ద పుస్తకం ఉందండి మా యింట్లో అంటే ఏం లాభం? అలాగే ప్రకృతిలో ఉన్నటువంటి, మనకి చాలా దగ్గరగా ఉండేటటువంటి సర్వవ్యాపి కనక దాంట్లో మన కుటుంబ సభ్యులందర్నీ పెట్టండి. ఆ పులకింతలో అందర్నీ తీసుకెళ్ళి పడేయ్యండి అందులో. మీరు పెట్టేదేంలేదు, వాళ్ళున్నారు. ఆ సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఆ శక్తిలో, ఆ ప్రకృతిలో అందరమూ జీవిస్తున్నాం. మన మందరమే కాదు, ఈ గ్రహాలు, నక్షత్రాలు, అణువణువు అన్నీ గూడ ఆ కాస్మిక్ ఎనర్జీ సర్వవ్యాపకమైనటువంటి ఆ శక్తిలోనే ఉన్నాయి. దాన్ని మనం గుర్తిస్తున్నాం. గుర్తించండి. ఆ అద్భుతమైనటువంటి ప్రేమ యొక్క శక్తి, భగవంతుడి యొక్క శక్తి, సర్వవ్యాపకమైనటువంటి శక్తి మన కుటుంబ సభ్యులందరి మీదా ప్రసరిస్తోంది. లయబద్ధత, ఛందోబద్ధత ఆటోమాటిక్‌గా వస్తుంది. విశేషమైనటువంటి.ఒక వ్యక్తి మీద కానీ, కుటుంబ సభ్యులమీద కానీ కొన్ని దురలవాట్లు ఉన్నాయి వాళ్ళకి. వాళ్ళని ఆ అలవాట్లలోంచి బయట పడెయ్యాలి మీరు. లెక్చర్లిస్తే వాళ్ళు బయటపడరు. సిగరెట్ త్రాగడము ఆరోగ్యానికి హానికరము అని సిగరెట్ పేకెట్ మీద ఉంటుంది. కాని త్రాగుతాం మనం. కారణం ఏమిటి? ఎక్స్‌ప్లెయిన్ చేస్తే, ధ్యానపరంగా, ఇంటెలెక్చ్యువల్‌గా ఒక విషయాన్ని అర్థం చేసుకుంటే మీలో మార్పు రాదు. భావనాపరంగా మార్పు రావాలి. అదే ఒక మొక్కు మొక్కుకున్నారనుకోండి, ఈ అయ్యప్ప స్వామి భక్తులు వాళ్ళూ వాళ్ళకి ఎన్ని దురలవాట్లు ఉన్నా ఆ 40 రోజులు ఖచ్చితంగా దాని జోలికి వెళ్ళరు. ఎంచేతంటే భావన ఎక్కువ తీవ్రంగా ఉంది కనక. మీ కుటుంబ సభ్యులలో ఎవరిలో మీరు మార్పు రావాలనుకుంటున్నారో వాళ్ళని ఆ భావ తీవ్రతలో పెట్టుకోండి. మీరు చెప్పినట్టు వాళ్ళు మారిపోవాలి, వాళ్ళు మీకు బానిసలు అయిపోవాలి అంటే మాత్రం కుదర్దు. అలాంటి భ్రమ మాత్రం పెట్టుకోకండి. ఎవరూ ఎవరికీ బానిసలవ్వరు. ఎవరి వ్యక్తిత్వం వాళ్ళది, ఎవరి జీవిత విధానం వాళ్ళది. కానీ ఏమవుతుంది? స్పర్థలు తగ్గుతాయి. ఆ శక్తిని ఆ వ్యక్తుల మీద ప్రసరింపజేస్తూ కలసి మెలసి జీవించటం నేర్చుకుంటాం మనం.

## మీ కొలీగ్స్, స్నేహితులపైన ఈ ప్రేమను ప్రసరింపజేయండి

ఇదే విధానంలో మీ కొలీగ్స్, మీ ఫ్రండ్స్ వాళ్ళందరి మీదా కూడ ఈ అద్భుతమైనటువంటి ప్రేమమయశక్తి ప్రసరిస్తోంది. ప్రసరింపజేయండి, ఈ ఒక్క చిన్న ఆలోచనా విధానము పాటించండి. మీ మనస్సుని (ధ్యానంలో) ఖాళీగా ఉంచకండి. ఆ శక్తి అనుభూతి చెందండి. అది "అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్" ఆ శక్తిని ఉపయోగించుకుంటూ చాతక దద్దమ్మల్లా ఎందుకు కూర్చోవాలి మనం? కరెంటు ఉండి ఉపయోగించుకోలేకపోతే ఏమంటాం మనం? ఆ అఖండ మండలాకారం, అణువణువునా ఉన్నటువంటి ఆ శక్తిని ఉపయోగించుకుని కలసి మెలసి మనం జీవించగలగాలి. సీనియర్స్, జూనియర్స్, కొలీగ్స్ రకరకాలైనటువంటి ప్రోబ్లమ్స్ ఉంటాయి మనకి. ఆ ప్రోబ్లమ్ మీద ఈ శక్తిధారలు ప్రసరింపజేసి, భగవంతుడి యొక్క గీత, ఒక యూనివర్స్, ఒక ఛందోబద్ధమైనటువంటి జీవితాన్ని జీవించగలుగుతున్నాము అని భావిస్తూ కొం మందితో మనకు అసలు పడదు. కుటుంబ సభ్యులు కాని, బయటి వాళ్ళు కాని. ఇప్పుడు వాళ్ళని మనసులో ఉంచుకుని ప్రేమశక్తిని ఎంతసేపు మీరు ప్రసరించగలుగుతారో ప్రసరింపజేసి ధ్యానం ముగించుకోండి.

## ప్రేమధ్యానంతో కార్యక్రమాలు మొదలుపెట్టండి

ఈ ప్రేమధ్యానం ప్రొద్దున్నా, సాయంత్రం చేసుకోండి. మనము మన కార్యక్రమాలు మొదలుపెట్టేముందు ఈ విధానా మనం అలవాటు చేసుకుందాం. అంచేత ఒక్కసారి అలా కళ్ళు మూసుకుని ఒక్క నిముషం పాటు మీరే ప్రేమ అయిపో అద్భుతమైనటువంటి ఆ శక్తిధారలు మీ నుంచి ప్రపంచం అంతటా వ్యాపిస్తున్నాయి అనే భావన చేసుకొంటూ మీరు ఎంతో అలా హాయిగా ఉండగలరో అంతసేపు ఉండండి.

– స్వస్తి



# మరలా 24 కోట్ల సంవత్సరాల తర్వాత వచ్చే అరుదైన యుగసంధి కాలము

(13-5-98 న విజయవాడలో ఇచ్చిన ఉపన్యాసము)

## ప్రేమ ధ్యానము

ఒక నిముషం పాటు కళ్ళు మూసుకుని మీరే ప్రేమ అయిపోండి. అద్భుతమైనటువంటి ఆ ప్రేమ శక్తిధారలు మీ నుంచి ప్రపంచం అంతటా వ్యాపిస్తున్నాయి అనే భావన చేసుకుంటూ ఒక నిముషం కూర్చున్నాక అసలు మనం ఇక్కడ ఎందుకు కలుసుకున్నామో దాని గురించి చర్చిద్దాం. కానీ ఈ ప్రేమమయ వాతావరణం లేకుండా నేను తరవాత చెప్పబోయేది మీకు అర్థం కాదు. అందువల్ల ఈ ప్రేమ, ఆ ఫీలింగ్, ఆ ఎమోషన్ మనసులో తెచ్చుకుని మూడుసార్లు అందరం కలసి ఓంకారం చేద్దాం.

ఓం........ ఓం........ ఓం........

ప్రేమకు ప్రతీక అయినటువంట ఆ గురువును స్మరిస్తూ ఆ శక్తికి సమర్పణ చేసుకుందాం.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవేనమః
అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః

## ప్రకృతిలో జరుగుతోన్న ముఖ్యమైన మార్పులు

ఈనాడు మనం ఇక్కడ కలుసుకోవటానికి ముఖ్యమైనటువంటి కారణం ఏమిటంటే ప్రకృతిలో జరుగుతున్నటువంటి, ప్రకృతిలో జరగబోయేటటువంటి కొన్ని ముఖ్యమైనటువంటి మార్పులు. ఈ ముఖ్యమైనటువంటి విషయాలు మీ వరకు ...వస్తే మనమందరము కూడా కలసి ఆ రాబోయేటటువంటి కొన్ని పరిస్థితుల్ని ఎదుర్కోవటానికి కావలసినటువంటి ...స్థితులు మనం క్రియేట్ చేసుకోగలం. ముఖ్యంగా ఇక్కడ మనం అర్థం చేసుకోవలసింది, మనుష్యులు అర్థం ...కోవలసింది ఏంటంటే వాడి గురించి తప్ప, ఇంక వాడు దేని గురించి ఆలోచించడు. నా కుటుంబం బాగుంటే ఓ.కె. ...క నాకు నిద్రపడితే ఓ.కె. సెల్ఫ్ సెంటర్డ్! స్వార్థం అనను నేను. స్వకేంద్రీకృతం అయిపోయాం మనం. ఈ స్వకేంద్రీకృతం ...యిపోవటం వల్ల వచ్చేడటువంటి ప్రమాదం ఏంటి అంటే ప్రకృతిలో జరిగేడటువంటి అత్యద్భుతమైనటువంటి మార్పుల్ని ...ం గమనించటం లేదు.

## ...విధమైన కార్యక్రమాలు సాగే సంధ్యాకాలము

...న చుట్టూరా ఏం జరుగుతోందో ఎందుకు గమనించాలి, దేని కొరకు గమనించాలి అని చెప్తోన్నప్పుడు సాధారణంగా ...జరుగుతుందీ అంటే సూర్యోదయం అవుతుంది, మళ్ళం నిద్రలేస్తాం. మన పన్లు మనం చేసుకుంటూ వెళ్ళిపోతాం. ఒక ...క, ఒకరోజుకి రొటీన్ వర్క్‌లో ఏమీ మార్పు ఉండదు. మనం లేచి సంతకం క్రింద పెట్టే డేట్స్‌లో తేడా ఉండొచ్చేమో ... మిగతా మన జీవిత విధానాలలో ఏ విధమైనటువంటి తేడాలు ఉండవు. కానీ ప్రకృతిలో సంధికాలాలు అని వస్తా ...యి. సాయం సంధ్య, ప్రొద్దున్న సంధ్య అని. ఆ సంధ్యాకాలంలో మొత్తము మానవజాతి ఒకే రకమైనటువంటి ...క్రమాలు చేపడుతుంది. కొంచెం జాగ్రత్తగా, నేను చెప్పేది మీకు అర్థం అయితే ఈ సమావేశానికి ఉద్దేశ్యం కూడ అదే. ...అవుతోంది. సుమారు 10 గంటలు ఆ కాలం సంధ్యాసమయం అనుకుందాం. ఏం చేస్తాం? మొత్తం మానవజాతి, వాడు ...ంట్ కావచ్చు, లేబరర్ కావచ్చు, ఏదైనా కావచ్చు. వాళ్ళందరూ దేనికి ఉపక్రమిస్తారు? నిద్రకు ఉపక్రమిస్తారు? ఆ టైమ్ ...ర్. డే టైము (పగలు) అంతా వాళ్ళు ఎలా గడుపుతారు అంటే విభిన్న మైనటువంటి కార్యక్రమాలతో, విభిన్న ...త్వాలతో, విభిన్నమైనటువంటి ఆచరణతో జీవిస్తూ ఉంటారు. కానీ ఆ సంధ్యాకాలం, నిద్రపోయేడటువంటి టైమ్ము, ...వస్థ నుంచి నిద్రావస్థలోకి వెళ్ళేడటువంటి ఆ సంధ్యాకాలము ఎప్పుడైనా కావచ్చు. కొంత మందికి అది రాత్రి ...ంట కావచ్చు, కొంత మందికి ఏడున్నరే కావచ్చు. దాని గురించి మనం మాట్లాడుకోకుండా ప్రపంచంలో నిద్రపోదాము

అనేటటువంటి ఒక సంకల్పానికి వచ్చిన వ్యక్తులు అందరికీ కూడ అదొక జంక్షన్, అదొక యోగము, అదొక సంధి. ఆ సంధి కాలంలో మనం ఏం చేస్తూ ఉంటాం? ఒకే రకమైనటువంటి కార్యక్రమం చేస్తూ ఉంటాం.

## ఉదయ-సాయం సంధ్యల విశిష్టత

అలాగే ఇంకొక సంధికాలం ఉంది, నిద్ర లేవటం. నిద్రలేచాక మీరు వేరు వేరు కార్యక్రమాలు చేసుకోవచ్చు. కానీ నిద్రలేవటము అనేడటువంటి ప్రక్రియ ఉందే అది ప్రకృతిలో ఉన్నటువంటి ఎంత అద్భుతమైనటువంటి ప్రక్రియో మీరు గమనించుకుంటే, మీరు రోజూ చేస్తున్నారు అది. రాత్రి పడుకుంటున్నారు. మొత్తం మర్చిపోతున్నారు మీరు. ఎంత ఆవేదన ఉన్నా, ఎన్ని బాధలున్నా, శరీరం ఎలా ఉన్నా, రేపటి ప్రోగ్రామ్స్ ఎలా ఉన్నా, ఏదైనా అన్నీ మర్చిపోతారు. కొంతసేపు పడుకుంటారు. మళ్ళీ సంధికాలం వస్తుంది. నిద్రలోంచి మళ్ళీ మీరు మెలకువలోకి వస్తారు. వచ్చిన మరుక్షణం ఏది ఎక్కడ మీరు ఎలా వదిలేశారో అవన్నీ మళ్ళీ మీకు చుట్టుకుంటాయి. ఏ విధమైనటువంటి మార్పులు రావు. కాని ఋషులు ఏం చెప్తున్నారు అంటే, మహానుభావులు ఏం చెప్తున్నారు అంటే సంధికాలంలో కనక మీరు విశేషమైనటువంటి ప్రయత్నం చేస్తే నిద్రపోయినవాడు వేరొక స్థితిలో నిద్రలేస్తాడు. ఈ భావాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

## 1980 నుండి 2000 వరకు మానవజాతికే సంధికాలము

ఈ మొత్తము మానవజాతి గత 18 యేళ్ళ బట్టీ ఒక విశేషమైనటువంటి సంధికాలంలో అడుగుపెట్టినది. ఆ సంధికాలాన్ని మీరు ఉపయోగించుకోకుండా ఎలా ఉన్నవాళ్ళం అలాగే జీవిస్తే ప్రపంచం ఏం జరగదు, ఏం అయిపోదు. చాలా మంది నన్ను అడుగుతూ ఉంటారు "మాష్టారూ! కొంప మునిగి పోతుందిట, ప్రపంచం నాశనమైపోతుందిట, ఇదై పోతుంది, అదై పోతుంది" అని. నిజమే. నిద్రపోతున్న వాడికి ప్రతీరోజు రాత్రి ప్రపంచం నాశనమైపోతుంది. అవటం లేదా? మీకు ప్రతీ రోజు రాత్రి ప్రపంచం నాశనమవుతోంది, లీనమైపోతోంది. ఎందులో లీనమైపోతోందో మీకు తెలీదు. మీ బంధువులు, మీరు, స్వయంగా మీ యొక్క ఉనికి లీనమైపోతోంది. ఎప్పుడో నాశనమైపోవటం ఎందుకు, ప్రతీ రోజూ రాత్రి నాశనమైపోతోంది. కానీ మన ఏంటీ ధైర్యం అంటే మళ్ళీ మనం నిద్రలేస్తే ఆ బాధలన్నీ మనకి ఉంటాయి. పరీక్షకి చదువుకోవాలి, అప్పుడు భో నిద్రవస్తుంది. టి.వీ. సినిమా చూస్తూ ఉంటాం, అస్సలు నిద్రరాదు. "ఉండు మమ్మీ! ఇంకాసేపు చూస్తాను" అప్పుడు మాత్రం నిద్రరాదు. మామూలుగా అయితే మాత్రం తొమ్మిదిన్నరకి నిద్ర వచ్చేస్తుంది.

సంధికాలంలో మీరు కావాలంటే నిద్రలోకి దూరిపోవచ్చు. అక్కర్లేదు అనుకుంటే మెలకువగా ఉండొచ్చు. మెలకువ ఉండి ఏం చెయ్యాలి? "ఇవాళ పక్కింటి వాళ్ళింట్లో ఏం కూర చేశారు, వాళ్ళు ఏ రంగు బట్టలేసుకున్నారు, వాడు ఎం వెధవో, అసలు మీకు తెలీదు గాని మాష్టారు! వాడు ఎంత వెధవంటే" ఇలాంటి కబుర్లు మాట్లాడుకుంటూ కూర్చుంటే మీ ఏం మార్పూ రాదు. అలా కాకుండా మెలకువగా ఉన్నటువంటి ఆ కాలంలో, ఏ కాలంలో? సంధి కాలంలో, నిద్రపోకుండ నిద్రను ఆపుకుని మీరు మెలకువగా ఉన్నటువంటి స్థితిని కంటిన్యూ చేస్తూ మీరు మంచి క్వశ్చన్స్, ఇంపార్టెంట్ క్వశ్చ చదువుకుని నెక్స్ డే పరీక్షకు వెళితే ఏమైతుంది? మిగతా వాళ్ళు వ్రాయలేనటువంటి క్వశ్చన్స్‌కి మీరు ఆన్స వ్రాయగలుగుతారు. మామూలుగా ఉండేటటువంటి మీ జీవితం సడన్‌గా మారిపోయి మీరు రేంకర్ అయిపోతారు. డాక్టరో, ఓ ఇంజనీరో ఏదో అయిపోతారు మీరు. ఎందువల్ల అయ్యారు? ఈ సంధికాలాన్ని ఉపయోగించుకున్నారు కన

## సంధికాలంలో తక్కువ ప్రయత్నం - ఎక్కువ లాభం

ఈ సంధికాలాన్ని మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. శివరాత్రి ఉపవాసం ఉంటారు, ఒకే టికెట్టు మీద మూ సినిమాలు చూస్తారు. చూడండి, నాకేం అభ్యంతరం లేదు. కానీ మీకు ఆ శివరాత్రి గురించి మన శాస్త్రాలలో విధమైనటువంటి ఫలితాలు చెప్పబడి ఉన్నాయో ఆ ఫలితాలు లభిస్తాయి అని నిజంగా అనుకుంటున్నారా మీ లాజికల్‌గా ఆలోచించండి. మన యొక్క ఇన్నోసెన్స్, అమాయకత్వం చూసి ఒక్కొక్క సారి నాకు భలే నవ్వొస్తూ ఉంటుం రూపాయి పావలా - గోదానం. సర్వాభావే అక్షతాన్ సమర్పయామి. భగవంతుడికి మనం అలా సమర్పిస్తూ ఉంటాం. అ తీసుకురావడం ఎందుకు మాష్టారు, సర్వాభావే అక్షతాన్ సమర్పయామి. మీ సకల కోరికలు ఈ అక్షంతలతో తీరిపోగాక భగవంతుడు తిరిగి అక్షంతలు ఇస్తే ఏమవుతుందో? ఓ ఇంజనీర్ అవ్వాలనుకుంటే, ఓ డాక్టర్ అవ్వాలనుకుంటే మీకు ఎ పెట్టుబడి, ఎంత శ్రమ అవసరమౌతోంది? మరి అధ్యాత్మిక జగత్తులో, ఏ విద్య తెలుసుకుంటే ప్రపంచంలో ఉన్నటువంటి అ రహస్యాలు మీకు బోధపడిపోతాయో ఆ రహస్యాలు తెలుసుకోవటానికి మీరు చేస్తోన్నటువంటి ప్రయత్నాలు ఏంటి? కాని సంధికాలంలో తక్కువ ప్రయత్నము, ఎక్కువ లాభము చాలా తమాషాగా జరుగుతుంది.



## భగవద్గీత యిచ్చిన ఒక ఫార్ములా పై ప్రయోగం

మీలో దమ్మున్నటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే ఒక చిన్న ఎక్స్‌పరిమెంట్ చేసి చూడండి. దానికి చాలా సాహసం కావాలి. భగవద్గీతలో ఆ జగద్గురువు మనకు అందించినటువంటి ఫార్ములా. మీరు చేసి చూడండి దాన్ని.

*"రాత్రినిద్రపోతున్నప్పుడు కనక మీరు సవ్యంగా ఏదైనా ఒక ప్రోబ్లమ్ గురించి కాని, విషయం గురించి కానీ ఆలోచిస్తే ఖచ్చితంగా ఆ ప్రోబ్లమ్ నివారణ అవుతుంది"*

నేను ప్రేమ గురించి చెప్పానే అలా ఆలోచించాలి మీరు. భగవంతుడా ఈ ప్రోబ్లమ్ సాల్వ్ అయిపోవాలి అంటే కుదర్దు. కేన్సర్ గురించి రీసెర్చ్ చేస్తోన్నటువంటి సైంటిస్ట్ కేన్సర్‌కి మందు కావాలి, కేన్సర్‌కి మందు కావాలి, కేన్సర్‌కి మందు కావాలి, కేన్సర్‌కి మందు కావాలి అంటూ జపం చేస్తూ కూర్చుంటే రాదు. కేన్సర్‌కి మందు కావాలి అనుకుంటూ దానికి కావలసినటువంటి స్టడీ చేస్తాడు. అలాగే మీకు ఏదైనా ఒక ప్రోబ్లమ్ ఉంటే, రాత్రి కనక దాని గురించి ఆలోచిస్తూ, ఆలోచిస్తూ, ఆలోచించటం అంటే అర్థం ఏంటి? నాకీ బాధుంది, నాకీ బాధ ఉంది. నాకీ బాధ ఉంది, నాకీ బాధ ఉంది... అది ఆలోచన కాదు. దాన్ని వర్రీ అంటాం, వ్యధ అంటాం. అంటే బాధలో, వ్యధలో, వర్రీలో మీ ఆలోచన ఫలితాలు ఇచ్చేటటువంటి డైరెక్షన్‌లో ఉండదు. అలా ఆలోచించకుండా, కన్‌స్ట్రక్టివ్ వేలో (నిర్మాణాత్మక దిశలో) ఈ బాధలు తీర్చు కోవటానికి ఏమి చెయ్యాలి అని ఆలోచించండి మీరు. ఆలోచించి పడుకోండి. ఒక రెండు మూడు నెలలు అది చేయ గలుగుతే ఖచ్చితంగా ఆ ఫలితాలు మనకి వస్తాయి. నిద్రపోతోన్నప్పుడు జన్మ యొక్క అంతము అయినప్పుడు "అంతః కాలేచ..." లాస్ట్ మినిట్స్ ఆఫ్ కాన్సస్‌నెస్‌లో (చేతనత్వము యొక్క చివరి క్షణాలలో) మీరు దేని గురించి అయితే ఆలోచిస్తూ ఉంటారో దానికే మీరు వెళతారు. ఆ పరిస్థితులే మీ నిత్య జీవితంలో వస్తాయి. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. సంధి అంటే అది.

## సంధికాలాన్ని ఉపయోగించుకుంటున్న శాస్త్రవేత్తలు

మరి నిద్రపోయే ముందు ఉండే ఆ సంధికాలంలో ఎలాటి పరిస్థితుల గురించి ఆలోచించుకోవాలి? ప్రక్కవాడికి ప్రమోషన్ రాకూడదు, నాకే ప్రమోషన్ రావాలి, ప్రక్క అబ్బాయికంటే నాకే ఎక్కువ మార్కులు రావాలి అంటే జరగదు. ఎంచేతంటే అది ప్రకృతిక విరుద్ధం కనక. ఇందాక అందుకే ప్రేమ మీద ధ్యానం గురించి నేను మీకు అంత వివరంగా చెప్పాన్నేను. ప్రకృతి యొక్క ధర్మాన్ని మీరు అధిగమించలేరు. ప్రకృతి యొక్క ధర్మాన్ని అర్థంచేసుకుంటూ, మీ కున్నటువంటి ప్రోబ్లమ్‌ని ప్రకృతి యొక్క శక్తి ఎలాగ దాన్ని సవరించగలదో దాని చేతిలోకి రాత్రి మీరు కనక పెట్టేయగలుగుతే, దాన్నే స్లీప్ ఓవర్ ఇట్ (సమస్యపై నిద్రపోవటం) అని సైకాలజిస్ట్ చెప్తూ ఉంటారు.

సైన్సు మొత్తము గూడా నిద్రలోనే లభించింది. ఒక కెమిస్ట్రీ లెక్చరర్‌గా నేను అథారిటీగా చెప్తున్నాను, సైన్సులో జరిగినటువంటి ప్రతి డిస్కవరీ కూడ నిద్ర స్థితిలోనే వచ్చింది. ఆలోచిస్తూ, ఆలోచిస్తూ, రీసెర్చ్ చేస్తూ, రాత్రింపగళ్ళు ప్రయోగశాలలో వాళ్ళు కాలాన్ని గడుపుతూ అలసిపోయి, సొలసిపోయి ఆ సమస్యకు నివారణ దొరకక పడుకుంటే వాళ్ళకి స్వప్నములో ఆ సమస్య యొక్క నివారణ దొరికింది. అందరి సైంటిస్ట్‌ల యొక్క జీవిత చరిత్రలు మీరు చదవండి. నేను చదివాను. ఒక సైంటిస్ట్‌గా నేను గ్యారంటీగా చెప్తున్నాను. ప్రతీ సైంటిస్ట్‌కి వాడికి వచ్చినటువంటి ఆ సత్ఫలితము స్వప్నములోనే వచ్చింది. ఎంచేత, ప్రకృతిలో దీనికి జవాబు లేదు.

ఎడిసన్‌కి ఫిలమెంట్ ఏం పెట్టాలో తెలీదు. వాడు ప్రయోగాలు చేస్తూ కుర్చున్నాడు. కొన్ని వందల ప్రయోగాలు చేశాడు. కసారి ప్రయోగం చేస్తూ నిద్రపోయాడు. నిద్రపోయింతర్వాత కళ్ళు తెరవగానే అతని కోటు బొత్తాం ఉంటుంది కదా! ఆ బొత్తాం ద నుంచి ఒక దారపు పోగు గాలికి ఎగురుతూ కనిపించింది. ఇది నేను ఎప్పుడూ పెట్టలేద అని పెట్టాడు. ఫస్ట్ టైమ్ ఎలక్ట్రిక్ ల్బ్ దానితో తయారయింది. ఒక దారపు పోగుని అక్కడ ఫిలమెంట్‌గా పెట్టొచ్చు అని మామూలుగా మనకి ఆలోచన రాదు. లాగే అనేక ఆలోచనలు మీరు ఆలోచించుకోండి. ప్రతీ సైంటిఫిక్ డిస్కవరీ వెనకాతల గూడా శ్రమతో కూడినటువంటి లోచనావిధానము ఉన్నది. కానీ ఆ ఆలోచన ఎప్పుడు చెయ్యాలి? డే టైమ్‌లో కాదు. డే టైమ్‌లో వాడు ప్రయోగాలు చేస్తూ ంటాడు, అలసిపోతాడు. అలసిపోయాక సంధికాలంలో దానిగురించి ఆలోచిస్తాడు. అప్పుడు ప్రయోగాలు చెయ్యడు. దాని రించి వాడు ఏ విధమైనటువంటి భౌతికమైనటువంటి ప్రయోగాలు చెయ్యడు. ఏం చేస్తాడు? ఆ సంధికాలంలో దాని రించి ఆలోచిస్తూ ఉంటాడు. ఆ--లోచన. లోచన అంటే కళ్ళు. విజన్. దాని యొక్క ఆలోచన.

## 18 నెలల యుగసంధి కాలాన్ని ఉపయోగించుకోండి

ఇంత ధ్వంసకరమైనటువంటి, నాశనం వేపు తీసుకువెళ్ళేటటువంటి డిస్ట్రక్టరీ పరిస్థితులు ఉన్నప్పుడు, ఎటువంటి స్థితులు ఉన్నాయో ఆ పరిస్థితుల గురించి ఆర్తితో ఆలోచించి మనం ఏం చేయగలగాలి? మన చేతిలో ఏం ఉంది?

మీ చేతిలో ఉంది, ఏ చేతిలో ఆ చేతనత్వం యొక్క చేతిలో ఉంది. దాని గురించి ఈ యుగసంధి కాలములో ఆలోచించండి. మానవజాతికి ఈ యుగసంధి కాలము ఇంకొక్క రెండేళ్ళే ఉంది అని చెప్తున్నారు. మనకి ఇండివిడ్యువల్‌గా ఎలాగవుతే ప్రతీరోజూ రాత్రి, పగలు అవుతుందో, దేహో రాత్రో ఏదో జనాః దేవ సంవత్సరాలు, మానవ సంవత్సరాలు అలా రకరకాలుగా చెప్పుకుంటూ ఉంటాడు. ఆ లెక్కలు వాళ్ళు ఎలా కట్టారు. ఏ విధంగా చేశారు అనేదానికి ఇప్పుడు మన దగ్గర టైమూ లేదు, దాని గురించి ఇప్పుడు మనం వర్రీ గూడ కావక్కరలేదు.

సైంటిఫిక్ రీసెర్చ్‌లో ఈ మందు మలేరియాకు పనిచేస్తుంది అని వాళ్ళు ఓ 50 యేళ్ళు రీసెర్చి చేసి ఇచ్చాక, అసలు మీరు మందు పేరు గూడా చదవరు. డాక్టర్ చెప్పాడు, వేసేసుకుంటారు. అలాగే ఈ మొత్తము మానవజాతి ఒక యుగసంధి కాలములో ఉంది. సమానముగా ఉపయోగించుకోగలుగుతే ఈ యుగసంధి కాలాన్ని మనము ఒక మంచి కాలం వేపుకు మార్చగలము. మీరు ఉపయోగించుకోలేదు, మీరేమీ కంగారుపడకండి. ప్రపంచం ఇలాగే ఉంటుంది, మీరూ ఇలాగే ఉంటారు. తేడా అంతే. పరీక్షలు ముందు కుర్రాడు చదువుకోకపోతే కొంపలేం అంటుకుపోవు. మార్చి - సెప్టెంబర్, మార్చి - సెప్టెంబర్ ఉండనే ఉందిగ! ఏమీ అవదు. కానీ పరీక్ష రోజుల్లో చదువుకోకపోతే ఆ కుర్రాణ్ణి మనం మూర్ఖుడు అని ఎలా అంటామో ఈ యుగసంధి కాలాన్ని ఉపయోగించుకోలేకపోతే మనని అలాగే అంటారు.

## ఇది యుగసంధి కాలం అని ఎలా గుర్తిస్తాం?

సోకాల్డ్ ఇంటెలెక్చ్యువల్స్ మానవజాతి మొత్తము ఒక చేంజ్ ఆఫ్ కాన్షస్‌నెస్ వేపుకు వెళుతోంది అంటే మనం దాన్ని ఉపయోగించుకోలేకపోతే? చేంజ్ ఆఫ్ కాన్షస్‌నెస్ ఉందో లేదో మనకి ఎలా తెలుస్తుంది? యుగం మారుతోందో లేదో మనకి ఎలా తెలుస్తుంది? మనకు నిద్ర వస్తోందని ఎలా తెలుస్తోంది? నిద్ర వస్తోంది కనక. మనకి నిద్ర వస్తోందని ఎలా తెలుస్తుంది అని ప్రశ్నించం కదా! కాని యుగసంధిలో ఉన్నామా అని మనం ఎందుకు ప్రశ్నించం అంటే నేను ఇందాక చెప్పానే మనం స్వకేంద్రితమయిపోయాం. మనము కేవలము మన గురించి మాత్రమే ఆలోచిస్తున్నాం తప్ప ఇతరుల గురించి మనం ఆలోచించడం లేదు. కొంచెం కళ్ళు తెరచి బయటచూస్తే కమ్యూనికేషన్స్‌లో ఎంత విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయో చూడండి.

## సర్వజ్ఞత్వము

కమ్యూనికేషన్స్! ప్రపంచం అంతటా గూడ ఏ క్షణంలో ఏం జరుగుతోందో ఎందుకు తెలుస్తోంది? ప్రకృతి ఎందుకు మనకి క్షణక్షణము ప్రపంచంలో ఉన్నటువంటి, చుట్టూరా ఉన్నటువంటి వార్తలు అందిస్తోంది? వై? ఎందుకు మీకు వార్తలు? అమెరికాలో ఏమైందో మీకు తెలియకపోతే ఏంటిట? రష్యాలో ఏమైందో మీకు తెలీకపోతే ఏంటిట? సద్దాం హుస్సేన్ ఏదో చేయబోతున్నాడు, మీకు తెలీకపోతే ఏంటిట? ఎందుకు ఈ న్యూస్ పేపర్లు? యుగసంధి కనక. ప్రపంచంలో ఉన్నటువంటి మానవజాతి మొత్తానికి చేంజ్ ఆఫ్ కాన్షస్‌నెస్ వచ్చేటటువంటి టైమ్‌లో ఎప్పుడు, ఏ క్షణంలో ఏం జరుగుతోందో తెలుస్తే, మనం కనక సవ్యంగా ఆలోచించడం నేర్చుకోగలుగుతే ఈ ప్రపంచాన్ని మార్చేయవచ్చు. ఆలోచించడం నేర్చుకోగలుగుతే! ప్రకృతి ఫీడ్‌బేక్ ఇస్తోంది.

## సర్వవ్యాపకత్వము

మీ యింట్లో టెస్ట్ మేచ్ జరుగుతోంది ఈనాడు. అక్కడ కూర్చున్న వాళ్ళ కంటే గూడ మీరు చాలా బాగా చూడవచ్చు. షార్జా వెళ్ళి, స్టేడియంలోకి వెళ్ళి అక్కడ చుట్టూరా కూర్చొని చూస్తున్నవాళ్ళందరికంటే గూడ మీరు టీ.వీ. లో చాలా బాగా చూడవచ్చు. రీప్లేలో గూడ చూడవచ్చు. ముందుకి వెనక్కి గూడ వెళ్ళవచ్చు మీరు, నిర్ణయాలు తీసుకోవచ్చు. అనంతమైనటువంటి జ్ఞానము ప్రకృతి మీకు ఎందుకు అందిస్తోంది? ఎక్కడో ఉన్నారు మీరు. పేజర్సు వచ్చాయి, కమ్యూనికేషన్స్ వచ్చాయి. దేన్ని కమ్యూనికేట్ చేసుకుంటున్నారు మీరు? ఏ విషయాన్ని కమ్యూనికేట్ చేసుకోవటానికి ఇన్‌స్ట్రుమెంట్స్ ఆవిష్కరింపబడ్డాయి? మనం కనక కొంచెం "స్వ" కేంద్రితమైనటువంటి ఆలోచనలు ప్రక్కనపెట్టి ఆలోచిస్తే ఆ సర్వవ్యాపకత్వం వచ్చేసింది. సర్వజ్ఞత్వం వచ్చేసింది. కానీ మనకున్నటువంటి వ్యక్తిగతమైనటువంటి బాధలనే ఆలోచిస్తున్నాం తప్ప, ఆ బాహ్య ప్రపంచంలో వచ్చేడటువంటి మార్పుల్ని మనం గమనించుకోవటం లేదు. ఈ రోజు నుంచి మనం దీని మీద ఆలోచిద్దాం.

## చిరస్థాయిగా నిలిచిన మహానుభావులు పాటించిన ధర్మము

రెండవది, మన జీవితాలను ఒక సక్రమమైనటువంటి పద్ధతిలో నడిపించేడటువంటి విధానాన్ని మనం ధర్మం అంటాం. హిందూ ధర్మము, ముస్లిం ధర్మము, క్రిస్టియన్ ధర్మము అని రకరకాల ధర్మాల గురించి మనం మాట్లాడుకుంటాం. కానీ ఈ రకరకాలైనటువంటి ధర్మాలు మనల్ని ఎటువైపు తీసుకెళ్తున్నాయి? చదువు రానటువంటి, నేను ఎప్పుడూ గూడ కాయితాన్ని, పెన్నునీ ముట్టుకోలేదు అని ధైర్యంగా డిక్లేర్ చేశాడు ఒక కబీర్‌దాసు. నిరక్షర కుక్షి అంటామే! అతణ్ణి గురించి ఈనాడు మనం మాట్లాడుకుంటున్నాం. కబీర్‌దాస్ కాలంలోనే కొంతమంది కోటీశ్వరులు ఉండి ఉండవచ్చు. కబీర్ దాస్ కాలంలోనే కాశీ నరేస్ మొ॥ కొంత మంది రాజాధిరాజులు ఉన్నారు. వీళ్ళ పేర్లు గూడ మనకు తెలీవు. కానీ కబీర్ దాస్ పేరు మనకు ఎందువల్ల గుర్తుంటోంది? ఆయన ఏ ధర్మాన్ని పాటించాడు?

క్రైస్ట్. ఆ వ్యక్తి శరీరం విడిచి సుమారు 2000 సంవత్సరాలు అవుతోంది. ప్రపంచం అంతటా గూడ ఆ వ్యక్తి గురించి ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. అతనేం చెప్పాడు, అది రైటా, తప్పా అనేదాని గురించి నేను మాట్లాడటం లేదు. కానీ క్రైస్ట్ తర్వాత అనేక మంది శక్తిమంతులు, అనేక మంది రాజులు, అనేక మంది డబ్బున్నవాళ్ళు, అనేక మంది కోటీశ్వరులు వచ్చినా వాళ్ళ పేర్లేం గుర్తులేవు మనకి. గుర్తున్నా ఆ వ్యక్తికి ఇచ్చేటటువంటి ఆదరం మనం ఇవ్వటం లేదు. ఏం చేశాడు ఆ క్రైస్ట్? ...ం చదువు కున్నాడు? ఒక వడ్రంగి వాడి కొడుకు. అంతేగా?

వివేకానంద, అద్భుతమైనటువంటి మేధావి. చాలా అద్భుతమైనటువంటి మేధావి. ఆయన లిటరేచర్ (సాహిత్యం) చదివిన వాళ్ళకు తెలుసు అయనెంత మేధావో. ఆ వ్యక్తి ఒక చదువురాని వ్యక్తికి దాసోహం అన్నాడు, రామకృష్ణ పరమహంసకి. రామకృష్ణ పరమహంస ఏమీ చదువుకోలేదు. మాట్లాడ్డంగూడా అతనికి పెద్దగా రాదు. అతనితో ...దించటానికి ఒక ప్రకాండ పండితుడు వస్తే ఈయన కూర్చుని హ్రీం అని అర్చాడట అంతే, ఆ ప్రకాండ పండితుడు ...ంగిపోయాడు. ఆ రామకృష్ణ పరమహంస ఏ ధర్మాన్ని పాటించాడు? మరి మీరు ఆ ధర్మాన్ని పాటించలేరా?

## ...వు మీద అధిపత్యం కలిగిన 300 మంది ఆంధ్ర యోగి పుంగవులు

ఒక వ్యక్తి గురించి కాదు కదా మనం మాట్లాడుకుంటున్నాం. మన ఆంధ్రప్రదేశ్‌లోనే 300 మందికి పైగా చావు మీద ...ధిపత్యం కలిగినటువంటి యోగి పుంగవులు ఉన్నారు. సుమారు 12వ శతాబ్దం నుంచి కనక మనం లెక్క చూసుకుంటే ...నకు తెలుసున్న వాళ్ళు, పుస్తకాల్లో వచ్చినటువంటి పేర్ల ప్రకారమే సుమారు 300 మంది ఉన్నారు. ఆలా కాకుండా ...కెంత మంది యోగి పుంగవులు ఉన్నారో? కొంతమందికి ఆ పేరు వస్తుంది, కొంతమందికి రాదు.

...షిర్డీ సాయి మాత్రమే చచ్చిపోయిన వాళ్ళను బ్రతికించలేదు. రామకృష్ణ పరమహంస మాత్రమే శరీరం మీద ...ృతమైనటువంటి కంట్రోల్‌ని ప్రదర్శించలేదు. అనేక మంది యోగులు అవి చేశారు. గుంటూర్‌లో మస్తాన్ దర్గా అని ...ది. దానివేపు చూస్తే ఎంతో బాధ పడతాను నేను. ఇక్కడే ఉండి మాట్లాడుతూ ఉండేవాడు, కడప దగ్గర ఇంకొక యోగి ...టే ఆ యోగి దగ్గరకు వెళ్ళి భోంచేసి వచ్చేవాడు. ఆయన మన కాలం వాడే. ఎప్పటి కాలం గురించో నేనేం మాట్లాట్టం ...ు. మన కాలం వాడే, అంటే ఓ 50 సంవత్సరాల క్రిందటి వాడు. కడపలో పిరోజా ఏదో పేరు నాకు గుర్తురావటం లేదు. ...న నల్లమస్తాన్ భోజనానికి వస్తాడని అక్కడున్న వాళ్ళకి చెప్పి, పీట వేసి వడ్డించేవాడు. నల్లమస్తాన్ అక్కడికి వెళ్ళి ...చేస్తూ అక్కడ కబుర్లు చెప్తూ ఉండేవాడు, ఇక్కడ (గుంటూరులో) మళ్ళీ మనుష్యులతో మాట్లాడుతూ ఉండేవాడు. ...ం చేయలేమా అవి? మనకు సాధ్యం కాదా? ఏం బేక్‌గ్రౌండ్ ఉంది వీళ్ళందరికి? చదువు, సంస్కారము, పాండిత్యము ...ఆత్మిక జగత్తులో అక్కర్లేదు. ఉంటే మంచిదే. ఉంటే మనకి మనం పుంజుకోవటానికి పనికొస్తుంది. నిరాశ చెందకుండా, ... ఈ కారణాల వల్ల మనము ఆ స్థితికి వెళ్ళలేకపోయాము అనుకొని పుంజుకోవటానికి పనికొస్తుంది అంతే.

## ...ఆత్మిక లక్ష్యం వైపు ఉపాసనా పద్ధతులు తీసుకెళుతున్నాయా?

...ర్మం గురించి మనం మాట్లాడుకుంటున్నప్పుడు, ఏ ధర్మాన్ని (హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మొ॥) పాటించిన వ్యక్తుల్లో ...నా ఆ ఉచ్ఛస్థితికి జేరుకున్న వాళ్ళు మనకి కనిపిస్తారు. ముస్లిం మతంలో కనిపిస్తారు, క్రిస్టియన్ మతంలో కనినిస్తారు, ...మతంలో కనిపిస్తారు, హిందూ మతంలో కనిపిస్తారు. ప్రతీ మతంలోను ఆ స్థితికి జేరుకున్న వాళ్ళందరిలోనూ గూడా ... మూడు లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి.

## ...జ్ఞత్వము

...క్కడ అది జరుగుతోంది, ఇక్కడ ఇది జరుగుతోంది, ఇలా జరుగుతోంది, మీరు ఇలా చేసుకోండి అని చెప్తూ ఉంటారు.

## ...వ్యాపకత్వము

...డా ఉంటారు, ఇంకోచోట కూడా ఉంటారు.

## సర్వసమర్థత

అవసరం అయితే చచ్చిపోయిన వాళ్ళను కూడా బ్రతికించారు. ఒకళ్ళూ, ఇద్దరూ కాదు. ఇదంతా ఒక మతంలోనే కాదు ఉన్నది, ఇదంతా ఒక ధర్మంలోనే కాదు ఉన్నది, ప్రతీ ధర్మంలోనూ కూడ మనకు ఈ విధమైనటువంటి వ్యక్తులు కనిపిస్తారు. వీళ్ళ జీవితాలను కనక మనం జాగ్రత్తగా అర్థం చేసుకుంటే మనకి ఏం అర్థమవుతుంది? మనకి మనం ధర్మం పేరిట ఎక్కడ తప్పు చేస్తున్నాం.

ధర్మం అనుకుని చెప్పేడటువంటి ఉపాసనా పద్ధతులు, ధర్మం అని చెప్పకునేటటువంటి యోగ పద్ధతులు, ధర్మం అని చెప్పకునేటటువంటి అనేక నియమాలు మనని ఆ సర్వజ్ఞత్వం వేపు తీసుకెళ్ళటం లేదు.

మనని ఆ సర్వవ్యాపకత్వం వేపు తీసుకెళ్ళటం లేదు.

మనని ఆ సర్వసమర్థత వేపు తీసుకెళ్ళటం లేదు.

ఎందువల్ల అంటే మనం చేసేటటువంటి సాధనలు మనల్ని అటువేపు తీసుకెళ్ళాలి అనేదటువంటిది మన గుర్తుంచుకోవటం లేదు. మీరు చేస్తున్నటువంటి ధ్యానము, మీరు చేస్తున్నటువంటి ప్రాణాయామము, మీరు మార్చుకున్నటువంటి ఆహార నియమాలు, మీరు ఏర్పరచుకున్నటువంటి కోడ్ ఆఫ్ కాండక్ట్, ఆచార వ్యవహారాలు మిమ్మల్ని అక్కడకు తీసుకెళ్ళ గలుగుతున్నాయా?

## ఈ రెండేళ్ళల్లో లక్ష్యం వేపు తీసుకెళ్ళే ఆచార వ్యవహారాల్ని తయారు చేసుకోవాలి

లక్ష్యం వేపు వెళుతున్నారా లేదా అన్నది ప్రతీరోజు మీరు చెక్ చేసుకోవచ్చు. ఎమ్.బి.బి.ఎస్. అయిదేళ్ళ కోర్సు. కానీ క్లాసు జాయిన్ అయిన మొదటి రోజు నుంచీ ఇంతింత సబ్జెక్ట్ కవరయిందని స్టూడెంట్‌కి తెలుస్తూ ఉంటుంది. అంతే తప్ప అయిదో సంవత్సరంనాడు అన్నీ ఒకేసారి కంప్లీట్ అవ్వవు. ప్రతీ రోజు కాలేజీకి వెళ్తాడు, కాలేజీ నుంచి వస్తాడు. ఒక నిర్ణీతమైనటువంటి టైం టేబుల్ ఉంటుంది. ఆ నిర్ణీతమైనటువంటి టైం టేబుల్‌కి అనుకూలంగా చదువుకుంటూ ఉంటాడు. సినిమాలు చూస్తూ ఉంటాడు, సిగరెట్లు తాగుతూ ఉంటాడు, అన్ని పన్లూ వాడు చేస్తూ ఉంటాడు. కానీ ఏ పని చేస్తున్నా, వాడు ఎండాకాలం సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు సినిమాకు వస్తే, "ఏం బాబూ, ఏం చేస్తున్నావు?" అని మనం అడిగితే సినిమా చూస్తున్నాను అనడు. ఏం చెప్తాడు? నేను డాక్టరీ కోర్సు చదువుతున్నాను, నేను ఇంజినీరింగ్ చదువుతున్నాను అంటాడు.

అలాగే మనం మన జీవితాలలో ఆ యోగవిద్యకి, ఆసర్వజ్ఞత్వానికి, ఆ సర్వవ్యాపకత్వానికి, ఆ సర్వసమర్థత వేపు అనునిత్యం వెళ్తున్నామా లేదా అంటే మనకు ఏం అర్థమవుతోంది? రామా, రామా, రామా, రామా అంటే చాలు ఇంజనీరింగ్ చదువుతోన్నవాడు సినిమా చూస్తాడు. సినిమా చూస్తోన్నప్పటికీ గూడ ఇంజనీరింగ్ స్టూడెంటే. డాక్టరు సినిమాకి వెళ్తాడు. అతనికి పెద్ద ప్రాక్టీస్ ఉంది, టెలిఫోన్ వస్తుంది. టెలిఫోన్ రాకముందు సినిమా చూస్తూ అందులో లీనమై ఉన్నప్పటికీ కూడ అతను డాక్టరే. పిలుపు రాగానే మళ్ళా ఆ డాక్టరీ విద్య బయటి కొస్తుంది. మనలో కూడ ఈచ్ మేన్ ఈజ్ పొటన్షియల్లీ డివైన్.

*మనలో కూడా ప్రతీ వ్యక్తిలో కూడ ఈ సర్వజ్ఞత్వము యొక్క బీజాలు ఉన్నాయి*

*ప్రతీ వ్యక్తిలో కూడ ఈ సర్వవ్యావకత్వము యొక్క బీజాలు ఉన్నాయి.*

*ప్రతీ వ్యక్తిలో కూడ ఈ సర్వసమర్థత యొక్క బీజాలు ఉన్నాయి.*

ప్రతీ ధర్మము దీని గురించే చెప్తోంది అనేడటువంటి ఒక విశేషమైనటువంటి కోడ్ ఆఫ్ కాండక్ట్ ఈ రెండు సంవత్సరాల్లో మనం తయారు చేసుకోవాల్సి ఉంది. ధర్మాల గురించి మనం వెంపర్లాడ వద్దు. మతాల గురించి మనం వెంపర్లాడ వద్దు. ఎక్కడ ఏ విధానమైనా మనల్ని సర్వవ్యాపకత్వం వేపు తీసుకెళ్తుంది అంటే ఓ.కె. పాలో ఇట్. (దాన్ని అనుసరించండి). ఏదైనా కావచ్చు, సర్వసమర్థత వైపు తీసుకెళ్తుంది, ఆ సాధనని మనం ఫాలో చేద్దాం.

## శరీరాన్నే భగవంతుని దేవాలయంగా మార్చండి

ఎక్కడ నుంచి ఏం చేస్తే అడుగడుగునా మనకు ఈ ధర్మము తెలుస్తుందీ అంటే ఒక్క విషయాన్ని మనం మర్చిపోయాం. దేహో దేవాలయ ప్రోక్తః జీవ భూత సనాతనః అది మర్చిపోయాం మనం. అన్ని సాధనలు చేస్తాం, అన్నీ చేస్తాం కానీ దేవత్వము, ఆ దేవాలయము మన శరీరమే. మన శరీరంలో ఆ దేవాలయం యొక్క వాతావరణం ఉండాలి. మన శరీరం భగవంతుడి యొక్క, ఆ దివ్యత్వము యొక్క దేవాలయంగా మారాలి అనేది మర్చిపోయాం. అడుగు అడుగునా ప్రతీ రోజు మనం అది గుర్తు చేసుకుందాం. ఏ పని చేస్తున్నా ఫరవాలేదు. కబీరు దాసు బట్టలు అల్లేవాడు.

పాల్ బ్రంటన్ అనేటటువంటి యోగి, రమణ మహర్షిని మనకు అందించినటువంటి యోగి. ఎంత సిగ్గుచేటో చూడండి అసలు. పాల్ బ్రంటన్ ఒక జర్నలిస్ట్. లండన్‌లో ఉన్నటువంటి ఒక పబ్లిషరు భారతీయ యోగుల గురించి ఒక పుస్తకం వ్రాయాలి అని అతనికి ఖర్చులిచ్చి భారతదేశం పంపిస్తాడు. అతను భారతదేశం వచ్చి అనేక మంది యోగులను కలసి చివరకి చిత్ర విచిత్ర పరిస్థితుల్లో రమణ మహర్షి దగ్గర ఆగుతాడు. ఆగిపోయాక అతను రమణ మహర్షి గురించి చెబితేనే మనకు తెలిసింది. లేకపోతే రమణ మహర్షి ఎవరో మనకు తెలిసేది కాదు. బ్రౌన్ దొర లేకపోతే వేమన ఎవరో, పోతన ఎవరో మనకు తెలిసేది కాదు. అద్భుతమైనటువంటి వ్యక్తులం మనం. నిస్సంగులం అన్నమాట. మనకి ఏ బాధలేదు. ఇంకోడు ఎవడో మనగురించి చెప్తే ఆహా అనుకుని పడుకుంటాం. అలాంటి మూఢత్వాన్ని వదలి, నిద్రమత్తును వదలండి.

## బ్లాక్ అండ్ వైట్ టీ.వీ. ని కలర్ టీ.వీ. గా మార్చండి

శరీరంలో నిబిడీకృతమైనటువంటి శక్తుల్ని బయటకి ఎలా తియ్యాలి? దేహో దేవాలయ ప్రోక్తః అదే ధర్మము మనము పాటిద్దాం. అలాంటి వ్యక్తుల దగ్గరికి మీకు ఏవైనా బాధలు ఉంటే అందరూ వెళ్తున్నారు. ఉరుసు జరుగుతూ ఉంటుంది. మనలో చాలా మంది భారతీయులే వెళ్తూ ఉంటారు దర్గా దగ్గరికి. ఎందుకు? అక్కడ శక్తి ఉంది కనక. కొన్ని దేవాలయాలు విపరీతంగా పనిచేస్తూ ఉంటాయి. తిరుపతి దేవాలయాన్ని చూస్తూ ఉంటే మనకే ఆశ్చర్యం వేస్తుంది, అసలు ఆ శక్తి ఎలాంటిదో ఇన్ని కోట్ల, లక్షల మందిని ఆకర్షిస్తోందని. ఆ జన సందోహమే సందోహం! మొన్న నేను వెళ్ళివచ్చాను. సర్వదర్శనం క్యూలో బయటకు రావటానికి 28 గంటలు పట్టింది. మీకు ఎందుకు ఆ ఓపిక వస్తోంది, 28 గంటలు మీరు ఎందుకు నుంచోగలుగుతున్నారు? వంద రూపాయల టిక్కెట్టు కొనుక్కుని మేము 4 గంటల్లో బయటకి వస్తాం మాస్తారు అన్నా, వంద రూపాయాలు టిక్కెట్ కొనుకున్నా 4 గంటలు పట్టింది కదా! ఏంటి అక్కడ ఉన్న ఆకర్షణ? రాయిముక్కే కదా! దాని గురించి ఆలోచించండి.

మతాల గురించి ఆలోచించకండి. ధర్మాల గురించి ఆలోచించకండి. ఏం ఆలోచించాలి? మన శరీరంలో ఆరు శక్తి కేంద్రాలు ఉన్నాయి. ఆ శక్తి కేంద్రాలు పనిచేస్తేనే మీరు బాహ్యజగత్తులో ఉన్నటువంటి ఆ సర్వాంతర్యామితో సంబంధం ఏర్పరచుకోగలరు. లేకపోతే ఏర్పరచుకోలేరు. మీ దగ్గర బ్లాక్ అండ్ వైట్ టీ.వీ ఉందనుకోండి. ప్రోగ్రామ్ కలర్‌లోనే వస్తున్నప్పటికి మీకు మాత్రం బ్లాక్ అండ్ వైట్ గానే కనిపిస్తుంది. కలర్ ప్రోగ్రామ్ మీరు చూడాలి అనుకుంటే ఏం చెయ్యాలి? మీరు చేయగలిగింది ఏమీ లేదు, బ్లాక్ అండ్ వైట్ టీ.వీ. ని కలర్ టీ.వీ.గా మార్చేసుకోవాలి.

## ఈ రెండేళ్ళల్లో రాబోతున్న వైజ్ఞానిక ఆధ్యాత్మికత

ప్రస్తుతానికి మనం కూడ మన శరీరాలలో ఉన్నటువంటి 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలను పూర్తిగా ఉపయోగించుకోవటం ఎలా అనేదాని మీద కాన్సన్‌ట్రేట్ చేస్తే మీరు ఏ ధర్మాన్ని అయినా పాటించండి. ధర్మంలో ఏం లేదు. మీలో ఉన్నటువంటి ఆ 5 ఇంద్రియాల యొక్క శక్తులు మీరు పూర్తిగా ఉపయోగించుకోగలుగుతే, ఈ 5 ఇంద్రియాల యొక్క శక్తుల్ని అధిగమించి ఉన్నటువంటి మనస్సుయొక్క శక్తిని ప్రేమతత్వంతో నింపుకోగలుగుతే అదీ నిజమైనటువంటి ధర్మము. ఆ ధర్మము మాత్రమే ధర్మము. మిగతావన్నీ ధర్మాలు కాదు. నటన. నటించదల్చుకున్నారా లేకపోతే మీరు నిజంగా ఈ విధానానికి వచ్చి మీలో ఉన్నటువంటి ఆ సర్వజ్ఞత్వాన్ని, మీలో ఉన్నటువంటి ఆ సర్వవ్యాపకత్వాన్ని, మీలో ఉన్నటువంటి ఆ సర్వసమర్థతని పెంచుకుంటారా? ఆ సైంటిఫిక్ ఎనాలసిస్ ఈ రాబోయే రెండు సంవత్సరాలలో రాబోతోంది. ఈ మతాలు మనిషిని ఎక్కడికీ తీసుకెళ్ళటం లేదు. వివేకానంద ధర్మం పేరిట ప్రవహించిన నెత్తురు ప్రపంచ యుద్ధాలలో జరిగిన రక్తపాతంకంటే 6 రెట్లు ఎక్కువ అని చెప్పాడు. వివేకానంద తర్వాత ధర్మం పేరిట ఎన్ని యుద్ధాలు జరిగాయో, ఇప్పటికి అది ఎన్ని వేల రెట్లు ఎక్కువైపోయిందో మనకి తెలీదు. ఇదా ధర్మము?

## శరీరంలోని శక్తులను జాగృతం చేసేదే అసలైన ధర్మము

అంత సులభంగా మీకు సర్వజ్ఞత్వం వచ్చేస్తుందా? అంత సులభంగా మీరు యోగులు అయిపోతారా? ఆ యోగ సాధన చేస్తోన్నటువంటి వాళ్ళు ఎంత కష్టపడ్డారు? ఎందుకు మనం కొంచెం ఆలోచించం? దానికి కావలసినటువంటి స్టెప్ బై స్టెప్ డెవలప్‌మెంట్, మళ్ళీ అందరికీ ఒకే విద్య పనికిరాదు. అందరూ ఒకే విధంగా డెవలప్ కాలేరు. ఆ విధమైనటువంటి ధర్మము, శరీరంలో ఉన్నటువంటి శక్తులను, శరీరంలో ఉన్నటువంటి గ్రంధులను, శరీరంలో ఉన్నటువంటి చక్రాలను జాగృతం చేసే ధర్మానికి మీరు ఏదైనా పేరు పెట్టు కోండి. కాని అక్కడ చెప్పవలసింది ఏమిటీ అంటే మీకు 5 ఇంద్రియాలు

ఉన్నాయి. ముక్కును మీరు ఉపయోగించుకోగలుగుతే దివ్యగంధం వస్తుంది. కళ్ళను ఉపయోగించుకుంటే దివ్యదర్శనం వస్తుంది. చెవులను ఉపయోగించుకుంటే దివ్యశ్రవణం వస్తుంది. భగవద్గీత, ఏకాదశోధ్యాయాన్ని ఇవాళ రాత్రి కాస్త నిద్ర ఆపుకొని చదవండి. ఏం చెప్తున్నానో నేను, మీకు అర్థం అవుతుంది. ఈ స్థితికి తీసుకువెళ్ళేడటువంటి ధర్మము మాత్రమే మిగులుతుంది. మిగతా ధర్మాలు ఖచ్చితంగా నిరుపయోగమే. దానికి మీరు ఏ పేరైనా పెట్టుకోండి. ఏం చేస్తోంది మీ హిందూ ధర్మము? ఏం చేస్తోంది ఈ ముస్లిమ్ ధర్మము? ఏమి చేస్తోంది ఈ క్రిస్టియానిటి? శరీరంలోని శక్తులను జాగృతం చేసుకొనే విషయంలో అవేం చేయటం లేదు. అది అర్థం చేసుకోండి. మీరు అది చేయకుండా నేను హిందువుని, నేను క్రిస్టియన్‌ని, నేను పార్సీని, మీరు ఏం అవుతే ఏం లాభం? మీరు ఆధ్యాత్మిక విద్యార్థులు కారు. మీరు ఆధ్యాత్మిక విద్యార్థులే అవుతే ఈ విధమైనటువంటి కలహాలు ఉండవు.

## లక్ష్యాన్ని అర్థం చేసుకుని ఏ విధానంలో అయినా ముందుకు వెళ్ళండి

మీకు ఏ విధానం బాగా ఉపయోగిస్తే ఆ విధానాన్నే ఫాలో అవ్వండి. "మాష్టారు! ధ్యానం మార్చకూతదా, గురువును మార్చకూడదా, నేను ఒక ధ్యానం ఒకళ్ళ దగ్గర తీసుకున్నాను, మరి రెండవ రకమైనటువంటి ధ్యానం చేయవచ్చా?" అని నన్ను చాలా మంది అడుగుతూ ఉంటారు. నీకు ఆ ప్రశ్న వింటే చాలా బాధేస్తుంది. నిద్రపోవాలి. మాయింట్లో నాకు ఒక రకంగా పడుకోవడం ఇష్టం. నాకు ఏది అనుకూలమో దానికి తగ్గట్టుగా దోమ తెర కట్టుకోవడం, తలగడా పెట్టుకోవడం, తలగడా మళ్ళీ ఎత్తుగా ఉండటం కోసం మళ్ళీ దాన్ని మడతపెట్టడంలాంటివి రకరకాలుగా చేసి పడుకుంటాను. స్టేషన్ కెళ్ళాను, ఎక్కడ పడుకుంటాను? ఏ.సి. రూమ్ తీసుకున్నాను, ఎక్కడ పడుకుంటాను? స్నేహితుల ఇంటికొచ్చాను, మా రామకృష్ణ మాష్టారు వచ్చారని వాళ్ళు ఏదో కొంచెం స్పెషల్ ట్రీట్‌మెంట్ యిచ్చారు అనుకుందాం. పడుకున్నాను. ఎన్నిరకాలుగా నేను పడుకున్నాను? పడుకున్న తరవాత ఈ తలగడాలు ఉంటాయా, ఈ ఏ.సీ.లు ఉంటాయా? ధ్యానస్థితికి మీరు ఏ ధ్యానాన్ని అయినా ఉపయోగించుకోండి. కావాలంటే 365 రోజులు 365 రకాల ధ్యానాల్ని ఉపయోగించుకోండి మీరు, ఎవడు వద్దన్నాడు? ధ్యానస్థితికి వెళ్ళండి. ధ్యానస్థితికి వెళితే ఇవేవీ అక్కర్లేదు. అవి ధ్యానస్థితికి వెళ్ళటానికి మాత్రమే. ఆకలికి ఇవాళ ఇది తిన్నాను, రేపు ఇంకోటి తింటాను. ధ్యానం ఎందుకు మార్చుకోకూడదు? "మార్చుకోకూడదు మాష్టారు" ధ్యానం అంటే ఏంటో తెలీని వాళ్ళు మీ బుర్రలో వేసినటువంటి విషబీజాలు అవి.

ధ్యానానికి ఏ పద్ధతినయినా మీరు ఉపయోగించుకోవచ్చు. విజ్ఞాన భైరవతంత్రంలో 112 రకాల పద్ధతులున్నాయి, 113వ రకమైనటువంటి పద్ధతి మానవజాతికి ఉండదు అని శివుడు చాలా స్పష్టంగా చెప్తాడు. ఆ 112 రకాలు మీరు ఉపయోగించుకోండి. అందులో దేవుడు గురించి మాట్లాడడు, ధర్మాల గురించి మాట్లాడడు, అవతార పురుషుడు గురించి మాట్లాడడు. విజ్ఞాన భైరవతంత్రంలో కేవలం మీ శరీరం గురించి మాట్లాడతాడు. మనం ఇప్పుడు ఎలాగవుతే ఎనాటమీ గురించి చదువుకుంటున్నామో అదేవిధంగా విజ్ఞాన భైరవ తంత్రంలో మనలో నిబిడీకృతమైనటువంటి ఆ ఆరు చక్రాల గురించి మాట్లాడతాడు. ఆ ఆరు చక్రాలు, ఆ ఆరు శక్తిధారలు ఏమిటి? మీకు ఏ విధమైనటువంటి నాలెడ్జి కావాలన్నా 5 ఇంద్రియాలు+మైండ్ ఉండాలి. మనసుకు ఆ ఇంద్రియాలతో యోగం లేకపోతే ఏం జరిగినా మీరు గమనించరు. మీరు ఏం చేయదల్చుకున్నా గూడ ఈ ఆరే. అలాంటి ధర్మ స్థాపనకు మీరు ఏమైనా సహాయపడగలుగుతే చేయూత అందివ్వండి.

## విశ్వధర్మంగా శరీరంలోని ఆరు శక్తికేంద్రాలను జాగృతం చేసే విధానం

యుగసంధికాలంలో ముందు మీరు గుర్తుంచుకోవలసింది ఏంటి అంటే ఎలాటి మార్పులు కావాలో అది ఆలోచించటం నేర్చుకోండి. ప్రతీరోజు రాత్రి మీరు చేయవలసిన పని అది. రెంతవది ఏంటీ అంటే ఒకే ధర్మము. ప్రపంచంలోని ఏ వ్యక్తి అయినా కూడ సక్రమంగా, లయబద్ధంగా, ఆలోచనా బద్ధంగా, శాస్త్రీయంగా ఆలోచించి సాధనలు చేస్తే ప్రతీ వ్యక్తి గూడ ఒక క్రైస్ట్‌గా మారగలడు, ఒక కబీర్‌గా మారగలడు, ఒక పరమహంసగా మారగలడు. మీకు అలా అవ్వాలని ఉంటే ఆ రెండు సంవత్సరాలు చాలా అద్భుతమైన కాలము. సంవత్సరం అంతా అల్లరి చిల్లరగా తిరిగిన ఒక స్టూడెంటు పరీక్షలముందు పుస్తకం తీసి కూర్చున్నాడు. రేంక్ వస్తోన్నటువంటి కుర్రాడి దగ్గరికి వెళ్ళి పరిస్థితిని బట్టి "బాసూ!" లేకపోతే "ఏం గురు! నేను సంవత్సరం అంతా చదవకుండా తిరిగాను. టైమయిపోయింది. నాకు నాలుగు ఇంపార్టెంట్ క్వచ్చన్స్ చెప్పు. రాత్రుళ్ళు నాలుగు క్వచ్చన్స్ మాత్రమే చదవగలను" అన్నాడు. యూనివర్సిటీ ఫస్ట్ రేంకరు చెప్పాడు. తమాషా ఏంటీ, ఆ నాలుగు ప్రశ్నలే పరీక్షలో వచ్చాయి. పాపం రేంకర్ అన్నీ చదివాడు. ఏమవుతుందో మీరు ఊహించగలరు కదా! ఏమవుతుంది? యూనివర్సిటీ రేంకర్ కంటే ఆ నాలుగు ప్రశ్నలు బాగా చ్చవినవాడికి ఎక్కువ మార్కులు వస్తాయి. ఇన్ని వేల సంవత్సరాలు మీరు ఎలా జీవించినా గాబరా పడక్కర్లేదు. "మాష్టారు! మీరు ఇన్ని సంవత్సరాల బట్టీ సాధనలు చేస్తున్నారు!" ఖచ్చితంగా మీ వెనక



ఉంటాను నేను. మీకు ఇంపార్టెంట్ క్వచ్చన్స్ చెప్పేస్తున్నాను కదా! మీరు వాటి మీదే కాన్‌సన్‌ట్రేట్ చేస్తారు, నేను పిచ్చివాడిలాగ అన్ని పుస్తకాలు చదువుతూ ఉంటాను. చివరకు మీరు ముందు వెళ్ళిపోతారు, నేను వెనక్కి ఉంటాను. ప్రకృతి ధర్మం అది. మనం చేయగలిగేది ఏం ఉంది? ఏ పాయింట్ మీద మీరు కాన్సన్‌ట్రేట్ చెయ్యాలో దాన్ని పట్టుకోండి. ఒకే ధర్మము! మన శరీరంలో ఉన్నటువంటి ఆ 6 శక్తికేంద్రాలను పుష్పింప చేయగలిగేటటువంటి సాధనా విధానాలు పట్టుకోండి.

## సాధనా విధానాల మార్పు కూడ అవసరమే

శరీరంలోని ఆరు శక్తికేంద్రాలను పుష్పింపజేసే సాధనా విధానము ఏదైనా కావచ్చు. ఇదే చెయ్యాలి, అదే చెయ్యాలి అని ఏం లేదు. రోజుకి ఒక రకంగా చెయ్యోచ్చు మీరు. ఓ డాక్టరు దగ్గరికి ఓ భార్య వెళ్ళిందట. "నా భర్తకి మాట నిలకడ లేదు. ఒకసారి చెప్పింది రెండవసారి చెప్పడు" అంది. చాలా సీరియస్ కేసులా ఉందమ్మా తొందరగా తీసుకురా అన్నాడు. తీసుకొచ్చింది. ఇంతకీ ప్రోబ్లమ్ ఏంటీ అన్నాడు. "నాలుగు రోజుల క్రిందట వంకాయ కూర చేశాను, ఎంతో బావుంది అన్నాడు. బావుంది అన్నాడు కదా అని రెండోరోజు వంకాయ కూర చేశాను, బావుంది అన్నాడు. మూడోరోజు వంకాయకూర చేస్తే మాట్లాడలేదు. నాలుగోరోజు చేస్తే కంచం విసిరేశాడు, మనిషికి అస్సలు నిలకడలేదు". మనసు యొక్క లక్షణం అది. ఒకే సాధనా విధానాన్ని మీరు కంటిన్యూ చేయలేరు. నెల నెలా మార్చుకోవాలి మీరు. ఎలా మార్చుకుంటారు, ఏం మార్చుకుంటారు? మళ్ళీ దాన్ని అవగాహనతో మార్చుకోండి. పై స్థాయి సాధనలు చేస్తూ మళ్ళీ క్రిందకి వెళ్ళారనుకోండి, మరి ఎలా తెలుస్తుంది మాష్టారు? అనుభూతి. మీలో మార్పు తీసుకువస్తే అది మీ కంటే పై స్థాయిది. మీరు ఎక్కడున్నారో అక్కడే ఉంటే సి ఏ టి -- కేట్, ఆర్ ఏ టి--రేట్ లోనే ఉన్నామని అర్థం.

## వసుధైక కుటుంబకం భావనని ఈ రెండేళ్ళలోను సాధించాలి

పైన చెప్పిన ధర్మాన్ని ఆచరణ చేస్తూ ఇంకొక లక్షణాన్ని మనం ఈ రెండు సంవత్సరాలలో సాధించవలసి ఉన్నది. అది వసుధైక కుటుంబకం అనేటటువంటి భావన. ఆ భావన ఇంకా రాలేదు మనకి. ఎల్లలు లేనటువంటి పృథ్వీ. రష్యాకి, అమెరికాకి అక్కడికి వెళ్ళాలి అంటే పాస్ పోర్ట్ అక్కర్లేదు, వీసా అక్కర్లేదు. మనమందరము కూడ ఈ విశాలమైనటువంటి పృథ్విలో ఒక భాగమే. మరి ఆ ఒక భాగంగా ఇప్పుడు మనం జీవిస్తున్నామా? ఇదివరకు మనం ఫారిన్ వెళ్ళాలంటే ఎంతో అవస్థపడాల్సి వచ్చేది. ఇప్పుడు అంత అవస్థ లేదుకాని ఇంకా మన ఆలోచనా విధానం ఎలా ఉంది అంటే అనేకరకాల విధానాల పేరిట రాష్ట్రాన్నే మనం విభజిస్తున్నాం. అలాంటిది రాబోయే భవిష్యత్తులో ఉండకూడదు. ఒకే విశ్వము, ఒకే ధర్మము.

## ప్రపంచమంతా ఒకే భాషను రెండేళ్ళలోను అందించాలి

ఈ విషయాన్నీ మనం మాట్లాడుకోవాలి అంటే ఒకే భాష ఉండాలి. నేను సోల్ (ఆత్మ) అంటాను, ఒకడు జీవాత్మ అంటాడు, ఒకడు పరమాత్మ అంటాడు, ఒకడు మనసు అంటాడు, ఒకడు ఇంద్రియాలు అంటాడు, ఒకడు కుండలిని అంటాడు, ఒకడు ధ్యానం అంటాడు, ఒకడు సూఫీయిజం అంటాడు. ఏం, అంతా గందరగోళమే! ఆ గందరగోళం లేకుండా సైన్సులో ఏ విధంగా అయితే ఒక భావన మీరు అందజేయటానికి ఒకే శబ్దాన్ని ఉపయోగిస్తామో అదే విధంగా ఆధ్యాత్మిక జగత్తులో కూడ ఒక అనుభూతిని అర్థం అమ్యేటట్టు చెప్పటానికి ఒకే భాషను ఉపయోగించాలి. అనేక మంది యోగులు తమ అనుభూతులను ఏ ఏ భాషను ఉపయోగించి చెప్పారో కనక మనం క్రోడీకరించి ప్రపంచానికి అందించగులుగుతే ఒకే భాష వస్తుంది.

## 2000 నాటికి మానవజాతి చరిత్రలో అద్భుతమైన మార్పులు

ప్రపంచమంతా ఒకే కుటుంబము, ఒకే ధర్మము, ఒకే భాష అనేటటువంటి ఆదర్శము ఈ రెండు సంవత్సరాలలో మనం సాధించవచ్చు. ఎందుకు సాధించవచ్చు అంటే యుగసంధి కనక. ప్రొద్దున్న 9 గంటలకి మనం ఒకళ్ళ ఇంటికి వెళతాం, పదిన్నరకి వెళ్ళం. ఎందుకు వెళ్ళం అంటే ఆఫీసుకి వెళ్ళి పోయుంటాడు కనక. ప్రొద్దున్న 7 గంటలకి వెళితే నిద్ర లేస్తాడో, లేవడో అనే డౌట్. 8 గంటలకి వెళితే ఉంటాడు గాని స్నానం చేస్తున్నాడో, ఏం చేస్తున్నాడో? 9 గంటలకు వెళతాం. ఇది మనకి ఎలా తెలుస్తోంది? ఆచారసంహిత. ఆచార వ్యవహారాలు మనకు తెలుసు కనక. అలాగే ఈ విశాల ప్రపంచం యొక్క కాలగర్భంలో కలియుగము, సత్యయుగము అని రకరకాల యుగాలు ఉన్నాయి. దాని కాలిక్యులేషన్స్ మనకు అనవసరం. అందరూ చెప్పేది ఏంటీ అంటే ఏ సిద్ధాంతం యొక్క గొప్ప వ్యక్తులయినా, అస్ట్రాలజర్స్ అయినా ఇన్‌క్లూడింగ్ సైంటిస్ట్స్, వాళ్ళందరూ చెప్పేది ఏంటీ అంటే 2000 ఎ.డి. మానవజాతి చరిత్రలో అద్భుతమైన మార్పులు తీసుకువస్తుంది. దాని కొరకు మనమందరం కలసి ప్రయత్నం చేద్దాం. ఆ ప్రయత్నంలో కళ్ళు మూసుకుని వాళ్ళేదో చెప్పారు, వీళ్ళేదో చెప్పారు అని కాకుండా ఒక నిశ్చితమైనటువంటి గమ్యం ఏర్పరచుకొని ప్రయత్నం చేద్దాం అని అడగటానికి ఈ సమావేశాన్ని పెట్టుకున్నాం.

-స్వస్తి-

## 100 కోట్ల రామనామ జపము - 10 కోట్ల లిఖిత రామనామము

6-5-98న సింగరకొండలోని జగన్మాతృకా పీఠములో మాష్టారిచే 1999 రామనవమినాటికి 100 ... రామనామము - 10 కోట్ల లిఖిత రామనామము సేకరించే కార్యక్రమము ప్రారంభించబ... ఇందులో భాగంగా మీ మీ ప్రాంతాల్లో ఇప్పటివరకు జరిగిన జపసంఖ్యను వ... తెలియజేయవలసినదిగా కోరుచున్నము.

20-6-98 నాటికి ఒంగోలు అనుగ్రహపీఠములో . . . . . . . . . . .27,27,988.

## "స్వర్ణ" యుగసైనికులు

ఏప్రిల్, మే. జూన్ నెలల్లో స్వర్ణయుగము పత్రికకు అత్యధిక చందారులను చేర్పించిన మొదటి 12 మంది "స్వర్ణ" యుగసైనికులకు స్వర్ణయుగము తన ప్రత్యేక అభినందనపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

| క్ర.సంఖ్య | పేరు | నివాసము | సంఖ్య |
|---|---|---|---|
| 1 | శ్రీమతి ఎ. శ్యామలాదేవి | విజయవాడ | 26 |
| 2 | శ్రీమతి ఎమ్. సీతామహలక్ష్మి | ఒంగోలు | 12 |
| 3 | శ్రీ జి. పుల్లారావు, శ్రీ సాంబశివరావు | విజయవాడ | 11 |
| 4 | శ్రీమతి ఎమ్. శ్యామల | ఒంగోలు | 9 |
| 5 | శ్రీ వి.ఎల్. సత్యనారాయణ | గోడి | 9 |
| 6 | శ్రీ వి. వెంకటేశులు, కు. మాధురి | అనంతపురం | 9 |
| 7 | కు. టి. భువన | ఒంగోలు | 9 |
| 8 | శ్రీ బి. జానకీనాథ్ (బాబి) | వరంగల్ | 8 |
| 9 | శ్రీ ఐ. అవతారం రాజు | హైదరాబాద్ | 7 |
| 10 | శ్రీ ఎమ్. సత్యనారాయణ మూర్తి | భీమవరం | 7 |
| 11 | శ్రీ జి. శివప్రసాదరావు | గుంటూరు | 7 |
| 12 | శ్రీ జి. మణికుమార్ | రేపల్లె | 7 |


## దంత సుధ

21వ శతాబ్దములో ప్రముఖపాత్ర వహించే కుటీర, లఘుపరిశ్రమలలో భాగంగా M.R.K. ప్రొడక్ట్స్ క్రింద ఈ సంవత్సరం రామనవరాత్రులనుండి అనేక లఘుపరిశ్రమలు ప్రారంభించబడుతున్నాయి.

ఇందులో భాగంగా సంజీవినీ విద్య యంత్రమును ఉపయోగించి రూపొందించిన "దంత సుధ" పళ్ళపొడి ఈ దిగువ అడ్రసు వద్ద లభించును.

శాంపిల్ పాకెట్ వెల : రు. 1-00

అడ్రసు :

వి. వెంకటేశ్వరరావు

ప్రజ్ఞా విద్యా నికేతన్, నంబూరు, గుంటూరు జిల్లా

## ఋషి దర్శనము

ఋతుంభరా ప్రజ్ఞావతరణ మాసపత్రిక



మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గా... సంపాదకత్వములో వెలువడుతు... ఇంగ్లీషు మాసపత్రిక కాస్మిక్ విజన్... తెలుగు అనువాదంగా వెలువడుతు... మాసపత్రిక.

సంవత్సర చందా : రు. 84

మనియార్డరు ద్వారా :

శ్రీ ఎ.వి. శివరామకృష్ణారావు,

40-5-8, టిక్కిలి రోడ్, లబ్బీపేట, విజయవాడ - 5200...

ఫోన్ నెం : 473871





...స్వర్ణయుగంతో ఒక ప్రత్యేక వ్యాసం మరియు ...రీదుకే అందించే ప్రత్యేక పుస్తకాలు

ఋషి సాంప్రదాయ అభిమానులకు, ఆధ్యాత్మిక సాధకులకు, భవ్యసమాజాన్ని కోరుకుంటున్న వారికి పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మరియు మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణ గారి సందేశాలతో అందిస్తున్న అమూల్య జ్ఞాన సంపద.

...గాయత్రీ ...విధానము



జూన్ 97

నేటి సామాజిక సమస్యలు - నివారణ



జులై 97

విశ్వ కుండలినీ మంథన



ఆగస్టు 97

సూర్య కిరణ విజ్ఞానాన్ని అందించే గాయత్రీ మంత్రము




విశ్వ పరిపాలనా కూటమి బాహ్యా అభివ్యక్తీకరణ




ప్రత్యేక పుస్తకాలు

ప్రకృతి ఎల్లప్పుడు కరెక్టే (Nature is always Right)



సెప్టెంబరు

పృథ్విపై స్వర్గావతరణ జరిపిసున్న మహాపురుషులు



అక్టోబరు

నా లక్ష్యము నా సందేశము



నవంబరు

యజ్ఞ విద్య మేధా యజ్ఞములు




డిసెంబరు

శ్రీకృష్ణ నిర్యాణానంతర రహస్య సంఘటనలు




జనవరి

సంపూర్ణ సమర్పణే నిజమైన కుండలినీ జాగరణ



ఫిబ్రవరి

ఋషి ప్రణాళిక అవతరణ కూటమి



మార్చి

మంత్ర విజ్ఞానము రామ్ మంత్ర సాధన



ఏప్రిల్

### పాత సంచికలు :

...సెప్టెంబరు 97 నుండి జనవరి 98 వరకు రూ. 50 ...మొదటి వచ్చిన ఆర్డర్స్‌కి 1997 జూన్, జులై, ఆగస్టు సంచికలు కానుకగా పంపించబడును.

### స్వర్ణయుగము చందా వివరములు :

6 నెలలకు - రూ. 60 (2 ప్రత్యేక పుస్తకాలతో)

సంవత్సరానికి - రూ.120 (4 ప్రత్యేక పుస్తకాలతో)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా

☎ 24650

పి. సీతారాముడు

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్, నటరాజ్ థియేటర్ వద్ద,

భీమవరం - 534 202. ప॥గో॥జిల్లా.

# నవయుగ ఆరంభము చాలా దగ్గరలో ఉన్నది

ఈనాడు దృష్టిగోచరమవుతున్న విపత్కర పరిస్థితులు. విజ్ఞులు ఊహించే సంభావనలు-కల్పనలు కావు. వినాశనము జరిగి తీరుతుంది. కానీ సమయముండగానే కాలచక్రము మారి సత్యయుగధర్మాలు మళ్ళీ కన్పిస్తాయి. సాధారణ వ్యక్తుల ఇచ్ఛాశక్తి ప్రభావము చాలా పని చేస్తుంది. ప్రజాభిప్రాయము చాలా ప్రభావము చూపించగలదు. విశ్వమును నాశనం చేయుటకు ఈ రోజులలో ఎవరి చేతిలో శక్తి ఉన్నదో వారు జాగృతమైన ప్రజాభిప్రాయానికి లొంగిపోవలసివస్తుంది. ఈ ప్రజాభిప్రాయాన్ని మార్చుటకొరకే ' ప్రజ్ఞా అభియానము' నడుపబడుచున్నది. నిదానంగా ఇది శక్తిని పుంజుకుంటుంది. దీని ప్రభావము సమర్థులైన వ్యక్తులమీదపడి వారి కౌశల్యము, దక్షత, వినాశ ప్రణాళికలకు కాక, నవనిర్మాణముకొరకు ఉపయోగింపబడుతుంది. ప్రతిభ ఒక మహత్తరమైన శక్తి. అది ఎటువైపు మళ్ళితే అటువైపు అద్భుతమైన ఫలితాలను సాధించ గలుగుతుంది. వర్ధమాన సమస్యలు-అది వాతావరణ కాలుష్యానికి సంబంధించినదైనా, యుద్ధ సామగ్రులను కూడబెట్టుటైనా, పెరుగుతున్న అవినీతియైనా లేక దుర్భిక్షములాంటి దైనా, ఇతర ఆపదలైనా ఇవన్నీ వేరు వేరు సమస్యలు కావు. అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి యున్నవి. ఒక సమస్యను నివారించగలిగితే మిగతా సమస్యలకు సమాధానము దొరుకుతుంది.

శక్తులలో రెండే ప్రధానమైనవి. వాటిద్వారానే వినాశకర కార్యములుగాని, లేక శుభప్రదమైన కార్యములు కాని జరుపబడుతవి. (1) శస్త్రబలము - ధనబలము, (2) బుద్ధిబలము - సంఘటనా బలము. చాలా కాలమునుండి శస్త్రబలము - ధనబలము ఆధారంగా మానవత అణగద్రొక్కబడి అనుచిత మార్గాలలో ఇచ్ఛవచ్చినట్లు ప్రవర్తన జరుగుచున్నది. ఇది రాక్షసశక్తి. రాబోయే రోజులలో దైవశక్తి అయిన బుద్ధి-సంఘటన బలములు తమ ప్రభావాన్ని చూపిస్తాయి. దైవసామర్థ్యము ఏమి చేయగలదో ప్రపంచము గుర్తిస్తుంది.

అందరూ కలిసిమెలసి ఉండుట, ఉన్నది పంచుకొని తినుట, నైతిక జీవన విధానము, న్యాయము పునఃస్థాపన మగుట అతిత్వరలో చూడగలుగుతాము. క్రొత్త ప్రణాళికలవల్ల నేటి సమస్యలకు సమాధానము దొరుకుటయే కాక మానవజాతి తమ చరమలక్ష్యాన్ని గుర్తింపగలుగుతుంది.

'ఆత్మవత్సర్వభూతాని, వసుధైక కుటుంబకమ్' ఈ రెండు సిద్ధాంతాలను మానవజాతి అంగీకరించిన వెంటనే అవాంఛనీయ పరిస్థితులను ఎదుర్కొని తిరిగి సత్యప్రతిష్ఠాపనకు ఏమి చేయవలెనో స్ఫురించగలదు. మానవుని సామర్థ్యము అపారము. చేసి తీరాలి అని నిర్ణయించుకుంటే ఏదీ అసంభవము కాదు. ఈజిప్టులోని పిరమిడ్లు, గ్రేట్‌వాల్ ఆఫ్ చైనా, తాజ్‌మహల్, సూయజ్, పనామా కాలువల లాంటి వెన్నో మానవప్రయత్నసత్ఫలితాలుగా గుర్తించవచ్చును. స్థల, జల, వాయు మండలములలో రవాణా సౌకర్యములు ఆత్మ బుద్ధిబలమే కదా!

నూతనయుగ నిర్మాణానికి ప్రతిభావంతులను ప్రజాభిప్రాయము ద్వారా మంచివైపు త్రిప్పగలిగితే మానవునిలో దేవత్వము, పృథ్వీమీద స్వర్గావతరణము తప్పనిసరిగా జరిగి తీరుతుంది.

వచ్చే రోజులలో ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే ధర్మము విశ్వమంతా వ్యాపిస్తుంది. జాతి, లింగ, వర్ణ, ఐశ్వర్యం ఆధారంగా మానవవిభజన జరుగదు. ఇది జరుగుటకు ఏమిచేయవలెనో తెలియుటయేగాక ఆలోచనాపరుల చేత పరాక్రమోపేతంగా నిర్వహించబడుతుంది. ఈ శుభసమయము చాలాచాలా దగ్గరలో ఉన్నది. దాని కొరకు మనమందరము ఉత్సాహంతో ఎదురు చూడవచ్చును.

**- పండిత శ్రీరామశర్మ ఆచార్య**

Printed & Published by Editor **P. Sita Ramudu, SWARNAYUGAMU**, Gayatri Building Constructions
Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. Pin - 534 202

# స్వర్ణయుగము



## వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 జులై 1998 సంచిక - 6



మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.

# విషయ సూచిక

1. సప్తఋషుల కార్యక్రమాల్ని గుర్తించండి..... 4

సూర్యుడు ఒక్కడే. కాని అతని కిరణాలు ఎన్నో కోట్ల మంది మీద పడుతున్నాయి. అలాగే ఒకే ఋషి అందరి మీద తన వెలుగుని ప్రసరింపజేస్తూ ఉండవచ్చు. ఏడుగురు ఋషులు ఏ ఏ పొలిటీషియన్స్ మీద, ఏ వ్యాపారవేత్త మీద, ఏ ఏ యాక్టర్ మీద, ఏ రిక్షా తొక్కేవాడి మీద వాళ్ళ ప్రభావాన్ని చూపిస్తున్నారో గుర్తించగలగాలి.

2. జీవన లక్ష్యసాధనలో భగవద్గీత......... 13

సాధకుడు అది లేదు, ఇది లేదు అనే విషాదంతో తన ప్రయాణాన్ని సాగిస్తూ కర్మానుసారం జీవితం సాగుతుంది అనే సాంఖ్యయోగానికి వస్తాడు. అక్కడ నుండి మహానుభావులు ఏర్పరచిన కర్మమార్గంలో ప్రయాణిస్తూ కర్మచేయుట ద్వారా వచ్చిన జ్ఞానాన్ని జీవితంలో ఉపయోగించు కోవడం ప్రారంభిస్తాడు.

ఋషి సాంప్రదాయ అభిమానులకు, ఆధ్యాత్మిక సాధకులకు, భవ్యసమాజాన్ని కోరుకుంటున్న వారికి పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మరియు మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణగారి సందేశాలతో అందిస్తున్న అమూల్య జ్ఞాన సంపద **స్వర్ణయుగము.**

**స్వర్ణయుగము** చందా వివరములు:

6 నెలలకు - రూ. 60 (2 ప్రత్యేక పుస్తకాలతో)

సంవత్సరానికి - రూ. 120 (4 ప్రత్యేక పుస్తకాలతో)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా ☎ 24650

పి. సీతారాముడు

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్, నటరాజ్ థియేటర్ వద్ద

భీమవరం - 534 202. ప॥గో॥జిల్లా.



# స్వర్ణయుగము

పరిజనులకు నమస్కారములు,

ఈ సమస్త విశ్వము ఇంత ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతూ ఉండటానికి కారణం భక్తులు భగవంతుడు అంటే సైంటిస్టులు శక్తి అంటున్నారు. ప్రతి గ్రహము వాటి వాటి నియమిత కక్ష్యల్లో తిరుగుతూ ఇంత యోజనాబద్ధంగా సృష్టి ముందుకు వెళ్ళటానికి కారణమైన ఆ అసలైన శక్తి ఏమిటో సైంటిస్ట్‌లకి ఇంతవరకు అంతుబట్టక పోయినప్పటికీ భగవద్దర్శనము పొందిన అనేక మంది భక్తులు మనకు ప్రతీ కాలంలోను కనిపిస్తూనే ఉన్నారు.

అనేక జన్మల కఠోర సాధనా ఫలితంగా సంభవం అవుతున్న ఆ విశ్వపరిపాలనా చేతనత్వముయొక్క, ఆ అఖండ మండలాకారమైన గురుసత్తా యొక్క దర్శనము, అనుభూతి విచిత్ర పరిస్థితుల్లో చాలా తక్కువ సమయంలో ఈ 2000వ సంవత్సరము వరకూ ఉన్న యుగసంధి కాలములో జరుగుతుందని మాష్టారు, డా॥ యమ్. శ్రీరామకృష్ణగారు పదే పదే నొక్కి చెప్పడాన్ని గమనించి ఉంటారు.

24 కోట్ల సంవత్సరాల తర్వాత మాత్రమే మరలా వచ్చే ఈ అరుదైన యుగసంధి కాలములో సప్తఋషుల యొక్క అనుగ్రహం, దర్శనంతో భగవద్దర్శనం పొందటానికి తగిన మానసిక స్థితిని తెచ్చుకోవటానికి అవసరమైన నిరంతర గురు సాన్నిధ్య అనుభూతిని మరియు శారీరక, మానసిక మౌనాన్ని సాధించటానికి గాను ప్రతినెల 1 నుండి 9 వరకు, 11 నుండి 19 వరకు, 21 నుండి 29 వరకు మాష్టారు ( సుకృతవిల్లా, గుంటూరు) ఇంటివద్ద నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరము జరుగుతోంది. నూతనంగా ఏర్పడిన ఆశ్రమాలలో నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములు ఏర్పాటు చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

సుకృతవిల్లాలో జరుగుతున్న నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములో పాల్గొన దల్చుకున్నవారు ఒక వారం ముందుగా శ్రీ వై. పి. రామసుబ్బయ్య, 3-18-22, పాత పట్టాభిపురం, 3వ లైను, గుంటూరు- 522 006 ఫోన్ నెం. (0863) 53164 వారికి తెలియజేసి పైన యివ్వబడిన తారీఖులలో పాల్గొన వచ్చును.

అనుగ్రహ పీఠములలోను, ఇళ్ళవద్ద మౌనానికి ప్రాముఖ్యత నిస్తూ, ఈ దిగువ టైమ్‌టేబుల్ పాటిస్తూ ఈ శిబిరములు ఏర్పాటు చేసుకొనవచ్చును.

## నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరము

| | |
|---|---|
| 4-30 AM | : ఆత్మబోధ |
| 4-45 AM 6-00 AM | : స్థలప్రదక్షిణ, సూర్యనమస్కారములు, ఆసనాలు |
| 6-30 AM 8-00 AM | : జపం, యజ్ఞం, ప్రభాత హారతి |
| 9-00 AM 1-00 PM | : స్వాధ్యాయం |
| 3-00 PM 5-00 PM | : స్వాధ్యాయం |
| 5-00 PM 5-30 PM | : దత్త ప్రదక్షణాలు |
| 6-30 PM 8-00 PM | : జపం, యజ్ఞం మరియు సాయంహారతి |
| 9-00 PM 10-30 PM | : స్వాధ్యాయం, తత్వబోధ |

(సాధకుడి యొక్క బాహ్య పరిస్థితులు, పూజలు, తపస్సులకి ఋషులు ప్రాధాన్యమివ్వరు. సాధకుడి మానసికస్థితికే అధిక ప్రాధాన్యమిస్తారు. చంద్రగుప్తుడ్ని అంతమొందించటానికి శతవిధాలా ప్రయత్నించిన రాక్షసమంత్రిని తిరిగి చంద్రగుప్తుడికే ప్రధానమంత్రిగా నియమించడంలో చాణుక్యుని అంతర్యం ఏ విధంగా గ్రహించగలం? బాధ్యతల్ని పరిపూర్ణంగా నిర్వర్తిస్తూ 2000వరకు అద్భుతరీతిలో వివిధ రూపాలలో,వ్యక్తుల్లో వారి అవతరణ ద్వారా జరిగే ఋషుల కార్యకలాపాలను సాధకులు నిరంతర జాగరూకతతో గమనించాల్సి ఉంది.

మానవజాతి ఉద్ధరణకై ఋషుల స్వీకారం

## సప్తఋషుల కార్యకమాల్ని గుర్తించండి

---

21.7.98 న సుకృతవిల్లా (మాష్టారి నివాసం) గుంటూరులో జరుగుతున్న నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములో మాష్టారు యిచ్చిన ఉపన్యాసము............

ఓం...............ఓం.............ఓం............

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మైశ్రీ గురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

భారతీయ ఆధ్యాత్మికత గురించి మాట్లాడుతోన్నప్పుడు మీకు ఒక శుభవార్త ఏంటీ అంటే చాలా మంది ఋషులు మన ప్రపోజల్స్ అంటే మీ సాధనకి వాళ్ళ యాక్సెప్టెన్స్ (అంగీకారం) యిచ్చారు. అంటే మీరు ఖచ్చితంగా మీ సాధనలో చాలా తీవ్రమైన కృషి చేస్తున్నారు. అందులో దీనికి సీలు వేసింది దూర్వాసుడు. ఆ బాస్ ముద్ర పడితే అదృష్టవంతులు మీరు. మీకు అది ఒక చాలా హేపీ న్యూస్. మానవజాతి మొత్తానికే. కీపిట్ అప్. (దీన్ని భద్రంగా ఉంచండి) ఇంతకంటే నేను చెప్పగలిగేది ఏముంది? ఇంక చేసుకుంటూ పోవడమే.

కాని ఇది చేసుకుంటూ పోతున్నప్పుడు మీరు ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకోండి. మీరు భౌతిక జగత్తులో ఏ... చేస్తున్నారు అన్నదాని గురించి పట్టించుకోకండి. అది ఋషుల... అవసరం లేదు. వాళ్ళు అక్బర్ బాదుషా కావచ్చు, అడవిలో ఉంటున్నటువంటి తాన్‌సేన్ గురువు కావచ్చు, ఇద్దర్నీ ఒకేలాగ చూస్తారు వాళ్ళు. మీ సాధన కనుక కరెక్టుగా ఉంటే మీరు భౌతిక జగత్తులో ఏ రోల్ ప్లే చేస్తున్నారు అన్న... ఇంపార్టెంట్ కాదు. మేరానామ్ జోకర్ సినిమా మీలో చాలా మంది చూసుంటారు. మేరానామ్ జోకర్ రాజకపూర్‌ది చూశారు కదా! ప్రొడ్యూసర్, డైరెక్టర్, పెట్టుబడిదారుడు... అంతా ఆయనే. కాని అక్కడ ఏమవుతుంది, అతను ఒక ఎక్స్‌ట్రాకి సర్కస్ గుడార... దగ్గర వాచ్‌మెన్ ఉద్యోగం ఇచ్చాడు. తన సినిమాలో యా... చేయడానికి కొంతమంది యాక్టర్స్‌ని రష్యా నుంచి ఆయ... పిలిపించుకున్నాడు. సినిమాలో వాళ్ళను చూడ్డానికి జన... ఎగబడ్డారు. ఆ ఎగబడిన జనంలో మా రాజ్‌కపూర్‌గారు కూ... ఉన్నారు. వాచ్‌మెన్ ఏం చేశాడు, తోసిపారేశాడు. కరెక్ట్‌గా తో... ఉండకపోతే అతను? ఆ రోల్ (పాత్ర) ఇంకొకడికి ఇచ్చేవాడు. "అమ్మో రాజ్‌కపూర్ గారు, మీరు నాకు ఆ రోల్ ఇచ్చారు. మీ... నాకు ఓ రోల్ యిచ్చారు కనక నేను మిమల్ని ఎలా తోస్తాను... మీరు నాకు అన్నదాత". (అనుంటే?)

ఎందుకు ఆ ఉదాహరణ యిచ్చానో అర్థం చేసుకోం... మీలో చాలా మందికి ఒక విధమైనటువంటి దుర్భావన, మీ... అంటే మీకని కాదు, మన సాధకులు అందరిలోకి కూడ ... దుర్భావన ఉంది. ఏంటా ప్రబలి పోయిన దుర్భావన? మీ... జపం చేస్తేనో, యజ్ఞం చేస్తేనో మీరు ఆధ్యాత్మిక సాధన... ఉన్నారు అని కాదు. ఆధ్యాత్మిక సాధనకి, పూజల... జపాలకి తపస్సుకి ఏ విధమైనటువంటి సంబంధ... లేదు. సంబంధము ఉంటే రావణాసురుడు చాలా గొ... సాధకుడు అయ్యుండేవాడు, ఋషి అయ్యుండేవాడు క... అతనంత తపస్సు ఎవడు చేయగలడు? మనం ఈ మా... ఎండకే, కాస్త ఉక్కపెడితేనే విసురుకోవాలా, గాలి కావాలా, ... కావాలా, మాష్టారు చెప్పేది ఎలా వినేది, వినుగ్గా ఉ... అనుకుంటున్నాం. మరి రావణాసురుడు చేసిన ఘోర తపస్సు ఎలాంటివి? సినిమాల్లో చూపించినవి చాలా తక్కువ. దేవ...

...తకు ఆ మంటలు వ్యాపించాయి అంటే భౌతిక జగత్తులో ...వణాసురుడి సాధనలో ఎంత మంట అతనికి వ్యాపించి ...టుందో ఊహించుకోండి. కాని అతన్ని ఋషి అనమే. ...క్షసుడు అంటాం. అర్థమైంది గదా! అంచేత నేను జపం ...యలేదు మాష్టారు, పూజచేయలేదు మాష్టారు, సాధనలు ...యలేదు మాష్టారు. ఉహూ. అసలు మీరు రాంగ్‌ట్రాక్‌లో ...న్నారు. ఆ ట్రాక్‌ని కరెక్ట్ చేసుకోండి.

ఇక్కడ మీరు చాలా సఫలీకృతం అయ్యారు. దూర్వాసుడు ...ంటి వాడు మీకు ఓ.కె. ఇచ్చాడు అంటే నాకే ఆశ్చర్యం. నా ...రిక పరిస్థితికి కొంచెం ఆయన కూడ కారణం అనుకోండి. ...ది అది మీకు సంబంధించింది కాదుగాని, ఆయనలాంటి ...డు మిమ్మల్ని ఓ.కే. చేశాడు అంటే అనేక జన్మల బంధం ...దా కావచ్చు. మా వాళ్ళని మార్కులు వేసేశాడేమో నాకు ...త. ఏదైనా మార్కులు మార్కులే కదా!

ద్వారపాలకుడు తోసేశాడని చెప్తున్నానే , ఆ రోల్ మీరు ...క్టుగా చేయగలిగారా, లేదా గమనించుకోండి అంతే. మీరు ...తిక జగత్తులో ఎక్కడున్నారు? వాచ్‌మెన్‌గా ఉంటే ఆ రోల్‌లో ...డ్యూసర్‌ని అయినా తోసి పారేయ్యాల్సిందే కదా! అలాగే ...య్యగా, భర్తగా, ఉద్యోగస్తునిగా, వ్యాపారస్తునిగ మీ రోల్ కరెక్ట్‌గా చెయ్యాలి తప్ప నేను వ్యాపారస్తుడిగా ఉన్నాను కదా, నేను ...ధర్మము చెయ్యను అంటే కుదరదు. ఈనాటి దేశ కాల ...స్థితుల్లో ఏది ధర్మమో, ఏది ప్రజాభిప్రాయమో అది ...ర్మం. అశ్వర్థామ హతః అని ఎవడి చేత అనిపించాడు ...ధర్మరువు. అంటే నేను మిమ్మల్ని అబద్ధం చెప్పమని ...న్నానా? కాదు. మీ భౌతిక జగత్తులో, మీ సోషల్ ...యాక్షన్స్‌లో అబద్ధాలు చెప్పవలసి వస్తే హాయిగా చెప్పండి. వ్యక్తిగత సాధనలో అబద్ధం చెప్పకండి. ఆ తేడా అర్థం ...కోండి. తేడా అర్థమైపోతే మీరు సాధనలో ఇంకా హుషారుగ ...ముందుకెళ్లిపోతారు. మీరు ఏంచేశారు, గాయత్రీ మంత్రజపం ...రా. యజ్ఞాలు చేశారా అన్నది ముఖ్యం కాదు. మరి ఇక్కడ ...చేస్తున్నారు గదా మాష్టారు! ఎందుకు ఇక్కడ చేయిస్తున్నానో ...ందం చెప్తాను మీకు. ఇక్కడ (సుకృతవిల్లా లేదా ఆశ్రమాలు) ...య్యండి. ఇక్కడ ఇదే ముఖ్యం మీకు. దాని కోసమేగదా ...డకు వచ్చేది. కాని ఇక్కడ్నుంచి వెళ్ళగానే మీ బాధ్యతలు ...ముఖ్యము, ఇది సెకండరి. కాని ఆ భావన సెకండరీ కాదు. ...భావన? మౌనంగా ఉండటం.

కోరికలే వద్దు. బాధ్యతలే. దాని ఫలితం ఏమవుతుంది. మనుషులు హర్షిస్తారా, హర్షించరా, నా స్నేహితుడు నా గురించి ఏమనుకుంటాడో ఇవంతా మీకు వద్దు. చెయ్యవలసింది కరెక్ట్‌గా చెయ్యండి. మీ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌లో మీ హెడ్ ఏం చెప్తే అది చేస్తావా అని నన్ను చాలా మంది అడుగుతూ ఉంటారు. కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ వరకు చేస్తా. కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ వరకే. అంతే తప్ప కెమిస్ట్రీ, హెడ్ కనక నా జీవితంలో కెళ్ళి నువ్వు ఇంకోటి ఏదో చెయ్యి అంటే చేయను కదా! ఆ గీతలు గీసుకోవటం నేర్చుకుంటే మీకు ఏ కష్టాలు రావు. ఇలా జీవిస్తే అసలు మీరు సాధకులు అని మీరు చెప్పేంతవరకు ఎవరికీ తెలీదు గూడ. మీరు అలా జీవించగలుగుతే అదీ నిజమైనటువంటి యోగసాధన. రాజవిద్య రాజగుహ్యం. ఒక రాజు తన రహస్యాన్ని ఎలా కాపాడుకుంటాడో మీరు సాధకులు అనేది అంత కాపాడుకోవాలి. అసలు మీరు వేషధారణలోనే సాధకులు అని చెప్పుకుంటున్నారాయె! ఎక్కడ మన భారతీయ ఆధ్యాత్మికత దెబ్బతిందో చెప్తున్నాను. 33 కోట్ల దేవతలు భారతదేశంలో నివసిస్తున్నారు అంటే ఆనాటి కాలంలో ఆ జనాభా అంత. అంటే అందులో ఉన్నటువంటి ప్రతి భారతదేశియుడు కూడ సాధకుడే. వాడు ఏం చేస్తున్నాడు, వాడు పిలక పెట్టుకున్నాడా, పసుపు రంగు బట్టలు వేసుకున్నాడా, ఎర్ర రంగు బట్టలు వేసుకున్నాడా అని మీరేం అడగక్కర్లే. (అందరూ వాళ్ళ వాళ్ళ బాధ్యతల్ని నెరవెరుస్తూనే సాధకులుగా ఉండేవారు.)

ఆ బాధ్యత మీకు ఎవరిచ్చాడు, ప్రొడ్యూసర్ ఇచ్చారు. ఆ భగవంతుడు ఇచ్చిన బాధ్యతేగ! మన ఇష్టానుసారం వచ్చుంటే అసలు మనమెవరం ఇక్కడ కొచ్చుండే వాళ్ళం గాదు. నేను మాత్రం ఖచ్చితంగా ఏ బిర్లాకో ఎవడికో మునిమనవడుగ పుట్టుండే వాడ్ని. మళ్ళా మనవడు అలా పుడితే కొన్ని బాధ్యతలు నెత్తిమీద పడతాయి. నా చేతిలో గూడ ఏం లేదు. ఎందుకు చెప్పాను, బాధ్యతలు మనము నెత్తిన వేసుకున్నవి కాదు. మనము నెత్తిన వేసుకున్నవి కాదు కనక ఆ ఒకే ఒక చేతనత్వము, దాని మీరు భగవంతుడు అనండి, గురువు అనండి, దేవత అనండి,కాళికా మాత అనండి, క్రైస్ట్ అనండి, మహమ్మద్ అనండి, మీరు ఏదైనా పేరుతో పిల్చుకోండి. నాకు ఏ భగవంతుడి పేరు అక్కర్లేదు, ప్రకృతి అనుకుంటాను అనుకున్నా అది ఒకటే ఉంది, ఒకే శక్తి ఉంది. ఈ జగత్తునంతా నడిపిస్తోన్నటువంటి శక్తి ఒకటే ఉంది. ఆ శక్తి మీకు ఆ బాధ్యతలు యిచ్చింది

కనక ఆ బాధ్యతను చాలా ఆనందంగ స్వీకరించండి.

సినిమాల్లో ఓ విలన్‌రోల్ ఇస్తే మీరు తీసుకుంటారా, తీసుకోరా? ఎంత ఆనందంగా తీసుకుంటామో! విలన్‌రోల్ అని మానేస్తామా ఏంటి? మరి బయట మీకు దేవుడు విలన్‌రోల్ ఇచ్చాడే అనుకోండి, మీ రోల్ అది. ఇన్విజిలేటర్‌గా ఉన్నాను, ఏం చేస్తా. విలన్ రోలేగా! నేనే వాళ్ళకి పాఠాలు చెప్పాను. నాయనా ఈ పరీక్షలో ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చను, ఇది వస్తుందేమో చదువుకోండి అని నేనేగా చెప్పాను. పరీక్షలో ఆ ప్రశ్న వచ్చింది. నేనే ఇన్విజిలేటర్‌గా ఉన్నాను. మరి నేను చెప్పాలా, వద్దా వాడికి? కూడదు కదా! మరి మా ప్రిన్స్‌పాల్ చెప్పుమంటే? చెప్తాను. అంచేత, నేను చెప్పాలా, చెప్పకూడదా అన్న బాధ్యత ప్రిన్స్‌పాల్‌ది, నాది కాదు. ఆ దేశ, కాల పరిస్థితుల్ని అర్థం చేసుకోండి. లేకపోతే మునిగిపోతారు, ముక్క ముక్కలై పోతారు. అర్థమైందా పాయింటు. ధర్మరాజుకి కృష్ణుడు చెప్పింది కూడ అదే. శిఖండి ద్వారా చెప్పింది కూడ అదే. లేకపోతే మీరు సాధన ఏం చేస్తారు? ఇంక ఫినిష్, అక్కడే ఆగిపోతావు నువ్వు. నిన్ను ఉద్యోగం సమానంగా చెయ్యనివ్వడు, నిన్ను చుట్టు ప్రక్కలకు రానివ్వడు. నీకు తిండి ఉండదు. సమాజంలో గుర్తింపు ఉండదు. ఏమీ ఉండదు. కాని ప్రిన్స్‌పాల్ నీకు సహకరించాడనుకో అప్పుడు? స్టూడెంట్‌కి భయపడి మాత్రం కాపీ కొట్టనివ్వం. బాధ్యత ఎలా నిర్వర్తించుకోవాలనే తేడా అర్థమైందా? ఆ తేడాని మీ నిత్యజీవితంలో ఉపయోగించుకోండి. అవగాహన వచ్చింది కదా! ఇలాగే రకరకాలుగా మనం చర్చించుకుందాం. ఎంచేతంటే అది ఎప్పుడూ కన్‌ఫ్యూజనే.

మాష్టారు, నాకిక్కడికి రావాలనుంటుంది, అదే టైమ్‌లో నాకు పనిపడింది. ఆ పని ఎంత ఇంపార్టెంటు అనే గీత గీసుకోండి. చిన్న అబద్ధం చెప్పి ఆ పని తప్పించుకోవచ్చు అనుకుంటే తప్పించేసుకోండి. నో ప్రోబ్లమ్! హాయిగా తప్పించుకుని వచ్చేయండి. కాని నిజంగా ఆ బాధ్యత మీది, ఏదో మంచం మీదున్నటువంటి ఒక ముసలావిడకో ఎవరికో తిండిపెట్టాలి అంటే, దాన్ని వదిలేసి మీరు ఇక్కడకు వస్తే అది తప్పుగా మరి. **అంచేత ఏది పాటించవలసినటు వంటి బాధ్యత,** ఏది అంతగా పాటించ కూడనటువంటి బాధ్యత మీ[రు] నిర్ణయించుకో గలుగుతున్నారు అనేదే ఈనాడు మీ[కు] నేను మొట్టమొదట యిచ్చినటువంటి ధూర్వానులుంగ[...] సందేశం. యూ ఆర్ ఓ.కె. నాట్ ఓన్లీ ఓ.కె. యూ [...] రన్నింగ. (మీరు అర్హులే. అర్హులే మాత్రమే కా[దు] ముందంజలో ఉన్నారు.) కొంచెం ఇప్పుడే బిగదీసుకో[...] ఎందుకంటే తెలుసా, యోగసాధనలో ఒక తీవ్ర మైనటువం[టి] అడ్డంకి ఏంటీ'అంటే మొదట ఉన్నటువంటి తీవ్రత తర[వాత] ఉండదు. మంత్రజపం మొదలెడతాం, గాయత్రీ మంత్రజప[ం] మిగతా వాళ్ళ అనుభూతి నాకు తెలీదు కాని. మొదట [...] రోజులో, నెల రోజులో ఆహా! ఎంత అద్భుతమైనటువం[టి] మంత్రాన్ని జపం చేస్తున్నాను నేను, ఎంత



## మౌనమే ఆధారం

పరబ్రహ్మ చేతనత్వము మనలో ఆవిష్కరింపబడాలి అంటే, గురుస్థాయికి మనము ఎదగాలి అంటే, మనలో సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వ సమర్థత రావాలంటే కేవలము మౌనమే ఆధారము. అందుకే వేదాలు మౌనాన్నే పరబ్రహ్మతత్వముగా చెప్పాయి.

అద్భుతమైన వంటి గురువు నాకు ఈ మంత్ర[ం] ఇచ్చాడు, ఒకానొకప్పుడు విశ్వామిత్రుడు, వశిష్ఠ[...] లాంటి మహనీయులు జపం చేసినటువంటి మంత్రాన్ని ఈనా[డు] నేను ఉచ్చరించగలుగు తున్నాను కదా అనుకునేవా[డిని] ఇప్పుడో,వీళ్ళెవరూ గుర్తు రావటంలే నాకు. గాయత్రీమంత్ర[ం] చేస్తూ ఉంటే ఈ మహనీయులెవరూ గుర్తురావటం లే[దు] ఏమయింది, క్వాలిటీపోయింది. ఆ క్వాలిటీని పోగొట్టుకోక[...] నాకూ పోయింది అది. అది చాలా సహజం. దేనికి మీ[రు] అలవాటు పడతారో దాని క్వాలిటీపోతుంది. అందుకని [...] చేస్తూ ఉంటాం, ప్రతి నెలకి, 15 రోజులకి సాధన[...] మార్చేది. సాధనలో ఏం లేదు. విధానం ఏంటి, మౌన[...] ఉన్నటువంటి ఆ సర్వాంతర్యామిని పట్టుకోవడమే [...] కాని సాధన ఎందుకు మారుస్తాం అంటే అందుకు మారుస్[తాం] మళ్ళా క్రొత్తగా ఉండి ఓ క్రొత్త ఉత్సాహం వస్తుంది.



వంకాయకూర గురించి నేను ఎప్పుడూ చెప్తూ ఉంటాను [...] సైకాలజిస్ట్ దగ్గరికి వెళ్ళి ఒకావిడ "మా ఆయన అస్సలు [...]దగిన వాడు కాదు సార్" అంది. ఎందుకు అంటే మొదట [...] వంకాయకూర పెట్టాను. చాలా బావుంది అన్నాడు. [...]డవరోజు వంకాయకూర పెట్టాను, తిన్నాడు. మూడవరోజు [...]ను, మొహం మాడ్చాడు. నాలుగవరోజు పెడితే అస్తమాను [...] కూరా అని విసిరి కొట్టాడు. ఒకసారి బావున్నది రెండవసారి [...]ండక పోవటం ఏంటి సార్, నా భర్తను నేను నమ్మలేను [...]ది.

[...] మన మనస్సు కూడ అనే గాయత్రీ మంత్రమా అంటుంది. [...]స్సు! దాన్ని మనం ఏం చేయలేం. దాని స్వభావాన్ని [...]o చేసుకుని మన సాధనా విధానాన్ని మనం మార్చుకుంటూ [...]టాం. కాని మీరేం చెయ్యాలి అంటే ఆ సాధనా విధానాలలో [...]టువంటి ఏకత్వాన్ని గుర్తించండి.

ఇంక సాధనలు మారతాయి. మీలో చాలామంది ఫర్స్ట్ [...]డ్ వచ్చారు. మీలో కొంతమందికి అప్పుడే తొమ్మిది [...]లు దాటిపోయి ఉంటాయి. లేకపోతే దగ్గర పడి ఉంటారు. [...]తే వాళ్ళు కదలరు. వాళ్ళ స్కేల్ కరక్ట్. మన స్కేల్ [...]. అంటే అర్థం ఏంటి, ఇంక రకరకాల సాధనలు నేను [...] ఇంక ఇండివిడ్యువల్‌గా చెప్పాల్సి వస్తుంది. మీ అభి[...]ని బట్టి, భౌతిక పరిస్థితిని బట్టి సాధనలు మారతాయి. [...]లో ఆక్కడ ఎక్కువ, తక్కువ అనేం కాదు. ఒకే కాలేజీలో [...] చదవటానికి వెళ్తారు. సైన్సు చదవటానికి వెళ్తారు. [...]కి డిగ్రీలు ఇస్తాయి. గ్రాడ్యుయేట్‌లు ఫలానా పోస్టుకి దరఖాస్తు [...]కోవటానికి అర్హత ఉంది అంటే ఇటు బి.కాం. వాడు [...]కోవచ్చు, అటు బి.యస్‌సి. వాడు పెట్టుకోవచ్చు, [...].వాడు పెట్టుకోవచ్చు. అంచేత ఖచ్చితంగా అతి త్వరలో [...]లు మారొచ్చు. **మీకు శుభవార్త అని** ఇందాక చెప్పాను [...] కాని ఆ మార్పులు వ్యక్తిగతంగానే ఉంటాయి. చాలా [...]గతంగా ఉంటాయి. ఖచ్చితంగా గోపనీయత మీద, [...]నీయత అనే శబ్దం మీకు అర్థం అవుతోంది గదా! [...] రహస్యంగా మీరు వాటిని చేయగలిగితే అంతగా [...]ఫలితాన్నిస్తాయి. ఎంచేతంటే అవి నా ద్వారా మీకు [...] బడవు. ఋషుల ద్వారానే ఇవ్వబడతాయి. అది [...] ద్వారా మీకు వస్తోందో ఆ తేడా మీకు తెలుస్తుంది. [...] కొంచెం అనుభవం ఉంటే ఆ ఋషుల్ని గూడ [...]చవచ్చు. దానికి నా బాధ్యతగా ముందునేను అది మీకు అందజేసేముందు ఏడుగురు ఋషులు గురించి గూడా చాలా స్పష్టంగా అవగాహన ఇస్తాను.

క్లాస్ జరుగుతోన్నప్పుడు మీకు లీవ్‌లెటర్ ఇచ్చి పంపిస్తే క్లాసులో మా హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఉంటారు, లేకపోతే జె.బీ. శాస్త్రిగారు ఉంటారు, సాంబశివరావు ఉంటాడు అని చెప్పాననుకోండి, "ఇదిగో ఇలా ఉంటే ఆయన హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, కాస్త జాగ్రత్త! ఇదిగో ఇలా ఉంటే ఆయన జె.బీ. శాస్త్రిగారు.మీరు ఫ్రీగా అసలు కారణం ఏమీ లేదు, ఉత్తినే శెలవు పెట్టాడు అని చెప్పెయ్యొచ్చు. ఇంకోడు ఎవడో ఉన్నాడనుకోండి,అసలు ఏమీ మాట్లాడకండి,మౌనంగా ఇచ్చేయండి" అని మీకు గుర్తింపులు గూడా చెప్తాను. మీరెప్పుడు ఆ ముగ్గుర్ని చూళ్ళేదు గదా, మరెలా గుర్తుపడతారు? అదే విధంగా ఈ ఏడుగురు ఋషుల్ని గూడా గుర్తుపట్టటానికి వీలుగా వాళ్ళ గురించి మీకు అవగాహన యివ్వటానికి నేను ప్రయత్నం చేస్తాను. ఆ ప్రయత్నం మొదలెట్టగానే మీలో చాలా మంది మీ సాధనలో తీవ్రత తెచ్చుకోవాలి. తీవ్రత, అది అర్థం చేసుకోండి. తీవ్రతకి గంటలు గంటలు గాయత్రీ జపం చేశానా, ఎంత అద్భుతంగా మౌనం పాటించగలిగాను? కాని చూసుకోండి,ఆ టైమ్ వస్తుంది. మీకు ముందే ఎందుకు చెప్పేస్తున్నానంటే ఆ తరవాత చెప్పటానికి ఫ్రీ టైము ఉండలేని స్థితిలో అప్పుడు నేను ఉండవచ్చు, చెప్పేసి వెళ్ళిపోవచ్చు. రకరకాల మంది ఇక్కడ కొచ్చి మీకు చెప్పవచ్చు. ఎవరొస్తారో, ఎప్పుడొస్తారో, ఏం వస్తారో మీకు తెలీదు. ఎవడొచ్చాడో వాళ్ళని మీరు గుర్తించగలగాలి. వాడు సఫారి డ్రస్సు వేసుకు రావచ్చు, పిచ్చి వేషం వేసుకురావచ్చు. కాని ఖచ్చితంగా ఆ ఏడుగురు ఋషుల్లో ఎవడో ఒకడై ఉంటాడు. కాని అతను ఇక్కడే ఉంటాడా? వాళ్ళు సర్వత్రా వ్యాపించి ఉంటారు. అది అర్థం చేసుకోండి.

ఓ అద్భుతమైనటు వంటి ప్రయోగం ఇక్కడ జరుగుతోంది. ఆ అద్భుతమైనటువంటి ప్రయోగంలో మీకు తెలియకుండా మీరు భాగస్వాములవుతున్నారు. కాని అర్హత ఉండి మాత్రమే అని మాత్రం అర్థం చేసుకోండి. చాలా మంది రావచ్చుగా, ఇక్కడేం మనం తలుపు వేశామా? ఎవర్నైనా రావద్దు అన్నామా? ఎందుకు కొంత మందే వచ్చారు? వాళ్ళ వాళ్ళ అదృష్టాలు! అంచేత రానివాళ్ళ గురించి వాళ్ళు దురదృష్ట వంతులా అని మీరు చింతించకండి, క్రింద పడతారు. మీ అదృష్టాన్ని గుర్తుంచుకోండి అంతే. వాళ్ళ

దురదృష్టం గురించి వాళ్ళని ఆలోచించుకోనివ్వండి. దురదృష్టమో, అదృష్టమో ఎవడు చెప్పగలడు.అది వాళ్ళ జీవితోద్దేశ్యం మీద ఆధారపడి ఉంటుంది. ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టైమ్‌కి అందుకోలేకపోతే దురదృష్టం ఎవడి కవుతుంది? ఇంజనీర్ అవ్వాలి అనుకుని ప్రిపేర్ అయిన వాడికి. అసలు ఇంజనీర్ అవ్వాలి అనుకోకుండా ఏ కామర్స్ చదువు తున్నాడు అనుకోండి, 'ఏంటిట,డేట్ వెళ్ళిపోతే ఏంటిట, ఎనౌన్స్ కాకపోతే ఏంటిట, పేపర్ లీక్ అవుతే ఏంటిట, లీక్ కాకపోతే ఏంటిట?' అంచేత ఆ మానసికస్థితి చాలా జాగ్రత్తగా ఉంచుకోండి, పవిత్రంగా ఉంచుకోండి. ఇతరుల గురించి, కుటుంబ సభ్యులయినా కూడా నో కమెంట్స్.

"వాళ్ళు కూడ మంచి మార్గంలోకి రావాలి అని నేను కోరుకుంటున్నాను." నీకు తెలుసా ఏది మంచి మార్గమో, తెలుస్తే ఇలా ఉంటామా? ఇదే మంచి మార్గం అని తెలుస్తే ఏం చేసి ఉండేవాళ్ళం? ఈ అవధూత లందరూ ఏం చేశారు? ఏం చేశారు వాళ్ళు? ఠప్ అని అన్నీ వదిలేసి ఆ క్షణం నుంచి మారిపోయారు. మరి మనం మారగలుగుతున్నామా? మారొద్దు. నేను మళ్ళీ మళ్ళీ వార్నింగ్ ఇస్తున్నాను. ఈ సాధనలు జరుగుతోన్న కాలంలో అలా మారాలి అనిపించొచ్చు మీకు మారవద్దు. మారాలి అని అనిపిస్తే. అలాంటప్పుడు ఖచ్చితంగా నా దగ్గరకి ఎక్కడున్నా పరిగెట్టుకుని వచ్చేయండి.

ఇంటిని వదిలే ప్రసక్తేలేదు. బాధ్యతల్ని వదిలే ప్రసక్తే లేదు. ఎక్కడున్న వాళ్ళం అక్కడే ఆ ఋషులకి అలంబనగా ఈ 2000 వరకు ప్రకృతిలో మనం నిలబడి ఉంటాం. ఇంకో చోటుకి వెళ్తే వాళ్ళకెందుకు మనం? మనం గూడ అడవిలోకి పోయాం అనుకోండి, అడవులు వదలి వాళ్ళు ఇక్కడకు వస్తుంటే నేను అడవికి పోతాను అంటే ఇంక మీకు సాధన ఏం అర్థమైంది? ఇవాళ చెప్తోన్న భావాలు

### మౌనము ఒక ప్రక్రియస్థితి

మౌనం పాటించమంటే మాట్లాడకుండా ఉండటం మాత్రమే కాదు. వెనకాల కూర్చున్న వాళ్ళతో మాట్లాడుతూ స్కూటర్ నడుపుతూ ఉన్నప్పుడు సడన్‌గా ఏదైనా అడ్డువస్తే బ్రేక్ వేసేటప్పుడు ఏ మానసిక స్థితిలో ఉంటామో అలాంటి మౌనం పాటించాలి. అటువంటి డైనమిక్ మౌనం కావాలి.

అర్థం చేసుకోండి. టేప్‌ని మళ్ళీ మళ్ళీ వినండి. ముఖ్యమైనటువంటి విషయాలు, ముఖ్యంగా ఏడుగురు ఋషులు ఏ ఏ పొలిటీషియన్స్ మీద, వ్యాపారవేత్త మీద, ఏ ఏ యాక్టరు మీద, సినిమా ఆర్టి మీద, ఏ ఏ మున్సిపల్ కౌన్సిలర్ మీద, ఏ కూలీ ఏ రిక్షా తొక్కేవాడి మీద వాళ్ళ ప్రభావాన్ని చూపిస్తు మీరు గుర్తించగలగాలి. ఎంచేత? సూర్యుడు ఒక్కడే అతని కిరణాలు ఎన్ని కోట్ల మంది మనుష్యుల పడుతున్నాయి, మనుష్యుల మీద. ఇంకా చెట్లు చే జంతువులు వాటిని మర్చిపోండి మీరు. సూర్యుడు ఒక్కడే అలాగే ఆ ఒకే ఋషి అందరి మీద తన వెలు ప్రసరింపజేస్తూ ఉండి ఉండవచ్చు. మీ వెలుతురుని గుర్తించగలగాలి. ఖచ్చి మీరు గుర్తించగలుగుతారు. తగినటువంటి బ్యాక్‌గ్రౌండ్ త చేయటానికే నేను ఈ మూడు రో సెలవు పెట్టి కూర్చున్నాను. కా **మౌనంలో ఇంకాస్త తీవ్రత కా** ఓ.కె. అసలు ఈ తీవ్రత లేకపో శుభవార్త చెప్పే స్థితే ఉండేది గదా! కాని ఇంక అది సరిపోదు చాలా మంది రకాలైనటువంటి డౌట్స్ వ్యక్తప ఉంటారు. కొందరు పరీ వ్రాయాలి. కొందరు పెళ్ళి కావలసిన వాళ్ళుంటారు. కొ ఇప్పుడే పెళ్ళయిన వాళ్ళుం వాళ్ళు మరి ఈ కాలంలో పి పుట్టవచ్చా, పుట్టకూడదా మాస్టె దీనికి ఏం జవాబు చెప్తారు మీ దానికీ దీనికీ సంబంధం లేదని ముందేచె నేను. అది అదే, ఇది ఇదే. మీరు ఏమి చేసినా దీని కి సంబంధమే లేదు. మీ మానసికస్థితి ఎలా ఉంది అ ఇంపార్టెంట్ తప్ప మీరు పెళ్ళి చేసుకున్నారా లేదా, పి కంటున్నారా లేదా, డబ్బు తెచ్చుకుంటున్నారా లేదా, సి తింటున్నారా, చేదు తింటున్నారా, కామన్‌సె ఉపయోగించుకోండి అంతే అక్కడ. ఏ డెసిషన్ తీసుకో



అన్న దాంట్లో ఫుల్ కామన్‌సెన్సు తప్ప, మీరు భౌతికజగత్తులో ఏమి చేసినా పర్వాలేదు. ముసలితాతని శిఖండిని అడ్డుపెట్టుకుని బాణాలతో కూల్చి వేయడం ఏం న్యాయం? చేశాడుగా! కామన్‌సెన్స్. **ఆ ఋషులు మనకి ఏ విధమైనటువంటి గైడెన్స్ ఇస్తున్నారో** దాన్ని గమనించాలి, అందుకని చెప్తున్నాను. ఎవరు మీకు ఆ గైడెన్స్ ఇస్తున్నారో దాన్ని గుర్తించగలగాలి. నేను యివ్వాలి అని రూలేం లేదు. నా ద్వారా కూడా చాలా ఎక్కువ రావచ్చు ఎంచేతంటే అలవాటు పడ్డ ప్రాణులం కనక. అంత కంటే ఇంక ఏం లేదు. నేనే చేస్తే మీకు ఇంకా సులభంగా అర్థమవుతుంది. నా కంటే బాగా చెప్పినా ఇంకోళ్ళు చెప్తే మీకు అంత సులభంగా అర్థం కాకపోవచ్చు. కాని ఇంక తప్పదు. ఈ సీటుని నేను ఖాళీ చెయ్యాల్సిందే. మహానుభావులు, విజిటింగ్ ప్రొఫెసర్, విజిటింగ్ వేషధారా? అందుకని ఇక్కడున్నప్పుడు గురువుల చరిత్ర మళ్ళీ మళ్ళీ చదవండి. ఇక్కడున్నప్పుడు. ఎందుకంటే ఇక్కడున్నప్పుడు మీకు వచ్చిన అవగాహన ఖచ్చితంగా

### ఋషుల్ని గుర్తించడమెలా?

సప్తఋషులు భూమిపై అవతరించారు. అందులో ఏటు వంటి అనుమానమూ లేదు. కాని ఆ ఋషుల్ని మనం ఎలా ధర్శించగలరే? ఎలా గుర్తించగలం?

బయో కెమిస్ట్రీలో నోబుల్ ప్రైజ్ వచ్చిన వాట్సన్ అనే శాస్త్రవేత్త క్రిందటి సంవత్సరం హైదరాబాద్ వచ్చారు. ఆయన హైదరాబాద్ వస్తున్నట్లు ఎవరికి తెలుస్తుంది? ఆయన్ని కలవటానికి ఎవరు ప్రయత్నిస్తారు? బయో కెమిస్ట్రీ రంగంలో ఉండి, ఆయన్ని కలవటానికి తగిన బయో కెమిస్ట్రీ పరిజ్ఞానం ఉన్నవాళ్ళు ఆయన్ని కలుసుకుంటారు.

ఋషులయొక్క ఆవేదన ఏమిటంటే 'ప్రపంచమంతా ఒకే కుటుంబం' అనే పరిస్థితుల్ని తీసుకురావటం, ఈ భావన ఉన్నవాళ్ళు మాత్రమే ఋషుల్ని, ఋషుల కార్యకలాపాలను దర్శించగలరు.

ఎక్కడారాదు. ఇక్కడ అంటే నా ఉద్దేశ్యం ఆశ్రమాలలో, మన ఆశ్రమాలలోనే. ఎంచేతంటే అక్కడ మాత్రమే ప్రశస్తతము వాళ్ళు తమ శక్తిపుంజాలను ప్రసరింపజేస్తున్నారు. ఎక్కడో అక్కడ మొదలెట్టాలి గదా! బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ నైరుతి నుంచి మొదలెడతాం. ఎప్పుడో విశ్వం అంతా వ్యాపిస్తుంది. అందులో డౌటేం లేదు. ఎక్కడో మనం బీజాలు వేసుకున్నాం. స్టార్టింగ్ పాయింట్స్ వేశాం. అక్కడ ఆ శక్తి ప్రసరిస్తుంది. అంచేత ఆశ్రమాలలో ఈ నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి శిబిరాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో, ఆశ్రమాలలో జరగటం లేదు మాష్టారు! అనుగ్రహ పీఠాలలో జరుగుతూ ఉంటే ఓ.కే. ఇళ్ళల్లో జరిగితే ఇలాంటి వాతావరణం నిర్మించుకోగలగాలి. అభ్యంతరం ఏం లేదు. అంటే కుటీరాలు వేయమని నేను చెప్పటం లేదు. నేను ముందే చెప్పా, భౌతికజగత్తులో మీరు ఏం చేసినా నాకు అభ్యంతరం లేదు. పార్కు ఉంది, ఆ పార్కులో మీరు ఒక స్థలాన్ని, కూర్చోవటానికి

దురదృష్టం గురించి వాళ్ళని ఆలోచించుకోనివ్వండి. దురదృష్టమో, అదృష్టమో ఎవడు చెప్పగలడు.అది వాళ్ళ జీవితోద్దేశ్యం మీద ఆధారపడి ఉంటుంది. ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ర్రైమ్‌కి అందుకోలేకపోతే దురదృష్టం ఎవడి కవుతుంది? ఇంజనీర్ అవ్వాలి అనుకుని ప్రిపేర్ అయిన వాడికి. అసలు ఇంజనీర్ అవ్వాలి అనుకోకుండా ఏ కామర్స్ చదువు తున్నాడు అనుకోండి, 'ఏంటిట,డేట్ వెళ్ళిపోతే ఏంటిట, ఎనౌన్స్ కాకపోతే ఏంటిట, పేపర్ లీక్ అవుతే ఏంటిట, లీక్ కాకపోతే ఏంటిట?' అంచేత ఆ మానసికస్థితి చాలా జాగ్రత్తగా ఉంచుకోండి, పవిత్రంగా ఉంచుకోండి. ఇతరుల గురించి, కుటుంబ సభ్యులయినా కూడా నో కమెంట్స్.

"వాళ్ళు కూడ మంచి మార్గంలోకి రావాలి అని నేను కోరుకుంటున్నాను." నీకు తెలుసా ఏది మంచి మార్గమో, తెలుస్తే ఇలా ఉంటామా? ఇదే మంచి మార్గం అని తెలుస్తే ఏం చేసి ఉండేవాళ్ళం? ఈ అవధూత లందరూ ఏం చేశారు? ఏం చేశారు వాళ్ళు? ఠప్ అని అన్నీ వదిలేసి ఆ క్షణం నుంచి మారిపోయారు. మరి మనం మారగలుగుతున్నామా? మారొద్దు. నేను మళ్ళీ మళ్ళీ వార్నింగ్ ఇస్తున్నాను. ఈ సాధనలు జరుగుతోన్న కాలంలో అలా మారాలి అనిపించొచ్చు మీకు మారవద్దు. మారాలి అని అనిపిస్తే, అలాంటప్పుడు ఖచ్చితంగా నా దగ్గరకి ఎక్కడున్నా పరిగెట్టుకుని వచ్చేయండి.

ఇంటిని వదిలే ప్రసక్తేలేదు, బాధ్యతల్ని వదిలే ప్రసక్తే లేదు. ఎక్కడున్న వాళ్ళం అక్కడే ఆ ఋషులకి అలంబనగా ఈ 2000 వరకు ప్రకృతిలో మనం నిలబడి ఉంటాం. ఇంకో చోటుకి వెళ్తే వాళ్ళెందుకు మనం? మనం గూడ అడవిలోకి పోయాం అనుకోండి, అడవులు వదలి వాళ్ళు ఇక్కడకు వస్తుంటే నేను అడవికి పోతాను అంటే ఇంక మీకు సాధన ఏం అర్థమైంది? ఇవాళ చెప్తోన్న భావాలు

### మౌనము ఒక ప్రక్రియస్థితి

మౌనం పాటించమంటే మాట్లాడకుండా ఉండటం మాత్రమే కాదు. వెనకాల కూర్చున్న వాళ్ళతో మాట్లాడుతూ స్కూటర్ నడుపుతూ ఉన్నప్పుడు సడన్‌గా ఏదైనా అడ్డువస్తే బ్రేక్ వేసేటప్పుడు ఏ మానసిక స్థితిలో ఉంటామో అలాంటి మౌనం పాటించాలి. అటువంటి డైనమిక్ మౌనం కావాలి.

అర్థం చేసుకోండి. దేవని మళ్ళీ మళ్ళీ వినండి. ముఖ్యమైనటువంటి విషయాలు, ముఖ్యం... ఏడుగురు ఋషులు ఏ ఏ పొలిటీషియన్స్ మీ... వ్యాపారవేత్త మీద, ఏ ఏ యాక్టరు మీద, సినిమా ఆ... మీద, ఏ ఏ మున్సిపల్ కౌన్సిలర్ మీద, ఏ కూలీ... ఏ రిక్షా తొక్కేవాడి మీద వాళ్ళ ప్రభావాన్ని చూపిస్తు... మీరు గుర్తించగలగాలి. ఎంచేత? సూర్యుడు ఒక్కడే... అతని కిరణాలు ఎన్ని కోట్ల మంది మనుష్యుల... పడుతున్నాయి, మనుష్యుల మీద. ఇంకా చెట్లు చే... జంతువులు వాటిని మర్చిపోండి మీరు. సూర్యుడు ఒక్కడే... అలాగే ఆ ఒకే ఋషి అందరి మీద తన వెలు... ప్రసరింపజేస్తూ ఉండి ఉండవచ్చు. మీ... వెలుతురుని గుర్తించగలగాలి. ఖచ్చి... మీరు గుర్తించగలుగుతారు. ... తగినటువంటి బ్యాక్‌గ్రౌండ్ త... చేయటానికే నేను ఈ మూడు రో... సెలవు పెట్టి కూర్చున్నాను. కా... మౌనంలో ఇంకాస్త తీవ్రత కా... ఓ.కె. అసలు ఈ తీవ్రత లేకపో... శుభవార్త చెప్పే స్థితే ఉండేది... గదా! కాని ఇంక అది సరిపోద... చాలా మంది ... రకాలైనటువంటి డౌట్స్ వ్యక్తప... ఉంటారు. కొందరు వ... వ్రాయాలి, కొందరు పెళ్... కావలసిన వాళ్ళుంటారు. కొ... ఇప్పుడే పెళ్ళయిన వాళ్ళుం... వాళ్ళు మరి ఈ కాలంలో పి... పుట్టవచ్చా, పుట్టకూడదా మా... దీనికి ఏం జవాబు చెప్తారు ... దానికీ దీనికీ సంబంధం లేదని ముందే చె... నేను. అది అదే, ఇది ఇదే. మీరు ఏమి చేసినా దీని ... సంబంధమే లేదు. మీ మానసికస్థితి ఎలా ఉంది ... ఇంపార్టెంట్ తప్ప మీరు పెళ్ళి చేసుకున్నారా లేదా, ... కంటున్నారా లేదా, డబ్బు తెచ్చుకుంటున్నారా లేదా, ... తింటున్నారా, చేదు తింటున్నారా, కామన్‌సె... ఉపయోగించుకోండి అంతే అక్కడ. ఏ డెసిషన్ తీసు...



అన్న దాంట్లో ఫుల్ కామన్‌సెన్సు తప్ప, మీరు భౌతికజగత్తులో ఏమి చేసినా పర్వాలేదు. ముసలితాతని శిఖండిని అడ్డుపెట్టుకుని బాణాలతో కూల్చి వేయడం ఏం న్యాయం? చేశాడుగా! కామన్‌సెన్స్. ఆ ఋషులు మనకి ఏ విధమైనటువంటి గైడెన్స్ ఇస్తున్నారో దాన్ని గమనించాలి, అందుకని చెప్తున్నాను. ఎవరు మీకు ఆ గైడెన్స్ ఇస్తున్నారో దాన్ని గుర్తించగలగాలి. నేను యివ్వాలి అని రూలేం లేదు. నా

### ఋషుల్ని గుర్తించడమెలా?

సప్తఋషులు భూమిపై అవతరించారు. అందులో ఏటు వంటి అనుమానమూ లేదు. కాని ఆ ఋషుల్ని మనం ఎలా దర్శించగలరు? ఎలా గుర్తించగలం?

బయో కెమిస్ట్రీలో నోబుల్‌ప్రైజ్ వచ్చిన ... శాస్త్రవేత్త క్రిందటి సంవత్సరం హైదరాబాద్ వచ్చాడు. ఆయన హైదరాబాద్ వస్తున్నట్లు ఎవరికి తెలుస్తుంది? ఆయన్ని కలవటానికి ఎవరు ప్రయత్నిస్తారు? బయో కెమిస్ట్రీ రంగంలో ఉండి, ఆయన్ని కలవటానికి తగిన బయో కెమిస్ట్రీ పరిజ్ఞానం ఉన్నవాళ్ళు ఆయన్ని కలుసుకుంటారు.

ఋషులయొక్క ఆవేదన ఏమిటంటే ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే పరిస్థితుల్ని తీసుకురావటం, ఈ భావన ఉన్నవాళ్ళు మాత్రమే ఋషుల్ని, ఋషుల కార్యకలాపాలను దర్శించగలరు.

ద్వారా కూడా చాలా ఎక్కువ రావచ్చు ఎంచేతంటే అలవాటు పడ్డ ప్రాణులం కనక. అంత కంటే ఇంక ఏం లేదు. నేనే చేస్తే మీకు ఇంకా సులభంగా అర్థమవుతుంది. నా కంటే బాగా చెప్పినా ఇంకోళ్ళు చెప్తే మీకు అంత సులభంగా అర్థం కాకపోవచ్చు. కాని ఇంక తప్పదు. ఈ సీటుని నేను ఖాళీ చెయ్యాల్సిందే. మహానుభావులు, విజిటింగ్ ప్రొఫెసరా, విజిటింగ్ వేషదారా? అందుకని ఇక్కడున్నప్పుడు గురువుల చరిత్ర మళ్ళీ మళ్ళీ చదవండి. ఇక్కడున్నప్పుడు. ఎందుకంటే ఇక్కడున్నప్పుడు మీకు వచ్చిన అవగాహన ఖచ్చితంగా

ఎక్కడారాదు. ఇక్కడ అంటే నా ఉద్దేశ్యం ఆశ్రమాలలో, మన ఆశ్రమాలలోనే. ఎంచేతంటే అక్కడ మాత్రమే ప్రస్తుతము వాళ్ళు తమ శక్తిపుంజాలను ప్రసరింపజేస్తున్నారు. ఎక్కడో అక్కడ మొదలెట్టాలి గదా! బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ నైరుతి నుంచి మొదలెడతాం. ఎప్పుడో విశ్వం అంతా వ్యాపిస్తుంది. అందులో డౌటేం లేదు. ఎక్కడో మనం బీజాలు వేసుకున్నాం. స్టార్టింగ్ పాయింట్స్

వేశాం. అక్కడ ఆ శక్తి ప్రసరిస్తుంది. అంచేత ఆశ్రమాలలో ఈ నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి శిబిరాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో, ఆశ్రమాలలో జరగటం లేదు మాస్టారు! అనుగ్రహ పీఠాలలో జరుగుతూ ఉంటే ఓ.కే. ఇళ్ళల్లో జరిగితే ఇలాంటి వాతావరణం నిర్మించుకోగలగాలి. అభ్యంతరం ఏం లేదు. అంటే కుటీరాలు వేయమని నేను చెప్పటం లేదు. నేను ముందే చెప్పా, భౌతికజగత్తులో మీరు ఏం చేసినా నాకు అభ్యంతరం లేదు. పార్కు ఉంది, ఆ పార్కులో మీరు ఒక స్థలాన్ని, కూర్చోవటానికి

## మహాత్ముల మౌనం

మౌనంగా ఉండేవారు కనుక మునులు అనేవారు. హిమాలయాలలో ముగ్గురు మహాత్ములు ధ్యానంలో కూర్చున్నారు. అందులో ఒకాయన కళ్ళు తెరచి చూస్తే ప్రకృతి ఎంతో రమణీయంగా కన్పించింది. ఆయన "ఆహా! ప్రకృతి ఎంత అందంగా ఉంది!" అన్నారు. ఇది జరిగిన 500 సంవత్సరాలకు రెండవ మహాత్ముడు కళ్ళు తెరచి "అవును, ఎంత అందంగా ఉందో!" అన్నారు. ఇంకొక 500 సంవత్సరాలు గడిచిన తర్వాత మూడవ మహాత్ముడు కళ్ళు తెరచి అయితే "ఏమిటిట?" అన్నారు.

నరిపోయేది కేటాయించుకున్నా నాకు అభ్యంతరం లే, ఋషులకీ అభ్యంతరం లేదు. వాళ్ళు ఎక్కడికయినా రాగలరు, మీరు ఎక్కడున్నా, మిమ్మల్ని ఆ అనుభూతికి లోను చేయగలరు. మీరు మౌనంగా ఉండగలగాలి అంతే. పార్కులో అంత ఈజీగా మౌనంగా ఉండలేరు. అంతకంటే ఏం లేదు. అంచేత మళ్ళా ఇంత కుటీరాలు వేసుకోవాలా, ఆ కుటీరాల సైజు ఎంత మాస్తారు అంటే ఇంతసేపు నేను మీకు చెప్పింది వేస్టయిపోయింది. ఆ కామన్‌సెన్స్ రావాలి.

ఎంచేతంటే చాలా త్వరలో మిమ్మల్ని పరివ్రాజకులుగా మారుస్తాను. అంటే డ్రస్ మారుస్తామా, గుండు గీయిస్తారా మాస్టారు? అది మన పద్ధతే కాదు అని చెప్పానుగదా! ఋషుల పద్ధతి అసలు అది కానేకాదు. ట్రాన్స్‌ఫర్ రావచ్చు, ప్రమోషన్ రావచ్చు. ఖచ్చితంగా ఇంతకంటే సుఖమైన పరిస్థితుల్లో మీరుంటారు. అది మాత్రం గుర్తుంచుకోండి. గవర్నమెంటు పనిమీద వెళ్తోన్నప్పుడు, మీ స్వంత డబ్బుల్తో వెళ్తోన్నప్పుడు భోగాలలో తేడా రాదూ? ఆ తేడా ఉంటుంది. ఋషుల కార్యక్రమాల కోసం మిమ్మల్ని ఎక్కడికయినా వాళ్ళు మారుస్తే హాయిగా మారిపోండి. ఖచ్చితంగా అది ఇక్కడ కంటే ఇప్పుడున్న పరిస్థితుల కంటే హాయిగా ఉంటుంది. ఏమైనా జరిగిపోవచ్చు, ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుంది అన్నది ఏమీ చెప్పలేను నేను. కాని ఏం జరిగినా ఎవ్విరథింగ్ ఈజ్ ఓ.కె. ప్రతిదాన్ని స్వీకరించేడటువంటి మనస్తత్వంలో ఉండండి. ఒక్కొక్కసారి కొన్ని పరిస్థితులు అనుకూలంగా ఉండవు. ఎండాకాలంలో నైనితాల్‌కి వెళ్ళాలి. వెళ్ళాక సుఖంగానే ఉంటుందికాని ట్రైన్ ప్రయాణం సుఖంగా ఉండదు. అలాగే ఒక్కొక్కసారి మీ జీవిత ఈ మధ్యకాలంలో కొన్ని రోజులు మీరు కొంచెం ఇబ్బంది పడొచ్చు, ట్రైన్ జర్నీ. వెళ్ళేది నైనితాల్. ఎండాకాలంలో అక్కడ సుఖంగానే ఉంటారు. ఆ భావన, ఆ మానసికస్థితి అర్థమైంది గదా! అది మీరు నిరంతరం ఉంచుకోవటానికి ట్రై చేయండి. చాలా ఇంపార్టెంట్ అది.

ఈ మానసిక స్థితులు అన్నీ ఉంచుకుంటూ గురువుల చరిత్ర ఆశ్రమాలలో చదవండి అని చెప్పు ఇదంతా చెప్పు కొన్నున్నాను నేను. కదా! ఎందుకు? షిర్డీసాయి-నానావళి. షిర్డీసాయి ఇలాగే కూర్చుని ఏదో మాట్లాడుతున్నారు , నానావళి వచ్చాడు. ఏమన్నాడు, గెటప్, ఫో అన్నాడు. ఏం చేశాడు, తను పోయి కూర్చున్నాడు. షిర్డీసాయి ఏం చేశాడు? షిర్డీసాయి శిష్యులు ఏమనుకున్నారు, ఏం సార్, వాడు అలా అంటే ఇదా? షిర్డీసాయి ఏం చెప్పాడు? షిర్డీసాయి చెప్పిన జవాబు మీకు తట్టగలగాలి. షిర్డీసాయి చెప్పాక కాదు. ఇంకోళ్ళు ఎవరో వచ్చి అదిరా అంతరార్థం, అందుకు అలా జరిగింది అని చెప్తే మీరు ఋషులకి ఉపయోగపడరు. గురువుల చరిత్ర చదవండి. మీకు అర్థం అవ్వాలి. నానావళి చేసి నటువంటి ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్ లాంటివి ఈ 2000 సంవత్సరం ముందు గ్యారంటీగా మీ జీవితాల్లో కూడా అనేక సార్లు రీప్రొడ్యూస్ అవుతాయి. తప్పదుగదా, అదే గురువుల చరిత్ర. ఈ గురువులందరి వెనకాతల ఉన్నటు వంటి ఋషులే మీ మీద కొచ్చేసి మిమ్మల్ని ఉపయోగించుకోవాలి అనుకుంటోన్నప్పుడు అదే మీ జీవితాల్లో గూడా జరుగుతుంది. అప్పుడు నానావళిలో ఉన్నటువంటి ఋషిని మీరు *గుర్తించగలగాలి.*

వాడెవడో, రోహిల్లా ఎవడో వస్తాడు. షిర్డీసాయితో కుస్తీపట్టు అంటాడు. షిర్డీసాయి సర్వసమర్థుడు అని మనకు తెలునుగదా! అయనిలా అంటేనే ఫినిష్! వాడు మూలపడి పోతాడు. ఎవడో షిర్డీసాయిని పొడవటానికి వచ్చాడు గుర్తుందా, ఆయన కళ్ళల్లోకి చూసి ఆగిపోతాడు. అలాంటివాడు రోహిల్లాతో ఏమయ్యాడు? ఓడిపోయాడు. ఓడిపోయాక



ఏంచేశాడు. మళ్ళా ఆయన్ని తీసుకొచ్చి ఇక్కడ షిర్డీలో వదిలిందెవరు? రోహిల్లాయే.

మరి అలాంటి సంఘటన మీ జీవితాల్లో జరిగితే ఓడిపోవటానికి ఇష్టపడతారా? ఎప్పుడు ఇష్టపడగలరు, అక్కడ రోహిల్లాను చూస్తే ఎలాగూ ఇష్టపడం. నేనూ ఇష్టపడను. కాని అక్కడ గురువులని చూడగలిగితే, ఒక ఋషి వచ్చి మీ యొక్క సమర్పణని, మీ యొక్క ఆవేదనని టెస్ట్ చేస్తున్నాడు అని చూడగలిగితే పరిగెత్తుకుంటూ వచ్చి ముందే ఓడిపోయాను అని ఒప్పేసుకుంటాం. ముందే ఓడిపోయానని వ్రాసిచ్చేస్తాను నాయినా, నీ వెంట వచ్చేస్తాను పద అంటాం గదా! మరి ఆ మానసికస్థితి మీరు ఆ గురువుల చరిత్ర చదువుకుని తెచ్చు కోవాలి. అది తెచ్చు కొనంత వరకు ఏ ఋషి, ఏ మాస్టరు ఏం చేయలేడు. కాస్త కష్టపడండి.

ఏడుగురు గురువులు ఉన్నారు మనకి. సి.వి.వి., షిరిడీ మంహాశయం, రామకృష్ణ పరమహంస, షిర్డీసాయి, సత్యసాయి, అరవిందో, మా గురుదేవులు. మీ గురుదేవులు అనుకున్నా నాకేం అభ్యంతరం లే. అది ఇంక మీ ఇండివిడ్యువల్. గురుత్వం మాత్రం ఎవరిది. వాళ్ళదే. వీళ్ళు కాక ఇంకా చాలామంది మహాత్మల గురించి నేను మీకు చెప్పా చెప్తాను. మూడురోజులు ఇంక ఇక్కడ మీరు ఉంటూ ఉంటారు గా. ఇక్కడ కాకపోతే ఎక్కడైనా ఆశ్రమాలలోని శిబిరాలలో. పోయేవాళ్ళకు కాని, పోయే వాళ్ళకు కాని మీరిది చెప్పండి. ఈ పుస్తకం ఇవ్వండి. ఈ గురువుల చరిత్ర కూలంకషంగా చదవండి. ఆ ఋషుల్ని ఎలా గుర్తించాలో నేను ఉదాహరణ యిచ్చాను. నేను మీకు ఆ గుర్తులు చెప్తాను. ఇందాక చెప్పాను

### ఋషుల దర్శనం - అనుగ్రహం

ఋషుల దర్శనం కావాలి అంటే, వివిధ వ్యక్తుల్లో వారి ప్రభావాన్ని మనం గుర్తించాని అంటే వారికి తగినట్టుగ మన పరిస్థితుల్ని మార్చుకోవాలి. మనకు తగినట్టుగ వాళ్ళు మారరు. ఈనాడు ఋషులు మన వద్దకు రావటానికి ఆతృత పడుతున్నారు. కాని వాళ్ళను మనం రానివ్వాలి కదా! కశ్యప ఋషి ఏ యుగం వాడే. ఆ యుగంలో ఆయన విషధర సర్పాల వల్ల మానవులకు హాని కలగకుండా వుండటానికి తన తపస్సంతా ధారపోశాడు. అందుకే ఆయన్ని సప్తఋషుల్లో మొదటివాడిగ పేర్కొంటాం. ఆయన యొక్క అనుగ్రహం ఉంటే చుట్టూ ఉన్న పరిస్థితులు, సమాజం మొత్తం మనమీద విషంకక్కినా, వ్యతిరేక పరిస్థితులు కల్పించినా మనకేం అవదు. కాని ఆయన అనుగ్రహం పొందటానికి మనమేం చేయాలి? ఎందుకు ఆయన తన అనుగ్రహాన్ని మనకు ఇవ్వాలి?. ఆయన అనుగ్రహం మనం పొందాలంటే మనలో ప్రేమను పెంచుకోవాలి.

గదా, మీరు మా ఫ్రెండ్సని ఎప్పుడూ చూసి ఉండకపోవచ్చు, లీవ్‌లెటర్ ఇవ్వడానికి వెళ్తే చెప్పిన గుర్తులు బట్టి సులభంగా గుర్తించగలరు కదా! అలాగ ఆ ఏడుగురు ఋషులు ఈ ప్రకృతిలో ఎలాగ ప్రవర్తిస్తున్నారో, ఎక్కడెక్కడ ప్రవర్తిస్తు న్నారో, ఓ రిక్షావాడుగా ఉండచ్చు.

ఏకనాథ్ మహరాజ్ పేరు విన్నారా ఎప్పుడైనా? ఏకనాథ్ మహరాజ్ అని మహారాష్ట్రలో ఒక భక్తుడు. జ్ఞానదేవుడి పేరు విన్నారా? భగవద్గీత మీద జ్ఞానేశ్వరి అనే కమెంటరీ వ్రాసినతను. ఆ జ్ఞానదేవుడికి ఏకనాథ్ మహరాజ్ సమకాలికుడు. ఈ ఏకనాథ్ మహరాజ్ గొప్ప కృష్ణ భక్తుడు. 14 సంవత్సరాలపాటు శ్రీకృష్ణుడు అతని ఇంట్లో బట్టలు ఉతికాడు. నీళ్ళు మోసాడు. మీ ఇంట్లో ఎవడు నీళ్ళు మోస్తున్నాడో? మీకు తెలీదు. ఈ తాళ్ళూనే (గుంటూరు) రంగన్నబాబు గారని ఒక అద్భుత మైనటువంటి, ఒక వేదఋషుల్తో సరిపోల్చదగినటు వంటి వ్యక్తి నీళ్ళకావిడి మోసేవాడు. మీరు గుర్తించ గలగాలి కదా! అది గుర్తించటానికి ఏకనాథ్ మహరాజ్ లాంటి మహానుభావుడికి, మహా భక్తుడికి కుదర్లే. ఎంచేత? పూజలు చేస్తూ కూర్చున్నాడు. ప్రక్కనున్న కృష్ణుణ్ణి చూళ్ళేదు.

అందుకని నేను చెప్తున్నా, మీరు పూజలో అనకండి, యజ్ఞమో అనకండి మహానుభావుల్లారా! కొంచెం నేను చెప్తోన్నటువంటి వాటిని గూడా గుర్తించండి. ఎవడు, ఏ ఋషి, ఏ రూపంలో ఈ ప్రపంచం మీద వ్యాపించ దల్చుకున్నాడో మీకు తెలీదు. ఓపెనింగ్స్ బట్టి కదా! ఓపెనింగ్స్ బట్టి అంతే. ఎవడూ ఏం చేయలేడు. ఋషులు ఏం చేయలేరు. మీరు

అవకాశం ఇవ్వాలి కదా, మానవజాతి వాళ్ళకి అవకాశం ఇవ్వాలి కదా! ఇంత తెలిసిన మీరే అవకాశం ఇవ్వకపోతే బయటి వాళ్ళు ఏం ఇస్తారు? కాని ఒక్కొక్కసారి వాళ్ళు ఇవ్వగలరేమో! అంచేత మనమేదో చాలా గొప్పవాళ్ళం అనుకోకండి. ఆ అమాయకత్వం ఉంటే శ్రీ కృష్ణ చూస్తే మీకు తెలుస్తుంది.

సుదాముడికి అన్నీ ఇచ్చేశాడు. కాని ఇచ్చినట్టు సుధాముడికే తెలీదు. ప్రపంచంలో మిగతా వాళ్ళందరికి తెలిసిపోయింది. సుధాముడు ఒక్కడికి తెలీలే. ఆ అమాయకత్వమే నాకు నచ్చింది అన్నాడు. అంచేత ఎంతోమంది అమాయకులు ఆ ఋషుల యొక్క వాహకాలుగ తయారవుతూ ఉండి ఉండవచ్చు. తెలీదు ఏమీ తెలీదు. అంతా గజిబిజిగా ఉంది. రెండు వేల సంవత్సరం దగ్గర పడుతోంది.

మరి మేం స్టూడెంట్సు కదా, ఏం చెయ్యాలి? చదువు కుంటూ ఉండండి. విద్యారంగంలో మీ ద్వారా ఏం మార్పు తెస్తారో? మేం బిజినెస్ ప్యూపుల్‌మి గదా, బిజినెస్ చేస్తూ ఉండండి. బిజినెస్ రంగాల్లో ఏం మార్పు చేయమన్నారో? మేం ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో చేస్తున్నాంగదా, ఏమో ఎలక్ట్రిసిటీలో ఏ విధానం మీ ద్వారా కనిపెట్టబడుతుందో ఎవరికి తెలును? మీరు యాక్టివ్ అవ్వండి. ఎవేరనెస్‌లో జీవించండి. మీరు చేస్తున్న పనిని, వర్క్ ఈజ్ వర్షిప్ అని ఉత్తినే అనలే. ఏదో ఒక మాట అనేద్దాం, అందంగా ఉంది, వింటానికి బావుంది. ఇదీ డబ్ల్యూతో స్టార్ట్ అయింది, అదీ డబ్ల్యూతో స్టార్ట్ అయింది అని ఏం అనలే వాళ్ళు. దీని వెనకాల అంత ఫిలాసఫీ ఉంది.

చదువురాదు, నాకు ఉద్యోగం లేదు, నేను గృహిణిని మాత్రమే. ఎంతమంది గృహిణులు భగవత్ సాక్షాత్కారం పొందలేదు? ఏమో మీ ద్వారా ఏ ప్రక్కనున్న వాడికి ఆ మంట అంటుతుందో? మీరు అంటిస్తానంటే మాత్రం అంటదు అది. మీరు ప్రయత్నం చేయకండి. ఆ స్పార్క్, ఆ ఆకర్షణ ఉంటే అదే లాక్కుంటుంది. మీరు అనవసరంగా నా భార్య రావాలి, నా పిల్లవాడు రావాలి, నా మనవడు ఇందులోకి వచ్చేయాలి అని హైరానాపడకండి. వాళ్ళ అదృష్టం! కాని అదృష్టం అంటే వాళ్ళని చిన్న చూపు చూడకండి. అక్కడ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. వాళ్ళను మీరు చిన్నగా భావించారో, ఫినిష్! మీరు ఋషులకి పనికి రారు. అందుకని చాలా జాగ్రత్తగా మిమ్మల్ని మీరు కాపాడుకోండి. ఎదగండి. ఆ ఎదుగుదలతో పాటు ఆ మౌనాన్ని సాధించండి.

గురువుల చరిత్రని ఈ దృష్టికోణంతో చదవండి మీ జీవితాంలో ఆ సంఘటన జరగవచ్చు. మీ ముందే జరగచ్చు. మీకు జరక్కపోవచ్చు, మీ ముందే ఇంకోళ్ళకే జరగవచ్చు. ఆ ఇంకోళ్ళకి జరిగినప్పుడు ఆ వ్యక్తి మీకు చెప్తే మీకేం లాభం? ఇంతసేపు ఈ కంఠశోషంతా వేస్ట్. ఈ సాధన అంతా వేస్ట్ కదా! ఇది మనసులో గుర్తుంచుకొని ఇక్కడ చదవాల్సినటువంటి పుస్తకాల లిస్టు తయారు చేయండి. తయారుచేసి, వీలయినంత ఆ పుస్తకాలు, ఇక్కడ డబ్బు కాదు ఇంపార్టెంట్. సైన్సులో రీసెర్చ్ చేస్తోన్నప్పుడు రెండు లక్షలు పెట్టి ఏదయినా ఆపరేటస్ కొనాలంటేఏం చేస్తాం? కొంటాం. కొనకపోతే ఆ రీసెర్చ్ జరగదు. ఏం జేస్తాం? ఫొటోస్టాట్ తీయించండి. ఒకవేళ ఆ పుస్తకం దొరక్కపోతే సంగతి చెప్తున్నాను. అలాంటిదేం ఉండదు. సరేనా! ఇది గుర్తుంచుకోండి.

గురువుల చరిత్ర మధించండి. ఆయన ఎక్కడ పుట్టాడు, వాళ్ళమ్మ పేరేంటి, వాళ్ళ నాన్న పేరేంటి, వాళ్ళ కెంతమంది పిల్లలున్నారు, వాళ్ళ మేనకోడలు పేరేంటి.....ఇవి కంఠతా పట్టకండి. ఇది కాదు నేనడిగేది. ఆధ్యాత్మిక సాధనలో వాళ్ళు ఆ ఉన్నత స్థాయిని జేరుకోవటానికి వాళ్ళు ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొన్నారు? ఖచ్చితంగా ఏ విధమైనటువంటి మార్పు లేకుండా ఆ పరిస్థితులన్నీ రేపో,మాపో మీ జీవితాల్లో ఖచ్చితంగా జరుగుతాయి. జరక్కపోతే మీరు ఎదగలేరు. చేసేదేం ఉంది? మీరు M.Sc., లో జాయిన్ అయితే ఫస్ట్‌సెమిస్టర్ పరీక్షలు, సెకండ్ సెమిస్టర్ పరీక్షలు మీరు తప్పించుకునే ప్రసక్తే లేదు. ఎలాంటి పరీక్షలు వస్తాయి, ఎలాంటి పరిస్థితులు వస్తాయి, అప్పుడు మీరు ఎలా వ్యవహరించాలి అనేది తెలియటానికి ఆ పుస్తకాలు మీకు గైడ్స్‌గా ఉపయోగపడతాయి. అందుకే ప్రతి గురువు ఏంచెప్పాడు అంటే మై లైఫ్ ఈజ్ మై మెసేజ్. నా జీవితాన్ని చూడండి. నా జీవితమే మీకు ఒక ఉదాహరణ కావాలి. శరీరానికి లొంగిపోకండి. కోరికలకి లొంగిపోకండి. బాధ్యతలకి పూర్తిగా లొంగిపోండి. మౌనంగా ఉండండి. ఆ ఋషుల అనుగ్రహం మీకు అతి త్వరలో లభించాలని ప్రార్థిస్తూ.

స్వస్తి.



# జీవన లక్ష్యసాధనలో భగవద్గీత

18 అక్షౌహిణుల సేన చుట్టూ ఉండగా మహాభారత యుద్ధభూమిలో జగద్గురువు శ్రీకృష్ణుడు చెప్పిన భగవద్గీత యాంత్రికంగా జరిగే పారాయణ గ్రంథంగా మారింది. చివరికి పరిస్థితి ఎంతగా దిగజారింది అంటే నాల్గవ అధ్యాయంలోని 6వ శ్లోకానికి వ్యాఖ్యానం వ్రాయ సంకల్పించిన హిమాలయ యోగి, జ్వాలకూల్ మహర్షికి ఇంత విశాల భారతావనిలో ఆయన యిస్తున్న వ్యాఖ్యానాన్ని యథాతథంగా అందించే ఒక్క వ్యక్తి దొరక్క చివరకు ఫ్రాన్సులోని ఏలీస్ ఏ బెయిలీని (A treatise on white magic) ఆయన ఉపయోగించుకోవలసి వచ్చింది.

కుండలినీ జాగరణ విధానాన్ని ఋషులు వేదాల్లో నిక్షిప్తం చేస్తే, వ్యాసమహర్షి భగవద్గీతలోని 11వ అధ్యాయం, విశ్వరూప సందర్శనయోగం ద్వారా అందించారు. ఈ కుండలినీ జాగరణ విధానాన్నే మాస్టర్ ఇ.కె.గారు మంత్రజాలం" ద్వారా అందిస్తే, మాష్టారు డా॥ ఎమ్.శ్రీరామకృష్ణగారు పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ, ఆచార్య జీవన విధానం ద్వారా అందించారు. If it is so simple, it is so great (గొప్ప విషయాలన్నీ సామాన్యంగా ఉంటాయి) అనే సూత్రాన్ని మనసులో ఉంచుకొని భగవద్గీతతో నిత్యజీవితాన్ని విశ్లేషించుకొని మానవుడు ఏ రంగంలో అయినా ముందుకు పురోగమించవచ్చు.

(28-6-98 స్వర్ణగాయి వద్మిలేషన్స్ (ప్ర) లిమిటెడ్ కార్యాలయంలో మాష్టారు యిచ్చిన ఉపన్యాసము)

## కాపీ కొట్టడం మానుకుని యుగధర్మాన్ని గుర్తించండి

ఆధ్యాత్మికత.....భక్తులు......ఋషులు.........నేతలు, లీడర్లు...... మహానుభావులు.......భగవంతుడు మీద నమ్మకం ఉన్నా లేకపోయినా మంచి పనులు చేసేవాళ్ళు..... ఇలా రకరకాలైనటు గొప్పవాళ్ళు మనకి పరిచయం అవుతూ ఉంటారు. వీళ్ళందరూ గొప్పవాళ్ళే. భక్తులు ఒక్కళ్ళే గొప్పవాళ్ళు కాదు. భగవంతుడి మీద నమ్మకం లేకపోయినా ఒక ఎడ్యుకేషన్ ఇనిన్స్టూట్. ఓ అన్నసత్రమో నడిపేటటువంటి వాళ్ళూ గొప్పవాళ్ళే. ప్రశ్న ఏమిటి అంటే మనం చేస్తున్నది ఏమిటి అనే ఒక స్పష్టమైనటువంటి అవగాహన మనకు రావటంలేదు. ఎప్పుడూ కాపీ కొట్టటమే అలవాటు మనకి. అది ప్రకృతి నేర్పింటే. ఒక బీజం ఉందనుకోండి. ఇంక ప్రకృతి ఆ బీజాల్ని అనంతంగా అలా కాపీకొట్టుకుంటూ పోతుంది. ఏమీ మార్చదు దాన్ని. ఆ కాపీ కొట్టే అలవాటు మనకీ వచ్చేసింది.

ఈ కథ ఎంత నిజమో నాకు తెలీదు కానీ, మొన్న రాజమండ్రి దగ్గర సర్ ఆర్థర్ కాటన్ కట్టినటువంటి బ్రిడ్జి గందరగోళంలో పడితే అక్కడ క్రొత్తగా అపాయింట్ అయినటువంటి జూనియర్ ఇంజనీర్స్ లైబ్రరీ దగ్గరికి పరిగెట్టారట. ఎందుకంటే ఇలా ఎప్పుడైనా బ్రిడ్జి కొట్టుకుపోతే ఏం చెయ్యాలి? దాని కోసం వాళ్ళు వెళ్ళారు. అంటే వాళ్ళంతట వాళ్ళు ఆలోచించటం అనేది లేదు వాళ్ళకి. కథ ఎంత నిజమో తెలీదు విన్నాను అంతే. కానీ ఆ కథలో ఆ సంఘటనలో చెప్పబడినటువంటి విషయం మాత్రం మనందరికి వర్తిస్తుంది. ఇలా చెయి అని ఎవరో చెప్పాలి మనకి. లేదా ఇది వరకు వాళ్ళు ఏంజేశారో చూసి కాపీ కొట్టేస్తాం. ఏమీ లేకపోతే శ్రీకృష్ణ సీరియల్ చూసి సుధాముడ్ని కాపీ కొట్టేస్తాం. యుగాల కాలము ఎంత కరెక్టో తెలీదుకాని, మన సైంటిస్టులు, మెటీరియలిస్టులు చెప్తోన్నటువంటి కాలమానం ప్రకారం అయిదారు వేల సంవత్సరాల క్రిందట జరిగినటువంటి సంఘటన అది. దాన్ని కాపీకొడతాం మనం. అంటే ఇదంతా ఎందుకు చెప్పుకొన్నున్నాను అంటే ఆధ్యాత్మికతలో కాపీ కొట్టడం ఉండదు. ప్రతి మహాత్ముడు, ప్రతి సంస్కర్త, ప్రతి త్యాగి ఆనాటి దేశ కాల పరిస్థితులకి ఏది అవసరమో

తను నిర్ణయించు కుంటాడు. దాన్నే యుగధర్మం అంటాం. దాన్ని గుర్తించ గలిగేటటు వంటి వ్యక్తులుగా మనం మారాలి. అదీ మన లక్ష్యం. అది అలా స్పష్టంగా మీరు మనసులో పెట్టుకుంటే చాలా విషయాలలో మీకు గందరగోళం ఉండదు.

వాళ్ళు అన్నదానం చేస్తున్నారు మాష్టారు,మన ఆశ్రమంలో కూడ అన్నదానం పెడదామా? వాళ్ళు పెట్టారు కనుక అనటంలోనే కాపీ అయిందని మీకే తెలుస్తోంది. కాపీ కొట్టద్దు అని నేను అనటం లేదు. ఇళ్ళు కట్టుకోవాలి అంటే కాపీ కొట్టే కదా కట్టుకుంటాం. ఆ సిమెంటు, ఆ ఇటుకలే కదా!

కానీ నేను మిమ్మల్ని అడిగేది ఏంటీ అంటే ఇప్పుడు, ఈ దేశకాల పరిస్థితుల్లో, ఈ యుగములో, **1998 జూన్ నెలలో ఉన్న మనం ఈ ఆధ్యాత్మిక విద్య ద్వారా ఏం సాధించాలను కొంటున్నాం?**

**ఉచిత భోజన వసతులా?**

ఇంట్లో కరెక్ట్‌గా **జీవించలేక వేరే ఆశ్రమంలో ఇల్లు కట్టుకుని ఉండిపోతాం మాష్టారు అనేటటువంటి వాళ్ళకి** వాతావరణం కల్పించడమా?

కొంచెం ఈ ప్రశ్నల వెనూతల ఉన్నటువంటి భావాన్ని అర్థం జేసుకోండి. అది అర్థం జేసుకుంటే తప్ప ఇప్పుడు నేను చెప్పబోయేది మీకు అర్థం కాదు.

**గురుదేవులు యిచ్చిన గాయత్రీ మంత్రము మీరనుకునేది ఒకటి కాదు**

గురువుగారు చెప్పినటువంటి గాయత్రీ మంత్రము, మీరు అనుకుంటున్నటు వంటి గాయత్రీ మంత్రము ఒకటి కాదు అని నేను చాలా సార్లు చెప్తూ ఉంటాను. మీకు ఒకటే అనిపిస్తోంది. అది మరి గాయత్రీ మంత్రం యొక్క అదృష్టమో, గురువుగారి అదృష్టమో నాకు తెలీదుకాని ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥ ఇది గురువుగారు యిచ్చిన గాయత్రీ మంత్రం కాదు. గురువుగారు ఈ గాయత్రీ మంత్రాన్ని యివ్వలేదు. దీన్ని చాలా స్పష్టంగా అర్థం చేసుకోండి.

జేబులు కత్తిరించే వాడి చేతిలో బ్లేడు ఉంటుంది, గడ్డం గీసుకునే వాడి చేతిలో కూడా బ్లేడు ఉంటుంది, బ్రెయిన్ సర్జన్ చేతిలో కూడా బ్లేడు ఉంటుంది. బ్లేడు అదే. ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥ బ్లేడు అదే. కాని గురువుగారికి బ్రెయిన్ సర్జన్ చేతిలో బ్లేడు యిద్దామని కోరిక. అదేమయిపోతోంది, పిక్ పాకెట్ చేతిలో బ్లేడయిపోతోంది. ఎవర్ని పిక్‌పాకెట్ చేద్దామను కొంటున్నాం? దేవతల యొక్క జేబులు కత్తిరించేద్దామను కొంటున్నాం. వాళ్ళ చేతిలో ఏవైనా అనుగ్రహాలు ఉంటే, వాళ్ళ జేబులో ఏదైనా వరదానాలు ఉంటే, అవి పాపం ఏ భక్తులకి యివ్వటానికి వాళ్ళు తీసుకెళుతూ ఉంటే, మనం కూడా వాళ్ళ వెనకాతలే బస్సెక్కేసి ఆ వరదానాన్ని కొట్టేద్దామనుకుంటున్నాం. తేడా అది. అది అర్థం చేసుకోండి. ఒక వ్యంగోక్తిగా కాని, క్రిటిసిజమ్‌గా కాని నేను ఇది చెప్పటం లేదు. ఆ భావంలో ఉన్నటువంటి ఆ నీచత్వం! మనం ఏ స్థాయి వ్యక్తులుగా **ఉందాం అనుకుంటున్నాం, మన ఆలోచనలు ఏ స్థాయి కెళుతున్నాయి?** అది స్పష్టంగా ఉంటే తప్పు చెయ్యం మనం. మనం జేబు దొంగలం కాదు!

**వసుంధరా - కుచేలుల ఆదర్శం**

వసుంధర (కుచేలుని భార్య) దగ్గరకు విశ్వకర్మ వచ్చి నీకు మందిరం కట్టిస్తాను అన్నాడు. కృష్ణుడి దగ్గరకు పంపించింది మందిరం కోసమే కదా! సుధాముడ్ని కృష్ణుడి దగ్గరకు ఎందుకు పంపించింది? మనం కష్టాల్లో ఉన్నాం, మన కష్టాల్లో ఉన్నాం కనక నీకు చిన్ననాటి స్నేహితుడు కనక నువ్వు అడిగితే లేదనడు అని అడగమనే కదా పంపించింది. వచ్చాడు విశ్వకర్మ. వచ్చి ఏమన్నాడు, నీకు యిల్లు కడతానన్నాడు. ఒప్పుకోలేదావిడ. ఏమంది "ఇవాళ నేను జీవించటానికి ఈ సమాజం కారణం" ఏదైనా కావచ్చు, ఆ సమాజంలో లోటుపాట్లు ఉండవచ్చు. సుధాముడ్ని వాళ్ళని ఆ సమాజం తిట్టి ఉండవచ్చు. గ్యారంటీగా తిట్టి ఉంటుంది. అంతే కదా! కాని ఏమంది "నేను జీవించి ఉండటానికి ఈ సమాజమే కారణం" ఈ సమాజాన్ని మనం ఎన్నో తిట్లు తిడుతూ ఉంటాం. కానీ ఈ సమాజమే లేకపోతే మనం జీవించి ఉండలేం. ఇది ఇలా మాట్లాడుకోగలిగాం అంటే ఈ మునిసిపాలిటీ వాళ్ళు, ఈ ఎలక్ట్రిషియన్స్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వాళ్ళందరి సహకారం ఉంటే కదా ఇక్కడ కూర్చుని మనం మాట్లాడుతున్నాం" వీళ్ళందరికీ కూడా నీవిచ్చేటువంటి వరదానాన్ని అందచేస్తేనే నేను స్వీకరిస్తాను. లేకపోతే నాకు వద్దు అంది. విశ్వకర్మకి షేపులు మారాయి. పెద్ద ఫోజు కొట్టి వచ్చాడు. మీరు **అలాగ** షేపులు మార్చగలరా? **అసలు ఆ మానసికస్థితి మనలో వృద్ధి చెందకుండా భక్తులం అనేటటు వంటి పేరు మాత్రం పెట్టుకోవద్దు. ఎంచేతంటే భగవంతుడ్ని నువ్వు మోసం చేయలేవు.**



సుధాముడులోంచి ఆ మాట బయటపెడదాం అని ఎంత ట్రై చేస్తాడో శ్రీకృష్ణుడు. సుధాముడు తనకేం కావాలో బయట పెట్టలేదు. కానీ ఆ బయట పెట్టకపోవటం వల్ల సుధాముడు ఏమైనా నష్టపోయాడా? రుక్మిణీదేవి, ప్రకృతి గాభరాపడి నాయనా, బాబూ నువ్వు తిన్నది చాలు అని అపుతుంది. ఇంకో అటుకు తినేసి ఉంటే మనకి ప్రోబ్లమ్ ఉండేది కాదు.

**కృత్రిమ భక్తి నుండి కోరికల నుండి బయటపడండి**

**నిజమైన భక్తుని యొక్క మానసిక స్థితి రావటానికి** ప్రేమ ఒక్కటే మార్గము. ప్రేమ! ఆ ప్రేమని కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఆ ప్రేమతత్వం మీలో ఉందంటారు. అయ్యో, భగవంతుడి మాట వినగానే నాకు కళ్ళమ్మట ఎన్ని నీళ్ళొచ్చేస్తాయో మాష్టారు! బిస్ములు బిస్ములు కాదు, కడవలు కడవలు నీళ్ళు వస్తాయి. నాకు ప్రేమ లేదంటారా అంటారు.

చాలామంది ఇళ్ళల్లో బాలకృష్ణుడ్ని పూజచేస్తూ ఉంటారు. ఇక్కడ ఉందో లేదోగాని, మధుర, అయోధ్య, ముఖ్యంగా బృందావనంలో బాలకృష్ణుడి కోసం ఎన్నెన్నో చేస్తూ ఉంటారు, బంగారు ఉయ్యాల అంటారు, ముఖమల్ అంటారు, ఇదంటారు, అదంటారు, అదంతా చేస్తూ ఉంటారు. వాళ్ళ మనవడు పాక్కుంటూ వస్తాడు. అయిపోయాడు, ఆ బాల కృష్ణుడు! (చితగొట్టేస్తాం) అదీ భక్తి! **ఆ కృత్రిమ భక్తికి ఇవాళ** విడాకులిద్దాం. ఎలా ఇద్దాం అన్న దానికే పెట్టిన హెడ్డింగ్ ఏంటీ అంటే నిరంతర గురు సాన్నిధ్య **అనుభూతి** సాధనా శిబిరము. దానికే **ఇంకొక** పేరు నిరంతర ప్రేమ సాధన.



ఇక్కడ నుంచి మీ కోరికలకి ఫుల్‌స్టాప్ పెట్టండి. ఏవో బాధలు వస్తాయి, అలా ఉంటూ ఉంటాయి బాధలు. ఆ బాధలకి అంతే ఉండదు. ఒకడు తపస్సు చేశాడు. విష్ణుమూర్తి ప్రత్యక్షం అయ్యాడు. ఇంకా నాకు కొడుకు పుట్టలేదు, కొడుకుపుట్టాక రా అన్నాడు. కొడుకుపుట్టాడు. నీకు బుద్ధుందా, అసలు ఎప్పుడైనా పిల్లల్ని కన్నావా నువ్వు? కొడుకు పుట్టగానే వచ్చేస్తే ఎట్లా? వాడి ఆలనా పాలనా, ముద్దు ముచ్చట, పాకులాడటం, వాడిచేత తన్నులు తన్నించుకోవటం అదంతా ఉంది కదా కార్యక్రమం! అదయ్యాక రా అన్నాడు. సరే పెరిగాడు, కాస్త పెద్ద వాడయ్యాడు, స్కూలుకి వెళ్ళాడు. ఇంక స్కూలుకి వెళ్ళాక ఎలాగూ నీ మాట వినడు కదా వచ్చేయ్ అన్నాడు. పెళ్ళి అవ్వాలి అన్నాడు. పెళ్ళయ్యాక వీడ్ని పశువుల కొట్టంలో ఎక్కడో పడేసి, తిండి పెట్టకుండా ఉంటే నా కొడుకు అంతేలే పాపం! వాడికి పిల్లలు పుట్టకపోతే ఎట్లా? మనవడు పుట్టాక వస్తాన్లే! **మీకు అంతుండదు,** మీ కోరికలకు........ నా **కోరికలకు.......మన కోరికలకు............. అంతే ఉండదు.**

**మొదటిమెట్టు - నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి**

మిగతా సాధకుల గురించి నేను మాట్లాట్టం లేదు, **నాతో లింక్ అయి ఉన్నటువంటి** సాధకులు మాత్రము **ఈ క్షణం** నుంచి నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధన చేస్తూనే ఉండాలి. ఆ నిరంతర గురుసాన్నిధ్య **అనుభూతి** ఏమిటీ అంటే మీరు అదేదో చాలా పెద్ద సాధన అనుకుంటున్నారు. మొదటి సాధన అది. భగవద్గీత, జగద్గురువు మన జాతికి అందించి నటువంటి, భారతీయులకి అందించినటువంటి మొట్టమొదటి మెట్టు అది. గురువుని తప్ప ఇంక ఎవర్నీ ఆలోచించడు. గురువుని కూడ ఏమీ అడగడు. ఈ గురువు గురించే నిరంతర స్మరణలో ఉంటాడు.

"మీ కోరికలకి అంతు వచ్చే లోపల కాలం ఆగమంటే ఒక్క నిమిషం ఆగదు. ఓ రెండేళ్ళు ఆగండి మాష్టారు, నేను కాస్త బిజినెస్ పని చూసుకుని వస్తాను, దేవుడి పనేకదా తొందర ఏముంది? అనంతమైనటువంటి కాలము తన చేతిలో ఉన్నటువంటి ఆ భగవంతుడి పనికోసం తొందరేముంది? అలాంటి వాళ్ళకి నేనిచ్చే జవాబు ఏంటీ అంటే మీ ఇష్టం అది. మీకు తొందర ఉందా లేదా అన్నది నేను తొందర పెడితే ఏం లాభం? కానీ ఆ తొందర ఉన్నవాళ్ళు ఈ తొందర లేనివాళ్ళ వల్లే ఆగిపోతున్నారు. మనం ఏమవుతున్నాం అంటే గురువులకి, గుది బండలం అవుతున్నాం. నేను స్పష్టంగానే చెప్తున్నాను. ఎందుకంటే వాళ్ళు చెప్పినటువంటి కార్యక్రమాలు ముందు మీకు అర్థమవటం లేదు. అర్థమైనటువంటి కార్యక్రమాన్నీ సకాలంలో పూర్తిచేయటం లేదు. తక్షణమే పూర్తి చేయలేని వాళ్ళు భగవంతుడికి ఏం ఉపయోగపడతారు? మనం ఆ తక్షణమే అనేడటువంటి పదాన్ని మర్చిపోయాం. చాలా కారణాలు చెప్తారు. ఆ బాధ్యతా స్వీకారము కూడా ప్రేమే.

మరి ఏ గురువు గురించి నిరంతర స్మరణలో ఉండాలి మీరు? ఎక్కడ ఆ మేజిక్ జరుగుతోంది? మీ అంతరంగంలో, మీ హృదయంలో ఉన్నటువంటి ఆ జగద్గురువు - సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వ సమర్థుడు అయినటువంటి గురువుతో మీరు లింకు పెట్టుకున్నాక కూడ మీరు బానిసలుగా ఉంటే ఎవరితో లింకుపెట్టుకున్నట్టు మీరు? సర్వ సమర్థులతో, సర్వజ్ఞులతో, సర్వవ్యాపకత్వంతో ఈ క్షణం నుంచి వాళ్ళతో లింకు పెట్టుకోండి. లింకు పెట్టుకుంటే, కరెంటులో చెయ్యిపెడితే ఏమవుతుంది? షాక్ కొడుతుంది. మరి సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వ సమర్థుడితో లింకు పెట్టుకుంటే ఏమవుతుంది? మీకు ఆ లక్షణాలు వస్తాయి. రాలేదు మాష్టారు, లింకులేదు. కరంటు ఉంది, మైకు పనిచెయ్యలేదు అంటే తప్పు ఎవరిది? మనదే. కరెంటునేం అనకండి మీరు. సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వసమర్థుడు అయినటువంటి ఆ గురువు నిరంతరము మీలోనే ఉన్నాడు.

### పరసువేది - ఇనప్పెట్టె

ఒక చిన్న కథ మీకు ఎప్పుడూ చెప్తూనే ఉన్నాను. ఒక గురువు దగ్గర పరసువేది ఉంది అని చెప్తూ ఉంటార్ట. ప్రజలందరికి కూడ ఆయన దగ్గర పరసువేది ఉంది అని చాలా నమ్మకం. పరసువేది అంటే మీకు తెలుసుగదా, ఇనుముని ముట్టిస్తే ఆ ఇనుము బంగారంగా మారిపోతుంది. ఆయన దగ్గర పరసువేది ఉంది అని అందరూ చెప్తూ ఉంటే, ఆ పరసువేదిని ఒకసారి చూసి వెళ్తాం అని చాలామంది ఆయుర్వేద నిపుణులు, ఇంజనీర్స్, సైంటిస్ట్స్, రకరకాల గొప్పవాళ్ళు వచ్చేవార్ట. అదిగో ఆ ఇనప్పెట్లో ఉంది చూడవయ్యా అనేవాట్ట. వాళ్ళు రెండడుగులు వేసేసరికి నీకు చూసే అర్హతలేదు అని ఆపేసేవాడు.

ఒకసారి ఒక చిన్న పాప వచ్చి గురువుగారు నేను ఆ పరశువేదిని చూస్తాను అంటే అదిగో ఆ ఇనప్పెట్లో ఉంది చూడు అన్నాట్ట. వెంటనే ఆ పాప గురువుగారు మీరు అబద్ధం చెప్తున్నారు అందిట. అందరూ గురువుగారి మాటే కాదంటావా, లెంపలేసుకో, గుంజీలు తియ్యి అంటే కాదనక ఏమనాలి? ఆ ఇనప్పెట్లో పరశువేది ఉంటే ఆ ఇనప్పెట్టే ఎప్పుడో బంగారంగా మారిపోయి ఉండేది అందిట. నీకు పరసువేదిని చూసే అర్హత ఉంది, వెళ్ళు తలుపుతెరచి చూడు అన్నాట్ట. అది ఒక గుడ్డలో మూటకట్టి పెట్టి ఉంది. అంటే ఇనుముకి పరసువేదికి స్పర్శలేదు.

మీకు భగవంతుడికి స్పర్శలేదు. మీకూ గురువు స్పర్శలేదు. గురువేం చేస్తాడు? ఏ గురువైనా ఏమీ చేయలేడు. మీరుఎన్ని యుగాలు ఇలా గబ్బిళాల్లా ఆ గురువుని పట్టుకు వేళ్ళాడినా ఆ గురువు ఏమీ చేయలేడు. వేళ్ళాడటంకాదు కావల్సింది అక్కడ, ఆ స్పర్శ, ఆ కాంటాక్ట్ ఉండాలి.

### ఆధ్యాత్మిక జగత్తులోకి ప్రవేశింపజేసే మొదటి దీక్ష

గురువుతో కాంటాక్ట్ ఏర్పడిందో లేదో మీకు ఎలా తెలుస్తుంది మాష్టారు? మొదటిసారి పురిటికి తయారవుతున్నటువంటి కూతురు తల్లితో అందిట, అమ్మా, నాకు పురిటి నొప్పులు వస్తే లేపేయ్, నిద్రపోతున్నాను అని. అంత గాఢంగా నిద్రపోయేది కాబోలు పాపం. నొప్పులు వస్తే వేరే వాళ్ళు అమ్మ లేపాలా? అలాగే గురువుతో కాంటాక్ట్, అయ్యిందా లేదా మాకు ఎట్ల తెలుస్తుంది మాష్టారు నాకు? సర్వజ్ఞత్వం వచ్చిందా, సర్వ వ్యాపకత్వం వచ్చిందా, సర్వ సమర్థత వచ్చిందా? వస్తే గురువుతో కాంటాక్ట్ ఉన్నట్టే. ప్రతి భక్తుడికి ఆ గురువుతో, ఆ దేవతతో సాక్షాత్కారం అయినప్పుడు, ఆ దేవత శక్తులన్నీవాళ్ళకి వస్తాయి. అదే కదా మనం సిద్ధి అంటాం. అడ్డుకునేవి ఏవి, మన సంస్కారాలు, మన బలహీనతలు, మన కోరికలు.

ఒక సర్వాంతర్యామితో సంబంధం ఉన్నప్పుడు, ఒక సర్వవ్యాపకత్వముతో సంబంధం ఉన్నప్పుడు. ఒక సర్వసమర్థతతో సంబంధం ఉన్నప్పుడు, ఒక సర్వజ్ఞత్వముతో సంబంధం ఉన్నప్పుడు మీకు అసలు ఆవేదనలు ఎందుకుంటున్నాయి అన్నది ప్రశ్న అసలు. క్షుద్రం హృదయ దౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప. భగవద్గీతయొక్క, ఆధ్యాత్మిక సాధనలో మనకి ఇవ్వబడేటటువంటి మొదటిదీక్ష ఇది. అలాగ 18 దీక్షలు ఉన్నాయి. మీరు ఏ దీక్షలో ఉన్నారో చూసుకోండి. మొదటి దీక్ష ఇది: మీరు మామూలుగా దేవాలయాలకి వెళ్ళండి, రండి. కాని ఈ దీక్ష లేకుండా మీరు ఆధ్యాత్మికతలోకి ప్రవేశించలేరు.

చాలా మంది నాతో అంటూ ఉంటారు, భక్తులు చాలా ఎక్కువైపోయారు మాష్టారు అని. అడుక్కునే వాళ్ళు ఎక్కువ అయ్యారు అని నేను స్పష్టంగా చెప్తాను. అడుక్కునే వాళ్ళు, ఎవర్ని ఏమడగాలో తెలియనివాళ్ళు. ఒక రాజుగారి దగ్గరకెళ్ళి నువ్వు అర్ధరూపాయి కావాలంటే ఎలా ఉంటుంది? భగవంతుడి దగ్గరకెళ్ళి మీరు చేసే పని అదే.



...రు ఆయన్ని అడిగేది అర్ధరూపాయి విలువ కంటే ఏం ...దు. అంటే ఒక బిచ్చగాడికి ఉన్నటువంటి తెలివితేటలు ...డ లేవు మనకి. దాన్ని కొంచెం మననంచేసుకోలేకపోతే ...ధ్యాత్మికతలోకి మీకు ప్రవేశం ఉండదు.

### ...ర్జున విషాదయోగం

విషాదంతోనే మొదలెడతాం మనం. ఈ కోరిక తీరలేదు, ...కోరిక తీరలేదు. నా తాతను నేను చంపాలా, నా మనవడిని ...ను చంపాలా, నా కొడుకుని నేను చంపాలా? ఎవడూ చావడు. ఎవడి కర్మానుసారం వాడు వెళతాడు. మా వాడు ఇంజనీర్ అయిపోవాలి. డాక్టర్ అయిపోవాలి, మీరేదో వాళ్ళకు ...సేస్తున్నారు, అదో పెద్ద గందరగోళం.

ఇవాళ ప్రొద్దున్న నాకొక ఫోన్ వచ్చింది. వాళ్ళు వాళ్ళమ్మాయి పెళ్ళి సంబంధానికి వెళుతున్నారు. శుభం అన్నాను. చిన్న కోరిక మాష్టారు అన్నారు. ఏంటి? గురువుగారి అల్లుడున్నాడే, ఏ గురువుగారు, పండిత శ్రీరామశర్మ ఆచార్య గురువుగారి అల్లుడుకంటే ఒక మెట్టుపైనున్నఅల్లుడు దొరికితే చాలు మాష్టారు అన్నారు. అప్పుడు నేను చెప్పాల్సింది ఏంటి? అయితే నువ్వు గురువుగారివి అవ్వాలి అని. అంతేకదా మరి. గురువుగారికి తగిన స్థాయిలో నీకు అల్లుడు కావాలి అంటే నువ్వు గురువు అయిపోతే, నువ్వు శ్రీరామశర్మ ఆచార్య స్థాయిలో ఉంటే నాచురల్‌గా ఆయనకు తగిన అల్లుడునీకూ దొరుకుతాడు. నేను ఎలాగూ చేయలేను గదా మాష్టారు, నా అల్లుడు చేస్తే ఆనందిస్తాను! ఎంత ఔదార్యమో! ఎంత హృదయ వైశాల్యమో! మనల్ని మనం ఎలా మోసం చేసుకుంటామో చూడండి. అలా మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి. స్థాయి లేదు అంటే చాలా ఆనందిస్తాను. చాలా చాలా ఆనందిస్తాను. చిన్న పిల్లల ముద్దు పలుకులు వయసున్న వాడిమాటల కంటే

## పరిస్థితుల్ని ఆనందంగా స్వీకరించండి

మహర్షి దూర్వాసుని చాతుర్మాస వ్రత దీక్ష పూర్తయింది. యమునానదికి ఆవలి ఒడ్డున శిష్య సమేతంగా ఉన్న దూర్వాసుని వద్దకు శ్రీకృష్ణుడు కుటుంబ సమేతంగా వచ్చాడు. ఇంకా ఒక కార్యాన్ని పూర్తి చేయాల్సి ఉంది అన్నాడు దూర్వాసుడు. ఏమిటో చెప్పండి పూర్తి చేసేస్తామని సత్యభామ ఉత్సాహంగా అడిగింది. తను ప్రత్యేకంగా తయారుచేసిన పాయసాన్ని శరీరమంతా పూసుకుని శ్రీకృష్ణుడు రథంలో తనని ఊరేగింపుగా లాగుతూ నగర వీధులలో త్రిప్పాలన్నాడు. శ్రీకృష్ణుని అష్టభార్యల్ని పిలిచి బట్టలు లేకుండా శరీరంలో ఎక్కడా వదలకుండా పాయసాన్ని పూయమన్నాడు. పాయసాన్ని పూస్తూ పాదాలకు పూయబోతూ ఉంటే అమ్మమ్మ దూర్వాసుడి ప్రసాదం పాదాలకు రాయకూడదు అని కృష్ణుడు ఆపేస్తాడు. నగర వీధులలో దూర్వాసుడ్ని త్రిప్పిన తర్వాత చెప్పినట్టు శరీరమంతా పాయసం పూశారు కాదా అని శ్రీకృష్ణుని అష్టభార్యల్ని దూర్వాస మహర్షి అడిగాడు. పాదాలకు పూయలేదని కారణం చెప్పారు. శ్రీకృష్ణుడి ముందా తన తెలివితేటలు అని దూర్వాసుడు నవ్వుకున్నాడు.

దూర్వాసుని ఈ ప్రయత్నం వెనకాతల గల అంతర్యం ఏమిటంటే శ్రీకృష్ణుడిది అలౌకికమైన సౌందర్యం. మన దేహాలు పంచభూతాలతో నిర్మితమైతే శ్రీకృష్ణుడి శరీరం ఏడులోకాలలోని ఏడురకాల దివ్య కణాలతో నిర్మితమైంది. ఆ దివ్య శరీరానికి చావు లేకుండా బ్రతికి ఉండగానే భూమిపై అమరంగా ఉంచాలని దూర్వాసుడు ప్రయత్నించాడు. చనిపోయిన శరీరాల్ని మమ్మీలుగా మార్చడం ఈజిప్టువాళ్ళు తర్వాత చేశారు. కాని దూర్వాసుని ప్రయత్నాన్ని శ్రీకృష్ణుడు సాగనివ్వలేదు. చివరకు ఆ పాదంలో బాణం గుచ్చుకొనే కృష్ణుడు శరీరాన్ని వదిలేశాడు. ఋషులు కల్పించే పరిస్థితులు పైకి ఎంత నీచంగా కన్పించినా వాటిని ఆనందంగా స్వీకరించండి. రాజు నగర వీధులలో రథాన్ని లాగుతూ ఉండటం పైకి ఎలా కన్పిస్తుంది?

చాలా మనకు చాలా నచ్చుతాయి. కాని వయసున్న వాళ్ళు ముద్దువలుకులు వలికితే మనకి కొంచెం వినటానికి బాగుండదు.ఏదో లోపం ఉంది సార్, కొంచెం చూడండి అని డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళాల్సి వస్తుంది.. కొంచెం అక్కడ ఆ పాయింట్ అర్ధం చేసుకోండి.

అర్జున విషాదయోగంతో స్టార్ట్ అయ్యాం మనం. నేను ఎందుకు ఇదంతా చెప్తున్నాను అంటే దీని తర్వాత ఇంత విశాలంగా, వివరంగా చెప్పేడటువంటి టైము రాదు. కాని ఇక్కడ మీ స్థాయి ఏంటో, ఏ గురువు స్థాయి ఏంటో మీరు నిర్ణయించు కోండి. ఏం తప్పులేదు. చివరకి ఎక్కడికి వెళ్తాం అంటే ఆ 18వ మెట్టు వరకు సహజంగానే వెళ్ళిపోతాం. కాని మొదట విషాదంతోనే స్టార్ట్ అవుతుంది. కూతురుపెళ్ళి కావటం లేదు, ఏదో బాధ ఉంది, బిజినెస్‌లో దెబ్బతిన్నాం. స్వ! ఏమీ తప్పు లేదు. దాంతో స్టార్ట్ అవ్వండి. ఇవి అందరికీ ఉన్న బాధలే. అందరం ఆ ఆధ్యాత్మిక స్థితిలోనే ఉన్నాం.

కాని ఆ ఆధ్యాత్మిక స్థితిలోనే ఉండి మనం చేసేటటువంటి తప్పు ఏంటీ అంటే ప్రకృతిలో ఉన్నటువంటి ఆ జగద్గురువు యొక్క శక్తితో సంబంధం పెట్టుకోలేకపోతున్నాం. వదిలేస్తాం, గాండీవాన్నీ - రథాన్నీ వాటిని వదిలేస్తాం. ఇంక నేను ఈ సంసారాన్ని ఈదలేను, మీరందరూ గంగలో కట్టకట్టుకు చావండి బాబూ అంటాం. అంటాం అంతే, వదలం. అది వేరే విషయం.

**విషాదాన్ని పారద్రోలే రెండవ దీక్ష సాంఖ్య యోగము - కర్మానుసారం సాగే జీవితాలు**

అర్జునుడు ఏం చేశాడు? ఈ సంసారాన్ని నేను ఈదలేను, ఈ యుద్ధాన్ని నేను చేయలేను అని గాండీవాన్ని వదిలి రథం మీద కూర్చుండిపోయాడు. అక్కడ మీరు ఒక చిన్న కామన్‌సెన్స్ ఉపయోగించి, 2వ **అధ్యాయంలో చెప్పింది మీరు అర్థం చేసుకుంటే ఆ క్షణంలోనే మీ బాధలు అన్నిపోతాయి.** ఆ పాయింట్ అర్థం చేసుకుంటే చాలు మీరు, ఏం కష్టపడక్కర్లేదు. అర్జునుడికి ఈ తత్వబోధ చేసింది సాధనలు చేయించటానికి కాదు. ఇంకో క్షణంలో యుద్ధం మొదలుపెట్టబోతుంటే, నువ్వు ఆగు. నేను సమాధి చేస్తాను, ప్రాణాయామం చేస్తాను, జ్యేష్ఠ ప్రాణాయామం చేస్తాను, కనిష్ఠ ప్రాణాయామం చేస్తాను అని కూర్చుంటే అక్కడ బాణాలొచ్చి ప్రాణాలుపోతాయి. **భగవద్గీత యొక్క రహస్యాన్ని మీరు అర్థం చేసుకుంటే ఆ క్షణంలోనే** మీరు ముక్తులవుతారు. ఆ క్షణంలోనే మీరు భగవద్భక్తుల యొక్క స్థాయికి జేరుకుంటారు. చేరుకోలేకపోతే గీత అనవసరం.

రెండవ అధ్యాయంలో, సాంఖ్యయోగంలో ఏం చెప్పాడు అసలైన విషయం ఏంటో చెప్పాడు. నువ్వు పండితుడివ మాట్లాడుతున్నావు, కాని నువ్వు పండితుడివి కాదు మనమందరం అలాగే లెక్చర్లు కొడతాం. బాధ్యత అంటా ఇంకోటేదో అంటాం, ఇంకోటేదో అంటాం, ఇంకోటేదో అంటా ఇంకోటేదో ............అలాగ లిస్ట్ చదివేస్తాం. ఒక్క నిమిష **ఆలోచించి చూసుకోండి, ఎవడి కర్మానుసారం వాడు జీవి**స్తున్నాడు. ఆ ఒక్క పాయింట్ మీరు అర్ధం చేసుకోగలుగుతే మీ రెండవ స్టేజికి వస్తారు. ఆధ్యాత్మిక జగత్తులో మీలో చాలామ ఆ స్థితిలో ఉన్నారు. మర్చిపోతూ ఉంటారు మీరు అంతే. మీ ప్రపంచాన్ని మార్చలేరు.

**వ్యర్థమైన యుగశిల్పి బాధ్యతల్ని విస్మరిస్తే రాబోయేతరం నష్టపోతుంది**

హమ్మయ్య మాష్టారు, మాకు గొడవ వదిలిపోయింది యుగశిల్పులు లేరు, ప్రపంచాన్ని మీరు మార్చలేరు అని స్పష్టం చెప్తున్నారు కదా, మరి ఈ గందరగోళం అంతా ఎందుకు?

ఎందుకంటే ఈ గందరగోళం, మేము **యుగశిల్పులుగా ఉంటాం అని ఆ మహానుభావుడికి చెప్పి** క్రిందకి దిగివచ్చారు మీరు. అది మర్చిపోయరు, అందుక ఈ గొడవ అంతా. మీ స్వధర్మాన్ని( యుగశిల్పి బాధ్యతల్ని మీరు ఆచరించక పోతే మీరు చాలా బాధపడతారు. మీ మనస్సు ఒప్పుకోదు. అంచేత మీరు ఈ బాదరబందీలంతా పెట్టుకు **ఏ ఉద్దేశ్యము కోసమయితే ఈ అయిదారు సంవత్సరా జీవితకాలం మీరు చాలా ప్రముఖంగా ఉపయోగించు కోవలసి వచ్చిందో అప్పుడే ఈ చిన్న చిన్న వసుల పట్టుకుని కనక మీరు దీన్ని వదులు కుంటే తరవా తరం వాళ్ళు నష్టపోతారు. తరవాత ఇంత మంచి అవకాశ** మా తల్లిదండ్రులు పోగొట్టు కున్నారే అని ఖచ్చితంగా క్రిటిసైజ్ చేస్తారు అంటారు శ్రీరామశర్మ ఆచార్య. మీరేం కంగారు పడకండి దుమ్మెత్తి పోస్తారు మిమ్మల్ని. **శ్రీరామశర్మ ఆచార్య లాంటి వ్యక్తికి సంపర్కంలోకి వచ్చి, ప్రపంచాన్నే మార్చివేస్తాను అనే కంకణం కట్టుకున్న వ్యక్తి సంపర్కంలోకి వచ్చి కూడా మీరు వరకువేదికి ఇనుముకి మధ్య ఒక గుడ్డ ముక్కని వాననలను, మీ కోరికలను అడ్డుపెట్టుకుంటే తరువాతి తరం వాళ్ళు నష్టపోతారు.** రెండవ అధ్యాయంలో **అందుకే** మయినా యుద్ధం చెయ్యి అన్నాడు. అది చూసుకోండి మీరు జాగ్రత్తగా దాన్ని బట్టి మీ ఆధ్యాత్మిక స్థాయి అర్ధం **చేసుకోండి.**

ఇందులో నేను చెప్పింది ఏం ఉంది? క్రొత్తదేం చెప్పటం లేదుగా, తెలుసున్నవే గదా! ఆ క్లాసు మీరు దాటిపోయారు గా! ఏంటా క్లాసు అక్కడ? అయితే ఇదంతా వదిలేసి మేము యుగాన్ని మార్చటానికి మీ దగ్గరికి వచ్చేస్తాం మాష్టారు. ఎక్కడి కొస్తారు? (సుకృతావిల్లా) వస్తాం మాష్టారు. నీళ్ళు లేక, మీకు భోజనాలు పెట్టలేక చచ్చానన్న మాట వచ్చి ఏం చేస్తారు. అక్కడ? ఏం జేస్తారు అక్కడ? ఏం యుగాన్ని మారుస్తారు మీరు? ఎక్కడ మార్చాలి యుగాన్ని? మీరేం ఎక్కడికి పారి పోనక్కర్లే. మీరు ఎక్కడున్నారో అక్కడ యుగాన్ని మార్చ టానికి కావలసినటువంటి కార్యక్రమాలు మీరు చేపట్ట గలుగుతే చాలు. మీరు ఎక్కడున్నారో అక్కడే ఉండండి.

**మీరున్న చోటనే క్రొవ్వొత్తులా వెలుగునివ్వండి**

రవీంద్రనాథ్ ఠాగూర్ వ్రాసిన గీతాంజలికి, నోబుల్‌ప్రైజ్ వచ్చాడు. అందులో ఒక పద్యం సరోజినీ నాయిడుకి చాలా ఇష్టం ఉండేదిట. ఆవిడ దగ్గర్నుంచి నేను విని నేర్చుకున్నాను అని శ్రీరామశర్మ ఆచార్య తరచూ చెప్తూఉండేవారు. సూర్యుడు అస్తమిస్తున్నాట్ట. అస్తమిస్తోన్నటువంటి సూర్యుడు, సూర్యుడు యొక్క ప్రభ మీకు తెలుసు కదా! సూర్యుడు ఉదయించాడు అంటే సగం మానవజాతికి వెలుతురు వచ్చేస్తుంది కదా! పూర్తి వెలుతురు. ఇంక మనం ట్యూబ్‌లైట్ వెలిగించుకోవక్కర్లేదు. పగటికి కారు హెడ్‌లైట్స్ కూడ వెలుగుతున్నట్టు డ్రైవింగ్ చేసేవాళ్ళకీ తెలీదు. ఎదుటివాడు ఎవడో మీ లైట్స్ వెలుగు తున్నాయి. వేస్ట్ అయిపోతుంది అని చెప్పాలి. అంత వెలుతురు ఇచ్చేడటువంటి సూర్యుడు అస్తమిస్తున్నాడు. అస్తమిస్తూ ఉంటే ... ఒ దిగులుంది. నేను అస్తమిస్తున్నాను. చీకటి పడుతోంది. మరి నా తర్వాత ఈ కార్యక్రమము ఎవరు చేస్తారు ... ఒ చిన్న క్రొవ్వొత్తి వెలుగుతోంది. నేను చేయగలిగింది చేస్తాను అంది. క్రొవ్వొత్తి ఎక్కడ, సూర్యుడు ఎక్కడ? కాని ఆ క్రొవ్వొత్తి లేకపోతే చీకట్లో మన పరిస్థితి ఏమవుతుంది? అలా మారండి మీరున్నచోట. **మీరు క్రొవ్వొత్తులు గా మారగలిగారా,** క్రొవ్వొత్తి బొమ్మలుగా మారుతున్నారా? చాలా ప్రమాదం అక్కడ వచ్చేస్తోంది.

ఒక ఎగ్జాంపుల్ నేను మీకు తరచూ చెప్తూఉంటాను. లైటు మీద ఒక బుక్ ఉంది. అద్భుతమైనటువంటి సైంటిస్ట్ వ్రాసిన బుక్ సెల్ఫ్‌లో ఉంది. కరంట్ పోయింది. ఆ లైట్ అనే పుస్తకంలోంచి మీకు ఎంత కరెంట్ వస్తుంది, ఎంత లైటు వస్తుంది? కాని దాన్ని ఉపయోగించుకుంటే? భగవద్గీత యొక్క రెండవ అధ్యాయము మనలో ఉన్నటువంటి వెలుతుర్ని జ్ఞానాన్ని ఉపయోగించుకోవటం నేర్పుతుంది. మనలో ఉన్నటువంటి జ్ఞానం ఏముంది? మనం ఇతరులకి చిన్నకాంతిగా ఎలా ఉపయోగపడగలం?

**సాంఖ్యయోగాన్ని అర్థం చేసుకుని మీ బెంగలు, బాధలు వదిలెయ్యండి**

దేని కోసం మీరు బెంగపెట్టుకుంటున్నారో, దేని కోసం మీరు బెంగపెట్టు కోకూడదో, దాని కోసం మీరు బెంగ పడుతూ ఇతరుల్ని కూడ బెంగ పెట్టేస్తున్నారు, ఆ పని మానేయ్యండి. మొన్న ఎండాకాలంలో నేను కెనాటువర్స్ (విజయవాడ) లో ఉన్నాను. ట్రాన్స్‌ఫర్ కాలం. మా బావగారికి హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ అయింది. 15 రోజులపాటు మా చెల్లెలు, బావగారు నిద్రపోలేదు. ఎందుకు నిద్రపోలేదు. హైదరాబాద్‌లో ఇల్లు దొరుకుతుందా, దొరకదా? దొరుకుతే ఎక్కడ? డైరెక్ట్‌గానే ఎందుకు ఎగ్జాంపుల్స్ ఇస్తున్నాను అంటే నీకు ఇల్లు దొరకాలి అంటే నువ్వు హైదరాబాద్ వెళ్ళాలి. వెళ్ళాక ఇల్లు గ్యారంటీగా దొరుకుతుంది. అసంభవం ఏం కాదు. గ్యారంటీగా దొరుకుతుంది. ఇంట్లో నీళ్ళు ఉంటాయా, ఉండవా? పెద్ద ప్రోబ్లమ్! హైదరాబాద్‌లో నాకు తెలుసున్నవాళ్ళు 100 మంది కంటే ఎక్కువే ఉంటారు. వాళ్ళకి నీళ్ళు ఎక్కడ్నుంచి వస్తాయో మనకీ అక్కడ్నుంచే వస్తాయి. అక్కడ వంచసుందేమిటి, లక్షలాది మంది ఉంటారు. వాళ్ళకి నీళ్ళు రావు. మనకీ రావు. ఏం చేస్తాం? దేని కోసం మనం బెంగపెట్టుకోకూడదో దాని కోసం బెంగ పెట్టుకుని కనీసం నాకు తెలిసి 1000 రూపాయలు పైగా వాళ్ళు యస్.టి.డి కాల్స్‌కి ఖర్చుపెట్టారు. నాకు తెలిస్తే నేను తిడతానని భయపడి అంత. ఇంతా చేస్తే ఆయన వెళ్ళిన రెండో రోజే ఇల్లు దొరికింది. దొరక్క ఏమవుతుంది? ఒకరోజు కాకపోతే మూడో రోజు దొరుకుతుంది. ఇదీ భగవద్గీత యొక్క రెండవ అధ్యాయం , సాంఖ్యయోగం. సంఖ్యయొక్క యోగం. **అందరికీ** ఎలా జరుగుతోందో, మందిలో మంది మనగ్గూడా **జరుగు తుంది.** ఇది ప్రిన్స్‌పుల్‌గా మనం ఒప్పుకుంటున్నాం గాని ఆచరణలో మనం ఒప్పుకుంటున్నామా? ఒక్కసారి **వెనక్కి** తిరిగి చూడండి. పిల్లవాడు చదువుకోవటం లేదు. మాష్టారు ఈ మాటలు పిల్లవాళ్ళ ముందు చెప్పకండి, పాడైపోతారు.

భాగవతం గురించి ఒక కథ ఉంది అంటారు, నేను చదవలేదు దాన్ని. ఒకతను భాగవతం పూర్తిగా వింటే చాలా మంచిదని చెప్పి ప్రతీరోజు చెప్పించుకునే వాడు. వారం రోజుల్లో

భాగవతం పూర్తి చేసేస్తారు. అతను అలా చెప్పించుకునే వాడు. సంవత్సరాల తరబడి చెప్పించు కుంటున్నాడు. ఒక 20 యేళ్ళ బట్టో ఎప్పట్నుంచో చెప్పించుకుంటున్నాడు. ఒకరోజు ఏదో అర్జంటు పనిమీద ఈ కథ చెప్పించుకుంటున్నటువంటి వ్యక్తి పొరుగూరు వెళ్ళాల్సి వచ్చింది. బిజినెస్‌మేన్ అతను. వెళ్ళాల్సివస్తే ఆత్మవత్ భావ్యతే పుత్రః నీ బదులు నీ పెద్ద కొడుకు వింటే చాలులే భాగవతం, పర్వాలేదు నేనొచ్చి చెప్తాను అన్నాడు. ఒప్పుకోనన్నాడు. ఎందుకు అన్నాడు. మావాడు విని ఊరుకోడు. చెప్పింది చేస్తాడు. నాకైతే భయంకరమైనటువంటి విల్‌పవర్ ఉంది కాబట్టి నువ్వు భాగవతం చెప్తోన్నాగూడ నేను ఆగాను. మావాడు ఆగడు. నువ్వు ఇలా అన్నావంటే అలా పోతాడు. పరీక్షిత్తుకయితే ఏడురోజుల్లో వచ్చింది ముక్తి. మావాడు ఒక్కరోజులోనే సాధించేస్తాడు దాన్ని!

సాంఖ్యయోగం పిల్లల గురించి నేను ఇచ్చే సలహా ఏంటంటే మీరు చేయవలసిన బాధ్యత చెయ్యండి. వాళ్ళ కర్మానుసారం వాళ్ళు జీవిస్తారు. అవునా, కాదా?సాంఖ్యయోగం, సంఖ్య యొక్క యోగం. దాన్నే మోడరన్ భాషలో స్టేటిస్టిక్స్ అంటాం. ప్రతీ వాళ్ళు వాళ్ల పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు అయిపోవాలనుకుంటారు. మా నాన్నగారు కూడ నేను డాక్టర్ని అవుతే బాగుంటుందని అనుకున్నారు. అవలేదు. చాలా ప్రయత్నం చేశారాయన. అబ్బే, విశ్వప్రయత్నం చేశారు. మీరు ప్రయత్నం చేస్తే ఏం లాభం! వాళ్ళు ప్రయత్నం చెయ్యాలి. అమ్మో! ఏకేం తెలుసు. నేను డాక్టర్ని అవుదామనుకున్నాను, మావాడి డాక్టర్ని చేస్తున్నాను. మళ్ళా అహంకారం అక్కడ. అది ఆలోచించుకోండి. ఈ స్థాయి కనుక మీరు అర్థం చేసుకోగలుగుతే ఆధ్యాత్మిక జగత్తులో రెండవమెట్టు దాటేస్తారు. కాని ఈ రెండు మెట్లలో మీరు సాధన చేసేది ఏంలేదు. అవగాహన అంతే. జాగ్రత్తగా అర్థంచేసుకోండి.

**లక్షల మందికి ఆశ్రయం యిచ్చే స్థాయికి తీసుకెళ్ళ సాంఖ్య యోగము**

మనం పెట్టినటువంటి ఆశ్రమాల్లో ఈ నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధనా కార్యక్రమాలు ఈ ఒకటో తారీఖు నుంచి క్రమబద్ధంగా జరుగుతాయి. ఇది చెప్పేది అందుకు. మీరు ఏ కేటగిరీలోకొస్తారో ఆ కేటగిరీలో జాయిన్ కండి. మీరు ఏ స్థితిలో ఉన్నారో మీరు నిర్ణయించుకోండి. రెండవ స్థితి స్టేటిస్టిక్స్ చెప్పాను కదా! సామ్సంగ్ ఏదో టీ.వీ.ది అడ్వర్టయిజ్‌మెంట్ చేస్తున్నారు. లక్షరూపాయల పాలసీ ఇస్తాట్టవాడు. స్టేటిస్టిక్స్ ప్రకారం మీరు చావరు. అంచేత ఎల్. ఐ. సి. వాళ్ళు బ్రతు తున్నారు. లేకపోతే ఈ చచ్చిపోయిన వాళ్ళందరికి వాళ్ళు కట్టుకుంటూ ఉంటే చచ్చురువాళ్ళు. సాంఖ్య యోగం ప్రకా వాళ్ళు చావరు. కానీ పాయింట్ అర్థం చేసుకుంటున్నారు క

మీ పిల్లలు డాక్టర్లు అవ్వకపోతే ఏమవుతారు, ఇంజనీ అవ్వకపోతే ఏమవుతారు, ఫారిన్ వెళ్ళకపోతే ఏమవుతా పట్టించుకోవటం లేదని పక్కింటి వాళ్ళ అంటారు మాష్టా ప్రక్కింటి వాళ్ళు 50 వేలు డొనేషన్‌కట్టి వాళ్ళ అబ్బాయి ఎల్.కె.జి. లో జాయిన్ చేశారు, నా పిల్లవాడికి 50,001 రూపా కట్టకపోతే నా మర్యాద ఏమవుతుంది? పిల్లవాడు చదివ లేదో..........జాగ్రత్త! ఈ స్టేటిస్టిక్స్ అర్థం చేసుకోండి. మీ ఏమీ అవదు ఈ ప్రపంచంలో, ఏమీ అవదు. ప్రమాదం ఏ జరిగిపోదు ఎవరికి. ఎవరి కర్మనుసారం అది జరుగుతు ఉంటుంది. ఆ కర్మను కనుక మీరు అర్థం చేసు గలుగుతే, ఆ కర్మ బంధాన్ని మీరు కనుక మార్చు గలుగుతే స్థిత ప్రజ్ఞత్వం వస్తుంది. ఎలాంటి పరిస్థితుల్లోన మీరు విచలితులుకారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా గూ మీరు ఒక మేరు పర్వతంగా నించోవడమే కాకుండా మీరు కొన్ని లక్షల మందికి ఆశ్రయం ఇవ్వగలిగేడటువంటి స్థాయి ఎదుగుతారు. అదీ భగవద్గీత యొక్క రెండవ అధ్యాయం, ము ఆధ్యాత్మిక జగత్తులోని రెండవ మెట్టు. కాని ఇక్కడ గూడా మీరు సాధన ఏం చేయాలి, ఏం చేయక్కర్లేదు. ఇందులో నేను చెప్ప దాంట్లో క్రొత్తదేమైనా ఉందా?

**పిల్లల్ని చదివించండి - ఏడిపించవద్దు**

కాన్న సాంఖ్యయోగం తెలుస్తే, జరగవలసింది జరుగుతుంది తప్ప మీరు అనుకున్నవేం జరగవు అనేది మీకు అర్థమైపోతుంది. మరి ఫలానా వాళ్ళకి జరిగాయి కదా మాష్టారు! జరుగుతాయి, అది వాళ్ళ కర్మ. మరి మాకు జరగవా ఇది మీ కర్మ. సాంఖ్యయోగం అర్థం చేసుకోండి. మనకు అర్థం లేనిది, గురువు యొక్క ఆశీర్వాదం వల్ల జరిగిపోతే ప్రకృతి నియమాలు భగ్నమైపోతాయి, భగవంతుడు భగ్నమై పోతాడు. అలాంటి భగవంతుడు అక్కర్లే మనకు అసలు. ఓ ఎలక్ట్రిసిటీ నాకు ఇంట్లో వెలుతురు వెలిగించు అని మీరు దణ్ణం పెట్టుకుంటే వెలిగిపోతే, ఇంక ఈ ఎలక్ట్రిసిటీ బిల్లులు ఎందుకు కట్టడం, ఈ ఎలక్ట్రికల్ ఇంజనీర్లు ఎందుకు చదవడం? జరగదమ్మా అలాగ. ప్రకృతిలో మీరు దానికి తగినటువంటి సంస్కారాలు, దానికి తగినటువంటి కష్టం మీరు పడకుండా ఏదీ మీకు రాదు. కష్టపడండి గ్యారంటీగా వస్తుంది. కష్టపడండి, ఈ క్షణం నుంచీ కష్టపడండి. పాణిని ఉన్నాడు. వాడికి చదువురాదు అని చెప్పి నీళ్ళు మోసే పని అప్పజెప్పాడు గురువు. పాణిని వ్యాకరణం మీకు తెలునుకదా! సంస్కృతంలో అంత అద్భుతమైనటువంటి బుక్కు మళ్ళా రాలేదు. అష్టాధ్యాయం.. నువ్వు ఎందుకూ పనికిరావు, నీకు చదువురాదు అన్నాడు గురువు. నాకెందుకు రాదు అనుకున్నాడు, ఈరోజు గొప్పగా చెప్పుకుంటున్నాం అతని గురించి.

మీ పిల్లలు ఇంజనీర్సు అవ్వచ్చు, డాక్టర్స్ అవ్వచ్చు, యాస్ట్రనాట్స్ అవ్వచ్చు. ఇప్పుడు ఇదొక క్రొత్తది మీకు నేను చెప్పదల్చుకున్నాను. క్రొత్త కాన్సెప్ట్ ఇంట్రడ్యూస్ చేయ బోతున్నాను. నాకిది ఎవరు చెప్పారు అంటే మా చెల్లెలు కొడుకు గౌరవ్ చెప్పాడు. ఏంరా నువ్వు ఏం అవుతావు అంటే ఆస్ట్రనాట్ అవుతానన్నాడు. అసలు అదేంటి అని అదిరిపోయాను నేను. తరువాత ఆలోచించుకున్నాను. అంచేత మీ పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లేకాదు ఆస్ట్రనాట్స్ అవ్వచ్చు. ఎప్పుడు? వాళ్ళల్లో ఆ సంస్కారం ఉంటే. మీరు అవస్థపడితే అవరు. కాని వాళ్ళల్లో ఆ సంస్కారం ఉందా లేదా చూసుకోండి. తప్పేంలేదు, వాళ్ళను చదివించుకోవడంలో తప్పేం లేదు. కాని మీరు వాళ్ళని ఏడిపిస్తున్నారే, ఆ ఏడిపించడం మాత్రం చాలా తప్పు. ఆ గాడిద బరువులు చూస్తూ ఉంటాను నేను. మా ఇంటి ముందుగా పిల్లల్ని కొడుతూ తీసుకెళుతూ ఉంటారు. చిన్న చిన్న పిల్లల్ని, ఎల్.కె.జి. వాళ్ళని. ఎందుకంటే వాళ్ళు చదివి ఏదో అయిపోతారని.

**మూడవదీక్ష - కర్మయోగంలో గురువుల స్థాయికి తీసుకెళ్ళే పనులు చేయండి**

సాంఖ్యయోగం అర్థమయింది గదా. మూడో దానికి రండి. (ఈ స్థాయి లో) ఇక్కడ మనం ఉన్నాం. మనము, మన పరివార్‌లో ఉన్నటువంటి సభ్యుల్లో మెజారిటీ వాళ్ళం ఆధ్యాత్మిక విద్యలో కర్మయోగంలో ఉన్నాం. కర్మయోగం ఏం చెప్తోంది అంటే మహాజనోయోనగతః స్తపంథా మహాత్ముల్ని తు.చ. తప్పకుండా, మీరు వాళ్ళు ఏర్పరచినటువంటి రీతిలో నడవగలరా? ఓ శ్రీరామశర్మ ఆచార్య, ఓ షిరిడీసాయి, ఓ సత్యసాయి, వాళ్ళు చెప్పినట్లు మీరు జీవించగలరా? వాళ్ళలాగ డ్రస్సు వేసుకోమని కాదు. మీకుతెలుసా మాష్టారు, నాకు గురువుగారితో పరిచయం అయిన దగ్గర్నుంచి ఖద్దరు తప్ప ఏమీ వాడలేదు అవిచెప్పిన స్నేహితులు చాలా



## సమర్పణకు పూర్వ రంగం

బాధ్యతా నిర్వహణలో పూర్తిస్థాయిలో ప్రయత్నించిన తర్వాత మాత్రమే భగవానుని సహాయం లభిస్తుంది. జగద్గురువు శ్రీకృష్ణుడు రథసారధి అవటానికి ముందు అర్జునుడు తన శక్తి సామర్థ్యాలతో శివుణ్ణి మెప్పించి పాశుపతాస్త్రాన్ని సాధించాడు. ఇంద్రసభలో అర్ధసింహాసనాన్ని పొందాడు. తన వద్దకు వచ్చిన ఊర్వశిని "అమ్మా" అని సంభోదించగలిగాడు. మహాభారత యుద్ధంలో తన శక్తి సామర్థ్యాలకు అందుబాటులో లేని భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడు, జయద్రధుల్ని చూసి అప్పుడు మాత్రమే చేతులెత్తేశాడు. అటువంటి స్థితిలో శిష్యుడికి సహాయం చేయటానికి గురువే స్వయంగా వస్తాడు.

మంది ఉన్నారు నాకు. 1971 లో నేను శ్రీరామశర్మ ఆచార్య దగ్గరికి నేను మొట్టమొదటసారి వెళ్ళాను. 1950 నుంచి మేము శ్రీరామశర్మ ఆచార్య దగ్గర ఉన్నాం! అలాగ, ఏం చేశారు? అప్పటి నుంచి ఇప్పటి వరకు ఖద్దరు తప్ప ఇంకేమీ వేసుకోలేదు మాష్టారు. చాలా ఆనందించాను. ఆశ్రమానికి వచ్చినప్పుడే, మళ్ళా ఇళ్ళల్లో మామూలుగానే వాడేవారు. ఇదా కర్మయోగం అంటే.

గురువు వేషభాషల్ని కాదు, గురువు ఆహార నియమాల్నికాదు, గురువుయొక్క మానసికస్థితి. కెమిస్ట్రీ టీచర్ దగ్గరకెళ్ళిన వాడు కెమిస్ట్ అయినట్టు, ఫిజిక్స్ టీచర్ దగ్గరకి వెళ్ళినవాడు ఫిజిసిస్ట్ అయినట్టు, డాక్టరీకోర్సు చదివినవాడు డాక్టరు అయినట్టు, మీరు మీ గురువుగా మారాలి. గురువులు కోరుకునేది అది. గురువుని కాపీ కొట్టకండి. ఆ గురువు ఏ స్థాయికి ఎదిగాడో మీరు ఆ స్థాయికి ఎదిగి, మీరు ఆ విద్యని, ఆ గురువు చెప్పదల్చుకున్నటువంటి విద్యను మీరు అందుకోగలగటానికి కావలసినటువంటి ఫిజికల్ యాస్‌పెక్ట్స్ -పుస్తకాలు, శాస్త్రాలు, ఆయన వ్రాసిన పుస్తకాలు, ఆయన వ్రాసిన సాధనలు మీ దగ్గర ఏర్పరచుకోవటం మొదలెడితే మూడవస్థాయికి వస్తారు. అంటే ఏం చేశారన్నమాట మీరు.

మొదటి స్టెప్‌లో ఈ భౌతిక జీవితం యొక్క నిస్ప్రాణత, నిర్వీర్యత అర్థమయింది మీకు

రెండవస్థాయిలో ఎక్కడి కొచ్చాం, జరిగేదేదో అదే జరుగుతుంది. నాకు చాలా ఇష్టం అనిచెప్పాను కదా, పెద్దపులి వచ్చి ఏంచేస్తుంది? మీరేం చేస్తారు, మీరేంచేయరు. చేసేదేదో అదే చేస్తుంది ఆ మానసికస్థితి వస్తుంది.

మూడవ స్టెప్‌కి ఎక్కడకొచ్చాం మనం ఇప్పుడు, ఒక గురువుని ఎన్నుకుని, ఎలా ఎన్నుకుంటాం సార్ గురువుని? మీకు ఏ గురువు మీద ప్రేమ వస్తే ఆయనే మీ గురువు. బంధం సహజంగానే లాగుతుంది మిమ్మల్ని. మీకు ఎవరివైపు లాగకపోతే వెయిట్ చెయ్యండి. లాగింది, ఇంక అతణ్ణి పూర్తిగ అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేసుకోండి. వేషభాషల్ని కాపీకొట్టకండి. అవద్దు. ఏం చెయ్యాలి మీరు? వాళ్ళు ఏ జ్ఞానాన్ని ఇవ్వదల్చుకున్నారో ఆ జ్ఞానాన్ని సంపాదించటానికి కావలసిన టెక్స్ట్‌బుక్స్. కావలసిన పుస్తకాలు వాళ్ళు వ్రాసి వెళ్ళారు. శ్రీరామశర్మ ఆచార్య స్వయంగా 3622 పుస్తకాలు వ్రాశాడు. అవి కాకుండా వేదాల్ని ట్రాన్స్‌లేట్ చేశాడు. వ్యాసుడు చేసిన వన్నన్నీ చేశాడు. సంస్కృతంలో ఉన్న ప్రతిది హిందీలోకి మార్చాడు. ఎందుకంటే ఈకాలం వాళ్ళకి హిందీ రాదు కదా అని. అవి కాకుండా 3622 పుస్తకాలువ్రాస్తే, శ్రీరామశర్మ ఆచార్య యొక్క శిష్యులకు ఆయన ఏం పుస్తకాలు వ్రాశాడో కూడా తెలీదు. అందులో నేను కూడ ఒకడ్ని. 3622 పుస్తకాలు చూశాను, టైటిల్స్ కూడ అన్నీ చూడలేదు. వ్రాశారన్నారు, ఓహో అనుకున్నాను. ఎందుకు వ్రాస్తుంటాడు ఆ గురువు? 3622 పుస్తకాలు వ్రాశాడు అంటే అది మనం చదవాలని వ్రాశాడా, లేకపోతే ఉత్తినే ఆయనకి ఏం తోచక, కొంత మందికి దురద ఉంటుంది, గోక్కుంటూ ఉంటారు. అలాగ వ్రాసేడటువంటి వ్యసనం వచ్చేసి ఆయనకి, తాగుడు అలవాటు అయినవాడు తాగుడు మానమంటే మానలేనట్టు, ఆయనకు వ్రాయడం అనేటటువంటి అలవాటు అయిపోయి పిచ్చిగీతలు గీశాడా? తెలుసుకదా, ఆయన ఎంత అద్భుతమైనటువంటి పుస్తకాలు వ్రాశారో? కర్మయోగంలో ఈ పని చెయ్యండి.

మీ ఆచరణలో, మీ నిత్య జీవితంలో ఈ మొదటి రెండు అధ్యాయాలలో చెప్పబడినటువంటి ప్రిన్స్‌పుల్స్ మీరు పాటిస్తున్నారా? లేకపోతే రేపటి బెంగ. రేపు ఏం జరుగుతుందో అనే భయంతో ఇప్పుడు జరిపే యుద్ధాన్ని ఆపేస్తున్నారా? మహాభారతం అంతే కదా!.......... అయిపోతుంది..... కుల క్షయం అయిపోతుంది, నాశనమయిపోతారు మనుష్యులందరు. నా తండ్రి మీద, నా తాత మీద బాణాలు వేస్తానా అని చెప్పి యుద్ధం చేయనన్నాడు. ఇన్ని బాధ్యతలుంటే ఎట్టా మాష్టారు నేను గురువు దగ్గరికి వెళ్ళేది? ఈ బాధ్యతలు అవన్నీ అలాగే ఉంటాయి మీకు. ఏ జన్మలోను మీ బాధ్యతలు తీరవు. ఈ చక్రం అలాగ తిరుగుతూనే ఉంటుంది. బయట పడటానికి ఎక్కడో అక్కడ మీరు కొన్ని ఓపెనింగ్ పెట్టుకోండి, కర్మయోగం. ఎలా బయటపడాలి?

కర్మయోగం ఏం చెప్తుంది అంటే ఎవడో ఒక ఆదర్శ పురుషుడ్ని మీకు ఆదర్శంగా పెట్టుకుని ఆ మహాపురుషుడి యొక్క అడుగుజాడల్లో నడవండి. నడిచాం మాష్టారు, చాలా బాగుంది. ఇప్పట్నుంచి మొదలెట్టాం, గ్యారంటీగా నేను ఈ జన్మలో ఆ స్థితికి వెళ్ళలేను. మరి యోగభ్రష్టుడ్ని అయిపోయాను, ఉభయ భ్రష్టత్వం వచ్చింది ఇప్పుడు నాకు. ఇటు సంసారంలో ఉండేటటువంటి సుఖమూ నాకు రాలేదు, దేముడికి తెలియాలి వాడికేం సుఖమొచ్చిందో! అటు ఆధ్యాత్మిక జగత్తులో ఉన్నటువంటి సుఖమూ నాకు రాదు కదా? ఎందుకీ, కర్మయోగాలు, ఈ సాధనలు, ఈ మహాపురుషులుచెప్పినవి చదవటాలు? అందులోనే చెప్తాడు, నువ్వేం కంగారు పడక్కరలేదు.

ఇది ఒక జన్మలో జరిగేది కాదు. అనేక జన్మల సంసిద్ధి. అనేక జన్మల సంసిద్ధత, ప్రిపేర్‌నెస్ మిమ్మల్ని ఈ స్థితికి తీసుకొస్తుంది. అక్కడ ఆ గతజన్మల సంస్కారం వల్ల మళ్ళా మనం కలసి ఆ స్పార్క్, ఆ మంటని ఎత్తుకొని మళ్ళా మనం మొదలెడతాం. అంచేత మీ వయస్సు ఎలా ఉన్నా మీ బాధ్యతలు ఎలా ఉన్నా, ఏమీ కంగారు పడక్కర్లేదు. ఎక్కడయినా ఇది మీరు మొదలెట్టేయవచ్చు. కర్మయోగంలో అది నేర్చుకోండి.

## నాల్గవ దీక్ష - జ్ఞానయోగం

కర్మయోగాన్ని అర్థం చేసుకున్నాం, మరి ఏం చేయాలి? జ్ఞానయోగం వస్తుంది తర్వాత. మీరు పొందిన జ్ఞానాన్ని ప్రాక్టికల్‌గా మీరు ఎక్కడ ఉపయోగించు కుంటున్నారు? ఈ ఫోర్ స్టెప్స్ ముందు మీరు అర్థం చేసుకోండి ఈ నాలుగు స్టెప్పుల్లోనే మనం ఉంటాం.

## నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధన

ఒక్క క్షణం కళ్ళు మూసుకుని నడుం నిటారుగా ఉంచుకోండి. మిమ్మల్ని మీరు మన హృదయాలలో నివసిస్తోన్నటువంటి ఆ జగద్గురువుకి అందజేసేయండి. తక్షణమే తీసు కుంటాడు. తనేం డిలే చేయడు. ఇచ్చేయటానికి మీరు భయపడకుండా ఉంటే చాలు. ఆపరేషన్ టేబుల్ మీద సర్జన్ చేతికి మన శరీరాన్ని ఎలాగు వదిలేస్తామో, మళ్ళా ఇదంతా బాగానే ఉంది మాష్టారు, ఇంటి కెళ్ళాక చేస్తాను ఎందుకు, ఇప్పుడే వదిలెయ్యండి. మళ్ళా దానికి ముహూర్తం గూడా కావాలా ఏంటి, వదల్టానికి. పట్టుకెళ్ళటానికి అయితే ముహూర్తం. వదిలెయ్యండి. ఏంటి వదిలెయ్యాలి. నేను చేస్తున్నాను అనేటటువంటి ఆ చిన్న బంధాన్ని, ఆ ముడిని వదిలెయ్యండి. మీరు చేయటం లేదు. మీ ద్వారా జరుగుతోంది ఏం జరిగినా, ఏవి జరిగినా మీ ద్వారానే జరుగుతోంది మీరేమీ చేయలేరు. అదొక్కటి గుర్తుంచుకోండి. మరి ఎవరు చేస్తున్నారు? మీ లోపల ఉన్నటువంటి ఆ చేతనత్వము, ఆ ఆత్మశక్తి. అది బయటకెళ్ళిపోతే ఇంత అందమయినటువంటి శరీరము, దేన్నీ ఎవడూ ఇంట్లో ఉంచడు. ఈడ్చి పారేస్తారు. వాడున్నాడుగా లోపల. ఎందుకు వాడి కివ్వలేరు మీరు మీ బాధలన్నీ? ఎందుకు మీరు మోస్తారు? నాకంటే మీ క్షేమము కోరేవాడు ఎవడూలేడని ఆ జగద్గురువు అంటాడు. ఇది కూడ ఆ జగద్గురువు ఇచ్చినటువంటి అవకాశమే. మీకు ఎంత అద్భుతమైనటువంటి అవకాశమో చూసుకోండి. దీన్ని గూడ మీరు వదిలేసుకుంటేఎట్లా?

మీరేమీ చేయకండి. లోపలున్నటువంటి ఆ జగద్గురువుకు వదిలేయండి. వదిలేశాక ఏం చేయాలి? మీ బాధ్యతలు మీకు చేతనయినంత చేయండి. చేతనయినంత అంటే అలసి పోయి పడిపోయేటంత వరకు. నేనంతా చేశాను మీరంతా కోవటం కాదు. తరువాత ఏం జరుగుతుంది? ఆ జగద్గురువు ఏం చేస్తే అది జరుగుతుంది. నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధన మామనుస్మర యుధ్యచ నువు యుద్ధం చేస్తోన్నప్పటికీ గూడ ఈ అనుభూతి ఉంచుకోగలవు అదే గీత యొక్క అద్భుతమైన రహస్యము.

## మేము చేస్తున్నాము అనే అహంకారాన్ని వదిలేయండి

నేను చేస్తున్నాను అనిపిస్తుంటే వస్తాయి గందరగోళాలంతా. నేను చేస్తోన్నటువంటి పని ఫలితం బాగా ఉంటుందా, ఉండదా? మీకెందుకు ఫలితం? ఆ అహంకారాన్ని వదిలేయండి. అహంకారం వల్ల నేను చెప్పింది వినవా, నీ ఖర్మ అన్నాడు భగవద్గీతలో కూడ. అదే అహంకారం అంటే. అహంకారం అంటే ఇంత విశాల విశ్వంలో 84 లక్షల జీవకోట్లు జీవిస్తున్నటువంటి జీవితంలో నీ శక్తి ఎంత? నీ సామర్థ్యం ఎంత? నువ్వు ఏం చేయగలవు? అయినా చేస్తున్నాను అనేటటువంటి ఆ భ్రమను విడిచేస్తే, చేయగలిగింది చేసు కుంటూ వెళితే చాలు. ఫస్ట్ స్టెప్ ఇది. పరమాంకము కాదు ఇది. మొదటిమెట్టు. కాని ఆ మొదటిమెట్టు మీరుఎక్కిస్తే ఎస్కలేటర్ ఎక్కినట్లే. తర్వాత మెట్లు మీరు ఎక్కక్కర్లేదు. ఎస్కలేటర్ ఎక్కించేస్తుంది. కాని ఆ మొదటిమెట్టు ఎక్కకుండా ఎక్కేదా వద్దా? ఎక్కేదా వద్దా? ఎక్కేదా వద్దా? వదిలేయండి ఇవాళ.

మేం వదల్లేం మాష్టారు? పోనీ నన్ను వదిలేయండి. రెండే మీకు ఆల్టర్‌నేటివ్స్ మిమ్మల్ని మీరు వదులుకోగలుగుతే నేను మిమ్మల్ని పట్టుకుంటా. లేకపోతే నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేసేది ఏంటీ అంటే నన్ను వదిలేయండి. ఎంచేతంటే నేను చెప్పాను కదా, నేను చేసేటటువంటి కార్యక్రమాలకు అడ్డు వస్తున్నాయి అవి. ఊరికే.............. మీకు తెలీదు మాష్టారు, అంతా గురువు మీద వదిలేసాం! అయినా.........మళ్ళా అయినా ఏంటి? మళ్ళా అయినా ఏముందక్కడ? చాలా బాధలో ఉన్నాం మాష్టారు! గురువుకి తెలీదా? చాలా కష్టాల్లో ఉన్నాం మాష్టారు! గురువుకి తెలీదా! ఆ సమర్పణ! ఏ గురువుకి? శ్రీరామశర్మ ఆచార్యకి కాదు, సి.వి.వి.కి కాదు, సత్యసాయికి కాదు, షిర్డీసాయికి కాదు. ఇవన్నీ బయట మనం

ఏర్పరచుకున్నటువంటి పెగ్గులు. అసలయిన గురువెవడు? మీ లోపల ఉన్నటువంటి సమర్పణా భావం. అది లేకపోతే ఏ గురువూ ఏమీ చేయలేడు. అది ఉంటే అందరు గురువులు మీ మీద పడతారు. ఆ చిన్న రహస్యం అర్థం చేసుకోండి ఈ రోజు.

**నిరంతర గురు సాన్నిధ్యాన్ని అనుభవించే వారికే నాతో ప్రయాణం సాధ్యం**

ఈ రోజు ఆ సమర్పణా భావాన్ని అర్థంచేసుకున్న తర్వాత, బాధ్యతలు వదిలేసి నాకు ఆ దేవుడు కనిపిస్తున్నాడు, వీడు కనిపించాడు, వాడు కనిపించాడు అనేటటువంటి ప్రగల్భాలు ఉన్నాయే ఎందుకూ పనికి రావవి. మీ జీవితంలో మార్పులేకపోతే కనిపిస్తే ఏంటిట? వెంకయ్యస్వామి చాలా స్పష్టంగా చెప్పాడు, మైసూర్ మహారాజా రోడ్డు మీద వెళుతున్నాడయ్యా. చూశావు, అయన నీ వేపుచూశాడో లేదో గూడ తెలీదు. చూశాడు. ఏం చేస్తాడు? ఆయన ఏంచేయడు. మైసూర్ మహారాజా వెళ్ళాడు, చూశావు. ఏం చేస్తాడు? ఇందిరా గాంధీని చూశావా? చూశాను. నా స్నేహితుడొకతను నాకు మినిష్టర్లందరూ తెలుసన్నాడు. సరే అయితే పద అన్నాను. నాకు తెలుసుగాని, వాళ్ళకి నేను తెలీదు గదా అన్నాడు. అలాగే గురువుల అందరి పేర్లూ మనకి తెలుసుగాని, గురువులయొక్క ఆ సమర్పణా భావం ఏదీ ఎక్కడా కనిపించడం లేదు. ఏదో కామాలు, ఫులుస్టాపులు పెడతాం. కామాలు, ఫులుస్టాపులు పెట్టడానికి ఇంక టైము లేదు. గంగలో దిగటమే. దూకేయటమే. దూకేశాక ఏమవుతుంది మాష్టారు? మునిగిపోతాం. ఏమవుతాం?

రామకృష్ణ పరమహంస చెప్పాడొకటి, ఉప్పుతో చేసినటువంటి ఒక బొమ్మ సముద్రంలో దూకిందట. దూకేక ఏమవుతుంది? భలేగ ఉంటుంది. అదేమవుతుందో మనకి గూడ అదే అవుతుంది. దూకగలిగితే. దూకలేకపోతే నేనిచ్చిన సలహా ఏంటంటే గాభరా పడకండి. ప్రయత్నించండి. మరి ఈ ప్రయత్నం ఎలా ఉండాలి? సంవత్సరానికి ఒక పూట చేస్తే చాలా మాష్టారు, ఒప్పుకోన్నను. మీకు కేవలము నెలకి మూడురోజులు మాత్రమే సెలవు ఇస్తున్నాను దీనికి. 10వ తారీఖు, 20వ తారీఖు, 30వ తారీఖు, లేకపోతే 1 నుంచి 9, 11 నుంచి 19, 21 నుంచి 29 వరకు ఈ సాధన, ఏంచేసినా ఇదే. అన్నం తింటున్నా గురువు గుర్తుండాలి మీకు. ఇంక మీ బాధలు అవీ మీరు చెప్పారో నేను వినను. నాకు అనవసరం. ఎంచేతంటే నేను చేతకానివాడ్నని నేను చెప్పుకున్నా. నాకు చెప్తే నేను ఏం చేసేది? బాబోయ్ సీరియస్ కేసు. ప్రైవేటు డాక్టరు పనికి రాడు. గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్ళిపోండి అని చెప్తున్నాను నేను.

ఆ సర్వసమర్థత్వం ఉన్నటువంటి, సర్వవ్యాపి అయినటువంటి, సర్వజ్ఞుడు అయినటువంటి గురువుని హృదయంలో నింపుకోండి. ఆ నింపుకున్నస్థాయి ఈ క్షణం నుంచి కంటిన్యూస్‌గా ఉంచుకోండి. ఎంత వరకు? ఈ శరీరం వదిలేంత వరకు. అంతకంటే తక్కువ ఉన్నవాళ్ళు నాతో కలసి ఇంక ప్రయాణం చేయలేరు. మరవుతే ఏం చేయాలి మాష్టారు? మ్యాగజైన్సు వస్తూ ఉంటాయి, పుస్తకాలు వస్తూ ఉంటాయి. చదువుకుంటూ ఉండండి. ఆ పుస్తకాలు, ఆ మ్యాగజైన్సు బట్టి మీరు ఎంత ముందుకెళ్ళగలుగుతారో అంతముందుకు వెళ్తూ ఉండండి, నాకేం అభ్యంతరం లేదు. ఎంచేతంటే ఆ నిరంతర స్మరణలో ఉన్నటువంటి వాళ్ళని గుర్తు పెట్టుకోవడమే నాకు కష్టమవుతోంది. వాళ్ళు అయిదారుగురు ఉన్నా నాకు చాలు. ఎంచేతంటే అయిదారుగురు ఉన్నా చాలు నాకు అంటంలో నా సామర్థ్యాన్ని చెప్పుకుంటున్నాను. చేయగలియేవాళ్ళు లక్షల మందిని మోయగలరు. కాని ఏం కావాలో అర్థమవుతోంది గదా! ఈ క్షణమునుంచి ఆ నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములోని మెంబర్సు మీరు.

**ఆశ్రమాల ద్వారా వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి**

ఒక రిక్వెస్టు ఏంటీ అంటే నాది, కొన్ని ఆశ్రమాలు స్టార్ట్ చేశాం మనం. ఈ ఆశ్రమాల్లో మీకు దగ్గరగా ఉన్న వాటిల్లోకి వెళ్ళి మీరు చేయండి. జనరల్ టైం టేబుల్సు మీకు ఇచ్చాను.

ఏం చేయాలి మీరు, ఈ 1 నుంచి 9,11 నుంచి 19, 21 నుంచి 29 ఖచ్చితంగా మీకు దగ్గరగా ఉన్నటువంటి ఆశ్రమాలకి మీలో వీలున్నటువంటి వాళ్ళు వెళ్ళాలి. హమ్మయ్య,మాష్టారు వీలున్నవాళ్ళు అన్నారు కనక నేను బ్రతికతపోయా. నాకు వీలవదు. మీ ఖర్మ. దానికి నేనేం చేయలేను. అవకాశం ఇచ్చాను. **ఇంతకంటే మంచి అవకాశం మీకు మాత్రం రాదు. తర్వాత తర్వాత మనకంటే గొప్ప ఆధ్యాత్మిక స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తులు అక్కడ చేరుతారు.** చేరిన, తర్వాత నేను వస్తాను.....నాకు బాగా గుర్తు, నాగార్జున యూనివర్సిటీలో LLB స్టార్ట్ చేసినప్పుడు అక్కడున్నటువంటి లెక్చరర్సు బ్రతిమాలుకున్నారు. బాబూ లా ఉంది, జాయిన్ అవ్వండి అంటే అంటే ఎవడూ జాయినయ్యే వాడు కాదు. ఇప్పుడు 70 మార్కులు వచ్చినా లాసెట్ వ్రాయాలి మీరు. ఇప్పుడేమో బ్రతిమాలుకుంటున్నారు, చేతకాక కాదు గురువులకి. అవకాశం ఇద్దామని. మీరేదో ఊడబొడి చేస్తారు, మనమేదో చాలా గొప్పవాళ్ళం అని కాదు గురువు గారు చెప్పింది. అవకాశం ఇద్దామని. ముందు అవకాశం ఎప్పుడూగూడ తక్కువస్థాయిలో ఉన్నటువంటి వాళ్ళకే ఇవ్వబడుతుంది. ఇవ్వబడింది.

**ఆశ్రమాల్ని ఉపయోగించుకోవటానికి సిద్ధంగా ఉన్న 13 మానవేతర జాతులు**

ఆశ్రమాలకి పునాది రాళ్ళు వేశాం. ఆ ఆశ్రమాల్ని మీరు ఆశ్రమంగా తీర్చిదిద్దుతారో లేదా చాలా గొప్ప గొప్ప పుణ్య స్థలాలు చాలా వెగటు పుట్టించే స్థాయిలో ఉన్నాయి. స్వయంగా ఇంద్రుడు, సూర్యుడు తవ్వినటువంటి చెరువులో నేను స్నానం చేశాను. అది తలుచుకుంటూ ఉంటే ఇప్పటికీ వాంతి వస్తోంది నాకు. అరసువిల్లి. ఇప్పటికీ వాంతి వస్తోంది. అంచేత పుణ్యక్షేత్రాలను మీరు పుణ్యక్షేత్రాలుగా ఉంచుకోగలుగుతారో, మనం నిర్మించు కున్నటువంటి ఆశ్రమాలను మీరు ఆశ్రమాలుగా మారుసారో, వెగటు పుట్టించే స్థలాలుగా మారుస్తారో మీ యిష్టం. సూర్యుడు యొక్క సిద్ధక్షేత్రాన్నే తగలెట్టుకున్నాం మనం. సింగంకొండ దగ్గర కొన్ని వందల ఎకరాల్లో ఉంది చెరువు, భవనాశిని. స్నానం చేయటానికి వీల్లేదు. అంత గొప్ప వాళ్ళం మనం. కాని ఆయన పేరు ఏంటటే ప్రసన్నాంజనేయస్వామి. నువ్వు ఎప్పుడూ ప్రసన్నంగా ఉండాలయ్యా అని ఆయనకి ఆ పేరు పెట్టాం. చచ్చాడు ఆయన. ఆయనకా విశేషణం పెట్టాం గదా అంచేత ఆయన కోపం తెచ్చుకోలేడు. మనం చాలా తెలివైనవాళ్ళం, గురువుకే నామాలు పెట్టగలం. అంత పరమ చెత్తగా ఉన్న కొలను ప్రక్కనే ఉన్నా గూడ భక్తులం మనం. అంచేత ఈ ఆశ్రమాల్ని అలాగే మారుస్తారా మీరు, మార్చుకోండి నాకేం అభ్యంతరం లేదు. కాని ఆ ఆశ్రమాల్ని మీరు ఉపయోగించుకోలేకపోతే మానవజాతి కాకుండా ఇంకా 13 జాతులు ఉన్నాయి. కంటికి కనిపించనటువంటి జాతులు. అవి ఉపయోగించు కుంటాయి. మీ ఇష్టం. అది.

**ఆంధ్రా నుంచే ఈ తరంగాలు వెళ్తాయి**

కాని ఆ చాన్సు ఉందే, ఆంధ్రప్రదేశ్‌కి ఎందుకు ఇవ్వబడిందో నాకు మాత్రం తెలీదు. కాని ప్రిడిక్షన్సు ఉన్నాయి. **అంటే 5000 సంవత్సరాల నుంచి గూడ ఆంధ్రా మీదే కాన్సన్‌ట్రేట్ చేస్తారు, ఈ ఆంధ్రా నుంచే ఈ తరంగాలు వెళ్తాయి అని ప్రిడిక్షన్సు ఉన్నాయి.** దానికి కావలసినటువంటి బేక్‌గ్రౌండ్, కావలసినటువంటి పుస్తకాలు, దానికి కావలసి నటువంటి సాధనా మార్గాలు మీకు అందించే బాధ్యత నాది. ఆశ్రమాలను ఆశ్రమాలుగ తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆశ్రమవాసులది.

దమ్మున్న వాళ్ళు మీలో ఏవరైనా ఉంటే ఆశ్రమంలోకి వెళ్ళిపోండి. అక్కడ జీవించండి. ఏం, ఎందుకు వెళ్ళలేరు మీరు? మౌంట్ అబూకి వెళ్ళగలరు, కైలాసానికి వెళ్ళగలరు, చైనీస్ వాళ్ళపెర్మిషను తీసుకుని మానస సరోవరానికి వెళ్ళగలరు. కాని ఇక్కడ ఆశ్రమాలు పెట్టాం వెళ్ళండ్రా అంటే వెళ్ళలేం. వెళ్ళారో కొట్టుకు ఛస్తారు. వాడుంటే నేను వెళ్ళను మాష్టారు, వీడుంటే నేను వెళ్ళను మాష్టారు. శుభం, మీ యిష్టం. నాకు ఆశ్రమాలతో ఏమీ సంబంధం లేదు. ముందే చెప్తున్నాను నేను. మరి ఆశ్రమాలతో నాకున్న సంబంధం ఏంటి? ఆ ఆశ్రమాలలో ఏ విధమైనటువంటి కార్యక్రమాలు జరగాలో, ఆ కార్యక్రమాలకి తగిన రూపకల్పన చేసే బాధ్యత నాది. ఆ ఆశ్రమాలలో రేపు జూలై 1 నుండి ఆ డేట్‌లలో ఆ కార్యక్రమాలు జరిపించే బాధ్యత మీది.

**మీ సంకల్ప బలం ఉంటే ఆశ్రమాలకి గురువుల సహకారం**

ఎంత మందికి చెప్పావో మాష్టారు, ఆశ్రమానికి ఒక్కడూ రావటం లేదు. అంత బాగా చెప్పారన్న మాట. అంతకంటే నా కామెంట్ ఏం ఉండదు. మేం చాలామందికి చెప్పాం మాష్టారు, ఒక్కడూ కదల్లం లేదు.నువ్వెందుకు కదల్లేవయ్యా అని అడుగుతున్నాను. నా దగ్గర కొచ్చి చెప్తే అదీ ప్రమాదం జాగ్రత్త. ఆ ఆశ్రమాలయొక్క విశిష్టతను అర్థంచేసుకోండి. ఆ ఆశ్రమాలయొక్క విశిష్టత మన కార్యకర్తలకి ముఖ్యంగా ఆ ఆశ్రమాలకి బీజారోపణ చేయించటానికి ఎన్నుకోబడ్డ వ్యక్తులు, వాళ్ళ కర్మ, వాళ్ళు ఇది వరకు చేసినటువంటి సత్కర్మలు, ఇదివరకు గురువుల దగ్గర వాళ్ళు చేసునటువంటి సేవలకు ప్రతిఫలంగా వాళ్ళకి ఈ అవకాశము మొట్టమొదట ఇవ్వబడింది. అవకాశం అయితే గురువులు ఇస్తారు తప్ప దానికి కావలసినటువంటి పరికరాలను మీరు సృష్టించుకోవాల్సిందే. శ్రీరామశర్మ ఆచార్య లైఫ్ హిస్టరీ చదవండి, మేడమ్ బ్లావెట్స్కి లైఫ్ హిస్టరీ చదవండి. ఎన్ని ఆర్గనైజేషన్స్ వాళ్ళు స్టార్ట్ చేశారో, వాళ్ళు స్టార్ట్ చేసిన ఆర్గనైజేషన్స్‌కి

పట్టిన దుర్గతి కూడ మీరు చూసుకోండి. సమర్ధగురు రామదాస్ 700 మహావీరుడి యొక్క టెంపుల్స్ కట్టాడని చదువుతాం కదా! ఒక్కటి బందరు దగ్గర ఉందని తెలుసు నాకు. దాని పరిస్థితి ఎలా ఉందో నాకు తెలీదు. గురువుగారు 24,000 శక్తి పీఠాలుపెట్టారు. భగవంతుడికి తెలియాలి వాటి పరిస్థితి ఎలాగుందో. కాని స్వయంగా ఆయన నోట్లోంచి నేను విన్న మాటలు, ఆయన వ్రాసిన మాటలు ఏంటంటే చిరిగిపోయిన కంబళిలో పనికొచ్చే ముక్కలు ఏవైనా ఉన్నాయా అని వెతుక్కుంటున్నాను అన్నాడాయన. శ్రీరామశర్మ ఆచార్య స్వయంగా **ఆయన 2400 శక్తి క్షేత్రాలకు వెళ్ళి,** ఆయన పెట్టిన శక్తి క్షేత్రాలు, **ఆయన** సోకాల్డ్ శిష్యులు పెట్టినటువంటి క్షేత్రాలకి వెళ్ళే, ఆయన యొక్క ఆవేదన ఏంటీ అంటే ఎందుకు ఇవి, ఇలాంటి శక్తిక్షేత్రాలా నేను పెట్టించింది అని మూళ్ళొరోజులు పాటు ఆయన ఆహారం తీసుకోలేదు. అంతకం·· గొప్పశక్తి నాకు ఉంది అని నేను అనుకోను. కాని అంతకంటేగొప్పశక్తి మీ సంకల్పంలో ఉంది, అది గ్యారంటీ అది. మీరు ·ంకల్పం చేసుకుంటే ఈ గురువులందరి సహకారంతో ఈ ఆశ్రమాలన్నీ గూడ పల్లవించి పుష్పిస్తాయి. కాని ఈ ఆశ్రమాలను మిగతా ఆశ్రమాలుగా మీరు చేయకండి.

### సంవత్సరం లోపల ఆశ్రమాలు నిర్మించండి

ఈ కార్యక్రమాలు చేస్తున్నటువంటి వక్తులు, వాళ్ళు బాధ్యత ఎగ్గొట్టే, వాళ్ళ కుటుంబ బాధ్యతల్ని ఎగ్గొట్టి ఈ ఆశ్రమానికి వెళ్ళి కూర్చున్నారు అని తెలిస్తే ముందే చెప్తున్నాను ఓపెన్‌గా, అది నా బాధ్యత కాదు. మీరు చూసుకోండి అది. నేనేం చేస్తాను. హిపోక్రసీ వద్దు. కనీసం **ఆధ్యాత్మికతలో అయినా హిపోక్రసీ** వద్దు. ఉంటే చేయండి. లేకపోతే వదిలేయండి. ఎవడు బలవంతం పెడుతున్నాడు మిమ్మల్ని? బలవంతంగా చేయకండి. ఇదేదో నా కోసం, ప్రక్క వాళ్ళింటి కోసం చేయకండి. నచ్చితే చేయండి. కాని నచ్చింది **అని చెప్పినవాళ్ళ** ప్రవర్తన నాకు నచ్చినట్టు కనిపించాలి. ఆ ఆశ్రమాలలో, రాబోయే సంవత్సరం లోపల మీరు ఆశ్రమాలు నిర్మించండి. ఆ ఆశ్రమాలలో కావలసిన సాధనా విధానాలు, వ్యవస్థ నేను చూసుకుంటాను. ఈ రెండు బాధ్యతలు మనం పంచుకోగలుగుతే 1999 జూలై నాటికి ఋషుల కార్యక్రమాలకి మనం పూర్తిగ ఒక స్వరూపాన్ని ఇచ్చినట్టే. దాని తర్వాత అది సెల్ఫ్ సస్టైనింగ్ అయిపోతుంది, దానంతట అదే నడవటం మొదలెడుతుంది.


### వృధ్వీమాత దీక్షా కార్యక్రమంలో-నా సత్సంకల్ప...

ఇదంతా కాకుండా మీలో చాలామందిని నేను దోష·· నిలబెట్టాల్సి వస్తుంది. టి.వి. ఎఫెక్ట్. ఆప్ కి అదాలత్ చూ· చూసి నాకు అలవాటయిపోయింది ఏంటీ అంటే ఎప్పు··, ఎన్ని సంవత్సరాల క్రిందటో, ఎన్ని జన్మల క్రిందటో, ఎన్ని రోజుల క్రిందటో ఓ దీక్ష తీసుకున్నాం మనం. ఆ దీక్షలో కొన్ని పత్రాలు గూడా పంచాం, నా సత్సంకల్పము అని.

మీ సత్సంకల్పాల యొక్క కల్పం ఎంత పాకాన పడిం· నాకర్థం కాలేదు. చూస్కోండది. రివైజ్ చేసుకోండి. ఆప్ · అదాలత్తే అది. మీ హృదయానికి మీరే సాక్షులు. దాన్ని రో·· చదువుకోమని, ఫ్రేమ్ కట్టించుకోమని చెప్పాను నేను. ఈ పాటి· **మీలో అందరికి కంఠత వచ్చేసుంటుంది!** రోజూ చదువుత· ఉంటే సహజం కదా! కంఠతా వచ్చేశాక అందులోని ప్రతీ **శబ్దానికి మీకు అర్థం తెలిసిపోయింటుంది!** సహజం కదా. ప్రతీ శబ్దానికి అర్థం తెలిసిపోయాక అందులో ఉన్నటు. ప్రతీ గురువుకి మనం ఒక ఎడ్జెక్టివ్ (విశేషణం) తగిలించాం. **అంచేత ఆ గురువు ఏ స్థాయివాడో మీకు అర్థమయి పోయింటుంది!**

**అంతే కాకుండా వృధ్వి** అనేటటువంటి గ్రహం యొక్క **ఆత్మతో** మీరు సంబంధం పెట్టుకున్నారు. సంబంధం పెట్టుకుని ఆ ఆత్మ ఏదో దీక్ష తీసుకోబోతోందిట. ఆ దీక్షగూడా మీకు అర్థముయిపోయింది. మనము మన యొక్క ఔదార్యవశాన్నా, ఆ తల్లి మనని ఇన్నాళ్ళు పోషించింది కనుక **ఆ తల్లి తీసుకోబో·· దీక్షలోగూడ మనం పాలుపంచుకోవటానికి ·వలసిన సన్నాహాలన్ని చేసేశాం!** ఆ సన్నాహా·· ఏ విధంగా చేసుకున్నారో, ఏం సన్నాహాలు చేశారో, ఆ దీక్ష ఏమిటో తరువాత ఎప్పుడైనా మీకు ఓపిక ఉంటే కొంచెం గుర్తుచేసుకోండి. మీలో చాలా మందికి ఆ దీక్ష అర్థమయింది, అయ్యింటుంది! నాకేం తెలుసు, చెప్పాల ఏంటి నాకు. ఋషుల యొక్క దీక్ష ఇద్దాం ··· ·· సుబ్బయ్య అడిగాడు నన్ను. ఇచ్చేస్తానయ్యా దీక్ష, ఇ·· కేముంది? కాని వీళ్ళు భూమి యొక్క ··ని ·· టానికి చాలా **బిజీగా** ఉన్నారు. ··కో ·హట్ **కార్యక్రమ** పెడితే వాళ్ళు చేయలేరు అన్నాను. **అంచేత ఆ ఎక్స్ట్ర బర్డెన్ మీ మీద** పెట్టలేదు. ఒక్కసారి ఆ సత్సంకల్పమ లాంటిది ఏదో మనంతీసుకున్నామే, కనీసం ఈ **అయిదారునెలల్లో** ఆ సత్సంకల్పం గురించి కూడా మనం ఆలోచిద్దాం.





### మాష్టార్ని ఆనందపర్చటానికి చిన్న చిన్న చిట్కాలు

ఇవన్నీ మనసులో ఉంచుకుని ఇది అర్థం కాలేదు మాష్టారు, అది అర్థం కాలేదు మాష్టారు అని మాత్రం దయచేసి నన్నేమీ అడక్కండి. ఇంత చెప్పినా అర్థం కాలేదు అంటే ఇంక అర్థం కాదు.

అర్థం కాలేదు అనేం కాదు, అర్థం కాలేదు అంటే చాలా తేలికగా మీరు నన్ను వదిలించేసుకోవచ్చు. అర్థం కాలేదు! వెరీగుడ్. కీపిట్ అప్. ఏం చేస్తారో మీ యిష్టం! ఇంత స్పష్టంగా చెప్పాక మీరు ఏం చేయదల్చుకున్నారు అన్నది చాలా ఇంపార్టెంట్. ఏం చెయ్యాలి, ఎలా చెయ్యాలి?

18 యేళ్ళ బట్టి నాతో ఉన్నటువంటి ఒక ·· ··తుడు మొన్న కలిశాడు.

"అంతా బాగానే ఉందిగాని ······, నన్ను ఏం చేయమంటారు?" అన్నాడు.

భలే ఆనందించాను నేను.

................... స్వస్తి.................



## జులై నెలలో స్వర్ణయుగ సైనికులు

1. శ్రీమతి పి. భువనేశ్వరి - వేటపాలెం
2. శ్రీ ఎ. గోపాలరెడ్డి - హైదరాబాద్
3. శ్రీమతి ఎ. శ్యామలాదేవి - విజయవాడ
4. శ్రీ ఎన్.వి. సూర్యకుమార్ - హైదరాబాద్
5. శ్రీ వి. వెంకటేశులు - అనంతపురం

## స్వర్ణయుగపు ఉషోదయములో యోగులుగా భాగస్వాములవండి

డాక్టర్ విద్య తెలుసున్న వ్యక్తిని డాక్టరని, ఇంజనీరింగ్ విద్య తెలుసున్న వ్యక్తిని ఇంజనీర్ అని ఎలా అంటామో, అదే విధంగా అఖండ మండలాకారమైన ఆ భగవత్ చేతనత్వముతో నిరంతర సంబంధాన్ని కలిగిఉండే విద్య తెలుసున్న వ్యక్తి యోగి. యోగము అనేది ఒక మానసిక స్థితి. ఆ మానసిక స్థితి తెచ్చుకోవటానికి అత్యంత అనువైన ఈ యుగసంధి కాలము 2000 వరకూ మాత్రమే ఉంటుంది.

★ ★ ★

ఈశ్వరుడు మానవుడు చేస్తున్న పనులయొక్క మంచి లేదా చెడు కర్మఫలాలను ప్రసాదిస్తూ ఉంటాడు. గురువు మానవునికి అతడున్న పరిస్థితి నుండి ముందుకు వెళ్లటానికి అవసరమైన మార్గదర్శనం చేస్తూఉంటాడు. గురువు, గోవిందుడు ఇద్దరూ ఒకేసారి వస్తే, ఇతను గోవిందుడు అని తెలియచెప్పిన గురువుకే మొదట నమస్కరిస్తానంటాడు కబీరు.

★ ★ ★

సాధారణంగా గురువు, ఈశ్వరులలో ఎవరో ఒకరి ప్రభావం మాత్రమే మనిషి జీవితంలో ఉంటుంది. కాని ఈ యుగసంధి కాలంలో ఇద్దరి ప్రభావాలు ఒకేసారి కలుగుతూ ఉంటాయి. ఒక వైపు ఈశ్వరుడు కర్మఫలాలను (మంచి లేదా చెడు) వెంటనే ప్రసాదిస్తూ ఉంటే గురువు తక్షణమే ఆ పరిస్థితుల నుండి ముందుకు వెళ్లటానికి మార్గదర్శనం చేస్తూ ఉంటాడు. మౌనంతో ఆ మార్గదర్శనాన్ని పట్టుకోగలం.

★ ★ ★

హిమాలయాలలో ఋషిమండలిముందు ఈనాడు ఉన్న సమస్య ఏమిటంటే అసలు పృథ్వీగ్రహము యొక్క అస్థిత్వము ఉంటుందా, ఉండదా అనేది. ఏక్షణంలో అయినా ప్రళయం సంభవించటానికి అవకాశమున్న ఈ భయంకర పరిస్థితుల నుండి పృథ్వీగ్రహాన్ని రక్షించటానికి కనీసము 1000 మంది యోగపురుషుల అవసరం ఏర్పడింది. యోగుల గురించి ఏ అద్భుతాలు మనం విని ఉన్నామో అటువంటి 1000 మంది యోగుల్ని తయారుచేసే ప్రక్రియ ఈనాడు చాలా వేగంగా జరుగుతోంది.

★ ★ ★

ప్రతి 24 కోట్ల సంవత్సరాలకి పృథ్వి తన పరిణామ క్రమంలో ఒక బిందువు వద్దకు చేర:_ంటుంది. అటువంటి పరిస్థితి ఈ 2000 సంవత్సరము నాటికి మరల ఏర్పడుతోంది. ఈ పరిణా' క్రమము చక్రీయగమనములో ఉన్నప్పటికి ఎదుగుదలతో కూడుకొని ఉండటం వలన (స్పైరల్ గమనము) 24 కోట్ల సంవత్సరాల తర్వాత మరలా 2000 నాటికి సంభవించబోతున్న ప్రళయం నుండి పృథ్వి చాలా దగ్గరకువెళ్లి తప్పించుకుంటుంది. ఇది మనద్వారానే (భారతీయుల ద్వారానే) జరుగబోతోంది. ఈ కాలంలో పుట్టిన మనమందరము కారణజన్ములమే. 2000 జనవరి 1 నాటికి సూర్యునియొక్క విశ్వకర్మ కిరణాలతో భూమియొక్క వాతావరణమే స్వర్గతుల్యంగా మార్చబడుతుంది.

**- డా॥ యమ్. శ్రీరామకృష్ణ**

(1-7-98 నుండి సుకృతవిల్లాలో జరుగుతున్న నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములో మాష్టారు యిస్తున్న ఉపన్యాసముల నుండి)

Printed & Published by Editor P. SITA RAMUDU, SWARNAYUGAMU, Gayatri Building Constructions, Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, BHIMAVARAM, W.G. Dist. Pin - 534 202.

# స్వర్ణయుగము



### వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 అక్టోబరు 1998 సంచిక - 9



మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.



# శ్రీరామకృష్ణ సందేశం

సుకృతవిల్లా, 50,
వేణుగోపాలనగర్, గుంటూరు-4.
తేది. 1-10-98

**నా ఆత్మీయ యుగసైనిక మిత్రులారా,**

నవరాత్రి సుసంపన్నమైనది. మనకు తెలిసినా తెలియకున్నా కొన్ని అద్భుతాలు జరిగాయి. ఏమిటీ అద్భుతాలంటే శ్రీశైలం విలువ తిరుపతి కంటే మెల్లి మెల్లిగా పెరిగింది. (అంటే తిరుపతి విలువ తగ్గుతుందని కాదు దాని విలువ దానిదే.) దానికి బీజాలు ఈ నవరాత్రులలో పడినవి. శ్రీశైలం అంటే ఏమిటో తెలియని మానవజాతి దాని ప్రాముఖ్యత రానున్న కొన్ని నెలల్లో చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. దానికి కావలసిన పునాది ఈ నవరాత్రుల్లో పడింది.

రెండవ అద్భుతం అంతర గ్రహయాత్రకి పునాది పడింది. ఎలా పడింది? ఎప్పుడు పడింది? నేనేం చెప్పలేనిపుడు శ్రీశైలంలో వున్న పృథ్వీ గ్రహ మూలాధార (ఇష్టకామేశ్వరి) జాగరణతో పాటు అంతర గ్రహాలకు చాలా మంది వెళ్ళగలరు చంద్రగ్రహ యానం చేయాలంటే అమెరికాలోని నాసా కేంద్రంలో 4 సంవత్సరాలపాటు చాలా తీవ్రమైన ట్రెనింగ్ పొందాలి. మామూలు ట్రెనింగ్ కాదు, ఒళ్ళుహూనం అయ్యే ట్రెనింగ్ పొందాలి. అంతర్ గ్రహ యాత్రకు ట్రెనింగ్ పొందాలి అనే విషయానికి బీజాలు ఈ నవరాత్రులలో పడిపోయాయి. దీపావళి లోపు దీని గురించి పేపర్ల ద్వారానో లేక వేరే దాని ద్వారానో తెలుస్తుంది. ఈ 9 రోజులలో ఇతర గ్రహాలకు మన సాధకులలో కొంతమంది వెళ్ళివచ్చారు గ్యారంటీగా. ఇది మాకు ఎలా తెలుస్తుంది మాష్టారు? మీ జీవితాలలో ఊహించని మార్పులు జరుగుతున్నాయంటే మీరు ఇతర గ్రహాలకు వెళ్ళి వచ్చినట్లే. నేను వెళ్ళాలంటే ఎలా మాష్టారు? మీ మానసిక దృక్పధంలో మార్పురావాలి మీరు శరీరధారులుగా ఉన్నారు. బాధలు వచ్చినా ఆ బాధలు మీ శరీరానికే తప్ప మీకు కాదు అనే భావన స్థిరంగా ఉండాలి. ఈ విధమైన మానసిక స్థితి ఉంటే మీరు అంతర గ్రహయాత్రకి అర్హత సంపాదించినట్లే. మీ జీవితంలో మీరూహించని సంఘటనలు జరిగితే మీరు వెళ్ళి వచ్చినట్లే.

ఇంకొక అద్భుతం, మీరు వూహించలేని, నమ్మలేని అద్భుతం ఏమిటంటే మానవ శరీరధారులంతా శరీరధారులు కాని జీవాత్మలు కూడా ఆధ్యాత్మిక జగత్తులో మొదటిమెట్టు దాటారు. మీరు చేసిన ఈ నవరాత్రి సాధన మానవజాతికి ఇంతటి మహోన్నతను అందించిదంటే అదో గొప్ప. నేనెప్పుడూ చెపుతుంటాను గదా, మా తాతగారు ఆయన బావమరిది కలిసి 100 ఉపవాసాలు చేసారు. అందులో 99 మా తాతగారి బావమరిది చేసాడు. ఒకటి మా తాతగారు చేసారు. కానీ 100 ఉపవాసాలు చేసిన ఘనత యిద్దరికీ కలిపి లభించింది. ముఖ్యంగా అష్టమినాడు రాత్రి జరిగిన మార్పు మానవ శరీరధారులందరిని ఆధ్యాత్మిక జగత్తులో మొదటిమెట్టు ఎక్కించింది. దానికి నవరాత్రులలో ప్రూఫ్స్ ఇక్కడే లభించాయి.

ఇంకొకటి ఏం జరిగింది? ఇతర లోకాల నుండి.... ఇది కొంచం తికమక. కానీ మీరు జాగ్రత్తగా అర్థం చేసుకుంటే మీలో కొందరిలో దానికి కావలసిన బీజాలు ఉన్నాయి. గత ఎన్నో జన్మలుగా దాన్ని సాధించుకోవటానికి ఆత్మాహుతి ప్రయత్నాలు కూడా చేసారు. ఏమిటంటే ఈ ఒకటిన్నర సంవత్సరాలలో పృథ్వి స్వయంగా దీక్ష



...కోబోతుంది. అది ఎలా తెలుస్తుందీ అంటే మన శరీరం మీద అనేక బాక్టీరియాలు ఉన్నాయి. కంటికి కనిపించనంత ...న్నవి. 98.4 డిగ్రీల వేడి ఈ శరీరం నుండి బయటకు వస్తూంటే ఆ బ్యాక్టీరియాలు ఏమను కుంటున్నాయి? ఇక్కడో ...ద్ద సూర్యుడున్నాడు. అందువలన ఇంత వేడి వస్తోంది అని. మీరు డిగ్రీ పుచ్చు కున్నారు, ఆ బాక్టీరియాకు అర్థం ...దు. ఎందుకని? అది అంత చిన్నది. దాని పరిధి అంతవరకే. అలాగే మనం కూడా పృథ్వి మీద నివశిస్తున్న ...క్టీరియాలమే. పారసైట్‌లమే. భూమి ఈ 9 రోజులలో క్రొత్త దీక్ష తీసుకుంది. మరి మానవులకర్థం కాలేదు కదా! ...రి మీరు డిగ్రీ తీసుకుంటే బ్యాక్టీరియాకు అర్థం అవుతుందా? అలాగే ఇది. మరి మనకు ఎలా అర్థం అవుతుంది? ...మి ఎలా పుట్టింది? అది మనలను ఎలా భరిస్తుంది? అని పృథ్వి గురించి ఆలోచించే వారికి పృథ్వి యొక్క ఆత్మతో ...గ్గర సంబంధం ఉంటుంది. కనుక మన కర్థం అవుతుంది.

ఇన్ని మార్పులు తెచ్చిన ఈ నవరాత్రి కొన్ని క్రొత్త బాధ్యతలు కూడా తీసుకువచ్చింది. శ్రీశైలం నాలుగు ...రాలను సాధకులకు అనుకూలంగా మర్చటం. త్రిపురాంతకం, ఉమామహేశ్వరము, అలంపురం, సిద్ధవటంలలో ...టి ధర్మకర్తలతో, పూజారులతో సంబంధం పెట్టుకొని అక్కడ అభివృద్ధి పథంవైపు నడవడం. ఈ నాలుగు క్షేత్రాలూ ...లా ధారం (శ్రీశైలం)నకు వున్న 4 దళాలకు ప్రతీకలు మాత్రమే. ఇంతేకాక శ్రీశైలం నుండి తిరుపతికి వెళ్ళే ...రిమధ్యలో 5 సిద్ధక్షేత్రాలున్నాయి. అన్ని క్షేత్రాలలో ఆసుపత్రులు రావాలి. ఖచ్చితంగా అవి ఏర్పడతాయి. ఏ ...క్రానికి సంబంధించిన జబ్బులు నయం చేయటానికి ఆ చక్రం వద్ద ఆసుపత్రి పనిచేస్తుంది. వీటిపై మీకున్న అవగాహన ...కే కాకుండా ఇతరులకి పంచగలిగితే ఆ స్థలాలలో హాస్పటల్స్ నిర్మాణం చేయగలరు.

ఇది 1971 లోనే మొదలు పెట్టబడినా... ఈ నవరాత్రికి అది చాలా అద్భుత రూపం దాల్చింది. భూమి దీక్ష ...సుకున్న ఈ తరుణంలో, మానవులంతా ఆధ్యాత్మిక జగత్తులో మొదటి మెట్టు ఎక్కిన ఈ తరుణంలో కొన్ని ...లమంది దివ్య శరీరధారులు భూమి చుట్టూ ఒక వలయంగా ఏర్పడ్డారు. రాబోయే రెండున్నర సంవత్సరాలలో ఆ ...వ్య శరీరధారులతో మీరు సంపర్కం పెట్టుకోదలుచుకుంటే వారు రెడీ. కానీ భ్రమలలో పడిపోకండి. దివ్య శరీరధారులతో ...ంపర్కం అంత తేలిక కాదు. పరిణామ క్రమంలో వారు మనకంటే కోట్ల కోట్ల సంవత్సరాలు ముందున్న వారు. ...యముడు, విశ్వకర్మ మొదలైన వారితో సంపర్కం పెట్టుకోవచ్చు. రోజుకు 4 గంటల సమయం వెచ్చించగలగాలి. ...నేక వనరులు సమకూర్చుకోవలసి ఉంటుంది.

ఈ నవరాత్రులలో జరిగిన ఇంకొక అద్భుతం, మానవ శరీరమే వేద స్వరూపం. ఆ నాలుగు వేదాలు కూడా ఈ శరీరం నుండి ఏ నాదం వినిపిస్తున్నాయో తెలియజేసే ప్రక్రియను తెలియజేసే బీజాలు కూడా ఈ నవరాత్రులలో ...డ్డాయి. మనకందించబడిన అద్భుత వరాలు స్వీకరించండి. మీలో ఎవరు ఏ కార్యక్రమాన్ని తీసుకోగలరో. తీసుకోదలచు ...న్నారో. తెలియజేసి దానికి సంబంధించిన విషయాలను ఈ రోజు నుండి మీరు ముఖ్యంగా ఈ క్రింది విషయాలను ...ధిగా పాటిస్తూ మీరు ఆచరణాత్మక జీవితాలను సాగించండి.

1. ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట విధిగా గాయత్రీ మంత్రజపం.
2. వారానికి కనీసం 4 గంటలు సాహిత్యపఠనం.
3. ఋషిమయ మానసికస్థితిలో జీవించుట.
4. పై మూడు సాధనలను విధిగా పాటిస్తూ, పైనిచ్చిన కార్యక్రమాలలో మీరు ఏ విధమైన ఎదుగుదలను ...దిగేందుకు ఏ సాధనలు చేస్తున్నారో గమనిస్తూ ముందుకు కదులుతారని ఆశిస్తూ... స్వస్తి.

**మీ.... శ్రీరామకృష్ణ**

# శ్రీకృష్ణావతార ప్రధాన భూమిక



శ్రీకృష్ణుడు గురించి మనం చెప్పుకుంటు
ఉన్నప్పుడు ఋషులుకాని, మహా మహా పండితులుకాని
కృష్ణుడికి రెండు డిజిగ్నేషన్స్ యిచ్చారు. ఒకటి శ్రీకృష్ణుడు
అవతారమూర్తి. రెండవ డిజిగ్నేషన్ మనకిప్పుడు ముఖ్యమైనది
అది శ్రీకృష్ణుడు జగద్గురువు, జగద్గురుతత్వము.

భౌతికమైనటువంటి చరిత్ర, వైజ్ఞాని
పరమైనటువంటి అభివృద్ధి గురించి మనం పెద్దగా
చర్చించుకోనక్కర్లేదు. వాటిని సైన్సులో బాగా చదువుకున్నాం,
చూస్తూనే ఉన్నాం మనం. కాని చేతనత్వము (Consciou
ness) యొక్క పరిణామము (evolution)లో శ్రీకృష్ణుడు
చేసినటువంటి చాలా గొప్ప విషయాలు మనం ఇంకా
గుర్తించలేదేమో అన్పిస్తుంది నాకు. శ్రీకృష్ణుడు చేసినటువంటి
చాలా గొప్పవిషయం ఏమిటంటే అస్త్రవిద్య అన్నది లేకుండా
జేశాడు. శస్త్రవిద్య మాత్రమే మిగిలిపోయింది.

ఇక్కడ శ్రీకృష్ణుడ్ని జగద్గురువు అ
ఎందుకంటున్నామంటే మనం, మహాభారత కాలంలో అస్త్ర
విద్య చాలా బాగా ప్రాదుర్భావము చెందినప్పుడు, అస్త్రవిద్య
తెలిసున్న వ్యక్తులందర్ని ఒకచోటకి తీసుకొచ్చి 18 రోజుల్లో
వాళ్ళని ఫినిష్ చేసి పారేశాడు. ప్రపంచాన్నేం చేయలేదతను
చేతనత్వములో అస్త్రవిద్య అనేది లేకుండా చేశాడు. అర్జునుడు
అటు గురువు ఆశీర్వాదముతోను, స్వయంగా తన ప్రతిభతోను
కూడ అస్త్రవిద్యలో నిష్ణాతుడు. అటువంటి వ్యక్తే శ్రీకృష్ణ
నిర్యాణం తర్వాత ఆ రాణుల్ని ద్వారక నుంచి హస్తినాపురానికి
తీసుకెళుతున్నప్పుడు మామూలు దొంగలొచ్చినప్పుడు కూడా
ఏం చేయలేకపోయాడు. అస్త్రవిద్య అతనికి ఎందుకు
పనికిరాలేదు.

శ్రీకృష్ణుడు ఒకానొక విశిష్టమైనటువంటి కారణంవల్ల
అస్త్రవిద్య అనేది భూమిమీద లేకుండా చేశాడు. కాని అస్త్రవిద్య
అన్నది ఒక అద్భుతమైనటువంటి సైన్సు. ఒక
అద్భుతమైనటువంటి శాస్త్రము. శాస్త్రాల్ని నాశనం చేయటం
ఎంతసేపు? మన హిస్టరీలో ఈ క్రిష్టియన్ అండ్ ముస్లిం
మతయుద్ధాలు జరుగుతోన్నప్పుడు ఇరువురు కూడ ఒక
రాజ్యాల మీద ఇంకొకరు పడినప్పుడు ఆ లైబ్రరీస్ ఎక్కడెక్క

ఉన్నాయో, ఆ లైబ్రరీస్‌లోఉన్నవన్నీ తగలెట్టేశారు అని మనం
ఎన్నోసార్లు చదువుతాం. తగలెట్టటం చాలా సింపులు.
తగలెట్టిన వాడ్ని గురువు అని ఎందుకంటాం మనం, అనం.
మరి శ్రీకృష్ణుడ్ని జగద్గురువు అని ఎందుకంటున్నాం? ఒక ప్రక్క
అస్త్రవిద్యను నాశనం చేసేస్తూనే రెండవవేపు అర్హత ఉన్న వ్యక్తి
ఎవడైనా ఉంటే వాడికి అస్త్రవిద్య ఎలా పలికించుకోవాలో
తెలపటానికి మహాభారత యుద్ధం ముందు భగవద్గీత
అందించాడు.

అస్త్రవిద్యను కీలితం చేసేసింతర్వాత తన నిర్యాణ
సమయంలో పెద్ద ప్రాబ్లమ్ వచ్చిపడింది శ్రీకృష్ణుడికి. "నేనూ
వెళ్ళి పోతున్నాను, అస్త్రవిద్య తెలిసున్న మహామహుల్నందర్ని
చంపేశాను. లేకపోతే ఏదో ఒక కారణంతో ప్రక్కకు
తప్పించేశాను. మరి రాబోయే తరాలలో మళ్ళా అస్త్రవిద్యని
చెప్పాలి అంటే, భగవద్గీత ద్వారా నేను అస్త్రవిద్యను అందించి
నప్పటికి దాన్ని చదివి అర్థమయ్యేటట్టు చెప్పగలిగేవాళ్ళు ఎవరైనా,
ఎక్కడైనా దొరుకుతారా? ఏం చెయ్యాలి?" అన్న ప్రశ్నకి అతను
నిర్యాణం చెందుతున్నప్పుడు కేవలం ఇద్దరు వ్యక్తులే అతని
దగ్గర ఉన్నారు. ఒకడు మైత్రేయుడు అనేటటువంటి మహర్షి
ఒకడు, దాని తర్వాత పరిస్థితుల ప్రోద్బలంతో ఉద్ధవుడు
అక్కడికి చేరుకుంటాడు, కావాలని చేరుకోడు. ఉద్ధవుడు
మహాభారత యుద్ధంలో పాల్గొనలేదు. ఉద్ధవుడు కూడ చాలా
మహారథి. అస్త్రవిద్యలో నిష్ణాతుడే. కాని తను అస్త్రవిద్యను
వాడొద్దని చెప్పడం వల్ల అతను వాడడని శ్రీకృష్ణుడికి ఉద్ధవుడి
మీద బాగా నమ్మకం.

మైత్రేయుడు, ఉద్ధవుడుతో అవతారమూర్తి తన గోడు
చెప్పుకున్నాడు. సాధారణంగా మనుష్యులు భగవంతుడి దగ్గరికి
దేహి అని వెళ్తారు. ఒక్కొక్కసారి భగవంతుడికి అడుక్కునే
ఖర్మ పడుతుంది. ఇలాంటి యుగసంధి కాలాల్లో ఆ
భగవంతుడే మనుష్యుల్ని అడగాల్సినటువంటి పరిస్థితి
ఏర్పడుతుంది. శ్రీకృష్ణుడు ఇటు మైత్రేయుడ్ని, ఇటు ఉద్ధవుడ్ని
అర్థిస్తూ అడుగుతాడు, "నా టైమ్ అయిపోయింది, నేను ఈ
శరీరాన్ని వదిలేశాక మళ్ళీ ఇంకో శరీరం దాలుస్తాను నేను.
నేను మళ్ళా ఇంకో శరీరం దాల్చినప్పుడు, నాకు ఈ తంత్రము
'తంత్రము' అంటే మనం కూర్చుని ఈ విషయాలు చర్చించు
కోవటానికి కుర్చీలు, ఫాన్‌లు, బిల్డింగ్స్, ఆ బిల్డింగ్‌లో

---

గుప్త విద్య

## దృష్టికోణం

గురువు గూడ స్పీడ్ లిమిట్ వేసేముందు స్పీడో మీటర్‌లో మాగ్జిమమ్ స్పీడ్ ఎంతో చెప్తాడు కదా! తర్వాత మనం నలబైకో, యాభైకో లిమిట్ చేసేస్తాం, సీల్ చేసేస్తాం. ఆలాగే మొత్తము మన భగవద్గీతలో అస్త్రవిద్యా రహస్యాలన్నీ పెట్టేశాడు. అందులో పెట్టేసిం తర్వాత, "ఇంక చాలులే అది. నీ యిష్టం వచ్చింది చెయి. నువు అస్త్రవిద్యను వదిలేస్తావా, వదలవా? యథేచ్ఛసి తథాకురు" అన్నాడు. అప్పుడు అర్జునుడు అంతా అర్థం చేసుకున్నవాడై..... భగవద్గీతను ఈ యాంగిల్లో మనం ఎప్పుడూ చదివుండం. ఈ యాంగిల్లో చదవటానికి సీక్రెట్ డాక్ట్రిన్ ఉపయోగపడుతుంది. సీక్రెట్ డాక్ట్రిన్ చదివినప్పుడే భగవద్గీతను నేను ఈ దృష్టికోణంతో చదవగలిగాను.

---

సీక్రెట్ డాక్ట్రిన్

## వర్ణన

శ్రీకృష్ణుడు నిర్యాణం చెందుతున్నప్పుడు పరిస్థితుల ప్రోద్బలంతో ఉద్ధవుడు అక్కడికి చేరుకుంటాడు. శ్రీకృష్ణుడు దగ్గరికి ఉద్ధవుడి ప్రవేశము ఏ విధంగా జరిగిందో పురాణాలలో చాలా తమాషాగా వర్ణిస్తాడు. ఈ వర్ణన మనకు సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఉపయోగపడుతుంది, ఈ సంఘటనను గుర్తుంచుకోండి. ఈ సంఘటనని మనం మళ్ళీ సీక్రెట్ డాక్ట్రిన్‌లో యింకో యాంగిల్లో వివరించుకోవాల్సి వస్తుంది.

---

గుప్త విద్య

## రాజగుహ్యం

శ్రీకృష్ణుడు నిర్యాణ సమయంలో "ఈ వాక్‌శక్తిని (అస్త్రవిద్యను) నేను తీసేశాన్నేను. దీన్ని మళ్ళా నేను ప్రపంచానికి అందజేయాలంటే నాకు మిస్టీరియస్ ప్లేస్ కావాలి" అన్నాడు. దాన్నే 9వ అధ్యాయంలో రాజవిద్యా, రాజగుహ్యం అని చెప్పాడు. నేను చాలా గుహ్యమైన విషయాలు చెప్తున్నాను అని ఓపెన్‌గానే చెప్పాడక్కడ. అంతా తెలిసినట్టు మనం చెప్పేస్తాం. శ్రీకృష్ణుడంతటి అవతారమూర్తి గుప్తంగా ఉంచదల్చుకున్న మాటల్ని మనలాంటి వాళ్ళు రకామని పట్టేసుకుంటే అది శ్రీకృష్ణుడికే సిగ్గుచేటు. లేదు, రాజవిద్యా రాజగుహ్యంలో చాలా గుప్తంగా దాచాడు.

---

సీక్రెట్ డాక్ట్రిన్

## నిరూపణ

ఈనాడు సైన్సు, శస్త్రవిద్యలో ఆటమిక్ ఎనర్జీని కనిపెట్టి పీక్‌కి వెళ్ళిపోయింది. ఇంక శస్త్రవిద్యలో అంటే జడపదార్థాన్ని ఉపయోగించి మారణహోమం చేయుగలగటంలో ఆటమిక్ ఎనర్జీని మించిన శక్తి లేదు. కాని అస్త్రవిద్య కనక ఉంటే ఈ ఆటమిక్ ఎనర్జీ ఎందుకూ పనికిరాదు అని చెప్తారు శాస్త్రజ్ఞులు. సీక్రెట్ డాక్ట్రిన్ దాన్ని నిరూపిస్తుంది గూడ. మనం అది ఎందుకంత పవర్‌ఫుల్లో ఆలోచిద్దాం.

కూర్చోవటానికి కొంతమంది వ్యక్తుల పర్మిషను మొదలైన వ్యవస్థ.) కావాలి. దీన్ని మీరు నిరంతరం ఏర్పాటుచేసి ఉంచండి, నేను అవసరమైనప్పుడు వాడుకుంటాను" అన్నాడు. 'సరే రైట్' అన్నారు.

శ్రీకృష్ణుడు శరీరము వదిలిన క్షణము నుంచి ఇప్పటి వరకు, ఈ రోజువరకూ గూడ హిమాలయాలలో సత్రయాగము జరుగుతోంది. ఈ సత్రయాగము జరుగుతోన్న చోట వాళ్ళేం చేస్తున్నారు అంటే ఎక్కడెక్కడ మానవజాతి అస్త్రవిద్యను మర్చిపోయేడటువంటి పరిస్థితి ఏర్పడుతోందో అక్కడక్కడ ఒక మహాపురుషుడ్ని పుట్టించి ఈ విద్య నాశనం అయిపోకుండా చూస్తూ వచ్చారు.

✿ ✿ ✿ ✿ ✿ ✿ ✿ ✿

గుప్తవిద్య

## శంబాల

శ్రీకృష్ణుడు శరీరము వదిలిన క్షణము నుంచి ఇప్పటి వరకు, ఈ రోజు వరకూ గూడ హిమాలయాలలో సత్రయాగము జరుగుతోంది. కల్కిపురాణంలో దీని గురించి చాలా డీప్ గా వర్ణన యిస్తాడు. సీక్రెట్ డాక్ట్రిన్‌లో దాని యొక్క వర్ణన చాలా స్పష్టంగా చెప్తుందావిడ. దాన్నే సాధారణంగా మన థియాసఫిస్ట్ (దివ్యజ్ఞాన సమాజం) భాషలో ఈ సత్రయాగం జరిగే ప్లేస్‌ని 'శంబాల' అంటాం.

# సర్వలోకేశ్వరీదేవి అవతరణ

ఈనాటి వరకు ఏ యుగంలో గాని, ఏ కాలంలో గాని భూమికి రానటువంటి విచిత్రమైన దివ్యశక్తి ఈ భూమి మీద దిగింది. ఆ శక్తిని నేను సర్వలోకేశ్వరి అనే పేరుతో సంబోధిస్తున్నాను. 7 ముఖములతో, 14 చేతులతో, పృథ్వియే వాహనంగా కలిగివున్న ఈ సర్వలోకేశ్వరీదేవి భూమిపై అవతరించినది.

ఇది ఏ విధముగా రూపొందుతుందో? ఏ పరిణామక్రమం వైపు పయనిస్తుందో? ఏ విధమైన క్రొత్త చేతనత్వ స్థితులను తెస్తుందో తెలియదు. మనకున్న స్థూల, సూక్ష్మ, కారణ, తురీయ స్థితులు కాక మరో 3 చైతన్య స్థితులను ఈ శక్తి తీసుకొని రానున్నది. వీటన్నిటిని గురించి సాధనలతో పూర్తి వివరాలు తెలుసుకోవలసి ఉంది. దానికిగాను ఈ శక్తి ఏ గ్రహాల నుండి వస్తుంది, ప్రకృతిలోని ఏ నియమాల ననుసరించి వస్తుంది, ఏ విధమైన సాధనలతో ఉపాసన చేయాలి అనేది ఇంకా అర్థం కావటం లేదు.

అందుచేత ఈ వింత, విచిత్ర, క్రొత్త శక్తిని ఉపాసన చేసి దాని ప్రకృతి నియమాలను అవగాహన చేసుకునేందుకు, దానిని పరిష్కరించేందుకు నాతో పాటు మీరూ ప్రయత్నించాలి. మరి ఏం చేయాలి? మా వలన అవుతుందా అని మాత్రం అనకండి. ఎందుకంటే పూజ్య గురుదేవులు మనకు ఓ అద్భుత తాళం చెవిని ఇచ్చారు. అదే గాయత్రి. గాయత్రీ ఉపాసనతో సృష్టిలోని అన్ని శక్తుల తలుపులు తెరుచుకుంటాయి. దయానంద సరస్వతి ఆయన గురువైన విరజానంద, పండిత శ్రీరామశర్మ ఆచార్య ఆయన గురువు సర్వేశ్వరానందల ప్రయత్నంతో ఇది సంభవం అయినది.

కావున ప్రతి సాధకుడు ఈ ప్రయత్నములో తమ వంతు కృషి చేయాలి. దివ్య శక్తుల ఆవిష్కార మహాయజ్ఞంలో పాల్గొన్నామనే ఓ గొప్ప అనుభూతిని వదులుకోకండి. తిరిగి మరలా ఈ అవకాశం రావాలంటే కోట్ల సంవత్సరాలు పడుతుంది. కనుక జాగ్రత్తపడండి.

*(9-9-98వ తేదీన మాష్టారు ఇచ్చిన ఉపన్యాసం నుండి)*



# శ్రీకృష్ణ సహాయకునిగా ద్రోణాచార్యుని పాత్ర

మహాభారత యుద్ధము రెండు ఎనిమిదిల మధ్య జరిగిన యుద్ధము. భీష్ముడు 8వ వాడు. ఇటువేపు శ్రీకృష్ణుడూ 8వ వాడే. భీష్ముడికి ఇచ్ఛామరణం ఉంది. ఇంక శ్రీకృష్ణుడు చేతిలోనే మృత్యువు ఉన్నది అనే దాంట్లో మనకి సందేహం లేదు. శ్రీకృష్ణుడు అవతారమూర్తి, అవతారమూర్తి వచ్చేక మహాభారత యుద్ధం జరుగుతుంది. మహాభారత యుద్ధంలో ఇలా ఇలా సంఘటనలు జరగాలి అనేది ముందు తెలుసు అందరికి. భీష్ముడికి ఇచ్ఛామరణము ఉంది అని తెలిసినప్పుడు, భీష్ముడు చచ్చిపోవాలి అంటే ఒకే ఒక కండిషనుంది, శిఖండి రావాలి.

శిఖండి ఎవరో తెలుసుకదా మీకు. స్త్రీ పురుషుడుగా మారాడు. ఎవరి వల్ల మారాడు? ద్రోణుడు వల్లే మారాడు. ఈ శిఖండి ద్రుపదుడి కూతురు. సాధారణంగా మనమేమని చదువుతాం, ద్రోణాచార్యుడికి, ద్రుపదుడికి పడదు అని. అసలు ద్రోణాచార్యుడికి ఎంత కసి ఉంది అంటే అర్జునుడికి ట్రెనింగ్ ఇప్పించుకుని ద్రుపదుడ్ని పట్టి తీసుకొచ్చి అప్పుడు వదిలాడు అని చదువుతాం. ద్రుపదుడు అవమానం ఫీలయ్యి, ద్రోణాచార్యుడ్ని చంపగలిగేటటువంటి పిల్లలు కావాలి నాకు అని ఒక యజ్ఞం చేశాడు. సరే, ద్రౌపది, దృష్టద్యుమ్నుడు పుట్టారు.

అంతకు ముందే ద్రుపదుడికి ఒక కూతురు ఉంది. ...న్ని కారణాల వల్ల కూతురుని కొడుకని చెప్పి కాశీరాజు ...తురికి యిచ్చి పెళ్ళి చేస్తాడు ద్రుపదుడు. ఇంక ...శీరాజుగారు నేను కూతుర్ని పంపిస్తున్నానని కబురు పంపిస్తూ ...ంటారు. ఈయనకి భయం, అమ్మాయిని అబ్బాయని చెప్పి ...హ పెళ్ళి చేశాడు. మరి కోడలొస్తే కొంపలంటుకుంటాయి. ...వరికి ఒకరోజు రాత్రి, రెండవరోజు కోడలు రాబోతోంది అని ...రువదుడు, దృష్టద్యుమ్నుడు, ద్రౌపది కూర్చుని ...ర్చించుకుంటూ ఉంటారు. శిఖండి ఈ మాటలు ...యటినుంచి విని నావల్ల కదా నా తండ్రికి ఇంత అవమానం ...స్తోందని చెప్పి ఆత్మహత్య చేసుకోవటానికి వెళ్ళిపోతాడు. ...ణాచార్యుడు చూసి. ఆపి "ఎవరు నువ్వు" అంటాడు. ...పదుడు యొక్క కూతుర్ని అంటాడు. మనం మామూలుగా

సీక్రెట్ డాక్ట్రిన్

## సహాయం

మహాభారతంలో ద్రోణాచార్యుడు యొక్క పాత్రను ఎంతగా భ్రష్టు పట్టించగలమో మనం, అంతగా భ్రష్టు పట్టించాం. కొంచెం జాగ్రత్తగా మనం అర్థం చేసుకుంటే శ్రీకృష్ణుడు యొక్క జగద్గురుతత్వము, అంటే అస్త్రవిద్యను ప్రక్కకు పెట్టించి, మళ్ళా అవసరమైనప్పుడు అస్త్రవిద్యను ప్రపంచానికి అందజేయగలిగేటటువంటి స్థాయిలో ఉన్నటువంటి చేతనత్వము. మీరు మహాభారతాన్ని గనక జాగ్రత్తగా పరిశీలిస్తే శ్రీకృష్ణుడికి చాలా సహాయపడింది ద్రోణాచార్యుడు, మిగతా వాళ్ళెవరూ కాదు. ఆలోచించండి. ఇది కూడా సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఉన్నది చెప్తున్నాను. ఇది నేను సొంతంగా కనిపెట్టింది కాదు.

గుప్తవిద్య

## సంభవం

ద్రోణాచార్యుడ్ని చంపగలిగేటటువంటి పిల్లలు కావాలి నాకు అని ద్రుపదుడు యజ్ఞం చేశాడు. యజ్ఞం పూర్ణాహుతి అయిన తర్వాత పూర్ణాహుతి క్షణంలోనే ఆ యజ్ఞ కుండంలోంచి ఒక రథంతో, కవచకుండలాలతో సంపూర్ణ యువకుడు దృష్టద్యుమ్నుడు బయటకు వస్తాడు. వాని వెనకాతలే 16 యేళ్ళ వయస్సు గల ద్రౌపది బయటకొస్తుంది. ఈ సంఘటన నేను ఎందుకు చెప్తున్నాను అంటే మీలో చాలామందికి యజ్ఞం చేయటమేంటి, యజ్ఞ ఫలితం వల్ల ఆ క్షణంలోనే రథాలు రావటమేంటి, ఆ క్షణంలోనే స్త్రీ మూర్తి బయటకు రావటమేంటి? ఇది అసంభవం అన్పిస్తుంది మీకు. సీక్రెట్ డాక్ట్రిన్ కనుక మనం మళ్ళీ చదువుతే అది అంత అసంభవం అన్పించదు మీకు. సంభవమే అన్పిస్తుంది.

చదువుకున్నది ఏంటి, ద్రోణాచార్యుడికి ద్రుపదుడికి పడదని. ద్రోణాచార్యుడికి ఇంతకంటే మంచి ఛాన్సు ఉంటుందా అవమానం తీర్చుకోవటానికి? అక్కడే చెప్పేసి ఉంటే ద్రుపదుడు అక్కడే ఎగిరిపోయేవాడు. అలా చేయలేదతను. ఏం చేశాడు, ఆ అమ్మాయిని స్థూలపర్ణుడు అనే యక్షుడు దగ్గరికి తీసుకెళ్ళి పురుషుడుగా మారుస్తాడు. సరే, ద్రుపదుడు ఆనందిస్తాడు.

ద్రోణాచార్యుడి జీవితంలో యింకో సంఘటన జరిగింది. వనికట్టుకుని ద్రోణాచార్యుడు కౌరవుల్ని, పాండవుల్ని వేటకు వెళ్దాం రమ్మన్నాడు. మహాభారతంలో మీరు ఆ సంఘటన చదవండి, చాలా తమాషాగా ఉంటుంది. వేటకి వెళ్ళి ముందు వేటకుక్కల్ని వదుల్తారు. అవి ఏకలవ్యుడు ప్రాక్టీస్ చేసుకునే చోటకి వెళ్ళి భౌభౌ మని అర్చి డిస్టర్బ్ చేస్తూ ఉంటే, ఏకలవ్యుడు కుక్క నోట్లోకి బాణాలు వేస్తాడు. కుక్క పాపం తోక ఆడించుకుంటూ వెనక్కి తిరిగి వచ్చేసింది. ద్రోణాచార్యుడు చూశాడు. కుక్క నోట్లో బాణాలున్నాయి, ఒక్క నెత్తురు బొట్టు కూడ చిందించ లేదు. "గురూ మోసం" అన్నాడు అర్జునుడు. "మీరు నన్ను గొప్ప విలుకాడ్ని చేస్తానన్నారు. బాణం తగిలి నెత్తురు చిందకుండా ఎలా ఉంటుంది, అసంభవం అది. అది నాకు నేర్పలేదు మీరు" అన్నాడు. "అది నేర్పితే వచ్చేది కాదయ్యా, అహింస యొక్క పరాకాష్ట" అంటాడు ద్రోణాచార్యుడు. అది నేను చేస్తే వచ్చేది కాదది, ఏ గురువూ చేయలేడు, అది శిష్యుడు యొక్క గొప్పతనము అని ఏకలవ్యుడ్ని పొగుడుతాడు. ఆ మాట ఎవడూ ఎక్కడా వ్రాయడు. ఎవడూ చెప్పుకోడు కూడా అది.

సరే, ద్రోణాచార్యుడు ఏకలవ్యుడి దగ్గరికి వెళ్తాడు. గురువుని చూస్తాడు. ఏకలవ్యుడి యొక్క స్థాయిని మీరు అర్థం చేసుకోండి. అహింసని అంతస్థాయికి తీసుకెళ్ళినటువంటి వ్యక్తి, గురువుయొక్క చిత్రంలో స్వయంగా గురువునే చూసుకుని గురువు అనుగ్రహాన్ని లాక్కున్నటువంటి వ్యక్తి. ఎదురుగుండా గురువు వచ్చి నిల్చున్నాడు. ఏం చేస్తాడు, పులకించి పోతాడు. ఆనందించాడు. ఆనందించి ఏం ఇవ్వమంటారు గురుదక్షిణగా అన్నాడు. నీ బొటకనవేలు యిచ్చేయ్ అన్నాట్ట. బొటకన వేలు నిజంగా యివ్వక్కర్లే, బొటనకవేలుతో బాణాలు లేస్తాం. అంటే ఏం చెప్పాడు ద్రోణాచార్యుడు, నేను అనుగ్రహంతో నీకిచ్చినటువంటి విలువిద్యని నువ్వు ఉపయోగించకు అన్నాడు.

ఎందుకు ఉపయోగించవద్దు అన్నాడు అంటే, ఆ కాలంలో దేశభక్తి దేశప్రేమ, రాజభక్తి చాలా ఎక్కువ. శ్రీకృష్ణుడు అవతారమూర్తి అని తెలిసినా భీష్ముడు, ద్రోణుడు గూడ దుర్యోధనుడి వేపు ఎందుకు దెబ్బలాడారు? కృతజ్ఞత, రాజభక్తి వత్తురులో ఉంది. ఏకలవ్యుడు ఎవరి రాజ్యంలో ఉన్నాడు? దుర్యోధనుడి రాజ్యంలో ఉన్నాడు. రేపు మహా భారతయుద్ధం జరుగుతే దుర్యోధనుడి వేపే దెబ్బలాడతాడు. అర్జునుడి యొక్క లెవెల్‌ని ఏకలవ్యుడు ఎప్పుడో దాటిపోయాడు. ఏకలవ్యుడు, భీష్ముడు, ద్రోణుడు అందరూ అక్కడ నుంచొంటే అర్జునుడి గారి గతి ఏమవుతుంది? అంచేత ఏకలవ్యుడ్ని ఎప్పుడాతే "నాయనా! నువ్వు నీ బొటకన వేలు ఉపయోగించకు, బాణాలెయ్యకు అంటే ఏం చేశాడక్కడ? భగవంతుడికి సహాయ పడ్డాడు. శ్రీకృష్ణుడికి సహాయపడ్డాడు ద్రోణాచార్యుడు. తను తిట్లు తింటూ, ఈనాటికీ తిట్లు తింటున్నాడు. అదీ నిజమైన బ్రాహ్మణత్వం అంటే అసలు. మంచి చేసి తిట్లుతింటం కదా!

సీక్రెట్ డాక్ట్రిన్

## పేరు

ద్రుపదుడి కూతుర్ని ద్రోణాచార్యుడు ఒక యక్షుడి దగ్గరికి తీసుకెళ్తాడు. ఆ యక్షుడి పేరు స్థూలపర్ణుడు. ఆ పేరులో ఉన్న సీక్రెట్ డాక్ట్రిన్‌ని మళ్ళా మనం తరవాత చదువుకుందాం. ఆ స్థూలపర్ణుడు రోజుకి 21 మాటలే మాట్లాడతాట్ట. వాక్కు కూడ అగ్నికి సమానము అని చెప్పుకుంటూ ఉంటాం మనం. ఈ లింక్ మర్చిపోయి మనం అస్త్రవిద్యను మర్చిపోయాం. ఈ సీక్రెట్ డాక్ట్రిన్ యొక్క పరిచయంలో నేను చెప్పదలుచుకున్నది ఏంటి అంటే ద్రోణాచార్యుడు ఒక విశిష్టమైనటువంటి అస్త్రవిద్యా సాంప్రదాయాన్ని ఉపయోగించి స్త్రీని పురుషుడుగా మారుస్తాడు.

గుప్తవిద్య

## పంచతత్వాలు - కాలం

ఏకలవ్యుడు బాణాలు వెయ్యటం ప్రాక్టీస్ చేసుకునే చోటకి వేటకుక్క వచ్చి భౌభౌమని అర్చి డిస్టర్బ్ చేస్తోంది. ఏకలవ్యుడు కుక్కని చంపలేదు. ఒక్క బాణంతో చంపెయ్యొచ్చు అతను. ఏం చేశాడు, ఒక్క నెత్తురు బొట్టు చిందించకుండా దాని నోట్లో ఒకేసారి 5 బాణాలేసేట్ట. ఒక్క నెత్తురు బొట్టు కూడ చిందించలేదు. కుక్క యొక్క నోట్లో 5 బాణాలేశాడు. ఇక్కడ కూడ సీక్రెట్ డాక్ట్రిన్ ఈ కథలో మనకి చాలా విషయాలు చెప్తుంది. 5 బాణాలు - పంచతత్వాలు. కుక్క అనేది కాలభైరవుడు అని ఎప్పుడూ టైమ్‌కి సంకేతం, కాలానికి సంకేతం.

సీక్రెట్ డాక్ట్రిన్

# తాళం చెవి

*ద్రోణాచార్యుడు అర్జునుడ్ని గొప్ప విలుకాడుగా తయారుజేస్తాను అని మాటిచ్చాడు. ఏకలవ్యుడు వల్ల ఆ మాట పోబోయింది. ఆ మాట పోవటం యిష్టం లేక గురుదక్షిణగా ఏకలవ్యుడి యొక్క బొటనవేలు అడిగాడు అని మహాభారతంలో మనం చదువుతాం. ఎంత ఘోరం! ద్రోణాచార్యుడి యొక్క ఔన్నత్యాన్ని మీరు గుర్తు చేసుకోండి ఒకసారి. తనకి పరమశత్రువు అయినటువంటి ద్రుపదుడు యొక్క కూతురుని కొడుకుగా మార్చి ఎంత పెద్ద గిఫ్ట్, బహుమతి యిచ్చాడో! అక్కడ శత్రువుకి బహుమతి యిచ్చి తన శిష్యుణ్ణి అంత నీచాతి నీచమైనటువంటి కోరిక కోరుతాడా అని మనం ఆలోచించం. ఎక్కడ తప్పుచేశామంటుదంటే బ్లావెట్స్కీ, మహాభారతంలో చెప్పిన సంఘటన 100% కరెక్ట్. కాని శ్రీకృష్ణుడు యొక్క జగద్గురు తత్వం మీరు అర్థం చేసుకోలేదు కనక ఈ కన్‌ఫ్యూజన్ వచ్చింది అంటుంది.*

*అసలక్కడ జరిగిందేంటి అంటే ద్రోణాచార్యుడు దగ్గరకి ఏకలవ్యుడు వచ్చాడు. ఏకలవ్యుడి యొక్క ప్రతిభను ద్రోణాచార్యుడు గుర్తించటం కూడా జరిగింది. ఒక ఫోటోను మాత్రమే పెట్టుకుని ఏకలవ్యుడు అంత పెద్ద అస్త్రవిద్యా దురంధరుడు అయ్యాడు అని మనమందరం ఒప్పు కుంటున్నాం కదా! అసలు గురువు అనుగ్రహం లేకుండా ఏ వ్యక్తి అయినా మామూలు విషయాలే నేర్చుకోలేకపోతే, ద్రోణాచార్యుడి యొక్క ఫోటో ద్వారా ద్రోణాచార్యుడి అను గ్రహమే లేకుండా అసలు ఏకలవ్యుడు అంత గొప్ప ధనుర్ధారి అయ్యిండేవాడా? మీరు కొంచెం ఆలోచించండి అంటుందావిడ. మీరు ఆలోచించండది.*

*ఈ కాలంలోనే సత్యసాయిబాబా జీవిత చరిత్రలో ఆయనెక్కడో పుట్టపర్తిలో ఉంటే, ఇక్కడ హైదరాబాద్‌లో ఉన్న హార్ట్ పేషెంట్‌కి ఆపరేషను అయి, ఆ ఆపరేషన్ చేసిన చిహ్నాలుండి, అతను జీవించడం అనేది మనం ఎరుగుదుం కదా! అంటే అక్కడ ఆపరేషన్ చేసింది సాయిబాబా ఫోటోనా, సత్యసాయియా? వాళ్ళింట్లో ఫోటో ఉంది, కరెక్టే. ఈయన సాయిబాబా భక్తుడే, కరెక్టే. కాని ఆయనకి హార్ట్ ఆపరేషన్ చేశాడు, బ్రతికాడు సుఖంగా ఉన్నాడు అంటే ఆ ఫోటో ఆపరేషన్ చేసిందా, ఫోటో వెనకాతల ఉన్నటువంటి ఆ చేతనత్వము ఆపరేషన్ చేసిందా? మరి ఏకలవ్యుడికి అంత అద్భుతమైనటు వంటి అస్త్రవిద్యా పారంగత్యం ఎవరిచ్చారు? ద్రోణాచార్యుడే యిచ్చాడు. తెలియకుండా ఇస్తాడా? ద్రోణాచార్యుడు మామూలు వ్యక్తి కాదు అని అతని జీవితం నుండి మనకు తెలుస్తూనే ఉంది కదా!*

*ఇవి అర్థం చేసుకోవటానికి, మన మహాభారతాన్ని, మన పురాణాలను సవ్యంగా అర్థం చేసుకోవటానికి మనకి తాళం చెవి యిస్తుంది సీక్రెట్ డాక్ట్రిన్. మహాభారతము, భగవద్గీత కలిపి వచ్చేదే సీక్రెట్ డాక్ట్రిన్.*

# స్వర్ణయుగావతరణకై ఋషుల ప్రయత్నాలు



**సీక్రెట్ డాక్ట్రిన్ — ధర్మం**

ఈసోటెరిక్ సైకాలజీ అండ్ అస్ట్రాలజీ ఏం చెప్తుంది అంటే భూమి మీద ఉన్నటువంటి ధర్మానికంతటకు కారణం ఏంటీ అంటే సీరీస్ నక్షత్రమే అని. ఆ నక్షత్రంలో వచ్చేటటువంటి మార్పులు మనం కనక జాగ్రత్తగా టేబుల్ వేసుకొని చూస్తే, భూమి మీద ఏయే ధర్మాలు వచ్చాయో, ఆయా ధర్మాలకి కరెక్ట్‌గా టాలీ అవుతుంది. ఆ టేబుల్ కూడ మీకు సీక్రెట్ డాక్ట్రిన్‌లో కనిపిస్తుంది. డైరెక్ట్‌గా ఇవ్వదు, మీరే టేబుల్ వేసుకోవాలి.

## మొదటి సంఘటన

శ్రీకృష్ణ నిర్యాణం ఆయిపోయింది. 20 రోజులు గడిచిపోయాయి. గంగానది ఒడ్డున ఇద్దరు మహర్షులు, ఒక మహర్షి ఆశ్రమానికి వెళతారు. వాళ్ళు ముగ్గురు 221 మంది శిష్యులకి ఆ తర్వాత రాబోయే 5,000 సంవత్సరాలలో ముఖ్యంగా 1995-2000 మధ్యన జరిగే విశిష్టమైన సంఘటనలలో పాలు పంచుకోవటానికి తగిన సీరీజ్ ఆఫ్ ఇన్‌కార్నేషన్స్ జరుగుతాయి. ఇంట్రస్ట్ ఉన్నవాళ్ళు థియోసాఫికల్ సొసైటీ వారి లైబ్రరీలో Rents in the veils of the time (కాలం అనే ముసుగులో చిరుగులు), ద 48 లైవ్స్ అఫ్ అల్సియోన్ అనే పుస్తకాలు దొరికితే వాటిలో చూడండి. ఇది ఒక సంఘటన.

## రెండవ సంఘటన

రెండవ సంఘటన శ్రీకృష్ణుడు చనిపోయిన 2000 సంవత్సరాల తర్వాత అంటే ఇవాల్టి నుండి లెక్క చూసుకుంటే 3000 సంవత్సరాల క్రిందట ఈజిప్టులో జరిగింది. ఆ సంఘటనలో ఒక పెద్ద పేలస్ వెనకాతల ఒక జలాశయం ఉంది. ఆ జలాశయం దగ్గర ఒక మార్బుల్‌తో తయారుచేసినటువంటి ఈజీ చైర్ టైప్ ఆసనం మీద ఒక వ్యక్తి కూర్చుని ఉంటాడు. అతని చుట్టూ ఒక 10, 15 మంది టీనేజ్ బాయిస్ గుమిగూడి ఉంటారు. అతను వాళ్ళలో ఒక మాట అంటాడు. The time has come. టైమొచ్చింది ఆ జ్ఞానం మీకు యిస్తాను అంటాడు. అక్కడ ఒక సీతాకో చిలుక ఎగురుతోన్న సీతాకోకచిలుకను చూస్తూ వాళ్ళామాటల పట్టించుకోలేదు. ఆయన The time has not yet come "ఆ కాలము ఇంకా రాలేదు" అని ఊరుకుంటాడు.

## మూడవ సంఘటన

ఇంకొన్నాళ్ళు గడిచింది. ఇంక నవీన వైజ్ఞాని కాలంలోకి వస్తాం. భూమి మీద పరిస్థితులు చేయిదా పోతున్నాయి. చేయి దాటిపోతూ ఉంటే

***హిమాలయాలలో శ్రీకృష్ణుడు ఏర్పరచినటువంటి ఋషి***
***కూటమి నుంచి సూర్యమండలంలోకి,***
***సూర్య మండలం నుంచి సప్తఋషి మండలంలోకి,***
***సప్తఋషి మండలంలోంచి ధ్రువ నక్షత్రంలోకి,***
***ధ్రువ నక్షత్రం నుండి డాగ్‌స్టార్ అనే సీరీస్ నక్షత్రంలోకి***

ఒక మెసేజ్‌ని పంపించారు. ఎంత లాంగ్ రూ మెసేజో చూడండది. ఏమని, ఈజిప్టులో 10, 15 మంది మేం ట్రై చేశాం. సీతాకోక చిలుకను చూస్తూ వాళ్ళు ఈ జ్ఞానము మాకు వద్దన్నారు అని.



అక్కడ నుంచి-రెస్పాన్స్ వచ్చింది, ఏమీ గాభరా పడకండి, మేం పంపిస్తున్నాం ఒక కిరణాన్ని అని. ఆదే రూట్‌లో ఒక కిరణం వచ్చింది. భారతదేశంలో కొంతమంది, ఈజిప్టులో కొంతమంది మాత్రమే దాన్ని పట్టుకోగలిగారు. మిగతావాళ్ళు, సైంటిస్ట్‌లు ఆ కిరణాన్ని వెలుగులాగ పట్టుకున్నారు. కాంతి ఆ విధంగా డిస్కవరీ అయిందని చెప్తుంది సీక్రెట్ డాక్ట్రిన్‌లో బ్లావెట్స్కీ. ఇది 1650 - 1670లో జరిగింది.

## 4వ సంఘటన

18వ శతాబ్దంలో అంటే భారతదేశంలో స్వాతంత్ర్య సంగ్రామం జరుగుతున్న రోజుల్లో, మీరు కిరణాన్ని పంపించారు కాని మాకేమీ చేతకాలేదు అని మళ్ళా ఒక ఎస్.ఒ.ఎస్ (Save our souls - అతి ప్రమాద పరిస్థితుల్లో ఉన్నప్పుడు పిలిచే పిలుపు) వెళ్ళింది. ఇంకొక కిరణం వచ్చింది. ఎక్కడ్నుంచి వస్తోందో చూడండి ఆ కిరణం, సిరీస్ నుంచి వస్తోంది. వచ్చింది ఆ కిరణం, పట్టుకోలేకపోయాం.

## 5వ సంఘటన

మేము పట్టుకోలేక పోయాం అని మళ్ళా ఎస్.ఒ.ఎస్ వెళ్ళింది. ఆ పీరియడ్ 1895-1900. సరే మేం మళ్ళా పంపిస్తున్నాం, ఈసారి మేము మూడు కిరణాల్ని పంపిస్తున్నాం, పట్టుకోండి మీరు అన్నారు. ఈసారి లక్కీగా పూర్వపు అనుభవం ఉంది కదా, హిమాలయాలలో ఉన్న ఋషులకి, వాళ్ళు ఏడు ఏడుగురుగా చీలిపోయారు వాళ్ళు. ఏడు ఏడులు 49గా చీలిపోయి దాన్ని పట్టుకొన్నారు వాళ్ళు.

కాని మనం వర్షం కావాలి అని దైవ ప్రార్థన చేస్తే, ప్రార్థన చేసిన వాడి పొలం మీద మాత్రమే వర్షం కురవదు కదా! మళ్ళా సైంటిస్ట్‌లు పట్టుకున్నారు దాన్ని. 1895-1900 మధ్యన మూడు డిస్కవరీస్ జరిగాయి. మొట్టమొదటిది, రేడియో యాక్టివిటి, రేడియో ధార్మికత. రేడియో యాక్టివిటీ అన్నా, స్పిరిచ్యువల్ పవర్ (ఆధ్యాత్మిక శక్తి) అన్నా ఒకటే.

రెండవ డిస్కవరీ, ఎలక్ట్రాన్ యొక్క డిస్కవరీ. ఇదంతా కాకుండా ఎలక్ట్రాన్ యొక్క డిస్కవరీతో పాటు మనకిప్పుడు చాలా బాధ కలిగిస్తున్నటువంటి ఆటమిక్ ఎనర్జీ (అణుశక్తి) కూడ ఆ పీరియడ్‌లోనే కనిపెట్టారు. 1898 ఆ ప్రాంతంలో జరిగింది. అదే తర్వాత మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా ఆటమిక్ బాంబ్‌గా ఎక్స్‌ప్లోజన్ జరిగింది.

**సీక్రెట్ డాక్ట్రిన్ — విశాలత**

హిమాలయాలలోని ఋషి కూటమి - సూర్యమండలం - సప్తఋషి మండలం - ధ్రువ నక్షత్రం - సీరీస్ నక్షత్రం - వీటి గురించి ఎందుకు చెప్పుకొస్తున్నాను అంటే సీక్రెట్ డాక్ట్రిన్ యొక్క ప్రాముఖ్యతని, ఎంత విశాలమైనటువంటి విషయం అందులో ఉందో తెలుసుకొని సీక్రెట్ డాక్ట్రిన్‌ని చదువుతారు అని.

**గుప్తవిద్య — ఆనందం**

రేడియో ధార్మికత, ఎలక్ట్రాన్, అణుశక్తులు - ఇవి భౌతిక కిరణాలు. వీటికి తుల్యమైనటువంటి ఆధ్యాత్మిక కిరణాలను మనం సాధించుకోగలిగితే సీక్రెట్ డాక్ట్రిన్ చదివిన వాళ్ళము అని అర్థం. ఇది సాధించుకోలేకపోతే పుస్తకంలో మాత్రమే సీక్రెట్ డాక్ట్రిన్ ఉంటుంది తప్ప మనలోకి రాదు. సీక్రెట్ డాక్ట్రిన్‌ని మేడమ్ బ్లావెట్స్కీ 1888లో వ్రాసింది. సీక్రెట్ డాక్ట్రిన్ II వాల్యూమ్ ఎడిషను, అడయారు ఎడిషన్‌లో, పరిచయాన్ని (Introduction) గనక మీరు చూస్తే పేజి నెం. 22లో 1998లో అయినా ఎవరైనా సీక్రెట్ డాక్ట్రిన్‌ని చదివి, సామూహికంగా ఉపయోగించుకోగలిగితే, ఈ పుస్తకం వ్రాసినందుకు నేను చాలా ఆనందిస్తాను" అని వ్రాసిందట. అప్పటికే ఆవిడకి తెలుసు, దాన్ని ఇంకా అర్థం చేసుకునేటటు వంటి వ్యక్తులు రాలేదు అని.

# నిద్రాస్థితి ప్రాముఖ్యత



ఆధ్యాత్మిక విద్య మొదలెడుతున్నప్పుడు అనేక చోట్ల మూడు పదాలు (టినిటీలు) వస్తూ ఉంటాయి. దీన్నే భగవద్గీతలో త్రయీ విద్య అని చెప్తూ ఉంటారు. ఒక ట్రినిటీ ఏమిటంటే జడ పదార్థము - చేతనత్వము - జీవితము. జడ పదార్థము - జీవితము ఈ రెండూ ఎప్పుడైతే ఒకదానితో ఒకటి కలుస్తాయో (Interact అవుతాయో) ఏర్పడేది చేతనత్వము. ఆ తేడా గుర్తుంచుకోవాలి మనం.

ఇంకోరకమైనటువంటి ట్రినిటి మన జీవితంలో చూస్తూ ఉంటాం.

### జాగ్రదావస్థ - స్వప్నావస్థ - సుషుప్తావస్థ

ఇవి జీవితానికి (Life) సంబంధించినటువంటి స్థితులు కావు, చేతనత్వానికి (consciousness) సంబంధించినటువంటి స్థితులు. సాధారణంగా మనం నిత్య జీవితంలో జాగ్రదావస్థ చాలా సక్రియమైనటువంటి స్థితి అని అనుకొంటూ ఉంటాం. స్వప్నావస్థ, మనం మెలకువగా ఉన్నప్పుడు జరిగిన ఏవో చిల్లర మల్లర సంఘటనలు మన మనస్సు మీద రియాక్ట్ అయి, గుర్తుండి పోయిన మాలిన్యాల వంటివి అనుకుంటాం. నిద్రాస్థితిని ఎందుకూ పనికిరాని స్థితి అనుకుంటాం.

కాని ఆధ్యాత్మిక శాస్త్రజ్ఞులు ఈ నిద్రాస్థితిని కారణ జగత్తు అంటారు. ఈ సంపూర్ణ సృష్టికి గూడా, మనం మాట్లాడుకుంటూ ఉన్నటువంటి వాటన్నిటికి గూడ కారణము, the cause ఈ స్థితి. దేన్నవుతే మనం నిద్ర అంటున్నామో, దేన్నవుతే మనం అజ్ఞానం అంటున్నామో, దేన్నవుతే మనం చీకటి అంటున్నామో ఆ స్థితి అన్నిటికి మూలకారణం, The root cause. అక్కడ నుంచి ఇంకాస్త తగ్గిన స్థితి స్వాప్నిక స్థితి. ఆధ్యాత్మిక విజ్ఞానం ప్రకారం ఈ జాగ్రదస్థితి ఉందే, అసలు అది ఎందుకూ పనికి రాదు. దీంట్లో ఉన్నటువంటి వాస్తవాన్ని బ్లావెట్స్కీ వైజ్ఞానిక ఆధారాలతో సీక్రెట్ డాక్ట్రిన్‌లో నిరూపిస్తుంది.

కాని నిత్యజీవితంలో మనం అనుభూతి చెందడంలోని ఈ రివర్సల్ అంటే మెలకువగా ఉన్నప్పుడు అంతా అర్థమవుతోంది అని, ప్రతీది ఒక క్రమ ప్రకారం ఉంది అనుకుంటాం. స్వాప్నిక జగత్తులో ఏదీ ఒక క్రమంలో ఉండదు. ఒక మనిషి అలా వస్తూ ఉంటాడు. సడన్‌గా వాడు సింహమై పోతాడు, కోతై పోతాడు. సడన్‌గా వాడే భగవంతుడై పోతాడు. అంతా గందరగోళంగా ఉందనిపిస్తుంది. సరే గాఢ నిద్రాస్థితిలో ఏదీ జరగదు. ఈ ట్రినిటీస్‌ని మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. జాగ్రదావస్థ - స్వప్నావస్థ - సుషుప్తావస్థ. ఇందులో సాధకులు నిద్రావస్థకి ప్రాముఖ్యత నివ్వాలి. మనం గూడా చాలాసార్లు ఏదైనా సమస్యకి పరిష్కారం దొరక్కపోతే ఆ సమస్య మీద నిద్రపోదాం అంటూ ఉంటాం కదా!

**సీక్రెట్ డాక్ట్రిన్ — ఆది, అంతం**

ఐన్‌స్టీన్, మేడం క్యూరీ ఒక మీటింగ్‌లో ఉన్నప్పుడు కొంతమంది ప్రెస్ రిపోర్టర్స్ క్వాంటమ్ మెకానిక్స్ అంటే ఏమిటి అని ఐన్‌స్టీన్‌ని అడిగారట. "ప్రపంచంలో మొత్తం పన్నెండుగురికి మాత్రమే దాని గురించి తెలుసు. మిగతా వాళ్ళెవరికీ దాని గురించి తెలియదు. అసలది ఏంటో, ఎలా ఉంటుందో, దాని యొక్క ఉపయోగం ఏంటో, అసలు ఏ ఉద్దేశ్యంతో ఆ విషయం కనిపెట్టబడిందో కొంచెం అర్థమయ్యేటట్టు చెప్పటం కష్టం" అన్నాడట. మీకే తెలియక పోతే మాకెక్కడ అర్థమవుతుంది అన్నారట ప్రెస్ రిపోర్టర్స్. అటువంటి పరిస్థితి ఈ సీక్రెట్ డాక్ట్రిన్ ఎక్కడ మంచి మొదలెట్టాలి అంటే ఏర్పడింది నాకు. ఏ విధంగా అవుతే సర్కిల్ (వృత్తం) యొక్క ఆది, అంతము మనం చెప్పలేమో సీక్రెట్ డాక్ట్రిన్ అటువంటి విషయాలు యొక్క ఆది, అంతం గురించి మనం మాట్లాడలేం.



ఒక కెమిస్ట్రీ లెక్చరర్‌గా నాకు చాలా మంది సైంటిస్ట్‌ల యొక్క జీవిత చరిత్రలతో టచ్ ఉంది. వీళ్ళందరూ గూడా వాళ్ళు కనిపెట్టినటు వంటి అమోఘమైనటువంటి రీసెర్చ్‌లు అన్నీ నిద్రలోనే కనిపెట్టారు. కొన్ని ఉదాహరణలు పరిశీలిద్దాం.

### నేల్స్‌భోర్ - పరమాణు నిర్మాణం

రూథర్‌ఫోర్డ్ లేబరేటరీ, కేంబ్రిడ్జిలో కొంతమంది శాస్త్రజ్ఞులు పరమాణు నిర్మాణం గురించి ఆలోచిస్తున్నారు. ఇప్పుడయితే న్యూక్లియర్ ఉంది, ప్రోటాన్స్ ఉన్నాయి. దాని చుట్టూరా ఎలక్ట్రాన్స్ తిరిగిపోతున్నాయి అని చాలా ఈజీగా చెప్పేస్తున్నాం మనం. కాని అది కనిపెట్టినప్పుడు అది అంత ఈజీ అవుల్‌కాదు. తర్జన భర్జనలు సాగుతున్నాయి. 22 సంవత్సరాలు నేల్స్‌భోర్, రూథర్‌ఫర్డ్ లేబరేటరీలో రీసెర్చి చేస్తున్నారు. కాయితాలు మీద కాయితాలు నింపుతున్నారు. ప్రయోగం మీద ప్రయోగం చేస్తున్నారు. అన్నీ ఫెయిల్యూర్ అయిపోతున్నాయి. ఒకరోజు మధ్యాహ్నం అతను నిద్రపోయాడు. నిద్రలో అతను ఆ నమూనా చూశాడు. లేశాడు, అది ఒక హిస్టరీ అయింది. నేల్స్‌భోర్ తన జ్ఞాపకాలలో దాన్ని స్వప్నంలో దర్శించాను అని వ్రాసుకున్నాడు.

### కెక్యులే - బెంజీన్ ఇన్‌స్ట్రక్చర్

కెక్యులే పేరు మీలో చాలామంది వినుంటారు. బెంజీన్ ఇన్‌స్ట్రక్చర్ కనిపెట్టిన వాడు. అతనూ అంతే, బెంజీన్ ఇన్‌స్ట్రక్చర్ కలలో చూశాడు. నిద్రలో 6 కోతులు ఒకదాని తోకను ఒకటి పట్టుకుని డబుల్ బాండ్, సింగిల్ బాండ్ ఫార్మేషన్‌లో ఉన్నాయిట. అది పట్టుకున్నాడు. నిద్రలో కోతి కన్పిస్తే మంచిది కాదని మనం అంటాం. కాని కెక్యులేకి మంచిదయింది.

### సూయింగ్ మెషీన్

సూయింగ్ మెషీన్ ని కనిపెట్టినతను, సూయింగ్ మెషీన్ కనిపెట్టి కుట్టటం అనేది చాలా ఈజీ చేద్దాం అని ఆస్తినంతటిని తగలెట్టేసు కున్నాడు. చివరకు రేపు ఇల్లు వేలం వేసేస్తారు అన్న పరిస్థితికి వచ్చాడు. ఆ రోజు రాత్రి నిద్రపోయాడతను. కల చూశాడతను. కలలో అతను సెంటర్లో ఉన్నాట్ట. రెడ్ ఇండియన్స్ అంటే కోయజాతి వాళ్ళు అతన్ని ఈటెలతో పొడుస్తున్నారు. ఇతను కెవ్వుమని కేకపెట్టి

**గుప్తవిద్య — అర్థం కాదుట**

1883లో కల్నల్ ఆల్కాటు, బ్లావెట్స్కీ బొంబేలో లాడ్జిలో ఒకసారి మాట్లాడుకుంటూ ఉన్నప్పుడు వాళ్ళిద్దరి మధ్య ఒక చర్చ జరిగిందట. సీక్రెట్ డాక్ట్రిన్ కంటే ముందు 1877లో పబ్లిష్ అయిన ఐసిస్ అన్‌వీల్డ్ (Isis unvieled) అని ఒక బుక్ వ్రాసింది బ్లావెట్స్కీ. ఆ పుస్తకాన్ని చదివిన వ్యక్తులందరూ గూడ పుస్తకం చాలా బావుంది. కాని మాకు అర్థంగాలేదు అన్నారట. వాళ్ళ రిపోర్టు అది. ఆధ్యాత్మిక పథంలో ఉన్న ఒక సాధకుడు కాని, ఆధ్యాత్మిక వేత్తకాని పుస్తకం వ్రాస్తే పరిస్థితి అలాగే ఉంటుంది. అరవిందో వ్రాసిన సావిత్రి గురించి కూడా అదే మాట్లాడు కుంటున్నాం మనం.

**సీక్రెట్ డాక్ట్రిన్ — సమన్వయం**

సీక్రెట్ డాక్ట్రిన్ హెడ్డింగ్ కనక మీరు చూస్తే, సీక్రెట్ డాక్ట్రిన్ అని వ్రాసుంటుంది. దాని క్రిందన సైన్స్, ఫిలాసఫీ అండ్ రెలిజియన్ (విజ్ఞానము, తత్వదర్శనము మరియు ధర్మము) అని వ్రాసి ఉంటుంది. సైన్స్, ఫిలాసఫీ మరియు ధర్మము యొక్క సమన్వయం అది. ఆ సమన్వయం ఆవిడ ఎలా చేసిందో, ఆ సైన్సు గురించి చెప్తున్నాను.

లేచి ఆ కలను నెమరేసుకుంటే అతనికో విచిత్రం గుర్తొచ్చింది. ఇతన్ని ఏ బళ్ళాలతో అయితే పొడుస్తున్నారో, ఆ బళ్ళెం చివర ఒక కన్నం ఉందిట. దాని గురించి ఆలోచించి సూదిలో చిన్న బెజ్జం పెట్టాడు. తెలుసుకదా, సూయింగ్ మెషీన్ రివల్యూషన్ అయింది. మనమేం అనుకుంటాం, ఆస్థి అమ్ముకునే పరిస్థితి వచ్చింది కనుక భయపడితే పీడకల వచ్చింది అని. కాని అందులోంచి అతను దేని గురించి అవుతే తన ఆస్థినంతటిని పోగొట్టుకుంటున్నాడో దాన్ని కనిపెట్టగలిగాడు.

### థామస్ ఆల్వా ఎడిసన్ - ఫిలమెంట్

థామస్ ఆల్వా ఎడిసన్ ఎలక్ట్రిసిటీ బల్బ్ తయారీ గురించి ఆలోచిస్తున్నాట్ట. రకరకాల ప్రయోగాలు చేశాట్ట అతను. రెండు మూడేళ్ళు జరిగిందట. అసిస్టెంట్స్, వాళ్ళూ ఏ పదార్థం దొరికితే ఆ పదార్థం తీసుకురావటం, వాటిని ఫిలమెంట్‌గా వాడితే అన్నీ ఫ్యూజ్ అయిపోయాట్ట. ఒక రోజు ఎడిసన్ అలసిపోయి మాగన్ను పట్టిందిట. లేచింతర్వాత ఆ టేబుల్ అంచుకి అతని కోటు బటన్ పట్టుకుని ఊడింది. ఆ బటన్ దారం బయటకి వచ్చింది. దాన్ని పీకి ఇది ఎందుకు ఉపయోగించుకోకూడదు అనుకున్నాట్ట. ఉపయోగించాడు, సక్సెస్ అయ్యాడు.

ఇక్కడ ఇవన్నీ నేను ఎందుకు చెప్తున్నాను అంటే ఆధ్యాత్మిక జగత్తులో మనం చేసే తప్పు ఏంటీ అంటే భౌతిక జగత్తులో మేలుకొని చేస్తున్నాం, అది సాధన అనుకొంటున్నాం. అది కాదు. కాని రెండు మూడేళ్ళ బట్టి ఆ బల్బ్ ఫిలమెంట్కి కావలసినటువంటి, జాగ్రదావస్థలో చేసినటు వంటి ప్రయోగాలు చివరికి అతనికి నిద్రావస్థలో స్వప్నములో దర్శించటానికి ఉపయోగపడింది. అక్కడ చెప్పదల్చుకున్నది ఏమిటీ అంటే మీరు సాధన చేస్తే జాగ్రదావస్థలో మాత్రమే సాధన చేయకండి మీ నిద్రలోకి వెళ్ళిపోవాలి సాధన. నిద్రలోకి వెళ్ళని సాధన సాధన కానే కాదు. చిన్న పిల్లలు టెండ్యూల్కర్ హిట్ సిక్సర్ అని కలవరిస్తూ ఉంటారు. కరెక్ట్ సాధకులు వాళ్ళు. టీవీ చూస్తున్నప్పుడు టెండ్యూల్కర్ సిక్స్ కొట్టాలి అనే ఆ కోరికను వాళ్ళు స్వప్నావస్థలో ఎలా రిప్రొడ్యూస్ చేసుకుంటున్నారో, భగవంతుడి మీద ఆ తీవ్రతని మనం పొందగలుగుతే ఎప్పుడో అక్కర్లేదు ఆ దర్శనం ఇప్పుడే వస్తుందంటారు.

❖ ❖ ❖ ❖ ❖ ❖ ❖ ❖

గుప్త విద్య

## అయోమయం

శ్రీకృష్ణుడు కంటే గొప్పగా చెప్పగలిగినటువంటి వ్యక్తి భూమి మీద దొరకడు కదా! సాక్షాత్తు ఎవరి గురించి అవుతే సీక్రెట్ డాక్ట్రిన్ లాంటి పుస్తకాలు చెప్తున్నాయో ఆయనే స్వయంగా చెప్పదల్చుకున్నప్పుడు గూడా అర్జునుడు లాంటి శిష్యుడు వింటూ ఉన్నప్పుడు గూడ అంతా కన్‌ఫ్యూజనే (అయోమయమే). ఏదో మంచిది ఒక్కటి చెప్పు బాబు అంటాడు.


ఇది ఎందుకు చెప్తున్నానంటే మనం ఈ సీక్రెట్ డాక్ట్రిన్ చదువుతూ ఉన్నప్పుడు అనేకసార్లు వెనక్కి ముందుకి రావల్సి ఉంటుంది. ఆ రావలసి ఉండటం ప్రకృతి యొక్క నియమం అది. ఎంచేతంటే మనం మిగతా విషయాల్లాగ ఒక విశిష్టమైనటువంటి పరిధిలో ఉన్నటువంటి విజ్ఞానాన్ని మాత్రమే మనం చర్చించుకోవటానికి ఇక్కడ కూర్చోలేదు. The life itself, జీవితాన్ని పూర్తిగా, సమగ్రంగా అర్థం చేసుకోవటానికి కూర్చున్నాం. కాని జీవితాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవటం అంటే ఏమిటి అంటే అనంతాన్ని పూర్తిగా అర్థం చేసుకోవటం అని వివేకానంద ఒకచోట నిర్వచనం యిస్తాడు.

అదే ప్రాబ్లమ్‌ని మళ్ళా విశ్వరూప దర్శనంలో గూడ అర్జునుడు ఎదుర్కొంటాడు. చివరికి కన్‌ఫ్యూజ్ అయిపోయి, ఇదంతా నాకు వద్దు బాబోయ్ అని దణ్ణం పెట్టేసి, మళ్ళా నీ మామూలు స్వరూపంలోనే చెప్పు తప్ప, నీ సీక్రెట్ స్వరూపము, ఈ గుప్తవిద్య, ఈ విశ్వరూపము నాకు వద్దు అంటాడు. కాని మనం అర్జునుడు కంటే 5000 సంవత్సరాలు సీనియర్స్‌మి. అది మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. అంచేత అర్జునుడు కన్‌ఫ్యూజ్ అయ్యాడు అంటే మనం కన్‌ఫ్యూజ్ అవ్వాలి అనే నియమం లేదు. ఇది మనసులో ఉంచుకోండి.



# నిరంతర జాగరూకతే సాధన లక్ష్యం

క్రిందటి ఆర్టికల్‌లో మనం జాగ్రదావస్థ - స్వప్నావస్థ - నిద్రావస్థల గురించి మనం పరిశీలించాం. ఈ మూడు స్థితుల్లోను మనం ఉపయోగించు కొనేటటువంటి వెహికల్స్, వాహనాలు, పనిముట్లు ఏమిటంటే స్థూల శరీరము - సూక్ష్మ శరీరము - కారణ శరీరము. ఈ స్థూల, సూక్ష్మ కారణ శరీరాల్లో, స్థూల శరీరము, సూక్ష్మ శరీరాల్లో మనం అయిదు ఇంద్రియాల్ని ఉపయోగించుకుంటాం.



ఇంద్రియాల్ని మనం రకరకాల సంఖ్యలో చెప్పుకొంటూ ఉంటాం. కాని మన సీక్రెట్ డాక్ట్రిన్ వరకూ మనం మొత్తం మీద 11 ఇంద్రియాల్ని లెక్కిస్తాం. పదకొండు ఏమిటి, శివుడు భైరవ తంత్రంలో 36 కూడా చెప్పాడు. శ్రీకృష్ణుడు మహాభారతంలో ఒకసారి 64 ఇంద్రియాలున్నాయి అని చెప్పాడు. ఈ సంఖ్యల గురించి కన్‌ఫ్యూజ్ కావద్దు. అది మీరు ఏవిధంగా పరిశీలిస్తున్నారు అనేదాని మీద ఆధారపడి ఉంటుంది. కాని సాధారణంగా మనం 5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు వీటిని ఉపయోగించు కునేటటువంటి చేతనత్వము అనేటటువంటి మైండ్‌ని పరిగణలోకి తీసుకుంటాం. ఈ మైండ్ అనేది మనం జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.

5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు గురించి అందరికీ తెలుసు. కాని వీటిని ఏ మనస్సు అయితే కంట్రోల్ చేస్తోందో దాని గురించి మనకి తెలీదు. ఎందుకు తెలియదు అంటున్నానంటే బాగా రష్‌గా ఉన్నప్పుడు స్కూటర్ చాల్కా ఫాస్ట్‌గా నడుపుతున్నాం మనం. వెనకాతల ఫ్రండ్ ఎవడో కూర్చున్నాడు, వాడితో ఏ సినిమాకి వెళ్దాం, ఏది బావుంటుంది అని చర్చిస్తున్నాం. ఇంతలో చిన్న కుర్రాడు అడ్డొస్తాడు. బ్రేకు వేస్తాం మనం. మీకు అందరికి అనుభవం ఉంది కదా, మీరు ఒక్కసారి గుర్తుంచుకోండి, ఆ కుర్రాడు అడ్డు రాకముందు వరకూ మీరు స్కూటర్ నడుపుతున్న అవగాహన మీకు ఉందా? అవగాహన లేదు. మరి బ్రేకు ఎలా వేశారు? ఈ ప్రశ్నలో ఉన్న సూక్ష్మతని పట్టుకోమంటుంది బ్లావెట్స్కీ.

సీక్రెట్ డాక్ట్రిన్

## చచ్చినా రాదు

సుభాష్ చంద్రబోస్‌కి సంబంధించి ఒక తమాషా కథ ఉంది. ICS కి సెలెక్ట్ అయ్యాట్ట. ఇంటర్వ్యూలో ఒక ప్రశ్న వేశార్ట "నువ్వు మెట్లెక్కి వచ్చావు కదా, ఎన్ని మెట్లున్నాయి" అన్నార్ట. "వెరీ సింపుల్! వెళ్ళేటప్పుడు నేను దిగుతాను కదా, ఎన్నిమెట్లు దిగుతానో అన్ని మెట్లు ఎక్కాను" అన్నాట్ట. సమాధానం కరెక్టే. కాని అది సరియైనదేనా? దాని వల్ల మనకి ఏమైనా అవగాహన పెరుగుతుందా? జాగరూకత పెరుగుతుందా? ఏం పెరగదు. ఆ విధమైనటువంటి ఆధ్యాత్మికతను కనక మీరు సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఆశిస్తే అది మీకు చచ్చినా రాదు.

మీరు కాస్త జాగ్రత్తగా ఆలోచిస్తే, ఈ జాగరూకత లేనటువంటి పరిస్థితి ఇంకొకటుంది. ఇప్పుడు నేను మాట్లాడుతున్నాను. ఒక మాట తర్వాత ఒకటి, ఒక మాట తర్వాత ఒకటి, మాటలు అలా వచ్చేస్తున్నాయి కదా! ఎక్కడ నుండి వస్తున్నాయి? తెలుసా మనకి? మనమందరం మాట్లాడుతున్నాం. నోట్లోంచి వస్తున్నాయి అంటాం. కాని సైన్సు దాన్ని ఒప్పుకోవటం లేదు. నోటి ద్వారా అవి బహిర్గతమవుతున్నాయి తప్ప, నోట్లోంచి మాత్రం రావటం లేదు. మరి ఇవి ఎక్కడ్నుంచి వస్తున్నాయని? ఈ awareness సాధించడమే, జాగరూకత సాధించటమే మన లక్ష్యం.

ఈ జాగరూకతకి సంబంధించి బుద్ధుడు గురించి ఒక కథ ఉంది. చాలా కష్టపడి బుద్ధుడు బుద్ధత్వం పొందాడు. బుద్ధత్వం పొందిన తర్వాత మొట్ట మొదటసారి తన కుటుంబం దగ్గరకి వస్తాడు. అతని భార్య యశోధర, కొడుకు రాహులుడు బుద్ధత్వంలో దీక్షితులవుతారు. ఆనంద్ అని వాళ్ళ పెదనాన్న కొడుకు కూడా దీక్ష తీసుకుంటాడు.

ఒకరోజు బుద్ధుడు ఆనంద్‌తో మాట్లాడుతున్నాడు. ఇంతలో దోమో-ఏదో కుడితే ఆటోమేటిక్‌గా చేత్తో ఆ దోమని కొట్టాడు. వెంటనే ఆనంద్‌ని ఆగమని, చెయ్యి వెనక్కి తీసుకుని మళ్ళా నెమ్మదిగా దోమ కుట్టిన చోట కొట్టాట్ట. అదేంటి అలా చేశారు అన్నాడు ఆనంద్. ఏమీ లేదు, ముందు నాకు తెలీకుండానే ఆటోమాటిక్‌గా దోమని కొట్టేశాను. అది ఆధ్యాత్మిక జీవితంలో తప్పు అది అన్నాడు. మీరు ఏది చేసినా, ఆఖరికి దోమని కొట్టినా అది అవేర్‌నెస్ (జాగరూకత) తో చేయ్యాలి. అంతే తప్ప నీతో మాట్లాడుతూ ఇలా అనుకుంటే అది ఆధ్యాత్మికత కాదన్నాడు. అక్కడ మనం మిస్సవుతాం, మనకేమీ అర్థం కావటం లేదే అనుకుంటాం.

ఈ నిరంతర జాగరూకత, మా మనుస్మర యుధ్యచ అంటాడు. నువ్వు యుద్ధం చేసినప్పుడు కూడా అవేర్‌నెస్‌తో చేయి. స్కూటర్ నడువు తున్నారా, జాగరూకతతో నడపండి, చొక్కాకి బటన్ పెట్టుకుంటున్నారా, అవేర్‌నెస్‌తో చేయండి.

## సీక్రెట్ డాక్ట్రిన్ — జాగరూకత

సీక్రెట్ డాక్ట్రిన్ చదివినా, ఉపనిషత్స్ చదివినా, ప్రపంచంలో ఉన్నటువంటి ఏ ధార్మిక గ్రంథం అయినా చదవండి, దాని ఉద్దేశ్యం ఏమిటి అంటే అవేర్‌నెస్, జాగరూకత మీరు తెలుసుకోవటం. మెలకువగా ఉన్నప్పుడే అస్సలు మనకి జాగరూకత లేదేమో మీరు కాస్త జాగ్రత్తగా ఆలోచించండి.

## గుప్త విద్య — గందరగోళం

ఆధ్యాత్మిక విద్యలో చాలా తమాషాలు జరుగుతూ ఉంటాయి. చాలా విషయాలు మనం మాట్లాడేస్తూ ఉంటాం. అర్థమైపోయింది అనుకుంటూ ఉంటాం. చివరికి మనం దేని గురించి మాట్లాడుతున్నాం అంటే కన్‌ఫ్యూజ్ అవుతాం. ఉదాహరణకి "నువు ఎవరివి?" నేను రామకృష్ణని. "నువ్వు రామకృష్ణవా?" కాదు, రామకృష్ణలో ఉన్నటువంటి చేతనత్వాన్ని. "రామకృష్ణలో ఉన్నటువంటి చేతనత్వానివా? అంటే ఎవరివి?" ఆత్మని. "ఆత్మవా?" జీవాత్మని.

కాని ఈ జీవాత్మ అంటే ఏమిటి? ఆత్మఅంటే ఏమిటి, ఆత్మకి జీవాత్మకి తేడా ఏమిటి? చేతనత్వానికి దీనికి తేడా ఏమిటి అని మనం అడగదల్చుకుంటే దాని గురించి మనకేమీ తెలీదు. ఆ పేర్లు తప్ప ఇంకేం తెలీదు. ఆ గందరగోళం నుంచి బయట పడితే తప్ప మనం సీక్రెట్ డాక్ట్రిన్‌లోకి ప్రవేశించలేం. ఆ గందరగోళం నుంచి బయట పడటానికి సీక్రెట్ డాక్ట్రిన్ మనకి ఒక చిన్న సొల్యూషన్, కీ (Key) ఇస్తుంది. వైరాగ్యము, రిపిటీషను అని చెప్తుంది ఆవిడ. దీన్నే భగవద్గీతలో వైరాగ్యము, అభ్యాసము అని చెప్తాడు.



# ఆధ్యాత్మికతలో తీవ్ర అభిరుచి ఆవశ్యకత

వివేకానంద అందర్నీ ఒక ప్రశ్న వేస్తూ ఉండేవాడు "నువు భగవంతుణ్ణి చూశావా?" ఎవ్వడూ చూశానని చెప్పలేదు. తమాషా చూడండి, కలకత్తాలో చాలా మంది యోగులు, సన్యాసులు ఉన్నారు. ఇంత మంది ఆధ్యాత్మికవేత్తల్లో ఒక్కడు కూడా నేను చూశానని చెప్పలేదు. మహేంద్రనాథ్ గుప్త మాత్రం ఈ ప్రశ్న వేసేసరికి ఖంగుతిని, నీవి యోగి కళ్ళు అన్నాట్ట. "నా మొహం లాగుందయ్యా, నేను అడిగిందేమిటి, భగవంతుణ్ణి చూశావా అని. నా కళ్ళు ఎలాగున్నాయో చెప్తావేంటి?" అని గొణుక్కుంటూ వెళ్ళిపోయాట్ట.



తర్వాత ఎవరో చెప్పారు, దక్షిణేశ్వర్‌లో రామకృష్ణ పరమహంస అని ఒకతను ఉన్నాడు, అతని దగ్గరకు వెళ్ళు అని. వెళ్ళాడు వివేకానంద. మామూలుగానే రామకృష్ణ పరమహంసని కూడా "భగవంతుణ్ణి నువు చూశావా?" అని అడిగాడు. "చూశాను" అన్నాడాయన. ఇమ్మీడియేట్‌గా "అయితే నాకు చూపిస్తావా?" అన్నాట్ట. చూపిస్తాను దానికేముంది, నిన్నెలాగ చూస్తున్నానో అలాగే చూపిస్తాను అని "సరే, స్నానం చేద్దాం మనం. స్నానం చేద్దాం పద" అని హుబ్లీనదికి తీసుకెళ్ళాట్ట. వివేకానంద మునిగాడు. రామకృష్ణ పరమహంస నొక్కేశాట్ట.

వివేకానంద థవుజండ్ ఐలాండ్ పార్క్‌లో అమెరికన్ శిష్యులకి రామకృష్ణ పరమహంసతో నాకు ఇలా జరిగింది అని చెప్పి భావావేశంలోకి వెళ్ళిపోతాడు. Say sanyasin bold om tat sat (అదే ఆ భగవంతుడు అని ఆ సన్యాసి గంభీరంగా చెప్పాడు) అనే పాట అప్పుడు పాడతాడు. ఆ అనుభూతి అప్పటికీ మరవలేదు. రామకృష్ణ పరమహంస నీళ్ళలో ముంచేశాడే, అది అంత ఊపు ఊపిందిట.

ఏమనుకున్నాట్ట ఆ క్షణంలో "ఇందుకా అందరూ ఈయన్ని పిచ్చి బ్రాహ్మడు అంటారు! ఇవాళ నన్ను చంపేటట్టు ఉన్నాడు. ఫినిష్ అనవసరంగా వచ్చాన్నేను ఇక్కడికి" అనుకున్నాట్ట. సరే, రామకృష్ణ పరమహంస లక్కీగా వదిలేశాడు. వదిలేశాక, నీకేం అన్పించింది అంటాడు. వివేకానంద మనసులో అనుకున్నాట్ట, "చచ్చినా ఇంక నీ దగ్గరికి రాను. నువు పిచ్చివాడివి, నన్ను ఏం చేస్తావో?" పైకి మాత్రం "గాలి కావాలన్పించింది" అంటాట్ట. "అప్పుడు గాలి కావాలని ఎంత తీవ్రంగా కోరుకున్నావో, నిజంగా భగవంతుడు నీకు అంత తీవ్రంగా కావాలా? కావాలంటే ఇక్కడే కన్పిస్తాడు" అంటాడు రామకృష్ణ పరమహంస.

## గుప్త విద్య — తీవ్రత

ఊపిరాడనప్పుడు గాలి కావాలని ఎంతో తీవ్రంగా కోరుకుంటామో, అంత తీవ్రంగా భగవంతుడు కావాలని కోరుకుంటే ఇప్పుడే కన్పిస్తాడు. ప్రహ్లాదుడు వాళ్ళ నాన్నకి అంత తీవ్రత తీసుకొచ్చి స్తంభంలో చూపించగలిగాడు. ఈ సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తూ మీలో ఆ తీవ్రత కనక రేకెత్తించగలుగుతే, నా ప్రయత్నం విజయవంతమైందని భావిస్తాను.

## సీక్రెట్ డాక్ట్రిన్ — విద్యార్థి మనస్తత్వం

సీక్రెట్ డాక్ట్రిన్‌ని మనం నేర్చుకోదల్చుకున్నప్పుడు ఒక విద్యార్థి యొక్క మనస్తత్వంతో సీక్రెట్ డాక్ట్రిన్ దగ్గరికి వెళదాం. విద్యార్థి యొక్క మనస్తత్వము అంటే ఇప్పుడు మనం చదువుతోన్న విషయాన్ని ఇది వరకు మనకు తెలుసున్న దానితో పోల్చి చూసుకోకుండా, ముందు మొత్తము సమగ్రంగా చదివి, ఆ తర్వాత దాని గురించి ఒక అవగాహన ఏర్పరచుకోవటం. ముఖ్యంగా అదీ ఇప్పుడు మనకి కావలసింది.

# సంస్కారాలను నాటుకొనే విధానం

విత్తనం నాటతాం మనం. ఎక్కడ నాటతాం? చీకట్లో నాటతాం, భూమిలో నాటతాం. ఎటువంటి భూమిలో నాటాలి మీరు? ఏ భూమిలో పడితే ఆ భూమిలో నాటారనుకోండి, మొలకెత్తదు. ఒకవేళ మొలకెత్తినా విత్తనం ఏ అద్భుతమైన రీతిలో ఎదగాలో, అంత అద్భుతమైనటువంటి రీతిలో ఎదగదు. దానికి భూమిని సాగు చేసుకోవాలి, పరిష్కారం చేసుకోవాలి.

ఆధ్యాత్మిక భాషలో సంస్కారవంతం చేసుకోవాలి అనే పదం వాడతాం. సంస్కారవంతులవటం అంటే అర్థం ఏంటి? జాగ్రదావస్థలో సంఘ సంస్కరణ ఎలా జరుగుతోందో, అలాగే మనల్ని మనం సంస్కరించుకోవాలి. ఎప్పుడైతే మనని మనం సంస్కరించుకోవటం మానేశామో, ఏ విధంగా అవు ఒక పొలంలో కలుపు మొక్కలు, పనికిరాని మొక్కలు, పనికిరా చెత్తా చెదారం పొగవుతోందో, మనకీ అదే అవుతోంది.

ఈ మనల్ని మనం సంస్కరించుకోవటం అనే నిద్రావస్థలో జరుగుతుంది. ఈనాడు ఉన్నటువంటి మొత్తం బాధలకి కారణం ఏంటి అంటే నిద్రావస్థని మనం కరెక్ట్ ఉపయోగించుకోవటం లేదు. దాన్ని ఎ ఉపయోగించుకోవాలో గూడ మనకి తెలీదు. కాని ఆధ్యాత్మిక సీక్రెట్ డాక్ట్రిన్, గుప్తవిద్య ఏం చెప్తోంది అంటే ఈ జాగ్రదా మొత్తము గూడ నిద్రావస్థలో ఉన్నటువంటి సంస్కారాల యొక్క పుష్పించడం, వికసించడం లేదా పెరగడం మాత్రమే. అ

## సీక్రెట్ డాక్ట్రిన్ — అనుగ్రహం

సెంటెనరీ సెలబ్రేషన్స్ జరుగుతున్నప్పుడు థియోసాఫికల్ సొసైటీ (గుంటూరు) కి ఇ.కె.గారు (మాష్టర్ ఇ.కె.గా పిలవబడే శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్య) వస్తున్నారు, ఆయన మాట్లాడతారు అని తెలిసింది. ఇ.కె. గారు ఎవరో తెలీదు, కాని థియోసాఫికల్ సొసైటీలో మీటింగ్ జరుగుతోంది అనే అట్రాక్షన్ నన్ను లాక్కొచ్చింది. అంచేత మామూలుగానే ఆయనకి చేయి అందించాను. ఆయన ఏం మాట్లాడలేదు, చేయి తీసుకున్నారు. ఠక్కుమని నా నోట్లోంచి ఏమొచ్చింది అంటే "సీక్రెట్ డాక్ట్రిన్ అర్థం కావటం లేదు" అన్నాను. "అర్థం కావటం లేదా?" అని చూసి నవ్వి, ఆయన ప్రసంగంలోకి వెళ్ళిపోయారాయన. ఆ రోజు రాత్రి నుంచి వరసగా మూడురోజుల్లో నేను సీక్రెట్ డాక్ట్రిన్‌ని అర్థం చేసుకున్నాను.

ఇది నేను ఎందుకు చెప్తున్నాను అంటే సీక్రెట్ డాక్ట్రిన్ లాంటివి అర్థం చేసుకోవటానికి వెనకాతల ఆ గురువుల అనుగ్రహం కూడా కావాలి. "హమ్మయ్య మాష్టారు! బ్రతికించారు. ఇంక మేం సీక్రెట్ డాక్ట్రిన్ చదవక్కర్లేదు అన్నమాట. ఎందుకంటే ముందు గురువుకావాలి, ఆ గురువు అనుగ్రహం కావాలి, అది వచ్చాక కదా సీక్రెట్ డాక్ట్రిన్ మాకు అర్థమయ్యేది. మీకూ అంతే కదా!"

అందుకే ఇక్కడ క్లాసెస్ పెడుతున్నాను. ఈ అయిదేళ్ళలో (1995-2000) అద్భుతమైన శక్తి, అత్యద్భుతమైన అనుగ్రహం వర్షిస్తోంది. దీన్ని ఉపయోగించుకోండి. సీక్రెట్ డాక్ట్రిన్ ఇది వరకు చదివిన దానికి, ఇప్పుడు చదివినదానికి గూడ చాలా తేడాలు వస్తాయి మనకి. అసలు నిత్యనూతనంగా ఉండి, శాశ్వత సనాతనంగా ఉండటమే ఆధ్యాత్మికత.



త్రి మనం నిద్రపోయి రెండో రోజు నిద్రలేచాం అంటే కారణం ఏమిటి అంటే ఈనాడు మనం నాటుకున్నటువంటి సంస్కారాలు.

కాని అసలు కొన్ని సంస్కారాలను మనం నాటుకొంటున్నాం అనే ఉద్దేశ్యంతో మనం జీవిస్తున్నామా? ఇప్పుడు పిచ్చిగడ్డి ఉంది. దాన్ని మనం నాటుకోవక్కర్లేదు. అదే పెరుగుతుంది. మన జీవితాలలో గూడ అలాగే గడ్డి పెరుగుతున్నాయి తప్ప, ఇంకేం పెరగటం లేదు. అంచేత ఈ సీక్రెట్ డాక్ట్రిన్ మనం చదువుతోన్నప్పుడు నిద్రాస్థితిలో సంస్కారాల్ని ఎలా నాటుకోవాలి అనే దానికి ఎడ్గార్ కేసీ జీవితాన్ని మనం ఉదాహరణగా పరిశీలిద్దాం.

ఎడ్గార్ కేసీ అనేటటువంటి ఆ మహావ్యక్తి ఈ నాటు-కోసుకో అనేటటువంటి సిద్ధాంతంలో ఎంత ఎత్తుకి ఎదిగాడంటే మీరు ఇండియా నుంచి నాకు ఫలానా వ్యాధి ఉందని ఆయనకి లెటర్ వ్రాస్తే ఆయన అక్కడ అమెరికాలో కూర్చుని కళ్ళు మూసుకుంటాడు. మీకు ఇక్కడ రోగ నివృత్తి జరుగుతుంది. మొన్న మొన్ననే 1950 ఆ ప్రాంతంలో చనిపోయాడతను. ఏ సంస్కారాలవల్ల మీకు ఈ శక్తి వచ్చింది అని ఆయన్ని అడిగితే అతని క్రిందటి జన్మలో ఒక సంఘటన జరిగిందట. ఫ్రాన్స్‌లో ఒకానొక యుద్ధంలో ఓడిపోయినటువంటి కొంతమంది వ్యక్తులు యుద్ధరంగం నుంచి ఒక పడవలో దాక్కుని పారిపోతున్నారు. ఆ పడవలో ఆరుగురు పెద్దవాళ్ళు, ఒక చిన్న కుర్రవాడు అలా వెళ్తున్నారు. వాళ్ళ దగ్గరున్నటువంటి ఆహార సామాగ్రి అయిపోతోంది, మెల్లిగా ఒకొక్కళ్ళు చచ్చిపోతున్నారు. చివరికి ఆ బోట్‌లో మిగిలింది, ఎడ్గర్ కేసి, ఆ చిన్న కుర్రాడు. ఆహారం కొంచెం ఉంది. ఎడ్గర్ కేసి ఆ కుర్రవాణ్ణి రెండు దెబ్బలు కొట్టేసి లాగేసుకోవచ్చు. కాని వీడు చిన్న కుర్రాడు, వీడికి జీవితం ఇంకా చాలా ముందు ఉంది కదా అని చెప్పి తన దగ్గరున్నటువంటి ఆహారాన్ని గూడా ఇచ్చేసి చాలా స్వేచ్ఛగా మరణిస్తాట్ట ఎడ్గర్ కేసి. దాని వల్ల ఈ జన్మలో నాకు ఈ లాభం వచ్చింది అంటాడతను.

ఈ సంఘటన నేను ఎందుకు చెప్తున్నానో జాగ్రత్తగా అర్థం చేసుకోండి. సంస్కారాలు ఎలా ఏర్పడతాయి, మనలో ఏర్పడినటువంటి సంస్కారము జీవితంలో యోగశక్తిగా ఎలా ఏర్పడుతుంది అన్నదానికి ఈ ఉదాహరణ అవగాహనని యిస్తుంది.

## సీక్రెట్ డాక్ట్రిన్ — సంస్కారాలు

సీక్రెట్ డాక్ట్రిన్ ప్రకారం మనం ఖనిజరూపంలో ఉన్నప్పుడు నాటుకొన్నటువంటి సంస్కారాలు దగ్గర్నుంచి, ఇవాళ ఈ క్షణం వరకూ నాటుకుంటోన్నటువంటివి, నిద్రపోయేటప్పుడు నాటుకుంటోన్న సంఘటనలు మొత్తం అన్నింటినీ గూడ ప్రోది చేసుకుంటున్నాం. నిద్రాస్థితిలో సంస్కారాలను ఎలా నాటుకోవాలి అనే దానికి సీక్రెట్ డాక్ట్రిన్ మనకు జవాబు చెప్తుంది.

## గుప్తవిద్య — సంకేతాలు

పిరమిడ్స్ మీద కొన్ని సంకేతాలు కన్పిస్తూ ఉంటాయి. పిచ్చి పిచ్చి గీతల్లాగ ఉంటాయి అవి. అసలు మొత్తము అధ్యాత్మ శాస్త్రము ఆ సంకేతాలలో ఉంది అని సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తుంది. సంస్కారాలను మనం సంకేతాల రూపంలోనే పట్టుకుంటాం తప్ప యధాతథంగా పట్టుకోలేం. ఈ వాక్యాన్ని మీరు మనసులో బాగా ముద్రించేసుకోండి. సీక్రెట్ డాక్ట్రిన్ రెండవ భాగంలో దాన్ని అవిడ వివరిస్తుంది. అరవిందో వ్రాసిన సావిత్రి గూడ ఒక లెజెండ్ అంలాం. లెజెండ్ అంటే ఒక పురాణిక కథ లేదా ఒక సంకేతం. సంకేతంగా పట్టుకుంటే అది సంస్కారంగా మారుతుంది. కథలాగ చదివుతే కథలాగ ఉంటుంది. పురాణాలన్నీ గూడ అంతే. పురాణాలలో ఉన్నటువంటి కథల్ని గనక మనం జాగ్రత్తగా అర్థం చేసుకోగలుగుతే అవి సంకేతాలుగా మారి మన నిద్రాస్థితిలో ఉన్నటువంటి సంస్కారాలను మారుస్తాయి.

# పిరమిడ్స్‌లో పాల్ బ్రంటన్ అనుభవం

పాల్ బ్రంటన్ రమణ మహర్షి శిష్యుడు. రమణ మహర్షి గురించి మీకందరికీ తెలుసు. కాని పాల్ బ్రంటన్ యొక్క గొప్పదనం మనకి అంతగా తెలీదు. ఇంగ్లాండ్‌లో పాల్ బ్రంటన్ అధ్యయనం చేస్తొన్నప్పుడు ఇండియా గురించి ఏదైనా చెప్పాల్సి వస్తే "అడుక్కునే వాళ్ళ దేశం" అని చెప్పేవారట. కాని తమాషా ఏంటి అంటే వాళ్ళు ఎంతలాగ అక్కడున్నటువంటి వ్యక్తుల బుర్రని పాడుచేయాలని ప్రయత్నించినా భారతీయ యోగుల యొక్క ప్రభ ఎలాగో అలాగ వెళ్ళిపోతూ ఉండేది. పాల్ బ్రంటన్ చిన్నప్పుడు తన స్నేహితులతో ఎప్పుడో అప్పుడు ఒకసారి మనం ఇండియా వెళ్ళాలి. ఇండియాకి వెళ్ళి భారతీయ యోగులు ఎంత కరెక్ట్, అసలు నిజంగా యోగులు ఉన్నారా? ఉంటే వాళ్ళలో ఏవైనా శక్తులు ఉన్నాయా అనేది పరిశీలించాలి అంటూ ఉండేవాడట.

తర్వాత ఏదో కారణాల వల్ల పాల్ బ్రంటన్ ఇండియాకి వచ్చి కంచి పరమాచార్య గైడెన్స్‌లో రమణ మహర్షి దగ్గరకి వెళ్తాడు. వెళ్ళిం తర్వాత "నేను ఎవర్ని?" అనే సాధనా విధానం నేర్చుకుని ఇంగ్లాండ్ వెళ్ళిపోతాడు. తర్వాత రమణ మహర్షి ఆదేశంతో 'ది క్వెస్ట్ ఆఫ్ ది ఓవర్ సెల్ఫ్' అనే పుస్తకం వ్రాస్తాడు.

కొన్నాళ్ళ తర్వాత అతను ఈజిప్టు వెళ్ళి పిరమిడ్స్ చూశాడు అక్కడ. ఈనాటికి గూడ అసలు పిరమిడ్స్ ఎందుకు కట్టారో చాలామందికి అవగాహన లేదు. సాధారణంగా మనం అవి రాజుల సమాధులు అని చెప్తాం. కాని ఒక విషయం చాలామందికి అర్థం కాదు, రాజుల సమాధి అంత కష్టపడి ఎందుకు కట్టారు అని? ఎక్కడ, ఎలాంటి స్థితిలో కట్టారు? ఎడారిలో కట్టారు. ఒక్కొక్క రాయి కనీసం 200 నుంచి 300 టన్నుల బరువుంటుంది. అలాంటి కొన్ని వేల రాళ్ళు కలుస్తే ఒక పిరమిడ్ తయారవుతుంది. ఈనాడున్నటువంటి వైజ్ఞానిక, రవాణా సౌకర్యాలు లేనప్పుడు అవి ఎలా కట్టారో తెలియదు కాని 1973 - 74లో పేరిస్‌లో ఒక ఇంజనీరింగ్ కాన్ఫరెన్స్‌లో పిరమిడ్స్ గురించి చర్చ వచ్చింది. చర్చ వస్తే సైంటిస్టులు అందరూ ఏకగ్రీవంగా ఏం చెప్పారు అంటే ఈనాడు ప్రపంచంలో ఉన్నటువంటి ఇంజనీర్స్ అందరూ కలిసి, ప్రపంచంలో ఉన్నటువంటి వనరులు అన్నిటిని ఉపయోగించుకున్నప్పటికీ గూడ అలాంటి పిరమిడ్‌ని మేము అంత ఖచ్చితంగా ఒక బిందువు దగ్గరికి తీసుకొచ్చి కలపలేము అన్నారు.

పిరమిడ్‌ని చూసింతర్వాత పాల్ బ్రంటన్‌కి "ఒకరోజు రాత్రంతా నేను అందులో ఉంటే ఏలా ఉంటుంది?" అనే విచిత్రమైన ఊహ వచ్చింది. అప్పుడు కైరో వెళ్ళి ఒకరోజు రాత్రి అక్కడ ఉండటానికి ప్రభుత్వపు అనుమతి అడిగాట్ట. "మేం ఇస్తామయ్యా, కాని ఇంతవరకు ఇద్దరు, ముగ్గురు అలాంటి ప్రయత్నాలు చేసి ప్రస్తుతం మెంటల్ హాస్పిటల్‌లో ఉన్నారు. మరి నీకు పిచ్చెత్తితే?" అని అడిగారట వాళ్ళు. దానికి నే

## సీక్రెట్ డాక్ట్రిన్ — మృత్యోర్మా అమృతంగమయ

సీక్రెట్ డాక్ట్రిన్‌లో పిరమిడ్స్ యొక్క వర్ణనకి ముందు బ్లావెట్స్కీ ఒక తమాషా అయిన మాట వదుల్తుంది. ఏమని వదుల్తుందంటే, "నాకు చావును ఎలా గెలవాలో తెలుసు. ఎందుకంటే మూడుసార్లు నా గురువులు శబ్దము యొక్క శక్తితో నన్ను మృత్యుముఖం నుండి రక్షించారు". ఆవిడ జీవితంలో జరిగింది అది. ఏ విధంగా అంటే, అక్షరాలు అంటాం. శబ్దము అంటే అక్షరాల కూర్పే కదా! ఈ అక్షరాల్ని మీరు కాస్త జాగ్రత్తగా గమనిస్తే అవి సంకేతాలే. ఈ శబ్దాలు గురించి మనం మాట్లాడు కుంటున్నప్పుడు, మన నోట్లోంచి వరసగా వస్తున్న పదాలు ఏ స్థితిలో ఏర్పడుతున్నాయో డాక్టర్స్ కూడా పట్టుకోలేరు. దాన్ని మనం నిద్రాస్థితిలో కనక పట్టుకోగలుగుతే "మృత్యోర్మా అమృతంగమయ" అనేటటువంటి కోరిక ఈ 1995-2000వ సంవత్సరం లోపల జరగబోతోంది అవి తారీఖులతో సహా సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తోంది.



ాధ్యత వహిస్తాను, నన్ను ఉండనివ్వండి అన్నాడు. సరే, ాళ్ళు అనుమతి యిచ్చారు.

మూడు రోజులపాటు అతను తులసి జలం మాత్రమే ీసుకుని తనని తాను సిద్ధం చేసుకుని పాల్ బ్రంటన్ పిరమిడ్ ోపలికెళ్ళాడు. పిరమిడ్ లోపల కింగ్స్ చాంబర్ అని, క్వీన్ ాంబర్ అని ఉంటాయి. ఆధ్యాత్మిక భాషలో హృదయం, హృదయం యొక్క గుహ అన్నా, పిరమిడ్ అన్నా ఒకటే. పాల్ బ్రంటన్ కింగ్స్ చాంబర్, హృదయంలోకి ప్రవేశించాడు. మీకు ఈ వివరణ " ఏ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఈజిప్టు బై పాల్ బ్రంటన్" అనే పుస్తకంలో దొరుకుతుంది. సరే, వెళ్ళాక అక్కడ ార్చిలైట్‌తో అంతా చూశాట్ట. 12 గంటలు దగ్గరవుతున్న కొద్దీ ివరీతమైనటువంటి భయం వేసిందట. నేను చచ్చిపోతున్నానేమో అనుకుని, కింగ్స్ చాంబర్ మీద ఒక ప్లాట్‌ఫార్మ్ లాంటిది ఉంటే దానిమీద పడుకుని రమణ మహర్షి ఇచ్చిన అనుభూతి ఒకటుంది, నిద్రపోతున్నట్టు ఫీలింగ్ అవుతూ నేనెవర్ని, నేనెవర్ని అనేటటువంటి సాధన ేసుకుంటున్నాట్ట. విపరీతమైనటువంటి భయం వేసిందట. ివరికి అతనికి ఏం అన్పిస్తుంది అంటే రేపొద్దున్న తలుపులు ిరుస్తారు వాళ్ళు, ఇంకొక మూర్ఖుడు బలయిపోయాడు నుకుంటారు అని వ్రాస్తాడు అతను.

సడన్‌గా 12 గంటలు ట్రిమ్ కొట్టడం వినిపిస్తుందట. 2 గంటలు ట్రిమ్ కొట్టడం విన్పించాక సడన్‌గా వాతావరణం ార్పు వస్తుంది. అంతవరకు భయంకరంగా ఉన్నటువంటి ాతావరణం మెల్లిమెల్లిగా ఏదో ఒక వెలుగులోకి వస్తోన్నట్టు అవుతాట్ట. ఇంతలో అతను పడుకున్న ప్లాట్‌ఫార్మ్ దగ్గర ఈజిప్షియన్ ప్రీస్ట్ డ్రెస్‌లో ఉన్న ఒక వ్యక్తి ప్రత్యక్షం అవుతాట్ట. ప్రత్యక్షమయి ఈజిప్షియన్ మమ్మీస్ పొజిషన్ ఎలా ఉంటుందో ాగ ఇతని చేతుల్ని హృదయం మీద పెట్టి, రెండు కాళ్ళు ిగ్గరికి పెట్టాక, ఆ పిరమిడ్ లోపల్నుంచి ఇంకొక వ్యక్తి బయటకు ొచ్చాట్ట. వాళ్ళిద్దరూ కలిసి "ఎందుకొచ్చావు నువ్వు ఇక్కడికి?" ి అడిగార్ట. అప్పుడు వరల్డ్ వార్స్ జరుగుతున్నాయి. మానవ జాతి చాలా బాధ పడుతోంది. మనుష్యులు సుఖంగా, ంతిగా జీవించటానికి ఏమైనా దారిలేదా?" అని అంటాడట. ఉంది. మార్గం ఉంది, మాతో పాటు రా" అంటార్ట. "కాని ీ కండిషను జాగ్రత్తగా గుర్తుంచుకో, నువ్వు వెనక్కి తిరిగి ూడకూడదు అంటాడట ఆ ప్రీస్ట్. పాల్ బ్రంటన్ అలాగే అంటాడు. "సరే అయితే నాతో రా" అన్నాడట. పాల్ బ్రంటన్ లేస్తే అతని శరీరం అక్కడే పడుకుని ఉంది. ఇంకొక శరీరం బయటకు లేచింది. అంటే సూక్ష్మ శరీరం అన్నమాట.

ఆ సూక్ష్మ శరీరంతో కింగ్స్ చాంబర్‌లోనే ఇంకొంచెం లోపలికి వెళతాట్ట. వెళితే ఎదురుగుండా ఒక గోడ ఉంటే ప్రీస్ట్ గోడలోంచి లోపలికి వెళ్ళిపోయి రా అంటాడు. ఇతను గూడా లోపలికి వెళ్ళిపోతాడు. లోపలికి వెళ్ళిపోతే ఒక అద్భుతమైనటువంటి నీలిరంగులో ఉన్నటువంటి సొరంగం కనపిస్తుందట. ముందు ప్రీస్ట్ వెళుతున్నాడు, వెనకాతల పాల్ బ్రంటన్ వెళుతున్నాడు. ఈయనకి మనసులో ఆపుకోలేనటువంటి ఒక తీవ్రమైనటువంటి ఇచ్ఛ ఏర్పడిందట, "నిన్న సాయంత్రం అనగా పిరమిడ్ లోపలికి

## గుప్తవిద్య — యోగుల రోగాలు

1888లో సీక్రెట్ డాక్ట్రిన్ పబ్లిష్ అయింది. మార్చి 1887లో మేడమ్ బ్లావెట్స్కీకి కిడ్నీ ఇన్‌ఫెక్షన్ మొదలయింది. అది ఎంత సీరియస్ అయిందంటే ఆ బాధ భరించలేక బ్లావెట్స్కీ గంటలు గంటలు స్పృహలో ఉండేది కాదట. అంత బాధలోను మెలకువ వచ్చినప్పుడల్లా సీక్రెట్ డాక్ట్రిన్ వ్రాసింది. మామూలు స్థితిలో వ్రాయలేదు. కొంచెం జాగ్రత్తగా గుర్తుంచుకోండి, ఇది ఎందుకు చెప్తున్నామ అంటే పుట్టపర్తిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మొట్టమొదట బాబా హార్ట్ సెంటర్ స్టార్ట్ చేశారు. అనాహత చక్రము, కింగ్స్ చాంబర్. ఇప్పుడు తర్వాత కిడ్నీ సెంటర్ ఓపెన్ అయింది. కొంతమంది యోగులకు వాళ్ళ చరమదశలో గొంతుక అయినా ఎఫెక్ట్ అయింది లేదా కిడ్నీస్ అయినా ఎఫెక్టయ్యాయి. అది రోగం అనుకోకండి. అది అర్థం చేసుకొని ఈ 2000 సంవత్సరం లోపల మనం ఏ దిశలో ప్రయోగాలు చెయ్యాలో ఆలోచిద్దాం.

వెళ్ళాను, కింగ్స్ చాంబర్‌లో ఉన్నాను. అన్నీ టెస్ట్ చేశాను కదా, ఈ తలుపు ఎక్కడా చూడ లేదే, ఎక్కడ్నుంచి తీసుకెళుతున్నాడు నన్ను?" అని అనుకుని గబుక్కున వెనక్కి చూసాడు. రక్కుమని మళ్ళా తన శరీరంలో ఉన్నాడు. అక్కడ కింగ్స్ చాంబర్‌లో **"ఇంకా టైమ్ రాలేదు, ఇంకా టైమ్ రాలేదు"** అనే మాటలు విన్పిస్తాయట.

**జాగ్రత్తగా గుర్తుంచుకోండి, ఇప్పుడు ఆ టైమ్ వచ్చింది.** అందుకు ఈ కథంతా చెప్తున్నాను. పాల్‌బ్రంటన్ లాంటి వాళ్ళు ఏ సాధన చేసి ఈ జగత్తుకి అందించారో, యాక్చువల్‌గా ఆ తర్వాత సాధన మనం చెయ్యాలి. సైన్సులో మనం ఏం చేస్తాం. అంతవరకూ చేసినటువంటి ప్రయోగాలు తర్వాత క్రొత్త ప్రయోగాలు చేస్తాం, కాని అసలు ఆధ్యాత్మిక జగత్తులో మన యోగులుకాని, మిగతా వాళ్ళుకాని ఏం సాధనలు చేశారో, ఆ సాధన పై సాధన మనం చెయ్యాలి అనేటటువంటి దృష్టికోణం మనకి రావటం లేదు. అది కాస్త జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

ఇక్కడ ఇంకొక విషయం గూడా మనం గుర్తుంచుకోవాలి. అనవసరమైన ఉత్కంఠ ఉంటే అవకాశం దొరికినా జారవిడుచుకుంటాం. సరే రా నేను నీకు మార్గం చూపిస్తాను అని అతను కింగ్స్ చాంబర్ లోంచి తీసు కెళ్తున్నాడు. నువ్వు వెనక్కి చూడకు అని అతను ముందే వార్నింగ్ ఇచ్చాడు. వెనక్కి తిరిగి చూశాడు. అలాగే మనం గూడా వెనక్కి తిరిగి చూడొద్దు. మొదలెట్టాం. ఎక్కడి కెళ్తున్నాం, ఎలా వెళ్తున్నాం అనేటటువంటి జడ్జిమెంట్ మనకి వద్దు. చూద్దాం ఎలా వెళ్తామో!

గుప్తవిద్య

## దర్శనం

సీక్రెట్ డాక్ట్రిన్ గురించి చాలామంది మహాత్ములు చెప్పేది ఏంటీ అంటే మీరు సీక్రెట్ డాక్ట్రిన్‌ని రాత్రిళ్ళు పేజీలు తీసి చదువుతే అక్కడ వ్రాసున్న సంఘటనలన్నీ మీ ముందు దృశ్యాలలాగ గ్యారంటీగా వస్తాయి అని వ్రాశారు. నా అనుభవం గూడా దాన్నే ధ్రువీకరిస్తోంది. మీ అనుభవం గూడా దాన్ని ఖచ్చితంగా ధ్రువీకరిస్తుంది.

సీక్రెట్ డాక్ట్రిన్

## ఐదు ధర్మాలు

సీక్రెట్ డాక్ట్రిన్ పరంగా మనం నేర్చుకోవలసిన విషయం ఏంటీ అంటే మనకి 5 ధర్మాలున్నాయి. ఏమిటా 5 ధర్మాలు? భౌతిక మైనటువంటి ధర్మం ఒకటుంది, ప్రాణమయమైనటువంటి ధర్మం ఒకటుంది. మనోమయమైనటు ధర్మం ఒకటుంది. విజ్ఞాన మయమైనటువంటి ధర్మం ఒకటుంది. ఆనంద మయమైనటువంటి ధర్మము ఒకటుంది. ఈ ధర్మాలు పూర్తిగా ఎప్పుడయితే కలుస్తాయో, దానిని వేదాల్లో మనం పంచీకరణ అంటాం. ఈ 5 ధర్మాలను మనం వదిలేయగలిగాం అనుకోండి, సూక్ష్మీకరణ అంటాం. లేకపోతే కుండలినీ జాగరణ అంటాం.

గుప్తవిద్య

## శ్వాస

సీక్రెట్ డాక్ట్రిన్‌లో మేడమ్ బ్లావెట్స్కీ AH-HI (హా-హి) అనే పదం ఉపయోగించింది. కేవలం ఆ పదం గురించి తెలియజెప్పటానికి వ్రాసిన పుస్తకమే సీక్రెట్ డాక్ట్రిన్. సింపుల్‌గా మనం హా-హి అనే పదానికి ఎలా వివరణ యిచ్చుకోవచ్చు అంటే శ్వాస లోపలికి వెళుతోంది - శ్వాస బయటకు వస్తోంది. ఈ శ్వాస ఉన్నంతవరకు మనకు ఈ ప్రపంచం ఉంది. శ్వాస ఆగిపోయిన పిడికి ప్రపంచం ఉందో లేదో తెలీదుగాని మనకి మాత్రం వాడులేడు. మనిషి, జంతువులే కాదు, చెట్లుగూడా శ్వాస పీల్చుకుంటున్నాయి అని బోటనిస్టులు చెప్తున్నారు. శ్వాస గురించి ఎక్కడ ఎక్కడ ఉందో అక్కడ సీక్రెట్ డాక్ట్రిన్‌లో AH-HI (హా-హి) అనే పదంలో చెప్పాడు. భక్తి, జ్ఞాన, కర్మ మార్గాలలో ఆసక్తి కలగనివారిని శ్వాస విజ్ఞానం ద్వారా ముందుకు తీసుకెళ్ళే అద్భుతమైనటువంటి ప్రక్రియ హిమాలయాలలో ఉన్న ఋషికూటమి నుంచి లాహిరీ మహాశయ ద్వారా అందించబడింది.



# గురువుల దగ్గర ఈ తప్పు చేయకండి

మేడమ్ బ్లావెట్స్కీ, సెన్నెట్ అనే అతనికి వ్రాసిన లెటర్‌లో నేను సీక్రెట్ డాక్ట్రిన్‌ని 4 భాగాలుగా వ్రాద్దాం అనుకుంటున్నాను. మొట్టమొదట సిద్ధి స్థాయికి చెందిన వ్యక్తుల జీవిత చరిత్ర. దాని తర్వాత వాళ్ళు ఆనాటి ఆధ్యాత్మిక శక్తిని ఆనాటి రాజనీతిజ్ఞులను తగిన విధంగా మార్చుకోవటానికి ఎలా ఉపయోగించుకున్నారో వ్రాద్దాం అనుకుంటున్నాను. దాని తర్వాత సృష్టి ఎలా ఉత్పత్తి అయ్యిందో వ్రాద్దాం అనుకుంటున్నాను. దాని తర్వాత మనిషి ఎలా అభివృద్ధి అయ్యాడో వ్రాద్దాం అనుకుంటున్నాను" అని వ్రాసింది.



ఆవిడ అలా అనుకుంటే కొంతమంది సోకాల్డ్ సైంటిస్టులు ఆవిడ దగ్గర కూర్చున్నారు. ఆవిడ అలా వ్రాసుంటే ఎంత బావుండేదో అని నా బాధ. అందుకని సోకాల్డ్ సైంటిస్టులు అంటున్నాను. ఛట్, అలా వ్రాయకండి మేడమ్ మీరు. మీకు తెలియదు అసలు, అలా వ్రాయకూడదు. ముందు సృష్టి ఎలా ఉత్పత్తి అయిందో వ్రాయండి. తరవాత మనిషి ఎలా వచ్చాడో వ్రాయండి. ఆ తరువాత మిగతా రెండూ వ్రాసుకోవచ్చు లెండి అన్నారట. "మీ అభిప్రాయం సరైనదేనా" అని అడిగిందిట ఆవిడ.

మీరు గురువులు దగ్గరికి వెళ్ళినపుడు ఈ తప్పు చేయకుండా జాగ్రత్తపడండి. చాలామంది గురువులు మనకి కావలసింది ఇవ్వగలిగే స్థితిలో ఉన్నారు. కాని దురదృష్టవశాస్తూ మనకి ఏది కావాలో మనకి తెలీదు. వాళ్ళని ఇవ్వనివ్వండి. గురువు దగ్గరికి వెళ్ళి అది చేయం మనం. ఎప్పుడూ ఏం కావాలో గురువుకి మనం చెప్తాం. ఆ తప్పు చేయకుండా ఉండటం గనక మనం నేర్చుకోగలుగుతే సీక్రెట్ డాక్ట్రిన్ వచ్చేస్తుంది. నా ఉద్దేశ్యంలో అది సరిపోతుంది. ఎంచేత, మనకి అనేక మంది మహాత్ముల జీవిత చరిత్రలు అందుబాటులో ఉన్నాయి. వాళ్ళందరూ కామన్‌గా చెప్పేదేంటీ అంటే మేము ఏదో ఇద్దామని వచ్చాము. అది మాత్రం మీరు అడగరు. మిగతాదంతా అడుగుతారు అని.

ఒకతను బాబా దగ్గరకి వెళ్ళి "బాబా, నాకు మోక్షం కావాలి" అన్నాట్ట. సింపుల్ అన్నాట్ట ఆయన. ఇంకోటేదో అడిగితే కష్టంకాని, మోక్షం చాలా సింపుల్ అన్నాట్ట. నాకు - కావాలి తీసేయ్. నాకు మోక్షం కావాలి. నాకు తీసేయ్, కావాలి తీసెయ్. మోక్షం ఉంది కదా అన్నాట్ట. కాని వాళ్ళని మనం అది అడుగుతున్నామా అని?

## మూలాధార జాగరణ సాధనా శిబిరము

పృథ్వి యొక్క మూలాధార కేంద్రమైన శ్రీశైల పుణ్యక్షేత్రము నందు నవంబరు 20, 21, 22 తారీఖులలో మూలాధార జాగరణ సాధనా శిబిరము జరుగును. 19వ తేదీ రాత్రికి సాధకులందరూ శ్రీశైలం పందలి రెడ్డి గారి సత్రమునకు చేరుకోవలెను. శిబిరములో పాల్గొను సాధకులు తమ వివరాలను నవంబరు 15 లోగా శ్రీ వై.పి. రామసుబ్బయ్య, ఫోన్ : 353164, పాత పట్టాభిపురం, 3వ లైను, గుంటూరు - 522 006 వారికి తెలియజేయవలెను.

శిబిర రుసుము : రు **300/-**

**శిబిరములో పాల్గొను సాధకులు సంపూర్ణ మౌనం పాటించవలసి ఉంటుంది.**

## అక్కడే ఉన్నాయి

గుప్తవిద్య

సీక్రెట్ డాక్ట్రిన్‌లో మేడమ్ బ్లావెట్స్కీ, ఒకవైపు సృష్టి ఎలా ఆవిర్భవం అయ్యిందో చెప్తుంది. రెండవవేపు మనిషి ఎలా ఉత్పత్తి అయ్యాడో చెప్తుంది. ఇదంతా చెప్తూ, మీకు దీని గురించి బాగా అర్థం అవ్వాలి అంటే 3వ భాగం, 4వ భాగం చూడండి అని పేజ్ నెంబర్లు ఇస్తూ ఉంటుంది ఆవిడ. ఆ 3వ భాగం, 4వ భాగం ఎక్కడున్నాయి అనే సమస్య వాళ్ళకి ఇప్పటికీ పరిష్కారం అవలేదు. అసలు అవి ఉన్నాయా లేవా? వాటిని ఆవిడ వ్రాసిందా లేదా? వ్రాయలేదు అని అందామంటే ఆవిడే రిఫరెన్సు ఇస్తోంది. ప్రింటయి ఉన్నాయా అంటే ఎక్కడా కనిపించడం లేదు. కాని అవి సీక్రెట్ డాక్ట్రిన్‌లోనే ఉన్నాయి.

## పుస్తకం లభించు చోటు

సీక్రెట్ డాక్ట్రిన్

### సీక్రెట్ డాక్ట్రిన్ (ఇంగ్లీష్)

మేడమ్ బ్లావెట్స్కీ ఇంగ్లీషులో వ్రాసిన సీక్రెట్ డాక్ట్రిన్ పుస్తకము

ద థియోసాఫికల్ సొసైటీ,
అడయారు, మద్రాసు.

పై అడ్రసు వద్ద లభించును.

*Volume first -*
**COSMOGENESIS**
*Volume Second -*
**ANTHROPOGENESIS**

## ప్రజ్ఞా తరంగాలు (మాస్టారి ఆడియో కేసెట్లు)

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | గాయత్రీ మహావిజ్ఞాన్ పరిచయం - | 3 | కేసెట్లు | 10. | గాయత్రీ ఉపనిషత్ - | 5 | కేసెట్లు |
| 2. | వేదాలు - ఋక్కుల విశిష్టత - | 2 | " | 11. | గాయత్రీలోని 24 శక్తులు - | 4 | " |
| 3. | సర్వలోకేశ్వరీదేవి అవతరణ - | 1 | " | 12. | పంచకోశ జాగరణ - | 5 | " |
| 4. | సూక్ష్మ జగత్తు - కలలు - | 1 | " | 13. | గాయత్రీ వర్ణ ధ్యానము - | 1 | " |
| 5. | గాయత్రీ హృదయం - | 1 | " | 14. | గాయత్రీ ఋషులు, ఛందస్సు - | 1 | " |
| 6. | గాయత్రీ రామాయణం - | 7 | " | 15. | గాయత్రీ సంహిత - | 1 | " |
| 7. | గాయత్రీ గీత - | 2 | " | 16. | చతుర్వింశతి గాయత్రి - | 1 | " |
| 8. | గాయత్రీ స్మృతి - | 2 | " | 17. | గాయత్రీ ఉపాసన, సాధన, ఆరాధన - | 1 | " |
| 9. | గాయత్రీ చిత్రావళి - | 4 | " | 18. | దేవాలయాలు, పండగల విశిష్టత - | 2 | " |

పై కేసెట్లు ఈ క్రింది చిరునామా నుండి లభించును.

**జి. మణికుమార్,** స్వర్ణగామి పబ్లికేషన్స్ (ప్రై) లి.,
గీతానివాస్, జి.టి.రోడ్, గుంటూరు - 522 003
ఫోన్ నెం. 225822

సీక్రెట్ డాక్ట్రిన్
ఉపన్యాసాలు - 18 క్యాసెట్లు

కేసెట్ వెల : రు 40-00
పోస్టేజి అదనం

మాస్టారి ఇంటివద్ద జరుగుతున్న నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములో ప్రస్తుతం భగవద్గీతపై సాయంత్రం 6-30 నుండి 7-30 వరకు మాస్టారి ఉపాన్యాసం జరుగుతోంది.



# సాధనాత్మక జీవితం

### నామజపం

ఈ 2000 సంవత్సరంలోగా శబ్ద తత్వము ఒక క్రొత్త రూపము దాల్చి మన ముందుకు రాబోతోంది. అల్ట్రా సౌండ్స్ అని, ఈ సౌండ్స్ అని, ఆ సౌండ్స్ అని రకరకాలుగా చెప్పుకుంటున్నాం మనం. కాని అక్షరబ్రహ్మ యోగము, శబ్దము యొక్క సృజనాత్మక శక్తి అని ఏదవుతే భగవద్గీతలో చెప్పబడి ఉన్నదో అది చాలా త్వరలో భూమి మీదకి రాబోతోంది, అవతరించబోతోంది అన్నది అనేకమంది యోగుల యొక్క భవిష్యత్ వాణి. దాని కొరకు నేను మిమ్మల్ని ఏమని కోరుతున్నాను అంటే, మీకు నచ్చినటువంటి గురునామం కాని, భగవన్నామం కాని నిరంతరమూ జపించుకోండి. ఆ నిరంతరం అనేది నిరంతరంగానే ఉండాలి. మళ్ళా అక్కడ ఆ నిరంతరం అనే విశేషణాన్ని తగ్గించకండి. కాని మొదటి రోజులో మనం ఆ స్థితికి వెళ్ళలేం కనుక, ఏదో ఒక టైమ్ పెట్టుకుని జపం చేయటానికి ప్రయత్నం చేయండి.

### అనపానసతి యోగము

ఇప్పుడు నేను చెప్పబోయే సాధనని బుద్ధుడు అనపానసతి యోగము అని అందించాడు. అది ఏమిటంటే రాత్రి మీరు పడుకునే ముందు ఆ రోజు మొత్తాన్ని ఒకసారి రివైండ్ (వెనక్కి చూసుకోవడం) చేసుకోండి. దీన్ని ఎలా చేసుకోవాలి అంటే మంచం మీద పడుకున్నాక సాధారణంగా మనం ఆఖర్న చేసే పని ఏమిటంటే బాత్రూమ్‌కి వెళ్ళి కాళ్ళు కడుక్కుంటాం. కాళ్ళు కడుక్కునే ముందు ఏదో టి.వి. ఆఫ్ చేశాం. టి.వీ.లో చూసినదాంట్లో ఏదైనా చివరి దృశ్యం ఉంటే గుర్తు చేసుకోండి. అలాగ మీరు వెనక్కి చూసుకుంటూ (ఆరోజు మీరు పాల్గొన సంఘటనలు) ఆరోజు మీరు ప్రొద్దున నిద్ర లేచిన స్థితి వరకు గుర్తుచేసుకోవటానికి ప్రయత్నం చేయండి. ఇది ఇలా ఒక 6, 7 నెలలు చేసుకుంటే మీ పూర్వ జన్మలలోకి మీరు ప్రవేశిస్తారు. ఈ సాధన 5 నిముషాలు చేసుకున్నాక శ్వాసను గమనిస్తూ నిద్రలోకి వెళ్ళండి.

## సెప్టెంబరు నెలలో స్వర్ణయుగ సైనికులు



1. శ్రీ వి. వెంకటేశులు - అనంతపురం
2. శ్రీ వి. సుబ్బారావు - చీరాల
3. శ్రీమతి ఎ. శ్యామలాదేవి - విజయవాడ
4. శ్రీ ఐ. అవతారంరాజు - హైదరాబాద్
5. శ్రీమతి కె. లక్ష్మి - నిజాంపట్నం.



## 2000 సంవత్సరంలోగా ఆధ్యాత్మిక శక్తి ఆవిర్భావం

యుగయుగాలుగా ఏ రహస్యమైనటువంటి శక్తి ఈ జగత్తు అంతటిని ప్రేరేపణ చేస్తోందో అది ఈనాడు జడజగత్తులో భౌతిక విజ్ఞానంగా రూపొందింది. ఆ శక్తే. కాని భౌతిక విజ్ఞానంగా రూపొందినటువంటి ఆ శక్తిని మనం కాస్త అవగాహన చేసుకుంటే, ఆ శక్తి యొక్క ప్రభావాన్నే మనం ఈనాడు పరమాణు శక్తిగా చూస్తున్నాం. కాని ఈ పరమాణు శక్తిని ప్రేరేపించిన శక్తి దగ్గరికి మీరు వెళ్ళదల్చుకున్నప్పుడు ఎంత జాగ్రత్తగా, ఎంత అణకువగా ఆ శక్తి దగ్గరకి మీరు వెళ్ళాలో అర్థం చేసుకోండి.

2000 సంవత్సరం లోగా ఒక అద్భుతమైనటు వంటి ఆధ్యాత్మిక శక్తి యొక్క ఆవిర్భావము జరుగబోతోంది. అనేకమంది మహాత్ములు దాన్ని రకరకాలుగా వర్ణించారు. మేడమ్ బ్లావెట్స్కీ సీక్రెట్ డాక్ట్రిన్‌లో దాన్ని గుప్తవిద్య అని చెప్తుంది. ఈ గుప్తవిద్య యొక్క ప్రాకాట్యము ఈ 2000 సంవత్సరాలలోగా జరగాలి. ఈ 2000 సంవత్సరాలలోగా గుప్తవిద్య యొక్క ప్రాకాట్యము జరగాలి అంటే దానికి తగిన వాతావరణము ముందే ప్రకృతిలో ఏర్పడి ఉండాలి. దానికి తగిన వాతావరణం ఏర్పడి ఉన్నప్పుడు ఎవరి ద్వారా ఆ గుప్తవిద్య క్రిందికి దిగుతుందో, ఎవరి ద్వారా ఈ ఆధ్యాత్మికత యొక్క సమగ్రమైనటువంటి స్వరూపము మనుష్యులందరి చేత ఉపయోగించు కునేటట్లు చేస్తుందో, ఆ సామర్థ్యము ఎవరి ద్వారా వస్తుందో మనకి తెలీదు. కాని దానికి తగిన వాతావరణం ఎలా వస్తుంది అంటే ఈ చర్చల వల్ల వస్తుంది. ఒక అవతరణ యొక్క మూడ్‌లో, ఒక అవతరణ రాబోతోంది అనే మూడ్‌లో ఈ చర్చలు చేసుకోవడంవల్ల ఆ వాతావరణం వస్తుంది. అది మొదటి పాయింట్.

రెండవ పాయింట్ ఏం చెప్తుంది అంటే బ్లావెట్స్కీ "సీక్రెట్ డాక్ట్రిన్" పుస్తకంలో ఉందేమో అని మీరు అపోహపడుతున్నారు. సీక్రెట్ డాక్ట్రిన్ పుస్తకంలో లేదు. అదే అసలైన సీక్రెట్. సైన్సు పుస్తకాల్లోలేదు. బాహ్య జగత్తులో ఉన్నటువంటి ప్రాకృతిక నియమాలను మనం ఎలా ఉపయోగించుకోవచ్చో విజ్ఞానం (సైన్స్) చెప్తుంది. వాటిని ఉపయోగించుకుని ఫలితాలను పొందుతాం.

అలాగే ఆధ్యాత్మిక జగత్తులో గూడా కొన్ని నియమాలున్నాయి. ఆ నియమాలు పుస్తకాల్లో లేవు. శరీరమనే ప్రయోగశాలలో కనుక మీరు ఆ నియమాలను ఉపయోగించుకొని ఫలితాన్ని పొందగలుగుతే, అనేకసార్లు అదే ఫలితాన్ని గనక మనం పొందగలుగుతే వాటిని ప్రపంచానికి అందజేయవచ్చు.

-డా॥ యం. శ్రీరామకృష్ణ

Printed & Published by Editor **P. SITA RAMUDU**, Gayatri Building Constructions,
Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, **BHIMAVARAM**, W.G. Dist. Pin - 534 202.

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 నవంబరు 1998 సంచిక - 10



మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.

## విషయసూచిక


| | |
|---|---|
| 1. పరివ్రాజక వృత్తి - ఒక పరిచయం | 4 |
| 2. పరివ్రాజకుల మానసిక స్థితి | 10 |
| 3. పరివ్రాజకుల త్రివిధ శక్తులు | 16 |
| 4. పరిణామక్రమం | 22 |


## విజ్ఞాపన

పరిజనులకు నమస్కారం,

నవంబరు, డిశంబరు, జనవరి స్వర్ణయుగము పత్రిక కొరకు ఎదురు చూస్తున్న మీకు బహుశా గుప్తవిద్య - ఒక పరిచయం పుస్తకం కొంత ఊరటని కలిగించి ఉంటుంది.

మాష్టారు సీక్రెట్ డాక్ట్రిన్‌పై ఇచ్చిన ఉపన్యాసాలను ప్రత్యేక పుస్తకాలుగా అందించే ప్రయత్నాన్ని సెప్టెంబరు 24న మొదలు పెట్టి, ఒక నెల రోజుల్లో ఆ పని పూర్తవుతుందని భావించాను. కాని జనవరి 1 నాటికి ఒక పుస్తకం మాత్రమే పూర్తయింది.

జరిగిన జాప్యంలో ప్రధానమైన కారణాలు, గుప్తవిద్యలాంటి సబ్జెక్ట్‌ని అర్థం చేసుకొని పుస్తక రూపంలో మలచాలి అని చేసిన ప్రయత్నం ఒకటైతే, డి.టి.పి. పర్సుని ఎక్కువ సమయం తీసుకొని చేయాల్సిరావడం ఇంకొక కారణం. పై కారణాలలోని సహేతుకతని అర్థం చేసుకొని పత్రికకు మీ ప్రోత్సాహాన్ని కొనసాగించ వలసినదిగా కోరుచున్నాను. పత్రికకు ప్రస్తుతం ఒక సొంత కంప్యూటరు ఏర్పడడంతో ఈ నెలాఖరు నుండి పత్రిక సకాలంలో వెలువడడం సాధ్యమైతుందని తెలియజేస్తూ,

మీ,

సీతారాముడు

స్వర్ణయుగము

చందా వివరాలు:
విడి ప్రతి : రూ. 10-00
ఒక సంవత్సరం : రూ. 120-00
(నాలుగు ప్రత్యేక పుస్తకాలతో)
3 సంవత్సరాలు : రూ. 360-00
(పన్నెండు ప్రత్యేక పుస్తకాలతో)

ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా


పి. సీతారాముడు,
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్,
శ్రీరామ్ సిల్క్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం-534 202, ప.గో. జిల్లా
ఫోన్: 24650




Stand up




Take the whole responsibility on your own shoulders

ఓం ..... ఓం ..... ఓం .....

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరం
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవే నమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

# స్వర్ణయుగము

పరిజనులకు నమస్కారం,

నూతన యుగావిష్కారానికి ఇంకా కేవలం కొన్ని నెలలు మాత్రమే సమయం ఉండడంతో భారతీయ ఆధ్యాత్మికత యొక్క ప్రభను ప్రపంచం నలుమూలలా వ్యాపింపజేయడానికి చేపట్టవలసిన కార్యక్రమాల బీజారోపణను మాష్టారు చాలా వేగంగా చేస్తున్నారు. వాటిల్లో ఈ కాలానికి తగినట్టుగా నవీన పరివ్రాజకుల నిర్మాణం ఒకటి. తమకు తెలిసిన జ్ఞానాన్ని ఇతరులకి అందించాలనే సహజమైన ప్రవృత్తిగల వారందరూ ఈ పరివ్రాజకా బాధ్యతలను స్వీకరించడానికి ఆహ్వానితులే.

ఈనాడు జరుగుతున్న మహాద్భుత సంఘటనలలో నిమిత్తమాత్రులుగా క్రియాశీలక భూమిక నిర్వహించే పరివ్రాజకులకి మాష్టారు చేస్తున్న మార్గదర్శనం ఈ సంచికలో ఇవ్వబడింది. రాబోవు రెండు, మూడు సంచికలు గూడా ప్రధానంగా ఈ విషయంపైనే ఉంటాయి. ఈ సంచికలు మనలో సహజంగా ఉండే పరివ్రాజక ప్రవృత్తిని జాగృతం చేయడానికి ఉపకరిస్తాయని భావిస్తూ,

సీతారాముడు.

నన్ను ఏకాగ్రతతో ఆహ్వానిస్తే, కాదనగలిగే ధైర్యం నాకు లేదు.

మెహెర్‌బాబా

# పరివ్రాజక వృత్తి - ఒక పరిచయం

**భారతీయ సనాతన ధర్మ సాంప్రదాయంలో పరివ్రాజక వృత్తి అనేది ఒక విశేషమైన, విశిష్టమైనటువంటి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరచుకొన్న వ్యక్తులకు నిర్దేశించినటువంటి ఒక జీవిత విధానం. ఆ జీవిత విధానాన్ని ఈనాడు మనం అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం.**

**పరివ్రాజక వృత్తి**

- పరివ్రాజక వృత్తి నిర్వచనం
- పరివ్రాజకుల సమాజ బాధ్యత
- పరివ్రాజకుల లక్ష్యం
- ఋషులకి, సైంటిస్టులకి మధ్య ఉన్న సంబంధం

*పరివ్రాజక వృత్తి అంటే తాను అర్థం చేసుకొన్నటువంటి పరమ సత్యాలను అందరికీ అందించడం.* పరమ సత్యాలు (Absolute truths) అంటే సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు, ఆరోగ్యంగా ఉన్నటువంటి వ్యక్తికి ఆకలేస్తుంది, ప్రతి ప్రాణీ నిద్రపోతాడు, ఉప్పు ఉప్పగా ఉంటుంది, పంచదార తీయగా ఉంటుంది మొదలైన ప్రకృతిలోని రహస్యాలు. వీటిని సనాతన ధర్మం నిత్యనూతనంగా మనకి అందిస్తూనే ఉంది.

*సనాతనమైన, నిత్యనూతనమైన, శాశ్వతమైన ఈ పరమ సత్యాలను అర్థం చేసుకొన్న వ్యక్తులు, వాటిని అందరికీ అందించాలనే బాధ్యతను సహజంగానే స్వీకరిస్తారు.* ఈ బాధ్యత చాలా సహజంగా ఉద్భవిస్తుంది. వాళ్ళకు అది చాలా సహజమైన ప్రవృత్తి. ఆ సహజమైన ప్రవృత్తి మనకు కూడా ఉంది కనుకనే ఈ విషయాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ విషయాన్ని అర్థం చేసుకొని మనం ఈ బాధ్యతని మరవ కూడదు.

ఈ పరివ్రాజక వృత్తిలో ఉన్న నియమం ఏమిటంటే *సనాతనమైన, శాశ్వతమైన, నిత్యనూతనమైనటువంటి వాటిని మాత్రమే మనం ప్రచారంలోకి తీసుకురావాలి.* భారతీయ సాంప్రదాయంలో ఉన్న గొప్పతనం అది. ఒకసారి మీరు చెప్పేశాక ఇంక అది మారదు. అది మారదు అనే ప్రమాణం ఎక్కడ్నుంచి వస్తోంది అంటే అవి అపౌరుషేయాలు కనుక. అపౌరుషేయాలు అంటే శాశ్వతమైన, సనాతనమైన, నిత్యనూతనమైనవై ఉండి, వ్యక్తిగత అభిప్రాయాలతో సంబంధం లేకుండా ఉండేవి. అపౌరుషేయాలలో నేను ఇలా అనుకొంటున్నాను అనే పదాన్ని ఉపయోగించలేం. గురుత్వాకర్షణ శక్తి ఉంది అని నేను నమ్ముతున్నాను అని ఏ సైంటిస్టు అనడు. వాడు నమ్మినా నమ్మక పోయినా గురుత్వాకర్షణ శక్తి ఉంది. అది ఒక శాశ్వతమైనటువంటి నియమం. అది న్యూటన్ కంటే ముందు ఉంది, న్యూటన్ కనిపెట్టినపుడు ఉంది, న్యూటన్ తర్వాత కూడా ఉంది.

*శాశ్వతమైన, నిత్యనూతనమైన, సనాతనమైన సత్యాలను మనం చెప్తున్నామా లేదా అనేది నిరంతరం మనం గుర్తుంచుకోవాలి.* గాయత్రీ మంత్రం చేసినా, యజ్ఞాలు చేసినా ఆ సత్యాలను మనం దర్శించాలి. ఈ లక్ష్యాన్ని మనం మరువకూడదు. గాయత్రీ మంత్రం, యజ్ఞాలు పరమ సత్యాలు కావు, అవి ఎటువైపు తీసుకెళుతున్నాయో అవి పరమ సత్యాలు. గాయత్రీ మంత్రం ద్వారా గాని, యజ్ఞ విధానం ద్వారా గాని లేకపోతే రేపు ఇంకొక క్రొత్త విధానం, ఎలక్ట్రోడ్సు ద్వారా గాని ఈ మార్పును తీసుకొనిరావచ్చు. శాశ్వతమైనవి, నిత్యనూతనమైనవి, సనాతనమైన అపౌరుషేయాలు మాత్రమే పరివ్రాజకుల వద్ద స్థానాన్ని పొందుతాయి.

అపౌరుషేయాలు అంటే వ్యక్తి వాటిని నిర్మించలేదు, వాటిని దర్శించాడు. అందుకే వేదాలను దర్శించిన ఋషులను మంత్ర ద్రష్టా ఋషులు అంటారు. ఆ వేద మంత్రాలను వాళ్ళు కనిపెట్ట లేదు, వాటిని దర్శించారు. ఆ విధంగా ఆలోచించుకొంటే **ఆధునిక శాస్త్రజ్ఞులు కూడా మంత్ర ద్రష్టా ఋషులే.** మంత్రము అంటే మననాత్ త్రాయతే, మననం చేసుకొంటే రక్షించేది లేకపోతే మననం వల్ల ఉత్పత్తి అయ్యేది. **సైంటిస్టులు కూడా ఆ మననమే చేస్తారు.** నేను దీన్ని సంపాదించాలి, దీన్ని తెలుసుకోవాలి, ఈ రహస్యాన్ని ఛేదించాలి, లేకపోతే ఈ రోగానికి మందు కనిపెట్టాలి, లేకపోతే ప్రకృతిలోని ఈ రహస్యం ఎందుకలావుంది అని వాడు నిరంతరం మననం చేసుకొంటూ ఉంటాడు. ఈ మననం చేసుకోవడం వల్ల ఖచ్చితంగా వాడు ప్రకృతిలో ఉన్నటువంటి శాశ్వతమైన, సనాతనమైన, నిత్యనూతనమైనవంటి సత్యాన్ని దర్శిస్తాడు. **మంత్ర ద్రష్ట అవుతాడు.**

ఆ మంత్ర ద్రష్టా స్థితికి మనం గాయత్రీ మంత్రం చేస్తున్నప్పుడు వెళుతున్నామా? **భగవంతుడి యొక్క పేర్లు నామాన్ని మనం తీసుకొన్నా అవి ఆ మంత్ర ద్రష్టా స్థితికి వెళ్ళటానికే ఉపయోగపడతాయి.** అలా చేయకపోతే ఆ మంత్రాలు అనవసరం. వాటి వల్ల మీ కోరికలు తీరవచ్చు, కాని ఆ కోరికలు శాశ్వతమైనవి, సనాతనమైనవి, నిత్యనూతనమైనవి కావు.

**యుగధర్మం**

- యుగము - యుగసంధి కాలము
- యుగసంధి కాలంలో సంపూర్ణ ప్రాణికోటి కార్యక్రమాలు
- యుగసంధి కాలంలో పరివ్రాజకులు చేపట్టే కార్యక్రమాలు

ఇక్కడ మనం నేర్చుకోనేడటువంటి సత్యాలను అర్థం చేసుకోవటానికి మొట్టమొదట మనం **యుగము - యుగధర్మం** గురించి అర్థం చేసుకోవాలి. యుగము, యుగధర్మం అనే మాటల్ని మనం చాలా తరచుగా వింటున్నాం. ఈ యుగ ధర్మమంటే ఏమిటో, ఆ యుగధర్మాన్ని మనం ఎందుకు పాటించాలో అర్థం చేసుకొందాం.

***ప్రస్తుతపు కాలాన్ని మనం యుగసంధి కాలం అని చెప్తున్నాం, రెండు యుగాల మధ్యన ఉన్నటువంటి సంధి కాలం.*** మన వేదాలలో, పురాణాలలో యుగము అనే పదాన్ని ఎప్పుడు ఉపయోగించినా ఒక జంటకి ఉపయోగిస్తాం.

ఉచ్ఛ్వాస - నిశ్వాసల మధ్య కాలం, శ్వాస లోపలి కెళ్ళింది - శ్వాస బయటకి వచ్చింది, అది ఒక యుగం. కనురెప్పలు మూసుకొన్నాయి - తెరుచుకొన్నాయి, అది ఒక యుగం.

అలాగే కలియుగం నుంచి సత్యయుగం, సత్యయుగం నుంచి త్రేతాయుగం - ఈ విధంగా ఎక్కడ ఎక్కడ సంధి కాలమున్నదో అక్కడక్కడ యుగం ఉంటుంది. యుగం ఉన్నచోట యుగసంధి ఉంటుంది.

యుగసంధి కాలంలో సంపూర్ణ ప్రాణి కోటి ఒకే విధమైన ఆచరణ చేస్తాయి. దీనిని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ప్రతీ వాళ్ళూ రకరకాలైన ఉద్యోగాలు చేస్తూవుంటారు. ఒకడి ఉద్యోగానికి, ఇంకొకడి ఉద్యోగానికి పొంతన ఉండదు. వాళ్ళ పనులు గాని, ఆహారపు అలవాట్లు గాని అన్నీ వేరు వేరుగా ఉంటాయి. కానీ సంధి కాలంలో అందరి ఆచరణ ఒకేలా ఉంటుంది.

నిద్రలేచారు, సూర్యోదయం అవుతోంది. చీకటిపోయి ఉషోదయం, నూతన యుగావిష్కారణ జరుగుతోంది. అప్పుడు అందరూ ఒకేలాగ పనిచేస్తారు, కామన్ యాక్టివిటీ. అందరూ కళ్ళు తెరుస్తారు, పళ్ళు తోముకొంటారు, స్నానం చేస్తారు, వాళ్ళు ఏ పనులు చేయదలుచుకొన్నా ఆ పనులకు కావలసినటువంటి పనిముట్లను రెడీ చేసుకొంటారు. మొదటి పనిముట్టు ఏమిటి, శరీరమే. శరీరాన్ని మేకప చేసుకొంటారు, బయటకు వెళ్ళే ముందు ఎంతో కొంత ఆహారాన్ని తీసుకొంటారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా ప్రపంచంలో యుగసంధి కాలంలో కామన్‌గా జరుగుతాయి.

రాత్రి వడుకొన్నారు - ఉషోదయం కాబోతోంది, యుగసంధి వచ్చింది. ఈ రాత్రి నుండి పగలు అనే సంధి కాలంలో సంపూర్ణ చేతనత్వాలన్నీ గూడా ఒకే విధమైనటువంటి కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నాయో, అదే విధంగా ఈ యుగసంధిలో కూడా, మహా యుగసంధి, పెద్ద యుగసంధిలో కూడా మనం ఒకే విధమైన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుంది. ఆ కార్యక్రమాలు శాశ్వతమైనవి, సనాతనమైనవి, నిత్యనూతనమైనవి అయివుండాలి.

పరివ్రాజకులుగా బయలుదేరబోతున్న మనం ఏ కార్యక్రమాలు చేపట్టాలి? ***ప్రపంచానికి మనం అందజేయబోయేది అందరికీ తగిన విధంగా ఉండాలి.*** ప్రొద్దున్నే నిద్రలేవగానే పళ్ళు తోముకో, ఎవడూ కాదనడు. పళ్ళు తోముకోకుండా తినకు, ఎవడూ కాదనడు. తింటే వాడికే ఇబ్బంది. జంతువులు తినడంలేదా అంటే మనం జంతువులం కాదని జవాబు చెప్పుకోవాలి. స్నానం చెయి, బట్టలు ఉతుక్కో, నీవు పడుకొన్నటువంటి స్థలాన్ని శుభ్రం చెయి -చాలా చోట్ల

కావలసినంత వసతి ఉండదు. అందుచేత నీ దగ్గర ఉన్నటు వంటి వసతినే ఆ యుగసంధి దాటిపోయాక చేయవలసిన కార్యక్రమాలకు అనుగుణ్యంగా మార్చుకోవాలి.

పై కార్యక్రమాలన్నీ గ్యారంటీగా,

*నిత్యనూతనమైనవి* - ఎవరికి వాళ్ళకే క్రొత్త, ప్రతీ రోజా క్రొత్త.

*సనాతనమైనవి* - మన పూర్వీకులు అదే చేశారు.

*శాశ్వతమైనవి* - మారవవి. ఈ అవగాహనలు మారవు.

యుగసంధి కాలంలో ఇలాంటి కార్యక్రమాలు మనం చేపట్టబోతున్నాం. ఇది మొదటి పాయింట్.

యుగసంధి అంటే అర్థమైంది కదా! మనం అర్థం చేసుకోలేక పోతున్నాం గాని, ***యుగసంధిలో అందరు గురువులు ఇలాంటివే చెప్తూవుంటారు.*** వాళ్ళు చెప్తున్న శాశ్వతమైన, సనాతనమైన, నిత్య నూతనమైనటువంటి కార్యక్రమాలను మీరు చేపట్టి తీరాల్సిందే. నేను చేపట్టను, మధ్యాహ్నం పన్నెండు గంటలకి స్నానం చేస్తాను అంటే తప్పేంలేదు గాని, అది ధర్మం కాదు. ధర్మం కాదంటే సామాన్యంగా అలా జరగదు. జరిగేవి జరుగుతూనే ఉంటాయి. యుగసంధి అంటే ఏమిటో అర్థమైంది కదా!

**గురువుల ఏకసూత్రత**

- **గురువుల కార్యక్రమాల నుండి అవగాహన**
- **గురువుల ఎన్నిక**
- **గురువుల మధ్య మార్పు ఆవశ్యకత**

తరవాత, పరివ్రాజకులుగా మీరు అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే, గురువులందరి ఉద్దేశ్యం ఒకటే. గురువులందరి ఉద్దేశ్యం ఒకటే అని మనం మట్లాడుకొంటున్నప్పుడు, గురువు అంటే అర్థం ఏమిటో తెలిస్తే గందరగోళం రాదు. **గురువు అంటే చీకటిని పోగొట్టేవాడు, అజ్ఞానాంధకారాన్ని పోగొట్టేవాడు.** ఏ గురువైనా ఆ పని చేస్తూవుండాలి. మనల్ని ఇంకాస్త అజ్ఞానంలోకి తీసుకెళితే ఆయన చెప్పేడటువంటి మాటలు ఖచ్చితంగా మనకు ఎదురుతిరగొచ్చు.

కానీ ఆ అజ్ఞానాంధకారాన్ని వాళ్ళు ఏ విధంగా పోగొడు తున్నారో మనం స్పష్టంగా అవగాహన చేసుకోవటానికి, మనం ఏ దేశ కాల పరిస్థితుల్లో పుట్టివున్నామో, అక్కడ ఉన్నటువంటి ***గురువుల యొక్క కార్యక్రమాలను జాగ్రత్తగా గమనిస్తే, మనం చేయవలసినటువంటి కార్యక్రమాలు, మనం తీసుకోవలసినటు వంటి కార్యక్రమాలు, మనకి చాలా స్పష్టంగా బోధపడతాయి.***

ఇంకొక విషయం ఏమిటంటే, గురువులను ఎన్నుకోవడం, ఎందుకు ఎన్నుకోవడం? పళ్ళు తోముకొంటాం. తోముకోవాలని ఉన్నా, అన్ని టూత్‌పేస్టులతో తోముకోలేం. మనకి నచ్చిన ఏదో ఒక బ్రాండుని ఎన్నుకొంటాం. అలాగే గురువుల్లో కూడా ఒక బ్రాండు పేరుని ఎన్నుకొండి.

**సి. వి. వి.** - **బ్లావెట్స్కీ** బ్రాండ్ కావాలా, ఎన్నుకోండి.

**లాహిరీ మహాశయ - యోగానంద** బ్రాండ్ కావాలా, ఎన్నుకోండి.

**రామకృష్ణ పరమహంస - శారదామాత,**

**షిర్డీసాయి - సత్యసాయి,** దత్తాత్రేయ కాన్సెప్ట్,

**అరవిందో - శ్రీమాత,**

**శ్రీరామశర్మ ఆచార్య - మాతా భగవతీదేవి శర్మ,**

వీళ్ళలో మీకు నచ్చిన బ్రాండుని ఎన్నుకోండి. వీళ్ళేనా గురువులు? మిగతా గురువులు కూడా ఇదే చెప్పారు. ఇది మీరు చాలా జాగ్రత్తగా గమనించి, సాధించవలసిన విషయం ఏమిటంటే, ఈ గురువులందరి మధ్య సమన్వయం కాదు, అసలు సమన్వయం అనే ప్రశ్నే లేదు. వాళ్ళు ఒకటే చెప్పారు, వేరు వేరుగా ఏం చెప్పలేదు. కాని భాష మార్చి చెప్పారు. ఆ భాషను మనం పట్టుకోగలగాలి.

థియోసాఫికల్ సొసైటీలో ఏదైతే **ఆస్ట్రల్ బాడీ** అని చెప్పబడి ఉందో, అరవిందో దాన్ని **వైటల్ బాడీ** అన్నాడు. **విజ్ఞానమయ కోశము, బుద్ధి** అని థియాసఫీలో చెప్పబడిన దాన్ని, **సూపర్ మైండ్** అని అరవిందో అన్నాడు. అంచేత ***ఈ మాటల లోపల ఉన్నటువంటి సత్యాలను, శాశ్వతమైనటువంటి సత్యాలను పట్టుకోవలసిన బాధ్యత, పరివ్రాజకులది.***

మొదట యుగధర్మం అంటే ఏమిటో తెలుసుకోవాలి, రెండవది, గురువుల మధ్యన ఉన్నటువంటి ఏకసూత్రత, ఒకే విషయాన్ని రకరకాలుగా ఎలా చెప్పారో తెలుసుకోవాలి. ఒకే వంకాయిని రకరకాలుగా వండుకోవచ్చు. రకరకాలుగా వండుకోవాలి కూడా.



వంకాయకూర కథ చెప్తూవుంటాను కదా! ఒక సైకాలజిస్ట్ దగ్గరకి ఒకావిడ వెళ్ళి, మా ఆయనకి బుద్ధి పనిచేయడం లేదు అంది. మొదటిరోజు వంకాయకూర చేస్తే బావుందన్నాడు, రెండోరోజు చేస్తే ఏమీ అనలేదు, మూడోరోజు చేస్తే అస్తమానం ఆ వంకాయా అన్నాడు, నా మొగుడు మాట మీద నిలబడడం లేదు అంది.........

గురువుల మధ్య కూడా మనం మార్పు అందుకు తీసుకొస్తాం. గురువులు కూడా మార్పు అందుకు తీసుకు వస్తారు. మొదటిది యుగధర్మము, రెండవది గురువులు చెప్తున్న ఏకత్వము తెలుసుకొన్న తరవాత మూడవ విషయానికి వస్తాం.

**పత్రిక అడ్రసులో స్వల్ప మార్పు**

**వి. సీతారాముడు,**
**గాయత్రి బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్,**
**శ్రీరామ్ బిల్డ్ కాంప్లెక్స్,**
**నటరాజ థియేటర్ వద్ద,**
**భీమవరం - 534 202.**
**ఫోన్ నెం. 24650**

**శరీరమే దేవాలయం**

- **సత్యాలను శరీరంలో దర్శించడం**
- **మన జీవితాలలోని యాంత్రికత**
- **మనలో అభివృద్ధి చెందుతున్న చేతనత్వం**
- **శరీరగతమైన సత్యాలు**

పరివ్రాజకులు తెలుసుకోవలసిన మూడవ విషయం ఏమిటంటే, గురువులు చెప్పినటువంటి వాటిని మనం ముందు మన శరీరంలో చూసుకోవాలి, గురువులు చెప్పినవి మన శరీరంలో ఎంత వరకూ దిగుతున్నాయో చూసుకోవాలి. వేదాలలో చెప్పినట్లు, అపౌరుషేయమైనటువంటి జ్ఞానాలలో చెప్పినట్లు దేహో దేవాలయ ప్రోక్తః జీవభూతస్సనాతనః - ఈ దేహమే దేవాలయం. అందరూ గురువులు చెప్పేదదే. కాని ఇక్కడ దేవాలయం అంటే అర్థం ఏమిటో కూడా చూసుకోండి, వెలుగుతో ఉన్నటువంటి చేతనత్వం.

వెలుగుతో ఉన్నటువంటి చేతనత్వం మీకు లేదా? మన జీవితాలన్నీ యాంత్రికమైనవే అని మనం అనేక సార్లు తెలుసు కొన్నాం. దాన్ని మీరు చాలా బాగా గుర్తుంచుకోవాలి. స్కూటరు మీద వెళుతూ, వెనకాల కూర్చున్న వారితో మాట్లాడుతూ స్పీడుగా వెళ్తూ ఉంటారు. ఇంతలో గబుక్కున ఎవరో అడ్డు వస్తారు, సడన్ బ్రేక్ వేస్తారు. సడన్ బ్రేక్ వేయక ముందు మీ మానసిక స్థితి చూసుకోండి, బ్రేక్ వేసినపుడు మీ మానసిక స్థితి చూసుకోండి. అంతవరకూ మీరు యాంత్రికంగా నడిపారు, ఏమీ గమనించుకోరు. సడన్‌గా ఎవరో అడ్డు వచ్చారు, మీరు ఎలర్ట్ అయ్యారు.

నేను విష్ణు సహస్రనామాలు అవీ చదువుతూ ఉన్నప్పుడు స్వయంగా నా అనుభవంలో ఇది చూశాను. మధ్యలో మనస్సెటో వెళ్ళిపోతుంది. ఓ పదిహేను పదహారు శ్లోకాలు అయ్యాక, అవి నేను చదివానా లేదా అనే అనుమానం వస్తుంది. ఖచ్చితంగా చదివాను, కాని చదివాను అనేదటువంటి గమనం లేదు. ధ్యానం లేదు, అవేర్‌నెస (జాగరూకత) లేదు.

చేతనత్వం, దేవాలయం అంటే అవేర్‌నెస్. దేవుడు అంటే అవేర్‌నెస్, చేతనత్వం. ఆ చేతనత్వం యొక్క భాషే దేవుని యొక్క భాష అనేది తెలుసుకోండి. మూడవ పాయింట్ ఏమిటంటే ఆ అవేర్‌నెస్, ఆ చేతనత్వం మనకి ఎలా డెవలప్ అవుతోంది అనేది తెలుసుకోవడం.

మొదటిది యుగధర్మం. రెండవది ఆ గురువుల మధ్య ఉన్నటువంటి ఏకీకరణ సూత్రాలు. మూడవది, వాళ్ళు చెప్పినటువంటి సత్యాలు మొత్తం శరీరగతమైనటువంటి సత్యాలు. మీ శరీరానికి అవి ఉపయోగపడకపోతే, మీకు వ్యక్తిగతంగా అవి ఉపయోగపడక పోయినట్లయితే అది ఆధ్యాత్మికమైనటువంటి సూత్రం కాదు. సమాజానికి ఉపయోగపడేటటువంటి సూత్రాలు వాళ్ళు చెప్పలేదు.

ఇలాంటి వ్యక్తుల సమూహం సమాజం అవ్వవచ్చు, చాలా అద్భుతమైనటువంటి సమాజం అవ్వవచ్చు, ఇలాంటి వ్యక్తుల వల్ల, కలయిక వల్ల ఏర్పడినటువంటి సమాజం, స్వర్గం కంటే గొప్పదైన సమాజం కావచ్చును. కాని, దాని కోసం మాత్రం వాళ్ళు చెప్పలేదు.

వాళ్ళు చెప్పినదేమిటంటే, మీ శరీరమే - ఒక సంపూర్ణ జాగరూకతకి, సమగ్రమైనటువంటి వ్యక్తిత్వానికి, ఉన్నది అది ఒక్కటే అనే చేతనత్వ స్థితికి వెళ్ళగలిగేటటువంటి వ్యక్తిత్వానికి పునాది. మీరు అర్థం చేసుకోవాల్సిన మూడవ విషయం ఇది. పై మూడింటిని అర్థం చేసుకొన్న తరవాత, ఏ మానసిక స్థితిలో

ఈ విద్యను మనం అభ్యసించాలో మనకు చాలా స్పష్టమైనటువంటి అవగాహన ఉండాలి.

### పరివ్రాజకుని మానసిక స్థితి

- **మానసిక స్థితిపై అవగాహన ఆవశ్యకత**
- **స్థితప్రజ్ఞత్వము, గుణత్రయాతీత స్థితి**
- **పరివ్రాజక వృత్తి అనేది ఒక 24 గంటల వృత్తి**

ఇంజనీరింగ్ స్టూడెంట్, కన్‌స్ట్రక్షన్స్‌కి వస్తువులు ఎలా ఉపయోగపడతాయి అనేది చదువుతాడు. గ్లాసుతో కిటికీలు పెట్టుకోవచ్చేమో గాని, గ్లాసుతో గోడలు కట్టరు. ఒకవేళ కట్టాలి అనుకొంటే ముందు ఆ గ్లాసుని అన్‌బ్రేకబుల్‌గా మార్చాలి. వాడి దృష్టి ఎప్పుడూ కట్టడాలు మీద ఉంటుంది.

వైద్యుడి యొక్క దృష్టి, ఈ ఔషదం, ఇది తింటే ఏం ప్రమాదం జరగవచ్చు, ఇది తింటే శరీరం ఎలా అనుకూలంగా మారవచ్చు అనే విషయాలపై ఉంటుంది.

కవికి అసలు ఈ లోకంతో పనేం ఉండదు. వాడెక్కడో ఆలోచిస్తూ ఉంటాడు.

యోగి, పరివ్రాజకుడు ఏ మానసిక స్థితిలో ఉండాలో అర్థం చేసుకోండి. దాన్ని భగవద్గీతలో రెండు సూత్రాల్లో చెప్పాడు. ***స్థిత ప్రజ్ఞత్వము, గుణత్రయాతీత స్థితి. మీకు ఈ రెండు స్థితులు అప్పుడప్పుడు కాకుండా నిరంతరం ఉండాలి.***

మా బాబాయి, అమరేశ్వరరావు గారు ఒక డాక్టరు. 1964లో చాలా గొడవ పెట్టి ఆయన్ని సినిమాకి తీసుకెళ్ళాను. 'ఒద్దురా రామకృష్ణా, నేను సినిమా చూడడం కుదరదు' అన్నా నేను విన్పించుకోలేదు. సినిమాకి వెళ్ళిన పది నిమిషాలకి ఏదో ఎమర్జెన్సీ కేసు అని ఫోన్ వచ్చింది. ఏం చేస్తారాయన, వెళ్ళిపోయారు.

మీకు కూడా ఆ మానసిక స్థితి, ఆ పరివ్రాజక మానసిక స్థితి, స్థిత ప్రజ్ఞత్వస్థితి, గుణాతీత స్థితి ఉండాల్సిందే. ఇది **పరివ్రాజకుడికి మొట్ట మొదటి ఆధారభూతమైన స్థితి. చివరి స్థితి కాదు.** మీరు నిరంతరం ఈ గుణాతీత స్థితి, స్థిత ప్రజ్ఞత్వస్థితిలో ఉండాలి. దీనిని మీరు బాగా సాధన చేసుకోవాలి.

యుగధర్మాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయండి. యుగధర్మం తర్వాత గురువులందరూ ఏం చెప్పినా కంగారు పడకుండా, వాళ్ళు క్రొత్త విద్య ఏమీ చెప్పడంలేదు అనేది అర్థం చేసుకోండి. మాష్టారు ఇన్ని సాధనలు చెప్పేస్తున్నారా అని అనుకోకండి. అన్ని సాధనలూ ఒకటే. తరవాత గురువుల యొక్క ఏకత్వము, తరవాత శరీరమే చేతనత్వము, దేవాలయము. ఈ సాధనలు, *శరీరం దేవాలయంగా మారటానికి మీకు ఎలా ఉపయోగపడుతున్నాయో చూసుకోండి.* దాని తరవాత ఏ మానసిక స్థితిలో మీరు పరివ్రాజకులుగా ఉండాలో అర్థం చేసుకోండి. ఆ మానసిక స్థితి మాత్రం ఎప్పుడూ మారకూడదు.

*డాక్టరు ఎప్పుడూ డాక్టరే. లాయరు ఎప్పుడూ లాయరే. ఈ పరివ్రాజక వృత్తి అనేది ఒక 24 గంటల వృత్తి. ఈ మానసిక స్థితి - స్థిత ప్రజ్ఞత్వ స్థితి, గుణాతీత స్థితిలో ఎలా ఉంటామో మీరు గమనించుకోండి.*

### నాడీ విద్య

- **నాడీ విద్యతో శరీర దోషాల గుర్తింపు - నివారణ**
- **పరివ్రాజకునికి నాడీ విద్య యొక్క ఆవశ్యకత**
- **వివిధ రకాల వైద్య విధానాలు**

ఇది అంతా కాకుండా, ఈ పరివ్రాజక వృత్తిలో మీరు ఇంకొక విషయాన్ని చాలా స్పష్టంగా, ఒక నిపుణుడివలే ఇంకొక విద్యను మీరు అవగాహన చేసుకోవాలి.

మన శరీరంలో ఉన్నటువంటి ఆత్మ, మన శరీరంలో ఉన్నటువంటి చేతనత్వము, మన శరీరంలో ఉన్నటువంటి జీవుడు, ఒక విశేషమైనటువంటి గతిని ఎప్పుడూ చెప్తూ వుంటాడు. దాన్ని నాడి అంటాం. నాడి తెలిసిపోయింది అంటాం కదా!

నాడీవిద్య ద్వారా మన శరీరాల్లో ఉన్న దోషాలను మనం పట్టుకోగలిగితే, ఆ దోషాలను నివారించేడటువంటి ఆహార పదార్థాలను మనం తెలుసుకోగలిగితే, పరివ్రాజకులకి ఎప్పుడూ, ఏ విధమైనటువంటి రోగాలు రావు. ఎందుకంటే పరివ్రాజకులు అనారోగ్యానికి లోను కాకూడదు. నిరంతరం యాక్టివ్‌గా ఉండాలి. ***డాక్టరే రోగగ్రస్తుడైతే ఎట్లా?***

జీవాత్మ యొక్క నాడి, బ్రొటనవేలు క్రింద ఉంటుంది. అంగుష్ఠమాత్రంగా హృదయంలో ఉంటుందని మన జీవాత్మను బ్రొటనవేలుతో చెప్తూవుంటారు.



మన శరీరంలో ఉన్నటువంటి ఆత్మ, మన శరీరంలో ఉన్నటువంటి శక్తి, మూడు రకాలైనటువంటి ప్రమాదాలకు లోను కావచ్చును. సత్వ రజస్తమో గుణాలకి అనువుగా ఉండేడటువంటి వాత పిత్త కఫాలు, ఇంకా మనం స్పష్టంగా మాములు వేదాంత భాషలో చెప్పుకోవాలంటే వాయు సంబంధమైనటువంటి దోషాలు, జల సంబంధమైనటువంటి దోషాలు, అగ్ని సంబంధమైనటువంటి దోషాలు మనకి రావచ్చును. వీటిని ఏ ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా నివారించుకోవచ్చునో పరివ్రాజకుడికి తెలియాలి.

*ఎందుచేతనంటే పరివ్రాజకుడికి డాక్టరు దగ్గరికి వెళ్ళి మందు తీసుకోవడానికి కూడా టైము ఉండదు. నిరంతరం వాడు ఐడిగా ఉంటాడు.*

**వాయు సంబంధమైన దోషాలు (వాతము),**

**జల సంబంధమైనటువంటి దోషాలు (కఫము),**

**అగ్ని సంబంధమైనటువంటి దోషాలు (పిత్తము),**

- ఇవి రెండు ప్లేట్స్ మధ్య పెట్టబడి ఉంటాయి. అవి **ఆకాశము, పృథ్వీ తత్వాలు.**

పరివ్రాజకులకి వచ్చే ఈ దోషాలను నివారించడానికి హోమియోపతీ వైద్య విధానమని, రంగులని, వర్ణవిధానమని, సూర్యుడు నుంచి వచ్చేడటువంటి సూర్యకిరణ చికిత్సా విధానమని, రకరకాలైనటువంటి వైద్య విధానాలను కూడా మీరు పరివ్రాజకులుగా నేర్చుకోవలసి ఉంటుంది. మూడు, నాలుగు రోజుల శిబిరాలలో వీటికి సంబంధించిన గైడెన్స్ మీకు ఇవ్వబడుతుంది.

### సారాంశం

ఈ అధ్యాయంలో మనం చర్చించుకొన్న విషయాలను అర్థం చేసుకొని, శిబిరాలలో వాటిని నేర్చుకొనేడటువంటి మానసిక స్థితిని ఉంచుకొండి.

- ★ **మొట్టమొదట మీ మనస్సు స్థితప్రజ్ఞత్వ స్థితిలో, గుణాతీత స్థితిలో నిరంతరం ఉండాలి.**
- ★ **రెండవది మీ నాడీ గమనం చూసుకొంటూ ఉండండి. ప్రతి గంటకి ఆ నాడీ గమనం ఎలా ఉందో గమనించుకొని, అది వాయుతత్వమా, అగ్నితత్వమా, జలతత్వమా అనేది పరిశీలించడం నేర్చుకోండి. ఆ దోషాలను నివారించడానికి ఏ విధమైనటువంటి ముద్రలు మనం వెయ్యాలి అనేది గమనించుకొందాం.**
- ★ **మూడవది, మనం ఒక విషయం గురించి మాట్లాడుకొంటున్నప్పుడు మిగతా గురువులు కూడా అదే విషయాన్ని ఏ భాషలో చెప్పారో అనేది గమనించుకొని, గురువుల మధ్య సమన్వయాన్ని సాధిద్దాం.**
- ★ **అన్నిటికంటే ముఖ్యమైనది, నిద్రలేవగానే చేసేడటువంటి పనులు సమాజం అంతటా ఒకేలా ఏ విధంగా ఉంటాయో, అలాగే యుగసంధి కాలంలో యుగధర్మం కూడా ఒకటే. దాంట్లో మార్పు ఉండదు. ఆ మార్పులేనటువంటి యుగధర్మం ఏమిటో కూడా పరివ్రాజకా శిబిరాలలో తెలుసుకొందాం.**

ఒక్క నిముషం కళ్ళు మూసుకొని,

శరీరాన్ని పైకి లాగి పెట్టి,

శ్వాస మీద దృష్టి ఉంచుకొని,

ఒక రెండు నిముషాలు అలా ఉండిపోండి.

స్వస్తి.

# పరివ్రాజకుల మానసిక స్థితి

**స్థితప్రజ్ఞత్వము**

**గుణాతీత స్థితి**

**జ్ఞాన జ్యోతులను ప్రసాదించుటకు విశ్వభ్రమణం చేసిన పరివ్రాజకులు**

**భారతదేశం నుంచి విభిన్న దేశాలకు పరివ్రాజకులు వెళ్ళి ఈ శాశ్వత, నిత్యనూతనమైనటువంటి సనాతన ధర్మం యొక్క జ్ఞానాన్ని అందించారు. ఎక్కడ మనం చూసుకొన్నా, విదేశాలలో భారతీయ సంస్కృతి యొక్క అవశేషాలు మనకు కనిపిస్తూనే ఉంటాయి. మాయన్ సివిలైజేషను (అమెరికా), ఈజిప్టు సివిలైజేషను, మలేషియా మొదలైనవి కొన్ని ఉదాహరణలు. చాలా చోట్ల మనకంటే వాళ్ళే ఎక్కువగా భారతీయ సంస్కృతిని గౌరవించటం; వాళ్ళ రూపాయి నోట్ల మీద, వాళ్ళ వ్యవస్థ మీద మన దేశపు చిహ్నాలు, మన ఆచార, విచారాల యొక్క ముద్రలు మనకి కనిపిస్తూ ఉంటాయి. ఇదంతా ఎందువల్ల జరిగింది? ఈనాడు ఉన్నటువంటి రవాణా సౌకర్యాలు, ఈనాడు ఉన్నటువంటి కమ్యూనికేషను వ్యవస్థ లేకపోయినా ఇదంతా జరగటానికి కారణం పరివ్రాజకులే. ఈ పరివ్రాజక వృత్తి అంత ఉత్తమమైనది.**

*ఈ పరివ్రాజక వృత్తి యొక్క చరిత్రని మనం చూసుకొంటే అది అనాదిగా వస్తోంది. అనేకమంది రాజపుత్రులు, అశోకుడి యొక్క కొడుకు, కూతురు సిలోన్ మొదలైన చోట్లకి వెళ్ళడం గమనిస్తాం. అంటే దీని అర్థం ఏమిటి, చాలా అత్యున్నతమైనటువంటి స్థితిలో ఉన్న వ్యక్తులు కూడా పరివ్రాజక స్థితికి ఎక్కువ విలువ చూపించారు. చూపించారు అనే దానికి నిదర్శనం, భారతీయ సంస్కృతి దేశ దేశాలకూ వ్యాపించడమే.*

పరివ్రాజకులుగా మారటానికి ముందు ఒక మానసిక స్థితి చాలా అవసరం. ఎవరు పడితే వాళ్ళు పరివ్రాజకులుగా మారలేరు. నెత్తురు చూసి భయపడేవాడు వాడు ఎంత గొప్ప వాడైనా కావచ్చు గాని, సర్జన్ అవలేడు. అదే విధంగా పరివ్రాజకులు అవ్వాలి అంటే మీకు ఖచ్చితంగా ఒక విశేషమైనటువంటి మానసిక స్థితి ఉండాలి.

దానినే జగద్గురువు రెండు మాటలలో చెప్పారు. **స్థితప్రజ్ఞత్వము, గుణాతీత స్థితి.** ఈ మానసిక స్థితి గురించి అర్జునుడు చాలా విచిత్రంగా ప్రశ్నిస్తారు,

*స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ*
*స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్.*

(భగవద్గీత. 2-54)

**స్థితప్రజ్ఞత్వం [illegible]**

- **స్థితప్రజ్ఞుని లక్షణాలు**
- **పరివ్రాజకులకి బాడీ లాంగ్వేజి ఆవశ్యకత**
- **స్థితప్రజ్ఞత్వ స్థితికి చేరుకోవడానికి బాడీ లాంగ్వేజి**

*స్థితప్రజ్ఞస్య కా భాషా?* - వాడు ఉపయోగించేదటువంటి భాష ఏమిటి?

*సమాధిస్థస్య కేశవ?* - వాడి మనస్సు నిరంతరం ఎక్కడ ఉంటుంది?

*స్థితధీః కిం ప్రభాషేత?* - వాడు ఎలా చలిస్తాడు?

*కిమాసీత?* - ఎలా కూర్చుంటాడు,

*వ్రజేత కిమ్?* - ఎలా నడుస్తాడు?



మన శరీరాన్ని బట్టి మన మానసిక స్థితి ఎలా ఉంటుందో చెప్పవచ్చు అని ఇప్పుడిప్పుడే సైంటిస్టులు **బాడీ లాంగ్వేజ్** అనే పేరుతో అర్థం చేసుకొంటున్నారు. కాని ఒకప్పుడు ఈ బాడీ లాంగ్వేజ్ చాలా ప్రచారంలో ఉండేది. **ఈ బాడీ లాంగ్వేజ్ అనేది మనస్సు యొక్క మిర్రర్ (ప్రతిబింబం)** అని ఆ ప్రశ్నలోనే మనకి తెలుస్తోంది. వాడు ఎలా కూర్చొంటాడు, ఎలా నడుస్తాడు, ఎలా మాట్లాడతాడు, పదిమందిలో ఎలాగ ప్రవర్తిస్తాడు? - అంటే బాడీ లాంగ్వేజ్‌తో మనిషిని చూడడంతోనే అతని మానసిక స్థితి ఎలా ఉంటుందో మనం చాలా ఈజీగా చెప్పగలం.

పరివ్రాజకులు ఈ బాడీ లాంగ్వేజీలో ఎక్స్‌పర్ట్ అవ్వాలి. ***ఎదుటివాడి మాటలు విని మోసపోకుండా ఉండటానికి బాడీ లాంగ్వేజ్ తెలియాలి.*** మాటలు అందరూ చాలా అందంగానే చెప్తారు. అందరూ ఆ ఆత్మవిద్య గురించే చెప్తారు. కానీ, ఆ చెప్తోన్నటువంటి విషయాల మీద వాడికి అనుభూతి ఏమైనా ఉన్నదా అన్నది వాడి మాటలలో, వాడి చేతలలో, వాడి వాక్కులో ఉన్నటువంటి ఇంటెనేషన్, స్ట్రెస్ వల్ల బయటపడి పోతుంది. వాడు ఎంత దాచుకోవాలనుకొన్నప్పటికి ఆ బాడీ లాంగ్వేజ్ ద్వారా, ఆచరణ ద్వారా, వాడు కూర్చొన్నటువంటి విధానం ద్వారా ఆ మానసిక స్థితి బయటపడిపోతుంది.

అంచేత దానికి రివర్స్‌గా, **ఆ మానసిక స్థితిని మనం తెచ్చుకోవాలి అంటే అలాంటి శారీరకమైనటువంటి చేష్టలు కనుక మనం చేస్తే, మెల్లి మెల్లిగా ఆ మానసిక స్థితిలోనికి మనం వెళ్ళటానికి వీలవుతుంది.** దీనిని అర్థం చేసుకొని మన మనస్సు ఎలా ఉన్నప్పటికి, కనీసం మన శరీరాన్ని ఆ స్థితప్రజ్ఞత్వ స్థితిలో ఉన్నప్పుడు ఎలా ఉంటుందో అలాగ పెట్టుకోగలిగితే, అద్భుతమైన ఫలితాలు వచ్చి మీరు పరివ్రాజకులుగా మారతారు. నిరంతరం మీరు ఆ స్థితిలో శరీరాన్ని ఉంచుకోగలిగితేనే ఇది సాధ్యం అవుతుంది.

**స్థితప్రజ్ఞుని మనస్సు**

- **భగవంతుని సాన్నిధ్యాన్ని మాత్రమే కోరుకోవడం**
- **సుఖ దుఃఖాలలో ఒకే విధమైన భాష**
- **రాగ భయ క్రోధాలకి అతీతంగా ఉండటం**
- **పరివ్రాజకులకి స్థితప్రజ్ఞత్వ లక్షణాల ఆవశ్యకత**

*ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్*
*ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞ స్తదోచ్యతే.* (భ.గీ. 2-55)

స్థితప్రజ్ఞుడి యొక్క మానసిక స్థితి ఎలా ఉంటుందో నొక్కి చెప్తున్నారు. **ఆత్మ తప్ప ఇంక ఏదీ వాడు ఇష్టపడడు. అందుచేత మనం కూడా ఇష్టపడనట్లు నటిద్దాం.**

***స్థిత ప్రజ్ఞత్వ స్థితికి మనం వెళ్ళాలి అంటే మొదటి నియమం ఏమిటంటే, భగవంతుడు తప్ప మనకేమీ అక్కర్లేదు అనే స్థితి.*** కానీ మనకి ఇప్పుడు భగవంతుడు ఎందుకు కావలసి వస్తున్నాడు, కోరికలు తీర్చటానికి. అంటే భగవంతుడి మీద మనకి ప్రేమ లేదు. కోరికలు మీద ప్రేమ ఉంది. ఒకవేళ రావణాసురుడు దగ్గరకి వెళితే కోరికలు తీరిపోతాయి అంటే, **మీ సంగతి నాకు తెలియదు కాని, నేను మాత్రం గ్యారంటీగా వెళ్ళిపోతాను.** ఎందుచేత? అక్కడ ఎవరు తీరుస్తున్నారు అనేది ముఖ్యం కాదు, కోరికలు తీరడం ముఖ్యం.

స్థితప్రజ్ఞత్వానికి మొట్టమొదటి కండిషను ఏమిటంటే, ప్రహ్లాదుడి వలే ఉండాలి. తండ్రే వద్దంటున్నాడు, తల్లి కూడా పోనీలే నాయనా, తండ్రి చెప్పినట్లు విను అంటోంది. గురువులు వద్దంటున్నారు. సమాజం వద్దంటోంది, ఆ రాక్షస గణాలు ఒప్పుకోవు కదా! అయినా కూడా మానుకోలేక పోతున్నాడు.

మనం కూడా మానుకోలేక పోతున్నాం అన్నదానికి నిదర్శనం ఏమిటంటే ఎన్ని కోరికల లంపటంలో మనం చిక్కుకొన్నా, ఎంత గందరగోళంలో ఉన్నా తిరిగి తిరిగి మళ్ళా అక్కడికే వస్తున్నాం. ***కాబట్టి స్థితప్రజ్ఞత్వానికి తగిన అర్హత మనకి ఉంది.*** ఆ స్థితప్రజ్ఞత్వం అంటే అర్థమైంది కదా, నా యొక్క కోరికలు, నా యొక్క మనస్సు అంతా కూడా ఆ భగవంతుడి మీదే లగ్నమై ఉంటుంది. దానికి మంచి ఉదాహరణ, ప్రహ్లాదుడు. ***"నువ్వు ఏదైనా చేసేయ్, ఏనుగుల చేత త్రొక్కించేస్తావా, త్రొక్కించేయి."***

మనం మిగతా కోరికలకు ఈ స్థితిలో ఉంటాం. ఏదైనా చేసి ఆ కోరిక తీరిపోవాలి అనుకొంటాం. అలా కాకుండా

*ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్*
*ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞ స్తదోచ్యతే*

అందుచేత పరివ్రాజకులైనట్టి సాధకుల సమూహం మొట్టమొదట భగవంతుడు తప్ప నాకు ఇంక ఏమీ అక్కరలేదు అనే లక్షణాన్ని ఏర్పరచుకోవాలి. చాలా సార్లు సమాజం

ఏమనుకొంటోందో అని చూసుకొంటాం. సమాజం ఏమనుకొన్నా, భగవంతుడు ఒప్పుకొంటే ఓ.కె. సమాజం మీకు నీరాజనాలు ఇచ్చినా భగవంతుడు ఒప్పుకోకపోతే వద్దు. అంచేత ఒక్క భగవంతుడు తప్ప ఇంక ఎవరూ మనకి మార్కులు వేసేవాళ్ళు కాదు.

**స్థితప్రజ్ఞుడి భాష ఎలా ఉంటుంది?** శ్రీకృష్ణుడు దానికి సమాధానం ఇలా ఇస్తున్నాడు.

*దుఃఖేస్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః*
*వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే* (భ.గీ. 2-56)
*యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభాశుభమ్*
*నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా* (భ.గీ. 2-57)

భాష ఎలా ఉంటుందో చెప్తున్నాడు. పరీక్ష పాసయ్యాడు, అప్పుడు భాష ఎలా ఉంటుందో మనకు తెలుసుకదా! రిజల్ట్ అనుకొన్నట్లు రాకపోతే భాష మారిపోతుంది. పరివ్రాజకులకి ఈ భాష వద్దు. ఏ విధమైన పరిస్థితులు ఉన్నప్పటికీ,

**దుఃఖేస్వనుద్విగ్నమనాః - దుఃఖంగా ఉంది.** కానీ మనసులో ఏ విధమైనటు వంటి ఉద్విగ్నత ఉండకూడదు. ఇది ప్రాక్టీస్ చెయ్యండి.

**సుఖేషు విగతస్పృహః - సుఖంగా ఉంది**, ఓ.కే., సుఖంగా ఉందంతే. దాని గురించి ఎంతో గాబరాపడిపోయి, ఇది ఎంతో బాగుంది, ఇది ఎలా ఉంటుంది, ఇది ఇలా కంటిన్యూ అయితే బాగుంటుందా అని మన మాటల్లోనే మనం బయట పడిపోతాం. సుఖంగా ఉందో, దుఃఖంగా ఉందో మీ మాటల్లోనే తెలిసిపోతుంది. అది ఉండకూడదు.

**వీతరాగభయక్రోధః** - ఈ మూడూ పరివ్రాజకులకి ఉండకూడదు. రాగం ఉండకూడదు, భయం ఉండకూడదు, క్రోధం ఉండకూడదు.

**రాగం** ఎప్పుడొస్తుంది, ఇష్టపడితే.

**భయం** ఎప్పుడొస్తుంది, ఉన్నది పోతుందనుకొంటే.

**క్రోధం** ఎప్పుడొస్తుంది, ఉన్నది ఎవడైనా లాగేసుకొంటాడనుకొంటే.

**వీతరాగభయక్రోధః** - రాగం వద్దు, భయం వద్దు, క్రోధం వద్దు.

**స్థితధీర్మునిరుచ్యతే** - అటువంటి మానసిక స్థితి మీకు ఎవరిలో అయినా కనిపిస్తే, ఖచ్చితంగా అతను చెప్పిన దాన్ని మీరు ఆచరించవచ్చు. ఎంచేతంటే అతను స్థితప్రజ్ఞత్వ స్థితిలో ఉన్నాడు. స్థితప్రజ్ఞత్వ స్థితి అంటే అతను ఏం కోరుకొంటున్నాడు. నిరంతరం భగవత్ సాన్నిధ్యాన్నే కోరుకొంటున్నాడు. అటువంటి వ్యక్తుల్ని కలిస్తేనే సత్సంగం అంటాం.

అందుచేత ఈ లక్షణాలను మనం పట్టుకోగలిగితే, ఆ లక్షణాలు కలిగించేడటువంటి వ్యక్తులను మీరు పట్టుకోగలిగితే, స్థితప్రజ్ఞత్వం వస్తుంది. అప్పుడు మీరు పరివ్రాజక స్థితిని, అంటే శాశ్వతమైన, నిత్యనూతనమైన, సనాతనమైనటువంటి ఆ వేదిక **అపౌరుషేయ విజ్ఞానాన్ని** అందించేడటువంటి బాధ్యతను మీరు స్వీకరించగలరు. లేకపోతే **వేదాం గురించి మేం చెప్తేస్తాను మీరు కబుర్లు చెప్తినా, మీకు కోపం వస్తే ఏం చెప్తారు?**

ఋషులు ఎప్పుడూ కూడా రాక్షసుల మీద కోపాన్ని చూపించలేదు. విశ్వామిత్రుడి ఉదాహరణ మీకు ఎప్పుడూ చెప్తూవుంటాను కదా! యజ్ఞ సంరక్షణ కోసం రామ లక్ష్మణుల్ని తీసుకెళ్ళాడు. యజ్ఞ సంరక్షణకి అవసరమైన అస్త్ర, శస్త్ర విద్యల్ని తనే ఇచ్చాడు. ఇచ్చి రక్షించమన్నాడు తప్ప, అతను చేయలేదు. ఆ విద్యను ఇచ్చినవాడు, తనే ఆ మాత్రం రక్షించుకోలేడా? వాళ్ళకి కోపం రాదు. మరి ఎందుకు రక్షించాలి? బాధ్యత, ***బాధ్యత వల్ల అంతే. కోపం వల్ల మాత్రం కాదు.*** అందుకే దేశం కోసం మనుష్యుల్ని చంపిన వారికి పరమ వీరచక్ర ఇస్తాం. కోపమొచ్చి ఎవర్నైనా చంపేస్తే, ఉరిశిక్ష వేస్తాం. ఉద్దేశ్యం!

స్థితప్రజ్ఞస్య కా భాషా, భాష గురించి చెప్తున్నాడు. అక్కడితో ఆగలేదు. ఇంకా చెప్తున్నాడు,

**స్థితప్రజ్ఞుని ప్రవర్తన**

- **ఏ విధమైన స్నేహం లేకపోవడం**
- **శుభాశుభాలను ఒకే విధంగా స్వీకరించడం**
- **ఇంద్రియాలను వశంలో ఉంచుకోవడం**

***యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభాశుభమ్*** - **ఎవరితోనూ స్నేహం లేదు.** ఎవరితోనూ స్నేహం లేదు అన్నది పరిస్థితులకి కూడా వర్తిస్తుంది. ఇది నా గుడి, నా రాముని గుడి, నా అల్లా



మందిరం. నా ఏసుప్రభువు యొక్క చర్చి - స్నేహం - ఒప్పుకోదు. **స్థితప్రజ్ఞత్వం మీకు ఎవరి మీద స్నేహం ఉండటానికి ఒప్పుకోదు.** వస్తువులు మీద కాని, మనుష్యుల మీద కాని, స్నేహితుల మీద కాని, **భగవంతుడి మీద తప్ప ఇంక దేని మీద గూడా మీకు ఏ విధమైనటువంటి ఆకాంక్ష ఉండకూడదు.**

ఎవరో వచ్చి నీ మెడలో దండ వేసేస్తారు. వెనకాల వాడి చేతిలో దండ ఉందా లేదా అని చూశావనుకో, దొంగచూపులే చూసినా, అది తప్పు. **అక్కడే ఎవడో నిన్ను తిట్టేవాడు గ్యారంటీగా ఉంటాడు.** ఊరుకోవాలి. తిట్టినా ఓ.కే., తిట్టకపోయినా ఓ.కే.

షిర్డీసాయి చరిత్రలో ఇది చాలా అద్భుతంగా మనకు కనిపిస్తుంది. నానావళి వచ్చి లే అంటాడు, లేచిపోతాడు. ఇంకొకడెవడో వచ్చి, నువ్వు నా శిష్యుడివి పద అంటాడు. సరే పద అంటాడు. దేనికీ యస్ అనడు. దేనికీ నో అనడు. ........ ఏ విధమైనటువంటి పరిస్థితి మీకు కల్పించినా ***తత్తత్ప్రాప్య శుభాశుభామ్.***

***నాభినందతి న ద్వేష్టి*** - **అభినందన చేయడు. ద్వేషించడు.** ఆ మానసిక స్థితిని అభివృద్ధి చేసుకోవాలి.

**కిమాసీత** - **ఎలా కూర్చుంటాడు?** భాష గురించి చెప్పుకొన్నాం, ఏ పరిస్థితులలో ఎలా ప్రవర్తిస్తాడో చెప్పుకొన్నాం. ఇప్పుడు కిమాసీత - ఎలా కూర్చుంటాడో చెప్తున్నాడు.

*యదా సంహరతే చాయం కూర్మోంగానీవ సర్వశః*
*ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా* (భ.గీ. 2-58)

ఏ విధంగా అయితే కూర్మము, కచ్ఛపము తన కాళ్ళను, తలను ముడిచేసుకొంటుందో.....

తాబేలు నడిచేడప్పుడు చూశారు కదా, ఎవరైనా దాని మీద రాయి వేస్తారు అనిపిస్తే, తల అంతా లోపలకి పెట్టేసుకొని హార్డ్ డిస్క్ లాగా అయిపోతుంది. అలాగే ఇంద్రియాలు వాటి పని అవి చేసుకొంటున్నాయి, వాటి వల్ల వీడికేవిధమైనటువంటి ప్రమాదం రాదు అన్నంత వరకూ, వాటి పని అవి చేసుకొంటున్నాయిలే అని పరివ్రాజకుడు ఊరుకొంటాడు. ప్రక్కన ఎవరో అపరిచిత వ్యక్తి వెళుతూ ఉంటే లేదా ఏదో చెట్ల ఆకులు కదులుతూ ఉంటే, మీకేం ప్రమాదం జరగటం లేదని ఊరుకొంటారు. కాని మీకు ఇష్టమైన వస్తువు ఏదైనా వెళుతోంది, అప్పుడేం చెయ్యాలి?

***కూర్మోంగానీవ సర్వశః*** - కూర్మం ఏ విధంగా అయితే తన అంగాలను లోపలికి తీసికెళుతుందో, మీరు కూడా మీ మనస్సుని, ఇంద్రియాలను లోపలికి తీసేసుకోవాలి. **కిమాసీత** - ఆ విధంగా కూర్చోవాలి.

మీకు సంబంధించినంత వరకూ రాగము, ద్వేషము, క్రోధము కలుగజేయనటువంటి పరిస్థితులు ఉంటే మీరేమీ పట్టించుకోనక్కరలేదు. చెట్లు కదులుతూ ఉంటే, ప్రక్కన ఏవో మాటలు విన్పిస్తూవుంటే మీకు ఏంటట? కాని అదే మీకు ఇష్టమైన పాట వచ్చిందనుకోండి, ఒక్క నిముషం ఆగు అంటారు. అంటే ఏమైంది, మీ ఇంద్రియం **రాగం** చూపించింది. ఒప్పుకోదు! ***కూర్మోంగానీవ సర్వశః***

***ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా*** - **అతని యొక్క ప్రజ్ఞ స్థిరత్వము పొందినది.** ఆచరణ ఇలా ఉండాలి, కూర్చోవడం ఇలా ఉండాలి. అలా అని చెప్పి నేను కళ్ళు మూసేసుకొని కొంగ జపం చేస్తామంటే ఒప్పుకోము అంటారు.

**స్థితప్రజ్ఞుని అంతరంగం**

- **దివ్య చేతనత్వంపై లగ్నమైన మనస్సు**
- **కామ, క్రోధాదులు పర్పడే విధానం**
- **రాగ, ద్వేష రహిత స్థితిలో లభించే శాంతి**
- **నిశ్చలమైన మనస్సుతో కలిగే వివేక బుద్ధి**
- **ఇంద్రియ, మనస్సంయమాలతో స్థిరమయ్యే ప్రజ్ఞ**

*విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః*
*రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే* (భ.గీ. 2-59)

***రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే*** - కళ్ళు మూసుకొన్నా నీ మనస్సు ఈ కోరికల మీదకే వెళితే కుదరదు.

***పరం దృష్ట్వా*** - ఆ లోపల కూడా ఉన్నటువంటి ఆ దివ్య చేతనత్వము, ఆ గురు చేతనత్వము, సర్వజ్ఞుడు, సర్వ వ్యాపకుడు, సర్వసమర్థుడు, **గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః** అనే ఆ చేతనత్వాన్ని మనం కళ్ళు మూసుకొనే చూస్తాం తప్ప, కళ్ళు మూసుకొని మనస్సెక్కడికో వెళ్ళిపోతుంటే చూడలేం.

*యతతో హ్యపి కౌంతేయ పురుషస్య విపశ్చితః*
*ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః* (భ.గీ. 2-60)

జాగ్రత్త అర్జునా! కళ్ళు మూసుకొని కూర్చోవడమే అక్కడ అనుకొంటావేమో, ఇంద్రియాలతో చాలా ప్రమాదం. ఒకసారి నువు వాటిని వదిలావో, అవి చాలా ప్రమాదాన్ని కలుగ జేస్తాయి.

*తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః*
*వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా* (భ.గీ. 2-61)

అందుచేత ఇంద్రియాలన్నిటిని నువు పూర్తిగా నీ వశం చేసుకో. నీ కిష్టమైతేనే ఇంద్రియాలు బయటకు వెళ్ళాలి. ఇష్టం లేకపోతే అవి చలించకూడదు. అలాంటి మానసిక స్థితి మనం నిరంతరం ప్రాక్టీసు చేసుకొంటూ, ఆ స్థితిని పొందగలిగితే,

*వశే హి యస్యేంద్రియాణి యుక్త ఆసీత మత్పరః*

ఆ లోపల ఉన్నటువంటి ఆ గురు చేతనత్వం మీద మాత్రమే నీ మనస్సు ఎప్పుడైతే లగ్నం అయి ఉంటుందో, *తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా*. ఎందుచేత,

*ధ్యాయతో విషయాన్ పుంసః సంగస్తేషూపజాయతే* - నీ మనస్సుకు దేని మీద ధ్యానం ఉంటుందో, దాని సంగతినే అది కోరుకొంటుంది.

సినిమా చూడాలి, సినిమా చూడాలి, చాలా మంచి సినిమా వచ్చింది అనుకొన్నావనుకో, అప్పటి కప్పుడే గ్యారంటీగా ఓ వదిమందిని పోగేసుకొని సినిమాకి వెళ్ళిపోతావు. **లోపల ఉన్నటువంటి ఆ సర్వజ్ఞుడి మీద నీ మనస్సుంటే ఎప్పటికో అప్పటికి ఆ సర్వజ్ఞుడు నిన్ను పట్టుకొంటాడు.** రెండు చోట్లకీ ఆ సూత్రం కరెక్టే. అందుచేత,

*ధ్యాయతో విషయాన్ పుంసః సంగస్తేషూపజాయతే*

*సంగాత్సంజాయతే కామః* - ఆ విషయాల మీద ఎపుడైతే మీకు సాంగత్యం వస్తుందో, కోరిక జనిస్తుంది.

**కామాత్ క్రోధోభిజాయతే** - సినిమాకి వెళ్ళాలనే కోరిక వచ్చింది, అమ్మ డబ్బులివ్వదు, కోపం వస్తుంది.

**క్రోధాభిజాయతే సమ్మోహః** - క్రోధం వల్ల ఏమొస్తుంది, ఎలాగో అలాగ ఆ కోరిక తీర్చుకోవాలనే మోహం వస్తుంది.

*సమ్మోహాత్ స్మృతి విభ్రమః* - ఆ మోహం వల్ల, ఆ కోరిక అదుపు తప్పడం వల్ల ఏది మంచో, ఏది చెడ్డో పోతుంది. తండ్రి జేబులోవో, ఇంకెక్కడవో డబ్బులు మాయమయిపోతాయి. కాని ఇదంతా దేని వల్ల వచ్చింది?

మొట్టమొదట ఆ కోరికను నువ్వు నీ మనస్సులో నాటుకోనిచ్చావు. **అంచేత ముందు అక్కడ పెకిలించు.** ఎలా పెకిలిస్తావు? ఆ నిరంతర గురు సాన్నిధ్యం, ఆ నేను అనేడటువంటి భావన మీద మనస్సును ఉంచుకొంటే,

*రాగ ద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్*
*ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి* (భ.గీ. 2-64)

అందుచేత ఈ రాగము, ద్వేషము లేకుండా అద్భుతమైన ఆ సర్వవ్యాప్తమైనటువంటి చేతనత్వం మీద మనస్సుంటే,

*ప్రసాద మధిగచ్ఛతి* - అద్భుతమైనటువంటి శాంతిని పొందుతావు.

*ప్రసాదే సర్వ దుఃఖానాం హానిరస్యోపజాయతే*
*ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతి* (భ.గీ. 2-65)

మెల్లి మెల్లిగా ఎపుడైతే ఈ *ప్రసాదే*, నిశ్చలమైన మనస్సు మనకి లభిస్తుందో, అపుడు మెల్లి మెల్లిగా,

*బుద్ధిః పర్యవతిష్ఠతి* - నీ బుద్ధి నెమ్మది నెమ్మదిగా సక్రమమైనటువంటి మార్గంలో పడుతుంది.

*నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా*
*న చాభావయతః శాంతిరశాంతస్య కుతః సుఖమ్* (భ.గీ. 2-66)

ఇంద్రియ నిగ్రహము, మనస్సంయమము లేనివాడికి వివేక బుద్ధి కలుగదు. **వివేక బుద్ధి, ఆత్మచింతన జరుగని వాడికి ఈ శాంతి ఎలా ఉంటుంది?** అందువల్ల ఈ మానసిక స్థితిలో,

*తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః*
*ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా*

అందుచేత సింపుల్‌గా పరివ్రాజకుడు ఎలా జీవించాలి అంటే, ఇంద్రియాలు వాటి పని అవి చేసుకొంటూ ఉంటాయి. వచ్చినటువంటి ఆహారాన్నిగాని, వచ్చినటువంటి సుఖాలను గాని, వచ్చినటువంటి తిట్లనుగాని, వచ్చినటువంటి మర్యాదలను గాని, దేన్నీ పట్టించుకోకుండా, వాడు ఎక్కడ తన లంగరు వేసుకొని ఉంటాడో, ఆ లోపల ఉన్నటువంటి ఆ సాక్షీ భావనలో, లోపలున్నటువంటి ఆ దైవీ చేతనత్వాన్ని మాత్రమే గుర్తిస్తాడు. *ఆ విధంగా లోపలికి దూరిపోయినటువంటి వ్యక్తి యొక్క ప్రజ్ఞ, బుద్ధి స్థిరత్వం పొందుతుంది. స్థిత ప్రజ్ఞత్వం.*

ఆ స్థిత ప్రజ్ఞత్వం ఉన్నటువంటి వాడు ఇంకొక మానసిక స్థాయిని పొందాలి. అది గుణాతీత స్థితి.

- **సత్వ రజస్తమో గుణాల ప్రభావం**
- **గుణాల ప్రభావంలో గుణాతీతుని ప్రవర్తన**
- **మానావమానాలలో గుణాతీతుని ప్రవర్తన**
- **గుణాతీత స్థితికి వెళ్ళే విధానం**

మూడు రకాలైనటువంటి గుణాలు ప్రపంచంలో ఉంటాయి. **సత్వగుణము, రజోగుణము, తమోగుణము.** భగవద్గీత 14వ అధ్యాయంలో వీటి గురించి చాలా విపులంగా వివరాలున్నాయి. ఆ అధ్యాయాన్ని చాలా బాగా అధ్యయనం చేయండి. అక్కడ అధ్యయనం చేయాల్సిందేమిటంటే,

- సత్వగుణమంటే జాగ్రదావస్థ.
- రజోగుణమంటే నిద్ర లేచేదపుడు ఉండే అవస్థ.
- తమోగుణమంటే నిద్ర పోబోతున్నటువంటి అవస్థ.

ఈ మూడు అవస్థలలోను ఆ సర్వజ్ఞుడే జీవించి ఉంటాడు. ఆ చేతనత్వమే జీవించి ఉంటుంది.

**రజోగుణం ఏం చేస్తుంది.** కోరికలను పెంచుతుంది. అందుచేత ముందు బాగుంటుంది, తరవాత దుఃఖం వస్తుంది.

**తమోగుణం ఏం చేస్తుంది.** కొంప ముంచేస్తుంది. నిద్రాలస్య ప్రమాదం - వీటిలోకి తీసుకెళుతుంది. ఈ రెండూ వద్దు.

**సత్వగుణం**, తస్యాం జాగ్రతి సంయమి - మెలకువగా ఉంటాడు. ప్రతీచోటా అవేర్‌నెస్‌గా ఉంటాడు. ఇంద్రియాలు వాటి ఇష్టం వచ్చినట్లు పారిపోతూవుంటే పారిపోనివ్వడు.

ఇంద్రియాలను పారిపోనివ్వకుండా ఉన్నటువంటి వాడు ఏ విధంగా జీవిస్తాడు, ఏ విధమైనటువంటి స్థితిలో ఉంటాడు,

*ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహమేవ చ పాండవ*
*న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి.* (భ.గీ. 14-22)

జరుగుతున్నది గుణాల యొక్క ప్రభావమే. ఆ గుణాలు వాటి ఇష్టం వచ్చినట్లు చేసుకొంటాయి. ఇవాళ మంచిగా పనిచేయాలనిపించింది కనుక మనమేదో చాలా గొప్ప సాధకులమని, రేపు సాధన చేయడం లేదు కనుక బాధ పడిపోవడం ఒప్పుకోడు. గుణాతీత స్థితి. *న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి.*

*ఉదాసీన వదాసీనో గుణైర్యో న విచాల్యతే*
*గుణా వర్తన్త ఇత్యేవ యో వతిష్ఠతి నేంగతే.* (భ.గీ.14-23)

నిద్రొస్తోంది, అపుకోడు. మెలకువ వచ్చేసింది, ఇంకాసేపు నిద్రపోదాం అనుకోడు. లేచాడు, శరీరం ఎటో తీసుకెళుతోంది, ఇంద్రియాలు ఎటో తీసుకెళుతున్నాయి, ఆ దత్తాత్రేయ స్థితి, ఆ అవధూత స్థితే గుణాతీత స్థితి. వాడేమీ చెయ్యడు. మెలకువ వచ్చింది, మేలుకొన్నాడు. నిద్రొచ్చింది, పడుకొన్నాడు. శరీరం అటు కదులుతోంది, కదిలాడు. తిండి పెట్టారు, తిన్నాడు. తిండి దొరకలేదు, ప్రయత్నం చేయడు. దొరికింది, మొత్తం తినేస్తాడు.

*సమదుఃఖసుఖస్స్వస్థసమలోష్టాశ్మకాంచనః*
*తుల్యప్రియాప్రియో ధీరస్తుల్యనిన్దాత్మసంస్తుతిః* (భ.గీ.14-24)

*మానావమానయోస్తుల్యస్తుల్యో మిత్రారిపక్షయోః*
*సర్వారంభ పరిత్యాగీ గుణాతీతస్స ఉచ్యతే.* (భ.గీ. 14-25)

అందుచేత గుణాతీత స్థితికి మనం ఎలా వెళతాం? ఏదీ మొదలెట్టకుండా ఉండాలి.

*సర్వారంభ పరిత్యాగీ* - నువ్వు ఏదీ మొదలు పెట్టవు. మరి యజ్ఞం చేయటానికి రావాలా, అక్కర్లేదా? జపం చేయాలా, అక్కర్లేదా? గుణాతీత స్థితి గురించి చెప్తూ మనమే ఏదీ మొదలెట్టకూడదు అనుకొంటున్నాం కదా!

గుణాతీత స్థితి వచ్చినపుడు అది సహజంగానే జరుగుతుంది. అపుడు నువ్వేమీ చెయ్యవు. ప్రకృతి నీ ద్వారా చేస్తుంది. ప్రకృతి నీ ద్వారా ఎలా చేస్తుందో, ఎలా జరుగుతుందో అన్న స్థితికి ఏం చెప్పమన్నాడక్కడ,

*సమదుఃఖసుఖస్స్వస్థః* - సుఖంగా ఉన్నా, దుఃఖంగా ఉన్నా వాడు ఆరోగ్యంగానే ఉంటాడు.

*సమలోష్టాశ్మ కాంచనః* - బంగారం వాడికిచ్చినా, మట్టి వాడికిచ్చినా ఒకలాగే ట్రీట్ చేస్తాడు.

*తుల్యప్రియాప్రియో ధీరః* - మీరు వాడిని మెచ్చుకొన్నా, మెచ్చుకోకపోయినా ఒకలాగే ఉంటాడు.

*తుల్యనిందాత్మసంస్తుతిః* - మీరు చాలా గొప్ప వారన్నా వాడేమీ గాబరాపడిపోడు, మీ అంత వెధవని నేనెక్కడా చూడలేదన్నా వాడేమీ అనుకోడు. ఈ మానసిక స్థితి మెల్లి మెల్లిగా అభివృద్ధి అయిన తరవాత,

*మానావమానయోస్తుల్యస్తుల్యో మిత్రారిపక్షయోః*

వీడు స్నేహితుడా, వీడు నన్ను మోసగిస్తున్నాడా, వీడు నన్ను అభిమానిస్తున్నాడా, వీటన్నిటికీ కూడా తనంతట తాను ఏ విధమైనటువంటి మార్పు ఎవరైతే తెచ్చుకోకుండా ఉంటాడో,

*సర్వారంభ పరిత్యాగీ* - దేన్నీ ఎవరైతే మొదలెట్టకుండా ఉంటాడో అలాంటి మానసిక స్థితి కలిగిన గుణాతీత స్థితి.

అంచేత, స్థిత ప్రజ్ఞత్వస్థితి, గుణాతీత స్థితి ఈ రెండు స్థితులు పరివ్రాజకులకి చాలా అవసరమే. ఈ స్థితుల్ని మనం ఎలాగ సాధించాలి అనేది మనం మథించుకోవాలి.

మీ జీవితాలలో ఎక్కడ సుఖం వస్తుందో, ఎక్కడ దుఃఖం వస్తుందో మీకు తెలుసుకదా! ఈ విషయాలను అక్కడ నెమరేసు కొని నేను స్థితప్రజ్ఞుడు వలె ఉంటాను, గుణాతీతుడి వలె ఉంటాను అనే మానసిక స్థితి మనమందరం తెచ్చు కొందామని ఆ లోపలున్నటువంటి అంతర్యామిని ప్రార్థిస్తూ,

స్వస్తి.

# పరివ్రాజకుల త్రివిధ శక్తులు

దేవాలయం
వైద్యాలయం
విద్యాలయం

**భారతదేశం యొక్క సనాతన, నిత్యనూతన, శాశ్వత ఆధ్యాత్మిక విద్య యొక్క అపౌరుషేయ విజ్ఞానాన్ని ప్రపంచం అంతటికి అందించేటటువంటి పరివ్రాజకుల్ని అందించడానికే ఈ ప్రయత్నం. పరివ్రాజకులుగా మనం ప్రజలకి అందించాల్సిన మూడు ముఖ్యమైనటువంటి విషయాలను బాగా అవగాహన చేసుకోవాలి. క్రిందటి అధ్యాయాల్లో మానసిక స్థితులు గురించి చెప్పుకొన్నాం కదా! ఆ మానసిక స్థితిలో ఉంటూ, ఈ మూడు విషయాలు మీద పరిపూర్ణమైనటువంటి Mastery, Expertise, పరిపూర్ణమైన నిర్దేశిక సామర్థ్యము ఉండాలి. ఈ మూడు విషయాలు ఏమిటంటే దేవాలయము, వైద్యాలయము, విద్యాలయము.**

### దేవాలయం, వైద్యాలయం, విద్యాలయాల సమన్వయమే పరివ్రాజకుడు

దేవాలయం, వైద్యాలయం, విద్యాలయం - ఈ మూడూ ఎక్కడ ఉంటాయో, అక్కడ సాధారణంగా మనం మనుష్యుల యొక్క కూటమిని చూస్తాం. ఈ మూడూ ఒకే వసతిలో ఉంటే ఇంకా అద్భుతం.

- విద్య ఇచ్చే గురువు దగ్గర శిష్యులు చేరతారు.
- ఆరోగ్యానిచ్చే వైద్యుడి దగ్గర వ్యక్తులు చేరతారు.
- దేవతా శక్తులు, ఇప్పుడు దేవతా శక్తుల యొక్క అర్థం మారిపోయిందిగాని, దేవతా శక్తులు అంటే ప్రకృతి యొక్క శక్తులు. ఇప్పుడు ప్రకృతి శక్తులతో సైంటిస్టులు ఏ పని చేస్తున్నారో, పూర్వకాలంలో దేవతా శక్తులతో ఋషులు ఆ పని చేసేవారు. అక్కడకి కూడా మళ్ళా వ్యక్తులు చేరతారు.

***ఈ దేవాలయము, వైద్యాలయము, విద్యాలయము ఒకే చోట ఉంటే, వాడు పరివ్రాజకుడు.*** అటువంటి పరివ్రాజక స్థితికి మనం వెళ్ళాలి. ఈ మూడింటి జ్ఞానాన్ని ఇతరులకు అందించాలి అనేదటువంటి లక్ష్యం ఉన్నవాడు, పరివ్రాజకుడు.

### యోగవిద్యను అందించడానికి అవసరమయ్యే త్రివిధ ఆలయాలు

పరివ్రాజకుడు అందించవలసిన జ్ఞానం ఏమిటంటే యోగవిద్య. యోగవిద్య అంటే సూర్యుడి యొక్క విద్య. మిగతా విద్యలేం లేవు. ఉన్నది ఒకే ఒక విద్య, అది సూర్యుని యొక్క విద్య. ఆ సూర్యుడి యొక్క విద్యను నేర్పించడానికి కావలసిన మానసిక స్థితిని ఉంచుకొంటూ, ఆ మానసిక స్థితిని అందుకోవడానికి వచ్చిన వాళ్లకి మనం డైరెక్ట్‌గా ఆ జ్ఞానాన్ని ఇవ్వలేం. వచ్చిన వాళ్ళందరకి, ***ఇదంతా ఏం లేదు, ఇంక నువ్వు కళ్ళు మూసుకొని కూర్చో, సమాధిస్థితిలో లీనమయిపో*** అని యోగవిద్యని అందించలేం. అది అందించటానికి ముందు ఈ మూడు రకాలైనటువంటి స్థితులు, విద్యలూ మన దగ్గర ఉండాలి. విద్యాలయం, వైద్యాలయం, దేవాలయం - ఈ మూడూ ఇప్పుడు తప్పు దారిన పడ్డాయి.

యోగవిద్యా పరంగా వెళ్ళవలసినటువంటి విద్యాలయాలు లేవు. ఒకవేళ అది నేర్పుతామన్నా మనం నేర్పనివ్వం. బైఛాన్స్ ఎవడైనా, ఎక్కడైనా ఒక సరస్వతీ సూక్తాన్నో, సరస్వతీ దేవి ఉపాసననో చదివాడు అనుకోండి, ఇంక కొంప ముంచేశామే! వాడ్ని మనం అది చెయ్యనివ్వం, మంచి మార్గంలో వెళ్ళనివ్వం. ఎందుచేత వెళ్ళనివ్వం? దాని యొక్క ఉపయోగం తెలియదు గనుక. ఆ వ్యక్తులే, ఎవరైతే భగవంతుడు లేడు, ఇది లేదు అని గందరగోళం చేస్తూ ఉంటారో, వాళ్ళే బాబాల వెనకాతల క్యూలు కడుతూ ఉండటం మనం చూస్తూవున్నాం కదా! మరి బాబాల వెనుక క్యూ ఎందుకుంది?

### గురువులు, బాబాల వద్ద మనం గమనించగలిగే త్రివిధ శక్తులు

కళ్ళు మూసుకో, నువ్వు సమాధిస్థితిలోకి వెళ్ళిపో అని బాబాలు చెప్పరు. బాబాల దగ్గర దేవాలయం, వైద్యాలయం, విద్యాలయం - ఈ మూడూ కనిపిస్తాయి. అద్భుతమైనటువంటి వైద్యులు వాళ్ళు. ఇతరులు, అంటే ఆధునిక వైద్యశాస్త్రం నయం చేయలేని రోగాలను వాళ్ళు నయం చేయగలరు. ఆధునిక విద్య నేర్పలేని అనేక రహస్యమయ పరిశోధనలను మనకు అందజేయగలరు. ఇవంతా గాకుండా, ప్రకృతిలో ఉన్నటువంటి అనేక దేవతా శక్తులను వాళ్ళు ఉపయోగించగలరు. ఆఖరికి, స్పష్టంగా భాషరాని, స్పష్టంగా తన మనస్సులోని భావాలను చెప్పలేనటువంటి, పూర్తిగా విద్యా రాహిత్యం ఉన్నటువంటి గురువుల కోవలోకి చెందిన వాళ్ళు కూడా అనేక రకాలయినటువంటి ఈ మూడు రకాల శక్తులను ప్రదర్శించడం మనం గమనించుకొంటున్నాం.

ఈ యోగులు, పరివ్రాజకులు నేర్పేదటువంటి విద్య.

ఈ యోగులు, పరివ్రాజకులు, మన భారతీయ మార్గంలో ఉన్నటు వంటి యోగులు నేర్పేదటువంటి వైద్యము.

ఈ పరివ్రాజకులు అందించేడటువంటి దేవతా శక్తుల యొక్క **దేవాలయ క్రమము**. ఈనాడు మనం ఏం చేస్తున్నామో దానికి పూర్తిగా భిన్నంగా ఉండి, అందులో ప్రతి అడుగూ కూడా ఆ యోగవిద్య వైపుకు తీసుకెళుతుంది.

### పరివ్రాజకుని మొదటి కర్తవ్యం - యోగవిద్యా పరంగా విద్యావ్యవస్థని సవరించడం

ఆ యోగవిద్య వైపుకు తీసుకెళ్లడానికి పరివ్రాజకుడు మొట్టమొదట అతను ఎక్కడుంటే అక్కడ ఈనాటి విద్యావ్యవస్థను సవరించాలి. వాళ్ళు ఏది చదువుకొంటూ ఉన్నప్పటికి, ఆ చదువు యోగవిద్య వైపుకు తీసుకెళ్ళేటట్లుగా దాన్ని సవరించాలి.

మనం ఇప్పుడు దేనికి చదువుతున్నాం? ఓ డాక్టరీ కోర్సు, డబ్బు సంపాదించడానికి. ఓ ఇంజనీరు, డబ్బు సంపాదించడానికి.

చాలా మంది పేరెంట్స్ నా దగ్గరకి వస్తారు, "మాష్టారు, ఇదేదో కంప్యూటర్ కోర్సట, ఇదేదో బయో కెమిస్ట్రీ అట, ఇదేదో మైక్రో బయాలజీ అట, ఇందులో ఏది చదివితే మా వాడికి మంచిది?" మా వాడికి మంచిది అనటంలో వాళ్ళ ఉద్దేశ్యం ఏమిటో అర్థమవుతోంది కదా! ఏం చదివితే డబ్బు బాగా వస్తుంది అని.

ఉద్యోగంలో చేరతారు. ఉద్యోగంలో చేరాక, "మావాడు చాలా మంచి ఉద్యోగంలో చేరాడండి." ఏ ఉద్యోగంలో చేరాడంటే, ఓ క్లర్కు. కానీ వాడు చాలా ఆనందంగా చెప్తాడు, 'అద్భుతమైన సీటండి అది. ఆ సీటు కోసం చాలా కాంపిటీషను ఉందండి. అయినా మావాడికి ఆ క్లర్కు ఉద్యోగం వచ్చిందండి." ఏంటిట ఆ కాంపిటీషను, ఆ అద్భుతం? ఆ సీటులో పై ఆదాయం బాగా వస్తుందట.

ఇదీ నేటి విద్యా వ్యవస్థ, నేటి ఆలోచనా విధానం. ముందు మనలో అలాంటి ఆలోచనలు లేకుండా ఉంటూ విద్య యొక్క అసలైన లక్ష్యాన్ని తెలియజెప్పాలి.

### విద్యకు, అణకువకు గల సంబంధం

విద్యా దధాతి వినయం - అసలా వినయత్వం, హ్యుమిలిటీ లేనే లేదుగా! ఎందుకు విద్య అనేసరికల్లా హ్యుమిలిటీ వచ్చేస్తుంది? విద్యలో ముందుకి వెళ్ళే కొలది, అర్థం కానిది చాలా ఉందనేది వాడికి అర్థం అవుతుంది.

ఒక సైంటిస్టు పరమాణువు గురించి తెలుసుకొంటూ, తెలుసుకొంటూ, తెలుసుకొంటూ Atom వరకూ వెళ్ళిపోతాడు. Atom వరకూ వెళ్ళిపోయాక, ఇంకా లోతుకు వెళ్ళాలని ప్రయత్నం చేస్తూ, చివరకు ఎక్కడికి వెళుతున్నాడో తెలియక, అసలు పదార్థం ఉందా, లేదా? లేకపోతే మొత్తం అంతా శక్తా అని అయోమయంలో పడిపోతాడు. అంచేత వాడికి జ్ఞానం మీద గర్వం రాదు. నిజంగా వాడు విద్యను అభ్యాసం చేస్తూవుంటే, చివరికి వాడికి ఏమీ అర్థమవలేదనేది అర్థమవుతుంది.

ఈ విద్యా విధానము, సర్వాన్ని తెలుసుకోవటానికి ప్రయత్నించే విద్యా విధానం ఎప్పుడూ ఫలించదు. నువ్వు ఎంత గొప్పగా నేర్చుకోవడానికి మొదలెడితే అంత తక్కువ నువు నేర్చుకొంటావన్నది ఈనాడు స్పెషలైజేషన్ గురించి చూస్తూవుంటే అర్థం అవుతుంది. M.B.B.S. డాక్టర్‌కి అన్నీ తెలుస్తాయి. కంటి స్పెషలిస్టుకి? ఏయిందక్కడ? లోతుకు వెళుతూ ఉంటే దాని పరిధి తగ్గుతోంది కదా! విద్య ఇంకా లోతుకు వెళితే అసలేం ఉండదనేగా దాని అర్థం?

మీరు అసలు నమ్మరుకాని, కొంచెం జాగ్రత్తగా, లాజికల్‌గా ఆలోచించగలిగితే చివరకు అదే కదా జరుగుతోంది. 10వ తరగతిలోనో, 12వ తరగతిలోనో అనాటమీ చదివితే శరీర శాస్త్రం మొత్తం తెలుస్తుంది. కానీ వాడు స్పెషలైజేషను చేసి, ఎమ్.డి. లేదా డి. ఎమ్. చేశాడనుకోండి, లేదా పిహెచ్.డి. చేశాడనుకోండి, వాడి సబ్జెక్టులో ఒక అణువు మాత్రమే తెలుస్తుంది. అందువల్ల విద్య వల్ల ఏం వస్తుంది, నాకు చాలా తక్కువ తెలుసు అనే అణకువ వస్తుంది. ఇది కబుర్లు చెప్పడానికి కాదు. *ఈ మధ్య అదో రకం కబుర్లు అలవాటయిపోయాయి. 'నాకేం తెలుసు' అంటే, మనమేం అనాలి, ఇమ్మీడియేట్‌గా 'కాదండి, మీకన్నీ తెలుసు' అనాలి.* మనకి కావలసింది ఆ విద్య కాదు. వాస్తవానికి మనకు ప్రకృతి గురించి గాని, మన జీవితం యొక్క లక్ష్యం గురించి గాని స్పష్టమైన అవగాహన లేదు.

### యోగవిద్యను సాధించగల భౌతిక ఉపకరణం - మానవ శరీరం

*ఏ విద్య మీరు చదువుకొన్నా, విద్య యొక్క అసలైన, సిసలైన పరమార్థం ఏమిటంటే ఈనాడు మీకు వచ్చినటువంటి భౌతిక శరీరం, ఏ విశేషమైనటువంటి లక్ష్యం కొరకు ఏర్పరచబడినదో తెలుసుకోవటమే.*

మనకు ఎటువంటి విశేషమైనటువంటి భౌతిక శరీరం ఉంది? ఓ Stomuck, కడుపు, ఊపిరితిత్తులు, హృదయం, మెదడు, కన్ను, చెవి... వీటిల్లో స్పెషలైజ్ చేసిన డాక్టర్లను చూస్తే, అసలు **ఈ భౌతిక యంత్రం ఎంత సూక్ష్మాతి సూక్ష్మమైనటువంటి రహస్యతలను కలిగి ఉందో మనకు అర్థం అవుతుంది.**

- అద్భుతమైనటువంటి అవయవాలను కలిగివున్న శరీరాన్ని ప్రకృతి మనకు అందించింది. ఎందుకు అందించింది? అందరికీ అందించదది: దానికి తగినటువంటి పాత్రత మనలో వుండి ఉంటేనే ఆ శరీరం వస్తుంది అనేది గుర్తుంచుకోండి. ***ప్రకృతి వరదానాలు ఇవ్వదు. మీకు అర్హత లేనిది, మీరు కష్టపడి సంపాదించనిది మీకు రాదు.*** తిన్నది అరగకపోతే, ఆ ఆహారం ఎంత గొప్పదైనా మీకు బలం రాదు.

మీకు ఇంత అద్భుతమైనటువంటి శరీరం వచ్చిందంటే, ఈ శరీరాన్ని ఉపయోగించుకొనే సామర్థ్యం కూడా మీలో ఉండి ఉండాలి. ఆ సామర్థ్యం ఏమిటి? యోగవిద్య. ***సర్వజ్ఞత్వం, సర్వ వ్యాపకత్వం, సర్వసమర్థతలను ఖచ్చితంగా మీరు సాధించడానికి ఇంత కంటే అద్భుతమైన శరీరం మీకు లభించదు.*** ఇది ఎంత అద్భుతమైనటువంటి శరీరమో అనేక సార్లు మనం చెప్పుకొంటూనే ఉన్నాం. మళ్ళీ మళ్ళీ దానికి మీరు అనేక ఉదాహరణలు ఇచ్చుకోండి. చెప్పుకొన్న ఉదాహరణలను గుర్తు చేసుకోండి. ఇది ఎంత అద్భుతమైన యంత్ర సమూహమో గుర్తించండి.

**మీ దగ్గర కంప్యూటర్ లేదని అబద్ధాలు చెప్పకండి**

ఒక లేబొరేటరీలో మైక్రోస్కోపు ఉంటుంది, టెలిస్కోపు ఉంటుంది, థర్మామీటర్సు ఉంటాయి, థర్మోస్టాట్స్ ఉంటాయి, థర్మోకపుల్స్ ఉంటాయి, ఎమిటర్స్ ఉంటాయి, ఓల్టామీటర్సు ఉంటాయి, దూరాలను ఖచ్చితంగా లెక్కవేసేడటువంటి కంప్యూటర్స్ ఉంటాయి. మా దగ్గర కంప్యూటర్ లేదు మాష్టారు అని ఎంత అబద్ధం చెప్పుకొంటామో!

సైకిల్ మీద వెళ్ళిపోతూ ఉంటాం, ఒకవైపు నుంచి బస్సు వచ్చేస్తూ ఉంటుంది, ఇంకొకవైపు నుంచి ఎవరో కుర్రాడు పరిగెడుతూ ఉంటాడు. ఇంకోవైపు నుంచి పది స్కూటర్లు వస్తూ ఉంటాయి. వాటి మధ్య మీరు వెళ్ళిపోతూవుంటారు. మీరే కాదు, వాళ్ళూ వెళ్ళిపోతూవుంటారు. కాని సాధారణంగా ఏం జరగాలి? అన్ని వాహనాలు, అన్ని వెహికల్స్ ఎదురెదురుగా వస్తూవున్నా ఒకదానికొకటి ఢీకొట్టు కోవడంలేదు అంటే, ఎదుటి వాడు ఎంత వేగంతో వస్తున్నాడో, మీరు ఎంత వేగంతో వెళుతున్నారో, ఆ వేగంతో యిద్దరూ ఎదురెదురుగా వస్తున్నప్పుడు ఢీకొట్టు కోకుండా ఉండాలంటే ఎక్కడ స్టీరింగ్ ప్రక్కకి త్రిప్పాలో ప్రతి వ్యక్తీ కేలిక్యులేట్ చేసుకోగలుగుతున్నాడు. ఎప్పుడో తప్ప సాధారణంగా యాక్సిడెంట్సు అవ్వవు కదా! అన్ని వందల వాహనాలు ప్రతిరోజూ వెళ్ళిపోతూ ఉంటే ఇన్ని వందల మందికి గూడా ఆ బ్రెయిన్ కాలిక్యులేట్ చేస్తూ ఉంటే **అది కంప్యూటర్ టెక్నాలజీయే కదా!** అది మీకు తెలియడం లేదనేది వేరే విషయం. యోగవిద్య అంటే అది తెలియడం.

## పరివ్రాజకుల విద్యాపరమైన లక్ష్యాలు

**మొదటి లక్ష్యం - పరిణామక్రమాన్ని వివరించడం**

యోగవిద్య, శరీర నిర్మాణం యొక్క అద్భుతాన్ని మనం పట్టుకోవడానికి కావలసినటువంటి ఈ విద్యను, రెండు విశేషమైనటువంటి మానసిక స్థితుల ద్వారా పరివ్రాజకులమైనటువంటి మనం సమాజానికి అందించాలి.

మొట్టమొదటిది ఏమిటంటే, ఇప్పుడున్నటువంటి ఈ మానవశరీరం అనేక జన్మల యొక్క పరాకాష్ఠ. ఖనిజ జగత్తు నుంచి వృక్ష జగత్తు గుండా, జంతు జగత్తుగుండా, జంతువులలో శ్రేష్ఠమైనటువంటి మానవశరీరాన్ని మనం పొందాం. ఈ Evolution, ***పరిణామక్రమం మొత్తాన్ని మనం అర్థం చేసుకోవాలి, ఇతరులకి అవగాహన అయ్యేటట్లు చెప్పాలి. ఇంత అద్భుతమైన వరాన్ని మీరు వృథా చేసుకోకండి.***

***వృథా చేసుకోకపోతే మరి ఏం చెయ్యాలి?*** - భవిష్యత్ జీవితాలు గురించి చెప్పగలగాలి, భవిష్యత్ ప్రణాళిక గురించి చెప్పగలగాలి. ఎవరి యొక్క భవిష్యత్ ప్రణాళిక? మానవజాతి యొక్క భవిష్యత్ ప్రణాళిక గురించి చెప్పగలగాలి. దానిని అర్థం చేసుకోవాలి. అర్థం చేసుకొని, **ఇది మనవజాతి యొక్క పరిణామక్రమంలో ప్రస్తుతం మనం ఉన్న స్థితి, మనవజాతి యొక్క పరిణామక్రమంలో మనము పొందబోయేడటువంటి స్థితి ఇది అని చెప్పగలగాలి.**

అంచేత మొట్టమొదట పరివ్రాజకుడికి పరిపూర్ణమైనటువంటి అవగాహన ఉండవలసినటువంటి విద్యాపరమైన లక్ష్యం ఏమిటంటే పరిణామ క్రమము, Evolutionary Factor. అది ఏడు అనేదటువంటి సంఖ్య మీద పూర్తిగా ఆధారపడివుంది. అందుకనే ఆ ఏడు అనేదటువంటి సంఖ్యకు మనం అంత విలువ ఇస్తాం.

ఏడు అనేదటువంటి సంఖ్యకి, పరిణామక్రమానికి మధ్య ఉన్నటువంటి సంబంధం ఏమిటి? పరిణామ క్రమంలో ఎలాంటి మార్పులు వస్తున్నాయి,తరవాత తరవాత క్లాసుల్లో



మీరు చర్చించుకోవాలి. $7 \times 7 = 49$ అనేది అద్భుతమైనటువంటి ఒక ఆధ్యాత్మిక రహస్య విద్యా సూత్రము.

**రెండవ లక్ష్యం - ప్రారబ్ధ, సంచిత, ఆగామి కర్మం అవగాహనని అందించడం**

విద్యాపరంగా రెండవది మనం చెప్పాల్సిందేమిటంటే, **కర్మబంధము - ప్రారబ్ధకర్మ, సంచితకర్మ, ఆగామికర్మ.** దీని గురించి కూడా చాలా విశేషమైనటువంటి మాస్టరీ, యోగవిద్యా సాధకుడికి ఉండాలి.

వెంకయ్యస్వామిని మందు వేసుకోమనే వారు. చివరి చివరి కాలంలో ఆయన నడవలేక పోయేవారు. అనేకమందికి రోగాలను నయం చేసినటువంటి వ్యక్తి, ఆయన తనకి తాను మందు వేసుకొనేవాడు కాదు,ఇతరులు మందు వేస్తే వేసుకొనేవాడు కాదు. ఏమనేవాడు, ***క్రిందటి జన్మలో నేను ఆవు కాలు విరగొట్టాను, ఆ ప్రారబ్ధం ఇప్పుడు తీరిపోతే మంచిది.*** లేకపోతే మళ్ళా ఏమవుతుంది, దాని కోసం మళ్ళా ఇంకొక స్పెషల్‌గా ఒక జన్మ ఎత్తాల్సి వస్తుంది, పూర్తికాకపోతే. ఈ విధమైనటువంటి కమాండ్, ఏ కర్మ వల్ల, ఏ పనులు చేయటం వల్ల, ఏ విధమైన బాధలు వస్తున్నాయి అనేది పరివ్రాజకులకి తెలియాలి.

కాని ఈ విద్య భారతదేశంలో చాలా వికృతమైనటువంటి రూపం ధరించింది. ఏంటా వికృతమైనటువంటిరూపం, ***నీ ఖర్మ అలా ఉంది, నువ్వు ఏడు.***

***నీ ఖర్మ అలావుంది, ఏడవమని చెప్పడానికి ఈ విద్య అంతా ఎందుకు?*** ఈ విద్య ఎందుకు అంటే దాని నుంచి ఎలా బయటపడాలి? సంచితకర్మ, ప్రారబ్ధకర్మ, ఆగామికర్మ నుంచి బయటకి ఎలా వెళ్ళాలి? విద్యలో ఈ విషయాలు మనం చెప్పాలి. అందులోనే మిగతావన్నీ వస్తాయి;

- ఫలానా వాళ్ళకే మనం భార్యగా గాని, భర్తగా గాని మనం ఎందుకున్నాం?

  ఫలానా వాళ్ళే ఎందుకు మనకి పిల్లలుగా పుట్టారు?

  ఫలానా వాళ్ళ దగ్గరే మనం ఎందుకు ఉద్యోగం చేస్తున్నాం?

  ఆ ఉద్యోగం చేస్తున్నప్పుడు వాడు మన మీద మాత్రమే ఎందుకు కక్ష కట్టినట్లు ప్రవర్తిస్తున్నాడు?

  మిగతా వాళ్ళందరితోను ఎందుకు అలా ప్రవర్తించటంలేదు?

  వీటన్నిటికీ జవాబు చెప్పగలిగి, అవగాహన చెప్పగలిగేడటువంటి విద్యను మనం అవగాహన చేసుకొని ప్రపంచానికి అందివ్వాలి.

## పరివ్రాజకుల వైద్యపరమైన లక్ష్యాలు

**షట్చక్రాల ద్వారా సూర్యకిరణ చికిత్సా విధానం**

వైద్యము. వైద్యం గురించి చాలా రకాలుగా మనం చెప్పుకొన్నా, మూడు రకాలైనటువంటి వైద్య విధానాలు, రోగ నివారణ చికిత్సా విధానాలు అతి త్వరలో ప్రపంచానికి చాలా అలవాటు పడిపోతాయి. ఇప్పుడెలా అయితే అల్లోపతి నర్సింగ్ హోమ్స్‌కి వెళ్ళిపోతున్నామో, అదే విధంగా మన వర్ణ చికిత్స, కలర్ థెరపీ, రోగ నివారణలో రంగుల యొక్క ప్రభావము, దాన్నే సూర్యకిరణ చికిత్సా విధానం అని కూడా అంటాం,వాటిని మనం నేర్చుకోవాలి.

ఆ సూర్యకిరణాల నుంచి మనకి కావలసినటువంటి కిరణాన్ని ఎలా తెలుసుకొంటాం, ఎలా తీసుకొంటాం? దీనికి మనం ఇప్పుడు ప్రస్తుతం ఏం చేస్తున్నాం, రకరకాలైనటువంటి రంగు గ్లాసులు గాని, రంగు కిటికీలు గాని, రంగులు ఉపయోగించుకొంటున్నాం.

కాని యోగులు రంగులు ఉపయోగించుకోరు. మూలాధారం నుంచి సహస్రారం వరకూ ఉన్న షట్చక్రాలే ఆ రంగులకి నిలయాలు. ***సర్వలోకేశ్వరం, సప్తముఖీ తల్లి కూడా ఆ సూర్యకిరణ విజ్ఞానాన్నే మనకి అందిస్తోంది.*** ఆ రంగులు, ఆ చక్రాల వద్ద నుంచి సహజంగానే మీలోంచి బయటకి వెళుతూ ఉంటాయి. అంచేత ఎరుపు రంగు కావాలి, మూలాధారం. ఊదా రంగు కావాలి, సహస్రారం. రాబోయే యుగంలో రంగుల యొక్క వ్యవస్థ ఇది.

**కేవలం సంకల్పశక్తితో వ్యాధుల్ని నివారించే చికిత్సా విధానం**

ఇది అంతా గాకుండా, ఉపవాసం యొక్క అద్భుతమైన ప్రయోగాలు. ఉపవాసం యొక్క అద్భుతమైనటువంటి ప్రయోగాలు అంటే ఏమిటి, తిండి మానుకొని కూర్చోవడం కాదు. ***ఉపవాసము అంటే అసలు తిండి మానుకొని కూర్చోవడం కానేకాదు. ఉపవాసము అంటే దగ్గరగా జీవించడం.*** మీలో ఉన్నటువంటి ఆ అంతర్యామి దగ్గరగా కూర్చొని నువు ఉంటే,

సినిమా చూస్తున్నప్పుడు ఆకలేసినా టైమయిపోయిందని భోజనానికి మనం బయల్దేరం. సినిమా పూర్తిగా అయ్యాకే, ఇంటికొచ్చి అప్పుడు భోజనం చేస్తాం. రోజూ 7.30కే తింటూ ఉండొచ్చు. కాని ఫస్ట్ షోకి వెళ్ళాం, నాకు తెలిసున్నంత వరకూ టైమయిపోయిందని 7.30కే భోజనానికి ఇంటికి వచ్చేయం. అంత గ్రాండు సినిమా అయితే అది వేరే విషయం. అప్పుడూ వదలం, వాడు ఎందుకు అంత చెత్తగా తీశాడో అని చూస్తాం.

అంచేత ఈ ఉపవాసముతో రోగ నివారణ అంటే ఆ అంతర్యామి శక్తి దగ్గర కూర్చొని, ఆ శక్తితో రోగ నివారణని చేయడం. ఆ శక్తి కలిగినటువంటి వ్యక్తులు ఇప్పటికీ ఆఫ్రికాలో చాలా మంది ఉన్నారు, వీడియోలు తీశారు.

కంతులు, ట్యూమర్సు, ముఖ్యంగా కేన్సరు ట్యూమర్స్‌ని తగ్గించడం అమెరికన్ మెడికల్ సొసైటీ వాళ్ళు వీడియోలు తీసారు దాన్ని, డాక్టర్స్ వెళ్ళి. వాడు ఉత్తినే ఎదురుగుండా కూర్చుని ఉంటాడు. వాడేమీ చెయ్యడు, మీ ముందు కూర్చొని ఉంటాడంతే. మెల్లిగా మీ ముందే ఆ కంతి కరిగిపోతుంది, నిముషాలలో. మళ్ళా ఎప్పుడో ఆపరేషను చెయ్యడం అదీ ఏం లేదు. ఏమీ చదువు రానటువంటి ఒక ఫార్మరు, అంటే భూమి దున్నుకొనేవాడు, రైతు ఆపరేషను చేసేస్తాడు.

దేనితో ఆపరేషను చేస్తాడు, అక్కడ ఎదురుగుండా ఏదో తుప్పు పట్టినటినటువంటి బ్లేడు పడి ఉంటుంది, దాంతో మీ కన్ను కోసేస్తాడు, అపెండిసైటిస్ తీసేస్తాడు, మీకు ఏ రోగం ఉందో డాక్టరు నిర్ధారించలేకపోయినా లోపలున్నటువంటి దాన్ని నిర్ధారణ చేసి మీముందే తీసేస్తాడు, అందరి ముందూ. సర్టిఫికెట్స్ ఏం లేవు. అది గూడా వీడియో టేప్సు తీసారు వాళ్ళు. సర్టిఫికెట్స్ ఏం లేవు ఆయన దగ్గర.

సర్టిఫికెట్ లేకుండా ప్రాక్టీసు చేస్తున్నాడు, అది వాడు చేస్తున్నటువంటి తప్పు, జైల్లో వేసారు. ఆ జైల్లో వాడికి జైలు శిక్ష వేసిన జడ్జి వచ్చాడు, కంటి ఆపరేషను చేయించుకొన్నాడు. రీడర్సు డైజెస్ట్ పత్రికలో వచ్చాయివి. ఇవీ సర్వజనీనము కాబోతున్నటువంటి వైద్య విధానాలు. ఏవిధంగా అవి జరుగుతున్నాయి, దానికి తగిన పుస్తకాలు మీరు సేకరించుకొని చదువుకోవాలి.

ప్రస్తుతం మీకు సిలబస్ మాత్రమే చెప్పబడుతోంది. ఈ వివరాలన్ని నేను మీకు చెప్పలేను. కాని ఈ డీటైల్సు మీరు చాలా ఈజీగా పోగు చేసుకోగలరు. నేను చెప్పిన చాలా విషయాలలోనే, నేను చెప్పిన చాలా పుస్తకాలలోనే మీకు ఆ విధమైనటువంటి జ్ఞానం లభిస్తుంది.

వైద్యవిద్య, రోగ నివారణ యొక్క విచిత్రమైనటువంటి విద్య ఏమిటంటే, ఆ సంకల్పము, కేవలము ఈ వ్యాధి నయమై పోవాలి అనేడటువంటి ఆ సంకల్పం చాలు, ఆ సంకల్పంతో ఆ వ్యాధులు నయమైపోతూ వుంటాయి. ముఖ్యంగా వాళ్ళ సమక్షంలో. వాళ్ళు ఉన్నంత వరకే కాకుండా వాళ్ళు వెళ్ళిపోయిన తరవాత గూడా ఎందుకు తగ్గుతోంది అంటే మాగ్నటిజమ్. అయస్కాంతం ప్రక్కన ఉన్నటువంటి ఇనుము కూడా Induction పవరుతో, ప్రేరణా శక్తితో అయస్కాంతంలాగా పనిచేస్తుంది. ఆ పెద్ద అయస్కాంతాన్ని తీసేశాం అనుకోండి, ఈ ఇనుము యొక్క అయస్కాంత శక్తి పోతుంది. కాని ఆ పెద్ద అయస్కాంతం ఉండగానే, ఆ చిన్న ఇనప ముక్క కూడా అయస్కాంతంగా మారిపోతే, దానికి గూడా ఆ శక్తి లభిస్తుంది.

వైద్య విధానంలో ఈ విద్యుదయస్కాంత తరంగాల ప్రభావాన్ని, ముఖ్యంగా మృత్యువుకి కాషాయరంగుకి మధ్య ఉన్నటువంటి సంబంధాన్ని మనం అర్థం చేసుకోవాలి. అందుకే సన్యాసులందరూ కాషాయ బట్టలు వేసుకొంటారు. చాలా మంది ఏమనుకొంటారు, త్యాగం యొక్క సంకేతం అని. అదీ కరెక్టే. **కాని అమృతత్వం వేపుకి తీసుకెళ్ళేడటువంటి శక్తి కూడా కాషాయరంగుకి ఉంది.** ఆ కాషాయానికి జలతత్వానికి, స్వాధిష్ఠాన చక్రానికి గూడా సంబంధం ఉంది.ఈ సంబంధ బాంధవ్యాలను తెలిపేడటువంటి వైద్య విద్యను తెలుసుకోవాలి.

# పరివ్రాజకుల దేవతా శక్తుల లక్ష్యాలు

**విద్యా వైద్యాలయాల కంటే దేవాలయాల ప్రాముఖ్యత**

దేవాలయాలు! దేవతా శక్తులు అనేవి ప్రాకృతిక శక్తులు. కేలండరులో అది రాముడి బొమ్మా, కృష్ణుడి బొమ్మా అనేది మనం ఏవిధంగా చెప్తాం? ఒక సినిమాలో ఒకావిడ హారతి ఇచ్చేస్తోంది. ఏమని హారతి ఇచ్చేస్తోంది, తోక చాలా బావుంది, చాలా పొడుగ్గా ఉంది అని హనుమంతుడికి హారతి ఇస్తోంది. మొగుడేమో అక్కడున్నది హనుమంతుడు కాదు, వినాయకుడు అంటాడు. కారణమేమిటంటే హారతులు ఇచ్చి, ఇచ్చి ఆ ఫొటో పొగజూరిపోయివుంది. చివరికి ఏం చేస్తాడు, 'కాదే, ఒకసారి ఆ మసి తుడిచి చూద్దాం.' 'హమ్మమ్మా, ఫొటో ముట్టుకో కూడదు.' కాని సినిమా కనుక ముట్టుకోనిచ్చింది. తుడిచాడు. తుడిస్తే, తొండం ఉంది, 'అవునుసుమా, వినాయకుడే.' ఎన్నేళ్ళబట్టి హారతి ఇస్తోందో! ఇన్నేళ్ళబట్టీ హనుమంతుడనుకొనే హారతి ఇచ్చేస్తోంది. ఈనాడు దేవాలయాలు గూడా అదే పరిస్థితిలో ఉన్నాయి.

ఈ దేవాలయాలలో ఏ విద్య ఉండేది? పూర్వకాలంలో రాజులు, మహారాజులు వాళ్ళు ఎప్పుడు ఏ విజయయాత్రకి వెళ్ళినా, ఏమి చేసినా చాలా చాలా ధనము, విద్యాలయాల కంటే ఎక్కువ, వైద్యాలయాలకంటే ఎక్కువ ఈ దేవాలయాలకి ఇచ్చేవారు. ఎలాంటి వ్యక్తులు వాళ్ళు? ఒక్కొక్కళ్ళ ఆస్థానంలో రత్నాలు ఉన్నారని, అద్భుతమైనటువంటి పాండిత్యం గిన వ్యక్తులు ఉన్నటువంటి ఆస్థానము, అంటే ఏంటి ఆ జు ఆ విద్యల యొక్క క్వాలిటీ తెలునున్నవాడు, ఆ ద్యలను పోషించాలనే ఆర్తి ఉన్నవాడు. అలాంటి వ్యక్తులు వాలయాలకి వాళ్ళ సంపూర్ణ సహకారాలు అందించేవారు. రి ఇప్పుడో దేవాలయాలు?

**వతా శక్తుల మధ్యన ఉన్న తేడాను వివరించడం**

సర్వ దేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి - అందరి దేవుళ్ళూ కటే!

ఫ్రిజ్ అయినా, హీటరు అయినా ఒకటే! అంచేత చన్నీళ్ళు కావాలంటే హీటరు మీద పెట్టుకొందాం! చన్నీళ్ళు కావాలని హీటరు మీద పెట్టుకొంటే ఏమవుతుంది? ఖర్మం చాలక హీటరు ఆన్ చేస్తే? ఆన్ చేయకపోతే పర్వాలేదు. లేకపోతే ఏమవుతుంది?

☞ *అందరు దేవతలు ఒకటి కాదు. ఇది పరివ్రాజకులు ప్రపంచానికి అందజేయవలసినటువంటి చాలా ప్రముఖమైనటువంటి బాధ్యత. ప్రపంచమంతా దీనికి ఎదురు తిరుగుతుంది.*

శివుడికి, విష్ణువుకి తేడా లేదు! ఉంది తేడా, ఎందుకు లేదు? శివుడు వరాలిస్తే, పాపం విష్ణువు దాన్ని సవరిస్తూ కూర్చోవాలి. తేడా ఉంది ఇద్దరికి.

**ఎక్కడ తేడా లేదు, ఫ్రిజ్ ఏ కరెంటుతో పనిచేస్తోందో, అదే కరెంటుతో హీటరూ పని చేస్తుంది అంటే ఒప్పుకొంటాం.** కాని హీటరు ఎక్కడ ఉపయోగించుకోవాలో అక్కడ ఫ్రిజ్‌ని ఉపయోగిస్తామని మనం అనం. కంప్యూటరు ఎక్కడ ఉపయోగించుకోవాలో అక్కడ టి.వి.ని ఉపయోగించుకొంటాను! ఉపయోగించుకో, కావలసినటువంటి మార్పులు చేసుకొని, చేర్పులు చేసుకొని.

మరి ఈ దేవతా శక్తులు అన్నిటిని మనం ఎలా గుర్తించగలం? దేవతా శక్తుల్ని గుర్తించటానికి, ప్రకృతిలో ఉన్నటువంటి శక్తుల్ని గుర్తించడానికి, మన ఋషులు చాలా సులభమయినటువంటి విధానం అందజేశారు, రాముడు, కృష్ణుడికి తేడా ఏమిటి? అదే మొహం. క్యాలండరులో మొహం ఏం మారదు. రాముడెలా ఉన్నాడో, కృష్ణుడెలా ఉన్నాడో ఎవడికి తెలుసు? తెలియదు. తేడా ఏమిటంటే రాముడయితే ధనుస్సు, బాణాలు ఉంటాయి. కృష్ణుడయితే మురళి ఉంటుంది. ఒక నెమలి పింఛం ఉంటుంది.

ఎందుకుట? ఎందుకు అలా పెట్టుకోవాలి ఎప్పుడూను? డాక్టరు ఎందుకు స్టెతస్కోపు వేసుకొని తిరుగుతాడు? స్టెతస్కోపు వేసుకొని తిరిగితే మీరేం అనరే? ఇంకా వాడ్ని గౌరవిస్తారు. ఎంచేత, అది ఒక విశేషమైనటువంటి శక్తికి సంకేతం. స్టెతస్కోపు వేసుకొని ఎవడైనా తిరుగుతూ ఉంటే వాడిని చూడగానే మనకి ధైర్యం, వీడి దగ్గర రోగ నివారణకి సంబంధించిన సామర్థ్యం ఉందని. *అలాగే ఆ దేవతా శక్తుల యొక్క ఆయుధాలు, ఏ ప్రాకృతిక శక్తుల్ని అవి సంకేతింప చేస్తున్నాయో, ఆ క్లూ ఇస్తాయి.*

అంచేత దుర్గకి, కాళికి తేడా ఉంది. గాయత్రికి, కాళికి తేడా ఉంది. తారకి, మాతంగికి తేడా ఉంది. దశ మహావిద్యలు అని చెప్పుకొంటూ ఉంటాం. లలితకి, రాజ రాజేశ్వరిదేవికి తేడా ఉంది. ఒకటే అనుకోకండి. కంటి స్పెషలిస్ట్ వేరు, ఇ.ఎన్.టి. స్పెషలిస్ట్ వేరు. ఇద్దరూ డాక్టర్లే. అందులో తేడా ఏం లేదు. ఆ తేడా!

దేవాలయాల్ని ఇది వరకు మానవజాతి ఎలా ఉపయోగించుకొనేదో, ఆ ఆయుధాలను, ఆ దేవతా శక్తుల యొక్క, ప్రాకృతిక శక్తుల యొక్క ఆయుధాలను మనం ఎలా ఉపయోగించు వచ్చు అనేది గూడా నేర్పవలసిన బాధ్యత పరివ్రాజకుల మీద ఉంది. అంచేత ఈ పరివ్రాజకులు కాషాయ బట్టలు వేసేసుకొని చెప్పేస్తున్నామని ఉత్తినే తిరగటానికి వీల్లేదు.

విద్యాలయము, వైద్యాలయము, దేవాలయము - ఈ త్రిపుటి యొక్క సశరీరధారి అయినటువంటి స్వరూపము పరివ్రాజకుడు.

అందువల్లనే కాషాయ బట్టలు వేసుకొన్నటువంటి వ్యక్తులకి మనం ఇప్పటికీ గౌరవం ఇస్తాం, మన నరనరాలలో జీర్ణించుకుపోయింది. వాడు ఎవడైనా గాని, కాషాయ బట్టలు వేసుకొని వచ్చేసరికల్లా వాడిని చాలా గౌరవంతో చూస్తాం. లోపలుంది ఇప్పటికీ, పైకి మీరు ఎన్నైనా తిట్టుకోండి. ఎంచేత ఆ గౌరవం ఉంది, ఈ మూడు విద్యలు, ఈ మూడు శక్తులు వాడిలో ఉన్నాయి, దేవాలయము, వైద్యాలయము, విద్యాలయము. దీన్ని మనసులో ఉంచుకొని కార్యక్రమాలు నిర్వర్తించుకోండి.

స్వస్తి.

## పరివ్రాజకులు ప్రపంచానికి అందజేయవలసిన జ్ఞాన వాహిని - 1

# పరిణామక్రమం

యుగసంధి కాలంలో శాశ్వత, నిత్యనూతన, సనాతన భారతీయ ఆధ్యాత్మికతను ఇంటింటికీ తీసుకొని వెళ్ళవలసినటు వంటి బాధ్యత పరివ్రాజకుల మీద ఉంది. ఈ బాధ్యత ఎవరో ఇచ్చేది కాదు. మనంతట మనం స్వీకరించేది. ఏ గురువుకూ ఎవడూ బాధ్యతం ఇవ్వలేదు. ఆ అవతారమూర్తికి గూడా తనంతట తను స్వీకరించినట్టువంటి ఒక బాధ్యత ఉంది.

*యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత,*
*అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్.*

ఎప్పుడు ఎప్పుడు అధర్మం ప్రబలుతుందో, ఎప్పుడెప్పుడు ధర్మానికి గ్లాని కలుగుతుందో, *తదాత్మానం సృజామ్యహమ్* - నేను అంతట నేనే ఐ క్రియేట్ మై సెల్ఫ్.

పరివ్రాజక బాధ్యతను ఎవరో ఇవ్వరు. ఎవరో ఇస్తే జరిగే పనులు, ఇప్పుడు ఉద్యోగం కోసమో, వాడు ఇచ్చే డబ్బులు కోసమో మన బ్యాంకుల్లో, ఆఫీసుల్లో చేసే పనులు లాగానే ఉంటాయి. అంచేత మనంతట మనం స్వీకరించుకొని పరివ్రాజకులుగా అవుదాం అనే ఒక నిర్ణయానికి రావాల్సిన ఆవశ్యకత ఉంది.

### ఈ అధ్యాయంలో మనం తెలుసుకోవలసిన విషయాలు

- పరిణామక్రమం, చక్రీయ గమనంపై అవగాహన.
- పరిణామక్రమంలో ఏడు అనే సంఖ్యకి గల ప్రాముఖ్యత. మరియు ఆ సంఖ్యకు కాలచక్రంతో ఉన్న సంబంధం,
  మానవశరీరంతో ఉన్న సంబంధం,
  రసాయన శాస్త్రంతో ఉన్న సంబంధం,
  జ్ఞానేంద్రియాలతో ఉన్న సంబంధం.
- ఖనిజ, వృక్ష, జంతు జాతుల్ని దుర్వినియోగం చేస్తున్న మానవజాతి.
- శక్తుల దుర్వినియోగంతో నాశనమైన పూర్వపు మానవజాతులు.
- పరిణామ క్రమాన్ని వేగిరపరచే యక్ష, గంధర్వ, నాగలోకాలు
- మానవజాతికి జగద్గురువు చేస్తున్న హెచ్చరిక.
- మానవజాతి చేసిన తప్పులను సవరించే యజ్ఞ విధానం.
- ఖనిజాలు మొదలైన ఏడు జగత్తులకి, సప్తచక్రాలకు గల సంబంధం.
- పరిణామక్రమంపై పరివ్రాజకుడికి ఉండవలసిన అవగాహన.

కేవలం కాషాయ బట్టలు వేసేసుకొని, నాలుగైదు ముక్కలు కంఠతా పట్టేసి, దాన్ని మాత్రమే ఇచ్చేదటువంటి పరివ్రాజకుల వల్ల మనకు ఇప్పుడు ప్రయోజనం లేదు. పరివ్రాజకులకి ఒక విశేషమైనటువంటి అవగాహన ఉండాలి. ఆ అవగాహనలో భాగంగా పరిణామక్రమం గురించి మనం తెలుసుకొందాం.

*ఏడు, సెవెన్ అనేడటువంటి సంఖ్య పరిణామక్రమానికి సంబంధించినటువంటి సంఖ్య.* పరిణామ క్రమము, చక్రీయ క్రమము ఒకదానికొకటి కలిసి ఉంటాయి. చక్రీయ క్రమం అన్నా, పరిణామ క్రమం అన్నా ఒకటే.

చక్రీయగమనము అంటే సైక్లిక్ ప్రోసెస్. ఎక్కడ్నుంచి మొదలెడతామో, మళ్ళా అక్కడికే వస్తూ ఉంటాం. ప్రొద్దున లేచాం, జీవించాం. రాత్రి పడుకొన్నాం, మళ్ళా నిద్రలేస్తాం. అదొక చక్రీయ గమనం.



విత్తనం నాటాం, పెరిగింది, వృక్షం అయింది, ఫలం అయింది, మళ్ళా విత్తనం వచ్చింది. అదొక చక్రీయ గమనం.

ఋతువులు ఒక చక్రీయ గమనం.

ప్రతిది చక్రీయ గమనమే. ఆఖరికి మనము దేనిగురించి అయితే చెప్పుకొంటున్నామో, ఆ ఆధ్యాత్మికత కూడా కాలము యొక్క చక్రీయ గమనం మీద ఆధారపడి ఉంది. దాన్ని మనం బాగా వంట బట్టించుకోవాలి. ఇట్ ఈజ్ టైమ్,

*కాలోస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో*
*లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః*

కాలం రావాలి దేనికైనా. కాలం రాకపోతే భగవంతుడు కూడా ఏం చేయలేడు. కాలం వచ్చినపుడు భగవంతుడు చేస్తున్నపుడు మనం ఎక్కడున్నాం అనేది చాలా అవసరం. అంతే తప్ప, మనంతట మనం ఏం చేయలేం.

భారతీయ సంస్కృతిని ఇంటింటికి అందించాలని ఎప్పుడ్నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి? ఈ గాయత్రీ మంత్రాన్ని సర్వజనీనము చేయాలనేడటువంటి ప్రయత్నం ఈనాటిది కాదు. ఖచ్చితంగా దాని వెనకాతల ఒక 150 సంవత్సరాల కనీస చరిత్ర ఉంది. మనం ఇంకా ఇంకా వెనకాతలకి వెళితే, ప్రతీ యోగి, ప్రతీ ఆధ్యాత్మికతవేత్త ఆ టార్చిని సనాతనంగా చూపిస్తూనే ఉన్నారు.

భారతీయ ఆధ్యాత్మికత యొక్క నిత్యనూతన, శాశ్వత, సనాతన పదాల్ని నిరంతరం గుర్తుంచుకోండి. ఈ లక్షణాలు ఉండాలి. లేకపోతే అది ధర్మం కాదు. నిత్యనూతనమై, సనాతనమై, శాశ్వతమై ఉండాలి. ఎటర్నల్, ఎవర్‌న్యూ, ఈ ప్రజంట్ నుంచి పాస్ట్ నుంచి ఫ్యూచర్ వరకూ ఆ నియమాలు దేశ కాల పరిస్థితులకి అతీతంగా ఉపయోగపడుతూ ఉండాలి.

కాలము అనేదటువంటి దాని యొక్క చక్రీయ గమనాన్ని గనక మనం చూసుకొంటే, ఏడు అనే సంఖ్య ప్రాముఖ్యాన్ని మనం గుర్తిస్తాం. **ఆదివారం, సోమవారం, మంగళవారం, బుధవారం, గురువారం, శుక్రవారం, శనివారం, మళ్ళీ ఆదివారం. ఈ చక్రీయ గమనాన్ని దాటి మీరు జీవించలేరు.** కోట్ల కోట్ల సంవత్సరాలను మనం లెక్క పెట్టుకొంటున్నప్పటికి, కలియుగం ఇన్ని కోట్ల సంవత్సరాలు, త్రేతాయుగం ఇన్ని కోట్ల సంవత్సరాలు, ద్వాపరయుగం ఇన్ని కోట్ల సంవత్సరాలు, ఇవంతా కలిపి మహా మహా కోట్ల సంవత్సరాలు, మహా మహా యుగాలు అని ఏది చెప్పుకొన్నా మూలాధారం ఏమిటంటే ఈ ఒక వారం. ఆ ఒక వారం దేని మీద ఆధారపడి ఉంది, మళ్ళా ఏడింటి మీద సెవెన్ మీద, ఆధారపడి ఉంది.

ఏ శరీరంతో మనం జీవించాలి అని అనుకొంటున్నామో, ఏ శరీర నిర్మాణం గురించి ఇంత అద్భుతంగా మనం తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామో, ఆ అద్భుతమైనటు వంటి మానవ శరీర నిర్మాణం కూడా ఏడు ధాతువుల మీద ఆధారపడి ఉంది. మానవ శరీరం గూడా ఏడు యొక్క సైక్లిక్ ప్రోసెస్సే. ప్రతిది సెవెనే. మీరు ఎక్కడ చూసుకొన్నా, ఏడు ఏడు ఏడు వస్తుంది. ఏడు ద్వీపాలు, ఏడుగురు ఋషులు.

ఆఖరికి సైన్సులోకి వెళ్ళినా, కెమిస్ట్రీకి ఆధారభూతమైన లేకపోతే పదార్థ జగత్తుకే ఆధారభూతమైన మూలకాలు, ఎలిమెంట్స్ గూడా ఏడు గ్రూపులే. ఎనిమిదో గ్రూపు ఉంటే దాన్ని జీరో గ్రూపు అంటారు, దాన్నే ఋషుల సమూహం అనుకోండి.

అంచేత ఈ పరిణామక్రమంలో ఈ ఏడు అనేదటువంటి సంఖ్య ప్రాముఖ్యతను తెలుసుకొని మన జీవితాలలో ఆ ఏడు అనే సంఖ్య కూడా ఎంత బాధ్యత వహిస్తుంది అంటే మన జ్ఞానేంద్రియాలను గనక మనం జాగ్రత్తగా చూసుకొంటే, మన శరీరం పైన ఉన్నటువంటి శిరస్సుకి మొండెము, చేతులు, కాళ్ళు, లింక్ అప్ అయి ఉన్నాయి. ఆ శిరస్సులో ఎన్ని కన్నాలు ఉన్నాయి? ***ఏడు కన్నాలున్నాయి. రెండు చెవులు, రెండు కన్నులు, రెండు నాసికా రంధ్రాలు, ఒక నోరు. అక్కడా ఏడే.*** ఆ ఏడింట్లో యే ఒక్క కన్నమైనా మీకు పనిచేయకపోతే, ఆ పార్ట్‌కి మీరు హేండీకేప్డ్ కదా!

ఏడు అనే సంఖ్య యొక్క ప్రాముఖ్యతని గమనించుకోవడమే ఆధ్యాత్మికతలోని మొదటిమెట్టు. ఈ ఏడు అనేదటు వంటివి కలిసి ధృవనక్షత్రం చుట్టూ తిరిగేదటువంటి ప్రక్రియ మన జీవితాలలో తెచ్చుకోగలిగితే, అది ఆధ్యాత్మిక జగత్తులోని అతి ఉచ్ఛమైనటువంటి స్థితి.

మానవ పరిణామక్రమంలో **యక్ష గంధర్వ నాగ** అనే మూడు రకాలైనటువంటి విశేష శక్తి కేంద్రాలు చాలా ప్రముఖ పాత్ర వహిస్తాయి. క్రిందన ఉన్న మూడూ మనకి ఈనాడు చాలా బాగా పరిచయమైవున్నాయి. ఖనిజాన్ని చాలా బాగా ఉపయోగించుకొంటున్నాం. ఉపయోగించుకోవడం తెలియనటువంటి పదార్థం లేదు. ఎలిమెంట్సు 92 ఉన్నాయి. 93వ ఎలిమెంటు ప్రకృతిలో లేదు. 105, 106 అని సైంటిస్టులు చేసినా, అవంతా ఎక్కడ, లేబరేటరీలో మనిషి నిర్మించుకొన్నాడు. దాన్ని ట్రాన్స్‌యురేనియమ్ ఎలిమెంట్స్ అంటాం. హైడ్రోజన్ నుంచి యురేనియం వరకూ ఉన్న 92 మూలకాలు గురించి మనకి చాలా స్పష్టమైనటువంటి అవగాహన ఉంది.

వృక్షము, అగ్రికల్చర్! ఒక వృక్షానికి ఒక వృక్షానికి మధ్య హైబ్రిడైజేషన్ (సంకరజాతి, కలుపుకోవడం), వాటి యొక్క

జెనెటిక్స్, ఆ వృక్షాలు ఎలా ఉంటాయో ఖచ్చితంగా ఈనాటి సైంటిస్టులకి తెలియడమే కాకుండా, ఆ వృక్షాలలో ఈ హైబ్రిడైజేషన్ టెక్నిక్‌ని ఉపయోగించి, రోగ నివారణకి అద్భుతమైనటు = కఙ్కకర్ఠ'ఔరో "ఔఇగసేఝ **జెనెటిక్ ఇంజినీరింగ్** అని పేరు దానికి.

సెల్సు యొక్క మూలభూతమైనటువంటి తత్వాలను ఎలా మార్చి, డయాబెటిస్ ఉంటే ఈ సంకరజాతి ఫలాలను తినండి, డయబెటిస్ నయమైపోతుంది, ఫలానా రోగం ఉంది మీకు, ఈ సంకరజాతికి సంబంధించినటువంటి ఫలం తినండి, మీకు నయమైపోతుంది అని చెప్పగలుగు తున్నారు. టెక్నికల్లీ అది పాజిబులే. అందరికి పనికొచ్చేడటువంటి పరిస్థితులు ఇంకా అభివృద్ధి చేయలేకపోయినా సైద్ధాంతికంగా అది సంభవం అని ఈనాడు ప్రపంచం అంతా ఒప్పుకొంటోంది.

ఈ వృక్షజాతిని ఉపయోగించుకొని ఆయః ప్రమాణాన్ని ఎంత వరకూ కావాలో, అంత వరకూ పొడిగించుకోవచ్చు. కాని ఎంత వరకూ కావాలో అనే కండిషను గుర్తుంచుకోండి. ఈ ఆయః ప్రమాణాన్ని పెంచుకొనేడటువంటి విద్య వల్లే ఋషులు అడవుల్లో ఉండాల్సి వచ్చేది. మనం ఫ్యాక్టరీ కట్టాలి అనుకొంటే కొండ మీద కట్టం. ఎందుకు కట్టం? కొండ మీద కడితే అక్కడ్డికి నీళ్ళు రావు, ఎలక్ట్రిక్ పోల్స్ తీసుకెళ్ళడానికి తల ప్రాణం తోకకి వస్తుంది. ట్రాన్సుపోర్టేషనుకి మీకు విపరీతమైనటువంటి ఖర్చు అవుతుంది. అంచేత ఎక్కడ కడతాం, వనరులు ఎక్కడ ఉంటే అక్కడ కడతాం. వృక్ష సముదాయాన్ని పరిపూర్ణంగా ఉపయోగించుకో గలిగేడటువంటి ఋషి సముదాయము అడవుల్లో జీవించేవారు. అడవుల్లో జీవించడానికి కారణం అది. ఎప్పుడు ఏ విధమైనటువంటి ఖనిజమైనా, వృక్షమైనా అందుబాటులో ఉంటాయి.

వృక్షమే కాకుండా జంతువు, యానిమల్స్ గురించి కూడా మనకి పరిపూర్ణమైన అవగాహన ఉంది.

- ***కాని వీటి గురించి మనకి అవగాహన ఉన్నప్పటికీ, వీటన్నిటి కంటే విశేషమైన పరిణామక్రమం గురించి మనకు తెలియక పోవడంతో అదుపు లేనటువంటి, ఒక రోగగ్రస్తమైన మానవ సమాజాన్ని ఏర్పరచుకొన్నాం.***

ఇనుము ఉంది, ఉపయోగించేసుకొంటున్నాం. దేనికి ఉపయోగిస్తున్నాం మనం? అసలు ఇనుము భూమి మీద ఎందుకుంది?

మన శరీరంలో కొంత శాతం ఇనుము ఉంది. అంత కంటే ఎక్కువైనా మనకి మంచిది కాదు, అంత కంటే తక్కువైనా మనకి మంచిది కాదు. మరి భూమి యొక్క శరీరంలో ఉన్నటువంటి ఇనుముని మనం నిర్దాక్షిణ్యంగా, కేవలమూ దేనికి అంటే ఒక మైక్ తయారుజేసుకోవడానికో, ఒక మైక్ స్టాండ్ తయారుజేసుకోవడానికో ఉపయోగించేస్తున్నాం. ఇంతా జేస్తే అది ఎందుకు పనికొస్తుంది, ఎందుకూ పనికిరాదు. అలాగే అన్ని ఎలిమెంట్సు. మానవ శరీరంలో ట్రేస్ ఎలిమెంట్సు అని ఉన్నాయి. కాపరు, జింకు మొదలైనవి చాలా అల్ప పరిమాణం లో $10^{-9 \cdot -12}$ గ్రామ్సులా ఉంటాయి. కాని అవి లేకపోతే మానవ శరీరంలో ఉండేదటువంటి అనేక జీవ రసాయన ప్రక్రియలు జరగవు. ఎక్కువైనా ప్రమాదమే, తక్కువైనా ప్రమాదమే.

***పరిణామ క్రమంలో చంద్రగ్రహం నుంచి మనం ఇక్కడికి వచ్చాము అని ఆధ్యాత్మిక పరిణామక్రమం తెలుపుతోంది. చంద్రమా మనసోజాతః చంద్రమండలంలోంచి వచ్చిన వాళ్ళకే ఆ మనస్సు అనేడటువంటి విశేషమైనటువంటి పనిముట్టు ఏర్పడి ఉంది.***

ఏ పృథ్వీ అయితే చంద్రమండలం నుంచి వచ్చిన మనకి ఆశ్రయాన్ని ఇచ్చిందో, ఆ పృథ్విని మనం ఎలా ఉపయోగించు కొంటున్నాం? ఎన్విరాన్మెంటల్ పొల్యూషను లాంటి గందర గోళాలు గురించి మనం మాట్లాడక్కరలేదు. ఎదుటివాడి శరీరంలో ఉన్న అంగాన్ని కోసేసుకొని నేను ఉపయోగించేసు కొంటాను అంటే మనం శిక్షిస్తున్నాం కదా!

- శరీరంలో ఉన్నటువంటి అంగాలను కోసుకొని అమ్ముకొంటూ ఉంటే, వాటితో దొంగ వ్యాపారాలు అవీ చేస్తూ ఉంటే, అది ఎంతో పరమ కిరాతకమైనటు వంటి చర్య, శిక్షింపబడాలి అనుకొంటూ ఉంటే, ఇష్టమొచ్చినట్లు పృథ్వీ గ్రహంలో ఉన్నటువంటి వనరులని తీసేసుకొంటే మనల్నేం చేయాలి?

పృథ్వీ గ్రహానికి పాపం అవి ఎందుకు కావాలో? పెట్రోలు పృథ్వీ గ్రహంలో ఏవిధంగా ఉపయోగపడుతోందో మనకి తెలీదు. ***మనకి బ్లడ్ సర్క్యులేషను ఎలా ఉపయోగపడుతోందో పృథ్వికి అలా ఉపయోగపడుతోందేమో!*** మీకేం కావాలిట? మీరు సినిమా చూడటానికి వెళ్ళటానికి స్కూటరుకి పెట్రోలు కావాలి.

ఈ విషయాలు ఎందుకు చెప్తున్నానంటే ఉపయోగించు కోవడం తప్పుగా ఉపయోగించుకొంటూ ఉన్నప్పటికీ, వాటి మీద మాత్రం మనకి పరిపూర్ణమైనటువంటి అవగాహన ఉంది. ఖనిజ, వృక్ష, జంతువులను మనం పూర్తిగా ఉపయోగించు కోవడమే కాకుండా, చివరకి ఏ పరిస్థితికి తీసుకొచ్చామంటే, కొన్ని రకాలైనటువంటి డైనోసార్స్‌లాంటి పెద్ద పెద్ద జంతువులు అంతరించిపోయాయి. వాటిలో చాలా జంతువులు, శాస్త్రజ్ఞులు చెప్పేదేమిటంటే ఆ పెద్ద పెద్ద ప్రాణులు, అవన్నీ కూడా శాకాహారులే. శాకాహారులు అనే మాట ఎప్పుడైతే వాడామో, అవి మనుషులకి ప్రమాదకరమైనవి కావనే కదా అర్థం. మరి ఎందుకు అంతరించిపోయాయి? ఏ విధంగా అంతరించి పోయాయి?

మన మానవజాతి యొక్క ఆ చరిత్రను గనక చదువుకొంటే, రుమేరియన్ పీరియడ్ అని చెప్తూవుంటాం. రామాయణ కాలం. అలాగే అట్లాంటిక్ పీరియడ్, ఆ పీరియడ్స్ గురించి మనం చదువుకొంటూ ఉంటె, మానవ శరీరంలో ఉండి ఎంత నికృష్ట మైనటువంటి పనులు చేశామో అర్థమవుతుంది.

- ***మొదట మానవులు శరీరం లోపల ఉండేవారు కాదు. రామాయణ, మహాభారత కాలాల్లో కూడా శరీరం బయట ఉండేది. మనం మోటారు సైకిలు, యూనా అది ఎలా పెట్టుకొంటామో, అలాగే వాడికి అవసరమయితే దూరేవాడు, ఉపయోగించుకొనేవాడు, బయటకి వచ్చేసేవాడు. కాలక్రమంలో దూరేక, నచ్చిందది. నచ్చేక ఇంక బయటకి రావడం మానేశాడు. చివరకి బయటకి రావాలి అనేదే మర్చిపోయాడు. పరిణామక్రమాల్లో వచ్చినటువంటి గందరగోళాలు!***

ఈ గందరగోళాలను దాటాలి అంటే ఖనిజ, వృక్ష, జంతు గమనాన్ని అర్థం చేసుకొంటోన్నటువంటి మానవుడు దీని పైనున్నటువంటి మూడును అంటే యక్ష, నాగ, గంధర్వ చేతనత్వాల గురించి అర్థం చేసుకోవాలి. మనుష్యులను కూడా కలుపుకొంటే, మళ్ళా మొత్తం ఏడు అవుతాయి. ఆ ఏడు అనేడటువంటి సంఖ్య యొక్క గొప్పతనాన్ని గుర్తుంచుకోండి.

యక్ష, నాగ, గంధర్వులతో పరిణామక్రమాన్ని విపరీత మైనటువంటి స్పీడుగా మార్చవచ్చు. శంబరాసురుడి వధలో, పురాణ కథలలో వీటి గురించి ఎంతో స్పష్టంగా వివరించబడి ఉంది. ఎంత స్పష్టంగా వివరించబడి ఉంది అంటే, దాన్ని అర్థం చేసుకొంటే, ఈ సైన్సు ఎంత యాక్యురేటో మనకి తెలుస్తుంది.

ఫలానా ఎలిమెంటు ఇలా ప్రవర్తిస్తుంది, ఇనుముకి ఈ లక్షణాలు ఉన్నాయి, రాగికి ఈ లక్షణాలు ఉన్నాయి, ప్లాస్టిక్‌కి ఈ లక్షణాలు ఉన్నాయి, ఐరను, నికెలును కలిపితే ఈ లక్షణాలు వస్తాయి, ఇలా రకరకాలుగా మనం ఎలా చెప్పుకోగలుగుతున్నామో, యక్ష గంధర్వ నాగలోక నియమాలు కూడా అంత కరెక్టుగా ఉండటమే కాకుండా పరిణామ క్రమంలో అవి చాలా విశేషంగా మనకి సహకరించబోతున్నాయి, మనం వాటిని ఉపయోగించుకోగలగాలి. శంబరాసుర వధకి ప్రద్యుమ్నుడి యొక్క పరిణామక్రమంలో తీవ్రమైనటువంటి మార్పులు తీసుకురాబడ్డాయి.

- ఇప్పుడున్నటు వంటి ఈ యుగసంధి కాలంలో కూడా పరిణామక్రమంలో తీవ్రమైనటువంటి మార్పులు మనం తీసుకురాకపోతే రెండే జరుగుతాయి. చాలా ఖచ్చితంగా దీన్ని అర్థం చేసుకొండి. మీరు మారారా. ఇక్కడుండండి. ***మారలేదం, భూమి మీద నుంచి వెళ్ళిపోండి! యూ విల్ బీ జస్ట్ కిక్డ్ ఆఫ్.***

*క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిషు*

విసిరిపారేస్తానన్నాడు. ఎందుకు అంత కఠోరంగా చెప్పాల్సి వస్తోంది అంటే, అంత కఠోరంగా చెప్పినా మనలో మార్పులు రావటంలేదు. ***విసిరి పారేస్తానయ్యా తాన్ అంథాన్, ఆ గుడ్డి వాళ్ళను.***

మీరు పరివ్రాజకులుగా ప్రపంచంలోకి వెళుతోన్నప్పుడు మీలో ఆ గుడ్డితనం ఉండకూడదు. ఆ గుడ్డితనం ఒకవేళ ఉన్నా, దాన్ని దాటడానికి ప్రయత్నిస్తూ, మీరు మిగతా వాళ్ళని ఇది స్పష్టంగా గమనించేడట్టు చెయ్యాలి. మన గుడ్డితనం ఏమిటి?

ఏంటిట మీరు చేసే ఘనకార్యాలు? ఉద్యోగాలు, పెళ్ళిళ్ళు, పిల్లలు, చక్రీయ క్రమం. అది జరుగుతూనే ఉంటుంది, ఆగేదేం లేదక్కడ. ఇప్పుడయినా, ఎప్పుడయినా అంతే. ఋషులకి కూడా అదే జీవిత విధానం. అందులో ఏం మార్పేం లేదు. కాని మనవి ఎంత లక్ష్యరహితమైనటువంటి బ్రతుకులు చూసుకోండి.

- ***ఇనుము ఇనుములాగే ప్రవర్తిస్తుంది, పెట్రోలు పెట్రోలు లాగే ప్రవర్తిస్తుంది, సింహం సింహంలాగే ప్రవర్తిస్తుంది, వేపచెట్టు వేపచెట్టు లాగే ప్రవర్తిస్తుంది. భగవంతుడికి తెలియాలి మనిషి ఎలా ప్రవర్తిస్తాడో!*** ఎలా ప్రవర్తిస్తాడో వాడికే తెలియదు. ఏం ఫర్వాలేదు నేను చూసుకొంటాను అంటాడు. తరవాత నేను అన్నానా ఆ మాట అంటాడు. పాపం వాడికే తెలీదు. మనిషి పెద్ద గందరగోళం!

ఈ స్థితి నుంచి మనిషి దాటాలి. దాటడమే కాకుండా, ఖనిజాలను, వృక్షాలను వాటి ఖర్మానికి వాటిని వదిలేయండి, దయచేసి వాటిని చావగొట్టకండి. కాని చావగొట్టకండి అని వదిలేస్తే సరిపోదు. చేసిన తప్పులకి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి.

**చెట్లను కొట్టాం కదా, చెట్లను నాటండి.** ఇనుముని వాటిని పీల్చాం కదా, శోషించాం కదా, ఆ ఇనుముని మనం ఎలాగ వెనక్కి పంపిస్తాం? ఖనిజాలను ఎలాగ పంపిస్తాం? ***ఖనిజాలని మళ్ళా భూమిలోకి ఎలాగ పంపిస్తాం? తెలీదు మనకి. కాని యక్ష గంధర్వ నాగలోక వాసులకి ఆ విషయాలు తెలుసు. అందుకని యజ్ఞ ప్రవృత్తి, యజ్ఞ విధానం తీసుకొచ్చాం మనం.***

వృక్షాలను సమిధలుగా ఉపయోగించుకొని వాటిని మనం ఆహుతులు వేస్తూ వుంటే, దానికి తగినటువంటి ఖనిజాలను అది పీక్కుకురాగలదు.

అనంతమైనటువంటి బంగారపు రాశి హిమాలయాలలో ఉంది. ఈ లెక్చరు వినేసి, హిమాలయాలలో అంత అనంతమైన బంగారం ఉందా, అయితే మేం వెతుకుతాం అని పరిగెట్టకండి. నాకు తెలీదు ఎక్కడుందో. తెలుసుంటే నేనూ వెళ్ళిపోయే వాడ్నేమో! ఇప్పటికీ అనంతమైనటువంటి బంగారం ఉంది అని చెప్తారు. ఒంటెలు మొరలైన వాటి మీద మీరు మోసుకొని వెళ్ళినా గూడా ఆ బంగారాన్ని మీరేం చేయలేరు, అక్కడ ఉన్నాయవి. కాని ఏం చేసుకుంటామని మనం? బంగారం తెచ్చుకొని ఏం చేసుకొంటాం, అక్కడుండేవి ఇంట్లో పెట్టుకొంటాం, లేకపోతే మెడకి తగిలించుకుంటాం. మీరు దేనికి ఉపయోగిస్తారు ఆ బంగారాన్ని? పరిణామక్రమంలో బంగారాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవచ్చో మనకి తెలిస్తేకదా!

ఆ పరిణామక్రమానికి సంబంధించిన ఈ విధమైన భావనని ప్రపంచానికి అందించడానికి అవసరమైన జ్ఞానం మనకి ఎక్కడ్నుంచి వస్తుంది? ప్రద్యుమ్నుడ్ని యక్ష గంధర్వ నాగుల సహాయంతో మార్చడానికి బాణామతికి ఆ శక్తి ఎక్కడ్నుంచి వచ్చింది? మళ్ళా ఆ బ్రహ్మ విష్ణు మహేశ్వరులే. గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః అక్కడ్నుంచే వస్తుంది మళ్ళా. ప్రద్యుమ్నుడికి ఏమైనా తెలుసా, బాణామతికి ఏమైనా తెలుసా? శాపగ్రస్తురాలు ఆవిడ. ఆ విద్య అంతా మర్చిపోయింది.

***కాని ఎప్పుడయితే నేను పరిణామక్రమానికి సహాయపడతాను, పరిణామక్రమంలో ఉండకూడనటువంటి వస్తువుల్ని తీసివేయటానికి నేను నిలబడతాను అని నించొందో, సంపూర్ణ ప్రకృతి సహకరించింది.*** నారదుడు వాళ్ళు వచ్చి, నువ్వేదో అనుకొంటున్నావు, నీ దగ్గర చాలా శక్తి ఉందని గుర్తుచేస్తారు. మామూలుగా అయితే రారు. నారదుడు మన దగ్గరకి వస్తాడా? రాడు.

కానీ, మనము కూడా పరివ్రాజకులుగా మారి, ఈ సంపూర్ణ విశ్వానికి, ఈ యక్ష గంధర్వ నాగశక్తులను గురించి అర్థము చేసుకోవటానికి తగినటువంటి ప్రయత్నాలు నేను చేస్తానని ఎప్పుడైతే మీరు నించొంటారో, నించొంటే చాలు, ఆ కావలసినటువంటి జ్ఞానం మీ దగ్గరకి గ్యారంటీగా వస్తుంది. ఇది మీరు మనసులో నిరంతరం పెట్టుకోవాలి.

ఎందుకు అదే యజ్ఞాలు చేసి బోరుకొడుతుంది అంటే ఆ యజ్ఞాలు ఎందుకు చేస్తున్నామో తెలీదు. పరిణామ క్రమంలో యక్షులు యొక్క రోలు, గంధర్వులు యొక్క రోలు, నాగలోకం యొక్క రోలు మనకు తెలీదు. రామాయణ, మహాభారతాలలో చాలా సార్లు వీటి పేర్లు మనం వింటూ వుంటాం. ఎంచేతంటే. వాటితో వాళ్ళు సంబంధాలు పెట్టుకొని ఉపయోగించుకొన్నారు. ఇప్పుడు అసలు ఆ సూక్ష్మ లోకాలలో ఉన్నటువంటి ఆ దేవతాశక్తుల్ని మనం మర్చిపోయాం. దాన్ని మళ్ళా మనం గుర్తుచేసుకోవటానికి కావలసిన అనంతమైనటువంటి విజ్ఞానం భాగవతంలో, రామాయణంలో ఉంది. రామాయణ, మహాభారతాలు అందుకు అంత ఫేమస్.

నాకు తెలిసినంత వరకూ నా అంతట నేను ఎప్పుడూ రామాయణం పుస్తకం చదవలేదు. నా అంతట నేను మహాభారతం పుస్తకం తెరిచి చదవలేదు. కాని రామాయణ, మహాభారతాల కథలన్నీ మనకి తెలుసు. ఎందువల్ల? ఆశ్చర్యం కదా! శృతి. వినికిడి ద్వారానే వస్తున్నాయి. ఎప్పుడైనా పుస్తకం తీశామా మనం, రామాయణం పుస్తకం? కాని రామాయణం కథలు తెలియందెవరికి? సంఘటనలు తెలియందెవరికి? అందులో ఉన్నటువంటి ధర్మసూక్ష్మాలు తెలియందెవరికి? కాని ఆ ధర్మ సూక్ష్మాలు వృక్ష ఖనిజ జంతులోకాలు కంటే పైలోకాలలో జీవించే వాడికి ఉపయోగపడతాయి. స్టెతస్కోపు ఎవడికి ఉపయోగపడుతుంది? ఓ ఇంజనీరింగు సెట్‌స్కేర్ ఎవడికి ఉపయోగపడుతుంది? ఓ ఇంజక్షన్ సిరంజి ఎవడికి ఉపయోగపడుతుంది? ఆ జ్ఞానం ఉన్నవాడికి. లేనివాడు ఉత్తినే ఆడుకోవచ్చు. బొమ్మలాట. దానికేముంది. అంచేత, పరిణామక్రమంలో ఏడు అనే సంఖ్యను బాగా అవగాహన చేసుకోండి.

నాలుగు అయిపోయాయి. ఖనిజ, వృక్ష, జంతువుల్ని మనం ఉపయోగించుకొంటున్నాం. జంతువులలో మనం పరాకాష్టకి వెళ్ళాం. కాని ఈ పరాకాష్ట వల్ల ఏమయిపోయింది అంటే, ప్రతీవాడు అంతా నా కోసమే అనుకొంటున్నాడు. ప్రతీ వ్యక్తీ భగవంతుణ్ణి కూడా ***అసలు ఉన్నావా! ఉంటే నాకెందుకు ఉద్యోగం రాలే. లేకపోతే ఫలానావాడి బుర్ర ఎందుకు బ్రద్దలయిపోలే.*** అంటే భగవంతుడు గూడా ఎందుకు ఉన్నాడు అంటే మన కోసం ఉన్నాడు. ఆఖరికి మనకి పరిచయం ఉన్న పెద్దవాళ్ళతో మనం పనిచేయించం. కాని భగవంతుడికి ఏ పని చెప్పటానికీ మనం వెనకాడం. ఆఖరికి చెప్పులు కూడా భగవంతుడే చూసుకోవాలి. అందుకే నేను మా వాళ్ళని అడుగుతాను.

***ఏమయ్యా సైకిలూ అది బయట పెట్టారు, తాళం వేశారా?***

సుర్వుగారు చూసుకొంటారు మాష్టారు.

గురువుగారి ఖర్మ సైకిలు కాపలా కాయటమా? ఆ అవగాహనా లోపం నుండి బయటపడండి. మీ బాధ్యతలు మీరు నిర్వర్తించండి. మీరు చేయలేనటువంటి పనులు. మన వశంలో లేనటువంటి పనులు, ఓ శంబరాసుర వధలాంటికి గురువులకి అప్పచెప్పండి.



మన వశంలో లేనటువంటివి అంటే, ఇప్పుడు అద్భుతమైన రాక్షసీ శక్తులు ఉన్నాయి. వాతావరణ కాలుష్యము, బుద్ధి మాంద్యము వంటివి. బుద్ధి ఎంత పెర్వర్టెడ్ అయిపోయింటే అసలు ప్రపంచ కళ్యాణం కోసం ఎవరూ ఏ పనీ పట్టుకోరు. ఏదైనా ఒక పని బై చాన్స్ వాడు చేసినా, వాడు పేరు కోసమే చేస్తాడు. విశ్వ కళ్యాణం కోసం చేసేదటువంటి పనులే లేవు, సద్బుద్ధి ప్రవర్ధదాయక మైనటువంటి పనులే లేవు. ఏవిధమైన ఈ అవగాహన లేకుండా జీవిస్తున్నటువంటి మనము పరివ్రాజకులుగా మారితే మన ప్రయత్నాలకు ఖనిజ, వృక్ష, జంతు, మానవ జగత్తుల సహకారమే కాకుండా, మిగతా మూడు, యక్ష గంధర్వ నాగలోకాల యొక్క సహాయ సహకారాలు మనకి లభిస్తాయి. ఆ సహాయ సహకారాలు లభించటానికి మన శరీరంలో వాటికి సంబంధించినటువంటి ఏడు సెన్సిటివ్ కేంద్రాలు ఉన్నాయి. అవే మూలాధార చక్రము, స్వాధిష్టాన చక్రము, మణిపూరక చక్రము, అనాహత చక్రము, విశుద్ధి చక్రము, అజ్ఞా చక్రము, సహస్రార చక్రము. ఈ చక్రాల గురించి కూడా మనకు సరియైన అవగాహన లేదు.

- వాసన చూస్తోన్నటువంటి ముక్కు మంచి, చెడు వాసనల్ని చూడటానికి ఉపయోగించుకొంటున్నాం తప్ప, ఉచ్ఛలోకాలకి ముక్కు ద్వారా ఎలా వెళ్ళాలో తెలియదు.
- రుచి, స్వాధిష్టాన చక్రము, దివ్య రుచుల్ని ఎలా పట్టుకోవాలో తెలియదు.
- మణిపూరక చక్రము, దివ్య దర్శనము ఎలా చూడాలో తెలియదు.
- అనాహత చక్రము దివ్య స్పర్శ ఎలా పొందాలో తెలియదు.
- విశుద్ధి చక్రము, దివ్య శ్రవణము ఎలా డెవలప్ చేసుకోవాలో మనకి తెలియదు.

ఈ ఐదిందింటిని గనక ముందు మనం పట్టుకోగలుగుతే ఆ దివ్యత్వాన్ని [illegible].. మనలో ఉన్నటువంటి ఆ ఏడు అనే సంఖ్య యొక్క ఆ సింబాలిజమ్ని, ఈ ఏడు ఏడు గ్రహాలు [illegible] నలభై తొమ్మిది గ్రహాల పరిణామ క్రమం ఎలా జరుగుతుందో మనకి థియాసఫీ వాటిలో గూడా తెలుస్తాయి. ఈ మొత్తము పరిణామ క్రమాన్ని కూడా పరివ్రాజకులు పూర్తిగా తెలుసుకొని ఉండాలి.

పరిణామ క్రమంలో [illegible] ఎక్కడుందో తెలియాలి, ఖనిజ సమూహం ఎక్కడుందో తెలియాలి, వృక్ష సమూహం ఎక్కడుందో తెలియాలి, జంతు సమూహం ఎక్కడుందో తెలియాలి. మనిషి ఎక్కడున్నాడో తెలియాలి. ఆ మనిషిలో విభిన్న సమూహాలు ఎక్కడున్నారో తెలియాలి. ఆ విభిన్న సమూహాల్ని ఏమి ఎక్కడున్నారో తెలుసుకొని, ఉపయోగించు కొనేటటువంటి [illegible] సహజమైనటువంటి ప్రకృతి [illegible] పరిణామక్రమాన్ని మనమందరమూ కూడా అర్థం చేసుకొంటూ ఇతరులకి చెప్పడం కూడా పరివ్రాజకుల యొక్క బాధ్యత

స్వస్తి.

## ఈ అధ్యాయంపై మన అవగాహన

- పరివ్రాజక బాధ్యతలను స్వయంగా స్వీకరించవలసిన అవశ్యకత?
- పరిణామక్రమాన్ని అర్థంచేసుకోవడంలో ఏడు అనే సంఖ్య ప్రాముఖ్యత?
- పరిణామక్రమంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న సూక్ష్మ శక్తి కేంద్రాలు?
- ఋషుల అడవులలోనే నివశించడానికి గల [illegible]
- చంద్రలోకం నుండి భూమి మీదకి ఆశ్రితులై [illegible] చర్యలు?
- రామాయణ, మహాభారత కాలాల తర్వాత మనుష్యులు మర్చిపోయిన అతి ముఖ్య విషయం?
- జగద్గురువుకి కూడా పళ్ళు మండేలా చేస్తున్న మనలోని గొప్పగుణం?
- మనిషి యొక్క ప్రవర్తన అర్థం కాకపోవడానికి కారణం?
- పరిణామక్రమానికి సంబంధించిన జ్ఞానాన్ని పొందటానికి చేయవల్సిన పని?

## ఈనాటి అవాంఛనీయ పరిస్థితులు విశ్వ ప్రణాళికలో భాగమే

ఇంత పెద్ద సృష్టిని సృష్టించిన బ్రహ్మ మనిషిని సృష్టించుకున్నాడు పాపం. అతనే సృష్టించాడు. మనమేం సృష్టించమని అడగలేదు. అతను సృష్టించిన మనిషి ఇప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నాడు అంటే చచ్చిపోవటానికి తన విధానాలను తను వెదుకుతున్నాడు. ఆటంబాంబుల వల్లగాని, కాలుష్యం వల్లగాని, అతనంతట అతనే చంపుకునిగాని (టెర్రరిజమ్, సమాజంలో అవాంఛనీయ పోకడలు) ఖచ్చితంగా చచ్చిపోయే పరిస్థితిలో ఉన్నాడు అని అనేకమంది చెప్తున్నారు.

కాని సీక్రెట్ డాక్ట్రిన్, భవిష్య పురాణం, భారతీయ సంస్కృతి, మనలో ఉన్నటువంటి అనేకమంది మహానుభావులు ముఖ్యంగా అరవిందోలాంటి వాళ్ళు, వీళ్ళందరూ ఏం చెప్తున్నారు అంటే బ్రహ్మ సృష్టించినటువంటి మానవుడు పతనం యొక్క పరాకాష్టకి వెళ్ళిపోయాడు అనేది ఒప్పుకుంటున్నాం తప్ప నాశనం మాత్రం గ్యారంటీగా కాదు. ఎందుకు గ్యారంటీగా నాశనం కాదు అనే దాని గురించి సావిత్రిలో అరవిందో ఆయన ఎక్స్ప్లనేషన్ ఇచ్చాడు. బ్రహ్మపురాణంలో వ్యాసుడు ఆయన వివరణ యిచ్చాడు. రామకృష్ణ పరమహంస ఆయన వివరణ యిచ్చాడు. కీరో అనేడటువంటి ఒక అత్యద్భుతమైనటువంటి హస్త సాముద్రికవేత్త ఆయన వివరణ యిచ్చాడు.

సీక్రెట్ డాక్ట్రిన్ మొదటి భాగం కాస్మోజెనెసిస్ (సృష్టి ఆవిర్భావం)లో 6,7 స్టేంజాల్లో రాబోయేటటువంటి తరం ఎలా ఉంటుందో ఎంతో అందంగా వర్ణిస్తాడు. అంత అందంగా వర్ణిస్తూ రేపు అటువంటి పరిస్థితులు రావటానికి ఈనాడు ఇలాగే ఉండాలి, ఇలా ఉండకపోతే అసలు ఆ పరిస్థితులు రావు అంటాడు. ఛాలెంజ్ అన్నమాట. మీరేదో గాబరా పడిపోయి మనిషి, ఛ, ఎందుకూ పనికిరాడు వీడు, వీడివల్ల ప్రపంచం నాశనం అయిపోతోంది అంటున్నారేమో, కాదు. ప్రపంచం యొక్క ఇంత అద్భుతమైనటువంటి ప్రణాళికలో ఇది కూడా ఒక భాగమే. ఎటొచ్చి ఆ భాగంలో భాగం తీసుకొంటున్న మనం కూడా అది తెలుసుకోవటానికి ప్రయత్నం చేద్దాం.

-డా॥ యం. శ్రీరామకృష్ణ

Printed & Published by Editor P. SITA RAMUDU, Gayatri Building Constructions,
Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, BHIMAVARAM, W.G. Dist. Pin - 534 202.

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 డిశంబరు 1998 సంచిక - 11



మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.

విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | జ్యోతిర్విద్య | 4 |
| 2. | శ్వాసవిజ్ఞానము | 11 |
| 3. | యజ్ఞవిద్య | 20 |



బహుమతి!

స్వర్ణయుగము

**3 సంవత్సరాలకు**

**చందా చెల్లించండి....**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సుమారు 12 నెలల

స్వర్ణయుగము పత్రిక పాత సంచికలు

బహుమతిగా పొందండి.

*ఈ అవకాశం పాత సంచికలు ఉన్నంత వరకూ మాత్రమే.*

ప్రస్తుత చందాదారులు తమ చందాను మూడు సంవత్సరాలకు పొడిగించుకొని, పాత సంచికలు పొందవచ్చు, వారు తమ చందాకు ఇవ్వబడిన రి.నెం. తప్పక ఉదహరించ వలసినదిగా మనవి.



స్వర్ణయుగము

చందా వివరాలు:

విడి ప్రతి: రూ. 10-00

ఒక సంవత్సరం: రూ. 120-00

(నాలుగు ప్రత్యేక పుస్తకాలతో)

3 సంవత్సరాలకు: రూ. 360-00

(పన్నెండు ప్రత్యేక పుస్తకాలతో)

ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా

పి. సీతారాముడు,

గాయత్రి బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్,

శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,

నటరాజ్ థియేటర్ వద్ద,

భీమవరం - 534 202,

ప.గో. జిల్లా.

ఫోన్: 24650








నేను మారినంత మాత్రాన ప్రపంచం మారుతుందా అనేది తప్పు ప్రశ్న. నిజంగా మారి చూడు. నీకే తెలుస్తుంది. హిట్లర్, నెపోలియన్, బుద్ధుడు తాము మారారు, ప్రపంచాన్ని మార్చారు. - జిడ్డు కృష్ణమూర్తి

ఓం ...... ఓం ...... ఓం ......

గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వర:
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమ:

అఖండమండలాకారం వ్యాప్తంయేనచరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవే నమ:

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే.

ఓం భూర్భువ: స్వ: తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్.

ఓం భూర్భువ: స్వ: తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్.

ఓం భూర్భువ: స్వ: తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్.

# స్వర్ణయుగము

*పరిజనులకు నమస్కారం,*

నవంబరు సంచికలో వలెనే ఈ సంచికలో కూడా పరివ్రాజకులకు మాష్టారు యిస్తున్న మార్గదర్శనం యివ్వబడింది.

ఈ మధ్యకాలంలో పత్రికకు పరిచయం కాబడిన కొంతమంది పరిజనులు స్వర్ణయుగము పత్రికపై వెలుబుచ్చుతున్న అభిప్రాయం ఏమిటంటే, పత్రికలో వస్తున్న విషయాలు సమగ్రంగా ఉండటంలేదని. ఈ అభిప్రాయం చాలా వరకూ కరెక్టే.

కాని పత్రికలో ఆయా విషయాలను సమగ్రంగా ఇవ్వలేకపోవడానికి పత్రిక తరపున ఉన్న సమస్య ఏమిటంటే, మాష్టారు నెలకు వివిధ విషయాలపై సుమారు ఒక 50 కేసెట్ల ఉపన్యాసాలను ఇస్తూ ఉంటే, పత్రిక ద్వారా వస్తున్నవి కేవలం రెండు కేసెట్లకు సరిపడా ఉపన్యాసాలు మాత్రమే. వాస్తవానికి జ్యోతిర్విద్య, సృష్టి పరిణామక్రమంలాంటి విశాలమైన విషయాల్ని ఇంత చిన్న పుస్తకంలో వివరించడం సాధ్యం కాదు. కాబట్టి పత్రిక ద్వారా కేవలం మాష్టారు తెలియజేస్తున్న విషయాలను కొంచెంగా రుచిని మాత్రమే చూపించగలం. మొత్తం ఉపన్యాసాలను ప్రత్యేక పుస్తకాల ద్వారా, సాధనా శిబిరాల ద్వారా అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ ప్రయత్నాల వివరాలకు, ఈ దిగువ అడ్రసు వారిని సంప్రదించగలరు.

**శ్రీ వై.వి. రామసుబ్బయ్య, కన్వీనర్, దేవమాత గౌతమి సమాఖ్య, 3-18-22, 3వ లైను,**

**పాత పట్టాభిపురం, గుంటూరు. ఫోన్ నెం. 353164**

ఇంకొక విషయం ఏమిటంటే మాష్టారు యిస్తున్న ఉపన్యాసాలు చాలా వరకూ ఆయా విషయాల్ని మనం ఏవిధంగా అధ్యయనం చేయాలి, ఏ దిశలో మన ప్రయత్నాలు సాగాలి అనేవాటికి సంబంధించిన మార్గదర్శనంగా (గైడెన్స్‌గా) ఉంటాయి. ఆ గైడెన్స్‌లో గనక మనం వెళ్ళినట్లయితే మనకి ఇప్పటికే వివిధ గురువులు మరియు ఆయా రంగాలలో నిష్ణాతులైన వారు వ్రాసిన రచనల నుండి ఆ విషయాలను మనం సమగ్రంగా అర్థం చేసుకోవడానికి అవకాశం ఉందని భావిస్తూ,

సీతారాముడు.

# పరివ్రాజకులు ప్రపంచానికి అందజేయవలసిన జ్ఞానవాహిని - 2

## జ్యోతిర్విద్య

- **జ్యోతిర్విద్య వలన లభించే మూడు లాభాలు :**

  **సంచిత, ప్రారబ్ధ, ఆగామి కర్మలను తెలుసుకోవడం**

  **పంచాంగం ద్వారా ముహూర్త బలాన్ని ఉపయోగించుకోవడం**

  **విశ్వ ప్రణాళికలోని ముఖ్య సంఘటనలను తెలుసుకోవడం**
- **జ్యోతిశ్శాస్త్రములోని పన్నెండు సమూహాలు**
- **పన్నెండు రాసులకి, మానవ శరీరానికి గల సంబంధం**
- **మన జీవితంలో మార్చుకోకూడని సంఘటనలు**
- **జ్యోతిర్విద్య ద్వారా ఈ యుగసంధి కార్యక్రమాల అవగాహన**
- **గ్రహాలకు, మానవ శరీరానికి గల సంబంధం**
- **భగవద్దర్శనానికి సహాయపడే జ్యోతిర్విద్య**

పరివ్రాజకుల వద్ద ఒక విశేషమైనటువంటి శక్తి ఉండాలి. ధానిని **జ్యోతిర్విద్య** అని చెప్తాం మనం. ఆ ***జ్యోతిర్విద్య అనేది ఒక విధంగా మన సనాతన, శాశ్వత, నిత్యనూతన సంస్కృతికి కన్ను వంటిది.*** కన్ను లేకపోతే ఏ విధంగా అయితే 90% జీవితం వృథాయో, అనేక అనుభూతులకి మనం ఏ విధంగా అయితే దూరం అయిపోతామో, జ్యోతిశ్శాస్త్ర ప్రవేశము లేకపోవడం వల్ల మన చుట్టూరా ఉన్నటువంటి ఆ శాశ్వతమైనటువంటి, సనాతనమైనటువంటి, నిత్యనూతనమైనటువంటి ధర్మాలను మనం గుర్తించలేకపోతున్నాం.

జ్యోతిర్విద్య తెలుసుకోవడం వల్ల మూడు ముఖ్యమైనటు వంటి లాభాలు ఉంటాయి.

ఒకటి, మూడు రకాలైనటువంటి కర్మల గురించి మనకి చాలా స్పష్టమైనటువంటి అవగాహన వస్తుంది. ఇది మొదటి లాభం. జ్యోతిశ్శాస్త్రం మనం చదువుకోవడం ఎందుకు అంటే, మనకు ఉద్యోగం వస్తుందా రాదా, ప్రమోషను వస్తుందా రాదా, మా కూతురికి పెళ్ళి ఎప్పుడవుతుంది.... ఇవి కాదు ముఖ్యం. ఏ సంచితకర్మ నుంచి ఇప్పుడున్న ప్రారబ్ధకర్మను మనం పొందామో, ఈ ప్రారబ్ధకర్మనుంచి ఆగామీకర్మ వైపుకి ఎలా వెళ్ళగలమో, జ్యోతిశ్శాస్త్రం చాలా స్పష్టంగా చెప్తుంది. ఇది మొదటి లాభం.

రెండవ లాభం ఏమిటి, ఆ రోజు ఉన్నటువంటి,

**తిథి** - *సూర్యుడు, చంద్రుడికి మధ్య ఉన్నటువంటి కోణము,*

**వారము** - *సూర్యుడు యొక్క కిరణాలు ఏ గ్రహం మీద నుండి మన గ్రహం మీదకి పరివర్తన చెందుతున్నాయో,*

నక్షత్రాలు - *చంద్రుడు ఆ రోజు ఏ తారలో ఉన్నాడో, ఏ నక్షత్రంలో ఉన్నాడో,*

ఇవి కాకుండా ఇంకా రెండు, **యోగము, కరణము** కనక మనకు తెలుస్తే, అనేక మార్పులు మన జీవితంలో చేసుకో గలుగుతాం. దాన్నే పంచాంగం (*5 అంగాలు - తిథి, వార, నక్షత్ర, కరణ, యోగాలు*) అంటాం. ఈ పంచాంగముతో తాత్కాలికమైనటువంటి, ఆ క్షణంలో తీసుకోవలసినటువంటి అనేక నిర్ణయాలను మనం తీసుకోవచ్చు.

**ముహూర్తబలం** అని చాలా సార్లు అనేస్తూ ఉంటాం. ఆ ముహూర్తబలం యొక్క అద్భుతం ఏమిటంటే, గృహ





ప్రవేశానికి, పెళ్ళిళ్ళకి వాటికి మనం ముహూర్తాలు పెట్టు కుంటాం. చాలా మంది పెళ్ళిళ్ళు నిర్ణయించుకొన్నప్పుడు గాని, గృహప్రవేశం ముహూర్తం నిర్ణయించుకొన్నప్పుడు గాని ఆ తాహతుకు తగిన స్థితిలో ఉండరు. మన ఆర్థిక పరిస్థితులతో, మన వనరులతో ఆ సంఘటనని మనం సక్రమంగా నిర్వర్తించుకోగలమా లేదా అనేదటువంటి డౌటు ఉంటోనే ఉంటుంది. కాని ముహూర్తబలం ఉంటే ఆ పని జరిగిపోతుంది అని మనం చెప్తానే ఉంటాం.

ముహూర్తం అంటే పంచాంగ విద్య, పంచాంగాన్ని చూసుకొని తిథి, వార, నక్షత్ర, కరణ, యోగాలు - వీటిని ఉపయోగించుకోవటం. ఇది రెండవ లాభం.

ఒకటేమిటి, కర్మను అర్థం చేసుకోవటం. పాస్ట్, ఫ్యూచర్, ప్రజంట్‌లో ఎలా ఉంది కర్మ, ప్రస్తుతం ఈ కర్మని ఎలా మార్చుకోవచ్చు? రెండవది, ముహూర్తం.

ఇది అంతా కాకుండా, ***విశ్వ ప్రణాళికలో కొన్ని సంఘటనలను మార్చలేం.*** కొన్ని సంఘటనలే, అన్ని సంఘటనలూ కాదు. ఆ మార్చగలిగేవి, మార్చుకోలేని సంఘటనల్ని మన నిత్య జీవితం నుండి గూడా చాలా తేలికగా అర్థం చేసుకోవచ్చు.

అర్ధరాత్రి 12 గంటలకి రోడ్మ మీద ఎవరూ లేరు, ట్రాఫిక్ పోలీసులు లేరు, కారు నీ ఇష్టం వచ్చినట్టు నువు నడుపుకో, రూల్సు ఏం పాటించక్కర్లే. పాటించినా, పాటించక పోయినా పర్వాలేదు. పాటిస్తూవుంటే మంచిది. పాటించక పోయినా మిమ్మల్నెవరూ క్వశ్చన్ చేయరు. మిట్ట మధ్యాహ్నం ఎండాకాలంలో ఒకళ్ళో ఇద్దరో ఉంటారు, ట్రాఫిక్ పోలీసు కూడా ఎక్కడో అలసి సొలసి ఉంటాడు. నువు కాస్త రూలు అతిక్రమించి వెళ్ళినా, ఏం అనడు. కాని ఎవడి మీదకయినా ఎక్కించేశావు, వాడు పడిపోయాడు, ఇంక తప్పదు.

అలాగే మన నిత్య జీవితంలో గూడా తప్పించుకోలేనటు వంటి సంఘటనలు చాలా తక్కువ ఉంటాయి. చాలా తక్కువ ఉంటాయి. ***ప్రతిది ప్రారబ్ధం కాదు.*** ప్రతీదీ జరిగి తీరవలసిందే అనేం కాదు. కాని ***విశ్వ ప్రణాళికలో కొన్ని ప్రధాన సంఘటనలు ఉంటాయి, అవతారం యొక్క ప్రాకట్యములాంటివి. అవి తప్పవు.*** ఎంత ధైర్యంగా వాళ్ళు ముందే ఎనౌన్స్ చేసేస్తారో!

జరాసంధుడు, కంసుడు మొదలైన వాళ్ళు అద్భుతమైనటు వంటి శక్తి సంపన్నులు అయినప్పటికీ కూడా విశ్వ ప్రణాళికలో భాగంగా మీ చావు ఖాయం అని ముందే ఎనౌన్స్ చేసేశారు. ఎవరి చేతిలో, ఫలానా వాడి చేతిలో. అది తప్పదు.

అయినా ఋషుల యొక్క గ్రేట్‌నెస్ ఏమిటంటే ఒకవేళ, ఏమో ముందు చెప్పేస్తే వాళ్ళయినా మారిపోతారేమో! మారరు. కాని వారిలో మారిన వాళ్ళు ఉన్నారు. ఒక బాణాసురుడు కాని, ఒక బాణామతి కాని, ఒక విభీషణుడు కాని, ఒక సుగ్రీవుడు కాని, వాలి మారలేదు. కాని సుగ్రీవుడు ముందే మారిపోయి ఉన్నాడు కదా! అంచేత ***ముందే ఇలాంటి పరిస్థితులు రాబోతున్నాయి అని తెలుస్తే, మారదలుచుకొన్న వాళ్ళు మారటానికి అవకాశం ఉంది.*** అంచేత జ్యోతిశ్శాస్త్రాన్ని ఈ విధంగా మీరు అర్థం చేసుకోండి.

మొట్టమొదట ఏమిటి, ప్రతీవ్యక్తి తన యొక్క ఈ జీవితంలో అనుభవించ వలసినటువంటి ప్రారబ్ధ కర్మ ఏమిటో జ్యోతిశ్శాస్త్రం చాలా స్పష్టంగా చెప్తుంది. కాని అనుభవించవలసిన ప్రారబ్ధకర్మ, అనుభవించి తీరాల్సిందే అని రూలేం లేదని చెప్పాను కదా! ఖచ్చితంగా జరగాల్సినటు వంటివి చాలా తక్కువ ఉంటాయి. మిగతావన్నీ మీరు మార్చుకోవచ్చు.

***ప్రారబ్ధకర్మని ముహూర్తబలంతో మార్చుకోవచ్చు.*** దాన్నే హోరాశాస్త్రమని, దాన్నే ప్రశ్నశాస్త్రమని అంటూ ఉంటాం. ప్రశ్నశాస్త్రం అంటే ఏదైనా ఒక వస్తువు పోతే, దొరుకుతుందో దొరకదో ఆ క్షణమే లెక్కలు వేసి చెప్తారు. ముహూర్తబలాన్ని బట్టి మొత్తం జీవితాన్ని మార్చలేం కాని, గ్రహగతుల యొక్క బలాన్ని మనం గనక ముందే తెలుసుకొంటే తాత్కాలిక ఉపశమనాన్ని పొందవచ్చు. అంటే ఎండ ఉంది, ఏసీ పెట్టుకొన్నావు. వాతావరణం ఏం మారిపోదు. కాని నీకు చల్లగా ఉంటుంది. ముహూర్తబలం అంటే అది. అది కూడా చెప్తుంది, జ్యోతిశ్శాస్త్రం.

ఇదంతా కాకుండా విశ్వప్రణాళికలో జరగ బోయేదటు వంటి ఖచ్చితమైనటువంటి మార్పుల్ని మీరు మార్చలేరు. దానికి అనుగుణ్యంగా మాత్రమే మీరు జీవించగలరు. రామావతారం వస్తే, మీ జీవితం మొత్తం రామునికి అనుగుణ్యంగా మారాల్సిందే, ఋషుల జీవితంతో సహా. కృష్ణావతారం వస్తే, ఋషుల జీవితం మొత్తము కృష్ణావతారానికి అనుగుణ్యంగా మారాల్సిందే.

**ఇది, జ్యోతిశ్శాస్త్రం మనకి తెలిపే మూడు బ్రాడ్ అవుట్ లైన్సు.**

ఈ మూడింటిని జ్యోతిశ్శాస్త్రం ఎలా తెలుపుతుంది? చాలా సింపులు అది, పెద్ద కష్టమైంది ఏం కాదు. "చాలా అద్భుతమైనటువంటి ప్రకృతి నియమాన్ని మనం పట్టుకొన్నాం అని మనకు ఎలా తెలుస్తుంది" అని ఐన్‌స్టీన్‌ని అడిగారు. "మీరు ఇంత గొప్ప సైంటిస్టు కదా, మాకు చాలా రీసెర్చి చేయాలని ఉంది", ఒక యూనివర్సిటీకి ఆయన్ని పిలిచినపుడు అడిగారు స్టూడెంట్సు, "మాకూ మీ అంత అయిపోవాలని ఉంది, మేం చాలా గొప్ప విషయాన్ని పట్టుకొన్నాము" అని ఎలా తెలుస్తుంది? "If it is simple, it is greate" అన్నాడు.

మీరు కనిపెట్టినటువంటి సిద్ధాంతము సింపులుగా ఉంటే, అంటే అందరికీ అర్థమయ్యేదట్టు ఉంటే అది చాలా గొప్పది, లేకపోతే గందరగోళం.

వేదాంతం ఖచ్చితంగా సింపులుగా లేదు. అంచేత అది గొప్పది కాదు. కాని వైదిక ధర్మం చాలా సింపులు. ఋషులు మనకి అందజేసినటువంటి ధర్మం ఉంది, చాలా సింపులు. ***జ్యోతిశ్శాస్త్రము వాళ్ళు అందజేసినటువంటి వాటిలో కన్ను లాంటిది.*** అంటే visible, చూడటం చాలా సింపులు కదా! అంచేత జ్యోతిశ్శాస్త్రము ఖచ్చితంగా చాలా సింపులే.

మరి ఇదంతా ఎలా తెలుస్తుంది, అది తెలియటానికి వాళ్ళు జ్యోతిశ్శాస్త్రాన్ని పన్నెండు భాగాలు చేశారు. **మేషము, వృషభము, మిధునము, కర్కాటకము, సింహము, కన్య, తుల, వృశ్చికము, ధనుస్సు, మకరము, కుంభము, మీనము.** పన్నెండే పన్నెండు గ్రూప్పు. పన్నెండు రాశులలో మానవ జీవితాన్ని మొత్తం విభజన చేసేసారు.

## పన్నెండు రాశులలో విభజింపబడిన మానవజీవితం

**1వ రాశి:** శిరస్సుకి సంబంధించినటువంటి, మీ వ్యక్తిత్వానికి సంబంధించినటువంటి కర్మలు. Personal, extremely personal. దీనిని తను భావం అని అంటారు.

**2వ రాశి:** మాటల ద్వారా మీరు పొందేదటువంటి కర్మ, లేకపోతే కుటుంబము ద్వారా మీరు పొందేదటువంటి కర్మ. దీనిని కుంటుంబము అని అంటారు.

**3వ రాశి:** పెంపుడు జంతువులు, ఖనిజాలు, ఉంగరాలు, మీ ఇంట్లో మీరు నాటిన చెట్లు, చిన్న చిన్న యాత్రలు, ఇంటర్వ్యూలు, మీరు చూపించవలసినటువంటి చిన్న చిన్న పరాక్రమ సంఘటనలు, ఇవంతా కాకుండా అన్నదమ్ములు లేకపోతే అక్కాచెల్లెళ్ళు, వీళ్ళతో మీకు వచ్చేదటువంటి కర్మ. దీనిని సోదర భావం అని అంటారు.

**4వ రాశి:** తల్లి, విద్య. అన్ని రకాల విద్యలు. ఆస్ట్రాలజీ మీ డిగ్రీలు గురించి మాట్లాడదు. ఎంచేతంటే, ఎమ్. ఏ. ఇంగ్లీషులో డిగ్రీ వ్రాసిన వాళ్లకి లీవులెటరు వ్రాయడంరాదు. కాని ఏ డిగ్రీలు లేని వాళ్ళు అద్భుతంగా ఇంగ్లీషు వ్రాయగలరు. అంచేత వాడు ఇంగ్లీషులో వ్రాయగలడా వ్రాయలేడా చెప్పగలుగుతుంది. కాని, డిగ్రీ ఉంటుందా ఉండదా అనేది ఆస్ట్రాలజీ చెప్పదు. అదీ వచ్చిన పెద్ద ప్రమాదం.

**5వ రాశి:** మంత్రము, రోమాన్సు, గేంబ్లింగ్, జూదము ఇవంతా ఐదో సమూహం.

**6వ రాశి:** అప్పులు, రోగాలు, శత్రువులు.

**7వ రాశి:** ఫ్రెండ్సు, పార్టనర్సు, బిజినెస్ డీల్సు అంటే, అడ్వకేటు - వాడి యొక్క క్లయింటు. డాక్టరు - పేషెంటు, భర్త - భార్య, బిజినెసుమేను - ఆ క్షణంలో వచ్చినటువంటి కస్టమరు, ఇవంతా గూడా ఏడవ సమూహము.

**8వ రాశి:** రహస్యమయంగా, ఇతరులకి తెలియకుండా మనం చేసేదటువంటి పనులు. మృత్యువు.

**9వ రాశి:** తండ్రి, పూర్వపుణ్యము. ఆస్ట్రాలజీలో తొమ్మిదవ స్థానాన్ని గనక మనం చూసుకోగలుగుతే, అది మన సంచిత ప్రారబ్ధ కర్మలు గురించి చెప్తుంది. ఆ సంచిత ప్రారబ్ధ కర్మలనే తండ్రి యొక్క బీజం నుంచి మనకు ఈ శరీరాలు వస్తున్నాయి.





**10వ రాశి:** ఈ జన్మలో మీరు చేస్తున్నటువంటి కర్మ, ప్రారబ్ధకర్మ. సంచిత ప్రారబ్ధకర్మ తండ్రి నుంచి వస్తోంది, తొమ్మిదవ స్థానం నుంచి వస్తోంది. పదవ రాశి, ఇప్పుడు మీరు చేస్తోన్నటువంటి ప్రారబ్ధకర్మ, ఈ జీవితంలో ఈ శరీరం చేసేదటువంటి ప్రారబ్ధకర్మ.

**11వ రాశి:** ప్రాఫిట్సు, ఎల్డెర్లీ ఫ్యూవులు, కోరికలు తీర్చేదటువంటివి, గురువులు ఇవంతా పదకొండవ సమూహము.

**12వ రాశి:** మోక్షకారకులు, ముక్తి, ఫ్రీడమ్, ఫారిన్ ట్రావెల్స్ ఇవంతా.

పై సమూహాలలో ఋషులు మిన్సయినటువంటి కర్మ బంధం ఎక్కడుంది? పన్నెండో రాశి కాకుండా మేం పదమూడో రాశి ఒకటి కనిపెడతాం అంటే ఆ అవసరం లేదు. జీవితంలో మనం చేసేదటువంటి అన్ని గందరగోళాలు ఈ పన్నెండు సమూహాల్లో, ఈ పన్నెండు రాశుల్లో వచ్చేస్తాయి. ఆ రాశుల్ని శరీరంలో కూడా వాళ్ళు చాలా స్పష్టంగా, శిరస్సు నుంచి కాళ్ళ వరకూ సూపర్ఇంపొజ్ చేశారు.

| | |
|---|---|
| **మేషం** | **శిరస్సు.** |
| **వృషభం** | **నోరు, ముఖము.** |
| **మిధునం** | **కంఠము, చేతులు.** |
| **కర్కాటకం** | **ఊపిరితిత్తులు.** |
| **సింహం** | **హృదయం.** |
| **కన్య** | **లివరు, స్టమక్.** |
| **తుల** | **నాభి, కిడ్నీలు.** |
| **వృశ్చికం** | **మర్మావయవాలు.** |
| **ధనుస్సు** | **తొడలు.** |
| **మకరం** | **మోకాళ్ళు, పిక్కలు** |
| **కుంభం** | **మడిమలు.** |
| **మీనం** | **పాదాలు.** |

అంతా ఒకదానికొకటి సంబంధాన్ని కలిగిఉంటాయి. అంటే మీ శరీరము యొక్క ఏ అవయవమ్ముతో, ఏ విధమైనటువంటి కర్మకి మీరు బద్ధులు అవుతారో మనకు తెలుస్తుంది. ఉదాహరణకి మిధున రాశి, మిధున రాశి అంటే మూడవ సమూహం. మూడవ గ్రూపు అంటే ఫ్రండ్సు, సోదరులు వీళ్ళతో ఉన్న సంబంధం దేనితో మనకి వస్తుంది, చేతులు ద్వారా వస్తుంది. మన చేతలు ఎలా ఉంటే, అలా ఈ సంబంధ, బాంధవ్యాలు వస్తాయి. అంచేత మిధున రాశి మన చేతల్ని కంట్రోలు చేస్తుంది. ఈ విధంగా ఈ రాశి సంబంధమైన గ్రూప్పుని మీరు గుర్తుంచుకోండి.

ఇంకొక రెండు ముఖ్యమైన విషయాలు మీరు గుర్తుంచుకోవాలి. జ్యోతిర్విద్యలో సూర్యుడు, చంద్రుడు చాలా ప్రధాన పాత్ర వహిస్తారు. జ్యోతిర్విద్య అంటే ఏమిటో మళ్ళీ మళ్ళీ మీరు గుర్తు చేసుకోండి, జ్యోతిర్విద్య అంటే ఏమిటి?

ఏ విధంగా అవుతే ధర్మము అంటే నిత్యనూతనంగా ఉండాలి, శాశ్వతమైనదైవుండాలి, సనాతనమైనదై ఉండాలో, అలాగే జ్యోతిర్విద్య అంటే, ఖచ్చితంగా అది మీ యొక్క సంచిత, ప్రారబ్ధ, ఆగామీ కర్మల్ని స్పష్టంగా తెలపాలి. మీరు చూడగలగాలి, దర్శించగలగాలి. అంతే తప్ప ఇదేమో, ఇలా అవ్వచ్చేమో అని మీరు ఊహించడం కాదు. ఆస్ట్రాలజీలో ఏమోలు లేవు. వాడు చెప్పాడంటే, ఇంక అది అంతే, ఇంక మారదది. మారవచ్చు అనేది కూడా చెప్తాడక్కడ. ఆస్ట్రాలజీలో మీకు ఈ కర్మ ఉన్నది, దాన్ని ఇలా మార్చుకోవచ్చు అని కూడా చెప్పవచ్చు. అందుకనే శాంతులు.

> చాలా మంది, ***జ్యోతిశ్శాస్త్రంలో అంతా జరిగేదే ఉంటే, ఇంక ఎందుకు అది అసలు మన ఋషుల మనకు అందించడం*** అని ప్రశ్నిస్తారు. ఇంక ప్రయత్నించినా, ప్రయత్నించక పోయినా జరిగేది అలాగే జరగవలసి ఉంటే, అసలదో పెద్ద శాస్త్రంగా ఋషులు పుస్తకాలు మీద పుస్తకాలు ఎందుకు వ్రాయడం? మార్చుకోవచ్చు. నేను చెప్పాను కదా, కేవలం కొన్ని సంఘటనలు మాత్రమే మీరు మార్చుకోలేరు. ఆ మార్చుకోలేని సంఘటనలు కూడా మన జ్యోతిశ్శాస్త్రం చెప్తుంది. ఈనాడు మనం అది పట్టించుకోవటంలేదు గనక గంగలో దిగిపోతున్నాం.

పెళ్ళిళ్ళు. ***ఎవరితో పెళ్ళి జరగాలో మార్చుకోకూడదు.*** కాని ఇప్పుడు డబ్బు మీద వ్యామోహం ఎప్పుడవుతే వచ్చిందో, ఎవరితో పెళ్ళి జరిపించాలి అనేది మీరు ఆలోచించడం లేదసలు. డబ్బు ఎంత వస్తోందనేది చూసి గంగలో దిగిపోయాం. అక్కడ తప్పు అవుతోంది.

అలాగే రెండవది, **మృత్యువు యొక్క పరిస్థితులు. దీన్ని మార్చుకోవద్దు అంటుంది, జ్యోతిశ్శాస్త్రం.** మార్చుకోవచ్చు. కాని దీన్ని మీరు మార్చుకోకండి. ప్రకృతి మీకు ముందే చెప్పేస్తుంది, జ్యోతిశ్శాస్త్రము ఆరు నెలలు ముందు ప్రతీ వ్యక్తికీ నీకు టైమయి పోయింది అని చెప్తుంది. 'Close it up.' కాని మార్చుకోకండి. Don't change it. మార్చుకోవచ్చు.

ద్వాపర యుగంలో ప్రతీ వాడికీ ఇచ్ఛా మృత్యువు ఉంది. భీష్ముడికే కాదు ఇచ్ఛా మృత్యువు ఉండేది, దుశ్శాసనుడికీ ఉంది. ఖచ్చితంగా భీముడి చేతిలోనే చావాలి. ఇంకొకడు చంపగలిగినా చంపేవాడు కాదు. మీరు మహాభారత యుద్ధం చూడండి, చంపటానికి మిగతావాళ్ళకి చాలా అవకాశాలు వచ్చాయి. అలాగే కొట్టుకొని చస్తే, కర్ణుడో అర్జునుడో ఎవరో ఒకరే చావాలి. చివరి వరకూ, ఎవడు చస్తాడో అనే డౌటు ఉందనేది వేరే విషయం. మనకయితే కథ తెలుసు కనక చెప్పేస్తాం కాని, చివరి నిమిషం వరకూ అర్జునుడా, కర్ణుడా అనేది డౌటే. ఓటు కర్ణుడికే ఎక్కువుంది. అక్కడా ఇచ్ఛా మృత్యువే. వాళ్ళిద్దరే కొట్టుకోవాలి, ఎవడో ఒకడు బ్రతకాలి.

మళ్ళా ఇంకొక అయిదుగురు ఉన్నారు, **భీముడు, దుర్యోధనుడు, జరాసంధుడు, కీచకుడు, బకాసురుడు.** మహాభారత యుద్ధం అయిపోయాక వీళ్ళలో ఒకడే బ్రతకాలి, మిగతా నలుగురు చావాలి. ఆ మిగతా నలుగురు ఆ ఐదవ వాడి చేతిలోనే చావాలి. మళ్ళా మేం చంపుతాం అంటే ప్రకృతి ఒప్పుకోదు. అంత విశాలంగా, విశదంగా జీవితం ఉండేది, అప్పటికప్పుడు వాళ్ళు అలాగే జీవిస్తూవుండేవారు.

*కొన్ని సంఘటనలు మార్చుకోకండి. ఎంచేతంటే అలా మార్చుకొంటే, సంచిత ప్రారబ్ధ ఆగామి కర్మం కంప్యూటరైజేషన్‌లో ప్రకృతికి గందరగోళం అవుతుంది. ఇప్పుడున్న గందరగోళం అంతా దాని వల్లే వస్తోంది.* మొత్తం గందరగోళం అంతా దాని వల్లే వస్తోంది. అంచేత పరివ్రాజకులుగా మనం ప్రపంచానికి అంద జేయాల్సింది ఇది. అంతే తప్ప, **ఉండు మేం చార్టు చూసి చెప్పేస్తాం, నువు బ్రతుకుతావా బ్రతకవా, నీ కూతురికి పెళ్ళి అవుతుందా, అవదా? అసలు అది చెప్పకండి.** చెప్పవచ్చు, అసంభవం ఏం కాదది. చెప్పకూడదు. ఎంచేత, మనిషికి ఉన్న ఫ్రీ విల్. మనిషికి, సాధకుడికి ఆ పరిస్థితుల్ని మార్చుకొనేదటువంటి హక్కు పరిపూర్ణముగా ఉంది. అలా చేస్తే, వాటితో వచ్చే ఇబ్బందులు వాటికుంటాయి.

జ్యోతిశ్శాస్త్రం మనకు అందజేసేదటువంటి అద్భుతమైనటువంటి వెరాటో ఏమిటంటే, **నువ్వేమీ కంగారు పడక్కర్లేదు. నువ్వు ఎక్కడున్నా, ఏ పరిస్థితుల్లో ఉన్నా, నిన్ను నీవు మార్చుకోవచ్చు.** దీనిని మొట్టమొదట మీరు జ్యోతిశ్శాస్త్ర అధ్యయనంలో గుర్తుంచుకోండి. సంచితకర్మ, ప్రారబ్ధకర్మ, ఆగామికర్మల్ని గుర్తించడం ఎలా? దాన్ని గుర్తించడానికి మొదటి రాశి ఉపయోగపడుతుంది. దాన్నే అస్ట్రాలజీలో తను భావము అంటాం. దాని తరవాత ఆరవ భావం, రోగాలు భావం. తొమ్మిదవ భావం, పన్నెండో భావం వీటితో మీకు సంచిత ఆగామి కర్మలు గురించి తెలిసిపోతుంది. ప్రారబ్ధ కర్మ గురించి పదవ స్థానం నుంచి తెలుస్తుంది, కర్మస్థానం అని చెప్తాం, దానిలో తెలుస్తుంది. అస్ట్రలాజికల్ పుస్తకాలలో మీకు వీటి గురించి ఇంకా వివరంగా తెలుస్తాయి.

దాని తరవాత ఏం చెప్పాను నేను, విశ్వ ప్రణాళికలోని భాగంగా కొన్ని అద్భుతమైనటువంటి సంఘటనలు ముందే నిర్ణయింపబడి ఉంటాయి. శ్వేత వరాహ కల్పే, వరాహ కల్పము నుండి బ్రహ్మ యొక్క సృష్టి ఆది నుంచి బ్రహ్మ యొక్క కల్పం అంతమయ్యేంత వరకూ జరగబోయేదటువంటి సంఘటలన్నీ జ్యోతిశ్శాస్త్రంలో వ్రాయబడి ఉన్నాయి. భవిష్యపురాణంలో, ఫలానా ఫలానా రాశిలో, ఫలానా ఫలానా గ్రహాలు కలిసినప్పుడు, ఫలానా సంఘటన జరుగుతుంది అనేది చెప్పబడివుంది.

నాడీ గ్రంథాల నుండి, మీరు వేలు ముద్రలు ఇస్తే, వాటినిబట్టి చాలా అద్భుతంగా చెప్తారు. దాన్ని చెప్పగలిగే వాళ్ళు ఉంటే, కండిషనది. ఎనాలిసిస్ చేయగలగాలి. ఎక్సరే ఉంది, లోపల ఏం ఉందో అద్భుతంగా చెప్తుంది. కాని ఎక్సరే చూడటం రాకపోతే? దర్శించటం రావాలి. జ్యోతిశ్శాస్త్రం అది నేర్పుతుంది. చూడటం రావాలి మీకు. ప్రతీ వ్యక్తి యొక్క తల్లి పేరు, తండ్రి పేరు, వాడు ఎందుకొచ్చాడో, ఏ రోజు వచ్చాడో, ఇవంతా సైక్లిక్ ప్రాసెస్‌లో ఆ విశ్వ కళ్యాణం, పరిణామక్రమం అనేదటువంటి సంఘటనలో నియమబద్ధమై ఉన్నటువంటి ప్రణాళిక కూడా మీకు గోచరిస్తుంది.

ఆ విశ్వ ప్రణాళికలో భాగంగా ఇప్పటి నుంచి రాబోయే వంద సంవత్సరాల కాలంలో, ప్రకృతి చాలా విశాలమైన, నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలు చేసుకొంటోంది. పరివ్రాజకులుగా ఇవి చెప్పి భయపెట్టడానికి మనం బయలు దేరటం లేదు. జరిగే గందరగోళం ఎలాగూ జరుగుతుంది. దాని గురించి మనం వర్రీ కావటం లేదు.





మన వర్రీ ఏమిటంటే, సృష్టి నిర్మాణ కార్యక్రమంలో, విశ్వము యొక్క ప్రణాళికా కార్యక్రమంలో నిర్మాణాత్మక కార్యక్రమాల్ని చేపడదామనుకొంటున్న మనం ఏ కన్‌స్ట్రక్టివ్ యాక్టివిటీస్‌ని చేపట్టాలి?

నువ్వు ఎలక్ట్రీషియన్‌ని తీసుకొచ్చేసి వైరింగు ఇచ్చేస్తాను అంటే, ఇంకా పునాదే వెయ్యలేదు, ఎలక్ట్రీషియను వచ్చి ఏం చేస్తాడు? పెయింటరుని తీసుకొచ్చేసి, అద్భుతమైనటువంటి పెయింటరండి వీడు, ఇంక రెండు రోజులే ఉంటాడు, ముందు పెయింటింగు వేయించేసుకొండి, తరవాత ఇల్లు కట్టేసుకొండి అంటే ఎలా కుదురుతుంది? కుదరదు. ముందు పునాది పడాలి. ఫౌండేషన్సు తరవాత గోడలు లేవాలి. గోడలు లేచాక తలుపులు ఫిక్స్ అవ్వాలి. అప్పుడు కదా పెయింటరు, ఎలక్ట్రీషియను వాళ్లంతా.

అంచేత ఆ విశ్వ నిర్మాణ కార్యక్రమంలో ఈ క్షణం నుంచి రాబోయే మన జీవితంలో ఉన్నటువంటి ఓ 20, 30 సంవత్సరాలలో మనము ఏ విధమైనటువంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే క్రమం కూడా అస్ట్రాలజీయే చెప్తుంది. ఆ అస్ట్రాలజీని బట్టే ఇది యుగసంధి అని, నూతన యుగం రాబోతోంది అని ఈ గురువులు అందరూ చెప్తున్నారు. వాళ్ళేం సొంతంగా చెప్తున్నారా? నోస్ట్రడామస్ మొదలైన వాళ్ళంతా ఆ భవిష్యత్తుని జ్యోతిశ్శాస్త్రపరంగానే దర్శించి చెప్పారు. వీళ్ళందరూ మంచి అస్ట్రాలజర్సే. వాళ్ళు జ్యోతిశ్శాస్త్రపరంగా దర్శించగలిగినప్పుడు మీరెందుకు దర్శించలేరు? ఈ జ్యోతిశ్శాస్త్రం నుండే మీరు ఏం దర్శించాలి, ఏ విధంగా దర్శించాలి, మీ పాత్ర ఏమిటి అనేది కూడా మీరు తెలుసుకోవచ్చును. .

జ్యోతిశ్శాస్త్రాన్ని ఉపయోగించుకొంటే భవిష్యత్తు మారుతుంది. మీ యొక్క ప్రారబ్ధకర్మ మీకు తెలుసు. మీ యొక్క ప్రారబ్ధకర్మలో ఆగామికర్మను తెలుసుకొని, మీరు ఏ కార్యక్రమాల్ని చేయగలిగితే బాగుంటుంది అని నిర్ణయించుకోవడానికి జ్యోతిశ్శాస్త్రం ఉపయోగపడుతుంది.

ఇది అంతా కాకుండా జ్యోతిశ్శాస్త్రం ఇంకొక దానికి కూడా ఉపయోగపడుతుంది. ఏదో ఒక పని చేయాలని ఉంది. ముహూర్తబలం అని చెప్పాను కదా, ఆ పనికి ఈ పంచాంగాన్ని ఉపయోగించుకొని ఖచ్చితమైనటువంటి బలాన్ని మనం తెచ్చుకోవచ్చు. అంటే నిజంగా మనం జాతక చక్రంలో కాని, విశ్వ ప్రణాళికలో కాని అది లేదది. కాని ముహూర్తబలంతో తాత్కాలికంగా దాన్ని సాధించుకోవచ్చు, అవసరమైతే. అదీ కండిషను. రావణాసురుడు వాళ్ళు ఈ ముహూర్తబలాన్ని చాలా ఎక్కువగా ఉపయోగించుకొన్నారు.

దీనంతటిని ఆలోచించుకొంటూ, జ్యోతిశ్శాస్త్రం ఇంకొకటి కూడా చెప్తుంది. ***మన శరీరము సూర్యకిరణాలతో నిర్మించబడి ఉంది.*** జ్యోతిశ్శాస్త్రములో సూర్యుడు, చంద్రుడు చాలా ప్రముఖ పాత్ర వహిస్తారని చెప్పుకొన్నాం కదా! అగ్ని కూడా చాలా ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఏవిధంగా వహిస్తుందంటే, ఏదైనా ఒక వస్తువుని మనం దర్శించాలి అంటే వెలుతురు ఉండాలి. వెలుతురుని మూడు రకాలుగా పొందవచ్చును.

- ఒకటి స్వయం ప్రకాశకమైనటువంటి జ్యోతి, Self illuminious, **సూర్యుడు.**
- రెండవ జ్యోతి, Reflection. సూర్యకిరణాలే **చంద్రుడి** ద్వారా పరావర్తనం చెందుతున్నాయి.
- Friction, ఘర్షణ వల్ల వచ్చేదటువంటి **అగ్ని.**

ఇవంతా గూడా జ్యోతిషమే. జ్యోతిషమే అంటే జ్యోతి, వెలుతురు. ఈ మూడు రకాలైనటువంటి అగ్నులు మన శరీరంలో ఎలా ఉన్నాయో తెలుసుకోవాలి.

అంతే కాకుండా, సూర్యకిరణాలను పరావర్తనం చెందించే చంద్రుడు కాకుండా ఇంకా ఐదు గ్రహాలున్నాయి. బుధుడు, శుక్రుడు, కుజుడు మొదలైన ఏడు గ్రహాలు ఉన్నాయి కదా! అవే ఏడు వారాలుగా మన జీవితంలో చక్రీయ క్రమంలో తిరుగుతూ ఉంటాయి. మన శరీరంలో ఈ గ్రహాలకు ఒక విశేషమైనటువంటి స్థానం ఉంది.

| | |
|---|---|
| **సూర్యుడు** | **అనాహతం** |
| **చంద్రుడు** | **స్వాధిష్ఠానం** |
| **కుజుడు** | **సహస్రారం** |
| **బుధుడు** | **మణిపూరకం** |
| **గురువు** | **ఆజ్ఞ** |
| **శుక్రుడు** | **విశుద్ధి** |
| **శని** | **మూలాధారం** |

పై విధంగా మన శరీరంలో ఆ గ్రహాలకు సంబంధించిన విశేష స్థానాల్లో, మంగళవారం అయితే సహస్రారంలో ఏవైనా మార్పులు వచ్చాయోమో మనకు తెలియాలి. బుధవారం అయితే మణిపూరక చక్రంలో ఏవైనా మార్పులు ఉంటే తెలియాలి. విశేషమైనటువంటి మార్పులు కనిపించాలి. ఆ

మార్పులు కనిపించడానికి కావలసినటువంటి విశేషమైన యోగవిద్యా పద్ధతులు ఉన్నాయి. ఆ యోగవిద్యా పద్ధతుల ద్వారా ఆ గ్రహాల యొక్క సంబంధాన్ని మనం తెలుసుకోవాలి.

***గ్రహాలు అంటే ఏమిటి, సూర్యకిరణాలను గ్రహించేవి.*** సూర్యకిరణాలను గ్రహించి, విశాల సౌరకుటుంబంలో వాటి పనులు అవి చేస్తూవుంటాయి. ఆ గ్రహాల యొక్క పనుల్ని మన శరీరం ద్వారా మనం తెలుసుకోవచ్చును.

మన మణిపూరక చక్రం ఏం చేస్తోందో, బుధుడు సౌరకుటుంబంలో ఆ పని చేస్తూవుండి ఉండాలి.

మన స్వాధిష్ఠాన చక్రం ఏ పని చేస్తూవుందో, చంద్రుడు సౌరకుటుంబంలో ఆ పని చేస్తూవుండి ఉండాలి.

విశుద్ధి చక్రంలో శుక్రుడు ఏ పని చేస్తున్నాడో, సౌర కుటుంబంలో శుక్రుడు ఆ విధంగా ప్రవర్తిస్తూ ఉండాలి.

ఈ లింక్, గ్రహాలకి, సౌరకుంటుబాలకి, మన శరీరానికి వాటికి మధ్య ఉన్నటువంటి లింక్ ఎప్పుడయితే ఏర్పడుతుందో, ***వాసుదేవస్సర్వమితి,*** నేను గూడా ఆ అద్భుతమైనటువంటి, విశాలమైనటువంటి, విరాట్ విశ్వంలో ఒక భాగాన్నే అని ఎప్పుడైతే మీకు తెలుస్తుందో, మీలోనే ఆ విశాలత్వం ప్రతిబింబిస్తుంది. మీరు ఆ విశాల విశ్వరూపుడ్ని, విష్ణువుని చూడగలుగుతారు, దర్శించగలుగుతారు. జ్యోతిశ్శాస్త్రం మీకు ఇక్కడా సహాయపడుతుంది. దాన్నే ఏమని చెప్తారు, విశ్వరూప దర్శనం. అంచేత జ్యోతిశ్శాస్త్రాన్ని ఈ దృష్టితో చదవండి.

ఈ థియరీని మనసులో పెట్టుకొని జ్యోతిశ్శాస్త్రాన్ని చదవండి. లెక్కల్లో మీరు చాలా అద్భుతంగా లెక్కలు కట్టవచ్చు, చాలా పనులు చెయ్యొచ్చు అని చెప్తాం. కాని ఎక్కాలు బట్టీ పట్టమన్నప్పుడు కష్టమే, బోరు కొడుతుందది. జ్యోతిశ్శాస్త్రం కూడా మొదట్లో అలాగే ఉంటుంది. కాని ఇంత విశాలమైనటువంటి జ్ఞానము, జ్యోతిశ్శాస్త్రము ద్వారా తెలుసుకోవచ్చు అన్నది ఎప్పుడైతే మనకి అర్థమవుతుందో జ్యోతిశ్శాస్త్రానికి మన జీవితంలో ఇవ్వవలసినటువంటి విలువను ఇస్తామనేది గుర్తుంచుకొని, జ్యోతిశ్శాస్త్రాన్ని ఈ విధంగా అధ్యయనం చేసుకోండి.

స్వస్తి.

**జతపరచి చూద్దాం**

| | | | |
|---|---|---|---|
| 1. | తిథి | ( 2 ) | వేదాలకు కన్ను వంటిది |
| 2. | జ్యోతిశ్శాస్త్రం | (   ) | మూర్ఛజాలని సంఘటన |
| 3. | మృత్యువు | (   ) | సూర్యచంద్రుల మధ్యనుండే కోణము |
| 4. | అవతార ప్రాశాస్త్యము | (   ) | స్వాధిష్ఠాన చక్రము |
| 5. | విద్య | (   ) | హృదయం |
| 6. | సింహరాశి | (   ) | మూర్ఖకోకూడని సంఘటన |
| 7. | చంద్రుడు | (   ) | నాలుగవ రాశి |





## పరివ్రాజకులు ప్రపంచానికి అందజేయవలసిన జ్ఞానవాహిని - 3

# . శ్వాస విజ్ఞానము .

- గాయత్రీ మంత్రంలో 24 తత్వాలుగా చెప్పబడే శ్వాస విజ్ఞానం
- శ్వాస ద్వారా ఏర్పడుతున్న 24 తత్వాలతో కాలజ్ఞానం
- ఆ ఒకే ఒక చేతనత్వం నుండి పంచతత్వాల ఆవిర్భావం
- ఆకాశతత్వం నుండి జీవాత్మ, అంతఃకరణాల ఆవిర్భావం
- వాయుతత్వం నుండి ప్రాణశక్తులైన 5 వాయువుల ఆవిర్భావం
- అగ్నితత్వం నుండి 5 జ్ఞానేంద్రియాల ఆవిర్భావం
- జలతత్వం నుండి 5 తన్మాత్రల ఆవిర్భావం
- పృథ్వీతత్వం నుండి 5 కర్మేంద్రియాల ఆవిర్భావం
- 4 అం. + 5 ప్రా. + 5 జ్ఞా. + 5 త. + 5 క. = 24
- 24 తత్వాలను మార్చగలిగే శ్వాస
- 24 గంటలలో వివిధ చక్రాల వద్ద శ్వాస పరిమాణాలు
- ఉప ప్రాణాలు, దశ నాడులు

పరివ్రాజకుల యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటో మనం నిరంతరం చెప్పుకొంటూనే ఉన్నాం. **నిత్య నూతనమైన, సనాతనమైన, శాశ్వత సత్యాలను అందించాలి.** ***ఆ శాశ్వత సత్యాలలో ఒకటి అయినటు వంటిది శ్వాస.***

మొత్తము ఆధ్యాత్మిక జగత్తుకు మూలకారణం శ్వాసే. ఆ శ్వాస యొక్క అనేక పెర్ముటేషన్, కాంబినేషన్స్, అనేక రకాలయినటువంటి కాంబినేషన్స్ ఏ విధంగా ఏర్పడ్తాయో, దాన్ని ఏ విధంగా మనం గమనించుకోవాలో, అవి ప్రకృతిలో ఏ విధమైనటువంటి మార్పులు అది తీసుకొస్తుందో, ఇదంతా కూడా పరివ్రాజకుడికి తెలియడమే కాకుండా వీలైతే ఆ విధమైన కాంబినేషన్స్‌ను వాడు ప్రకృతిలో చేయగలగాలి. సత్యసాయి బాబా వాళ్ళు చేసేది అలాంటి కాంబినేషన్సే. దీనికి ఆధ్యాత్మిక జగత్తులో సాంఖ్యయోగము అని ఇంకొక పేరు కూడా ఉంది. దీన్నే మనం గాయత్రీ మంత్రంలో 24 తత్వాలుగా చెప్పుకొంటూవుంటాం.

**యోగవిద్య ఒకటే.** ఇంగ్లీషులో ఏ నుంచి జెడ్ వరకూ 26 అక్షరాలు ఉన్నాయి. కొన్ని లక్షల పుస్తకాలు ప్రింటయ్యాయి, కొన్ని ప్రింటవుతున్నాయి, కొన్ని లక్షలూ, కోట్లూ ప్రింటు కాబోతున్నాయి. అన్నీ, ప్రతీ పుస్తకమూ వేరు వేరే. కాని అందులో ఉన్న అక్షరాలు ఇరవై ఆరే. అదే విధంగా శ్వాస అనేడటువంటి పేరుతో ఉత్పత్తి అయ్యేడటువంటి 24 తత్వాలను గనక మనం జాగ్రత్తగా గమనించుకొంటే సృష్టిలో మీరు సాధించలేనిది ఏమీ ఉండదు. ప్రతీది మీరు సాధించగలరు. Every thing is possible.

కాని ఆ ప్రతీది సాధ్యం అనేడటువంటి పాయింటులో, ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా ఏదైనా చెయ్యొచ్చు. కాని అన్నీ చేయడు, లా ప్రకారమే చేస్తాడు. ఆఖరికి హంతకుడికి క్షమాబిక్ష కూడా ఇవ్వవచ్చు. కాని అతని ఇష్టమొచ్చినట్టు నాకు ఇవాళ మూడ్ కుదిరింది, ఇతవిని క్షమించేస్తాను అనటానికి వీలులేదు. అతను మళ్ళా లాయర్సుని వాళ్ళని సంప్రదించి, అతను చేసినటువంటి అఫెన్సుని పరిశీలించి,

ఎక్కడైనా నిజంగా లొసుగు ఉందా, అతన్ని క్షమించగలిగే పాయింట్ ఉందా అని చూసుకొని ఏ విధంగా అయితే చేస్తాడో, సాంఖ్యయోగము తెలుసుకొన్నటువంటి, శ్వాస మీద అధిపత్యము తెలుసుకొన్నటువంటి వ్యక్తి, సర్వ సమర్థుడు అయినప్పటికీ, అన్నీ చెయ్యడు. కాని తన సర్వ సమర్థత్వాన్ని అనేక సార్లు నిరూపిస్తూవుంటాడు, ప్రతీ గురువూ అది నిరూపించాడు.

గురువు అనే పదంతో మనం భారతదేశంలో సంబోధించే డటువంటి ప్రతీ వ్యక్తి కూడా ఈ సర్వసమర్థతను చాటిస్తూనే ఉన్నారు. వారిని నమ్మనటువంటి మతేతరులు, తినకూడని పదార్థాలను వారి ముందుకు తీసుకొస్తే, ఆ పదార్థాలు సహజంగా తినతగినటువంటి పదార్థాలుగా మారిపోవటం అన్నది చాలా కామన్‌గా జరిగే సంఘటన.

కాని ఆ చాలా కామను సంఘటన ఏం చెప్తోంది మనకు, **పదార్థాల మీద, ప్రకృతి మీద, సాంఖ్యయోగం మీద, శ్వాస మీద... ఇవన్నీ ఒకే భావనకి పర్యాయపదాలు. శ్వాస అనండి, సాంఖ్య యోగం అనండి, ప్రకృతి అనండి, గుణాలు అనండి, మీరేమైనా చెప్పండి, పంచ భూతాలనండి, ఇవన్నీ గూడా ప్రకృతి యొక్క రూపాంతరాలే.** గురువు అనేదటువంటి వ్యక్తి, ప్రకృతి మీద తన విజయాన్ని అనేక రకాలుగా చూపిస్తాడు. కాని ఆ చూపించేది, కేవలం ప్రదర్శన మాత్రమే తప్ప, నిత్యజీవితంలో చేయటానికి వాళ్ళకి కూడా హక్కు లేదు. They can't do it. విభూతి అయితే ఇవ్వగలడు, చాక్లెట్లు అయితే ఇవ్వగలడు కాని, చేయతిప్పి ఓ హోటలే నడిపేయండి అంటే చేయడు. చేయవచ్చు, It is possible, కాని చేయడు. చేయటానికి వీల్లేదు. ప్రకృతి అడ్డు తగులుతుంది అక్కడ.

పై విషయాన్ని మనసులో గుర్తుంచుకొని, కాలజ్ఞానానికి సంబంధించిన ఇంకొక్క విషయం కూడా గుర్తుంచుకోండి. ప్రతీ గురువూ భవిష్యవాణి చెప్తూవుంటాడు, జరగబోయేవి చెప్తూవుంటాడు. దానికి, శ్వాసకి కూడా చాలా దగ్గర సంబంధం ఉంది. శ్వాస ద్వారా ఆ 24 తత్వాలు ఎలా ఏర్పడుతున్నాయి, ఆ 24 తత్వాల ద్వారా కాలజ్ఞానాన్ని మనం ఎలా తెలుసుకోగలం అనేదే ఇప్పుడు మనం తెలుసుకోవటానికి చేస్తున్నటు వంటి ప్రయత్నం.

**ఏకమేవ అగ్రే ఆసీత్**, మొట్టమొదట ఒక్కడే ఆ పురుషుడు ఉన్నాడు. ఒకటే చేతనత్వం అనండి, ఒకటే ఆత్మ అనండి, ఒకడే భగవంతుడు అనండి, ఒకడు ఉన్నాడు ముందు. ఇంక ప్రకృతిలో ఏమీ లేవు. అక్కడ నుంచి అది ఐదు తత్వాలుగా మారింది. అది ఎలా మారిందో గూడా ఈ మహాకాల చక్ర గమనంలో మనకి తెలియదు. అవి ఏమిటంటే,

**ఆకాశము,**
ఆకాశము నుంచి **వాయువు,**
వాయువు నుంచి **అగ్ని,**
అగ్ని నుంచి **జలము,**
జలము నుంచి **పృథ్వి.**

ఇక్కడ మనం శ్వాస గురించి తెలుసుకొంటున్నప్పుడు పంచ మహాభూతాలు అని మనం చెప్పుకొంటూన్నప్పుడు ఈ పృథ్వి గురించి మనం చెప్పటం లేదు, ఈ జలము గురించి మనం చెప్పుకోవటం లేదు. ఈ అగ్ని గురించి మనం చెప్పటం లేదు. ఈ వాయువు గురించి మనం చెప్పటం లేదు. ఈ ఆకాశం గురించి మనం చెప్పటం లేదు. వీటికి కారణాలయినటువంటి తత్వాలు గురించి మనం చెప్తున్నాం.

మనం ఇప్పుడు ఏ స్పేస్‌లో, ఏ ఆకాశంలో కూర్చున్నామో, ఈ సేటిలైట్సు, ఈ ఆకాశగంగ, ధృవనక్షత్రాలు, తారకలు, నిహారికలు ఇవన్నీ ఏ ఆకాశంలో అయితే తిరుగుతున్నాయో ఆ ఆకాశం గురించి చెప్పటం లేదు. ఇవన్నీ మీరు భౌతికంగా గమనించ గలుగుతున్నారు. ఇది ఇన్ని కోట్ల మైళ్ళ దూరంలో ఉంది, ఇది ప్రక్కనే ఉంది, దగ్గరగా ఉంది అని మీకు తెలుస్తోంది. మీ మనస్సు ద్వారా దాన్ని పట్టుకోగలుగుతున్నారు. ఈ ఆకాశానికి కారణమైన ఆకాశం గురించి మనం మాట్లాడుతున్నాం. ఈ వాయువుకి కారణమైన వాయువు, ఈ అగ్నికి కారణమైన అగ్ని, ఈ జలతత్వానికి కారణమైన జలము, మనకి కంటికి కనిపిస్తున్నటువంటి పృథ్వికి కారణమైనటు వంటి పృథ్వి గురించి మనం మాట్లాడుతున్నాం.

## ఆకాశతత్వ పరిణామం


**పంచ మహాభూతాలలో ఆకాశము రెండుగా మారింది. ఒకటి కాస్త రెండుగా మారింది.** అదే మన అమీబాలో కూడా రెండుగా మారటం అనేడటువంటి ఆ ప్రాసెస్. ఆటోమాటిగ్గా అది రెండుగా మారుతుంది. ఎవరూ ఏం చేయటం లే దాన్ని. దానంతట అదే రెండుగా మారుతోంది. దాన్ని మనమేం క్వశ్చన్ చేయటం లేదు. ఎందుకు రెండుగా మారావు అని అడగటంలేదు దాన్ని. ఏమంటున్నాం, అది దాని స్వభావము అంటున్నాం. It is it's nature. అలాగే ఆకాశం యొక్క స్వభావం అది. అది రెండుగా మారింది.

ఒకటి ఆ ఆకాశతత్వము, The principle of Akasa. ఈ





### ఆకాశతత్వము నుండి జీవాత్మ, అంతఃకరణాల ఆవిర్భావం




| | |
|---|---|
| సగం ఆకాశతత్వము | జీవాత్మ |
| 1/8 వంతు ఆ. + వాయువు | మనస్సు |
| 1/8 వంతు ఆ. + అగ్ని | బుద్ధి |
| 1/8 వంతు ఆ. + జలము | చిత్తము |
| 1/8 వంతు ఆ. + పృథ్వి | అహంకారము |

**ఆకాశం కాదు, ఆకాశం యొక్క ప్రిన్సుపుల్.** అది రెండుగా మారినపుడు, రెండు ముక్కలు అవుతుంది కదా అది. ఒక ముక్కని జీవాత్మ అంటాం. రెండవ ముక్క నాలుగు భాగాలుగా మారి, మిగతా నాలుగు తత్వాలతో సంబంధం ఏర్పరచుకొంటుంది.

***ఇది మీరు మనసులో గుర్తుంచుకొంటే, ఆధ్యాత్మిక జగత్తులో గురువులు చేసేడటువంటి అనేక మాజిక్కులు వెనకాతల ఉన్నటువంటి సైన్సు మీకు అర్థమవుతుంది.*** దాన్ని కొంచెం గమనించుకోవటమే. వ్రాసుకోవాలి, వ్రాసుకొన్న తర్వాత మళ్ళా మీరు ఆ కాంబినేషను అండ్ పెర్మ్యుటేషన్సు జ్ఞప్తికి ఉంచుకోవాలి.

అంచేత మనలో ప్రతీవాడు గూడా ఒక జీవాత్మని కలిగి ఉన్నాడు. అంటే అర్థం ఏమిటన్నమాట, మనలో ప్రతీవాడు ఒక విశేషమైనటువంటి స్థలాన్ని ఆక్రమించి ఉన్నాడు. ఆ విశేషమైనటువంటి స్థలాన్ని ఆక్రమించి ఉన్నటువంటి జీవాత్మ రెండు భాగాలుగా మారింది. మారి ఏమయింది అది, మిగతా నాలుగుతత్వాలతో సంబంధం పెట్టుకొంది. లింక్ పెట్టుకొంది. దాన్నే **యోగము** అంటాం.

ఒక అర్థభాగము **జీవాత్మ** అయింది. రెండవ అర్థభాగం నాలుగు భాగాలుగా మారింది. ఆ నాలుగు భాగాల్లో 1/4 వంతు వాయుతత్వంతో సంబంధం పెట్టుకొంటే మనస్సు అంటాం. రెండవ 1/4 వంతు అగ్నితో సంబంధం పెట్టుకొంటే బుద్ధి అంటాం. మూడవది జలంతో సంబంధం పెట్టుకొంది, చిత్తము అంటాం. నాలుగవది పృథ్వితో సంబంధం పెట్టుకొంది, అహంకారము అంటాం. ***మనో బుద్ధి చిత్త అహంకారాలు ఈ విధంగా జీవాత్మలో ఏర్పడతాయి.*** అంచేత డైరెక్టుగా ఆకాశతత్వంతో సంబంధం ఉన్నది మన జీవాత్మ. మిగతా సగం 1/4 వంతు, 1/4 వంతు, 1/4 వంతు, 1/4 వంతులు మిగతా నాలుగుతత్వాలతో,


**వాయువుతో సంబంధం పెట్టుకొన్నప్పుడు మనస్సు.**
**అగ్నితో సంబంధం పెట్టుకొన్నప్పుడు బుద్ధి.**
**జలముతో సంబంధం పెట్టుకొన్నప్పుడు చిత్తము.**
**పృథ్వితో సంబంధం పెట్టుకొన్నప్పుడు అహంకారము**

ఏర్పడ్డాయి. అంచేత ఆకాశతత్వం నుండి ఏం ఏర్పడ్డాయి, జీవాత్మ ఏర్పడింది, జీవాత్మకి ఉపయోగపడటానికి నాలుగు అంతఃకరణాలు ఏర్పడ్డాయి.

## వాయుతత్వ పరిణామం

మిగతా నాలుగు తత్వాలలో, వాయుతత్వము రెండు భాగాలుగా మారుతుంది. ఆకాశతత్వం రెండు భాగాలుగా మారినట్టే, ప్రతీ తత్వము రెండు రెండు రెండుగా విభజింపబడుతుంది. వాయుతత్వం రెండుగా విభజింపబడి, ఒక సగము **వ్యానవాయువుగా** మారుతుంది. **శరీరమంతటా ఏ వాయువు అయితే ఆక్రమించి ఉన్నదో, దాన్ని వ్యానము** అంటాం. మిగతా సగంలో 1/4వంతు, 1/4వంతు, 1/4 వంతు, 1/4 వంతులు మిగతా నాలుగు తత్వాలతో సంబంధం

## వాయుతత్వము నుండి ప్రాణశక్తుల ఆవిర్భావం




| | |
|---|---|
| సగం వాయుతత్వము | **వ్యానము** |
| 1/8 వంతు వా. + ఆకాశము | **సమానము** |
| 1/8 వంతు ఆ. + అగ్ని | **ఉదానము** |
| 1/8 వంతు ఆ. + జలము | **ప్రాణము** |
| 1/8 వంతు ఆ. + పృథ్వి | **అపానము** |

పెట్టుకొంటుంది. వాయుతత్వంలో ఒక నగము, మన జీవాత్మ నాలుగు అంతఃకరణాలుగా మారినటువంటి ఆ పార్టులో, ఆకాశంలో వ్యానవాయువుగా సర్వత్రా వ్యాపిస్తుంది. సర్వత్రా వ్యాపించేసిన తరవాత,

ఆ వాయువులోని 1/4వంతు

- **ఆకాశంతో లింకు అవుతుంది. దాన్ని సమాన వాయువు అంటాం.**
- **అగ్నితో సంబంధం పెట్టుకొంటుంది. వాయువే అగ్నితో సంబంధం పెట్టుకొంటుంది. దాన్ని ఉదాన వాయువు అన్నాం.**
- **జలముతో సంబంధం పెట్టుకొంటుంది. దాన్ని ప్రాణ వాయువు అన్నాం.**
- **పృథ్వితో సంబంధం పెట్టుకొంటుంది. దాన్ని అపాన వాయువు అన్నాం.**

దాన్ని పిక్చరైజ్ చేసుకోండి, పిక్చరైజ్ చేసుకొని మీరు అవగాహన చేసుకొంటే, మీ శరీరంలో ఆ ఆధ్యాత్మిక శక్తులు ఎలాగ ప్రేరేపింపబడతాయో తెలుస్తాయి.

మొట్టమొదట ఒకే ఒక జీవాత్మ ఉన్నది. ఏ విధంగా? ఒకే ఒక పరమాత్మ ఉన్నట్టు. పరమాత్మ గురించి మనమేం ఊహించలేం. వదిలేద్దాం దాన్ని. మన జీవాత్మ గురించి ఆలోచిద్దాం. జీవాత్మ ఎక్కడుంది, స్పేస్‌లో ఉంది. దానికి ఒక పార్టు అపు ద స్పేసు (ఆకాశపు కొంత భాగం) కేటాయించబడింది అనుకొందాం, ఆకాశము, చోటు. ఆ చోటు రెండు భాగాలుగా కరెక్టుగా విభజింపబడింది, హాఫ్ అయింది.

ఆ సగం అయ్యేటటువంటి ప్రక్రియ మనకి కణ కణాల్లో కనిపిస్తుంది. దాన్ని మైట్రోసిస్ ఏదో అంటారు, ఆ అమీబా నుంచి అది రెండు కణాలుగా మారి, ఆ రెండూ ఈక్వల్ ఐడంటికల్‌గా, రెండు సగభాగాలుగా మారతాయవి. అవి మళ్ళా వేరయి, ఐడెంటికల్‌గానే తయారవుతాయవి.

అలాగే మనకి ఎలాట్ చేయబడినటువంటి జీవాత్మ అనేడటువంటి స్పేసు రెండు భాగ్గాలుగా మారింది. అంత కంటే ముందు ఏమయింది, పంచ మహా భూతాలు ఏర్పడి ఉన్నాయి, ఆల్ రెడీ. అది ఎలా ఏర్పడిందో మనకి తెలీదు. ఉందది. ఏవేం ఉన్నాయి అక్కడ, ఆకాశం ఉంది, వాయువు ఉంది, జలం ఉంది, అగ్ని ఉంది, వృథ్వి ఉంది. అందులోంచి ఈ రెండు సగభాగాలుగా మారినటువంటి ఆకాశము సగము జీవాత్మగానే ఉండిపోయింది. మిగతా సగము నాలుగు భాగాలయింది. అంటే మనం టోటాలిటీ మీద చూసుకొంటే 1/8,1/8,1/8,1/8 గా మారింది. అంతే కదా, సగమే కదా ఒక్కొక్కటి 1/4 వంతు చొప్పున నాలుగు భాగాలుగా మారింది. ఆ తేడా మాత్రం గుర్తుంచుకొండి. అష్టవసువులు అని ఎందుకు వచ్చాయో అర్థమవుతుంది.

అంచేత ఈ ఆకాశతత్వంలో 1/8 వంతు ఏమయింది, అంటే 1/4లో సగం, ఎప్పుడవుతే అది వాయువుతో సంబంధం పెట్టుకొందో దాన్ని మనస్సు అన్నాం. దేని యొక్క మనస్సు, జీవాత్మ యొక్క మనస్సు. అలాగే ఎప్పుడవుతే ఆ 1/8 పార్టు గ్నితత్వ మహాభూతంతో సంబంధం పెట్టుకొందో, దాన్ని ద్ధి అన్నాం మనం. ఆ 1/8 ఆకాశతత్వం, అంటే సగంలో /4 వంతు జలతత్వంతో ఎప్పుడైతే సంబంధం పెట్టుకొందో న్ని చిత్తము అన్నాం. ఎప్పుడైతే అది వృథ్వీతత్వంతో ంబంధం పెట్టుకొందో దాన్ని అహంకారము అన్నాం. అంటే ప్పుడు ఏమయింది, జీవాత్మ నుండి, జీవాత్మ + అంతః రణాలు ఏర్పడ్డాయి. ఈ అంతఃకరణాలు ఎక్కడ ఏర్పడ్డాయి, కాశంలో, ఆకాశతత్వంలో ఏర్పడ్డాయి. ఏ ఆకాశతత్వంలో, జీవాత్మకి ఎలాట్ అయినటువంటి స్పేసు, స్థలంలో ర్పడ్డాయి. ఈ స్థలమే, మళ్ళా ఎక్కడికో వెతుక్కోవక్కరలేదు.

మన ఈ శరీరం ఒక స్థలంలో ఉంది, we are moving . ఈ స్థలం, మనం ఎక్కడున్నా అంత స్థలం ఆక్రమిస్తూనే ంటాం. ఇందులో నాలుగు భాగాలు, నాలుగు అంతః రణాలుగా ఏర్పడిన తరవాత, మరి వాయుతత్వం కూడా ంది కదా, ఇందులోనే పంచ మహాభూతాలు, బాహ్య గత్తులో ఎలాగవుతే వంచ మహాభూతాలు ఏర్పడి న్నాయో, ఇక్కడ కూడా పంచ మహాభూతాలు ఏర్పడి ంటాయి, యాజ్ ఎబౌ సో బిలో ప్రిన్సుపుల్ మర్చిపోకండి,

ఈ వాయుతత్వం మళ్ళా రెండు భాగాలుగా మారింది. శరీరంలో ఈ జీవాత్మ ఉపయోగించుకో దలుచుకున్నటు ంటి, వాయువు యొక్క ప్రమాణంలో ఆ సగభాగము ంపూర్ణ జీవాత్మ ఆక్రమించినటువంటి స్పేస్‌లో ఆక్రమించు ంది, దాన్ని వ్యానము అన్నాం.

మళ్ళా 1/8 మిగిలిపోయింది కదా వాయువు, అది ఆకాశంతో సంబంధిస్తే దాన్ని సమానము అన్నాం. బొడ్డు దగ్గరకి చేరిందది. మన మానవ శరీరంలో సమాన వాయువు ఎక్కడుంటుంది అంటే బొడ్డు దగ్గర ఉంటుంది.

అగ్ని తత్వంతో సంబంధం ఏర్పరచుకొంది, 1/8 భాగం, దాన్ని ఉదానము అన్నాం. కంఠం దగ్గర ఉంటుంది.

మళ్ళా 1/8 జలంతో సంబంధం పెట్టుకొంది, ప్రాణము, హార్ట్ దగ్గర ఉంటుంది.

మిగిలిన 1/8 పృథ్వితత్వంతో సంబంధం పెట్టుకొంది, అపాన వాయువు, గుదా ద్వారము, మూలాధారం దగ్గర ఉంటుంది.

ఇప్పుడేం ఏర్పడ్డాయి మీ దగ్గర, అంతఃకరణాలతో పాటు, మిగతా రాబోయే జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలను ఉపయోగించుకోవటానికి కావలసినటువంటి ఇంధనం ఏర్పడింది, పెట్రోలు ఏర్పడింది, ప్రాణ శక్తులు ఏర్పడ్డాయి, వీటిని పంచ ప్రాణాలు అన్నాం. వ్యానము, హాఫ్. మిగతా, 1/8 1/8 1/8 1/8, నాలుగు 1/8లు సగం అవుతాయి కదా, ఈ నాలుగు 1/8లు మారే స్థానాలు -

| | |
|---|---|
| **వ్యానము** | శరీరము మొత్తము |
| **సమానము** | బొడ్డు |
| **ఉదానము** | కంఠము |
| **ప్రాణము** | హృదయము |
| **అపానము** | గుదాద్వారము |

## ప్రాణశక్తులు చేసే పనులు

**వ్యానము:** శరీరము లేకపోతే జీవాత్మ సంగ్రహించుకొన్న ప్రతీదాన్ని శరీరమంతటా వ్యాపింప చేస్తుంది. ఈక్వల్‌గా డిస్ట్రిబ్యూషను చేస్తుంది. ఇది సెంట్రిఫ్యుగలు, కేంద్రము నుంచి దూరంగా వెళుతుంది.


**సమానము:** ఇది సెంట్రిపెటలు, సెంటరు వరకూ, బొడ్డు వరకూ తీసుకొస్తుంది. సెంట్రి పెటల్ అండ్ సెంట్రిఫ్యుగలు, రెండు రకాలైనటువంటి పవర్సు పనిచేస్తూ ఉంటాయి. ఒకటి కేంద్రాభిముఖము, ఇంకొకటి కేంద్రం నుంచి దూరంగా వెళ్ళేది. వ్యాన వాయువు దూరంగా వెళుతుంది, పెరిఫెరల్. సమాన వాయువు బొడ్డు దగ్గరకు వస్తోంది, లోపలికి వస్తోంది. సమాన వాయువు ఆకాశతత్వానికి సంబంధించినది.

**ఉదానము:** అగ్నితత్వము, వాక్కు. ఉదానము కంఠం దగ్గర ఉంటుంది.

**ప్రాణము:** జలతత్వము, హృదయం దగ్గర ఉంటుంది. రక్తం ఆ జలతత్వాన్నే ఉపయోగించుకొంటుంది. జలతత్వాన్నే అది అక్కడ పంపు చేస్తూవుంటుంది.

**అపానము:** గుదాద్వారం, విసర్జన. అంటే జీవాత్మ యొక్క పరిధిలోకి లేకుండా తోసేస్తుంది. అపానవాయువు అనే శక్తి యొక్క మెయిన్ పని ఏమిటంటే, మన శరీరం లోపల ఉండకూడని దాన్ని ఉండనివ్వదు.

## అగ్నితత్వము నుండి జ్ఞానేంద్రియాల ఆవిర్భావం




| | |
|---|---|
| సగం అగ్నితత్వము | కన్ను |
| 1/8 వంతు అగ్ని + ఆకాశము | చెవి |
| 1/8 వంతు అగ్ని + వాయువు | చర్మము |
| 1/8 వంతు అగ్ని + జలము | నాలుక |
| 1/8 వంతు అగ్ని + పృథ్వి | ముక్కు |

### అగ్నితత్వ పరిమాణము


అగ్నితత్వం జ్ఞానేంద్రియాలుగా మారుతుంది. సగం అగ్ని కన్నుగా మారుతుంది. మిగతా 1/8 1/8 1/8 1/8 ఉన్నాయి కదా, ఆ 1/8 వంతు అగ్నితత్వం,

| | |
|---|---|
| ఆకాశతత్వంతో కలిసి, | చెవిగా మారుతుంది. |
| వాయువుతో కలసి, | చర్మముగా మారుతుంది. |
| జలముతో కలసి, | నాలుకగా మారుతుంది. |
| పృథ్వితో కలసి, | ముక్కుగా మారుతుంది. |

వీటిని జ్ఞానేంద్రియాలు అంటాం. ఈ జ్ఞానేంద్రియాలు పంచతత్వాలను కొలవగలిగే సామర్థ్యాన్ని కలిగివుంటాయి.

| | |
|---|---|
| కన్ను అగ్నిని, | రూపాన్ని కొలవగలదు. |
| చెవి ఆకాశతత్వాన్ని, | శబ్దాన్ని కొలవగలదు. |
| చర్మము వాయువు, | స్పర్శను కొలవగలదు. |
| నాలుక జలతత్వాన్ని, | రుచిని కొలవగలదు. |
| ముక్కు పృథ్వీతత్వాన్ని, | గంధాన్ని కొలవగలదు. |

## జలతత్వము నుండి తన్మాత్రల ఆవిర్భావం




| | |
|---|---|
| సగం జలతత్వము | రసము |
| 1/8 వంతు జల. + ఆకాశము | శబ్దము |
| 1/8 వంతు జల. + వాయువు | స్పర్శ |
| 1/8 వంతు జల. + అగ్ని | రూపము |
| 1/8 వంతు జల. + పృథ్వి | గంధము |






### లతత్వ పరిణామము

జలతత్వము తన్మాత్రలుగా మారుతుంది. జలము అనేడటువంటి సబ్‌స్టెన్సు రెండు భాగాలుగా విడిపోతుంది.

| | |
|---|---|
| సగభాగము జలము ...... | రస తన్మాత్రగా మారుతుంది. |
| అదే జలము ఆకాశతత్వంతో కలసి .. | శబ్ద తన్మాత్రగా మారుతుంది. |
| అదే జలము అగ్నితత్వంతో కలసి ... | రూప తన్మాత్రగా మారుతుంది. |
| అదే జలము పృథ్వీతత్వంతో కలసి .. | గంధముగా మారుతుంది. |
| అదే జలము వాయుతత్వంతో కలసి . | స్పర్శగా మారుతుంది. |

ఇవంతా ఏమిటి, తన్మాత్రలు. ఈ తన్మాత్రలు పంచతత్వాల యొక్క కొలతల పరిమాణమును తెలుపుతాయి.

## పృథ్వీతత్వము నుండి కర్మేంద్రియాల ఆవిర్భావము




| | |
|---|---|
| సగం పృథ్వీతత్వము | గుదము |
| 1/8 వంతు పృథ్వి + ఆకాశము | వాక్కు |
| 1/8 వంతు పృథ్వి + వాయువు | చేతులు |
| 1/8 వంతు పృథ్వి + అగ్ని | కాళ్ళు |
| 1/8 వంతు పృథ్వి + జలము | జననేంద్రియము |

### పృథ్వీతత్వ పరిణామము

పృథ్వీతత్వం కర్మేంద్రియాలుగా మారుతుంది. సగం పృథ్వీతత్వం గుదాద్వారంగా మారుతుంది, మిగతా సగభాగం, మిగతా నాలుగు తత్వాలతో కలసి కర్మేంద్రియాలుగా మారుతుంది. 1/8వ భాగం పృథ్వి,

| | |
|---|---|
| ఆకాశంతో కలిసి ...... | వాక్కుగా మారుతుంది. |
| వాయువుతో కలిసి ...... | చేతులుగా మారుతుంది. |
| అగ్నితో కలిసి ...... | కాళ్ళుగా మారుతుంది. |
| జలంతో కలిసి ...... | జననేంద్రియంగా మారుతుంది. |

**వాక్పాణి పాద పాయు ఉపస్థలు** - కర్మేంద్రియాలు ఈ విధంగా ఏర్పడతాయి.

## సాంఖ్యయోగము

| తత్వము | అంతఃకరణాలు | ప్రాణవాయువులు | జ్ఞానేంద్రియాలు | తన్మాత్రలు | కర్మేంద్రియాలు |
|---|---|---|---|---|---|
| ఆకాశము | | సమానము | చెవి | శబ్దము | వాక్కు |
| వాయువు | మనను | వ్యానము | చర్మము | స్పర్శ | చేతులు |
| అగ్ని | బుద్ధి | ఉదానము | కన్ను | రూపము | కాళ్ళు |
| జలము | చిత్తము | ప్రాణము | నాలుక | రసము | జననేంద్రియము |
| పృథ్వి | అహంకారము | అపానము | ముక్కు | గంధము | గుదము |

మొత్తం ఎన్నయ్యాయి. **4 *అంతఃకరణాలు + 5 ప్రాణవాయువులు + 5 జ్ఞానేంద్రియాలు + 5 తన్మాత్రలు + 5 కర్మేంద్రియాలు* = *ఇరవైనాలుగు*.** ఈ 24 పెర్మ్యుటేషన్స్ అండ్ కాంబినేషన్సుని గనక మీరు జాగ్రత్తగా మథించుకోగలుగుతే మొత్తము ప్రకృతి మీద మీకు కమాండు ఏర్పడుతుంది. ప్రకృతి మీద కమాండు ఏర్పడినపుడు దీన్నే సాంఖ్యవిద్య అన్నాం. దీన్నే సాంఖ్యయోగము అని భగవద్గీతలో కూడా చెప్పాడు. కాని మళ్ళా కండిషను గుర్తుంచుకోండి, స్థితప్రజ్ఞత్వం వస్తే తప్ప ఇవేమీ పనిచెయ్యవు. మీకు ఇష్టానుకూలంగా వీటిని పనిచెయ్యమంటే ఇవి పనిచెయ్యవు. సైన్సు దాని ఇష్ట ప్రకారమే జరుగుతుంది. మీరు ఏం చేయగలగాలి అంటే, సైన్సు ఇష్ట ప్రకారం మిమ్మల్ని మార్చుకోవాలి.

---

ఈ 24 తత్వాలు అర్థం అయ్యాయి కదా, ఈ 24 తత్వాలను మార్చగలిగేడటువంటి శక్తి శ్వాసకి ఉంది. శ్వాస ఈ 24ని మార్చేయగలదు. **ఈ శ్వాస ఎక్కడ్నుంచి వచ్చింది మనకి, వాయుతత్వం యొక్క సగభాగం, వ్యానము.** ఈ వ్యానాన్ని గనక మనం ఉపయోగించుకొంటే, ఎంచేత అది సర్వత్రా వ్యాపించి ఉంది కదా! ***సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి వ్యానవాయువుని మనం సర్వత్రా పంపించగలం.*** సమాన వాయువుని మీరు ఎక్కడి వరకూ పంపించగలరు, బొడ్డు వరకే పంపించగలరు. ప్రాణవాయువుని ఎక్కడి వరకూ పంపించగలరు, హృదయం వరకే పంపించగలరు.

మళ్ళా వ్యానవాయువంటే ఎక్కడో వేరే ఉంటుందనుకోకండి. మీరు పీల్చుకొనే దాంట్లో ఆటోమాటిక్‌గా సగం వ్యానవాయువుగా మారిపోతుంది. మిగతా 1/4, 1/4, 1/4, 1/4 భాగాలు మిగతా వాయువులుగా మారుతూ ఉంటాయి. అంచేతనే ఆ శ్వాసను మీరు పీల్చుకొంటున్నప్పుడు, మీ శరీరంలో ఈ మార్పు ఎలా వస్తోందో అని గమనించుకోమని నేను చెప్పేది.

ఈ శ్వాస కూడా ఆధ్యాత్మిక పథములో ఉన్నటువంటి నిత్యనూతన సనాతన శాశ్వతనమైన సత్యమే. ఎందుకంటే, ఈ గాలిని ఎవరు పీల్చినా అది 5 భాగాలుగానే మారుతుంది. గాలి పీలుస్తున్నపుడు మనం పీల్చినటువంటి గాలిలో సరిగ్గా సగం వ్యానవాయువుగా మారుతుంది. మిగతా 1/4 సమాన వాయువుగా మారుతుంది, దేనితో కలిసి, ఆకాశంతో కలిసి. అగ్నితో కలిసి ఉదాన వాయువుగా మారుతుంది. జలముతో కలిసి ప్రాణవాయువుగా మారుతుంది, పృథ్వీతత్వముతో కలిసి అపాన వాయువుగా మారటం అన్నది గమనించాలి. ఎంచేతంటే అది జరుగుతోందది. అది జరక్కపోతే,

**అపానవాయువు పనిచెయ్యకపోతే మలవిసర్జన లేదు.**
**బొడ్డు దగ్గర ? పనిచెయ్యకపోతే డైజెషను లేదు.**
**హృదయం వద్ద ? పనిచెయ్యకపోతే రక్తసంచారం లేదు.**
**కంఠం దగ్గర ? పనిచెయ్యక పోతే వాక్కు లేదు.**

ఇవి జరుగుతున్నాయి మనకి. జరుగుతున్నాయంటే అవి ఉన్నాయనే అర్థం. దీన్ని మీరు శ్వాస ద్వారా గమనించుకొంటూ, Deep slow rhethemic breathing, లోతుగా, నెమ్మదిగా లయబద్ధంగా శ్వాసక్రియ చేసుకోవాలి. మొదటి కండిషను అది. కేంపులోనే కాదు, ఇంటి దగ్గర ఉన్నప్పుడు కూడా దీన్ని మీరు గుర్తుంచుకోవాలి.

Deep slow rhethemic breathing చేస్తున్నప్పుడు మీరు ఇది ఫీలవ్వాలి. ఫీలవ్వాల్సిన పని లేదు, అది జరుగుతోందది. మీరు ఫీలవ్వక్కర్లే. It is happening. గమనించుకోవాలి దాన్ని.





మనం తీసుకొనే శ్వాస - వ్యానవాయువు, సమానవాయువు, ఉదానవాయువు, ప్రాణవాయువు, అపానవాయువులుగా ఎలా మారుతోందో గమనించుకోవాలి. ఇది బ్రీతింగు యొక్క ఉద్దేశ్యం. ఈ ఉద్దేశ్యం లేకుండా మీరు డీప్ స్లో రిథమిక్ బ్రీతింగు చేస్తే, ఆరోగ్యం బాగుపడుతుంది అందులో అనుమానం లేదు కాని, సాంఖ్యయోగం మీకు అర్థమవదు.

ఇది చేసిన తరవాత మీరు ఇంకొక పని చెయ్యాల్సి వస్తుంది. మనం తీసుకొనే శ్వాస ఉదయం 6 గంటలకు మూలాధారం వద్ద ప్రారంభమై, 24 గంటలలో ఏడు చక్రాల వద్ద వివిధ పరిమాణాల్లో శ్వాసలు జరుగుతాయి. ఉదయం 6 గంటల నుండి,

| | | | | |
|---|---|---|---|---|
| 6-00 | - | 6-40 | మూలాధారం | 600 |
| 6-40 | - | 1-20 | స్వాధిష్ఠానం | 6000 |
| 1-20 | - | 8-00 | మణిపూరకం | 6000 |
| 8-00 | - | 2-40 | అనాహతం | 6000 |
| 2-40 | - | 3-46 | విశుద్ధి | 1000 |
| 3-46 | - | 6-00 | అజ్ఞా | 1000 |
| | | | సహస్రారం | 1000 |

ఇవి ఫిక్సుడు టైమింగ్సు. ఇవి మారవు. సూర్యోదయం, సూర్యాస్తమయం ఎలా కరెక్టు టైముకి అవుతాయో, అలాగే పొద్దున కరెక్టుగా గం. 3-46 నిముషాలకి గనక చూస్తే మీ శ్వాస అజ్ఞాచక్రంలోకి ప్రవేశిస్తుంది.

***ఉదయం 3-46 నుంచి 6 గంటల వరకూ గూడా మన అజ్ఞా, సహస్రారం దగ్గర శ్వాస ఉంటుంది కనక దీన్ని బ్రాహ్మ ముహూర్తం అన్నాం.*** అజ్ఞాచక్రము, సహస్రారచక్రాల్ని ఉపయోగించుకొని చేయవలసినటువంటి ధ్యానము, ధారణ, సాధన ఇవంతా గూడా ఆ టైములో చెయ్యాలి. మూలాధారం టైములో చేస్తాం అన్నాం అనుకోండి, అంత ఫలితాలు రావు. అంచేత ఈ టైమింగ్సు మీరు సెట్ చేసుకోవాల్సిందే. దీని ప్రకారము మన శరీరములో ఉన్నటువంటి విభిన్న దేవీ దేవతలు ఏ విధంగా పనిచేస్తాయి అన్నది కూడా మీరు ఈ టైమ్ టేబులు ప్రకారం చూసుకొంటూ,

ఇంకొక విషయాన్ని గుర్తుచేసుకోవాలి మీరు. ఈ అయిదు ప్రాణ వాయువులతో పాటు, అయిదు ఉపప్రాణాలు ఉన్నాయి. వాటి పేర్లు, ***నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనుంజయ*** వాయువులు.

నాగ కూర్మ కృకర దేవదత్త అనేవి ప్రాణము వదిలేస్తూ ఉన్నప్పుడు పంచ ప్రాణాలతో పాటు అవి కూడా బయటకు వెళ్ళిపోతాయి. ధనుంజయ వాయువు మాత్రం ప్రేతంలో ఉండిపోతుంది. ఎందుకుండి పోతుంది, ఏవిధంగా ఉండి పోతుంది అనేది గూడా మనము చాలా డీప్‌గా పరిశీలించాలి. **ఆ ధనుంజయ వాయువు యొక్క ప్రకోపాన్ని మార్చుకోవటానికి అనేక శ్రాద్ధ కర్మలు డెవలప్ చేయబడ్డాయి.**

ఇవి అంతా కాకుండా పది నాడులున్నాయి.

చెవుల దగ్గరికి వెళ్ళే నాడులు - **పూషా, అలంబుష.**

కన్నుల దగ్గరికి వెళ్ళే నాడులు - **గాంధారి, హస్తజిహ్వా.**

అపానవాయువు దగ్గరికి వెళ్ళేవి - **సరీవాలి, కూహు.**

అనాహతం దగ్గరకి వెళ్ళే నాడి,

ఈ నాలుగు రకాలైన, మొత్తం మీద ఉన్నటువంటి ఏడు నాడులే కాకుండా, **ఇడా, పింగళా, సుషుమ్న** అనేడటువంటి మూడు నాడులతో కలిపి మొత్తం పది నాడులు ఉన్నాయి. **రెండు కళ్ళు, రెండు చెవులు, రెండు ముక్కు, ఒక నోరు, ఇడా పింగళా సుషుమ్న - ఇవి పది.**

**ఇదీ మన ఆధ్యాత్మిక జగత్తుకి, శ్వాసకి ఉన్నటువంటి సంబంధం. దీన్ని ఎంత డీప్‌గా మనం అర్థం చేసుకోగలుగుతే ప్రకృతి మీద మనకి అంతగా కమాండు ఏర్పడుతుంది.**

**స్వస్తి.**



# పరివ్రాజకులు ప్రపంచానికి అందజేయవలసిన జ్ఞానవాహిని - 4

## యజ్ఞవిద్య

- యజ్ఞము యొక్క మూడు విభాగాలు

  దేవపూజనం - శ్రేష్ఠమైన ఆలోచనలు

  సంగతీకరణం - ఆర్గనైజేషన్

  దానము - డిస్ట్రిబ్యూషన్

- శ్రేష్ఠమైన ఆలోచనలకు ఆధారమైన ప్రేమతత్వము
- సూర్యకిరణాల ద్వారా వచ్చే విలక్షణమైన ఏడు గుణాలు

  ఇఛ్ఛాశక్తి - సంకల్పము,లక్ష్యాన్ని స్పష్టంగా దర్శించడం

  జ్ఞానశక్తి - లక్ష్యంపై ఉన్న ప్రేమతో జ్ఞాన సముపార్జన

  క్రియాశక్తి - జ్ఞానంతో లక్ష్యాన్ని అభివ్యక్తపరచే క్రియాశక్తి

  సంతులన - ఇచ్ఛా, జ్ఞాన, క్రియాశక్తుల బేలన్స్

  విజ్ఞానం - టెక్నాలజి

  భక్తి - లక్ష్యము కొరకు సర్వస్వాన్ని ఇవ్వడం

  ఆర్గనైజేషన్ - వ్యవస్థాపకశక్తి

- యజ్ఞము ద్వారా ఒకేసారి లభించే ఏడు సూర్యకిరణాలు
- యజ్ఞీయ కార్యాలలో ఆర్గనైజేషను యొక్క ఆవశ్యకత
- యజ్ఞవిధానంలో మానవేతర శక్తుల్ని ఉపయోగించుకోవడం
- యజ్ఞఫలితాన్ని దానం చేసే బాధ్యతని అగ్నికి అప్ప జెప్పడం
- అగ్నికి సంబంధించిన 5 మానసిక లక్షణాలు

ఈ అధ్యాయంలో పరివ్రాజక వృత్తిలో యజ్ఞము గురించి తెలుసుకొందాం. ***పరివ్రాజకుడు అంటే నిత్యనూతన, శాశ్వత, సనాతన ధర్మాలను మానవాళికి అందజేసే బాధ్యతను స్వయముగా స్వీకరించినటు వంటి వ్యక్తి.*** అతనికి ఎవరూ ఆ బాధ్యతని ఇవ్వలేదు. అతనంతట అతనే ఆ బాధ్యతని స్వీకరించాడు. అటువంటి వ్యక్తి యజ్ఞాన్ని ఎలా ఉపయోగించుకోవాలి అనేది తెలుసుకొందాం.

ఒక రచయితకి పెన్ను ఎంత ముఖ్యమో, ఆధ్యాత్మిక సాధనలో యజ్ఞం అంత ముఖ్యమైనది. అది ఎంత ఇంపార్టెంట్ అంటే ఏ ధార్మికమైనటువంటి పనిని మనం చేయదలుచుకొన్నా, ఏ విశాలమైనటువంటి పనిని మనం చేయదలుచుకొన్నా, ఒక జ్యోతిని, ఒక ఊదుకడ్డీని వెలిగించడం మనకి అలవాటు. ఇది కూడా యజ్ఞమే. ఇక్కడ హవనసామాగ్రి బదులు ఊదుకడ్డీ ఉంది, యజ్ఞాగ్ని బదులు దీపం ఉంది. ఎంత కరెంటు లైట్లు ఉన్నా ఆ దీపం





లిగించకుండా మనం చెయ్యం. దీన్ని మనసులో ఉంచు ని అసలు యజ్ఞాగ్ని అంటే ఏమిటో, మన జీవితమే యజ్ఞ యంగా ఎలా మారాలో అనే దాన్ని అర్థం చేసుకోవడానికి యత్నం చేద్దాం.

యజ్ఞము అనే పదానికి మూడు అర్థాలు ఉన్నాయి. ***వపూజనం, సంగతీకరణం, దానము.*** ఈ మూడు అర్థాలు ంబైన్డ్‌గా ఉంటాయి. ఏటిని మనం అర్థం చేసుకోవటానికి యత్నం చేస్తున్నాం గాని, ఆ మూడూ వేరు వేరు కావు, త్రీ ఇన్ ఒన్. మూడూ కలిస్తేనే యజ్ఞం అవుతుంది.

## దేవపూజనం

యజ్ఞము చేసేవాడి యొక్క మొదటి లక్షణం ఏం అవ్వాలి అంటే శ్రేష్ఠత్వము. శ్రేష్ఠత్వము అంటే ప్రక్కవాడి కంటే నేను గొప్ప వాడ్ని అనే భావన కాదు, మంచి గుణాలు, మంచి లక్షణాలను ఆపాదించుకొనుట.

ఈ మంచి గుణాల యొక్క లక్షణాలు మనకు ఎక్కడ కనిపిస్తాయి? దేవతలలో కనిపిస్తాయి. ***ఒక్కొక్క దేవత, ఒక్కొక్క మంచి గుణాలకి ప్రతీక.*** అంచేత యజ్ఞానికి ఒక అర్థం ఏమిటంటే దేవపూజనం.

దేవపూజనం అంటే ఆ దేవతల శక్తి నాలో ఆవిర్భవించాలి అనే భావన.

- **గాయత్రీ ఉపాసకుడు అయితే వాడిలో గాయత్రీ శక్తి ఆవిర్భవించాలి.**
- **దుర్గా ఉపాసకుడు అయితే దుర్గ యొక్క శక్తి వాడిలో ఆవిర్భవించాలి.**

వాస్తవానికి ఉపాసన యొక్క లక్షణం అది. యజ్ఞంలో మూడవవంతు ఈ దేవపూజనం. మీలో ఉన్నటువంటి ప్రస్తుత ఆలోచనలకు స్వస్తి చెప్పి, తక్షణమే మీరు శ్రేష్ఠమైనటువంటి ఆలోచనలకు మార్గం ఏర్పరచుకోవాలి. మళ్ళా ఎప్పుడో రాకుండా ఈ క్షణంలోనే మీలో ఆ మార్గం ఏర్పడాల్సి. కాని మీలో అది ప్రేమ వల్ల మాత్రమే ఏర్పడుతుంది.

> మీకు ఏ వ్యక్తి మీద ప్రేమ ఉన్నదో, ఆ వ్యక్తి యొక్క మేలు కోసం మీ ప్రాణాలు ఇవ్వటానికి అయినా సిద్ధపడతారు. ప్రేమంటే అంతే కదా!

ఆధునిక సినిమాలలో చూపించేటటువంటి ప్రేమ కల్లక్రిందుల ప్రేమ, శీర్షాసనం వేసినటువంటి ప్రేమ. ఎంచేతంటే, తనకేం కావాలో ప్రేమించినవాడు చెయ్యాలి అంటున్నారు. కాని ప్రేమ ఏం కోరుతుంది, ప్రేమించేవాడికి ఏం కావాలో, అది ఇవ్వడాన్ని కోరుతుంది. ప్రేమతత్వానికి మొట్టమొదటి ఆధారం అది. **అది రాధాకృష్ణతత్వము.**

> రాధాకృష్ణుల ప్రేమతత్వంలో, శ్రీకృష్ణుడికి రాధ ఎప్పుడూ అడ్డువడలేదు. మిగతా వాళ్ళందరూ శ్రీకృష్ణుడితో ఉండాలని ఎంతో కొంత అడ్డుపడ్డారు కాని, రాధ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుతగల్లేదు. అడ్డు తగలదు కూడా. అడ్డు తగిలితే అసలు అది ప్రేమే కాదు.

- ప్రేమతత్వం యొక్క ప్రాముఖ్యతని శ్రీకృష్ణుడు ఒక చిన్న లీల ద్వారా చూపిస్తాడు.

శ్రీకృష్ణుడికి తలనొప్పి వచ్చింది. భక్తుడి యొక్క పాదరజము తీసుకొచ్చి పూస్తేనే అది తగ్గుతుంది. కాని శ్రీకృష్ణుడికి పాదరజం ఇవ్వడానికి అందరూ భయపడ్డారు. ఎంచేతంటే, పాపం వస్తుందని. ***శ్రీకృష్ణుడికి తలనొప్పి ఉంటే ఉండుగాక, తమ ఆరాధ్య దైవానికి తలనొప్పి వస్తే వచ్చుగాక!*** తమ ఆరాధ్య దైవానికి పాదధూళి ఇస్తే పాపం వస్తుందని ఎవ్వరూ ఇవ్వలేదు. చివరకి అర్జునుడు కూడా ఇవ్వలేదు.

చివరకి ఉద్ధవుడ్ని గోపికల దగ్గరకి పంపిస్తాడు. నేనూ శ్రీకృష్ణుడి భక్తుడ్నే కదా, నా చరణరజం ఇవ్వచ్చుకదా అని అతనికి కూడా తట్టలేదు. చివరకి గోపికల దగ్గరకి వెళితే, వాళ్ళు టన్నులు టన్నులు ఇస్తాం తీసుకుపొమ్మన్నారు. ప్రతీ వాళ్ళు పాదరజం ఇవ్వడానికి పోటీపడ్డారు. ప్రేమ యొక్క పరాకాష్ఠ అది. మీకు పాపం వస్తుందో, మీకేం గతి పడు తుందో మీరు ఆలోచించరు.

అలాగే ఈ భగవంతుడి యొక్క సృష్టిని నందనవనంగా మార్చడానికి కావలసిన ఆలోచనలు మనలో పెరగాలి. ***కాని నందనవనం అనేది,***

> **ఒకడికి బార్ ఓపెన్ చేస్తే వస్తుంది,**
> **ఇంకొకడికి సినిమాహాల్సు కట్టిస్తే వస్తుంది.**
> **ఇంకొకడికి ఇంకోటేదో చేస్తే వస్తుంది.**

ఆ నందనవనం కాదు. ప్రణాళిక, విశ్వ ప్రణాళిక! బృహత్తరమైన ఆ విశ్వ ప్రణాళిక ఏమిటో తెలుసుకొని, దానికి తగిన శ్రేష్ఠమైనటువంటి ఆలోచనల యొక్క పెంపుదల నా ద్వారా జరగాలి అనేది యజ్ఞములోని మూడవ భాగం. అది ప్రేమతత్వం ద్వారా వస్తుంది.

*** ఈ ప్రేమతత్వం ఏ పరివ్రాజకుడిలో పూర్తిగా వికసింప లేదో అతను మిగతా కార్యక్రమాలు అద్భుతంగా చేయలేడు.** అందుకే ప్రేమతత్వం కావాలి. అంచేత ప్రేమతత్వం వచ్చేంత వరకూ ఏ పనీ చేయను అంటే, ఈ జన్మలో ఇంక ఏ పనులూ జరగవు, ఎప్పటికీ జరగవనలు. **పనులు చేయడం. ప్రేమతత్వం పెంచు కోవడం అనేది ఒకేసారి జరగాలి.**

ఈ ప్రేమతత్వాన్ని అర్థం చేసుకొంటే మిగతా శ్రేష్ఠమైనటువంటి చింతనలన్నీ ఆటోమాటిక్‌గా వాటంతట అవే దాని దగ్గరకి వచ్చేస్తాయి. <u>త్యాగము, సహనము, క్షమ, ఓర్పు, దయ అన్నీ గూడా ప్రేమ వల్ల ఆటోమాటిక్‌గా, సహజంగా ఏర్పడతాయి.</u>

అనేక దేవతా మూర్తుల యొక్క లక్షణాలన్నీ గూడా ఒక చోటచేర్చి, వాటిని గాయత్రీ మంత్రంలో కూర్చి, శ్రేష్ఠమైనటు వంటి చింతన ఎలా చెయ్యాలో ఋషులు మనకు **గాయత్రీ మంత్రం** ద్వారా అందించారు.

మనం ఇంకాస్త వైజ్ఞానికంగా వెళితే, సూర్యకిరణాల ద్వారా వచ్చేదటువంటి విలక్షణమైనటువంటి శక్తులు ఏడు ఉన్నాయి. ప్రపంచంలో ఉండేటటువంటి శక్తులు గాని, గుణాలు గాని ఆ ఏడే. ఆ ఏడు రకరకాల గుణాలు వివిధ పరస్పర కలయికలతో (Mutual combinations and permutations) అవి అనంతమైనటువంటి గుణాలుగా మారుతూ వుంటాయి.

## 1. ఇచ్ఛాశక్తి

ఆ ఏడు గుణాలలో మొట్టమొదటి దానిని ఇచ్ఛాశక్తి అంటాం. మీకు ముందు కోరిక అనేది ఉండాలి. నేను మారాలి అనే కోరిక మీకు లేకపోతే, నేను ఇది సాధించాలి అనే కోరిక లేకపోతే మిగతావేం జరగవు. ఆ కోరికని ఇచ్ఛాశక్తి అంటాం. ఇంగ్లీషులో దాన్ని Will అంటాం. ఈ ఇచ్ఛాశక్తి అనే పదాన్ని సంకల్పం అని గూడా అనుకోవచ్చును. అది సూర్యుడు నుంచి వచ్చే మొట్టమొదటి కిరణం. దేవత్వ లక్షణాలలో మనం అర్థం చేసుకోవలసినటువంటి మొదటి లక్షణం - ఇచ్ఛ, సంకల్పం.

ఇచ్ఛ అనే పదం కంటే నేను సంకల్పం అనే పదానికి ఎందుకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తానంటే, సంకల్పం అంటే అర్థమేమిటి, అది తప్ప మేం ఇంక ఏం ఆలోచించం, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంక అదే లక్ష్యంతో ఉంటాం. సంకల్పం అంటే బాగుగా ఊహించుకొన్నది, దర్శించుకొన్నది అని అర్థం. మీ లక్ష్యం ఏమిటి, మంచి జరగాలి అని. కాని అలా అంటే ఏం జరగదు. *స్వస్తి: ప్రజాభ్యః పరిపాలయన్తాం* అన్నాం అనుకోండి. ఎవడికి స్వస్తి, ఏం స్వస్తి?

**తాగుడు తాగాలనుకొనే వాడికి బారు షాపులు పెడితే స్వస్తి. పేకాట ఆడాలనుకొనే వాడికి పేకముక్కలు దొరికితే స్వస్తి. యజ్ఞం చేయాలనుకొనేవాడికి హవనసామాగ్రి దొరికితే స్వస్తి.**

*అంచేత పరివ్రాజకులు స్వస్తి అనేదాన్ని , సం - కల్పము, బాగుగా విజవలైజ్ (దర్శనం) చెయ్యండి.* పరివ్రాజకులు మంచిని విజువలైజ్ చేయగలగాలి. ఎలాంటి మంచిని, ***విశ్వ కళ్యాణహేతవః*** ప్రపంచానికంతటికీ గూడా మంచి చేయగలిగేది ఏమిటి అనేది మీరు ఆలోచించగలగాలి. అంతకంటే తక్కువ స్థాయిలో ఉన్నటువంటిది ఆధ్యాత్మికతకి పనికిరాదు.


## 2. జ్ఞానశక్తి, ప్రేమ

సంకల్పము మొదటి కిరణం. సంకల్పం అయితే ఉంది. కాని దాన్ని ఎలా పూర్తిచెయ్యాలి? మనిషి బాధ పడుతున్నాడు, వాడికి బాధ నివారణ చెయ్యాలి అనేదటువంటి సంకల్పం మీకు రాగానే ఇమ్మీడియేట్‌గా మీరు ఏం చెయ్యాల్సి వస్తుంది, వైద్యవృత్తి నేర్చుకోవాలి. How to cure it? బాధని ఎలా తీర్చాలి అనే జ్ఞానము కావాలి. ఆ బాధని ఎలా తీర్చాలి అనేసరికల్లా జ్ఞానశక్తి వస్తుంది.

ఇచ్ఛాశక్తి - జ్ఞానశక్తి. ఈ జ్ఞానశక్తి రెండవ కిరణం. దానినే ప్రేమశక్తి అని గూడా అన్నారు. ఎంచేతంటే ప్రేమ వచ్చేసరికి ఆటోమాటిక్‌గా జ్ఞానం వస్తుందని. అయితే ప్రేమధ్యానం కేసెట్ మేం వింటూ కూర్చుంటాం, జ్ఞానం వస్తుందనుకొంటే రాదు. ప్రేమధ్యానం కేసెట్ వల్ల జ్ఞానము సంపాదించుకోవాలి అనే తపన వస్తుంది. తల్లిదండ్రులకి పిల్లల మీద ప్రేమ ఉంటుంది కనుక వాడు ఏం చేస్తాడు, చచ్చినట్టు ఏ పార్ట్‌టైమ్ జాబ్ ఏదో చూసుకొని, వాళ్ళకి లోటు రాకుండా చూసుకొంటాడు. ఆ జాబ్ చేసే జ్ఞానం అతనికి ఎందువల్ల వచ్చింది, పిల్లల మీద ఉన్న ప్రేమ వల్ల వచ్చింది. అంచేత, అన్నిటికి ప్రేమే మూలం.

## 3. క్రియాశక్తి

ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తుల తర్వాత మూడవదాన్ని పరిశీలిద్దాం. సంకల్పంతో ఎలాగో ఒక మంచి డాక్టరు అయ్యాడు. కాని పేషెంటు వచ్చి డబ్బు ఇస్తే కాని, అతనిలోని జ్ఞానశక్తి యాక్టివేట్ (క్రియాశీలం) అవదు. అటు సంకల్పశక్తి గాని, ఇటు జ్ఞానశక్తి గాని ఆ డాక్టర్ని యాక్టివేట్ చేయటం లేదు. ప్రస్తుతం ధనశక్తి యాక్టివేట్ చేస్తోంది. అంటే ఇక్కడ మూడు ఉంటాయి. సంకల్పము, ప్రేమ. ఆ ప్రేమతో వచ్చిన జ్ఞానము ఆ ప్రేమను చూపించడానికి అభివ్యక్తీకరణ చెందాలి. ఇది ఒక ట్రినిటీ (త్రిపుటి). ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి. ఇది మనం ఎపుడూ చెప్పుకొనే ఒక త్రిభుజం.




ఇది యజ్ఞంలో మొదటి మెట్టు. యజ్ఞవిధానంలోని మొదటిమెట్టు ఏమిటంటే ఈ మూడింటి యొక్క సమన్వయ స్వరూపం. ఇవి సూర్యకిరణాలలో మూడు రంగుల కిరణాలుగా దిగుతాయి. ఆ మూడు రంగులు ఏమిటంటే,

**వైలెట్ ఇండిగో బ్లూ.**

## 4. సంతులన

కాని. పై మూడింటి మధ్య సరియైన సమన్వయం, బేలన్సు లేదనుకోండి, ఉదాహరణకు ప్రేమ ఎక్కువయి పోయిందనుకొందాం, కొడుకుకి అమెరికాలోనో ఎక్కడో సీటు వచ్చినా వెళ్ళడానికి వీల్లేదు అంటారు. ఆ ప్రేమ వల్ల ఏం లాభం? ఆ ప్రేమ, జ్ఞానము అనేది క్రియ ద్వారా బేలెన్స్ అవ్వాలి, సంతులన, హార్మోని అవ్వాలి. అంచేత 4వ కిరణం, సూర్యుడు నుంచి వచ్చే అద్భుతమైనటువంటి కిరణం, ఇప్పుడు పనిచేస్తున్నటువంటి కిరణం ఏమిటంటే అ నాలుగవ కిరణం అయినటువంటి బేలన్సు, సమతాస్థితి, హార్మోని.

## 5. విజ్ఞానము

దీని తర్వాత, సూర్యుడు నుంచి వచ్చేదటువంటి ఇంకొక కిరణం ఉంది, 5వ కిరణం. దానినే విజ్ఞానము అంటాం. ఇప్పుడు ఆ కిరణం గూడా చాలా ఎక్కువగా పనిచేస్తోంది. విజ్ఞానము, సైన్సు. ప్రతీది సైన్సు అనేస్తాం. ద సైన్స్ ఆఫ్ పాలిటిక్స్, ద సైన్స్ ఆఫ్ ఇంజనీరింగ్... ప్రతీ దానికి సైన్స్ అనే మాట చెప్పేసరికి దానికి చాలా విలువ పెరిగిపోతోంది. అందుకే ఋషులేం తక్కువా మనకంటే, అంచేత సైంటిఫిక్ రెలిజియన్ అన్నారు. ఆ సైంటిఫిక్ రెలిజియన్ అనటంలో భావం ఏమిటంటే ఈ 5వ కిరణం.

## 6. భక్తి

సూర్యుడు నుంచి వచ్చేదటువంటి 5వ కిరణము విజ్ఞానాన్ని పట్టుకొన్న తర్వాత, సూర్యుడు నుంచి వచ్చేదటు వంటి 6వ కిరణం ఏమిటంటే భక్తి. ఇప్పుడు అదే మెల్లిగా వస్తోంది. దాన్నే 6th root race, ఆరవ మూలజాతి అని థియాసఫిస్టులు అందించారు.

భక్తి, డివోషను. Devotion to cause. భక్తి అంటే గుడ్డి భక్తి కాదు. ఒక ***విశేషమైనటువంటి లక్ష్యము కొరకు సర్వస్వాన్ని ఇచ్చివేయగలిగేడటువంటి భక్తి***

## 7. ఆర్గనైజేషన్

దీని తర్వాత ఇంకొక కిరణము రాబోవుతోంది, కాని సూర్యుని కిరణాలలో అది ప్రతిరోజూ వస్తూనే వుంటుంది. దాన్నే మనం ఆర్గనైజేషన్ అంటాం. వ్యవస్థ. ఆ వ్యవస్థాపక శక్తి యజ్ఞములో ప్రాదుర్భవిస్తుంది.

యజ్ఞము యొక్క గొప్పదనం ఏమిటంటే సూర్యుడులోంచి వచ్చే ఏడు కిరణాలు యజ్ఞంలో మనకు ఒకేసారి లభిస్తాయి. అందువల్ల యజ్ఞము, ***భువనస్య నాభిః*** యజ్ఞము ఈ సంపూర్ణ సృష్టికి నాభి.

యజ్ఞం చేయడానికి ఎలాగయితే మనకి ఒక యజ్ఞకుండం అవసరమో, మనకి కూడా ఒక నాభి ఉన్నది. అది కూడా యజ్ఞకుండమే. అందులోనూ కరెక్టుగా దళాలు ఉంటాయి. దాన్నే మీరు మణిపూరక చక్రము అనుకోవచ్చు. కాని డైరెక్టుగా మణిపూరక చక్రము కాదు. కాని దాన్ని మనం ఫిజియాలజీ గురించి మాట్లాడుకొన్నప్పుడు చూద్దాం. కాని మీకు ఆసక్తి ఉంటే ***భువనస్య నాభిః*** అని ఎప్పుడయితే చెప్పామో, మనం గూడా యజ్ఞకర్మ చేయడానికి నాభి కేంద్రం వరకూ వెళ్ళాలి అనే ఒక పాయింట్ గుర్తుంచుకోండి.

అంచేత యజ్ఞంలో ఈ ఏడు లక్షణాలను పెంపొందించు కొనేడటువంటి సామర్థ్యము ఉన్నటువంటి ఒక స్థితి, యజ్ఞంలో మూడవ భాగం ఏమిటంటే,

| | | |
|---|---|---|
| **సంకల్పము** | **జ్ఞానము** | **క్రియ** |
| | **సంతులన** | |
| | **విజ్ఞానము** | |
| | **భక్తి** | |
| | **వ్యవస్థ** | |

ఈ ఏడు కిరణాలను సాధకుడు నాలో నేను పెంచు కొంటాను అనేడటువంటి దీక్ష తీసుకోవడం.

## సంగతీకరణ

దేవపూజనం తర్వాత, సంఘటన. ఒక ఇల్లు కట్టాలి అనుకొంటే కూడా అనేక మంది సహకారం కావాలి. ఇంజనీర్ దగ్గరనుంచి శారీరక శ్రమపడేవాళ్ళ వరకూ, కార్పెంటర్స్ దగ్గర నుంచి ఎలక్ట్రీషియన్ వరకూ, రకరకాలైనటువంటి జ్ఞానం ఉన్నటువంటి వాళ్ళ సహకారం కావాలి. ఆ పనులకు కావలసిన వస్తువులు తెచ్చుకునేందుకు ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థల గురించి, ఆ వ్యవస్థని మానేజ్ చేసేడటువంటి మున్సిపాలిటీ వరకూ మీరు ఆలోచించుకోకపోతే కుదరదు.

ప్రతీ మంచి పని వెనకాతల ఒక విశాలమైనటువంట సంఘటన, Structure, ఆర్గనైజేషను ఉండాలి. నేను ఒక మంచి పని చేస్తున్నాను అంటే సరిపోదు. నువ్వు ఒక్కడివి చేస్తే ఏం లాభం? ఆ మంచి పని చుట్టు ప్రక్కల వాళ్ళు చెయ్యనివ్వక పోతే మీరు ఆ మంచి పనిని చేయలేరు. అంచేత సంగతీకరణ, కో - ఆపరేషన్, ఆ టెక్నిక్ యజ్ఞం చేస్తున్నవాడికి తెలియాలి. 10 మంది చేత కలసి మెలసి పనిచేయలేకపోతే నువు ఎంత గొప్ప పని చేసినా అది యజ్ఞం అనిపించుకోదు. అంచేత ఎక్కడ ఎక్కడ యజ్ఞం ఉంటుందో, అది కామధుక్ అంటాం. భగవద్గీతలో,

*సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః*
*అనేన ప్రసవిష్యధ్వ మేషవో ఽస్త్విష్ట కామధుక్.* (భ.గీ. 3-10)

అంచేత ఈ కోరికల్ని తీర్చేడటువంటి కో - ఆపరేషను వ్యవస్థని మనం ఏర్పాటు చేసుకోవాలి. అందుకే ఈ కాలంలో ఒక ఆర్గనైజేషను లేకుండా మీకు ఏ కోరికా తీరదు. కోరిక తీరాలి అంటే ఆర్గనైజేషను కావాలి. అంచేత ఏది చెయ్యాల్సినా ముందు ఓ అసోషియేషను ఫార్మయిపోతుంది. కనీసం కాయితం మీద అయినా గ్యారంటీగా ఫార్మ్ అయిపోతుంది. అంటే వాళ్ళు యజ్ఞంలోని మూడవవంతు భాగాన్ని పట్టుకొన్నారు. మీరు ఒక లెటర్ పెట్టాలన్నా, ఓ అసోషియేషను ఉండాలి.

ఆ అసోషియేషను ఉన్నాక, దానికి మళ్ళా ముగ్గురు కావాలి. ఒకడు జ్ఞానశక్తి ఉన్నటువంటి వాడు, ఇంకొకడు సంకల్పశక్తి ఉన్నటువంటి వాడు, ఇంకోడు అర్థశక్తి, ఆర్గనైజ్ చేయగలిగేవాడు, ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్. అంచేత ఋషులు మనకి అందజేసిన ఆ యజ్ఞవిధానము ఎంత వైజ్ఞానికంగా ఉందో చూడండి. అంచేత పరివ్రాజకుడు పదిమంది చేతా పనులు చేయించుకునేడటువంటి విధానాన్ని, అసోషియేషన్‌ను తెలుసుకోవాలి.

కాని యజ్ఞవిధానంలో కేవలం మనుష్యుల చేత మాత్రమే కాదు, మానవేతర శక్తులతో గూడా చేయించుకొనేడటువంటి ఒక విచిత్రమైనటువంటి, విలక్షణమైనటువంటి విధానము పొందుపర్చి ఉన్నది. వాటినే దేవతాశక్తులు, ప్రాకృతిక శక్తులు అని చెప్తూవుంటాం. వాటిని గూడా మనం ఉపయోగించు కుంటూ ఉంటాం. మంత్రాలు అయితే చదివేస్తాం, ఏం మంత్రాలు చదువుతాం.

*వనస్పతయో దేవతా, రుద్రోదేవతా, చంద్రమాదేవతా, సూర్యోదేవతా...* ఇవన్నీ శక్తులు. దేవతలు అంటే ప్రకృతిలో ఉన్నటువంటి శక్తులు అని చెప్పుకున్నాం కదా! **ఈ ప్రకృతిలో ఉన్న శక్తులన్నిటిని నేను ఈ యజ్ఞంలో ఉపయోగించు** కుంటున్నాను అని ఆ మంత్రానికి అర్థం. మంత్రం అయితే చదివేస్తున్నాం గాని, అందులో ఉన్నటువంట ప్రాకృతిక శక్తుల్ని ఎలా ఉపయోగించుకోవాలి అనేది మనకు తెలియదు. అది కూడా, ఆ సంఘటనాత్మకమైనటువంటి శక్తి కూడా యజ్ఞవిధానం చేస్తున్నటువంటి పరివ్రాజకుడికి తెలియాలి.

ఎక్కడ తెలుస్తుంది? యజ్ఞవిధానంలోనే చెప్పబడివుంది. మీరు ఎక్కడికో పారిపోయి వెతుక్కోవక్కర్లేదు. ఋషుల యొక్క ఆ ప్రేమ, ఆ ఋషుల యొక్క అనుగ్రహం ఎంత లాగ ఉంటుంది అంటే వాళ్ళు ఏమీ దాచుకోలేరు. రహస్యం, రహస్యం అని చెప్పి, అన్నీ చెప్పేస్తూ ఉంటారు. మీరు ఏ పుస్తకం అయినా తీసిచూడండి, ఇది అద్భుతమైనటువంటి రహస్యం, ఈ రహస్యం ఇంక ఎవడికీ ఇవ్వకూడదు.

*ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచనా*
*న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యో ఽభ్యసూయతి.*

ఒక వైపు రహస్యం అని చెప్తానే ఉంటాడు, అయినా అన్నీ చెప్పేస్తాడు. ఎందుకు చెప్తాడు, ఎంచేతంటే నువు నాకు చాలా ఇష్టం అయిన వాడివి కనక, నువు నాకు చాలా ప్రేమ పాత్రుడివి కనుక చెప్తున్నాను అంటాడు.

ఎక్కడా రహస్యం లేదు. రహస్యం ఏమిటంటే ఆ రహస్యాన్ని విప్పిచెప్పుకొనే మానసిక స్థితి మన దగ్గర లేదు. ఆ మానసిక స్థితి మన దగ్గర లేకపోతే ఎదురు గుండా ఉన్నా అది కనిపించదు. ప్రతీవాడికి చెట్టులోంచి పండు క్రింద పడటం తెలుస్తానే ఉంది. కాని దాన్ని విప్పి చెప్పుకొనే మానసిక స్థితి, ఋషి స్థితి. న్యూటన్‌కి ఆ మానసిక స్థితి ఉంది కనుకనే గ్రావిటేషను అనే శక్తి అతనికి దర్శనం ఇచ్చింది.



యజ్ఞవిధానంలో ఈ ప్రపంచంలో ఉన్నటువంటి దేవతాశక్తులన్నిటిని ఏడు రకాలుగా క్రోడీకరించి, ఆ ఏడు రకాల శక్తుల్ని మళ్ళా మనకి How to associate, how to organise అనేది చెప్తాడు. అంచేత ఆ యజ్ఞం చేస్తున్నప్పుడు వాటిని మీరు ఆర్గనైజ్ చెయ్యకపోతే అవి పనిచెయ్యవు.

ఎంచేతంటే, ప్రాకృతిక శక్తులకి బ్రెయిన్ ఉండదు. నువు స్విచ్ నొక్కితేనే కరెంటు వస్తుంది. అలాకాకుండా నేను లెక్చరు ఇవ్వటానికి మొదలు పెడుతున్నాను, ఓం అన్నాను నువు ఆటోమాటిగ్గా ఆన్ అయిపో అని ఆన్ చేసి నువు కూర్చుంటే అది ఆన్ అవదు. నువు లెక్చరు ఇవ్వడం మానేసినా దానికి ఆఫ్ అయిపోవాలి అని తెలీదు.

ఎంచేత, దేవతా శక్తులకి బుద్ధి ఉండదు. దేవతలు అంత పరమ మూర్ఖులు ఉండరు. అంచేత రాక్షసుల చేతిలో ఎప్పుడూ ఓడిపోతూ ఉంటారు. మళ్ళా దాన్ని సంతులనం చేసి, ఆర్గనైజ్ చేయగలిగేటటువంటి విష్ణువు వస్తే తప్ప, దేవతలకి మోక్షం లేదు. పావం వాళ్ళు ఇరుక్కుపోతూ ఉంటారు. ఇది రెండవ స్టెప్.

## దానము

దేవతా శక్తులు అంటే ఏమిటో, విలక్షణమైనటువంటి శక్తులు అంటే ఏమిటో తెలియాలి. వాటిని ఆర్గనైజ్ చేసిన తరవాత మూడవ లక్ష్యం గూడా లేకపోతే యజ్ఞం అనిపించుకోదు. దాన్ని మనం **దానము** అన్నాం.

ఆర్గనైజ్ చేయటం వలన నీకు లభించినటువంటి శక్తుల్ని నీ కోసమే ఉపయోగించుకొంటున్నావనుకో అసోషియేషను వాళ్ళు ఒప్పుకోరుగా! నేను ప్రెసిడెంటుని, అసోషియేషను వాళ్ళు ఇచ్చింది అంతా నాకే అంటే, నువు ఎంత ప్రెసిడెంటువి అయినా వాళ్ళు ఒప్పుకోరు.

అంచేత ఏం చెయ్యాలి వాడు? ఆ లభించినటువంటి ఫలితాన్ని ఈక్వల్‌గా డిస్ట్రిబ్యూట్ చెయ్యాలి. కాని, ఎంత గొప్పవాడయినా వ్యక్తి తనంతట తను ఈ పని చేయలేడు అని ఋషులకి గూడా తెలుసు. ఎంత గొప్ప వ్యక్తి అయినా ఎప్పుడో అప్పుడు, ఎక్కడో అక్కడ కొంచెం మనస్సు అతన్ని ప్రక్కకు తీసుకెళ్ళచ్చు. ఒక్కొక్కసారి నిజంగా అతనికి ఏమీ చెయ్యాలని లేకపోయినా అలసిపోయి గూడా మానేయవచ్చు. అంచేత ఈ యజ్ఞమయ మానసిక స్థితి ఉన్నటువంటి, భౌతిక జగత్తులో ఉన్న ఒక విశేషమైన శక్తికి ఈ యజ్ఞమయ కర్మల ప్రాతిపాదికను, అంటే ఆ బర్తెను అప్పచెప్పారు, అగ్నికి అప్పచెప్పారు. మీరు చేయకండి. దాన్ని మీరు చేయలేరు.

డిస్ట్రిబ్యూషను కంప్యూటరే చేసేస్తే, మనకి గొడవ రాదు. కంప్యూటరు చేసినప్పుడు మనకి ఏం గొడవ రాదు కదా, కంప్యూటరైజ్ చేసేస్తే. వ్యక్తి చేస్తే, కావాలని చెయ్యకపోయినా ఆ అలసటలో అయినా తప్పు చేస్తాడు. అంచేత మనం చెప్పుకున్నటువంటి ఈ విశేషమైనటువంటి గుణాలు, ఈ విశేషమైనటువంటి ఆర్గనైజేషను, ఈ విశేషమైనటువంటి అనుదానాలు ప్రపంచానికి అందజేయాలి అంటే మీరు దయచేసి ఆ బాధ్యత తీసుకోకండి, అగ్నికి ఇచ్చేయ్యండి. ఆ అగ్నికి ఇచ్చేయండి. ఆ అగ్నికి ఇస్తేనే ఆ వేదవిజ్ఞానము కరెక్టుగా ఉంటుంది.

ఎందుకంటే, **అగ్నిమీళే పురోహితం** - పురోహితము, ప్రపంచానికంతటికీ గూడా మేలు చేయగలిగేడటువంటి శక్తి ఆ అగ్నికే ఉంది, Give it to him. ఎందుకు అగ్నికే ఉంది,

అగ్నిలో 5 ముఖ్యమైనటువంటి లక్షణాలు ఉన్నాయి. యజ్ఞము చేస్తోన్నటువంటి వ్యక్తి, ఆ 5 లక్షణాలు తనలో తాను డెవలప్ చేసుకోవటానికి ప్రయత్నం చేస్తాడు కాని, కంప్యూటర్‌లాగ నా బ్రెయిన్ అవ్వాలని కోరుకుంటాడు గాని, చచ్చినా కంప్యూటర్‌లాంటి బ్రెయిన్ రాదు. వస్తే వీడు మనిషవడు కదా! కాని తన జీవితాన్ని యజ్ఞమయంగా చేసుకోవాలనుకొనే పరివ్రాజకుడు అగ్ని యొక్క 5 లక్షణాలను తనలో అభివృద్ధి చేసుకోవాలి.

**కాలపురుషుడు నవ సృజన కార్యక్రమాలను రూపొందిస్తున్నాడు. వీటికి తగిన సాధన, సంపత్తి ఖచ్చితంగా లభించి తీరుతుంది. ఈ గోవర్ధన పర్వతాన్ని అందరూ కలసి ఎత్తవలసి ఉంటుంది. ఈ యోజనలో పాలుపంచుకొన్న ప్రజ్ఞా పరిజనులు వాళ్ళు ఇచ్చిన దానికంటే అనేకరెట్లు పొందుతారు. ఈ కార్యక్రమంలో పాలు పంచుకొనే అవకాశం లభించిన వాళ్ళు సునిశ్చితంగా యశస్సును, వైభవాన్ని పొందుతారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోకుండా పోగొట్టుకున్నవాళ్ళు, వాళ్ళ జీవితాలలో లభించే ఒక మహత్తర అవకాశాన్ని కోల్పోయినట్లే!**

**- పండిత శ్రీరామశర్మ, ఆచార్య.**

## పరివ్రాజకుడు తనలో పెంచుకోవాల్సిన 5 అగ్ని సంబంధిత లక్షణాలు

**మొదటి లక్షణం:** అగ్ని విపరీతమైనటువంటి పరిస్థితుల్లో గూడా అది పై వేపుకే వెళుతుంది. అగ్గిపుల్ల గీచి పుల్లని క్రిందకు పెట్టేసినా, అగ్నిజ్వాల పైకి లేస్తుంది. సాధకుడు కాని, పరివ్రాజకులు కాని ఏ పనినయితే చేయాలని అనుకొంటున్నారో, ఆ పనిని చేస్తున్నటువంటి వ్యక్తులకు ఎవరూ సహాయపడరు. అన్నీ విపరీతమైనటువంటి పరిస్థితులే ఉంటాయి. అలాంటి విపరీతమైనటువంటి పరిస్థితుల్లో కూడా నిలద్రొక్కుకోగలగాలి.

**రెండవ లక్షణం:** తన దగ్గరకి ఎవరైనా వస్తే, తన దగ్గరకి వచ్చిన వాళ్ళని తనలాగ మార్చాలి కాని, నీవు వాడులాగ మారిపోతే కష్టం. యజ్ఞం చేస్తోన్నప్పుడు భోజనాలు పెట్టొద్దు అన్నాం అనుకో. వాళ్ళందరూ భోజనాలుపెట్టించాలి అన్నారనుకో. నువ్వు పెడితే నువ్వు అగ్నివయ్యావా, వాళ్ళు అగ్ని అయ్యారా? ఒక చిన్న ఉదాహరణగా చెప్తున్నాను తప్ప మిమ్మల్ని పెట్టమని, పెట్టొద్దని అనటంలేదు. మీకు అగ్ని యొక్క, యజ్ఞము యొక్క ఆ విశేషణత తెలుస్తే. మార్చాల్సింది మీరు కాదు. వాడు మారాలి.

**మూడవ లక్షణం:** హవనంలో, యజ్ఞంలో ఏదైనా వేస్తే. ఏదీ తన దగ్గర ఉంచుకోదు. తిరిగి అదీ సూక్ష్మ జగత్తులోకి పంపించేస్తుంది, కారణ జగత్తులోకి పంపించేస్తుంది. పరివ్రాజకుడు తనకు లభించిన ప్రతీ దాన్ని తిరిగి ప్రపంచానికి అందచేయాలి.

**నాల్గవ లక్షణం:** అగ్ని యొక్క విశిష్టమైనటువంటి లక్షణం ఏమిటంటే, తనకంటే తక్కువ అయినటువంటి వస్తువులు ఏది వచ్చినా తనలాగ మార్చేస్తుంది, పవిత్రం చేస్తుంది, ప్యూరిఫై చేస్తుంది. మాలిన్యం ఉన్నటువంటి పదార్థాలు అగ్నిలో వేసినా గూడా. అందుకే చెత్తా చెదారం అంతా ఏం చేస్తాం, అగ్నిలో పడేస్తాం.

**ఐదవ లక్షణం:** కాని అగ్ని యొక్క అంతిమమైన. అద్భుతమైనటువంటి లక్షణం ఏమిటంటే, మిగిలేది బూడిద, భస్మం మాత్రమే మిగిలిపోతుంది. అంచేత నువు ఎంత గొప్పవాడివయినా, ఎంత గొప్ప పనులు చేసినా, రాముడు, కృష్ణుడు, దేవతలు, శంభరాసురుడు, రాక్షసులు గొప్ప గొప్ప వాళ్ళు అందరూ వచ్చారు. ఆవిర్భవించారు. వాళ్ళ కథలు మాత్రమే మనం చెప్పకుంటాం, మిగిలేది మాత్రం భస్మమే. కాని ఆ భస్మం ఏ క్వాలిటీది? ఆ భస్మాన్ని విభూతిగా మార్చుకోగలగాలి. అంటే మన పేర్లు, మన చేతలు ఒక విభూతిగా చెప్పకోవటానికి వీలుగా మన జీవితాలను మలచుకోవాలి. హరిశ్చంద్రుడు అంటే సత్యము అని చెప్పుకొంటున్నాం మనం.

ఈ విధంగా యజ్ఞానికి కావలసినటువంటి దేవపూజనం, సంగతీకరణ, దానము, ఐదు మానసిక లక్షణాలు కలసి మనం చేసుకొనేది ఏ పని అయినా సరే కూడా అది యజ్ఞమే అవుతుంది.



## గురువులు రగిల్చిన యజ్ఞాగ్ని మనకిస్తోన్న

(పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య ఆత్మకథ నుండి)

"మేము మా సూక్ష్మదృష్టితో దేశకాల పరిస్థితులనుబట్టి లోకకళ్యాణం నిమిత్తం భౌతికజగత్తులో పనిచేయగలిగే వ్యక్తులను వెదుకుతూ ఉంటాము. మేము సూక్ష్మశరీరధారులం కనుక సూక్ష్మశరీరముతో స్థూలజగత్తులో పనిచేయలేము. అందువల్లనే స్థూలశరీరము ధరించిన వ్యక్తిని శస్త్రమువలే ఉపయోగించెదము."

. . .

సిద్ధపురుషుల అనుగ్రహము లోకకళ్యాణార్థము, సత్ప్రవృత్తుల అభివృద్ధి కొరకు మాత్రమే లభిస్తుంది. వాళ్ళకు ఆత్మీయులు లేరు. విరోధులును లేరు. ఒకే ఒక వ్యక్తికి కీర్తిసంపదలు ఇవ్వడానికి వాళ్ళ అనుగ్రహాన్ని ఉపయోగించరు. సంపూర్ణ విశ్వమానవోన్నతి కొరకు మాత్రమే వాళ్ళ ప్రయత్నాలన్నీ ఉంటాయి. వారు స్వజనులు అనేవాళ్ళని విశ్వకళ్యాణార్థమే ఉపయోగించుకొంటారు.

. . .

నిజమైన సిద్ధపురుషుడు - శిష్యుడు ప్రాచీన ఋషి సంప్రదాయము ప్రకారము లోకకళ్యాణార్థము తమ జీవితాలను ధారపోస్తారు. భగవంతుడు తనపేరును జపము చేస్తేనే ప్రసన్నుడు కాడు. ఆయనకు పూజలు అవసరములేదు. భగవంతుడు సృష్టించిన ఈ విశ్వోద్యానములోగల ముళ్ళను పీకివేసి, దానిని వికసింపజేసే ప్రయత్నాలు చేయగలిగేవారి జపమే సార్థకమైనది.

. . .

కాలము సరిపోవుటలేదు అనేవారికి నేను ఇచ్చే సలహా ఏమిటంటే, నా దినచర్యలాగానే రోజును అనేక భాగాలుగా విభజించుకొని, చేయవలసిన కార్యాలను వివేకముతో పద్ధతి ప్రకారం పాటిస్తే 24 గంటలలో ఎంతో సాధించవచ్చును. కాని ఏమరుపాటుతో ఆలసిస్తే, సాధించలేము.

. . .

పెద్ద పెద్ద కార్యక్రమముల బరువు తీసుకున్నప్పుడు చాలా సార్లు అనేక రకాల కష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. నా జీవితంలో కూడా అలాగే జరిగింది. ప్రతిసారి గురుదేవులు పరుగుపరుగున వచ్చి నన్ను ఆదుకొన్నారు. నా స్వల్ప సామర్థ్యానికి తన అనంత సామర్థ్యాన్ని కలిపి కష్టాలను నివారిస్తూ, తడబడుతూ ఉన్న నా అడుగులను స్థిరపరిచారు.

. . .

సాధకులకు సిద్ధపురుషులను దర్శించడానికి ఎంత ఉత్సాహంగా ఉంటుందో, దానికి ఎన్నోరెట్లు తపన, కోరిక మహాత్ములకు పాత్రులైన సాధకులకొరకు ఉంటుంది. తన ఆలోచనా సరళి, తన వ్యవహారమును, తన నడవడికను పూర్తిగా పరిష్కరించుకున్నవాడే నిజమైన సాధకుడు. వీరు గురువుల కొరకు వెతుకనవసరం లేదు. మహాత్ములే వీరి వద్దకు పరుగు పరుగున వచ్చి మార్గమును సూచించుటయే గాక, వ్రేలుపట్టుకొని నడిపిస్తారు. అడుగులు తడబడితే తమ భుజముల మీద మోసుకొని ముందుకు తీసుకొని వెళ్తారు.

పై పుస్తక వివరాలు :
పండిత శ్రీరామశర్మ ఆచార్య
**ఆత్మకథ**
వెల: రూ. 15-00.

ప్రతులకు:
ఎమ్. సదాశివరావు,
స్మర్తుగామి పబ్లికేషన్స్,
గీతానివాస్, జి.టి. రోడ్,
గుంటూరు - 3.